శ్రీ

శారదాకాంచిక

ద్వితీయ కింకిణి

అనఁగా

ఆంధ్ర ప్రసన్నరాఘవవిమర్శనము.

మదరాసు క్రిస్టియన్ కాలేజి

సంస్కృత ప్రధాన పండితుఁడగు

వేదము - వేంకటరాయశాస్త్రిచే

విరచితము.

చెన్నపురి

వి. వృష్ణరత్నశెట్టి అండు కంపెనీవారి

కలారత్నాకరంబను ముద్రాక్షరశాలయందు

ముద్రింపింపఁబడి ప్రకటింపఁబడినది.

౧౯౧౦ వ సం॥

All Rights Reserved

[వెల రు. ౨.] [PRICE Rs. 2

శ్రీ

అవతారిక.

ఈకాలములో నాంధ్రభాషలో ప్రబంధములు పెచ్చుపెరుఁగు విగదా. వానిలో ననేకములవలన భాషకు కడుంజెట్ట కలుగుచుం ంచి, ఏదే నొకగ్రంథమాధారముగా నీచెఱుపునెల్ల విద్యార్థిజ యోగముకై భాషారక్షకై వెల్లడిసేయఁ దలంపుగొన్నవాఁడనై, యిప్పటిగ్రంథములలోనెల్ల మ. రా. రా. శ్రీ కొక్కొండ వేంక ్నముపంతులవారు రచియించిన యాంధ్రప్రసన్నరాఘవము నా ట్యమున కత్యంతోపయుక్తముగా నున్నందున దానిని విమర్శింప ఁకొంటిని. ఉపయోగబీజము నించుక వివరించెద.

కతిపయపదములకు సజీవనిర్జీవసాధనములచే నర్థమెఱుంగుట థార్థమెఱుంగుటగాదు. గ్రంథార్థములో నన్నిపదములయర్థము, క్యములయర్థము, కథాసందర్భము, రసంబునుంగూడఁ జేరును. వీనినె గాని దానినిమాత్రము పూర్తిచేసిన నెఱింగింపునకు మూలగ్రంథ నా ఎడుట సరిగాదు. ఈగ్రంథమందు భాషాంతరీకరణము ప్రాయి ంగా తప్పుగా నుండును. మూలమునకు ఇది మూలముగాను, కది టీకగాను ఉండును. కొన్నిచోట్ల నిది మూలమునకుంగూడ ద్యమయిన వజ్రకవచముం దొడిగి కూర్చుండును. ఈప్రబంధమున ఎట్టిస్వారస్యము కుదిరిన దన, రాత్రి చిమ్మచీఁకటిలో నరమేల్కొని చినవాఁడు స్తంభమునకు ఢక్కనితలఁగొట్టుకొనిన నెట్టిస్వారస్యమో దికుదిరినది. ఛందోవ్యాకరణాలంకారములకిది వేరుపురుపు. ఇందు

గద్యమువిన్నను పద్యమువిన్నను గ్రచ్చకంపను చెపమీఁదవేసి లాగి నట్లుండును. కొన్నితావుల శృంగారఘట్టములలో భూత ప్రేత పిశాచ శాకినీ డాకిన్యాది మారణ మంత్రములవలెను, సిద్దీకి బచ్చా పాటలుగాను, బాలబిభీషికలుగాను ఉండును. రసము సున్న. పూర్వులు చెప్పిన పాకము లిందులేవు. గ్రచ్చకాయపాకము, మేడిపండుపాకము, ముసిఁడిపండుపాకము, దృష్టిపిడతపాకము, బీఱపీఁచుపాకము, టెంకాయబొచ్చికపాకము, ఆపెంకుపాకము, ఉడుకుతారుపాకము, నాకాభంగపాకము, ఉప్పినపాకము—ఇత్యాదులు కలవు. కవనము— పెద్దయక్షురములవ్రాఁత కుదురకముందే వ్రాసిన జిలుఁగుగొలుసు ఎట్లుండునో అట్లున్నది. పాదపూరణములవలన పద్యార్థము ప్రాయికముగా నభేద్యతం బొరసియుండును. పాదపూరణప్రయోగమందును, అదియేనియు చక్కఁగ చేతఁగామియందును, ఇంతటికవి మఱిలేఁడు. సుసత్తులు జీవగఱ్ఱలు. అదిశబ్దాంత సమాసములచే పదక్రమమును ఇతర సమాసములను తప్పించి పద్యములను రోఁతసేయుటలో ఈకవి అద్వితీయుఁడు. అనన్వయ సందిగ్ధాశ్లీలామంగళానౌచిత్యాది దోషములకు ఈ యాంధ్రీకరణము పుట్టినిల్లు. మాధుర్యాదిగుణములలో నిందొకటియు ఎచటను గ్రుడ్డిదెబ్బగానేని పడినదిగాదు. అలంకారశాస్త్రమునఁ జెప్పినదోషములలో ఇందులేనిది లేదు. అందులేనివి ఇందెన్నియేనిగలవు. ఇందలివి చేర్చిన దోషపరిచ్ఛేదములు ఇఁకమూఁడింతలగును. తప్పుప్రాసలు, తప్పుయతులు, తప్పుగణములు, తప్పుసంధులు, అద్యంతసమాసములు, సరసవస్తుత్యాగము, కొనవిసరులు, అంత్యాశ్చర్యములు, సముచ్చయములు, పౌనరుక్త్యము, ఉక్తానుక్త కావ్యదోషములు ఇత్యాద్యపాయము లెన్నియేని యుండియు వీరు పద్యము కుదురక పడిన

అనుశోచనీయముగానున్నవి. గద్యమందుఁగూడ ఆంధ్రభాషాస్వ
ల్లంఘనములు తెనుఁగునఁబనికిరానిసంస్కృతఫక్కికలు గ్రంథము
చినవి. వీరికి సంస్కృతమునందుఁగల లఘుపరిచయముతో ఇట్టిప్ర
ముం దెనిఁగింప సాహసించుట గొప్పపొరఁబాటు. తెనిఁగింపులో వీ
అర్థముచెడినను దెలిసినదిగాదు, రసముచెడినను తెలియలేదు, కథ
నను తెలియలేదు, లోకస్వభావవిరోధము వచ్చినను తెలియలేదు.
క్షిజ్ఞానముకూడ చాలక పెక్కుతావుల గ్రంథముచెడినది. అసాంచి
జ్ఞానముగాని తద్భయముగాని లేనేలేదు. మూలమెఱుఁగక యీగ్రం
ంం జదువువారు జయదేవకవి యన నెవఁడో రాక్షసుఁడనియు మను
లం జంపుటకై యీనాటకముం జేసెననియుం దలంతురు.

ఈగ్రంథమందు గుణమేమేని లేదాయని కడుంగడు నరసితినిగాని
ాంధ్రీకరణభాగమం దెచటను గాననైతి. కడమభాగములో నొకగు
ము కలదు. వీరు ఈగ్రంథమును తమజనకులకు అంకితముచేసినారు.
తృపూజ అవశ్యకర్తవ్యముగదా. వీరు ఈగ్రంథమున శ్రీతనుమధ్యా
త్వేశ్వరులం బేర్కొనియున్నారు. ఇదియు గుణమనియే చెప్పఁదగినది
ాని, దీనిని తాను వారితనయుఁడని ప్రసిద్ధికెక్కినట్లు బొంకి పాడుచే
కొన్నారు. ఈయన తనుమధ్యాబిల్వేశుల తనయుఁడని ఎచటను ప్రసి
లేదు, లేనేలేదు.

సావధానముగా తత్త్వ మరయువారు వీరికి సంస్కృతము
తెలియదనియు, దేవనాగరలిపి తెలియదనియు, నాటకలక్షణము తెలి
యనే తెలియదనియు, ఆంధ్రభాషకు వీరు విషము పెట్టినారనియు.
ఇతరుల గ్రంథముల గుణదోషములను చర్చించుటకు వీరు అ

గారనియు, పిరిమతముచే భాష చెడుచున్నదనియు, గ్రహింతురు. అయినను సామాన్యముగా జనులు పరప్రత్యయనేయబుద్ధులు, తెలిసినవారును పత్త్రికలయందు రాఁగలదూషణలకు భయపడియు, నిజస్తుతిమెర యు, 'అస్మైతేమాభాగాయేదన్నమమ' మర్యాదగా ఆత్మాభిప్రాయము లం బ్రకటింపరు. ఇందువలన భాష చెడిపోదా? కావున, ఇన్నిదోషములు గలదగుటచే ఈగ్రంథము బుద్బుదప్రాయముగా లయమొందం గలదియ యైనను, ఆంధ్రభారతికటాక్షము వడయువాఁడనై, జయదేవకవికి ఈ తెలుంగువలనం గలిగినచెట్టందొలంచుటకై యీవిమర్శారంభముం జేసినాఁడ. మూలగ్రంథరసము నెఱింగి ఎవ్వరేని సుకవితాధూర్వహులు శ్రీమజ్జయదేవమహాకవి ప్రణీతమయిన యీరసోత్తరప్రబంధమును చక్కఁగ నాంధ్రీకరించిన అత్యర్థలోకోపకార మొనర్చి జయదేవుని యమోఘాశీస్సులకుం బాత్రమై కీర్తివడయుదురు.

ఆంధ్రప్రసన్నరాఘవమును గననివారికి విమర్శబోధపడుట దుర్ఘటము. కావున శ్రద్ధాళువులెల్ల దానిని మ్రోలనుంచుకొనక దీనిని చదువరని నమ్ముచున్నాను.

విమర్శను సంపూర్ణముగా చదువనవకాశములేనిపెద్దలు తుదినుండు విషయసంగ్రహాదికమును ఈవక్ష్యమాణములను మాత్రమేనియు తప్పక తిలకింతురుగాకయని కోరుచున్నాఁడను.

[తెలుఁగుసంఖ్య పుట, ఇంగ్లీషుసంఖ్య విషయము.]

౫-31, ౬-40, ౭-41, ౧౬-97, ౨౩-141, ౨౫-160, ౩౪-195, ౪౫-259, ౫౦-301, ౫౨-321, ౬౨-386, ౮౬-570, ౯౭-644, ౧౦౧-685, ౧౦౮-741, ౧౧౧-765, ౧౧౩-781, ౧౧౭-801, ౧౨౮-893, ౧౨౯-902, ౧౪౪-1042, ౧౪౬-1057, ౧౫౭-1104, ౧౬౫-1151, ౧౬౬-1156, ౧౬౮-1166,

౨-1173,	౧౭౫-1203,	౧౮౦-1243,	౧౮౩-1280,	౧౮౪-1298,
౬-1307,	౧౮౭-1319,	౧౯౨-1357,	౧౯౭-1403,	౨౦౦-1432,
[illegible]-1505,	౨౧౪-1555,	౨౨౩-1636.	౨౨౬-1650,	౨౩౦-1681,
[illegible]-1718,	౨౩౭-1756,	౨౪౦-1781,	౨౪౨-1786,	౨౫౪-1890,
౨-1939,	౨౬౭-1968,	౨౬౯-1979,	౨౭౫-2031,	౨౭౯-2041,
౯-2063,	౨౮౬-2119,	౨౮౮-2112,	౨౯౦-2152,	౨౯౧-2154,
౫-2196,	౨౯౭-2205,	౨౯౮-2209,	౩౦౯-2308.	౩౧౨-2336,
		౩౧౪-2400.		

ఇంతమాత్రమునకుంగూడ నవకాశముచాలనివారు విషయసం హాదికమును, ఈక్రిందిపుటలలోని పూర్వోక్తవిషయములను మాత్ర వియ్యుం గందురుగాక.

౭, ౪౫, ౫౦, ౮౬, ౧౨౯, ౧౪౪, ౧౪౬, ౧౬౬, ౧౬౮, ౯౬, ౨౦౬, ౨౩౦, ౨౩౨, ౨౪౦, ౨౪౨, ౨౬౨, ౨౭౯, ౯౦, ౨౯౮, ౩౧౪.

మదరాసు,
ంబరు, 1898.

వేదము వేంకటరాయశాస్త్రి,

శ్రీ

ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శము.

ప్రథమాంకము.

౧ - పుట.

1. జ్యాయస్.—ప్రా. 2. ఎంతో వేడ్కన్—య.

శా॥ చేయున్ శ్రేయమునవ్వి విద్రుమదళశ్రీకాంగుళిశ్రేణికల్
[9] 9 జ్యాయశ్శోణసరోజకోరకరుచుల్ పద్మాక్షుసల్లేతులున్
వ్రాయున్నవ్వమొగంబులందు నెవి మేల్వ్రాల్దమ్మివాల్గంటిచ
స్థాయిం జెక్కులయందుఁ బత్రములనెంతో వేడ్కనువ్విల్తుగన్.

3. విద్రుమలతాశ్రీకాంగుళిశ్రేణికల్—'శ్రేణికముల్' అని యమహాన్న పుంసకముగా నుండవలయును; ఇది బహువ్రీహిసమాసము, 'సల్లేతు' అను విశేషణము; 'పగడపుఁదీఁగలశోభవంటిశోభగల వ్రేళులవరుసలుకలవి' అని యర్థము. 'వి... కల్' అనునది కర్మధారయమేగాని బహువ్రీహి గాదనియు, చేతులకు విశేషణముగా దనియు, 'అంగుళిశ్రేణులు శ్రేయముచేయును చేతులును శ్రేయముచేయును' అని యన్వయమనియు ఇప్పటి లోకవాదమునకుఁ దొడంగుదురేమో? ఆపక్షమున, ఉత్తరార్థమందు పత్త్రములున్ వ్రాయునవిగా నువన్యసింపఁబడిన వేవో అవియేగదా యీ పూర్వార్థమున శ్రేయముచేయునవి గావలయును. అవ్వి, ఎవి అనుయత్తచ్ఛబ్దార్థక ప్రయోగముచేత సర్వత్రైక్యము ఏర్పడుచున్నది. ఆవ్రాయునవి వ్రేళులా చేతులా? లేక ఉభయమా? ఉభయమునుపక్షము సరిగాదు, ఎట్లన, వ్రేళ్లు వేఱుగా వ్రాసి చేతులు వేఱుగా వ్రాయవు గాపున. మఱి, వ్రేళులే వ్రాయును చేతులు వ్రాయవనుపక్షమున చేతులను చెప్పనేల? చేతులే యనుపక్షమున వ్రేళులను చెప్పనేల? ఆవ్రాంతయందు చేతులను వ్యాపృతములైనవని వానిని చెప్పవలయునుచో మోఁచేతులను ముంజలను తదీయములను చెప్పనక్కఱలేదా? మఱియు, సల్లేతులున్ అన్నరీతినే, నాలుగుఅంగుళిశ్రేణికలు అని సంఖ్యను అచటనుంగూడ చెప్పవలదా? ఇన్ని విరోధములచే నీయన్వయము పనికిరాదు. మఱియు నిది మూలవిరుద్ధము.

ప్రా.=ప్రాసపూరణము. య.=యతిపూరణము. పా.=పాదపూరణము.

మూ.—పత్యావిరి ప్రియస్తు విద్రుమలతాకృష్టాస్త్రి యాః
శ్రేణయః జ్యాయస్సరోజకోరకరుచః స్తనౌ ... యః
ఘంటే పద్మభువో లిఖన్తి యమునే దే పుష్పాగ్రాః
కస్తూరీమకరీః పయోధరయుగే గణ్డద్వయే చ ప్రియః॥

ఇటు మూలములలో తచ్ఛబ్దము ద్వితీయపాదమున " తే " అని పుల్లింగముగా నుండుటచేత పాణిశబ్దముతో మాత్రమే అన్వయించినట్లు, పాణులు మాత్రమే వ్రాయుటకు కర్తగా నిర్దేశింపఁబడినవనియు, అంగుళిశ్రేణులు పడియుసాధనముగా నిర్దేశింపఁబడినవనియు, విద్రు...శ్రేణయః అనునది పాణులకు విశేషణమైన బహువ్రీహియనియు స్పష్టపడుచున్నది. అట్లుగాకున్న 'తే' అనుపదము పుల్లింగము 'అఙ్గుళిశ్రేణయః' అను స్త్రీలింగమునకు అన్వయింపదయును; అసమాన లింగతాదోషము కలుగును. మఱియు, 'విద్రు...శ్రేణయః' అనుపదము బహువ్రీహియే, చేతులకువిశేషణమే, ఆబహువ్రీహియొక్క స్త్రీలింగస్వారస్యము చేతులందు స్త్రీత్వమారోపితమైనది అని యొకస్వారస్యమును వాదింపనుపక్రమునే, 'అవి' 'ఎవి' యనుటకుమాఱుగా 'వారు' 'ఎవ్వరు' అని స్త్రీవాచకములు ప్రయోగించుకొనియుండవలయు నని బోధింతుము. కావుననిటు లక్షణము చెడి ప్రథమపద్యమే ప్రథమపాదమే కడమగ్రంథంపుసౌభాగ్యమునకు, మీఁగాళ్లవాపునకు మొగమువోలె సూచకపదవిం బొందియున్నది. 4. జ్యాయశ్శోసరోజకోరకరుచః—జ్యాయస్ అనఁగా ముదురుది. కోరకమనఁగా మొగ్గ. పుష్పవనంగునందు లేఁతతనముంటె పప్పటి యుచితమైయుండఁగా ముదురుమొగ్గ యనుట సరిగాదు. మఱియు, జ్యాయస్—అనఁగా శ్రేష్ఠమనియు నర్థమే. ఈ విశేషణము లేకున్నను, వారికరములు మంచియెఱ్ఱదామర మొగ్గలవంటివి కావనియు, ననికిమాలిన ముక్కుదామరమొగ్గల వంటి వనియు, ఎవ్వరునుం దలంపరు. ఈ విశేషణము వేసిన నానందేహము పుట్టును. కాన ఈవిశేషణము వేయుట సరిగాదు. 5. పత్రాంకురం.—క్రమమూలము 'కస్తూరీమకరీః,' తెలుఁగులో కస్తూరి పనికిరాకపోయినది. 6. చెక్కులందు—మూలములో 'గణ్డద్వయే' అని ద్వయశబ్ద మున్నది. ఇటు త్యాగము అపకర్షకముగా నున్నది. చెక్కుళ్లు రెండేగదా, రెండని వేఱే చెప్పనేలయని యాక్షేపింపకమానరు. స్తనములును రెండే, వానినిమాత్రము దోయియని లెక్కించనేల? నాలుగుచేతులకును వ్యాపారమే నాలుగుతావుల, రెండుచెక్కిళ్లను రెండుపాలిండ్లను అని సంఖ్యానస్ఫూర్తికై యుగద్వయపదోపాదనము. 7. ఎంతోచేసి.—ఎవరిచెక్కిళ్ళ? వారి కా, చేతులకా? వారికిచెప్పుట సరసముగాని చేతులకుచెప్పుట విరసమే. 8. ఈ వేడ్క— యమూలకము, యతికై వేసికొన్న సొంపెకపనము. ఇది జవ్వనీళ్లలో ప

దుపయోగించె. 9. అవ్వి యని ఒత్తినందులకు సరిగా ఎవ్వి యనియు నొత్తిన సందముగా నుండును.

ఉ॥ పొక్కిలితమ్మినల్వ గడుఁబాల్పెసఁగం బొగడంగఁ గన్నులం
[10] 19 జక్కఁగ విప్పెలర్పఁగను జందురుమోమలరంగఁ గిన్కమై
గ్రక్కననుక్కుమీఱి మధుకైటభులన్ సరసంబుగా సిరిన్
మక్కువ వాక్పతిం గనెడు మాధవుఁ డేలెడు మమ్ము నిమ్ములన్.

మూ.—నాభీపద్మపసచ్చతుర్ముఖముఖోద్గీతస్తవాకర్ణన
ప్రోన్మీలత్కమనీయలోచనకళాశోభన్ముఖేన్దుద్యుతిః
సక్రోధ మ్మధుకైటభౌ సకరుణస్నేహం సుతా మబ్ధేః
సాశ్వాసప్రణయం సరోజవసతిం పశ్యన్హరిః పాతు వః.

1. కడున్ — పా. 2. పాల్పెసఁగన్ — య. 3. గ్రక్కనన్ — ప్రా. 4. ఉక్కుమీఱి.— పా.

5. సరసంబుగా—దీనికి మూ. సకరుణస్నేహమ్. 6. మక్కువ—దీనికి మూ. సాశ్వాస ప్రణయమ్. ఈ రెండువిశేషణములును మూలములో సాభిప్రాయములుగా నున్నవి. ఈ తెనుఁగులోనియీమార్పుచేత చెడినవి. 7. పొగడంగ, ఎలర్పఁగ, అలరంగ—ఈమూఁడుతుమున్నర్థకములును ఇచటి యీరచనాభంగిచే పరస్పరనిరపేక్షములుగా నగపడుచున్నవి. మూలముంబట్టి చూడ, ఇందు ఉత్తరోత్తరమునకు పూర్వపూర్వము కారణముగా నన్వయ మొందవలయును. అట్టి యన్వయమునకు స్ఫోరక మిచట లేదు. 8. చందురుమోము — చంద్రునిముఖము అని యర్థము. చంద్రునివంటిదైన హరిముఖము అని మూలము. ఉపమాన పూర్వపద కర్మధారయము గ్రామ్యము. వీరితెలుఁగు అర్థముగాను, జయదేవుని సంస్కృతము దీనికి వ్యాఖ్యగాను ఉన్నవి. 'మోముచందురుఁడు' అన్నచో నీదోషముండదు. 9. కిన్కమై—ఈపదము మోమలరుటకు కారణము చెప్పునదివోలె నాభాసిల్లుచున్నది. మూలము నాలోచించినచోఁ, హరి కిన్కమై మధుకైటభులనుగనియెనని, తెలియును. ఆయన్వయమున కష్టముగా ఇందు 'గ్రక్కననుక్కుమీఱి' అను పదసముదాయము సంభవించినది. దీనిచేత 10. ఉక్కుమీఱి, సరసముగా, మక్కువ, అను మూఁడును వరుసగా మధుకైటభులను, సిరిని, వాక్పతిని,గనుటకు క్రియావిశేషణములుగా నన్వయించుచున్నవి. ఇట్టుండఁగా, 'గ్రక్కననుక్కుమీఱి' అను ముక్కకు పద్యముతో సంబంధము లేదనియు, ఇది పద్యమధ్యములో అక్షరములులేక వెలితిగా నుండుట సరిగాదని వేయఁబడినదనియు, కప్రాసముకొఱకును చేర్పఁబడినదనియు,—ఈరహస్యపరంపర మూలముగనక తెలియునటువంటిదెట్లు? ఇట్టిపద్యభాగములక్రింద గుర్తుగా అన్నిటిలో ఒకగీఁతవేసి ముద్రించిన లోపసూచకముగా నుండును.

యతిప్రాసములు అర్థావిరోధముగా కుదురక మొండికెత్తినప్పుడు పద్యముమాని గద్యముగా చెప్పుకొనిన బాగుగానుండును.

[1] 20 ఆస్యశారదారవిందలాస్య లాలసార్యాలోచన ఖంజనుండును—ఇది శంకరునికి విశేషణము. ఇందు ఆస్యమెవరిదో సందిగ్ధముగా నున్నది. శంకరునిదో ఆర్యదో? నిజాస్య అన్న నిజశబ్దప్రయోగ స్వారస్యముచే శంకరునిదే అని యర్థమగును. మూ.—నిజవదనశారదారవిన్దనర్తితగిరిశనన్దినీనయనఖఞ్జనస్య.

౨ - పుట.

1. ఊహఙ్—పా. 2. తలిర్పఙ్—ప్రా. 3. లీలఙ్—య.

[9] 29 క॥ నేర్పరులురూపుచేతనె । యేర్పఱుపంగలరుపరుల యింగితమూహఙ్
వేర్పడనిమొగలిపూవున । లిర్పన్వలపుననునళుల లీలంబోలఙ్.

మూ.—ఆకారే ణైవ చతురా స్తర్కయన్తి పరేఙ్గితం
గర్భస్థం కేతకీపుష్ప మామోదే నేవషట్పదాః.

4. ఊహఙ్ — ఊహనేర్పుఱుపంగల రనుట ప్రాసజిత్తు. ఊహింతురనుట సొంపు. కాదనుచో, ఊహనేర్పుఱుపంగలుగుటను చేయంగలరు, అనివ్రాసికొనుఁడు! పరులయభిప్రాయమును వారుచెప్పకయే వారియాకారముచేతనే నేర్పరులు ఊహింతురు,అనివివక్షితార్థము 'రూపుచేతనె' అనుటవలనలభించుచున్నది. ఊహ నని పదప్రయోగముచేయ నిచ్ఛయేని రూపుచేతనే అనుపదమును మానివేయవచ్చును; దీనిం బ్రయోగించుపక్షమున దానినిమానవలయును. రెంటినింబ్రయోగించుట మందము. 5. వలపునను—దీనికి దేనితోనన్వయము? ఏర్పఱుచుధాతువుతోననుపక్షమునదానికి ఈయుపమానవాక్యమందు ఆక్షేపకము లేదు. 6. లీలఙ్—ఈయతిపూరణములేకున్న నీయనన్వయ దోషముండదు. 'వలపుననళులువోలె' అనియుండవలయును. లీలఙ్ అనుపదముచేత పద్యమనన్వితమైనది. 7. తలిర్పఙ్—ఈ ప్రాసబంధువువలన నీయుపమానవాక్యమందు ఏర్పఱుచుధాతువునకు కర్మ లేకపోయినది. 8. సిద్ధమైయున్న పూవుశబ్దమును ఈప్రాసపూరణమునకు బలివేసి, తదర్థమై 'దానిని' [ఆపూవును] అని యధ్యాహరించుకోవలసియున్నది. లేదా, పూవును ద్వితీయార్థప్రథమగా 'ఏర్పఱుచుట'కుం గర్మనుజేసి 'తలిర్చుట'కు కర్తను 'అది' యని అధ్యాహరించుకొనవలయును. ఈప్రాసములు వాస్తవముగా ఇట్టి కవులపాలిటికిం బ్రాసములుగానే యున్నవి! 'వేర్పడని మొగలిపూవును వలపున నళులువోలెఙ్' అనిన ఎంతసుఖముగానుండును! 9. వేర్పడని—'గర్భస్థమ్' అనుటకిది. గర్భస్థమ్మనఁగా లోపల దాఁగి

గర్భస్థవిశేషణముచే నిట నుపమానోపమేయములకు జెప్పఁబడిన సాసాదృశ్యము 'వేర్పడని' యనుటచే పాడైనది. 'తలిర్బోణి' చేర్చినను రాలేదు, 'శీల' ననియాడినను రాలేదు.

సామాజిక సమాజముచేఁ జెప్పఁబడినవాఁడు నాయొక్క చెలికాఁడు రంగతరంగుఁ డిక్కడనే యున్నాఁడు :—ఇది సూత్రధారుఁడు తనలోతానే అనుకొనుమాట. రంగమందు మఱియెవ్వరును లేరు. 1. చెప్పఁబడినవాఁడు—ఈమాటచే,
[2] 31· ఇంతకుముందు సామాజికులు ఈసూత్రధారునితో రంగతరంగునివిషయము పల్కియుండిరని యర్థమగుచున్నది. 'ఆజ్ఞాపింపఁబడినవాఁడు' లేక 'బోధింపఁబడినవాఁడు' అనియుండవలయును. ఇట మూలమునందాత్పర్యమేమన.—సూత్రధారునికి ఇంకను సామాజికులు ఏనాటకముచూడ నపేక్షించిరో తెలియదు. సామాజికులు ఏనాటకము చూడఁ దమకిచ్ఛయో దాని పేరు రంగతరంగునికిఁదెల్పి ఆనాటకమును ఆడించునట్లు సూత్రధారునితో చెప్పుమని వాని కాజ్ఞాపించినారు. ఆయాజ్ఞగొని రంగతరంగుఁడు సామాజికులను వీడ్కొని సూత్రధారునికడకు వచ్చుచున్నాఁడు; ఇంకనురాలేదు.—ఇంతియగాని ఈ తెనుఁగులో చెప్పినప్రకారము రంగతరంగుఁడు సూత్రధారునితోఁగూడ రంగమందు లేఁడు. కావున, 2. 'ఇక్కడనేయున్నాఁడు' అనుటయును దప్పే. 'ఇటకేవచ్చుచున్నాఁడు' అనవలయును. రంగతరంగుఁడు రంగమున నింకను లేఁడనుటకు నిదర్శనమేమన, ఇప్పటి కింక వానిప్రవేశము చెప్పఁబడలేదు, దీని తర్వాత చెప్పఁబడియున్నది.

ఇట మూలములో 'ఇక్కడనేయున్నాఁడ'నుటకు 'ఇత ఏవాభివర్తతే' అని యున్నది. వర్తతే అనఁగా ఉన్నాఁడు; అభివర్తతే అనఁగా వచ్చుచున్నాఁడు. అభివర్తతే అనునీపదమున కర్థము తెలియక వీరు పలుమాఱు తప్పుతెనిఁగింపులు గావించియున్నారు.—౧. ఇదియొకయుదాహరణము. ౨. "దాల్భ్యాయనుఁడితఁడిక్కడనేయున్నాఁడు" [౭-పు.] మూ. దాల్భ్యాయన ఇత ఏవాభివర్తతే; దాల్భ్యాయనుఁ డిచటికే వచ్చుచున్నాఁడని యర్థము. 3. "ఈ యెడనిదియె జగన్మోహినియన నెసఁగెడునాహా "[౨౬-పు.] మూ. అహో ఇయమితో నూనం పునరప్యభివర్తతే; ఆహా ఈమె నిశ్చయముగా మఱల నిచటికివచ్చుచున్నది! అని యర్థము. ఇవి సంస్కృతవిద్యార్థిమాత్రులకు తెలియువిషయమే. ఈపాటియేని సంస్కృతము తెలియక తెనిఁగించుటమంచిదికాదు. చెప్పఁబడినవాఁడు, ఇక్కడనేయున్నాఁడు, అనురెండుమాటలును ఒకదానికొకటితోడ్పడి మూలవివక్షితార్థమును రూపుమాపినవి. ఈలఘు [illegible] యర్థమెఱుంగవలయు!

గీ॥ గుణగణంబులరూపించుఁగుతుక మొదవ
[6] గొప్పవారికిఁ జేరెయీక్షోణియందు
37 మెఱిఁగిసువర్ణంబు శ్రీఖండమును మఱియును
తెలియరత్నాకరసుధాకరులెటులటుల.

మూ.— గుణగ్రామావిసంవాదినామాపిహిమహాత్మనామ్
యథాసువర్ణశ్రీఖణ్డరత్నాకరసుధాకరాః.

ఇందు, 1. కుతుక మొదవ—య. 2. ఈక్షోణియందు—య. 3. మెఱిఁగి—య. 4. మఱియును — పా. 5. తెలియ—ప్రా. — ఇవిపద్యవిషములు. యతి ప్రాసబాధచే, గ్రహింపఁబడినవి. ఇవి లేకున్న పద్యము సులువుగానుండును. వీనికి బదులు అయినపని కానిమ్మని బొట్లుపెట్టిన అంపముగానుండును, భాషాసంజీవన మగును, ఆక్షేపముండదు.

మఱియునిందు. 6. గుణగణంబుల అనుపదము అవధారణార్థక ఘటితమైన యభిహిత ప్రథమయో, ద్వితీయయో? పేరె అనునది ద్వితీయార్థక ప్రథమయో అభిహిత ప్రథమయో? వాక్యార్థము, గుణములు పేరిని రూపించుననియో పేరు గుణములను రూపించుననియో? ఈ సందేహములు పూర్వార్థశ్రవణమునం దీఱవు, 'ఉప్పతిల్లును. ఉత్తరార్థశ్రవణమునను దీఱవు. మూలమున నిట్టిసందేహములుకలుగవు. 'గుణగణములను' అని ద్వితీయాంతముగా చెప్పకొనియున్న నీసందేహములు లేక, పద్యము మూలానుగుణమగును. పంతులవారొకవేళ మూలశ్లోకమునకు 'గుణములే పేరిని రూపించు'నని యర్థముచేసికొనిరేమో? సందేహముచే నిట్లు రచించిరో?

3 - పుట.

గీ॥ బిసమనోజ్ఞభుజను వికసితాయతనేత్ర
[3] శరదదీర్ణపూర్ణచంద్రవదన
40 చంద్రికాస్మితయవు సత్కీర్తినపహ్నుత
దయితఁబోలెనెనయఁదడవఁడెవఁడు.

మూ.— కీర్తిమ్మృణాళకమనీయభుజామనిద్ర
చన్ద్రాననాం సితసరోరుహచారునేత్రామ్
జ్యోత్స్నాస్మితామపహ్నుతాం దయితామివ స్వాం
లబ్ధ్వా న్న కః పున రుపక్రమ మాతనోతి.

ఇందు, 1. ను, 2. సత్, అను రెండుపదములు యతిపూరణములు. ప్రాయి
కముగా దీనిపద్యములం దీరెండుపదములును పాదపూరణార్థము పెవఁబట్టెలుగా

గ్రహింపఁబడి యున్నవి. ఇందు మూలములో విశేషణము లన్నియు కీర్తికిని దయితకును సాధారణములై యున్నవి. అన్నియు కీర్తిపరముగా నన్వయింపవలయుఁ గావున ఉపమానములెల్ల తెల్లనివిగానే చెప్పఁబడినవి. బిసము, సితసరోరుహము, చంద్రుఁడు, జ్యోత్స్నయు అన్నియు ధవళములేగదా. 3. ఆస్వారస్యమును పంతులవారు అంబుజమాత్రమును చెప్పిపాడుచేసినారు. కీర్తిపరముగా రక్తాంబుజములు నీలాంబుజములును సరిపడవుగదా. పాపము! జయదేయకవి ప్రయత్నపూర్వకముగావేసిన సితవిశేషణమును వీరు తీసివేయనేల! స్వారస్యముఁ జెడరాదని కంకణమూని దయితాపరముగా సితవిశేషణము శోభింపదని యొకయెత్తుకడ యెత్తుదురు గాఁబోలు.

క॥ వాలికలై వెలిదమ్ముల । పోలికలై చంపమావుపులుగులకును దా
మేలికలై సనిరీక్షణ । మాలికల నృసింహుఁ జూచె మదవతి వేడ్కన్.(సర.)

అనునిత్యాది రసజ్ఞకవిపథమున రయుఁడు. యతిసూత్రమునకై ఎట్టిసరసపదము [సిత] బలివేయఁబడినదో దానికిబదులుగా సుసత్తని యెట్టిసిధానము ప్రప్వఁబడినదో సరసకవులరయుఁడు. వదనఁజంద్రికాహసితను—అని దిద్దుకొనిన విశేషణము లుభయసాధారణము లగును. భుజను—అనియు మార్చుకొనందగు.

కనుక సామాజికులకు సందేశరహస్యము నంతయుం జెప్పుము.—ఈవాక్యము
టెంకాయ పిచ్చికొండ యైనది. ఇది సూత్రధారుఁడు రంగతరంగునితో చెప్పిన వచ
నము. వాఁడు సామాజికులయొద్దనుండి సూత్రధారునికి సందేశము తెచ్చినాఁడే
[1] గాని, సూత్రధారునియొద్దనుండి సామాజికులకు సందేశము కొనిపో
41 నుండలేదు. వాఁడు తెచ్చిన సందేశము నింక వాఁడు సూత్రధారునితో
చెప్పలేదు. ‘సామాజికులు నాకేమి సందేశముపంపిరి? దానిని చె
ప్పుము,’ అని రంగతరంగుని సూత్రధారుఁడు అడుగునట్టివాక్యమిది. ఈయాంధ్రీకర
ణమున నున్నతీరున సూత్రధారుఁడే సందేశము పంపినచో, ఈ వాక్యము వినఁగానే
రంగతరంగుఁడు సూత్రధారుని వీడ్కొని సామాజికులకడకుంబోయి సందేశము
వారికి చెప్పవలయుఁగదా. అట్లు వాఁడు పోలేదు. మఱి, సూత్రధారునితోనే ‘ఎది
యన నిదియొకద, నీచే నభినయింపఁబడుదానిం గాంచెదము’ అని యొకభాష పలికి
సామాజికులసందేశమునే సూత్రధారునికిం జెప్పుచు నిలిచెను. ఈ తప్పువచ్చినవిధ
మిది—దీనిమూలము ‘తర్హి సామాజికానాం సందేశరహస్యం కథయ.’ ఇందలి సామా
జికానామ్ అనుషష్ఠికి తెలుఁగుషష్ఠ్యర్థము చెప్పుకొన్నారు. ఇట్లు తెలుఁగుమర్యా
దను సంస్కృతవాక్యములో నవలంబించి యర్థమును, ప్రకరణమును, వృత్తాంత
మును, సర్వమును పాడుగావించినారు. అచ్చుపొరఁబాటేని గాకపోయినది. సామా

జికులకు అనుపదముతర్వాత ఎడముకూడ పెట్టియున్నారు. సంస్కృతములో ఇట్టి చోట్ల సామాజికులే వినువారేని ద్వితీయయేని చతుర్థియేనియుండును. సాహసించినమాత్రానఁ దెలియఁబోదు. వీరు షష్ఠ్యర్థము నెఱుంగలేక కడుంబాడుచేసినవాక్యము మఱియొకటి గలదు. [౨౪.—పు.]

క॥ నరులకు సురాసురులకుం । గరుడోరగసిద్ధసాధ్యగంధర్వులకున్
గరమరిదియైన చిత్రము । వెరవారఁగఁజూపు మెవనివృత్తమొ నరేడున్.

ఇందు నరులలో సురాసురులలో గరు…ర్వులలో అని యర్థముగా మూలమున నిర్ధారణషష్ఠి ప్రయోగింపఁబడియున్నది. నిర్ధారణార్థాపరిజ్ఞానముచే పద్యమిట్లు పాడయినది. 'సామాజికులయొక్క సందేశరహస్యము' అని దిద్దవలయును. ప్రకరణవిరోధముంగూడ నెఱుంగలేమి వింతగానున్నది.

ఈపద్యము పనికిరాదు.

సీ॥ ప్రతియంకమునకు♦ సర్వరసాంకురంబు♦ స్నతము సుమావళి♦ రాజితంబు మఱియు
[4] ♦ ఘర్మేతరాంశునికై ♦ వడివక్రతనైన ♦ నాట్లోదదమైత్రక ♦ టను
45 సందర్భమైలో ♦ కసన్నుతంబై నాట్య ♦ ముఖ్యప్రబంధమున ప్రఖ్యనుగని
వేదరాశికి నెల్ల వేదాంతశాస్త్రమట్లును సాహిత్యవిద్యకు నెదిదుద

తే॥ సమరుసమరాద్రివలె సువర్ణాప్తిరుచిర♦ పదకలననహరోంగసభంగియత్న♦
ప్రకటనసీయార్థమునవిధిపగిదిఁగవికృ♦ తంబు శ్రుతిరంజనంబు గేయఁబు సుకృతి♦

ఈపద్యమును వినుటవలననే సూత్రధారుఁడు సామాజికదిదృక్షితము 'ప్రసన్నరాఘవనాటకము' అనియు, అది 'రత్నకృతి' అనియు నెఱింగినట్లు దీనితర్వాతి గద్యములో నున్నది. వాఁడు ఏడేసియక్షరములు గల పదిబంతులుగా సీపద్యమును పరామర్శించుకొన్నట్లును ఆగద్యములోనే ఉన్నది. ఎత్తుగీతిపాదములలో తుదియక్షరములం బఠించుకొని రత్నకృతిపదమును గ్రహించినట్లును అందే ఉన్నది. పద్యము విని అట్టిగ్రంథమేదో తెలియక తడఁబడుచున్న సూత్రధారుఁడు ఏడేసియక్షరములుగానే ఏలవిభజించుకొనును? పదేసిగాఁగాని ఆరేసిగాఁగాని ఏలవిభజించుకొనఁడు? మొదట విభజనబుద్ధి వీనికెట్లుకలుగును? వీఁడేమి శ్రుతధరుఁడా? పద్యమేమేని చిన్నదా? మఱియు మధ్యలో సీసచతుర్థపాదమున ఈవిభజనవలనఁ బ్రయోజనములేదు. కావున నిట సర్వమసంభవదోష గ్రస్తమైయున్నది. మూలమున నెట్లన—

ప్రత్యఙ్కమఙ్కురిత ♦ సర్వరసానుభావ
స్నవోల్లసత్కుసుమ ♦ రాజివిరాజిబన్ధమ్

ఘర్మేతరాంశుమివ ♦ వక్రతయాపి రమ్యం
నాట్యప్రబన్ధ మతె ♦ మఙ్గలసంవిధానమ్.

1. వసంతతిలకా వృత్తము, చిన్నది, కవనంబును లలితముగాన ష్టష్టియుండఁ దగును. 'ప్రసన్నరాఘవనామ' అనునెనిమిది యక్షరములును ఇందు నిలుపుదలలం దున్నవి. ఆనిలుపుదలలే స్ఫోరకముగానున్నవి. ఇత్తెన్గున నట్టిస్ఫోరకము నున్న. కావున నీసీసప్రక్రియ మూలమును వెక్కిరించినట్లున్నది. మఱియు నీ సీసమునందు తొలిమూఁడు పాదములు దక్క కడమ యమూలకము. 2. సాహిత్య విద్యక ఈ ప్రసన్నరాఘవము తుదయని చెప్పఁబడియున్నది. ఈమాట నాటక సామాన్యమున కెల్లం జెల్లునుగాని, కడమనాటకములకుఁగాక యీప్రసన్నరాఘవమునకుమాత్రము చెల్లదు. దీని మించిననాటకములు శాకుంతల మాలతీమాధవాదికములు అనేకములు కలవు. గీతగతవిశేషణములు ఈతెనుఁగుకృతికిఁ జెప్పఁబడినవిగాని దీనికి తగినవి కావు, దీనిమూలమునకుం జెల్లినం జెల్లుఁగాక. ఈగీతమాత్మకవనస్తోత్రపరము. యత్న ప్రకటనీయార్థమున నిధివగిది—ఈమాట యీతెనుఁగు గ్రంథమునకు విపరీతలక్షణ చేత చెల్లును. ఇందు గ్రచ్ఛకాయపాకము. గ్రంథము ఆద్యంతముల స్వర్ణప్రస్తావఘటితమైనచోఁ బరీక్షలకు నియమింపఁబడి ధనప్రదంబగునని కిటుకుగాఁబోలు, నిట నాదిలో అమరాద్రిని ప్రస్తావించి తుదను బంగారమును సీసపద్యాభాసమును నెక్కొలుపుకొని యున్నారు. 3. 'యత్నప్రకట' యనుచో రేఫశ్లిష్టమునకు ముందు గురుత్వమురామి జఘన్యమతము. 4. 'అప్సరోంగన' యనుట నరపురుషుఁడన్నట్లున్నది, అందముగాదు.

[3] క॥ తనుమధ్యాబిల్వేశుల। తనయుండనఁ బ్రథితుఁడయ్యెఁ దచ్ఛిష్యుఁడును
48 ద్విసుతుఁడుకొక్కొండాన్వయుఁ। డన వేంకటరత్నశర్మయతనికృతియిదొ.

ఇందు తనయుండన అనుచో అనఁగా అనుటసరియేగాని, కొక్కొండాన్వయుఁ డనఁగా అనుచోట 1. అనఁగా పదము అనావశ్యకము, సరిగాదు. అన వేమారెడ్డియన్నట్లు, వీరు అనవేంకటరత్నశర్మయై వీరి తమ్ముఁడు చినవేంకటరత్నశర్మ మఱియొకఁడుకలఁడా? అట్టిఁడు నగపడఁడు. అతనికృతియిదొ.— 2. ఔ అనుట పాదపూరణార్థము పాదాంతములయందు వీరికొక దురభ్యాసము. దీనిని తలవిసరనఁ దగును. దీనికిరూపాంతరము ఏ, అతనికృతియిదే. 3. ప్రథితుఁడయ్యె—ఈయన వారితనయుఁ డను ప్రసిద్ధి ఎచ్చటను లేదు.

ఈయాంధ్రీకృతప్రసన్నరాఘవనాటక ప్రబంధమునకు—వీరు ఈగ్రంథము
49 నకు ఆంధ్రీకృత ప్రసన్నరాఘవ మని పేరుపెట్టుకొన్నారు, గాని, ఈశబ్ద

ము ఇత్తెన్గుప్రబంధమును చెప్పఁజాలదు. చ్విప్రత్యయ మహిమచేత దీనిమూలమైన సంస్కృతనాటకమునే చెప్పను; దానినిగదా ఆంధ్రీకరించినారు.

ఇట్టిది యీకవిచేతనే చెప్పఁబడియెను — ఈవాక్యమునకుముందు రత్నశర్మ
50 యొక్క ప్రస్తావము కలదేగాని జయదేవునిపేరు లేదు, కాన నీతెనుఁగు వాక్యమున ఈకవియనఁగా రత్నకవియని యర్థమేర్పడుచున్నది. తదనుసారముగా ఈవాక్యముచే నవతారింపఁబడిన 'చదువువెలఁది' యనుపద్యము రత్నకవికల్పిత మని యేర్పడుచున్నది. ఈపద్యము ఈతెనుఁగుకవి తెనిఁగించినదేగాని కల్పించినదిగాదు. ఇటతెనుఁగుకవిగారు తమ్మునే యీపద్యమునకు మూలకవిగాఁ జెప్పకొనుటచేత ఈపద్యమందలి కవనమహిమానువర్ణనమును తమకవనమునకే యపహరించినారు. జిత్తే యిది. అపజిహీర్ష లేనిచో 'ఈకవిచేతనే' యనక 'మూలకారునిచేతనే' అని వ్రానియుందురు.

౮ - పుట.

చ॥ చదువువెలందిత్వచ్చరణసారసరేణుకణంబుచిత్తభూ
[21] మిఁదనరుసజ్జనాళికెదిమించునదే కవితాలతాకృతిన్
71 బొదలెడునీచెవింజివురుపొందికసూక్తిచలచ్ఛిరస్సర
ద్గదితసుపారిజాతకలికాస్తబకంబునఁబాదమూనెడిన్.

1. పొదలెడు—ప్రా. 2. గదిత—ప్రా. 3. సు—పా. జీవగజ్జి.

ఊరక 'పారిజాత' యనక 'సుపారిజాత' యనుట రోఁతగానున్నది. మఱియు 'గదిత' యన్నం జాలక ఇంకను సు అనవలయునా? నీచెవియనుటకు మాఱుగా ప్రాసబాధకై పొదలెడు నీచెవి యనుటకన్న నసహ్యముండునా?

అన్వయంపుసొంపు—4. మించు—విశేషణమా, క్రియాపదమా? 5. పొదలెడు—విశేషణమా, క్రియాపదమా? 6. వాణీచిత్తభూమియందుం దనరెడుసజ్జనులకు ఏరేణుకణము మించునో ఆరేణుకణము అని యన్వయమా? లేక, సజ్జనాళీచిత్తభూమియందు ఏరేణుకణము తనరునో ఆరేణుకణము మించు ననియన్వయమా? 7. చివురుపొందిక సూక్తి — చివురువలె సూక్తియని యర్థము తొలిఁదొలి స్ఫురించుచున్నది. ఆపక్షమందు ఈయౌపమ్య కథనముచేత తత్పూర్వారబ్ధమైయున్న యభేదకథనంపుస్వారస్యము పాడగును. 8. చివురు, పొందికన్, సూక్తి, అని మూఁడు వ్యస్తపదములా? లేక పొందికసూక్తి యని సమస్తముగాను చివురు అని వ్యస్తముగాను అన్వయమా? ఈరెండుపక్షములను చివురు అనెడిసూక్తి యని శఆవ్యస్తప్రయోగమున కభిప్రాయమా? సూక్తిచలత్ - అని సమస్తమా స్తబకాం

త సమాసము బహువ్రీహియా? కర్మధారయమా? ఇన్ని విధముల నన్వయ సందేహములుగల వ్రాఁత కవనమా వనమా?

వాణి త్వత్పదపద్మరేణుకణికా యా స్వాన్తభూమిం సతాం
సంప్రాప్తా కవితాలతా పరిణతా సైవేయముజ్జృమ్భతే
త్వత్కర్ణేపి చిరాయ యత్కిసలయం సూక్తాపదేశం శిరః
కమ్పభ్రంశితపారిజాతకలికాగుచ్ఛే నిధత్తే పదమ్.

ఓవాణీ, నీయడుగుఁదమ్ముల పుప్పొడియొక్క యేలఘుకణము సజ్జనులచిత్తము నెడు భూమిలో పడెనో ఆలఘుకణము కవితాలతగా పరిణమించి పొదలుచున్నది. ఆలతయొక్క చివురు సూక్తమనుపేరిది [దానిరసమున కాహ్లాదించి] నీవు శిరఃకంపము చేయఁగా, నీచెవినుండి పారిజాతకుసుమగుచ్ఛము ఆకంపముచేత జాఱి పడిపోవునట్లు చేయఁబడఁగా, ఆగుచ్ఛమునకు బదులుగా నీచెవియందు చిరకాలముండును.— అని శ్లోకార్థము. మూలములో తెనుఁగునందుంబోలె అన్వయసందేహములు లేవు.

9. కణంబు—మూలములో చిన్నకణమనియర్థముగా కణికాశబ్ద మున్నది. 10. తనరు—మూ. సంప్రాప్తా. సంప్రాప్తాశబ్దస్వారస్యమేమన, గాలికి గింజ యేదే నికొట్టుకొనివచ్చి పొలములో పడినట్లు రేణుకణిక ఎగిరిపోయి సజ్జనచిత్తభూమియందు పడినదియని. ఆస్వారస్యము తనరు అనుటచేత పోయినది. 11. 12. మించునదే కవితాలతాకృతిఁ—మూ. కవితాలతాపరిణతా సైవేయముజ్జృమ్భతే. ఇందు పరిణతా ఉజ్జృమ్భతే పదములవలన, రేణుకణికయనెడియాగింజ మొలచి కవితాలతగా పరిణమించి పైకి [అనఁగా వాణీనివాసమైన సత్యలోకముప్రక్కగా] అల్లుకొనిపోవుచున్నదని స్వారస్యములభించుచున్నది; ఆసామీప్యము దీనిచిగురు ఆమెచెవియందు నిలుచుటకు ఒకకారణమనియు స్వారస్యము; వీరికవనము సత్యలోకమందుంగూడ శ్రోత్రామృతముగా ఆలింపఁబడుచున్నదని భావము. ఈస్వారస్యమెల్ల పరిణత శబ్దత్యాగముచేతను, 'ఉజ్జృమ్భతే' యనుటకు మించు ననుటచేతను నశించినది. అథవా, పదములకు పదములను లెక్క సరిపఱుచుకొందము; మించు=పరిణతా, పొదలెడు=ఉజ్జృమ్భతే. ఇట్లు సరిపఱుచుటకు తెనుఁగుకవి సమ్మతించునా? సమ్మతించునేని, 'మించి యదే' యనిమార్చునుగాక, 'అదే కవితాలతాకృతిన్మించి పొదలెడు' అని బలాత్కారముగానేని యొక యన్వయముపుట్టింపవచ్చును. 13. చివురు, 14. సూక్తి—ఈచివురు పూర్వోక్తకవితాలతచివురే యనుట కిందు గమకము లేదు; ఈసూక్తి పూర్వోక్తకవితాసూక్తి యనుటకును గమకములేదు. మఱియు పొందికయని యుపమావాచకము ప్రయోగించినందున, లోకసామాన్యమయిన

'సూక్తి లోకసామాన్యమయిన చిగురువలె నీచెవిని నిలుచును' అని సామాన్యార్థము లభించుచున్నది.— మూ. యత్కిసలయం 'సూక్తోపదేశమ్, అనియున్నది. 'సూక్త' మనుపేరుగలదైన యేకవితాలతాప్రవాళము, అనియర్థము. ఈయర్థమున 'సూక్త'మునకును ప్రవాళమునకును అభేదము చెప్పఁబడినది. యచ్ఛబ్దమహిమచేత 'సూక్త'ము ఆకవితదియే. కిసలయము ఆ(కవితా) లతదియే, యని స్పష్టముగానున్నది. పంతులవారి తెనుఁగులో 15. యచ్ఛబ్దార్థత్యాగముచేతను, రూపకమును 16. ఉపమగా మార్చికొన్నందుచేతను, అసంబంధమును అయభేదమును నశించి తెనుంగుపద్యమునకును సంస్కృతమూలమునకును సామ్యమే నష్టమయినది. చలచ్ఛిరస్సరత్పారిజాత కలికాస్తబకంబునన్—అని చెవికి విశేషణము. ఇందు 17. చలచ్ఛిరః అనఁగా కదలుచున్న తల. మూ. శిరఃకమ్ప. శిరఃకంప మనుటచే శారద ఈసూక్తమున కాహ్లాదించి తలయూఁచినదని యర్థమగుచున్నది. దానికిబదులుగా పద్యములో చలచ్ఛిరః అనుటచే వాణికి వాతవ్యాధిచేత తలవిసరు ఆరంభమైనదని యర్థమగుచున్నది; లేదా, ఈకవిసూక్తమువలన వాణికి ఓకిలింత పుట్టి ఆమెతల ఆమెకు స్వాధీనపడక వికారావేగముచే కదలంబొడంగెనని స్వారస్యముప్పతిల్లుచున్నది. చలచ్ఛిరమందు వాణిపెత్తనములేదు, తలదే పెత్తనము, లేక వ్యాధిదే, లేక జుగుప్సదే. శిరఃకంపమందు ఆమెయొక్క ఆహ్లాదమును బుద్ధిపూర్వకముగా తలయూఁచుటయుం గలవు. 18. శిరస్సరత్ — ఈతెన్గులో పారిజాత కలికాగుచ్ఛము వాణితలనుండి జాఱునట్లు చెప్పఁబడియున్నది. ఈపెద్దసమాసము తలనుండి జాఱుచున్న పారిజాతకలికా గుచ్ఛముగలదైన అని చెవికి విశేషణ మగుటచేత, ఆగుచ్ఛము తలనుండి జాఱి చెవియందు వచ్చినిలిచినదని యర్థము స్ఫుటమైయున్నది. ఈవర్ణనమూలవిరుద్ధము, మూలములో చెవినుండియే గుచ్ఛము రాలిపోయినట్లు చెప్పఁబడియున్నది.—19. సరత్ — జాఱుచున్న అని వర్తమానార్థకముగా నిందున్నది. మూలములో భ్రంశిత అని భూతార్థకముగానున్నది, జార్చివేయఁబడిన యనియర్థము. ఇట భ్రష్ట అనక భ్రంశిత అనుటయందు జయదేవహృదయమేమన, శారద ఈసూక్తమునే ఆగుచ్ఛమునకంటె నుత్కృష్టమునుగా గణించినదై [ఆయవతంసముకన్న ఈయవతంసమునకు లోభపడి] దీనికి తనకర్ణమందు చోటుచేయుటకై [దీనితోఁగూడ నది యుండ నసర్హమనియు] దానిని తానే జార్చివేసినది అని సూక్తోత్కర్షవర్ణనము.—ఈపెద్దసమాసములోని భేదసంగ్రహము:—చెవినుండి స్తబకము రాలెననుటకు చెవిలోనే వచ్చి నిలిచినదనుట, శారద తలయూఁచె ననుటకుబదులు తలయే ఆడెననుట, ణిజంతక్తాంతముగా భ్రంశిత అన్నందులకుమాఱు అణిజంతశత్రంతముగా సరత్తనుట,—లోనగునవి. [మూ. 20. కంపమనఁగా కదలుటగాదు, కదల్చుట యర్థము. అందులకు భ్రంశిత యని ణిచ్ప్రకరణ

ము గమకము.] 21. సూక్తి—మూలములో కిసలయ మను నపుంసకలింగమునకు సరిగా సూక్తమని నపుంసకలింగశబ్దము సొంపుకై ప్రయోగింపఁబడెనది, దానిని సూక్తియని స్త్రీలింగముచేయుటచేత నింప అసొంపువంతమైనది. ఈరీతిగా తెనుఁగు పద్యమునకురాక మూలములోనే నిలిచిపోయిన యర్థంపుఁబెన్నిధికి బదులు మనకిందు వచ్చినవేమనఁగా, పొదలెడుచెవియు గదితనువును. ప్రాసమునకై పొదలెడుచెవియనుటకన్న, గదితను అని లోకులను వెక్కిరించుటకన్నను, పద్యకవనముమానుట శ్రేయమని నాయభిప్రాయము. వీరికి మూలాభిప్రాయము బోధపడలేదు, కావున ఈ యాంధ్రమునకును ఆమూలమునకును సంబంధములేదు; కాననే గావలయు, దీనియవతారికయందు ఇది తమదిగానే వీరు వ్రాసికొన్నారు జయదేవకవిదిగా వ్రాయలేదు.

1. చెన్నుగ—య. 2. సత్, 3. సత్—పా.

ఉ॥ శ్రీరఘురామకీర్తినటి చెన్నుగనాడఁగఁదోడమ్రోయువా
[18] ద్యారవమాద్యముంగలుగునట్టిఁదెసంగెడుఁబుట్టువుట్టువా
89 వారకయేఁనిమోము నెలవల్లనుగల్గినకావ్యసత్సుధా
వారిధిఁద్రావిసత్కవినవస్తనయిత్నుతతుల్రసంబిడున్.

మూ. భాస్వద్వంశవతంసకీర్తిరమణీరఙ్గప్రసఙ్గస్వన
ద్వాదిత్రప్రథమధ్వని ర్విజయతే వల్మీకజన్మా మునిః
పీత్వా యద్వదనేన్దుమణ్డలగళత్కావ్యామృతాబ్ధేః కిమ
ప్యాకల్పం కవినూతనామ్బుదమయీ కాదమ్బినీ వర్షతి.

ఎవని ముఖచంద్రమండలమునుండి జాఱుచున్న కావ్యమను నమృతసముద్రములో ఒక రవంత త్రాగినదై కవులను నూతనమేఘములమయమైన మేఘమాల కల్పాంతముదఱకు వర్షించుచున్నదో సూర్యవంశవతంసుని[రాముని] కీర్త్యంగన రంగమునకు వచ్చు సమయమున మ్రోఁగెడువాద్యముయొక్క తొలిధ్వనియైన యా పుట్టపుట్టువుముని సర్వోత్కర్షచే నొప్పుచున్నాఁడు.

4. ఆద్యమున్—ఇందలి ద్రుతము, సముచ్చయ నువర్ణమా, ద్వితీయావిభక్తియా, పాదపూరణమా? సముచ్చయ మప్రసక్తము. కలుగుధాతువు అస్త్యర్థకము అకర్మకముగావున ద్వితీయకు ప్రసక్తిలేదు. అయినను వీరికవనమందు అనిశ్చయము చెప్పఁజాలము. వీరు పెక్కుతావుల కలుగుధాతువును సకర్మకముగా ప్రయోగించియున్నారు. ఇటను అట్లేచేసియున్నచో అకర్మకమును సకర్మకముగాఁ బ్రయోగించుట ఒకదోషము, విశేషణము [ఆద్యము] ద్వితీయాంతముగాను విశేష్యము [వాద్యారవము] ప్రథమాంతముగాను ఉండుట రెండవదోషము. పాదపూరణపక్షమున

కవనకౌశలదౌర్గత్యము. **5.** పుట్టిపుట్టువా — ఔ — తలవిసరు, దీనికి రూపాంతరము పుట్టిపుట్టువే. సత్సుధా, సత్కవి,—ఇందలిసత్తులు పాదపూరణంపు జీవగఱ్ఱలు. పూర్వపద్యమందలి గదితసువంటివి. సత్సుధ దుస్సుధ యని రెండు తెగలసుధల నెఱుంగము. కావ్యములలో దుష్కావ్యములును గలవుగాన, హితము వినమేగలదేని, యిట్టికావ్యములు గావని తెలియుటకుఁగాను సత్కావ్యసుధా యన్నను కొంచెము మేలుగానుండును. **6.** శ్రీరఘురాము—మూ. భాస్వద్వంశవతంసుఁడు. **7.** ఆడఁగ — రంగమందు ప్రవేశించుతఱి నని మూలాభిప్రాయము. **8.** తోడఁ—దీనికి, 'కూడ' నని యర్థముచెప్పక, 'వెంటనే' అనియర్థము చెప్పినను ప్రయోజనము లేదు, ఆడఁగ ననుపదము పాడుచేసినది. **9.** వాద్యారవము కలుగునట్టిఁడు పుట్టిపుట్టువు—మూలములో వాల్మీకియే వాదిత్రప్రథమధ్వనిగా చెప్పఁబడియున్నాఁడుగాని అట్టిధ్వనికలవాఁడుగాఁగాదు. వల్మీకము వాదిత్రముగాను అందుఁబుట్టినముని అందుఁ బుట్టినధ్వనిగాను జయదేవకవి చమత్కరించినాఁడు. **10.** ఆచమత్కారణమున కనుగుణముగా [వల్మీకజముని యనఁగా నేమనుకొన్నారో వాదిత్రధ్వని సుమా అని చెప్పినట్లుగా] ముని ధ్వని అని సదృశశ్రుతిగా వినఁబడు శబ్దములను ప్రయోగించినాఁడు. ఆసౌభాగ్యము మన తెనుంగులో రవము పుట్టువు అని విసదృశశ్రుతిగల శబ్దములం బ్రయోగించినందున పాడయినది. **11.** వారక—మూ. ఆకల్పమ్; కల్పాంతమువఱకు ననియర్థము. కల్పాంత మవధిగా చెప్పినవిశేష మేమన, అటుతర్వాత ఈసృష్టియు ఈరామాయణమును ఉండవు. "కల్పాన్తం చ కృతం సమస్త మదశగ్రీవోపసర్గం జగత్" అను మురారివచనమునుం బరికింపుఁడు; వారక యనుట చప్పగానున్నది. **12.** మఱియు, ఈయవ్యయము, కల్గిన, త్రావి, ఇడుఁ అను మూఁడుక్రియలలో దేనికి విశేషణము? సామీప్యముచే, కల్గుటకే విశేషణమేని మూలవిరుద్ధము. మూలములో ఆకల్పమ్మనుశబ్దము వర్షణక్రియకు విశేషణముగా నున్నది. వారకయనునది ఈ మూఁటికిని విశేషణమనుట సరియైన యన్వయసరణిగాదు. **13.** మోము—మూ. వదన; వదనశబ్దమునకు నోరుకూడ నర్థముగాన, మూలములో, నోటఁజెప్పిన రామాయణకవనమర్థ మగుచున్నది. వదనేందుమండలమనఁగా, నోరనెడు చంద్రమండలమనియు, మోమనెడు చంద్రమండలమనియు, నర్థద్వయము లభించుచున్నది; తెన్గులో మోమన్నందున నోరు అను ముఖ్యార్థమే నష్టమైనది. **14.** కల్గిన—దీనికిని మూలమందుంబోలె గళత్ అనుటకునుంగలభేదముసహృదయు లరయుఁడు. **15.** వారిధిఁద్రావి—మూ. కిమపి; మూలములో వారిధిలో ఏమోరవంత త్రాగి యనియున్నది. ఇట వారిధినే త్రాగినట్లున్నది. వారిధియందు అని సప్తమ్యర్థముచేసికోవలయునని నిర్ధారకమేమి? మూలమే

నిర్ణాయకమందురా ? బళీ! 16. కవి స్తనయిత్నుతతుల్—మూ. కవినూతనామ్బుదమయీకాదమ్బినీవర్షతి. [అంబువు కావ్యముగాను వర్షణము కావ్యకరణముగాను జయదేవహృదయము]. జలమిచ్చునది [సరసకవనము చేయువాఁడు] అను నర్థముగల జయదేవుని యంబుదశబ్దమునకును ఉఱుమునది [ఉత్ప్రేలుడుగాఁడు] అనునర్థముగల పంతులవారి స్తనయిత్నుశబ్దమునకును హస్తిమశకాంతరముగదా. 17. తతుల్—మూలములో ఒకటే కాదంబిని చెప్పఁబడినది. [కాదంబిని యనఁగా మేఘమాల]. వాల్మీకి కాలము మొదలు ఎడతెంపులేకుండ కల్పాంతముపర్యంతము కవుల తర్వాత కవులుగా రామకథను వర్ణించుచుందురని యర్థముగా ఒకటే కాదంబిని కవిమయి చెప్పఁబడినది. ఆస్వారస్యము తతులు అనుబహువచనముచేత చెడినది. 18. రసంబిడుక్—ఈ మాట బొట్టుచినుకుల్ అన్నట్లు దారిద్ర్యపతాకగా నున్నది. మూ. వర్షతి=వర్షించును; భేదమును ఒరులు చెప్పవలయునా?

పున్నమవెన్నెలచేత ముద్దిడఁబడిన వాల్మీకియొక్కయం జదువుసంద్రముల్లసి
[1] 90 ల్లెనూ—1. ముద్దిడఁ బడినవాఁడు వాల్మీకియని ముందుస్ఫురించుచున్నది. చదువుసంద్రము ముద్దిడఁబడినదని మూలము. ఆముద్దును వాల్మీకికి తగులనీయకుండ అతనిమీఁదుగా ఈడ్చి సంద్రములో వేయవలసినక్లేశము కలుగుచున్నది. 'ముద్దిడఁబడినదై' యనిరచించిన మేలుగానుండును.

తే॥ చంద్రునందును శ్రీరామచంద్రునందు
[4] 94 నల్లగల్వలనెయ్యంపుఁజెల్లుజిగిని
సొబగుమీఱుమిటారులచూపునందు
నెవనికిన్నదిముదమొందదెసకమెసఁగ.

మూ.— చన్ద్రేచ రామచన్ద్రేచ కాన్తానాంచ దృగఞ్చలే
నీలోత్పలసుహృత్కాన్తౌ కస్యనోమోదతే మనః.

నీలోత్పలములకు మిత్రమయిన కాంతిగలవాఁడైన చంద్రునియందును, నీలోత్పలకాంతివంటికాంతి గలవాఁడయిన రామచంద్రునియందును, నీలోత్పలముకాంతి వంటి కాంతిగలదైనకాంతాదృగంచలమందును ఎవనిమనస్సు ముదమందదు.—అని శ్లోకార్థము.

1. పెల్లు—య. 2. ఎసకమెసఁగ—ఇది వీథిలో పాఱవేయవలసినది, పద్యమునకక్కఱలేదు.—య. 3. మూలములో, నీలోత్పలసుహృత్కాన్తౌ అనువిశేషణము చంద్రరామదృగంచలములకు మూఁటికిని అన్వయించుచున్నదని పంతులవారెఱుంగలేక, ఆవిశేషణమును 4. దృగంచలమునకు మాత్రమే తెనిఁగించి పద్య

మును పాడుచేసినారు. ఈపాటిసంస్కృతము తెలియదు, కవితాతత్త్వవిత్త్వకాండ కులమని ప్రగల్భింతురు, ఆజ్ఞులను నమ్ముదురు, గతానుగతికులు ఘోషింతురు.

తే॥ తమ్ము నెమ్మది నెందు నుందను పుంచమకు
[3] సుగుణమణిగణమిడుఁగాన సుకవులెల్ల
97 నల్లశ్రీరామభద్రు నెయభినుతింత్రు
వారికదిదోష మేగుణవరమగుఁగద.

మూ.— స్వసూక్తీనాం పాత్రం రఘుతిలక మేకం కలయతాం
కవీనాం కో దోష స్స తు గుణగణానా మవగుణః
య దేతై ర్నిశ్శేషై రపరగుణలుబ్ధై రివ జగ
త్యసా వేక శ్చక్రే సతతసుఖసంవాసవసతిః.

రాము నొకనినే గూర్చి పలువురు కవులు గ్రంథములు వ్రాయుట వారిదోషము గాదు, ఆదోషము గుణములదే. ఏలయనఁగా, ఈగుణములెల్ల నతని యపరగుణముల యందు లుబ్ధమ్ములోయనునట్లు ఆయొకనియందే సుఖముగా నివసించియున్నవి, అని తాత్పర్యచ్ఛాయ. ఈ పరసార్థమునకును తెనుంగుపద్యమునకును ఏమేని సంబంధము కలదా! ఈ యాంధ్రీకరణము—శాన్తాకారమ్=బాగాశాంతాకారమైనటువంటిన్ని, భుజగశయనమ్ = శానాశానా భుజాలుగలిగినటువంటిన్ని, పద్మనాభమ్ = పెద్దనాభి గలిగినటువంటిన్ని, సురేశమ్=సులోచనాలజోడు వేసుకొనేటటువంటిన్ని [ముసలాడు పురాణపురుషుడన్నమాట], విశ్వాకారమ్=వీశకారంతినేటటువంటిన్ని [తినమనుమెవడుతింటాడో చూస్తాం], గగనసదృశమ్=గగ్గన్నతో సమానమైనటువంటిన్ని [గగన్న వీశకారంతింటాడు], మేఘవర్ణమ్=మేకవన్నె గలిగినటువంటిన్ని [బ్రాంహలు యగ్గెంలో చంపుతారే ఆమేక, అంటే నల్లమేక], శుభాఙ్గమ్ = శుభాంగమైనటువంటిన్ని, లక్ష్మీకాన్తమ్ = కాంతలచ్చికూడా కలిగినటువంటిన్ని [పేదవాడుగాడు], కమలనయనమ్ = కమ్మలకు నాయనయినటువంటిన్ని, యోగిహృద్ధ్యానగమ్యమ్= అది రహస్యం చెప్పరాదు, భవభయహరమ్=బావబాయిలను [స్తనములను] హరించినటువంటిన్ని, సర్వలోకైకనాథమ్= సర్వంలోకైకైనాదం చేసేటటువంటిన్ని [అదే నానఃబంహం], వన్దేవిష్ణుమ్=విష్ణుదేవుడిపేరుచెప్పి పౌరాణికుడికి వందస్వయంపాకాలు ఇయ్యవలిశింది.—అని కొండంభట్టు కమ్మవారికి పురాణము చెప్పినట్లున్నది.—
1. ఏతై ర్నిశ్శేషైః[=ఈసకలగుణములచేతను,] దీనికి ఈ కవులందఱిచేతను అనియు,
2. సతుగుణగణానామవగుణః[=అది గుణగణములదోషమే,] దీనికి గుణవరమగుఁగద అనియు, 3. అపరగుణలుబ్ధైః[=రాముని యితర (తమకన్న పరములేని అత్యుత్కృష్ట

మైన) గుణములయందు, అనఁగా అవాఙ్మనసగోచరములయిన గుణములయందు, ఆసగొన్నవియుంబోలె,] దీనికి సుగుణమణిగణమిడును అనియు, పంతులవారు కొండంభట్టుమార్గమున నర్థముచేసికొన్నట్లు తోఁచుచున్నది. గుణగణములు రామునియందు కాపురమున్నవనుటకు సదృశముగా ఈ శ్రీహర్షకృతముం గనుఁడు:—

దమస్వసు శ్చిత్త మవేక్ష్య హాసికా జగాద దేవీం కియదస్య వక్ష్యసి
భణ ప్రభూతే జగతి స్థితే గుణై రిహాప్యతే సంకటవాసయాతనా.

ఈ ప్రస్తావనలో సూత్రధార పారిపార్శ్వకులకు రూపక శాస్త్రోక్తములైన

[2] 1. భావ 2. మారిష శబ్దములను ఏల సంబోధనలో ప్రయోగింపరాదు?
99 ఓయీ గీయీ యని ఎట్టివానికేని కోపము పుట్టించు రోఁత సంబోధనలను పెట్టుట యేలకో! ఓయీపదము అసహ్యమే.

౬ - పుట.

1. లలి—య. 2. ముదమున—ప్రా. 3. అరయ—పా.

[4] గీ॥ లక్ష్మణునకుఁబోలె లలిసుమిత్రాగర్భ•జన్ముఁడైనయితనికిన్ముదమున
103 రామచంద్రచరణరాజీవమున భ్రమ•ద్భ్రమరభావమొందుస్వాంతమరయ•

మూ.—లక్ష్మణస్యేవ యస్యాస్య సుమిత్రాగర్భజన్మనః
రామచన్ద్రపదామ్భోజే భ్రమ ద్భృఙ్గాయతే మనః.

సుమిత్రాతనయుఁడైన లక్ష్మణునిమనస్సువోలె సుమిత్రాతనయుఁడైన యితనిమనస్సు రామచంద్రుని పాదకమలమందు సుడియుచు తుమ్మెదవలె నొప్పుచున్నది.—అని యర్థము.

ఇప్పద్యంబున 'ముదమున 4. భ్రమ ద్భ్రమరభావమొందును' అనఁగా తాత్పర్యమేమి? భ్రమత్తని, విశేషణమేల? 'స్వాంతము రామపాద రాజీవమున భ్రమర భావమొందు' నన్నంజాలదా? మూలములో, రామచన్ద్రపదామ్భోజే=రామచంద్రుని పాదకమలమునందు, భ్రమత్=సుడియుచు [అనఁగా సుడియుటంజేసి], మనః=మనస్సు, భృఙ్గాయతే=తుమ్మెదవలె నాచరించుచున్నది, అని యన్వయముగా, భ్రమచ్ఛబ్దము వ్యస్తపదము, వ్యస్తమగుటచే భృంగసామ్యమునకు ఉపపత్తిని చెప్పుచున్నది, కాన సప్రయోజనము. అంభోజమందు సుడియుచున్నదిగాన భృంగమువలెనున్నది యని భావము. పంతులవారు సరియైన యన్వయమెఱుంగ కీపద్యమును పాడుచేసికొన్నారు. సంస్కృతసాహిత్యము అగపడుచున్నదా?

[2] క॥ వీసునసనిడియునిచిమెడం। బూనితలందాల్చి చేత మొనయించియెదన్
105 స్తైనాపహారభయమునఁ। బూనికినీపల్కుముత్తెములనేఁగాతున్.

మూ.—కర్ణే నిధాయ చ విధాయ చ కణ్ఠపీఠే
ధృత్వా చ మూర్ధని నతే హృదయే చ కృత్వా
చోరప్రచారచకితేన చిరం మయైష
త్వత్సూక్తిమౌక్తికగణః పరిరక్షణీయః.

నీసూక్తిముక్తాగణమును నేను దొంగలకు వెఱచినవాఁడనై, చెవినుంచుకొని కంఠమందిడుకొని, వంగినతలయందు ధరించి, హృదయమందుంచుకొని, కాపాడుకొనియెదను.—అనియర్థము. దొంగలు=ఈసూక్తులను తమవిగా తమగ్రంథములలో వేసి ప్రకటించుకొనువారు. చెవినుంచుకొని మొదలయిన యీవిశిష్టక్త్వార్థములకు వరుసగా, విని, వల్లించి, గౌరవించి, జ్ఞప్తియుంచుకొని, అని సూక్తి పరార్థము, పూర్ణముగానేర్చుకొనుట తాత్పర్యము. వానికే వరుసగా, కర్ణాభరణముగాను, కంఠిగాను, చూడామణిగాను, హారముగాను, అనిముక్తామణిపరమైన యర్థము, పలువిధముల నీసూక్తి తన కలంకారముగా నుండునని తాత్పర్యము. ఈ యుభయపరత్వము గాక సామాన్యముగా, మిక్కిలిజాగ్రత్తతో దొంగలకు చేపడనియట్లుగా దాఁచుకొనియెదను, అని అర్థము.

పంతులవారికి శ్లోకార్థము తెలియమికి 1. మెడఁ 2. చేతఁదాల్చి, అనునీరెండునిదర్శనములు గలవు. కంఠమను మూలపదమునకు వీరుమెడయన్నారు. కంఠశబ్దమునకు వెలుపలిప్రదేశము లోపలిప్రదేశము రెండును అర్థములు. వెలుపలిది ముక్తాధారణమునకును, లోపలిది సూక్త్యుచ్చారణమునకును సంబంధించినవి. మెడయనఁగా ఆవెలుపలిప్రదేశము మాత్రమేగావున, ఆపదము ముక్తాధారణమునకు సంబంధపడునేగాని సూక్త్యుచ్చారణమునకు సంబంధపడదు. చేతఁదాల్చి—ఇది అమూలకము, మూర్ధకు విశేషణమైన నతే పదమునకు బదులు కరే యని తెనుఁగుముద్రణమునంబడినది. ఇది ముక్తాపరముగా నన్వయించుచున్నది. దీనికి సూక్తిపరాన్వయమున నర్థమేమి? హస్తాభినయమర్థమా? గ్రంథమెల్ల హస్తమాత్రమున నభినేతవ్యమగునా? చతుర్విధాభినయములలో నేకదేశమయిన యాంగికాభినయములో నిది యేకదేశమేగదా. ఇది రక్షణార్థముపయోగించునేని కడమయభినయము లుపయోగపడవా? వానికన్న నిది యెక్కుడు ఉపయోగపడునా? వానినెల్లమాని దీనిని మాత్రము చెప్పుట యెట్టిది? ఉపలక్షణార్థమేని, కంఠమున ధరించి యను వాచికాభినయమే ప్రధాన ముక్త ముపలక్షణమగును, ఇదియునేల? ఇది సూక్తి రక్షణోపయోగిగాదు, తాటియాకుపుస్తకమునకేని రక్షణోపయోగియే. ఇది లేకయే విద్యార్థులెల్ల రక్షించుకొనుచున్నారు, పండితులును రక్షించుకొనుచున్నారు.—కావున ఈవాక్యావయవము జయదేవకవి

వివక్షితార్థమునకు భంజకము. మూలములో నెక్కొక్క యధికరణముతోను ఒక త్త్వార్థకమును కవి ప్రయోగించినాఁడు, కరమునకుమాత్రము అప్రయోగము లేదు. కరము పొరఁబాటనుట కీప్రక్రమభంగమే నిదర్శనము. కంఠశబ్దార్థములకు.—

కణ్ఠస్థా యా భవే ద్విద్యా సా ప్రకాశ్యా సదా బుధైః
యా గురౌ పుస్తకే విద్యా తయా మూఢః ప్రతార్యతే.
ప్రత్యహం రక్తకణ్ఠై రుద్గాయద్భి ర్ధనపతియశః కిన్నరై ర్యత్ర సార్థమ్.
గుణదోషౌ బుధో గృహ్ణ న్నిన్దుక్ష్వేళా వి వేశ్వరః
శిరసా శ్లాఘతే పూర్వం పరం కణ్ఠే నియచ్ఛతి.

1. ఘనులు—ప్రా. 2. అరయ—పా. 3. ఎన్నను—ప్రా.

చ॥ గొనబగువాణియెవ్వరికిఁగోమలకావ్యకలాకలాపయా
[15] ఘనులకుడిందునేయరయఁ గర్కశతర్కవచోవిజృంభణ
120 న్ననువుగగోళులుంచఁబడు నన్నులచన్నులనేరిచేతనె
న్ననుమదకుంభికుంభదళనమ్ముననమ్ములువోవెవారిచేన్.

మూ.—యేషాం కోమలకావ్యకౌశలకలాలీలావతీ భారతీ
తేషాం కర్కశతర్కవక్రవచనోద్గారేపి కిం హీయతే
యైః కాన్తాకుచమణ్డలే కరరుహాః సానన్ద మారోపితా
స్తైః కిం మత్తకరీన్ద్రకుమ్భశిఖరే నారోపణీయాః శరాః.

4. ఎవ్వరికి—ఎవ్వరిది అనుట మేలు. ఎవ్వరికిననుటచే వారికి కావ్యాలాపములు రుచించునని యర్థమగునేగాని వారేకవులని యర్థము గానేరదు. 5. ఘనులకు—ఇంత కన్న, 'కోమలకావ్యకలా కలాపయాఘనులకు' అనుటకుమాఱుగా, 'కోమలకావ్య కలాప యాకలాఘనులకు' అన్న మేలుగానుండును. ఉత్తఘనతచెప్పి యేమిప్రయోజనము? ప్రాసబాధనివారణమాత్ర మొక ప్రయోజనమా? 6. డిందునేయరయ—ఇంతకన్న, కల్గునేకొదువ అన్న మేలు, పాదపూరణము తొలంగును. 7. కావ్యకలా—మూలములో కావ్యకౌశల కలా లీలావతీ అనియున్నది. ఈ తెనుఁగులో కౌశలము లేదు,(కావుననే)లీలలేనేలేదు. 8. వచోవిజృంభణన్—మూలములో వక్రవచనములు చెప్పఁబడినవి. వక్రతయం దేమేని స్వారస్యము కలదో లేదో అరయుఁడు.

సుబన్ధు ర్బాణభట్టశ్చ కవిరాజ స్తృతీయకః
వక్రోక్తినిపుణా హ్యేతే చతుర్థో విద్యతే నవా.

ఈయాంధ్రప్రసన్నరాఘవములోనే 2-వ పుటలో “వక్రములంగవిశ్వరుల” అనుపద్యమును దానిమూలమునుం గనుఁడు. ఈ పంతులవారు ఆపద్యమును తన్మూల స్వారస్య జ్ఞానపూర్వకముగా రచించి యుండినచో ఇట నీవక్రశబ్దమును త్యజించి యుండరు. 9. అనువుగ—మూలము సానన్దమ్ [ఆనందముతో] అని. అనువనఁగా, ఉపాయము, విధము, అవకాశము, యుక్తము, అని నిఘంటువులో అర్థములు వ్రాయఁబడియున్నవి; ఆనందమనునర్థము లేదు. ప్రాసబాధచేత నయినమార్పుగదా. ఈ మార్పువలనిబాధ యేమనఁగా శృంగారము పోయి వైద్యము సంభవించినది; అందులకు అన్నులచన్నులు తోడ్పడినవి. 10. అన్నుల 11. చన్నులకా—మూ. కాన్తా కుచమణ్డలే. [కాంతయనఁగా ప్రియ, ఎవఁడు ఏచెలువను కామించినాఁడో వాని కది కాంత]. ఇట కాంతకుమాఱు అన్నను పెట్టుట నీరసము, పైగా, చన్నులు.—ఈపద్యము వైద్యశాస్త్రోచితముగానున్నది.—

సీ॥ మదిరాక్షిచెవులుతొమ్మిదిలెక్కలనరాదు । ముద్దియకనులుతమ్ములనరాదు
శుకవాణిబుగ్గలుముకురంబులనరాదు । చెలిపండ్లుమల్లెమొగ్గలనరాదు
గజయానచండ్లుబంగరుగిండులనరాదు । సతిబొడ్డుసుడినిమెచ్చదనరాదు
సరసిజాననముడ్డిసైకతంబనరాదు । హరిమధ్యకాళ్లిగుళ్లనఁగరాదు

తే॥ క్రమతవీనికివీనులుకన్నదోయి
చెక్కులనుబలువరుసయునిక్కుఁజన్నుఁ
గవయుఁబొక్కిలిపిఱుఁదుచొక్కంపుటడుగు
లనుచుమునువాడిరవియచేకొనఁగవలయు.

అనియప్పకవి చెప్పహితమును వినఁదగును. మూలకవి లీలావతీయని లీలచెప్పినందులకు సరిగా ఈవృత్తాంతమందు ఆనందమును చెప్పినాఁడు. పంతులవారు 'అరయ' చెప్పినందులకు సరిగా 'ఎన్నను' చెప్పినారు. చన్నులని కొందఱు కవులు ప్రయోగించి యుందురని పంతులవారు ప్రయోగములు చూపుదురుగాఁబోలు. కలవుగాని స్థలవైభవముచే వానికి గ్రాహ్యతయుంగలుగునెండె. అనువుగశోభలుంచఁబడునన్నులచన్నుల నేరిచేత— ఇది యెట్లుధ్వనించుచున్నదనఁగా—మెడికల్కాలేజిలోని యేవిద్యార్థులు స్తనస్వరూపపరీక్షార్థమై చచ్చినయన్నుశవముల స్తనములను కోసితెచ్చి యొకబల్లమీఁద నుంచుకొని వానిని ఉపాయముగా తమగోళ్లతో పట్టి పరిశోధింతురో ఆవిద్యార్థులు—. అని. ఇందలి పదమహిమ యట్టిది. 12. అన్నులయని యీబహువచనమేల? మూలకారుఁడు కుచమణ్డలేయని ఏకవచనముననే తృప్తిపొందెనుగదా వీరికిమాత్రము 13. చన్నుల నని యీబహువచనమేల? అన్నుచనుంగవ అన్ననింతరుచిగా నుండదు గాఁ

బోలు. జయదేవుఁడు కాన్తాకుచమణ్డలే, మత్తకరీన్ద్రకుమ్భశిఖరే అని, వైధర్మ్యోప న్యాస పరములయిన రెండువాక్యములందును, ఒకదాని నొక సప్తమ్యేకవచనమునకు రెండవదానఁ దత్సదృశవిధర్మ పదార్థ వాచకమును సప్తమ్యేకవచనమును సమము గా నిబంధించినాఁడు. ఆసాంపు నెఱుఁగమిచేతను నాగరము తెలియమిచేతను, ఉ పాదుబహువచనంబును, శిఖరే యను నాగరమూలమునకు దళనే యను తెలుఁగులిపి మూలమున ననుసరించుటయు సంభవించినవి. 14. పోవె—నారోపణీయాః— ఉంపఁ బడఁగూడదా అనఁగా ఉంచుటవలన కొఱంతయా, అనిమూలము. వెఱచి పాఱవేసి నను శరములు పోవును, పోకేమి? 15. విజృంభణన్ననువు—సంశ్లేషము దుష్టము.

౭ - పుట.

ఉ॥ చెందుచుస్వోక్తివైభవముచేతనుసంతసమెంతయేనియుఁ

[14] బొందుదురన్యసూక్తులనుమోదముఁగొందఱుసాధు లెందుమా

134 కందముస్వాలవాలమునఁగల్గియుఁదామకరందపూరముం

జెందఁగఁగోరదేకలశజీవననేకమునైకమేనియుఁ.

మూ.—అపిముదముపయాన్తో వాగ్విలాసైస్స్వకీయైః

పరభణితిషు తోషం యాన్తి కిం నైవ సన్తః

నిజఘనమకరన్దస్యన్దపూర్ణాలవాలః

కలశసలిలసేకం నేహతే కిం రసాలః.

సజ్జనులు తమ వాగ్విలాసములచేత సంతోష మనుభవించుచుండియు, ఇతరుల వాక్కులందు సంతోషము పొందకేమి? తన పట్టంపు మకరందధారలచేత తనపాదు నిండియున్నను తీయమామిడి కుండనీళ్లపోఁత నపేక్షింపదాయేమి?—అని యర్థము.

1. ఎంతయేనియుఁ—పా. 2. కొందఱు—పా. 3. ఎందుఁ—పా. 4. స్వ—పా. [తా, స్వ, అని రెండేల?] 5. చెందఁగఁ—ప్రా. 6. నైకమేనియుఁ—పా.

7. పూరముఁ—దీని తుదిది ద్వితీయావిభక్తియా, సముచ్చయనువర్ణమా? ఇరుదెఱంగులను దోషమే. సముచ్చయ మప్రయోజకము. ద్వితీయ వ్యాకరణ విరుద్ధము. కల్గుధాతు వకర్మకము, తద్యోగమున వీరు పలుమాఱు ద్వితీయను ఈగ్రంథమున నిడినారు. 8. ఇందు దార్ష్టాంతిక వాక్యమునందు ఎంతయేనియుఁ అను పాదపూరణంపుఁజెత్తను వేసినారు గదా, కవనపటిమకు లోపము రానీయక దానికిబదులుగా దృష్టాంతవాక్యమునందు నైకమేనియుఁ అను పెంటను త్రోసినారు. 9. కొందఱు—అందఱునని మూలకారుని యభిప్రాయము, కొందఱని సంకోచించుట విరసము; సంతో

షింపనిచో సాధువు లెట్లుసుదురు? పాదపూరణ ప్రభావమున నిట్టిదే! మాకందము స్వాలవాలమునఁ గల్గియుఁ దామకరందపూరముక్ — ఈపాదమును పంతులవారు యథావిధిగా పాడుచేసినారు. ఈమకరందపూరము ఈమాకందముదా, లేక లాతిచెట్టు నుండి కొట్టుకొనివచ్చి దీని యాలవాలమునం జేరినదా? ఇందు పంతులవారు జాగరూకతతో ఆలవాలము దీనిదని చెప్పినారేగాని మకరందము దీనిదని చెప్పినవారుగారు. 10. నిజ, 11. ఘనమకరన్ద, 12. స్యన్దపూర్ణాలవాలః అని మూ. వీరు ఘనమకరన్దస్యన్దపూర్ణనిజాలవాలః అని యున్నచో నెట్లు తెనిఁగింపవలయునో అట్లు తెనిఁగించినారు. మూలకారుఁడు మకరందమునకు వేసిన నిజవిశేషణమును వీరు ఆలవాలమునకు వేసినందులకు మనము ఎట్లయిన మాతామాకువచ్చినదని సంతోషింపవలసియున్నది. వీరేల యిట్లుమార్చవలయు? మూలకార వివక్షితార్థ మెఱుఁగకయా, అది వచ్చునట్లు తెనుంగుపద్యము కుదురకయా? — స్వారస్యముకొఱకు మార్చిరిగావలయు! 13. కల్గియు — ఈ మాటవలన ఆలవాలమందు మకరందపూరముండుట రసాలమునకు ఆవశ్యకమని యూహనీయ మగుచున్నది. ఆలవాలమందు తడియుండుటగాదు వివక్షితము, ఆచెట్టునకు మకరందసమృద్ధి యుండుట వివక్షితము. ఆయర్థము చక్కఁగా తెలియునట్లు — నిజ = తనదైన, ఘన = దట్టంపు, మకరన్దస్యన్ద = తేనెయోడికలచే, పూర్ణ = నిండిన, ఆలవాలః = పాదుగలదైన [రసాలము], అని మూలకారుఁడు, ఘన, స్యన్ద, పూర్ణశబ్దములచే పరమ స్వారస్యమును సూచించినాఁడు. సమృద్ధిగాక అలవాలపూరణమే వివక్షిత మనుపక్షమున, ఆలవాలము నిండినపిమ్మట అందు నీళ్లకుచో టెక్కఁడ? కావున నట్టివాద మసంగతము. పంతులవారి తెనుఁగులో మకరందము ఆచెట్టుదే అని సూచితము కానందున, 14. తత్సమృద్ధి వివక్షితమని తెలియఁబడదు. ఇది పాదము పాడైన క్రమము. మఱి ఆలవాలప్రస్తావమేలయనిన, పాదపమునకు పాదములు అనఁగా వేళ్లు మనకు నాలుకయెట్టిదో అట్టివి గనుకను, పాదు మనకు నోరెట్టిదో అట్టిది గనుకను, చెట్టు తన మకరందమును తనపాదులో వేళ్లచేత రుచిచూచి పానము సేయవలయును కావునను, ఆలవాలపూర్ణత చెప్పఁబడినది. అందువలన, రసాలవృక్షము తన తేనెను తాను సమృద్ధిగా పానముచేసి యానందించుచుండియు, అని యభిప్రాయము.

ఈ 1. సభికులు — సభికులనఁగా జూదమాడించువారు. ‘సభికా ద్యూత
[1] కారకాః’ అమరము. అట్టివాని కొకనికి మదరాసులో ఈ నడుమ
135 250 రూపాయలు దండము విధింపఁబడినది. అమరుఁడు ఈయర్థము
నీశబ్దమునకు కంఠోక్తముగాఁ జెప్పుటయు, “సభాసదస్సభాస్తారా స్సభ్యాస్సామాజికాశ్చతే” అని సభ్యపర్యాయములలో ఈశబ్దమును చెప్పమియుఁ జూడ, దీని కిది రూఢ్యర్థమనియు సభ్యార్థమందు దీనిని వ్యవహరించుట లేదనియు

నెఱుకవడుచున్నది. యోగముచే సభ్యార్థమును సాధింతుమని వాదించుపక్షమున— “సభా ద్యూత మాశ్రయత్వే నాస్యాస్తీతి ప్రీహ్యాదిత్వాత్ ఠఞ్” అని రామాశ్రమీయము. ‘రూఢిర్యోగమపహరతి’ అనఁగా రూఢి యోగమును హరించునను న్యాయమేమిచేయను! మత్వర్థముచే సభ్యార్థమును సాధించుట క్లిష్టము. ఇన్నిటికిని విరుద్ధముగా నెట్లో యోగాశ్రయముచే ‘ఓ సభికులారా’ యని సభ్యులను సంబోధించుట, [విధవశబ్దమును గొప్పప్రభువని యర్థముగా దూతాదిగణమందు చేర్పనెంచి] వారినే ‘ఓ విధవలారా’ యనుటవలె నున్నది. సభ్యులు సభికశబ్దతత్త్వము నెఱింగినచో ఈ రెండుసంబోధనలచేతను సంబోధయితలకు తుల్యఫలమే గలుగును.

చ॥ పరఁగసుధాబ్ధియందమృతపానముఁ బల్మఱు సేయుచుంబయో
[6] ధరుఁడుడురూపముల్వఱపు ధారుణిపై వడగండ్లనవ్వియుం
141 గరకలుగ్రాలెడుక్షణముకాలమునంగఠినంబులైయతే
నిరతసుధోద్గిరంబులు మనీషులసత్ప్రతిభోక్తులొప్పెడున్.

1. ధారుణిపై—మూ. స్ఫటికావనౌ [స్ఫాటికభూమియందు]. ఈపద్యము సమూలార్థము లేదు. ఇది పూర్వోక్తశాంతాకారపురాణపంక్తి ననుసరించియున్నది. 2. ఇందు మేఘుఁడు సుధాబ్ధిలో నమృతముద్రావి భూమిమీఁద వడగండ్లుగురియునని చెప్పఁబడియున్నది. ఇదియసంభవము. ఈపద్యమందలి యర్థము—అమావాస్యారాత్రియందు పూర్ణచంద్రుఁడు వెలుంగును, ఆ పూర్ణచంద్రునివలె శారదాదేవిమోము తేజరిల్లుచున్నది యనివర్ణించినరీతిగా నున్నది. ఈపాడుపద్యమునకు మూలభూతమైన యమృతంపుబుగ్గ యిదిగో:—

మూ.— అమృతజలధేః పాయమ్పాయం పయాంసి పయోధరః
కిరతి కరకా స్తారాకారా యది స్ఫటికావనౌ
తదిహ తులనా మానీయన్తే క్షణం కఠినాః పునః
సతత మమృతస్యన్దోద్గారా గిరః ప్రతిభావతామ్.

పయోధరుఁడు అమృతసముద్రమునందు పయస్సులను గ్రోలిగ్రోలి నక్షత్రాకారములనుగా వడగండ్లను స్ఫటిక భూమిపై రాల్చునెడల, అప్పుడుగదా, తొలుత క్షణము సేపు కఠినములును పిమ్మట సదా అమృతరసనిష్యందంబులు నగు ప్రతిభావంతుల సూక్తులకు ఉపమ గలుగును.—అని యక్షరార్థము. ఇఁక పంతులవారి తెలుఁగు.—

3. అతే—ఎటు? మేఘుఁడు వడగండ్లం బఱపినరీతిగానా? లేక వడగండ్లుక్షణకఠినములైన రీతిగానా? లేక, ఈ రెండురీతులనునా? 4. క్షణంకఠినాః, సతతము

మృతస్యన్దోద్గారాః—అను నీగిర్విశేషణములను రెంటిని పంతులవారు పక్షపాతము లేకుండ వడగండ్లకొకటియు ఉక్తులకొకటియుఁ బంచిపెట్టినారు. రెంటిని ఉక్తులకే విశేషణములం జేసినచో, రెండును సాధారణములై కరకలకును ఉక్తులకును రెంటికిని అన్వయించును. రెంటిని కరకలకే విశేషణములనుగాఁ జేసినను అఫలమేగలుగును. ఈ దాయవిభాగముచేత ఆయాపద్యంబు చెడినది. **5** మూ. స్ఫటికావనౌ—ఉత్తభూమిని చెప్పక స్ఫాటికమును చెప్పుటలో ఇది స్వారస్యము—నిర్మల సత్త్వమందు గ్రహీతృగ్రహణగ్రాహ్యముల విషయమున తత్స్థతదంజనతాసమాపత్తిగావున తాదృశసమాపత్తిలబ్ధికై యిటు స్ఫటికావనౌ అనుటః దానిచే నిర్మలసత్త్వము సూచింపఁబడినది. అదియీ తెన్గున 'ధారుణిన్' అని మట్టి చేయఁబడినది. **6**. అశ్లే, తారాకారాః—అని తారశబ్దప్రయోగముచే ప్రతిభావంతుల గిరములు భవసాగరతారకములని సూచితమైనది. ఏకైకరసనీయత్వ స్ఫుటగ్రహణీయత్వాదికములు ఉపమాప్రయోజనములు. భవతారణములనునర్థము ఉడురూపములనుటచే [తార అనక ఉడు అనుటచే] ధ్వంసితమైనది. ఇవ్విధమున నీపద్యము నరునికి బదులు వెఱబొమ్మ యైనది. ఇట్లు మార్చికొనిన కొంచెమేని మూలమువలె నుండును:—

పరఁగసుధాబ్ధియందమృతపానము మాటికిఁ జేయుచుం బయో
ధరుఁ డుడురూపముల్ స్ఫటికధారుణిపై వడగండ్లు రాల్చినన్
బొరనెడి నంత సాటిపదముల్ క్షణమాత్రకఠోరభావముల్
నిరతసుధోద్గిరంబులు మనీషులప్రాతిభసూక్తులొప్పగాన్.

1. ధీర - య. **2**. వరిష్ఠ - య. **3**. అరయంగ - ప్రా. **4**. సు - పా.

ఉ॥ దేనికిఁ జోరుఁ డౌఁదుఱుము ధీరమయూరుఁడు గర్ణపూరమా
[9] 150 లేనగవౌను భానుఁడు వరిష్ఠవిలాసము గాళిదాసుఁడౌ
నానరయంగ హర్షుఁడు సుహార్షము బాణుఁడు పంచబాణుఁడౌ
నేనికిఁ గాదదిక్కవిత యిష్టవధూమణికౌతుకాప్తికిన్.

5. ఇందు చతుర్థపాదమున కర్థము— ఎవ్వనికి కవిత్వము ఇష్టవధూమణీకౌతుకము నియ్యదు! అని పాడకట్టుచున్నది. ఇట కవిత్వమునకు తుఱుము, కర్ణపూరము, విలాసము, హర్షము, మన్మథుఁడును చెప్పఁబడినవి. ఇవి కామినికిం గలుగునుగాని కవితకుం గలుగవు. కావున—కవితయనెడు నిష్టవధూమణి యెవనికిఁ గౌతుకమిడదు!— అని యన్వయముగా రచించుకొని యుండిన బాగుగానుండును, మూలానుగుణమ్మునగును.

మూ.—యస్యా శ్చోర శ్చికురనికరః కర్ణపూరో మయూరో
భాసో హాసః కవికులగురుః కాళిదాసో విలాసః
హర్షో హర్షో హృదయవసతిః పఞ్చబాణశ్చ బాణః
కేషాం నైషా కథయ కవితాకామినీ కౌతుకాయ.

ఇందు కవితాకామినీ అని సమస్తపదముగాను కౌతుకాయ అని వ్యస్తపదముగాను గ్రహింపవలసి యుండఁగా పంతులవారు కవితా అనివ్యస్తముగాను కామినీకౌతుకాయ అని సమస్తముగాను గ్రహించి చెడఁగొట్టినారు. అట్టి [కవితా] కామిని ఎవరికిఁగలదో వారికి కౌతుకము కొఱవడునా అని స్వారస్యము. కవుల యంతఃకరణము ప్రమోదమేదుర మని నటుఁడుచెప్పఁగా, సూత్రధారుఁడు ఈపద్యముచే ఆప్రమోదమునకుం గవితాకామినిని గారణముగా చెప్పినాఁడు. మఱియు—పంతులవారివిభాగముబడి 6. ఇష్ట విశేషణ మధికము, అసమర్థితము; తుఱుము అనిష్టవధూమణికుండదా? కవితయిష్టవధూమణి అని వ్యస్తప్రయోగమందు ఏకవిభక్తికతచేత విష.య్యభేదరంజనము లభించునని వాదమేని, ఆపక్షమందును కవితకు తుఱుములేనందునను వధూమణికి చోరుఁడులేమిచేతను అయ్యభేదరంజనము కడమవాక్యముతో నన్వయింపక యిష్టసాధకముగాక తక్కుచున్నది. ఈయాంధ్రీకర్తగారు సరిగానే యీశ్లోకార్థమును గ్రహించియుండిన 'ఏనికిఁజేయదద్ది కవితేష్టవధూమణి కౌతుకంబిలన్' అనునిట్టితెలుంగునం దెనిఁగించికొనియుందురు. "దద్ది" వీరి కవనమున కొకగుర్తుగా నుండును. "ఇదదేమొద్ది", "ఏయదియిద్ది" "గ్రందిదేది" ఇత్యాదులీగ్రంథములోనివి శ్రుతిసౌకుమార్యాదిగుణంబుల నీ" దద్దికి " సహోదరంబులే యని రసికులుగ్రహింతురు. మఱియు, 7. ధీరమయూరుఁడఁట, ఇతఁడెవరు? ఉత్తమయూరుఁడుకాఁడా? అగునెడల ఎవరికన్న ధీరుఁడు? చోరునికన్న ధీరుఁడా? కాఁడు; ఇతఁడు యతిధీరుఁడు, ప్రాసధీరుఁడుగాఁడు. యతిప్రాసపూరణములుగా రసభంజకములను—ధీర, వరిష్ఠ, సౌనరయంగ, సు—అనువీనిని నింపుకొని, 8. "కవికులగురువ" ను కాళిదాసవిశేషణమును, 9. "హృదయవసతి" యను బాణ పంచబాణ విశేషణమును కోలుపోవుట అనుకంపనీయముగా నున్నది.

[10] ఆ॥ కాదుబ్రహ్మవిద్యకాదురాజ్యేందిర । గానికవులకవునుగవితలలిత
160 జోకనిడఁబడుచునులోకోత్తరునికయి।కూఁతురీతిఁగూర్చుఁగూర్మిఁబేర్మి.

ఈపద్యమునకు అర్థము:—కవులకు బ్రహ్మవిద్య లలితగాదు, రాజ్యేందిర లలితగాదు, గాని, కవిత లలితయగును; [ఏలయన], కవిత లోకోత్తరుని గడబడపెట్టుచు కూఁతువలె కూర్మిఁబేర్మిఁజేయును.— ఈవాక్యములభంగిని చూడఁగా కవులకు

ద్యారాజ్యేందిరలు లలితలు గావనియు కవితయే లలితయనియు నుపన్యసించుటగాను, అందుల కుపపత్తిగా వానియందు లేనిదియు కవితయందుఁ గలదియు నగువిశేషమునుగా, 'లోకోత్తరపురుషుని కర్పితయై కూఁతువలెఁ గూర్మిఁబేర్మిఁగూర్చుటను చెప్పుటగాను, అగపడుచున్నది.—ఇట బ్రహ్మవిద్యారాజ్యేందిరలు కవులకు లలితలు గానే కావని యభిప్రాయమా? ఇవియులలితలే, అయినను కవిత వీనికన్న లలిత యని యభిప్రాయమా? కానేకావనుపక్షమున, కవులు కేవల పామరజంతువు లనియు అకుశలు లనియు నర్థము కలుగుచున్నది. శంకరాదులకును మాతృగుప్తాదులకును ఈమాట చెల్లునా! ఇది యసంగతము. వానికన్న కవితయే లలితతర యనుపక్షమున, అందులకై ఉత్తరార్థమునఁజెప్పినయుపపత్తి వానియందు లేనివిశేషముగాఁగదా యుండవలయును? అట్లులేదు. బ్రహ్మవిద్యారాజ్యేందిరలును లోకోత్తరుని కర్పితలై హర్షమిడునవే. బ్రహ్మవిద్యను లోకోత్తరపురుషుని కర్పించుటయనఁగా బ్రహ్మాత్మైక్యానుసంధానమే, అందు ఆనందము ప్రసిద్ధము. రాజ్యేందిరను లోకోత్తరుఁడగు పుత్త్రిని కిచ్చుటయందు ఆనందముచెప్పవలయునా? ఇట్లీవిశేషము వానియందులేనిదిగాదు గావున వానికన్న లలితతరయను పక్షమ్మును సంగతపడలేదు. ఉత్తరార్థము ఉపపత్త్యుపన్యాసము కాదేని, వర్ణనామాత్రమా? మూఁటికిని వర్ణనయా, కవితకుమాత్రమా? కవితకుమాత్రమనుటకు ఆపదము ఉత్తరార్థమునలేదు. మూఁటం బ్రతిదానికిననుచో అలలితములనుంగూడ వర్ణించినఫలమేమి? అన్నియునట్లు హర్షదములేయయినను కవులకు కవితయేప్రేష్ఠయని యభిప్రాయ మందురేని, ఆపక్షమున, ఉత్తరార్థమును పూర్వార్థముగా మార్చి "కూర్చుఁ గూర్మిఁబేర్మి" యనుభాగమును 'కూర్మిఁ గూర్చుచున్న' అని[illegible]కొన్నచో ఆయభిప్రాయము విశదమగును. అట్లులేదుగావున అదియే యభిప్రాయమనుటకు వలనుగాకయున్నది. ఇట్లీపద్యము ఎల్లవిధముల నసంగతముగానున్నది. దీనివంటి యసంగతవాక్యమును నేనొకదానిం గల్పించెద;—"బ్రహ్మ కాఁడు, హరి కాఁడు. శివుఁడు భక్తులకు మంచివాఁడు అగును, ఉపాసించిన వరమిచ్చును."—సరిచూచుకొనుఁడు.

మూ.—న బ్రహ్మవిద్యా న చ రాజ్యలక్ష్మీ స్తథా యథేయం కవితా కవీనామ్
లోకోత్తరే పుంసి నివేశ్యమానా పుత్త్రీవ హర్షం హృదయే కరోతి.

లోకోత్తరే పుంసి నివేశ్యమానా పుత్త్రీవ, లోకోత్తరే పుంసి నివేశ్యమానా ఇయం కవితా కవీనాం హృదయే యథా హర్షం కరోతి, బ్రహ్మవిద్యా హృదయే హర్షం తథా న కరోతి, రాజ్యలక్ష్మీ ర్హృదయే హర్షం తథా న కరోతి.— అని యన్వయింపఁదగును. లోకోత్తరవరప్రశస్తయైన కూఁతురువోలె లోకోత్తరనాయక నివేశితయైన

యాకవిత కవులడెందమునకు ఎట్లు ఆనందమిడునో, బ్రహ్మానుసంధానము డెంద మునకు అట్లు ఆనందమిడదు, రాజ్యలక్ష్మియు డెందమునకు అట్లు ఆనందమిడదు.— అనియర్థము. యతినృపతులకు బ్రహ్మానందరాజ్యానందములకన్న, పుత్రికను లోకోత్తరవరునికిచ్చు నానందము తండ్రికిని, కవితను లోకోత్తరపురుషునికిం గూర్చు నానందము కవికిని, ఉత్కృష్టములని భావము. ఈయర్థము ౭-వ పుటలో జనకునిం గూర్చి దాల్భ్యాయనుఁడు "ఈరాజు...లేనివాఁడాయెను" అని పల్కినవాక్య మునకు అనుగుణముగా నున్నది. మూలములో యథాతథా శబ్దములచేత హర్ష తారతమ్య మేర్పడుచున్నది; యథోక్త కవితానంద కన్యాదానానందములు బ్రహ్మా నంద రాజ్యానందములకన్న నెక్కుడని వానియుత్కర్ష కథితమయినది. మూలశ్లో కములో బ్రహ్మవిద్యారాజ్యలక్ష్ములును కరోతిక్రియకు కర్తలుగానున్నవి. ద్వితీయ పాదమందలి కవితయు దానికే కర్త. పంతులవారికిశ్లోకమున నన్వయము బొత్తిగా తెలియలేదు. 1. బ్రహ్మవిద్యా రాజ్యలక్ష్ములు కరోతికి [హర్షకరణమునకు] కర్తలని గ్రహింపలేక, 2. వానికి కరోతితో సంబంధములేదనియు బ్రమిసి, 3. ఇంతియగాక కవితకుంగూడ కరోతితో సంబంధము లేదని తలఁచి, శ్లోకపూర్వార్థమునెల్ల నొక సంపూర్ణవాక్యముగా గ్రహించి, ఆపూర్వార్థము సంపూర్ణవాక్యమయినచో నేమి యర్థమగునో ఆయర్థముగా దానిని తెనిఁగించినారు. ఆభ్రమచేత తెనిఁగించినచో పూర్వార్థము 'కాదు బ్రహ్మవిద్య కాదు రాజ్యలక్ష్మి, కవులకు కవిత యెట్టిదో అట్టిది,' అనఁగా, 'కవులకు కవిత యెట్టిదో, బ్రహ్మవిద్యయట్టిదికాదు, రాజ్యలక్ష్మియు అట్టిది కాదు' అనఁగా, 4. 'కవులకు కవిత లలితయగును బ్రహ్మవిద్యారాజ్యలక్ష్ములు లలి తలుగావు,' అనియేని 'బ్రహ్మవిద్యారాజ్యేందిరలకన్న కవులకుం గవితయే లలిత,' అనియేనియుండదా, తాత్పర్యమగును. [ఈతుది రెండుతెఱంగుల తాత్పర్యములో జఘన్యమునే పంతులవారు వ్రాసికొనియుండుట యొక యాశ్చర్యముగాదు]. పూ ర్వార్థము నిట్లు దగ్ధపటలముచేసి, ఉత్తరార్థమునకును పూర్వార్థమునకును సంబంధ ముకనలేక, 'మూలమందున్నది యున్నట్లుచేసిపెట్టుదునుగాక, అర్థసమన్వయార్థము విద్యార్థులు తన్నుకొనిచావనీ' యని పంతులవారు 5. ముక్కికిముక్కిగా ఉత్తరార్థ మును తెనిఁగించిపెట్టినారు. 6. యథా 7. తథా శబ్దములు ఉత్తరార్థమందలి కరోతి క్రియకే విశేషణములని యెఱుంగనేరరైరి గదా. సంస్కృతసాహిత్యమఁట; ఎక్కడ నున్నదో దివ్వటీలు వెలిఁగించి వెదకుఁడు?—ఇప్పటికి ఉత్తవిత్త్వముం బరికించితిమి.

ఇఁక కవితాతత్త్వ విత్త్వముం బరికింతము.—8. 9. 'కూర్చుఁ గూర్మిఁ జేర్మి'—కూర్మిచేఁ జేర్మిని గూర్చునని యర్థమా? పేర్మిచేఁ గూర్మిని గూర్చునని యర్థమా? కూర్మిని పేర్మిని రెంటినిం గూర్చునని యర్థమా? ఇంత ప్రయాసమేల

మూలముంగని యెఱుంగరాదా యనిన, మూలమునకును దీనికిని సంబంధముకలదా? మూలములో 'హర్షం హృదయే కరోతి' అని యున్నది, ఇత్తెన్గులో హృదయే ఎగ వేయఁబడినది, 10. హర్షమనఁగా కూర్మియుంగాదు పేర్మియుంగాదు. 'కూఁతురీతె నెవను గూర్చునెలమి' అన్నచోఁ గొంచెమేని మూలమువలె నుండును. మఱి వీరు మూలమును సరిగా గ్రహించినచో తెన్గువాక్యమెట్లుపడునన :—

'అట్లు కూర్పుచు బ్రహ్మవిద్య, కూర్పుదు రాజ్యేందిర, ఎట్లు కవులకు కవిత జోక నిడఁబడుచును లోకోత్తరునికయి కూఁతురీతె నెవను ముదముఁ గూర్చునో.'

ఇది గీర్వాణభాషావాక్యక్రమము. తెనుఁగులో ఎట్లుపదఘటితవాక్యము ముందురావల యును, అట్లుపదఘటితము పిమ్మట రావలయును. ఎట్లన :—

'ఎట్లు కవులకు కవిత జోక నిడఁబడుచును లోకోత్తరునికయి కూఁతురీతెనెవను ము దముఁ గూర్చునో అట్లు బ్రహ్మవిద్య గూర్పుదు రాజ్యేందిరయుఁ గూర్పుదు.'

దేనిని గూర్పునన, ముదమును గూర్పునని విశదమే. ఎంతమంచిమూల మెంతపాడయి నదో విశదమైనదా? హా! జయదేవా!

౭ - పుట.

ఆహా! భగవంతుఁడగు యోగీశ్వరుని యనుగ్రహమహిమ! ఎందువలన నే
[2] నిటువంటివానియొక్కయు మాటలఁ దేటపఱుచుకొనునట్టి యుత్కృష్టసిద్ధి
162 ని బడసినాఁడనో! అందువలన నివి పలుకుపలుకుల నన్నిటి నాకర్ణించుచు
న్నాఁడను.—

మూ.—అహో భగవతో యోగీశ్వరస్య ప్రసాదమహిమా! యేనాహమేవం విధానా మపి వచనావబోధమధురాం సిద్ధి మాసాదితవా నస్మి। తదాకర్ణ యామి తావ త్క్రమేతా వాలపత ఇతి॥

1. ఎందువలన—మూ. యేన, ఏయనుగ్రహమహిమచేత అనియర్థము. తెనుఁగు లో ఎందువలన అందువలన అనుటచే ఎందువలనకు పూర్వవాక్యముతోసంబంధమును తెనుఁగుకవి యుద్దేశించిన ట్లగపడదు. సంబంధములేనిచో ఆయోగీశ్వరుఁడు చేసిన యనుగ్రహమేమో తెలియదు, కావున దానిని స్తుతించుట యసంబద్ధమగును. 'ఎందు వలన...బడసినాఁడనో' అను వాక్యము ఆయనుగ్రహమును చెప్పుటకే గ్రథితమయి నది, దానికి అనుగ్రహమహిమతో సంబంధమేగాని, తరువాతి వాక్యముతో ప్రత్యేక సంబంధములేదు. "ఆహా...నాఁడనో" అను వాక్యమెల్ల తర్వాతి వాక్యముతో సంబంధపడియున్నది. అందువలన ననఁగా, 'ఆయనుగ్రహముచేత నేను ఇట్టిసిద్ధుల'

పడసినాఁడను కావున అని యర్థము. కావున 'ఎందువలన' ననుట సరిగాదు, 'ఏ యనుగ్రహమహిమచేత' నని యర్థముగా, 'దేనిచేత' అని యుండవలయును. 2. 'అందువలన' అనక 'కనుక' అన్నచో సరిగా ససందిగ్ధముగా నుండును. 3 ఆకర్ణించుచున్నాఁడను—'ఆకర్ణించెపనుగాక' యనవలయును. ఎందువలన అందువలన అనుచో వీరు తప్పినారని ఈయాకర్ణించుచున్నాఁడను తెలుపుచున్నది.

1. సత్—య. సద్భుజతతి రోతఁగానున్నది.

[2] ఆ॥ లంకకేనికయిబలంబునంబలమఱు । వెండికొండకంటెవెలయుబలిమి
164 గులుగునెద్దిముజ్జగంబులనేనందు । సఫలముగనెనర్తుసద్భుజతతి.

ఇందు ప్రథమపాదమెల్ల సమూలకము, పంతులవారు ఎక్కువగా వేసికొన్నది, అదియే పద్యమునెల్లం జెఱిచినది. ఎట్లన—2. బలమఱు—బలిష్ఠముకంటె బలిష్ఠమునుగోరుట తన బాహువుల బలిష్ఠతను స్థాపించునుగాని, దుర్బలముకంటె బలిష్ఠమును గోరుట అట్లు స్థాపింపదు. పంతులవారు అమూలకమయిన లంకాపతిప్రస్తావ మిట చేయుట బాణుఁడు రావణునికన్న బలాఢ్యతను చూపఁగోరెనని తెలుపుటకుఁ గాబోలు. అట్టి యుద్దేశ్యమేని, రావణునిచే బలమఱినదానికన్న బలిష్ఠమును కోరుట సరిగాదు, ఈబలిష్ఠమునుగూడ రావణుఁడు బలమఱఁ జేయలేఁడా? చేయలేఁడని నిశ్చయమేమి? చేయఁగలఁడేని బాణుని కుత్కర్ష మెట్లుసిద్ధించును? కావున నిట 'రావణుచే బలమఱు' అని చెప్పఁగూడదు, 'రావణుని బలమఱఁజేయు' అని చెప్పవలయును. "లంకకేనికయిబలంబు నట్టిటు సేయు" అని దిద్దుకొన్న సరిపోవును. బాణుఁడు మహోద్ధతుఁడు లంక కేనికి లేనియపకర్షనే చెప్పఁజూచువాఁడే.

౯ - పుట.

[9] క॥ ప్రీతిందమతమదిక్కున । భూతలపతులున్నపీఠపుంజముపొలుచున్
173 సీతాస్వయంవరముఁగనఁ। గౌతుకమునఁగూడినట్టికడలగమియనన్.

1. ప్రీతిన్— ఇది ప్రాసపూరణార్థము పదమొకటి దొరకెనుగదా యను ప్రీతి. సీతాకౌతుక శబ్దములు రెండును మూలమందేగలవు. అవి రెండుప్రాసములకనుకూలించినవి, ఇంక రెంటికిఁ దడవవలయును. రాజ్ఞామ్ అనుదానిని భూతలపతులని యనువదించుటచే మూఁడవప్రాసము కుదిరినది. ఇఁక నాలవప్రాసము కుదిరినచో కవికత్యంతప్రీతి యగును, అట్టితఱి నాప్రీతిశబ్దమే కుదిరినది. ఇఁకప్రీతిగ్గాకేమి? ఈ రాజులు ప్రీతితోనే కూర్చున్నారో, ప్రతిష్ఠకేవచ్చి కూర్చున్నారో తెలియునా? ఇప్పదమిట నుత్ప్రేక్ష్యమాణార్థపోషకముగామిచేతనే నిర్మూలమని తెలియుచున్నది. సీరసఘటితియిది. పిమ్మట కౌతుకముగా నుత్ప్రేక్షింపఁబడినది యాప్రీతిగాదు సుమా.

2. పీఠ—మూ. మఞ్చ. తత్కాలమందు రాజులు సముపవిష్టులైయున్న పీఠవిశేషములయిన మంచములను చెప్పక పీఠసామాన్యమును చెప్పుటయు నీరసీకరించుటయే. 3. భూతలపతులు—మూ. రాజ్ఞాం నివహేన, రాజనివహము మూలోక్తము. దిక్కులే వచ్చినవో యనునుత్ప్రేక్షకు నివహము చెప్పినం బోషణయగును, ఎందఱు రాజులు వచ్చినారనఁగా ఆయాదిక్కు దిక్కుగానే కదలివచ్చినదో యనునట్లుండెను, అని నివహమహత్త్వము ఉత్ప్రేక్షాతాత్పర్యము. కాన నివహత్యాగము తాత్పర్యాగ్రహణమును సూచించుచున్నది.— 4. తమతమ దిక్కున— మూలములో స్వాంస్వాందిశమ్ అనుదానియందలి స్వశబ్దములు రాజులకు చెప్పినవిగావు, నివహమునకు చెప్పినవి, అశ్లేషితవతాయను విశేషణము నివహమునకు చెప్పినదే, అదే స్వాంస్వాంపదములు నివహమునకే చెందినవని తెల్పుచున్నది. ఏదిక్కునివహము ఆదిక్కున స్వయంవరశాలలో మంచము లెక్కఁగా, అనఁగా తూర్పురాజనివహము తూర్పుమంచలను, దక్షిణంపురాజనివహము దక్షిణంపుమంచలనుగా ఎక్కఁగా నని యర్థము. ఆయర్థపుష్టియెల్ల నివహమునుమానుటచేత పాడయినది. 5. పుంజము— మూ.[మఞ్చావళీ]వలయమ్. పుంజమనఁగా ఉత్తగుంపు, ఉత్తగుంపునే చెప్పుచో రాజులు తమతమదిక్కుననున్నా రన్నందునం బ్రయోజనమేమి? ఏదిక్కున నెవరున్న నేమి, గుంపేయగునుగదా. ఉత్తగుంపు వివక్షితముగాదుగాన జయదేవకవి వలయమన్నాఁడు, ఒకదానిప్రక్కనొకటిగా వరుసగా వలయముగా ఒంటిసరపుహారము వలె స్వయంవరశాలయందు వేయించియుండిన మంచములు అని యభిప్రాయము; సర్వము పుంజమనుటచే నాశితము. 6. పైగా, పుంజమనుటచే నిఱుకటముగా పీఠములను ఏక్రమమునులేక వేసిరని అకౌశలంబును, శాలయందు విశాలతాదారిద్ర్యంబును, సూచింపఁబడుచున్నవి. 7. కడలగమి— మూ. దిశాం చక్రవాళమ్. దిక్శబ్దముయొక్క స్త్రీలింగస్వారస్యముచేత తమచెలికత్తెయొక్క వివాహమును జూచుటకు చెలికత్తియలు మూఁగినట్లు అని సమాసోక్తిప్రకారంబున స్ఫురించుచున్న సరసార్థము కడలనుటచే పలాయితముగదా. అంగనలకు [దిగంగనలకు] కౌతుకము చెప్పినం గలుగు రససౌభాగ్యము, ఉత్తకడలకుం జెప్పుటలోఁ గలుగునా! 8. గమి— తూర్పుదిక్కు పడమటను, పడమటిదిక్కు తూర్పునను ఈరీతిగా వచ్చిపడినచో గమి యనందగును. అప్పుడు దిక్కులని తెలియనే తెలియదు. ఎక్కడిదిక్కు అటువైపుననే అని తెలియుటకును ఎనిమిది దిక్కులును [స్వర్గపాతాళగులు ఇటకు రామిచే] చుట్టువారి నిలిచినవనియు సూచించుటకును చక్రవాళపదము ప్రయుక్తమైనది. గమి యనుటచే ఆస్వారస్యము చెడినది. 9. కూడినట్టి— మూ. పుఞ్జీకృతాకృతి, కూడుటలో వరుసయేర్పడదు; పుఞ్జీకృతాకృతియని చక్రవాళమునకు విశేషణము చేయు

టుచేత [దిక్కు-లకుచేయిమిచే], పెద్దదిగానున్నదిక్చక్రము తనయందలిపరస్పర స న్నివేశ విశేషమేమియు మాఱకుండ దూరములు మాత్రముతగ్గి చిన్నచక్రమువలె నయి నదనియర్థము స్పష్టపడుచున్నది. కూడినట్టి యనుటచే నది నష్టపడినది.

మూ.—స్వాం స్వాం దిశం శ్రితవతా నివహేన రాజ్ఞా
ముక్తాంకుశావళివలయ మాకలితం విభాతి
సీతాస్వయంవరవిలోకనకౌతుకేన
పుఞ్జీకృతాకృతి దిశా మివ చక్రవాళమ్.

వెండియు నితండెవండు? దవ్వుగఁ దొలఁగింపఁబడిన బంగరు కడియము

[4] 177 లచేతఁ దెలుపఁబడిన తన సింగాణిగొనముతాఁకువలనం గలిగిన కాయ లచాయచే నందమైన బుజమును గనుఁగొనుచున్నాఁడు:—

మూ.—అయం పునః కో యః కిల దూరావసారిత కనక కటక ప్రకటిత ధను ర్గుణ కషణ లేఖాముణ్డనే భుజదణ్డే విలోకయం స్తిష్ఠతి.

1. బుజమును—దీని ప్రకృతియైన భుజశబ్దమునకు మూఁపుమొదలు వ్రేళ్లతుద వఱకుం గల యవయవమెల్ల నర్థమైనను, ఈవికృతికి మోఁచేతికి పైభాగము మాత్రమే అర్థముగా వ్యవహారములో నగపడుచున్నది. మోఁచేతికన్న పైదైన భుజభాగము నకు మూఁపు వెలిగా దండయని పేరు. దండయు మూఁపునుంజేరి బుజమనఁ బడును, ప్రగండమని సంస్కృతము; మోఁచేతి క్రిందిభాగమునకు ముంజేయి యనిపేరు, ప్రకోష్ఠమని సంస్కృతనామము. బుజమందు నారికాయలున్నట్లు ఈ వచనములో పంతులవారు వ్రానీయున్నారు. నారికాయలకు బుజమందు ప్రసక్తి యగపడదు. నారికాయలు ప్రకోష్ఠమందుఁ గలుగును, కవులును అట్లే వర్ణింతురు. "అనతిలుళితజ్యాఘాతాఙ్కమితి— జ్యాఘాతేనప్రకోష్ఠస్యకిణితత్వేన" అని శాకుం తల వ్యాఖ్య. "జ్యాఘాతః కార్ముకస్య స్పృశతి కరతలమ్"—ప్రసన్న రాఘవము. "ధిజ్మౌర్వీగుణ కర్షణోల్బణకిణ గ్రన్థిర్మమాయం కరః"—అనర్ఘరాఘవము. కరము మోఁచేతికి క్రిందనేగాని మీఁదఁగాదు. బాణప్రయోగము చేయునపుడు అర్జునుఁడు, ఏచేత వింటిబద్దయున్నదో ఆప్రకోష్ఠమునకు తగులునుగాని దండకు ఏవిధమునం దగు లునో బోధపడకున్నది.—మఱియు బంగరుకడియములు ఈకాయలను మఱఁగించి యుండినట్లు చెప్పంబడి యున్నవిగదా, ఆ బంగరుకడియములు సందికడియములా? మూలములో కనకకటక యని యున్నది. "కటకం వలయో స్త్రియామ్" అను దో నమరవ్యాఖ్య రామాశ్రమీయములో కటకవలయశబ్దములు ప్రకోష్ఠాభరణములని చెప్పఁబడియున్నది. తెలుఁగులిపిలో ముద్రితమైన ప్రసన్నరాఘవములో కంకణ

శబ్దమున్నది. “కఙ్కణం కరభూషణమ్” అమరము. కావున నీ బంగారు కడియములు సందికడియములు కావు; పంతులవారు సందికడియము లని భ్రమినీ బుజమును అని ప్రయోగించియుందురా? లేక అచ్చ తెనుఁగు పెట్టవలయునను నియమము నుల్లంఘింప నిచ్చగింపక బుజశబ్దమును బాహ్వర్థకముగా ప్రయోగించినారా? ఈ సందేహము తీఱుటెట్లు? ఈ వాక్యమున కర్థమేర్పడుట యెట్లు? ఎక్కడి పాడుటచ్చ తెలుఁగునియమము వచ్చినది!—మఱి 2. బుజమని యేకవచనము, 3. కడియములని బహువచనమును ప్రయుక్తములు.—ఒక బుజమునకే పెక్కుకడియములేని, దండగడియములు గావలయు, ఆపక్ష మసంగతముగదా. ముంజేతనే పెక్కుకడియములు, స్త్రీలు గాజులు ధరించునట్లు, పురుషులు ధరింతురా? అట్టి యాచారములేదు.—కాన భుజములని బహువచనమేని చేయవలయును [ఈ రాజు సవ్యసాచి గాఁబోలును], లేదా కడియమని ఏకవచనమేని చేయవలయును [ఇదే సరిగానుండును, సవ్యసాచులు అరుదుగదా]. 4. తొలఁగింపఁబడిన—తొలఁగింపఁబడిన యనుటచే తీసివేయఁబడిన యని యర్థము ప్రథమోపస్థిత మగుచున్నది, అది వివక్షితముగా నోపదు, ఎగఁద్రోయఁబడిన యనుట మేలు.

౧౦ - పుట.

1. కడఁక—ప్రా. 2. రుచిర—య. 3. సు—పా.

తే॥ కడఁకముక్కంటివింటినెక్కిడెడువేడ్క
రోమహర్షణముంగలరుచిరబాహు
[3] 185 లవనిజాలోకనసుకుతూహలవికటిత
హృదయులగుచున్నవారు పేండ్లెల్లయెడల.

మూ.— కామారికార్ముకవికర్షణకౌతుకోర్మి
రోమాఞ్చితద్విగుణపీవరబాహుదణ్డాః
సీతాకరగ్రహమిళత్కుతుకాతిమాత్ర
విస్తార్యమాణహృదయాః పరితో నరేన్ద్రాః.

4. రోమహర్షణముంగల— అకర్మక ధాతుయోగమున కర్మద్వితీయ యెట్లుగలుగును! 5. రోమహర్షణముంగల రుచిరబాహులు— రోమహర్షణము బాహువులందుఁగలిగినదని మూలములోనున్నది, పంతులవారియభిప్రాయంబు నదియ గానోపును, కానిచో రుచిరబాహులని బాహువులం బేర్కొననేల? బాహువులు రుచిరములు, రోమాంచ మేమో అన్యావయవములయందుఁ గలిగినది [బాహువులందుఁ గలుగలేదు], అని యభిప్రాయమేని, బాహుప్రశంసవలన నిటనేమిఫలము? వీరులని ప్రస్తు

తించుటయే ఫలమని యుత్తరమేని,పంతులవారు ఏతన్మూలమయిన రోమాఞ్చితద్విగుణ పీవరబాహుదణ్డాః అను సమాసమును రోమాఞ్చితద్విగుణాశ్చ తే పీవరబాహుదణ్డాః అని విడఁదీసికొనియుందురు. తద్గతమైన పీవరబాహుదండమును బహువ్రీహిగానే గ్రహించి యుందురు. అదియే జయదేవహృదయమగుచో ఈరెండు సమాసములను భిన్నసమాసములనుగానే యుంపక మఱల నేకసమాసము చేసినఫలమేమి? ప్రలపితమా? కాదు, బాహువులందే రోమాంచము అనుపక్షమున, అర్థము మూలానుగుణమేగాని సమాసముమాత్రము ఇంతవఱకు శాస్త్రములలోలేని యొకయద్భుతబహువ్రీహి యగును. ప్రమాణములేదని భయపడవలదు, "కోకిలయాఁకలికూడగునధరెర" యని ప్రయోగములేదా! వ్యాకరణజ్ఞానము శివాలాడుచున్నది. మఱియు, విల్లెక్కు-వెట్టుటకు బాహువులే సాధనముగాన తదర్థమై యవి రోమాంచితము చాల్చినవన్న సొంపుగానుండునుగాన బాహువులకే రోమాంచితము చెప్పుటసరి, బాహువులుగలవారికి చెప్పుటసరిగాదు, కావున వ్యాకరణజ్ఞానము శివాలాడు నద్భుత బహువ్రీహి పక్షమే యర్థపక్షముగా నున్నది. ఇదియే పంతులవారి పక్షముగా నుండుననుటకు ఎక్కు-డెడువేడ్క-గమకము! రసాభాసము! పద్యమున నర్థసౌభాగ్యము:—6. రోమాఞ్చితద్విగుణపీవరబాహుదణ్డాః 7. కౌతుకోర్మి విస్తార్యమాణహృదయాః—అను విశేషణములచే మూలకారుఁడు—తత్పూర్వమే లావుగానున్న బాహువులు, విల్లులాగవలయునను వేడ్క-చేఁ గలిగినగగుర్పాటుచేత మునుపటికన్న రెండింతలు లావయినవనియు, పూర్వమే విశాలమైయున్నహృదయములు సీతాదర్శన కుతూహలముయొక్క- తరంగముల [పోటు] చేత మునుపటికన్న అతివిస్తారముగా విరివిచేయఁబడుచుండినవి, అనఁగా కుతూహలముచే వక్షఃస్థలములు మునుపటికన్న నెక్కు-వగా విస్తరిల్లినవి, అనియు, వర్ణించినాఁడు. ఆవర్ణనయెల్ల 'రుచిర' యనుటచే సగమును 'వికట' యనుటచే సగమును ఇంకిపోయినదా లేదా! రుచిరవిషయమున నిస్సందేహము. వికటయనఁగా విశాలమనియొక యర్థమున్నను ఇటనదియే యనుటకు గమకములేదు. రుచిరయనుచో సరిగాతెనిఁగించియున్నయెడల నదియిట గమకమగును. మఱి వికటిత మనఁగా వికృతముగాఁజేయఁబడిన దనియో మఱియేదనియో యర్థముగాగోచరించును; కాన నీపద్యము పాడైనదనుటకు సందేహములేదు. 8. ఎల్లయెడల—మూ. పరితః, చుట్టును అంతట నని యర్థము. ఇంతకు పూర్వము మఞ్చావళీవలయన్ దిశాంచక్రవాళమ్ అని వచ్చియున్న వర్ణనలకు పరితః [చుట్టును అంతట] అనుదానివలె, ఎల్లెడల ననుట సరిపడదు.

గంధపుఁ బూఁతచేతఁ దెల్లనైన తనబుజములతోఁ బోల్పఁబడిన చిలువఱేని
[2] మేనిజిగిగలవాఁడు —
187 మూ.—మలయజరసధవళితనిజభుజదణ్డవిడమ్బిత భుజఙ్గరాజశ్రీః.

1. బుజములతోఁ 2. బోల్పఁబడిన—భుజములచేఁ బోలఁబడిన అనవలయును. పోల్పఁబడిన యనినచో, ఎవరు పోల్చినారు? ఆవిషయ మప్రసక్తమేని ఆయాకాంక్షం బుట్టించుట సుప్రసక్తమా? కాన ప్రేరణార్థకమిడుట తప్పు. మూ. భుజదణ్డవిడమ్బిత. విడంబించుటయనఁగా పోలుటగాని [అప్రేరణమున] పోల్చుటగాదు. "పురమొప్ప న్మహికంఠహారతరళస్ఫూర్తి న్విడంబించుచున్" పెద్దనగారు. "విడమ్బయతి దాడిమీకుసుమమత్ర సాత్రామణే" [తూర్పు దాడిమపుష్పమును పోలుచున్నది]. బిల్హ. "వపుఃప్రకర్షేణ విడమ్బితేశ్వరః"—రఘు. "విడమ్బితేశ్వరోనుకృతపినాకీ" మల్లి. "ఋతుర్విడమ్బయామాస నపునః ప్రాపతచ్ఛ్రియమ్" రఘు. "విడమ్బయామాసానుచకార" మల్లి. "ఆసారసిక్తక్షితిబాష్పయోగా న్మామక్షిణోద్యత్ర విభిన్నకోశైః, విడమ్బ్యమానా నవకన్దలైస్తే వివాహధూమారుణలోచనశ్రీః." రఘు. "విడమ్బ్యమానానుక్రియమాణా" మల్లి. "విడమ్బయత్యస్తనిమగ్నసూర్యమ్" రఘు. "విడమ్బయత్యనుకరోతి" మల్లి. పంతులవారు తులితభుజఙ్గ యను నాంధ్రలిపిముద్రణపాఠమునే యనుసరించియుండినను, ఆపక్షమందును, అప్రసక్తముగానే ప్రేరణార్థముకల్పించుకొన్నారు. ఇట తులయతియందలి ణిచ్చు తత్కరోతిణిచ్చుగాని ప్రేరణణిచ్చుగాదు. "ప్రాసాదాస్త్వాం తులయితు మలంయత్ర తైస్తైర్విశేషైః" మేఘ. "స వర్ధిష్ణుం విష్ణుం కలితపరచక్రం తులయితా" హంస. "తులయితా=అనుకరిష్యతీత్యర్థః" టీక.

శా॥ ఆకర్ణంబుగనీడ్చునీహరధను ర్జ్యావల్లిజ్యామండనుం
[8] డేకల్యాణగుణుండువానికడకే యింపొంపఁగన్వచ్చుఁదా
195 క్ష్మాకాంతాత్మజ మందయానదరకూజత్కాంచికాశ్రోణియై
యాకర్ణాక్షిమహోత్సవంబుకొఱకాహాభాగ్యమెవ్వానిదో.

మూ.—ఆకర్ణాన్తం త్రిపురమథనోద్దణ్డకోదణ్డసద్ధాం
మౌర్వీ ముర్వీవలయతిలకః కోపి యః కర్షతీహ
తస్యాయాస్తి పరిసరభువం రాజపుత్రీ భవిత్రీ
కూజత్కాఞ్చీముఖరజఘనా శ్రోత్రనేత్రోత్సవాయ.

త్రిపురమథనముచే నుద్దండమయిన (యీ) కోదండమునకుం గట్టియున్న (యీ) యల్లెత్రాటిని ఇందు ఏ భూపాలపుంగవుండు చెవివఱకు లాగునో అతని

చెంతకు మెరయుచున్న మొలనూలిచేత వాచాలమైన శ్రోణిగలదై వచ్చుచు రాజపుత్త్రి అతనికి శ్రోత్రనేత్రములపండువుకై యగును.—అని శ్లోకార్థము.

ఇందు సీతాకృతిచే నేత్రోత్సవ మగును, శ్రోత్రోత్సవము దేనిచేత? కాంచికాధ్వనులచేత. ఆకాంచికాశింజితములు ఇతరులకు భగ్నమనోరథులకు వినఁబడవా? వినఁబడినను వినఁబడునుగాని, వానికి శ్రోత్రోత్సవము నొసంగవు, పైగా తాపమునే యొసంగును; అతనికిమాత్రము శ్రోత్రోత్సవము నేయును, కావున నతనివిషయమైయవి 'నీదాననేను' అనుసీతాంకితములుగా వినఁబడునని స్వారస్యము. ఇదియెల్ల పద్యములో సీతకే శ్రోత్రోత్సవము అనునన్వయమున నిర్మూలమైనది. ఆకర్ణాక్షీ మహోత్సవంబుకొఱకు—(క) ఇట తచ్ఛబ్దము అర్థభంజకమైన తచ్ఛబ్దార్థక సర్వనామమా? అర్థభంజకపాదపూరణములు యతిప్రాసపూరణములును వీరిగ్రంథములందు భూయస్తరములేగదా. (ఖ) ఆకర్ణాక్షీ [=కర్ణములవఱకు (వ్యాపించిన) నేత్రములు గలది] యని జనకాంతాత్మజకు విశేషణమా? (గ) చెవులవఱకు వ్యాపించినవైన యక్షులయొక్క మహోత్సవముకొఱకు అని ఆకర్ణాక్షీశబ్దము కర్మధారయమాత్రమా? ఈమూఁడు వికల్పములలో ప్రథమము కడమరెంటికన్న జఘన్యముగాన దానిం ద్యజింతము. కడమ రెండువికల్పములును మూలమునుండి సంపాదనీయములే. ఆ శ్రోత్రనేత్రా+ఉత్సవాయ అని భిన్నపదములుచేసిన రెండవవికల్పమగును. ఆశ్రోత్ర నేత్రోత్సవాయ యని యేకసమాసముగాఁగొన్న మూఁడవ వికల్పమగును. (ఘ) శ్రోత్రనేత్రోత్సవాయ యని ఆర్జవహీనముగా అక్లేశముగా నొకభేదము లభించుచున్నది. ద్వితీయతృతీయవికల్పములందు, మహోత్సవంబుకొఱకు వచ్చుననుటచే వచ్చువారికే మహోత్సవమని భాషాస్వభావముచేత నేర్పడుచున్నది. అందువలన ఉత్సవము సీతకే అనునీకపనములో ఆకర్ణాక్షీయను విశేషణమునకు గొప్పలైన తన కనులకు ఉత్సవమగునట్లుగా అని సీతాన్వయిగా స్వారస్యముచెప్పవలయును. సీత యారాకొమరుని తనవెడంపకన్నులు నిండార విప్పిచూచునేని యీవర్ణన సొబగుగా నుండును, అట్లు చూడదు గదా.

కాత్స్న్యేన నిర్వర్ణయితుం చ రూప మిచ్ఛన్తి తత్పూర్వసమాగతానామ్
న చ ప్రియేష్వాయతలోచనానాం సమగ్రపాతీని విలోకితాని.— కాళి.

ఆ॥ తోకచుక్కలఁబోలువృక్షోయజములు। వెలితిలేకుండమిబోఁటిచెలులఁజూచుఁ
గాంతవీక్షింపదరగంటఁగానిమమ్ము। నేముచేసినయపరాధమేమిచెపుమ.—నైష.

కావున సీతాక్షివర్ణనమతము అప్రాప్తము. మఱి "కొఱకు వచ్చు" నను ప్రతిబంధకము నెట్లో యప్పవిప్యగతులచే దాఁటి, ఉత్సవము రాకొమరునికే యని సాధించు

పక్షమున, తృతీయవికల్పమున, ఆకర్ణాక్షి రాకొమరునిది గావలయును. ఆపక్షమున అతనికి కనులపండువు చెవులపండువును రెండునుంగలుగుచుండఁగా అప్రసక్తముగా 1. అక్షొకట తోకఁబెట్టి శ్రోత్రోత్సవమును పంతులవారు పోఁగొట్టనేల? కావున ఈ యాజ్ఞ జయదేవునిదిగాదు; తస్య ఉత్సవాయ భవిత్రీ—అనుటచేత ఉత్సవమును మూలకవి రాకొమరునికే చెప్పెనని నిస్సందేహము. పంతులవారు 2. భవిత్రీశబ్దార్థము నెఱుంగక దానిని లెక్కింపక మానియే వేసినారు 3. ఉత్సవాయ యను చతుర్థికి కారణమును గనలేకపోయినారు. “క్లృపిసంపద్యమానేచ” అను వార్త్తికముచేత వచ్చిన చతుర్థియిది, కాన ఉత్సవాయ భవిత్రీ యనఁగా ఉత్సవముకై యగును, అనఁగా ఉత్సవమునుగలిగించును అనియర్థము. ఇది తెలియకయె ఎక్కువస్వారస్యము లాగఁ-జూచియు పద్యమును పద్యముచేసికొన్నారు. 4. 5. పంతులవారు అశ్రోత్రనేత్రోత్సవాయ అయాస్త్రీ భవిత్రీ=(అ) శ్రోత్రనేత్రోత్సవముకొఱకు వచ్చుచున్నదగును =(అ) శ్రోత్రనేత్రోత్సవముకొఱకు వచ్చును, అని సమన్వయించుకొన్నారు. తస్య పరిసరభువ మాయాస్త్రీ (తస్య) శ్రోత్రనేత్రోత్సవాయ భవిత్రీ అని యన్వయించుకొన వలయును. 6. వానికడకే—ఏకార మసహ్యము, పలువురికడకు వచ్చుననియేని మఱియొకనికడకు వచ్చుననియేని యెవరుతలంతురు? మందయానదరకూజత్కాంచికాశ్రోణి. 7. కా యని దీర్ఘము తప్పు. కూజించునది కాంచికగాని శ్రోణిగాదు. శ్రోణియేని కాదీర్ఘముండవచ్చును. శ్రోణీకూజనము పంతులవారికి సమ్మతమయిన నగుఁగాక, ఇతరులు దాని నొల్లరు; కావున కాంచికాకూజనమే యర్థమగునట్లుగా మంద... కాంచిక యనువఱకు నేకబహువ్రీహిగాను పిమ్మట దానితో శ్రోణికి మఱల-బహువ్రీహిగాను రచింపవలయును. ద్వితీయబహువ్రీహిలో కాంచికాంతమునకు పుంవద్భావము వచ్చి—కాంచిక యగును. ఇట్లు సవరించుకొన్న బహుదోషములు తొలంగును.

ఆకర్ణాంతము నీడ్చి నీహరఘను జ్యావల్లి జ్యామండనుం
డేకల్యాణుఁడు వానికి న్నరస కెంతే నింపుమై వచ్చుచున్
త్మ్యాకాంతాత్మజ మందయానదరకూజత్కాంచికశ్రోణి యా
హా కర్ణాక్షిమహోత్సవంబుకొఱకౌ నాభాగ్య మెవ్వానిదో.

8. ఆహా భాగ్యమెవ్వానిదో అని యిది యిచ్చోట “ఇల్లిదుఁగో నాచేతులలో ఒకతాయం వుంది” అని శిశువులంబోలె తెలిపించుచు విరసముగానున్నది. దీనివలననే ఇది అమూలకమని యెఱుంగవచ్చును.

1. సిద్ధి—య.

[5] 200 తే॥ కనుకనుమి వెల్లడిగ విలుకాండ్రచేత । భక్తియేపొందఁబడినదిశక్తిగాదు
చేయఁబడినదంజలిముష్టిసిద్ధిగాదు । తలయెవంపఁబడినయదిధనువుగాదు.

మూ.—పశ్య పశ్య సుభటైః స్ఫుటభావం । భక్తి రేవ గమితా న తు శక్తిః
అఞ్జలి ర్విరచితో న తు ముష్టిః । మౌళి రేవ నమితో న తు చాపః.

2 పొందఁబడినది—ఇదితప్పు, మూ. గమితా, బిజంతము, పొందింపఁబడినదని యర్థము. 3. వెల్లడిగ—ఇదితప్పు, మూ. స్ఫుటభావమ్. స్ఫుటత్వమును అనియర్థము. ఇది పొందింపఁబడుటకు కర్మగాని క్రియావిశేషణముగాదు. భక్తిరేవ స్ఫుటభావం గమితా=భక్తియే స్పష్టతను పొందింపఁబడినది=భక్తియే ప్రకటింపఁబడినది. పండు లవారు ఈపాటి గ్రహింపలేక [ణిజంతాణిజంతభేదము నెఱుంగలేక] స్ఫుటం భక్తిరేవ గతా అనియున్న నెట్లో అట్లు తెనిఁగించినారు. తాత్పర్యప్రధానముగా చెప్పుకొనిపో యినారనివాదించువారికి ఆపక్షమున "భక్తియే చూపఁబడినది శక్తిగాదు" అని తె న్గించి యుందురని వ్రాయుచున్నాను. 4. భక్తి పొందఁబడినది అనుటచే తత్పూర్వము లేద నియర్థమగుచున్నది. శివధనువుగాన తత్పూర్వంబును దాన భక్తియుండఁదగినదే; మూలమందు స్ఫుటభావంగమితా యనుటలఁ పూర్వమే యుండినది యిపుడు వెల్ల డింపఁబడినదియని యర్థమగుచున్నది. ఈ హేతువుచేతనుంగూడ పొందఁబడినదనుట అసంగతముగను మూలవిరుద్ధముగాను ఉన్నది. 5. శక్తి పొందఁబడినదిగాదనుట య సంబద్ధ ప్రలాపము. తత్పూర్వము లేనిశక్తి అపుడు ఆకస్మికముగా నెట్లువచ్చును? కాన రెంటికిని 'చూపఁబడినది' అనుట మూలమునకు తాత్పర్యమందు సరిపోవును.

౧౧ - వ పుట.

201 తగుం ద్రిదశాద్రి యటంచె రంగిరా—ఈతుదను ఔకారము తలవిసరు.

శా॥ నానాద్వీపములందునుండియున్నృపుల్నల్వొందఁగానంపఁజుణ్
రానై రీయెడనేనికొనెుయశమన్న స్వొండిదాల్గిన్నదీ
[15] 216 చోనేఁడుంగదలింపఁడయ్యెధనువుంజూపంపలేఁడయ్యెడుణ్
హీనత్వంబునుగన్నదయ్యెనెయహోయీయుర్వినిర్వీరమై.

మూ.—ఆద్వీపా త్పరలో ప్యమీ నృపతయ స్సర్వే సమభ్యాగతాః
కన్యేయం కలధౌతకోమలరుచిః కీర్తి శ్చ లాభః పరః
నాకృష్టం న చ టఙ్కృతం న నమితం స్థానం చ న త్యాజితం
కేనాపీద మహో ధనుః కి మధునా నిర్వీర ముర్వీతలమ్.

1. రానైరి— దీనికి వచ్చిరని యర్థముగా నేరదు. రావలసినవారైరి అనియ ర్థము, వచ్చినారో లేదో ఈమాటవలనం దెలియదు. వచ్చిరనునర్థమున నిటఁ బ్రయోగింపఁబడియున్నది. 2. అన్నఁ గ—య. 3. ఈచో—య. 4. చూ—య. 5. హీనసత్త్వంబును గన్నఁ దయ్యెనె—ప్రా. 6. నిర్వ్వరమై—దీనిని 'నిర్వ్వరమా' అనిమార్చినచో 'హీనసత్త్వంబును గన్నఁ దయ్యెనె' అనువాక్యమెల్ల ఇంపలి యాఁకు సమానము. 7. నలర్వాం దఁగా—య. ఆంధ్రీకరణసౌభాగ్యముం జూతము. శ్లోకద్వితీయ చరణమునకు అర్థము.—బంగారమువంటి కోమలకాంతిగల యాకన్యయు, వెండివంటి కోమల కాంతిగల కీర్తియును ఉత్కృష్టమైన లాభములు. ఇందు 8. కన్యను 9. తద్వర్ణనను, ఈనాటకముతో సంబంధము కలవికావని పంతులవారు త్రోసివేసి, స్త్రీలు దుష్టరాం డ్రను హేతువుచేత 10. కీర్తిశబ్దమును స్త్రీలింగమును మార్చి 11. యశమని నపుంసకలింగము ప్రయోగించినారు. 'కలధౌతం రౌప్యహేమ్నోః' అను నిఘంటువుచే కలధౌతమనఁగా వెండియు బంగారంబును రెండునర్థములు. కీర్తి యని స్త్రీలింగశబ్దమును ప్రయోగించుటయందును దానికి సీతావిశేషణమునే కలధౌతకోమలరుచిపదమునే విశేషణము చేయుటయందును జయదేవుని హృదయమేమనఁగా, సీత యెట్టికన్యయో—అట్టిదే కీర్తియు నింకొకకన్యయనియు, ఈకన్యతోఁగూడ ఆకన్యయు లభించును అనియు, స్వారస్యము. రాజులు కన్యను పెండ్లియాడఁగోరుదురా? కోరరు. నపుంసకుని పెండ్లియాడఁగోరుదురు. కావున పంతులవారు కన్యను మానియశస్సును పెట్టి జయదేవునికపనమును దెద్దినారు. శ్లోకతృతీయపాదములో 12. ఆకర్షణ 13. టంకరణ నమన చాలనములు నాలుగుక్రియలు చెప్పఁబడినవి. పంతులవారు అన్నిచెప్పిన నల్లరియగునని నమనచాలనములను రెంటినిమాత్రమే చెప్పినారు. 14. ఆరెంటినేని కొంచెమేని మూలవివక్షితస్వారస్యము వచ్చునో యనుభీతిచే సరియైనవరుసను జెప్పక విపరీతముగా చాలన నమనములనుగాఁ జెప్పినారు. ఆకర్షణాదులక్రమమున నిది తాత్పర్యము:—ఎవఁడు ఆకర్ణాంతము ఈధనుస్సును ఆకర్షించునో వానిని సీత వరించును అని యింతకుముందు చాటించినారు. కావున సీతేప్పువులు ఆకర్షింపవలసియున్నది. ధనుర్వ్యాపారమందు ముందు ధనుస్సును ఎత్తి చేతఁగొనుట, తర్వాత పంచుట, తర్వాత టంకారముచేయుట, అటుతర్వాత ఆకర్షించుటయుఁగదా వరుస. ఆకర్షించుటవఱకు వచ్చినవాఁడు లేఁడు సరియేగదా, టంకారమువఱకైనను సాధించినవాఁడు లేఁడు, అంతవఱకు చేతఁగాకున్న పోనీ, వంచినవాఁడేనియు లేఁడు, కదలించినవాఁడేలేఁడు, అని అంత్యకృత్యమయిన యాకర్షణము మొదలుకొని ఆద్యకృత్యమయిన చాలనమువఱకును క్రమముగాఁజెప్పి ఉత్తమ

వీరులు లేకపోయినం బోనిమ్ము, మధ్యము లేనియు లేరు, అధము లేనియు లేరైరి. అధమతరు లేనియు లేరైరి, అని నిర్వీరత నుపన్యసించినాఁడు. పంతులవారిట్లు ధ్వంసించినారు.

15. పంతులవారి నలువదియేండ్ల యాంధ్రవ్యాకరణోపాధ్యాయతా ప్రథాపము.—అయ్యెడుఁ—ఇదేమిటో స్యమా? లూట్టా, లాట్టా? "ఆశీశ్శాపసంప్రార్థన విధులందు లూట్టగు." బాల. క్రియా. ౬. ఈయర్థములం దొకటియు నిటం బొసంగదు. "తద్ధర్మ్యాదులందు లాట్టగు." బాల. క్రియా. ౫. "తచ్ఛీలసంభావనాసంప్రశ్న సాతత్య వర్తమాన భావ్యాశీరాదులు లాదిపద్రాగ్వ్యంబులు." ఈయర్థములందును భావి వర్తకు తెలియునది గాదు. వర్తమానేతరములు పొసంగవు. వర్తమాన మర్థమేని, ఏఁడును ఏమి అయ్యెడుఁ? ఏమగుటయుం గాదు, అయ్యెడుఁ అనునది లేఁడు అను వ్యతిరేకార్థమునకు అనుప్రయుక్తము అని యుత్తరమేని, ఈ సూత్రంబుం గనుఁడు.—"భూతంబున లజికి లిడంతంబగు నగుధాతు వనుప్రయుక్తంబగు." బాల. క్రియా. ౧౧౪. దీన నెఱుంగుఁడు లిడంతమే గాని, అన్య మనుప్రయుక్తము గాదని. కావున, నిది పాదము ముగియుటకు ఏదో ఒకడున్న, దీనిపేరు అయ్యెడున్న. [ఆంధ్రముద్రణములో టంకృ అనుటకు వాఘృ అని తప్పున్నది.]

'చెలికాఁడా! నేను నెఱిఁగినవాఁడంగాను. కాన మీనినడుగుచున్నాను'—
217 అడుగుచున్నాననుట, శీఘ్రముగా అడిగెదనను నర్థమున సరియే గాని, ఇట శైఘ్ర్యము అవివక్షితముగాన, సరిగాదు. అడిగెదను అన వలయును.

౧౨ - వ పుట.

పురుషుఁడు.—నాకును జాపారోపణమున సంశయమా?

మంజీరకుఁడు.—సరే. ఎందువల్ల నిది యుప్పతిల్లుచున్నది?

[ఈ పద్యమందు శిఖరిపరివర్తము వ్యక్తము.]

శా॥ విద్యుల్లేఖ ఘనంబు లేకయెదివి న్వెల్గించుచు న్నాతకుం
[18] 235 ఖద్యోతప్రతతింగడు న్వెలిఁగెడుఁ బల్వింతగా నెంతయుఁ
హృద్యంబైనది దైవతాపగయు లే కెంతేనభోదేశమం
దుద్యత్సద్యుతి మేచకోత్పలవనం బున్మస్తకాలోక్యమై.

పురు.—[మోలఁజూచితనలో] నాప్రతిజ్ఞాభంగముకొఱకు విధిచేత విపరీతసృష్టినైపుణ్య మెట్లు ప్రకటింపఁబడియె? [నిపుణంబుగ న్నిరూపించి] ఆహా! సాదృశ్యముచేత మోసపోతిని. ఎట్లనఁగా;

ఉ॥ కాదిదిమించు మేఁడపయిఁ గ్రాలునొకానొకచాన మేనిడాల్
గా దళుకొత్తెడుం బసిడికమ్మిగఁ గల్వలతోఁటమేటియుం
గాదు సమీనఖేలనము గన్నను దన్నయనావలోకమే
కాఁదగు నబ్బురం బహహ కాంతయిదేనికిఁ గాంతయానొకో.

ఔఁ నిది సీతానామధేయము గలది కన్యారత్నము!

ఇందులకు మూలము.

పురుషః.—...కథం మమాపి చాపారోపణే సంశయః!

మఞ్జీరకః.—అథకిమ్.

పురు.—తదైష మమాపి సంభావ్యతే, యది,
వినైవామ్భోవాహం బహుళరుచిలిప్తామ్బరతలా
తడిల్లేఖా హేమద్యుతివితతిరమ్యా విలసతి

యదివా,

వినైవ స్వర్గఙ్గాం నభసి రభసోన్ముద్రశఫరీ
పదీవ న్త్రైః సాకం స్ఫురతి నవనీలోత్పలవనమ్.

[విలోక్య సవిస్మయమ్] కథ మస్మత్ప్రతిజ్ఞాభఙ్గాయ విపరీతసృష్టి నైపుణ్యం ప్రణీత వాన్విధిః! [పునర్నిపుణం నిరూప్య] అయే సాదృశ్యాత్ప్రతారితోస్మి!

తడిల్లేఖా నేయం విలసతి పరం సౌధశిఖరే
ప్రసన్నాః కస్యాశ్చిత్కనకరుచిరా గాత్రలతికా
అపీదం నోన్మీలత్కువలయవనం మీనతరళం
పరం తస్యా ఏవ స్ఫురతి నయనాలోకలలితమ్.

మూలమునకు అర్థము.

[ఇచ్చోటి పూర్వోక్త ప్రతిజ్ఞావాక్య విషయకదోష మొకానొకటిపక్క కడమ మూలమెల్ల ఆంధ్రనాగరములకు ఇంచుమించుగా సమముగానేయున్నది. మఱి యిటఁ నేను ప్రదర్శించు దోషములు పాఠభేదములచేఁ గలిగినవిగావు. కావున ఆసమాధానము నూహించుకొనవలదు.]

పురుషుఁడు.—ఏమి! నేను విల్లెక్కుడుదనను విషయమందును సంశయమా!

మంజీరకుఁడు.—అవును సంశయమే.

పురు.—నావిషయమున నిది యెప్పుడు నూహింపఁదగు ననఁగా,—

మేఘము లేకయే మెఱుపుఁడిఁగ కాంతి పెల్లుచేత ఆకాశప్రదేశమును అలుకుచు బంగరు

డాలుపించుచేత మనోహరమై మెఱయునేని.—అటుగానిచో,—మిన్నెఱుంగులేకయే ఆకాశమందు ఆఁడుబేడిసమీలయొక్క హస్తోత్కటమైన దుముకులతోఁ గూడుకొన్నదై క్రొత్త నల్లకల్వలగుటుము తళతళలాడునేనియు, అప్పుడు ఊహింపఁదగును. [చూచి ఆశ్చర్యపడుచు] ఏమియిది! నాప్రతిజ్ఞను భంగపఱచుటకు బ్రహ్మ విపరీతసృష్టినైపుణ్యమును ప్రకటించినాఁడు! [మఱల చక్కఁగాఁ బరికించి] ఆహా! సామ్యముచే మోసపోయితిని!— ఇదిమెఱపుఁదీఁగగాదు, మఱియేమన, మేడతుదను నిలుచున్న యొకానొకతెయొక్క మైదీఁగ పైఁడివెలుఁగుగలది మెఱయుచున్నది. ఇదియు మీలచే కదలుచున్న [అనఁగా మీలు దాఁటుచుండుటచే తానే దాఁటుచున్నట్లగపడుచున్న, అనఁగా, పైకి తుప్పతుప్పని దాఁటుచున్న మీలతో నిండినదైన] వికసించుచున్న కలువతంపర గాదు, మఱియేమన, ఆచెలువదే కంటిచూడ్కులబెళుకు మెఱయుచున్నది.—[ఆలోచించి] నిశ్చయము, ఇదే యాకన్యారత్నము సీతానామకము.

ఆంధ్రీకరణగుణచర్చ.

పంతులవారి తెనుఁగులో "నాప్రతిజ్ఞాభంగముకొఱకు విధిచేత విపరీతసృష్టినైపుణ్యమెట్లు ప్రకటింపఁబడియె" ననియున్నది.—వీరి తెనుఁగులో ఇప్పటి కింక పురుషుఁడు ప్రతిజ్ఞ చేయలేదు, అట్లుండ తద్భంగప్రసంగ మసంగతము. చేయనిప్రతిజ్ఞకు ఎట్టివిపరీతసృష్టిచేతనేనియు భంగమెట్లుకలుగును? కాన నీవాక్యమెల్ల నసంగతముగానున్నది. నాగరముద్రణములో పురుషప్రతిజ్ఞ చెప్పఁబడియున్నది, విద్యుల్లేఖపద్యంపుమూలము పురుషోక్తమైన యాప్రతిజ్ఞావాక్యములో నున్నది. తెలుఁగుముద్రణములో నిట్లసంగతముగా ఆప్రతిజ్ఞావాక్యము మంజీరకునినోటం బెట్టఁబడినది. అందుచేత సందర్భమిట్లు పాడయినది. అసంగతాంధ్ర ముద్రణము ననుసరించుటయు [ఈయొక్కతావుననెగాదు, సర్వత్ర] సంగతదేవనాగరముద్రణమును అనుసరింపమియుం జూడ పంతులవారు నాగరలిపిఁ జదువనేరరని యూహనీయమై యున్నది.

1. నాకును జాపారోపణమున సంశయమా?—మూలార్థమిదిగాదు. చాపమారోపింపఁగలనో లేనో యని నేను సంశయపడుచున్నానా? అని దీనికర్థము. నేనును చాపమారోపింపఁగలనో లేనో యని యితరులు సంశయపడుదురా? అని మూ. దేన స్వారస్యమో? 2. సరే—సంశయము లేదని యర్థమగుచున్నది, కలదని మూ.

విద్యుల్లేఖేత్యాది—3. శాతకుంభద్యోతప్రతతిన్—బంగరుడాలుపించుచేత, ఇది [వెల్గించుచున్] వెల్గించుటకు విశేషణమా [వెలిఁగెడున్] వెలుఁగుటకు విశేషణమా? 4. బల్వింతగా—య. ఈ యతిపూరణము బల్వింతగా! పురుష ప్రతిజ్ఞావాక్యమం దిది యసంగతము యగును. ఇది యమూలకము. 5. ఎంతయున్ హృద్యంబైనది—

స్ఫురత్యైన ప్రాసపూరణ వివర్తము. 6. ఎంతే—ఎంతయుఁ అని యున్నదిగదా మఱల ఎంతే అననేల? అట్లుగాదు, భేదమున్నది; అది పాదపూరణ మాత్రము, ఇది యతిపూరణము. వీరి కవనములో పాదపూరణ ది వి వర్ణములు [తంద్రిదిపదాబ్జద్వం ద్వము, విభావనమైనదిచిత్తవృత్తి, జనకజదియంచె, అతివవివిలాసములు,] అతి ప్రసిద్ధములుగాన, హృద్యంబైనది దైవతాపగయు అను తావున హృద్యంబైనదైవతా పగయనునర్థము వీరికవనఫక్కి నెఱింగినవారికి ప్రథమోపస్థితమగును. ఆపక్షమున మేచకోత్పలవనమునకు క్రియ యుండదని వెఱపువలదు, అస్తిధాత్వర్థ మధ్యాహార్య ము. 7. కానని టఆంధ్రీకర్తయభిప్రాయ మేదో సందిగ్ధముగా నున్నది. 8. ఉద్యత్స్ఫు ద్యుతి—ఇది 'నవ' యనుటకు ప్రాసపూరణమే, దీనిలో అంతర్గడుపు సు (జీవగఱ్ఱ). ఎంతయుఁ హృద్యంబై ఉద్యత్స్ఫుద్యుతియైన ప్రాసపూరణద్వయము, ఎంతే యతి పూరణమును, లభించియున్నయిచ్చోట మూలగతమయిన నిస్సారలేశమును దేని నేని విడిచినం దప్పా! ఆరీతిగా త్యక్తమేదియనఁగా 9 "రభసోన్ముద్రశఫరీపరివర్తైః సా కమ్,"—ఈముక్క నీరసమేగదా.

"తస్మా దస్యాః కుముదవిశదా న్యర్హసి త్వ న్న ధైర్యా
న్మోఘీకర్తుం చటులశఫరోద్వర్తనప్రేక్షితాని."

"తవాపర్ణే కర్ణేజపనయనపైశున్యచకితా
నిలీయన్తే నీరే నియత మనిమేషా శ్శఫరికాః."

"కటకరవంబు బోరుకలుగఁ రమణు లైరచీర వంచినం
దటుకున రాజుమో మెదుటఁ దారస మైన లతాంగినేత్రము
ల్చటులత లజ్జఁ దల్లడిలె జాలరిచే వలఁ జానీ ధాత్రిపై
నటు నిటు మిట్టిమిట్టిపడునంబుచరంబులువోలె నత్తఱిఁ."

అని వ్రాసికొన్న కాళిదాస శంకరాచార్యుల్లసాని పెద్దనార్యుల కీయుపమ యెంత సరసముగాఁ దోఁచెనో యరయుఁడు. ఈ ముద్దులమూటచేత సీతా నేత్రవిలో కిత లలితములు తెల్పఁబడినవని యీవిషయిపర శ్లోకమునకు తెలివిడియైన తడిల్లేఖా యను విషయపర శ్లోకమువలనం దెలియవచ్చును. తదర్థమైన 'కాదిదిమించు' పద్య మువలననుం దెలియవచ్చును.—ఈవిద్యుల్లేఖాదిపద్యముయొక్క రహస్యమును 'కా దిదిమించు' అనుపద్యము వెల్లడిసేయుచున్నది. అందు 'సమీనఖేలనము' అని, యిట చెప్పవలసినదైన శఫరీపరివర్తము అనువదింపఁబడినది. అట్టియది యిటం ద్యక్తమై నది. 10. ఉన్మత్తభాషితభంగి గాకుండుటకై అక్కడంగూడ దానిని మానియుండఁ దగును, విరసతపోవును, సరస[illegible]నే పోయెఁగదా. 11. ఉన్మత్తకాలోక్యమై—

యతిపూరణము. పంతులవారికి శఫరీ గిఫరీ యని యదేమో అరణ్యరోదనముగా తోఁచినది గావలయును. కానిచో దానిని మాని యిన్ని పూరణములు పెట్టుకొందురా.

కాదిది.—12. "కాఁదగునబ్బురంబహహ కాంతయిదేనికిఁగాంతయానికో" —ఈపాదమెల్ల నమూలకము. దీనిని హెచ్చుగా వేసికొన్నందులకు త్యక్తములు:—మేని—మూ. గాత్రలతికా 13. లతిక త్యక్తము. మించుతో సామ్యము చెప్పినాఁడుగాన మూలకారుఁడు ఆవశ్యకమని లతికాశబ్దమును వేసినాఁడు. 14. పసిఁడికమ్మిగ—మూ. కనకరుచిరా, బంగారువలె ప్రకాశమానమైన యనియే మూలముగాని, కమ్మి మూలగతముగాదు. కమ్మియన్నమాత్రాన లతికోపమాస్వారస్యము రాదు. లతికోపమయందు, కొమ్మలవలె కాలుసేతులును, పూగుత్తులవలె పాలిండ్లును, పల్లవములవలె కెమ్మోవియు కేలుదోయియు, నని యిట్టిస్వారస్యము లభించుచున్నది. కమ్మియన్న నిదిరాదు. కల్వలతోఁట 15. మూ.—ఉన్మీలత్ [వికసించుచున్న] త్యక్తము. ఇది నీరసవిశేషణము గాదు, దీని స్వారస్యమును

"కాలోన్మీలత్కువలయదళాద్వైత మాపాదయన్త్యః."

"తవాపర్ణే కర్ణేజపనయనపైశున్యచకితా
నిలీయన్తే నీరే నియతమనిమేషాశ్శఫరికాః
ఇయం చ శ్రీరద్ధచ్ఛదపటుకపాటం కువలయం
జహాతి ప్రత్యూషే నిశి చ విఘటయ్య ప్రవిశతి."

ఇత్యాద్యభియుక్తోక్తము గని యెఱుంగవచ్చును. ఉన్మీలనార్థమునే నవనీలోత్పలవనమ్మని నవశబ్దముచే దీనివిషయిపరశ్లోకమందు కవి చెప్పినాఁడు. 16. మేటి—షా. 17. కన్నను—య. 18. మోసపోతిని—పోతిననుటయెట్లు సాధువు? "పోతివిగదవే తప్పాలా బొంకించిపోతివే తప్పాలా" అను కూచిపూడిభాగవతమే ప్రమాణమా? అంతసరసముగా సుఖాన్వయముగానున్న మూలమును పంతులవారు ఎంతవిరసముగా నరసముగా కఠినముగా రచించినారో కనుఁడు.

రావణుఁడు.—అటుగాకున్న నీమత్ప్రతిజ్ఞాభంగమునకై యావిధియెవఁడు?

[ఈపద్యము పనికిరాదు.]

మ॥ అలదుగ్ధాబ్ధినినున్న వెన్నునిదియా నందంపునాభ్యబ్జినిన్
[17] జెలువొందన్నిజవాపికాకమలినింజేయన్మది న్గోరియం-
252 కిలిశంకన్నులు మోములం బలుకువీక్షింపంగనాద్వైనయ
ర్మిలికై తియ్యనిపల్కునం బలుమఱున్మేలొందఁగానీతఁడున్.

ఆంధ్రీకర్తగారికి నిజ నిభృత శబ్దముల యర్థము తెలియలేదు.

మూ.— మయి క్షీరోదన్వన్నిభృతమురజిన్నాభినళినీం
నిజక్రీడావాపీజలకమలినీం కర్తుమనసి
పదభ్రంశాశఙ్కీ మధురమధురాలాపచతురై
శ్చతుర్భిః స్వైర్వక్త్రై రనునయపరో భూ దయ మపి.

1. కోరి.— కోరినవారెవరు? పలుకా, నలుమోములవేలుపా? మూలముం బట్టిచూచిన, కోరినవాఁడు ఏతత్పద్యవక్త రావణుఁడు. ఇట నవ్విషయము దురూహము.

పద్యార్థము:— పాలసముద్రములోని విష్ణుని పొక్కిటి తామరతీఁగను తనడిగ్గియలో తెచ్చి నాటుకొనుటకుఁ గోరినదై పలుకు [సరస్వతి] [విష్ణువు] అడ్డగించునేమో యని సందేహించినదై [బ్రహ్మయొక్క] నాలుగు ముఖములనుండి నాస్నేహముకొఱకు [నాసాహాయ్యముకొఱకు] [నన్నుచూడఁగా, అప్పుడు బ్రహ్మ పలుమాఱు నన్ను మంచిమాటల వేఁడుకొని మేలుపొందినవాఁడై యుండఁగా [అట్టి యాబ్రహ్మ నాప్రతిజ్ఞను భంగించుట కేపాటివాఁడు? అని అవతారికావాక్యముతో వెనుకటికన్వయము].

మూలార్థము.— పాలసంద్రములో డాఁగియున్న హరియొక్క పొక్కిటి తామరతీఁగను నేను [రావణుఁడు] ఆత్మీయమైన [నాయొక్క] ఆటడిగ్గియలో నాటుకొన నుంకింపఁగా, ఈ బ్రహ్మ తనకు నివాసభంగము గలుగు నని వెఱచి తన నాలుగు మోములతోను అతిమధురవాక్యముల నన్ను బతిమాలుకొన్నవాఁడాయెను. [పదభ్రంశమునకు తెలుఁగుముద్రణము పరిభ్రంశము. అట్లును ఇదే యర్థము.]

మూలములో ఆటడిగ్గియ రావణునిదని సులువుగా విశదమైయున్నది. స్వకీయార్థకమైన నిజశబ్దమునకు మయికర్తుమనసి పదములతోడి సంబంధముచేత మత్సంబంధమైన యనునర్థము ఘటిల్లుచున్నది. 2. తెలుఁగుపద్యములో ఇట్టి సంబంధిపదముగా పలుకుశబ్దమున్నది. కనుక పద్యములో నిజ యనఁగా సరస్వతిదైన యని యర్థమేర్పడుచున్నది. మూలములో కోరినవాఁడు రావణుఁడని మయికర్తుమనసి పదములచే స్పష్టమైయున్నది. ఇందు 'కోరి పలుకు వీక్షింప' అనుటచే, పలుకు కోరినదని స్పష్టమయియున్నది. 3. పదభ్రంశాశఙ్కీ——అనఁగా తనకు నెలవు లేకపోవునని భయపడుచున్నవాఁడై యని యర్థము. దానిని చక్కఁగా పాడుచేయుట కుపాయ మేమనఁగా, అంకిలిశంకన్ అనుటయే. 4. వీరు నిభృత శబ్దార్థమెఱుంగక ఉన్న యని వ్రాసినారు. ఈ శబ్దముచేత ఈ గ్రంథములోనే మఱిరెండుచోట్ల తప్పినారు. ౪౨-వపుటలో. 'వినుతారపతి' పద్యములో నిభృతమ్ అనుటకు తిన్నఁగన్ అని వ్రాసినారు; అవిదితుఁడనై యని వ్రాయవలయును. ౪౩-వపుటలో 'ఎవనికిఁజెప్పి' యను పద్య

ములో నిభృతమ్ అనుటకు ఒద్దిక యని వ్రాసినారు. రహస్యమయిన [ఇతరులకుం దెలియని] అనివ్రాయవలయును. 5. అట్లే వీరికి నిజ శబ్దార్థముకూడం దెలియదు. 'నిజ' అన్నమాత్రాననే 'నాయొక్క' అని యర్థ మని వీరియభిప్రాయము. ఈత ప్పుచేత వీరు కడుంగడుం బాడుచేసిన వాక్యమొకటి ౭౮-వ పుటలో కలదు. అందు నిజసహోదరీమ్ అను పదమును తనతోంబుట్టువు అని తెనిఁగించుటకు మాఱుగా 'నాతోంబుట్టువు' అని తెనిఁగించి వీరుకల్పించిన రసాభాసములు ఆవాక్యముపై విమ ర్శయందుం గనవచ్చును. ౬౧-వ పుటలో నిజ జీవితే అనుపదము "నాకుంబ్రాణ ప్రదుండైన వీనియందు" అని పాడుచేయంబడి యున్నది. దాని పూర్ణ స్వరూప మును దానితావుననే గనంబగును. ఇందు మూలార్థమును మఱిఁగించుటకును చెఱుచు టకునుం దోడ్పడినపాదపూరణములు.—6. పలుకు, 7. వీక్షింపంగ, 8. మేలౌంచం గాక్, 9. దియానందంపు, 10. చెలువొందక్, 11. దైన, 12. పల్మఱుక్. 13. పల్కినక్—అని ఏకవచనము విరసముగానున్నది, పల్కులక్ అని బహువచ నమే మేలు. 14, 15. మయి కర్తుమనసి=నేనుకోరంగా;—'కోరంగా' అనుటకు 'కోరి' యన్న తప్పటుండంగా 'నేను' అనక మానుట యొకతప్పు. 16. నిజవాపికా— మూ. నిజక్రీడావాపీ; క్రీడా శబ్దత్యాగము నీరసము. 17. అవతారికలో 'అవిధి' యన్నాండు గావున, పద్యములో తత్పరామర్శలో 'ఆతండుక్' అనుట మేలు, లేదా, అవతారికలో 'ఈవిధి' యనియేని మార్పవలయును.

"కదళీ కదళీ కరభః కరభః కరిరాజకరః కరిరాజకరః
భువనత్రితయేపి బిభర్తి తులా మిద మూరుయుగం న చమూరుదృశః."

అని యొకశ్లోకము ఇటమూలములోనున్నది. తెలుంగుప్రతిలో లేదు. పంతులవారు కడ మగ్రంథమెల్లం దెనిఁగించుట లోకోపకారము గాదు, దీనినిమానుట త్రైలోక్యోపకా రము. తెనిఁగించియుండిన నిది యేమై యుండునో!

౧౩ - వ పుట.

పురుషుండు.—ఆ! దృష్టియని యేమి చెప్పుచున్నావు? ఓయీ ముష్టియే యీయంబడుచున్నది. [ససంరంభంబుగం బరిక్రమించి శేఖరభ్రంశ మభినయించి సవిషాదంబుగం గాంచుచున్నాండు.]

[7] క॥ ఓలంకేశావిగళిత । చూడాలోకనము చేతంజూచ నెడుంగ్రదా
259 కాలంబుగావునన్వే । శూలిదివిల్లందుకొమ్ము శూరతమీఱక్.

పురుషుండు.—[తనలో] నేనెట్లు వీనిచే నెఱుంగంబడితిని? అటుగాదేని ఘుణాక్షర న్యాయానుసారముగ శబ్దసామ్య మీయది.

1. ఇచట రెండుమాఱులు పురుషుఁడని ఒడఁడే వక్త యుండుటచేత మధ్య లో ఇంకొక వక్త యుండవలయును. అట్లే 'ఓలంకేశా' పద్యము సందర్భానుసార మున మంజీరకునిదని స్పష్టము. ఇట నీపురుషుఁడు మాఱురూపున వచ్చియున్న రావణుఁడు. ఇతఁడు రావణుఁడని కథలో నచటివా రెవ్వరు నెఱుఁగరు. వీనితోఁ బల్కుచున్న మంజీరకవైతాళికుఁడును ఎఱుఁగఁడు. ఈ పురుషుఁడు [రావణుఁడు] స్వయంవరశాలలో సీతకొఱకు శివునివిల్లు వంప లేచి వింటికడకు నడచునప్పుడు వీని తలనున్నమాల్యము జాఱి పడిపోయినది. ఆయవశకునమునకు వీఁడు వింటికడకుఁ బోవుటమాని యచటనే విషణ్ణుఁడై నిలిచి యామాల్యమును చూచుచుండఁగా [వీఁడు రావణుఁడని యెఱుంగకయే] మంజీరకుఁడు వీనింగూర్చి ఓలంకేశాపద్యమును పలికి నాఁడు.

పురుషః.—ఆః కిముచ్యతే దృష్టిరితి, నన్వయం ముష్టి రేవ దీయతే. [ససం రమ్భం పరిక్రమ్య శేఖరభ్రంశ మభినీయ సవిషాదం విలోకయతి].

మఞ్జీరకః.—అయేలఙ్కేశవిస్రస్తశేఖరాలోకనేన తే

సమరో యాతి తత్తూర్ణం గృహాణ హరకార్ముకమ్.

పురుషః.—[ఆత్మగతమ్] కథమనేనవిదితోఽస్మి [విమృశ్య] అథవా, ఘుణాక్ష రన్యాయాగతం శబ్దసాదృశ్య మేతత్.

పద్యము.— 2. ఇందు 'ఓలంకేశా' అని మంజీరకుఁడు పురుషుని సంబో ధించినాఁడు. ఇతఁడు లంకేశుఁడని మంజీరకుం డెఱుంగఁడు. ఇందులకు ఘుణాక్షర న్యాయమని పురుషుఁడుచేసిన టీకకు పంతులవారికి అర్థము తెలియలేదు. మూలము లోను ఈ 'లఙ్కేశ' యను వర్ణసముదాయ మున్నది, లమ్ అని ముగియు పూర్వప దమునకు కేశ శబ్ద యోగముచే నిష్పన్నమైనది. అంతియకాని బుద్ధిపూర్వకముగా మంజీరకుఁడు రావణా అని యర్థముగా లఙ్కేశ అని సంబోధింపలేదు. రావణుఁ డు తన్ను సంబోధించినట్లు భ్రమసినాఁడు. మూలభక్కి— "అయే + అలం + కేశ విస్రస్తశేఖరాలోకనేన" అని మంజీరకుని భేదము. "ఓయి + మానుము + జుట్టు నుండి రాలిన పూదండం గాంచుటను, ఆపూదండను చూడకుము," అని యభి ప్రాయము. [కేశవిస్రస్తశేఖర (+ ఆలోకనేన=)సిగనుండిరాలినదండగలవాఁడా, అనియు హాళసము]. "అయే + లఙ్కేశ + విస్రస్తశేఖరాలోకనేన "అని రావణుని భేదము. "ఓయిలంకేశుఁడా రాలిన శేఖరమును చూచుటచేత" అని పిమ్మటి కన్వ యము. జయదేవునిప్రతిభను చక్కఁగం బరికింపుఁడు. తొలుత రావణుఁ డిట్లుభ్ర మసి, పిదప విమర్శించుకొని "అయే + అలం + కేశ..." అను మంజీరకచ్ఛేదమును

గ్రహించి తన పేరు మంజీరకుఁ డుద్దేశింపక వేఱేమో యుద్దేశించి చెప్పఁగా అది తన పేరుగా పరిణమింపఁగా ఆపరిణతి నునీవురుగు తొలుచునపుడు ఒకారము తొలుపవలయునని సంకల్పించుకొనకపోయినను అది తనకిరవుగాఁ దొలుచుకొన్న తొలి ఒకారముగా పరిణమించినరీతిగా, నున్నదని, దానిని ఘుణాక్షరన్యాయమన్నాఁడు. పంతులవారు ఈ రావణటీకచేత నేనియు మూలమునంగల యర్థద్వయ మెఱుంగలేక మంజీరకునిచేత తద్బుద్ధిపూర్వకముగానే 'ఓలంకేశా' యని తప్పుసంబోధన చేయించి, రావణునిచేత దానికే 3. ఘుణాక్షరన్యాయమని తప్పుటీక చేయించినారు. సాహిత్య మెచటనో! మఱల దివ్వటీలు వెలిఁగింపుఁడు.

4. చూడాలోకనము—మనపంతులవారికి చూడా శేఖరములకు భేదము తెలియదు; చూడయనఁగా జుట్టు, శేఖరమనఁగా శిరోమాల్యము. రెంటికిని జుట్టనియే యర్థము చేసికొన్నారో, రెంటికిని శిరోమాల్యమనియే యర్థముచేసికొన్నారో, తెలియరాక యున్నదిగాని, చూడాశేఖర శబ్దములు పర్యాయ శబ్దములని గ్రహించినారనుట సిద్ధాంతము. మూలములో శేఖరము పడిపోయినదనియు, దానిని రావణుఁడు చూచుచు నిలిచిపోయెననియు, రావణుని మంజీరకుఁడు "ఏలకోయి ఆపడిపోయిన శేఖరమును చూచుచున్నావు?" అని హేళనము చేసినాఁడనియు, రెండు తావులను శేఖరశబ్దముతోనే రెండువాక్యములును నిబద్ధములై యున్నవి. పంతులవారి తెనుఁగులో, శబ్దార్థములు ఎఱిఁగిన వారికి,— రావణుఁడు రాలినమాల్యమును గాంచుచుండఁగా మజీరకుఁడు వీడిపోయినజుట్టుం గాంచెదవేమని హేళనము చేయుట—యను విరోధము దేదీప్యమానముగా నగపడును. ఆహా! సాహిత్యమంట! మఱల దివ్వటీలు వెలిఁగింపుఁడు, ఇంక నార్పకుఁడు.

5. చూ.—ఈ యతీంద్రులు, "ఈ।చోనేఁడుం గదలింపఁడయ్యె ధనువుం జూవంప లేఁడయ్యెడున్" [౧౧-వ పుట]. అను చూయతిగారికి తమ్ములు. కదాశబ్ద మున్నదికదా ఇంకను చూ యేలకో? 6. శూలిది—ఈ పాదపూరణ ది వర్ణముయొక్క ప్రభావము వింటిని అవలఁబడవేసినం దెలియును. "శూలిది యందుకొను విల్లు శూరతమీఱున్." అందిన కొనవచ్చును. శూరతమీఱున్—అమూలకము, అవిరుద్ధమని చేర్చుటయేని, 7. "శూరుఁడవైనన్" అన్నమేలు, మంజీరకుని హేళనశక్తికి అనుగుణతరమగును. చిఱుతుకమార్పులచే దీనిని పద్యముఁజేసెద, ఆలఁద్రీకరణము చేయను.

క॥ ఓలంకేశా రాలిన । చూడామాల్యంబునట్టె చూచెదవేలా
కాలముచనుఁగావునవే । శూలిశరాసనముఁగొమ్ము శూరుఁడవైనన్.

ప్రొయ్యవలచు కట్టియ వచ్చుచున్నది.

[14] 273 తే॥ హేలమెయినారినింగట్టియెక్కువెట్టి। శూలివిలుమేలుమేలనఁజూడఁబడుదు
నేనుబూనిననిదియెంతపూననడ్డ। మేమియుండెడునీదారిహితతమంబు.

మూ. సావహేలకమనీయ ముదస్య । క్రీడ యైవ వినిబధ్య చ మౌర్వీమ్
కృష్ట మేవ హరకార్ముక మేత । ద్దృశ్యతా మనుహృదాం హృదయంచ॥

శ్లోకార్థము.— నేను సరకునేయక యందముగా ఎత్తి, ఆటగానే నారిని గట్టి,ఈహరకార్ముకమును శత్రువుల హృదయమును రెంటిని ఆకర్షింపనే ఆకర్షించితిని, ఇదిగో చూడఁబడుఁగాక.—పద్యమున, 1. ఎత్తుటలో అందముపోయినది. 2. మొదలు ఎత్తుటయే లేకపోయినది. 3. ఇందుకై మేల్మేలను సాధువాదము వచ్చినది. 4. ఆకర్షణము హుళిక్కియైనది. 5. అనుహృత్తులు పలాయితులైనారు. 6. పంతులవారు ఉదస్య యనుటకు ఎక్కువెట్టి యనియర్థము చేసికొన్నారు. (ఉత్=ఎక్కు,అస్=త్రోయుట, అదియే పెట్టుట). ఉదస్య యనఁగా ఎత్తియనియర్థము, ఎక్కువెట్టియని గాదు. పంతులవారు ఈయపార్థముచేసికొని తదనుగుణముగా పద్యమును పాడుచేసి మూలమును దిద్దినట్లు భావించి యున్నారు. 7. అదెట్లనిన నారికట్టుటయే ఎక్కువెట్టుటయని యెఱుంగక, ఆరెండును వెవ్వేఱు క్రియలనియు, అందు, ముందు నారికట్టుట, పిమ్మట ఎక్కువెట్టుటయు ననియు, అది మూలములో విపరీతమైనదనియు భ్రమసి, "నారినింగట్టి యెక్కువెట్టి" అని అపార్థానుగుణముగా 8. నూతన క్రమము కల్పించుకొన్నారు. 9. మేలుమేలన— అమూలకము, దీనికి పూర్వమున కన్వయమా పరమునకా? 10. చూడఁబడుదు౯—దృశ్యతామ్ అను ప్రథమపురుషైకవచనమునఁగల యగ్లోట్టుల తికమకలో దాని నుత్తమపురుషైకవచనముగా భ్రమయంబోలుదురు. లోడర్థముపోయినది. దృశ్యతాంపదమునకు హరకార్ముకము, అనుహృద్ధృదయమును, కర్తలు. మూలకారుఁడు ధనుస్సు ఎత్తుటయు, నారికట్టుటయు, ఆకర్షించుటయు చెప్పినాఁడు. తొలిరెండును మూఁడవదానికొఱకు, మూఁడవదానిని అనఁగా ఆకర్షణమును చెప్పినభావ మేమనఁగా, ఆకర్షించినవాని కడకు సీతవచ్చునని చాటింపుగాని నారికట్టినవానికడకు వచ్చునని గాదు [౧౦-పుటలోని "ఆకర్ణంబుగనీడ్చు" ననుపద్యముంజూడుఁడు.] గావున, జనకప్రతిజ్ఞాత పణ నిర్వహణ సూచనార్థము. 11. అట్టియా యాకర్షణమును పంతులవారు వదలుట తత్ప్రయోజనాపరిజ్ఞానసూచనార్థము గదా. 12. కృష్టమేవ—అని భూతార్థకప్రయోగము కర్షణనిశ్చయబోధకము, తప్పక కర్షించెదనని భావము. తెలుంగునసది యెక్కడ? 13. అనుహృద్ధృదయకర్షణమనఁగా నేమో తెలియక పంతులవారు దానియుబునే మానినారు. శత్రువులహృదయమును లాగుట యనఁగా వారికి దుఃఖముచే గుండెలు బ్రీలునట్లు చేయుట. "శత్రు

పులగుండెతోఁగూడ ఊధనువును లాగెపను చూడుము " అన్నమాట యెంత రసవంతముగా మనోహరముగానున్నది! అదిలేని యీపద్యము ఆత్మలేనిబొందియకదా! **14.** శూలి విలు నారినింగట్టి యను మూఁడు పదములకుఁ దప్ప కడమపద్యమునకు మూలముతో సంబంధములేదు. ఎంత రమణీయధ్వని యిట కెన్నులో ధ్వనితమైనది! ఈ యాంధ్రీకరణమేల దాపరించినది!

౧౪ - వ పుట.

1. భూరి—పా. **2.** ఉరు—ప్రా. **3.** సు—జీవగఱ్ఱ.

[10] 283 తే॥ భూరిరోషారుణాక్షిశోభోరుభిన్న। భ్రూవిభంగవిఘటితను భ్రుకుటియుతము
కోశనిర్ముక్తనిస్త్రింశఘోరబాహు। దండచడంబునరవీర మండలంబు.

4. భిన్నభ్రూ—ఇందు న్న కారమునకు గురుత్వములేదు.ఇట్టియగౌరవము తెలుఁగులో జఘన్యకవులగ్రంథములందేగాని మహాకవులగ్రంథముల నుండదు. **5.** విఘటిత—ఇందలి వి వర్ణము అర్థభంజకమైనపాదపూరణము. మూలమున ఘటనమే చెప్పఁబడియున్నది. ఇందు విఘటనము; మూలవిరుద్ధముగదా; భ్రూభంగమేగదా భ్రుకుటికికారణము. అట్లుండ నదియె తద్విఘటకమనుట స్వభావవిరుద్ధముగాదా? అయినను భయము వలదు; గురిగింజకవి ' రాజా నీప్రతాపము గురిగింజలాగున, క్రొత్తనీళ్లలాగున, ఎఱ్ఱమట్టి లాగునను వెలుఁగుచున్నది ' అనిచెప్పినప్రతాపవర్ణనమందు, గురిగింజనలుపును గూర్చి తలారిచేసిన యాక్షేపమునకు కవి ' క్రొత్తనీళ్లంగలిపినయెఱ్ఱమట్టి యానలుపునుగొట్టు ' నని చెప్పిన సమాధానము మనకెక్కడికిఁ బోయినది? అట్లే భ్రుకుటిముందటి సుకారము ఘటితముందటి వికారమును కొట్టును. విశేషముగా ఘటితమని యర్థము చేసికొనుటకు పద్యమంతచదివి తాత్పర్యము గ్రహింపవలసిన యాలస్యమున్నది. సాంఖ్యరహస్యమెఱింగిన, అంతకుముందే వీని సూ కొట్టివేయును.

మూ.—రోషారుణీకృతవిలోచనకాన్తిభిన్న। భ్రూభఙ్గభీమఘటితభ్రుకుటీవిటఙ్కమ్
ఉత్ఖాతలోలకరవాలలతాకరాళ। దోర్దణ్డచణ్డచరితం నరవీరచక్రమ్.

6. కరవాలలతా—**7.** భ్రుకుటీవిటఙ్కమ్—తెలుఁగులో లతా విటం కోపమానములను త్యజించుట మందముగానున్నది.**8.** ఉత్ఖాత—యనుటకు కోశనిర్ముక్తయనుట జబ్బు. ఉత్ఖాత = దూయఁబడిన, ఈ శబ్దముచే ఆ వీరులయొక్క స్వకీయమైన సరభసవ్యాపారము రావణ దండనార్థకము సూచితమగుచున్నది. కోశనిర్ముక్త యనుటలో అది యణంగినది. **9.** లోల **10.** భీమ—ఏతత్త్యాగము సరిగాదు.—ఇప్పద్యములోని భ్రంశములును పాదపూరణములును మాత్రమే పంతులవారివిగాని, ఇందలి యర్థోచిత పదడంబరము జయదేవునిదే.

1. అదిది—కటుసంధి. 2. ప్రాణఘాతము 'కృపాకృపణము' త్యక్తము.

[5] తే॥ చారితారిద్విరదకుంభతటవిముక్త । మౌక్తికసుతారకితనభోమండలరుచి
238 కాళరాత్రివలెనెయెదిగ్రాలునాల । మునననదిదినాడుకైదువుభూపులార.

మూ.—నిర్భిన్నవైరికరికుమ్భతటీవిముక్త
ముక్తాఫలప్రకరతారకితామ్బరశ్రీః
యః కాళరాత్రి రివ భాతి రణే స ఏష
రేరేనృపా మమ కృపాకృపణః కృపాణః.

3 మౌక్తిక—ముక్తాఫలప్రకర అన్నస్వారస్యమిందులేదు. కృపాకృపణః = దయాదరిద్రము = దయాహీనము = చంపకమానదనుమా మిమ్ము-అనిభావము, దీనిని మానివేయుటకన్న ఈపద్యమును మానివేయుటమేలు. 4. రేరే = ఓరోరి;—ఈమాట లేమిచే పద్యము మూర్ఛిల్లినది, మిమ్ము చంపకమాన దనుమాట లేమిచే చచ్చినది. 5. సు—పా.

మసిపూసి చేసిన నేరేడుఁబండు.

తే॥ ఒకఁడఁబెక్కండ్రతోనెట్టులోవ్రుదనని
[13] సలుపననివగమానుముతలఁతువెద్ది
301 జయమదియొనర్పచిత్తమసమరమునను
బూనిక్కుసమరేఖచేనిందుఁబొందుగాను.

మూ.—ఏకః కథం బహుతరైస్సుభటైః కరోమి
సంగ్రామడమ్బరమితి త్యజ రే విషాదమ్
యమ్మన్యసే సుజయ మత్ర సహైవ తేన
చేతో నిధేహి సమరే సమరేఖయైవ.

రే బహుతరైస్సుభటైః ఏకః కథం సంగ్రామడమ్బరం కరోమీతి విషాదం త్యజ। అత్ర యం సుజయం మన్యసే తేనైవ సహ సమరేఖయైవ సమరే చేతో నిధేహి॥— ఓరీ, 'మిక్కిలి పెక్కండ్రు వీరులతో ఒక్కఁడను ఎట్లు యుద్ధాడంబరము సేయుదును,' అని వగవు మానుము. మాలో ఎవనిని సులువుగా జయింప శక్యునిఁగాఁ దలంతువో వానితోనే [ఆయొకనితోనే] సమరీతినే [అనఁగా ఒకనితో ఒకఁడుగానే] యుద్ధమందు మనస్సు ఉంపుము [పోరుటకు ఉంకింపుము]. (పంతులవారిమూలములో సుజయమ్‌పదము నుజయమ్ అని యచ్చుపడినది.)

1. పెక్కండ్రతో—బహుతరైస్సుభటైః అనుటకు పాడు. 2. పెక్కండ్రతో— అనుటలో తరప్రత్యయ స్వారస్యము రాలేదు. 3. రేశబ్దమును తెనిఁగింపమి లోపమే. పంతులవారికి ఉత్తరార్థము అర్థముకాలేదు. 4. అత్ర—మాలో, పంతులవారి తెలుఁగు

‘ఇందు’. 5. యమ్=ఎవనిని, పం. తె. ఎద్ది. 6. సుజయమ్=సులువుగా జయింపశక్యునిఁగా, పం. తె. 7. పొందుగాను జయము. మన్యసే=పం. తె. తలఁతువు. సమరేఖయైవ=పం. తె. సమరేఖచే (8. ఏవ త్యక్తము). సమరే=సమరమునను. తేనైవసహ=వానితోనే=ఆయొక్కనితోనే, పం. తె. 9. అది (10. ఇట ఏవకారము త్యక్తము, తదర్థమును చేతశ్శబ్దార్థముతో చేర్చినారు). చేతః=చిత్తమ. (11. చిత్తము+అ=చిత్తమే). నిధేహి=ఉంపుము, పం. తె. పూన్కినొనర్పుము. 12. చిత్తమసమరమునను అనుటచే, చిత్తము+అ (చిత్తమే)+సమరమునను అనియే భేదమో, లేక, చిత్తము+అసమరమునను అనియే భేదమో, అనిసందేహపెట్టి విద్యార్థులను ఏడ్పింపవచ్చును గదా. 13. సుజయపదము నూహించుకోలేక సువర్ణమును దిద్దుకోనేరక యుత్తరార్థమునెల్ల పాడుచేసినారు. సాహిత్యమఁట! ఏమో ప్రకాండకమఁట!

సంతోషింపుఁడు సంతోషింపుఁడు, పీఁకుట! పీకుఁట! సత్సంతోషింపుఁడు
సత్సంతోషింపుఁడు, సద్దశనాంకురములు! సత్ప్రకటీకృతంబులు!

చ॥ అమరసరిత్సువర్ణజలజాంచితభూరిబిసాంకురంబులన్
[8] 309 సమపదిగంచితోల్లసితసామజసద్దశనాంకురంబులన్
బ్రమదముచేతనేయవిపరంగనుబీఁకుటఁబాపెబాలభా
వమువిమదీయబాహులివిబాగుగసత్ప్రకటీకృతంబులౌ.

మూ.—మన్దాకినీకనకపద్మబిసాఙ్కురాణాం
కించోగ్రదిగ్గజలసద్దశనాఙ్కురాణామ్
ఉన్మూలనై రల మనీయత శైశవం యై
స్తేమే నిజా మమ భుజాః ప్రకటీభవన్తు.

పాదపూరణారణ్యము—1. అంచిత—య. 2. భూరి—పా. 3. అంచిత—ఆహా! ఏమి! వింత! పాదపూరణములకుఁగూడ కఱవువచ్చినది!—పా. 4. సత్—పాదపూరణ జీవాతువు. 5. పరంగను, ప్రమదముచేత—రెంటనొకటి పా. పరంగను య. ప్రమదము—ప్రా. 6. బాగుగ—య. 7. సత్—ఇసీ! ఏమి పాదపూరణముల కఱవు ముదురుచున్నది! 8. మఱి పీఁకుట యఁట—వీరి కింతకన్న శబ్దముదొరకక పోయెనా! ఊరక పీఁకుటగాదు, ప్రమదముచేత నఁట! ప్రమదముచేత నని తప్పఁదారఁ బీఁకుటగాదు, పరంగనుబీఁకుటయఁట! ఈ ప్రథమాంకములో పీఁకుటచే బాలభావము గడపుటయేగాక, సప్తమాంకములో జడలను పీఁకుటయు నగపడుచున్నది. “ఏనిక గున్నలు తొండము। తోనెఱసింగములజడలఁ జెలఁగుచుఁబీఁకున్.” ౧౦౩-వ పుట. ఇట వక్త రావణుఁడు, సప్తమాంకమున వక్త లక్ష్మణుఁడు. ఇట్టి యుత్తమోపనాయక

ప్రతినాయకులకు ఈ గ్రామ్యోక్తి తగదు. పంతులవారు "గ్రామ్యత్వ మథమోక్తిషు" అని లక్షణము నేర్చుకొనవలయును. వీరిమతమున నీచపాత్రములకు లక్షణవిరుద్ధమయిన గ్రామ్యము పనికిరాదఁట! రావణ లక్ష్మణులకు ఈ గ్రామ్యము పనికివచ్చునఁట. ఏమి సరసవ్యవస్థ! ఇట్టి పండితులే వ్యవస్థాపకులు.

(క) నూపురకుఁడు—[భయముతో] కావుననన్నున్నా నేస్తకాఁడ
[12] కాపాడవలయును. ఓయీ! రక్కసుఁడే తన కెదురుపడిన మాని
321 స్నెక్కుచున్నాఁడు వెండియు రక్కసులయొడయం డననేల?

(చ) మంజీరకుఁడు.—[నవ్వి] చెలీ! వెఱపేల? వీరవారముచే నభినందింపఁ బడఁదగినదిగదా, వందిజాతి? అందువలన భువనైకశూరుఁడైన యీనిశాచ చక్రవర్తి మనవంటివారి విషయమున నెట్లు విపరీతవర్తనము గలవాఁడగును?

(ట) వ॥ కావున నిస్సందియముగ నితనింగుఱించి చెప్పెదను. ఆహా ఇన్ని తలలేమనియెన్నఁబడుచున్నవి? ఏమనియా? ఒక్కటిం బ్రోచి తక్కినవి నఱి. యెక్కడనేని విడవఁబడకుండవు?

ఈ క చ ట వాక్యత్రయములో ట వాక్యమునే విమర్శింప దొరకొంటిని. దాని ప్రకరణాదికము బోధపడుటకై క చ వాక్యములనుదాహరించితిని. (క) వాక్యార్థము:—మిత్రమా నన్నుఁ గావుము. రక్కసుఁడే మానుసుల మెక్కునఁట, ఈరక్కసులఱేఁడు నన్ను ఏమి చేయునో యని భయపడుచున్నాను. (చ) వాక్యార్థము:—భయపడకు, మనము వందులము, ఈయన మహాశూరుఁడు, శూరులు వందులను నొంపరు.— ఈ రెండువాక్యములచేతను నూపురకవైతాళికుఁడు రావణుంగని భయపడినట్లును మంజీరకవైతాళికుఁడు భయముతీర్చినట్లును విశదమయినదిగదా. ఇఁకను—.

(ట) వాక్యవిమర్శము.— 1. ఈ క చ ట వాక్యములు మూఁడును పంతులవారిపుస్తకములో ఇట నీవిమర్శమందుంబోలె మూఁడుగా వెవ్వేఱుగా [మూఁడు పేరాలుగా] ముద్రింపఁబడియున్నది. ట వాక్యమునకు పూర్వము వ॥ అనియు ముద్రితమై యున్నది.— ఇది వచనమే, సరియే, దీనికిముందుదియు వచనమేగదా? అట్లుండఁగా ఈ చ ట లు రెండును ఒకనిభాషితములే అయినచో, దీనిని చానుండి విడఁదీసి వేఱుగా ముద్రించుట యేల? దీనికిముందు వ॥ అని వచనచిహ్న మిడుటయు నేల? ఈరెండు కారణములంబట్టి చూడఁగా నిది మంజీరకునివాక్యము గాదనియు నూపురకునివాక్యమనియు తెలియుచున్నది. నాగరపుస్తకమందు ఇది నూపురకవాక్యముగానే ప్రాకృతముగానే యున్నది. చ వాక్యము మాత్రము మంజీరకునిఁగానే సంస్కృతముగానే యున్నది. తదనుసారముగానే పంతులవారి యీ

యాంధ్రీకరణములోఁ గూడ మంజీరకునిదైన చవాక్యము తత్సమభూయిష్ఠమై యున్నది, ఈటవాక్యము అచ్చుగా నున్నది. [ప్రాకృతభాషితముల కచ్చయు సంస్కృతభాషితములకు తత్సమమిశ్రంబునని వీరు ఈగ్రంథములో నొకవ్యవస్థ చేసికొన్నట్లగపడుచున్నది]. కాన నిది నూపురకవాక్యము యనుటకు సందియము వలదు. పంతులవారు తెనిఁగించిన తెనుఁగుముద్రణమందును ఇది నూపురక వాక్యముగానే ముద్రితమైయున్నది. అట్లుండఁగా వీరు దీనికిముందు 'నూపురకుఁడు'— అని వ్రాయుటకు బదులుగా వ॥ అని వ్రాసికొనుటయు, **2.** దీనిని మంజీరకవాక్యముగా ముద్రించుటయు, అయినను నూపురకవాక్యరీతిగా అచ్చులో వ్రాయుటయు, కనఁగా నిటు వీరు కడుం దికమకలో పడినారనుట విశదము. అందులకారణ మీనూపురకవాక్యమున కర్థము తెలియమియే, ఫలము ఈతెనుఁగువాక్యము కడు రసాభాస మగుటయే.— కనవచ్చును.— దీనిమూలము, ఛాయ.—

నూపురకః.— [సహర్షమ్] యదీదృశం తత్కిమపీమం నిశ్శఙ్కో భూత్వా ప్రక్ష్యామి. [ఉపసృత్య] అయే కిమి త్యేతావన్తి మస్తకా న్యుదుహ్యన్తే? కిమితి వైకం రక్షిత్వాపరాణి యత్రకుత్రాపి న నిక్షిప్యన్తే?

తెనుఁగువాక్యములో నూపురకుఁడు మంజీరకునితోనే పలికినట్లగపడుచున్నది. రావణుఁగూర్చి 'ఇతనిని' అను సర్వనామముపెట్టుట అందులకు గమకముగా నున్నది. నూపురకుఁడు కొంతమంజీరకునితోను కొంతరావణునితోను పలికినచో ఆవిభాగమును తేటపడనీయక ఈతెనుఁగుకవిగారు చెఱిచివేసినారు. **3.** వీరికర్మార్థకప్రయోగములు ఆవిభజనను తేటపడనీయవు. ఒకవేళ నూపురకోద్దిష్టశ్రోత యెవరో వీరికే సందేహమై రావణమంజీరకోభయ సాధారణముగా వ్రాయుటకై కర్మార్థకప్రయోగమును వీరు ఆశ్రయించి యుందురా? నాగరలిపి తెలిసి యుండిన నీపాడుఁదెలుఁగుముద్రణముముఖము చూడవలసియే యుండదుగదా, ఈప్రయాసలు నుండవుగదా.— **4.** నిస్సందియముగ— ఎవరికి సందేహము? ఏమనిసందేహము? 'నిర్భయుండనై' అనవలయు. మూ. నిశ్శఙ్కో భూత్వా. ఇతనిం **5.** గుఱించి **6.** చెప్పెదను— వీఁడేమి చెప్పినాఁడు? వీఁడు ప్రశ్నలు వేసినాఁడేగాని ఏమియు చెప్పలేదు. 'ఇతని నడిగెదను' అనవలయును; మూ. ఇమం ప్రక్ష్యామి. ఇంతవఱకును నూపురకుఁడు మంజీరకునితో పలికినవాక్యము. ఇఁకను గలవాక్యశేషము నూపురకుఁడు రావణు నడిగినప్రశ్నలు. ఆహాపదమునకు ముందు మూలములో [ఉపసృత్య] అని యున్నది. రావణునిసమీపించి యని దానియభిప్రాయము. **7.** ఎన్నఁబడుచున్నవి— 'మోవఁబడుచున్నవి' అనవలయు. మూ. ఉదుహ్యన్తే; తెనుఁగుప్రతిలో 'ఉహ

న్తే' కు 'ఊహ్యాన్తే' అనిపడినది. 8. ఏమనియా? ఈముక్క రచనాభంగిచేత ప్రశ్నయొక్క ఉత్తరమునకు అవతారికగానగపడుచున్నది. అట్లవతారితమయినవాక్యమైననైనా ఉత్తరముగానుండలేదు. కావున నిట నిది గార్దెన్టుకమ్ [తోఁటకూర] తర్జుమాయనుటకు శంకయేల? కిమితివా=[కిమ్=ఏమి, ఇతి=అని, వా=ఆ] ఏమనియా? 'ఏమని' యనవలసినది. యాను ఎత్తివేసికోవలసినది. 9. విడువఁబడకుండవు—ఈకవిగారికి ఇప్పలుకు పులకండము లాలుకుచున్నది గావలయును; ఇందు 'పడక' అనుదాన నొకవ్యతిరేకము 'ఉండవు' అనుదాన నొకవ్యతిరేకమునుం గలవు. ఈరెండును అన్యోన్యక్షయ మొనర్చి పదసముదాయమును వ్యతిరేకార్థ శూన్యముగాఁ జేయనుగదా? పైగా విధానమును బలీయముం జేయనుగదా? ఇందువలన ఆపదసముదాయమునకు "అవశ్యము విడువఁబడును" అని యర్థము సిద్ధించినది. అట్టి క్రియాపదముతో ఆవాక్యము ప్రశ్న మగుట యెట్లు? 'విడువఁబడునా' అని మార్చుకొన్నచో, ప్రశ్నయగుఁగాని, సందర్భమేమి? పంతులవారిపక్షము వహించి 'ఏమనియా' యనులఘువాక్యమును మార్పక యుంచుకొన్నచో, ఆయవతారికావాక్యముంబట్టి చూడఁగా, మన మేమిసమాధానము కల్పించుకోవలసి యున్నదనఁగా,—రావణుఁడు చెప్పఁదగిన యుత్తరమును నూపురకుఁడే ఉద్భావించినవాఁడై [ఆయుత్తరమునే యొసంగ రావణుం డంగీకరించునేమో కనుంగొనుటకై] దానినే ప్రశ్నరూపమునఁ బలుకుచున్నాఁడు—అని కల్పించుకోవలసి యున్నది. 'యా?' ను 'పీఁకి' వేసి 'ఁబడకుండ' ను పగులఁగొట్టినచో వాక్యమగును. ఈ ముక్కముక్క గార్దెన్టుకం తెనిఁగింపులో ఈయనన్వితార్థకాపార్థక మూలవిరుద్ధార్థక వ్యాకరణవిరుద్ధార్థ కాంద్రీకరణములో జయదేవబద్ధార్థమును గ్రహించుట శత్రుమధ్యములో అధ్వాన్నము విందు భుజించుటగా నున్నది. దీనిమూలమును నేఁదెనిఁగించెద.

నూపురకుఁడు.— (సహర్షము) అట్లేని, నిర్భయుఁడనై యితని నేమేని ప్రశ్నచేసెద. (సమీపించి) ఓయి, ఏల యిన్నితలకాయలు మోచెదవు? ఒకటి నిలుపుకొని కడమ కోసివేసి ఎక్కడనేని ఏల పెట్టివేయవు?—

తెనుఁగుముద్రణమున ఏతన్మూలవాక్యములో 'భూత్వాప్రక్ష్యామి' అనుటకు వక్ష్యే, అపరాణి యనుటకు అపరాణి చ్ఛిత్వా, నిక్షిప్యన్తే కు విముచ్యన్తే, ఉదుహ్యన్తే కు ఊహ్యాన్తే, అని భేదములున్నవి. అందు, ఊహ్యాన్తే పొరఁబాటు, కడమ భేదములవలన అర్థభేదము లేదు.

వ్యాకరణపాండిత్యము. 10. ప్రోచుటకు కర్త? 11. నడుకుటకు కర్త? ఈక్త్వార్థకములు సమాపకక్రియతో నేకాశ్రయములు కావలయుఁగదా? 'ఉండవు,

సమాపకక్రియ, 'తక్కినవి' దానికర్త; అవేనా ప్రోచినవి? అవేనా నడికినవి? "సమానాశ్రయంబులం బూర్వకాలంబునం దివర్ణకం బగు" ననుసూత్రమును పంతులవారనుభవమునకు తెచ్చుకొనమికి ఈగ్రంథమందు ఈయొకనిదర్శనమే గాదు. ఏండ్లతరబడి యాంధ్రోపాధ్యాయులఁట? కవితాతత్త్వవిత్తఁట! ఆంధ్రవ్యాకరణ పాండిత్యమిట్లున్నది! ఈపాండిత్యముతో ఆంధ్రభాషా సంజీవకులఁట! కాలమహిమ! **12.** నిస్సందియము.

౧౫ - వ పుట.

రావణుఁడు.—(సక్రోధుండుగ) హా! ఓరి పాపుఁడా! అయుక్తముగా

[16] నాదు శిరశ్ఛేదము దెలుపుచు నాయమంగళమును భావింపుచున్నావు.

337 మంజీరకుఁడు.—(విహసించి) ఓయిదశకంఠుఁడా అయుక్తముగా మస్తకచ్ఛేదంబును మంగళమున కెట్లగు?

రావణుఁడు.—ఓరీయుక్తమే, ఎట్లన్న;

(పిప్పిపద్యము)

క॥ ఘనవిద్యాధరవనితా। జనకరవిన్యస్తకుసుమచయసంకీర్ణం
బనశివచరణమునసురణ। మునఁదలగమితెగుటనాకుమొగిమంగళమే.

1. అయుక్తముగా— మూ. అస్థానే—అస్థానమందు. ["ఉభయోరప్యస్థానే యత్నః." "అస్థానే మహా నర్థోత్సర్గః క్రియతే." "అస్థానే కోపః." ముద్రా.

2. "అయుక్తముగా మస్తకచ్ఛేదంబును మంగళమున కెట్లగు?"—రావణుఁడు ఏతత్పూర్వభాషితములో "నాయమంగళమును భావించుచున్నావు" అని యడిగియుండఁగా, ఆమాటలో దోషము చూపఁగోరినవాఁడై వైతాళికుఁడు నిజోద్యమవిరుద్ధముగా 'అయుక్తముగా' అని ప్రశ్న వేయుట సరసముగా లేదు. వైతాళిక ప్రశ్నకు ఇట్లు అర్థము కల్పింతురు గావలయు:— అయుక్తముగా మస్తకచ్ఛేదము అమంగళమునకే అగును. అందుల కాక్షేపమేమి? —అని. ఈయర్థము ఏతద్వాక్యాక్షరములకు సరిపడునే గాని యిది యుత్తరవాక్యములను విరోధించుచున్నది. ఎట్లన?— 'యుక్తమే' అని రావణుఁ డిందులకు ఉత్తరము చెప్పెనుగదా. ఏమి యుక్తమని యతనియభిప్రాయము? అయుక్తముగా మస్తకచ్ఛేద మమంగళమున కగుట యుక్తమే యని గదా యతని యభిప్రాయము కావలయును? అందులకు యుక్తతాసమర్థకముగా నతఁడు చెప్పిన 'ఘనవిద్యాధరే' త్యాదిపద్యము అమంగళమును

సిద్ధాంతింపక మంగళమునే సిద్ధాంతించునది విరుద్ధముగదా? కావున వైతాళికవాక్యమునకు ఉత్ప్రేక్షింపఁబడిన యీద్వితీయార్థంబును సరిగాదు. తొలిదియు సరిపడ లేదు. అయుక్తముగా మస్తకచ్ఛేదమువలన నమంగళ మని రావణుఁడు కోపగించినాఁడుగావున, యుక్తముగా నైనచో మస్తకచ్ఛేదము మంగళమునకా యని వైతాళికుఁడు ఆక్షేపించి యుండిన, ఆంధ్రీకరణము సరిగాకపోయినను ఆంధ్రవాక్యముల లో ప్రశ్నోత్తరములకు సంగతియేని సిద్ధించును. ఆయాక్షేపమునకు రావణుఁడు 'యుక్తముగా మస్తకచ్ఛేదము మంగళమే' యని యుత్తరము చెప్పి సమర్థింపవచ్చును; తొలిరెండు ప్రశ్నోత్తర భాషితములు నీరసములే మూలవిరీతములే అయినను పరస్పరము సంగతపడియుండును. ఆమార్పుతోఁగూడ మూఁడవభాషితమును 3. 'యుక్తమే, ఎట్లన్న' అనుదానిని 'యుక్తముగానైన మంగళమే ఎట్లన్న' అని మార్చుకొన్నచో అదియు, ఆ రెంటితో సంగతపడును. మఱియు రణమందును శివచరణమందును తనతలలు తెగుట యుక్తముగా తెగుట యనియు, వేఱుచో తెగుట అయుక్తముగా తెగుట యనియు, రావణభావముగా నన్వయమై యీపద్యముగూడ జఘన్యముగానే యయినను కడమభాషితములతో కొంత సంగతపడును. పూర్ణముగా సంగతపడమి యేల యనఁగా, చోటులను చెప్పుట సాక్షాత్తుగా యుక్తతను సమర్థించుటగాదుగదా, ఆచోటుల తెగుట యుక్తమని మఱల సమర్థనసాపేక్షముగదా. ఈమూఁడుభాషితములును ఇట్లు పాడయినందులకు కారణము:— స్థానశబ్దమునకు ప్రదేశార్థము గ్రహింపక యుక్తార్థము గ్రహించుటయు, ద్వితీయభాషితమందు 4. నక్షు పెట్టుకొనుటయు. ద్వితీయభాషితము తెనుఁగుముద్రణములో "అయే దశకన్ధర, కథమస్థానే మస్తకచ్ఛేదోపి మఙ్గళాయ భవతః" అని యున్నది. పంతులవారు 5. భవతఃపదమును తెనిఁగింపక వదలినారో భవతి యని మార్చుకొన్నారో? భవతః=నీకు. భవతి=అగును. వీరు భవతఃపదమును తెనిఁగించి యున్నచో, ఈద్వితీయవాక్యమున నీకుశబ్దము నిరర్థకమై అస్థానేపదమునందలి నక్షు తప్పని సూచించును. అట్లే దానిమూలమందు భవతఃపదము సూచించుచున్నది. నాగరముద్రణమున నక్షు లేదు. ఈదోషములు దిద్దుకొనిన ఈభాషితములు మూలార్థమిచ్చును.

రావణుఁడు.—[సక్రోధంబుగ]...అస్థానమందు నాదుశిరశ్ఛేదము దెలుపుచు నాకమంగళమును భావించుచున్నావు.

మంజీరకుఁడు.— [విహసించి]...స్థానమందైనచో మాత్రము మస్తకచ్ఛేదము మంగళమునకా?

రావణుఁడు.—ఔను; స్థానమందైన మంగళమునకే, ఎట్లన—

మూ. విద్యాధరప్రణయిసీకరపల్లవాగ్ర । లీలావిముక్తకుసుమప్రకరావకీర్ణే

శ్రీచన్ద్రచూడచరణే చ రణే చ కామం। ఛిన్నోఽపి మస్తకగణో మమ మఙ్గళాయ.

తెనుఁగుపద్యములో; 6, 7, 8. పల్లవాగ్రలీలలు పోయినవి, 9, 10. శ్రీచంద్రచూడలుపోయినవి; 11. అపిశబ్దస్వారస్యము పోయినది, 12. కామమ్ [అకామానుమతౌ కామమ్]—దీనిస్వారస్యంబును పోయినది; అనఁగా, శృంగారము, భక్తి, విషయస్వారస్యము ఈ మూఁటిని పంతులవారు ‘ ఓఁకి ’ పాఱవేసినారు. వీనికి బదులుగా 13. ఘన 14. జన 15. మొగులను ప్రాసబంధు యతిప్రాసోభయబంధు యతిమాత్రబంధువులను ముగ్గురిని సంపాదించినారు. 16. సంకీర్ణ మనుటకన్న వక్తవ్యార్థమునకు అవకీర్ణమనుటయే మేలు. పిప్పిపద్యమేనా? సందేహమా?

ఈ సమర్థనమందు రావణుఁడు యుక్తతను బొత్తుగా తలపెట్టకయే పోయినందునను మస్తకచ్ఛేదమునకు స్థానమునే చెప్పినందునను పూర్వభాషితములందును స్థానమునుగూర్చియే చర్చగాని యుక్తతనుగూర్చి యెంతమాత్రమునుగాదని ముంజేతికంకణమువలె తెలియుచున్నది.

1. వర—ప్రా. 2, 3. తచ్ఛివ—పా. 4. ఒకఁడు—పా. 5. లజ్జగా—పా.

[16] క॥ పురహరగిరిసంచాలన । వరశక్తిసమన్వితములు బాహులునావీ

353 గురుభుజములచేఁ దచ్ఛివ । శరాసమొకఁడెక్కిడనెటు సైఁతునులజ్జగా.

మూ.—యే చన్ద్రచూడాచలచాలనైక । చాతుర్యచిన్తామణయో భుజా మే

తైరేవ భూయిష్ఠతరైః ప్రవృత్త । శ్చాపాధిరోపాయ కథం న లజ్జే.

6. పురహర— చంద్రచూడ అన్నంత రంజకముగాదు. 7. వర—ఇది ఏకచాతుర్యచిన్తామణయః అనుటకు సమానమా? 8. గురు—ఇది భూయిష్ఠతరైః అనుటకు సరియా? 9. తైరేవ—ఇందలి ఏవకారము తెనుంగునం బోయినది. 10, 11. తచ్ఛివశరాసమొకఁడెక్కిడ—తచ్ఛివ అననేల? ఇంకొకఁడిశరాసమైన నెక్కిడ లజ్జ యుండదా? 12. ఒకఁడు—మూఁడుశరాసములయినచో ఎక్కిడ లజ్జ యుండదా? మఱియు 13. ఒకఁడనుపూరణముచేత, ఒకపక్షమున,నితనిబాహువులతో అన్యుఁడెవఁడో శరాసనమెక్కువెట్టింపఁ గడంగుచున్నట్లు అర్థమగుచున్నది. ఇంకొకపక్షమున 14. అట్టి గురు బాహువులుగలవాఁడనయ్యు నన్యుఁడెవఁడో శివచాప మధిరోపించుచుండ నేనెట్లు సహింతును,అని యర్థము స్ఫురించుచున్నది. పాదపూరణప్రభావ మగపడుచున్నదా? 15. ఎటుసైఁతును అనుటకు లజ్జింతును అనియే భావము. దానిని వాచ్యభంగిగా ‘లజ్జగా’ అనిచెప్పుట సొబగు చెఱుచుటగానున్నది. 16. మఱియు నిట రచనాభంగిలో ఈవాక్య

ముతో లజ్జకు అనుపదము సుఖముగా అదుకదు. శరాసమెక్కుడ నెట్లు లజ్జింపను, అన్న నెంతయు చక్కఁగానుండును; మూ. కథం న లజ్జే. తచ్ఛివశరాస మొకఁ డెక్కుడ—మూ. చాపాధిరోపాయ; తెనుఁగులోని యెక్కువమాటలు మూలములో లేవు.

[పనికిమాలినవాక్యము.]

నూపురకుఁడు—నెచ్చెలీ, దిగులొందకుము. ఈరాచపిండునందెల్ల నొకం

[1] డైనను తగనిపనికిఁ బూనిన వీనికెదురుగ నిలువఁగలవాఁడు లేఁడు.—

354 సీతను రావణుఁడు బలాత్కారమున హరించుననిమంజీరకవైతాళికుఁడు దిగులుపడుచుండఁగా వానికి నూపురకుఁడు దిగులుతీర్చువాక్యము ఇది. రాచపిండులో రావణునిదౌర్జన్యము నాఁపఁగలవాఁ డెవఁడేనియున్నచో మంజీరకునికి దిగులుతీఱును గాని లేనిచో దిగు లెట్లు తీఱును? 1. లేఁడా అనవలయును.

[పనికిమాలినవాక్యములు.]

నూపురకుఁడు—[సహర్షంబుగ] బ్రతికితిమి ౨. వేయిచేతులుగల కృతవీర్య

[4] కొడుకువచ్చెనా?

358 మంజీరకుఁడు—[విహసించి] ఇస్సీ తెలివిలేనివాఁడా, పరశురాము కఠోర కుఠారధారాజల నిమగ్నుఁడైన యర్జును నిపు డెట్లు చూచుచున్నావు?

కృతవీర్యసుతుఁడు వచ్చెనని నిశ్చయముగా తలంపనిచో నూపురకుఁడు బ్రతికితిమి బ్రతికితి మని యేల హర్షావేశముతో పలుకును? వచ్చెనని తలంచినచో వచ్చెనా యని ప్రశ్నయేలచేయును? 1. వచ్చెనాయనఁగూడదు వచ్చెను అనవలయును. 2. వేయిచేతులుగల కృతవీర్యకొడుకు— కృతవీర్యుఁడు వేయిచేతులవాఁడు అని యర్థమగుచున్నది, అతని కొడుకు వేయిచేతులవాఁడని యర్థముగావలయును; వేయిచేతులుగల కృతవీర్యసూనుఁడు అనవలయును. 3 "ఎట్లుచూచుచున్నావు"—ఈధిక్కారము తెలివితక్కువను సూచించుచున్నది. చూచుచున్నానని నూపురకుఁడు చెప్పలేదు గదా, ఎట్లుచూచుచున్నావు అని యీధిక్కారమెట్లుపొసంగును? 4. పైగా నూపురకుఁడు కార్తవీర్యుఁడు వచ్చెనా యని పలికెనేగాని, వచ్చెననియే చెప్పలేదుగదా? ఎట్లు చూచుచున్నావనుటయు వచ్చెనాయనుట తప్పయనుటకు నిదర్శనము. నూపురక భాషితమునకు నాగరముద్రణములో మూలము.

నూపురకః.—[సహర్షమ్] జీవితోఽస్మి। ప్రేక్షస్వ ప్రేక్షస్వ। నను సంప్రాప్తః సహస్రబాహుః కృతవీర్యపుత్రః.

నూపురకుఁడు.—[హర్షముతో] బ్రదికితిని, చూడు చూడు, అదె వచ్చినాఁడు వేయిబాహువులవాఁడు కార్తవీర్యుఁడు.— అని యర్థము. నూపురకభాషిత

మును ఇట్లు లెస్సఁగ్రహించుకొని యున్నచో, మంజీరక భాషితములో 'ఎట్లు చూచుచున్నావు' అను దూషణ సంగానే యుండును. " ప్రశ్నావధారణానుజ్ఞానునయామన్త్రణేననను" అని యమరము. ననుశబ్దమునకు ప్రశ్న, అవధారణము, అనుజ్ఞ, అనునయము, ఆమంత్రణమును అర్థములు; ఇందు పంతులవారు ప్రకృతవిరుద్ధమైన ప్రశ్నార్థమును గ్రహించినారు. అవధారణార్థమును గ్రహించి యుండవలసినది.

౧౬ - వ పుట.

అనన్వితము. చవుడు.

[10] 368 క॥ కైలాసముకన్నఁగడు । సారతరంబైనధనువుశర్వునిదిదినే
లీలం గుసుమసమముగఁ । గేలంగావింతుభుజవనిఁసఫలముగన్.

1. రలప్రాస మహాభాగ్యము.— 2. కేలన్—మూలముంబట్టి 'కేలంగొని' యని యుండవలయును. అట్లుండమిచే నుత్తరార్ధ మనన్వితముగా నున్నది. కేలంగావింతు ననఁగా చేతఁగొనియెద నని యర్థమని దానికి, దీనిన్ [ధనువును] అని కర్మ యధ్యాహార్యమై, లేక, 'ఇది' కర్మయై, భుజవనిన్ అనుద్వితీయకు గతి లేకపోవును. కావింతు ననుటకు చేసెదనని యర్థమని దానికి భుజవని కర్మయగును, కుసుమసమముగన్ అను క్రియావిశేషణమునకు క్రియ లేకపోవును. 'ఇది కేలం గుసుమసమముగన్' [కుసుమసమముకాఁగా] అని యొక విపరీతార్థము చెప్పపక్షమున, నేను శబ్దము కేలన్పదమునకు తర్వాత నుండవలయును. శర్వునిదిది యనువఱకు వాక్యసమాప్తి యను తలంపునం జేయు నన్వయము లివి. అట్లుగాక శర్వునిదైన యీధనువును అనియర్థముగా ఇద్యాదిపదములు ద్వితీయార్థము లనుపక్షమున, కుసుమసమముగన్ అనుపదమునకు కుసుమసమము కాఁగానని విపరీతార్థము చెప్పిన, ఆకన్నునకు కాఁగా ననునర్థమున కర్తగా ఇది (శర్వునిధనువు) అని యొక ప్రథమను అధ్యాహరించుకొనిన, ఆకన్నునకు కేలన్ అధికరణముగాఁ గొనిన, నొక యన్వయమగును. కావించుటకు వని కర్మ యగును. పంతులవారి యభిప్రాయ మిట్టిదే యగునేడల, "సారతరము నీధనువును శర్వునిదానిన్" అని ద్వితీయపాదమును వ్రాసికొని యుండరాదా? పద్యము నిట్లు మార్చిన నన్వయము కలుగును.—

కై...నా। కేలం గుసుమసమముగన్। గ్రాలం గావింతు భుజవనము సఫలముగన్.

మూ. కైలాసశైలశిఖరా దపి భూరిసారం। నిస్సీమసార మధునా ధనురిన్దుమౌళేః
ఆలమ్బ్య పుష్పసదృశం కరపల్లవేన। స్ఫీతం భుజద్రుమవనం సఫలీకరోమి.

కైలాసశైల శిఖరముకన్న సారతరంబును మేరలేనిసారము గలదియు నగు నిందుమౌళిధనుస్సును ఇదె ఇప్పుడు నేను పుష్పమునుంబోలె నా కరపల్లవమునం గొని విస్తీర్ణమైన నాభుజవృక్షవనమును సఫలము చేసెదను.—అని మూలార్థము.

తెలుఁగు పద్యములో 3. శైలశిఖరము పోయినది. 4. నిస్సీమసారము పోయినది. 5. అధునా, పోయినది. 6. ఇందుమౌళికిబదులు. [బాణాసనం భగవతో వృషభధ్వజస్య యను పాఠాంతరముప్రకారము భగవతోవృషభధ్వజస్యకు బదులు] శర్వుఁడు పడినాఁడు. 7. ఆలంబనము పోయినది; కేలకా—మూ. కరపల్లవేన, 8. పల్లవము పోయినది. పుష్పసస్పృశముగా ధనువును కరపల్లవమునం గొని భుజద్రుమ వనమును సఫలముచేసెద నని మూలములో పుష్ప పల్లవ ద్రుమ వన ఫలములచే సూచితమయిన చమత్కారము తెలుఁగులో 9. ద్రుమ 10. పల్లవ త్యాగముచేత నష్టమైనది.

రావణుఁడు.—[వినఁబడమిచేత] ఓయీ! ఇప్పుడును సీత రప్పింపఁబడ
369 కున్నదా?—ఈ ప్రశ్నవాక్యమువలన, సీత వచ్చినదో రాలేదో రావణునికి తెలియనట్లు అర్థమగుచున్నది. వచ్చియున్నచో ఇరువదికన్నులు గలవే తెలియదా? రానిచో, వచ్చియు తనకవశ్యయై యుండునని రావణుఁ డేల తలంచును? 'రప్పింపఁబడ కున్న దేమి?' అనవలయును. ఉన్నమాటకే యీయర్థమును సాధింపవచ్చుననుచో, ఎంతయు ప్రయాసపడక అది కాదు.

బాణాసురుఁడు.—...ఓయీ ఇంత శూరవారమందు నెవరిచేతఁగాని యీ సింగాణి యెక్కిడఁబడదయ్యెనా?

[2] మంజీరకుఁడు.—ఎక్కిడఁబడదయ్యెడు.

371 రావణుఁడు.—[చూడఁబడమిచేత] అందువలన నామచంద్రహాసమే సీతను రప్పించును.

ఇందు మంజీరక వాక్యమునకు మూలము "నారోపణీయంచ" అని. దానికి ఆరోపింప నశక్యము అని అర్థము. రావణుఁడు దానికే ఆరోపింప ననర్హము అనే యర్థము కల్పనచేసికొని, అందువలన [ఆరోపింపఁ గూడదుగాన] పోయి అంపటిని నటికి సీతను తెచ్చెదను, అని యభిప్రాయముగాఁ బలికినాఁడు. [అందువలన అనుటచే ఇంకను సీతను మీరు తీసికొనిరాలేదు గావున అనియును రావణుని యభిప్రాయమే.] 1. నారోపణీయమ్మనుటయందలి శక్యార్హార్థములు ఎక్కిడఁబడదయ్యెడు అను లాట్టుచే రాకచెడిపోయినవి. బాణాసురునిప్రశ్నలో ఎక్కిడఁబడదయ్యెనా అనఁగా, ఎవనికిని శక్యముగాక పోయెనా యనియే అభిప్రాయము. ఎక్కిడఁబడియున్నయెడల స్వయంవరము నిర్వర్తితమైయే యుండునుగదా. కావున ఎక్కిడఁబడినదా లేదా యనుప్రశ్నకు అవకాశమేలేదు. కాన మంజీర కోత్తరంబును శక్యతాపరమే. రావణుఁడు నిజాశక్తిని చెప్పకోఁడుగావున దానికి అర్హ్యతార్థము గల్పించుకొని యుత్తరము చెప్పటయు న్యాయ్యమే.

2. "భూతంబున లజీకి లిడంతంబగునగుధాతు పనుప్రయుక్తం బగు." బాల. క్రియా. ౧౧౪. వాఁడు రాఁడయ్యెను... మేము రామయితిమి—అని యుదాహరణములు. ఏతత్సూత్రరీతిని వ్యతిరేకమునకుభూతమున అగుధాతువు భూతార్థము అను ప్రయుక్తమగునుగాని లాడాదికములు కానేరవు. ఎక్కఁడఁబడపయ్యెడునఁట! నలువది యేండ్లయాంధ్రపండితుల యాంధ్రవ్యాకరణజ్ఞానము ఎట్లురేఁగుచున్నదో యరయుఁడు. ఇది రెండవమాఱు వీరీతప్పచేయుట. ౧౧ - పుటలో 'లేఁకయ్యెడుఁగా' అని తొలిమా అయినది. వీరే క్రొత్తవ్యాకరణము చేయవలసినవారు.

బాణుఁడు.—[విహసించి] నీ వీరలక్ష్మీవిలాస మిటువంటిదేని, విల్లెక్కువె

[2] ట్టకయే సీత యెట్లు రప్పింపఁబడును? ఆ! పొల్లుప్రల్లదము లాఁడువాఁ
373 డెవఁడు వీఁడు?

రావణుఁడు.—

ఆ॥ చండబాహుదండచలితహరాచల । కీర్తిశాలినగుచుఁ గెరలునాకు
బాలబిససదృశము బాణాసనమునెక్కు! వెట్టుకోర్కిగల్గునెట్టి దసము.

బాణుఁడు.—ఇది యశక్తిపర్యాయోక్తి.

ఇందు "నీవీరలక్ష్మీ...రప్పింపఁబడును?" ఈభాగము సరిగా నాంధ్రీకృతము గాలేదు. [నీవీరలక్ష్మీవిలాస మిటువంటిదేని=చంద్రహాసముచే సీతను రప్పింపఁగల వీరుఁడవేని] 1. విల్లెక్కు వెట్టకయే సీతయెట్లు రప్పింపఁబడును? అనుటకు మాఱుగా, విల్లెక్కువెట్టియే యేల సీతను రప్పింపవు, అనుట సరి. దాని కిదే తాత్పర్యమందురేని, దుర్ఘటము. విల్లెక్కువెట్టకయే సీతను రప్పింపనేల, అనియేని వ్రాసికొనియుండినం గొంతమేలు. 2. ఈ యధిక్షేపమునకుం గెరలి రావణుఁడు 'ఆ! పొల్లుప్రల్లదములాడు వీఁడెవఁడు,' అని పలికినాఁడు. ఈ ముక్క ఈ తెలుఁగులో బాణభాషితముగానే యున్నది. బాణుని ఇంతవఱకును రావణుఁడు చూడలేదు. 'నీవీరలక్ష్మీ...రప్పింపఁబడును?' అను భాషితము విని, అంతట బాణునిం గనుచు రావణుఁడు 'ఆ! పొల్లు' ఇత్యాది వాక్యము పలికినాఁడు. బాణుని రావణుఁడు తొలిమాఱు చూచిన ఘట్టముగాఁ జెప్పఁదగినది ఇది తప్ప వేఱు దీని తర్వాత లేదు. కాన నీలఘువాక్యమును రావణభాషితములో చేర్చియుండ వలసినది. ఇది బాణభాషితమే అని వాదించుపక్షమున [నీవీర...రప్పింపఁబడును], తనయధిక్షేపమునకు ఉత్తరము రాకముందే బాణుఁడు ఇట్లు ఉలికి పలుకుట సరిగాదు. చంద్రహాసమే సీతను రప్పించు ననురావణవాక్యమునకే బాణునియాక్షేపరింతయేని, ఇది యా చంద్రహాసాదివాక్యమునకు అవ్యవహితముగా నుండఁదగును. అట్లు లేదు; కావున నిది బాణవాక్యము గాదు, రావణవాక్యమే. పంతులవారి మూలములో నిట్లున్నది.

బా॥ విహస్య—యది తావ దీదృశీ వీరలీలా—కథం చాప మనారోప్యై వా నీయతే సీతా—ఆః కోయ మళీకవాచాలకః॥

ప॥ ఉద్దణ్డచణ్డిమలసద్భుజదణ్డషణ్డ। హేలాచలాచలహరాచలచారుకీర్తేః
కీదృ గ్వశ స్తులితబాలమృణాలకాణ్డ। కోదణ్డకర్షణకదర్థనయానయామే.

బా॥ సోయ మశక్తిపర్యాయః.

ఇందు రెండుబాణభాషితములకు నడుమ రావణభాషిత మెటనారబ్ధమైనదో ముద్రితముగా లేదు. అయచ్చుపొరఁబాటును వీరు దిద్దుకొనలేక, అర్థసందర్భమును గనలేక వాచాలకః అనుపదముతర్వాతికద్యయుగమే ప్రమాణముగా విభజించుకొన్నారు. అర్థజ్ఞులకు ఆఃకోయమ్మొదలు రావణవాక్యముగా తెలియును. నాగరముద్రణమున సరిగానే యున్నది. వీరు ఆయక్షరములేని నేర్చియుండరాదా!

నీవీరలక్ష్మీ—పంతులవారి మూలములో నీ లేదు.

[2] రావణుఁడు.—ఆ! ఓరీ ఈ దశాస్యునిశక్తిసంభావన యెట్లు?

375 బాణుఁడు.—[నవ్వి] ఓయీ! బహువదనత్వము బహుప్రలాపితకు హేతువు పరాక్రమమునకు బాహుబలమే.

1. అశక్తిపర్యాయమని బాణుఁడన్నందులకు కినిసి, దశాస్యుఁడనైన నాకుం గూడ నశక్తియా, యని రావణుఁడు బాణు నధిక్షేపించువాక్య మిది. దీనికుత్తరమైన బాణవాక్యము అశక్తినే స్థాపించుచున్నది. ఈ రావణభాషితంపు మూలవాక్యములో ప్య అనుటకు బదులు స్య అని అచ్చులో పొరఁబాటుపడినందున పంతులవారికి ఈ పాటు సంభవించినది. అర్థసంగతి యేల? అంధబలీవర్దన్యాయమేగదా కావలసినది.

రా॥ రే ఆః కథం దశవదనస్యాస్య శక్తిసంభావనా॥

దశవదనస్యా ప్యశక్తిసంభావనా అనియుండవలయును. 'ఆ! ఓరీ! ఏమీ! దశవదనునికిఁగూడ నశక్తి యనితలంచెదవా?' అని తెనిఁగింపవలయును. నాగరముద్రణములో ప్యశక్తి యనియేయున్నది.

2. బహువదనత్వమనుటకు సరిగా బహుబాహుత్వమే యనుట మేలు. మూ. బహుబాహుత్వైవ. తెలుఁగులిపిలో భుజశాలిత్వైవ అనియున్నది. అదియుభావప్రత్యయాంతమే. తెనుఁగువాక్యములో ఏసామ్యమును రాలేదు.

బాణుఁడు.—పలాలజాలనిస్సారమా, నాభుజసారము? ఇక్కడఁగదా?

శా॥ పాతాళంబున కేగితంద్రిడిదిపదాబ్జద్వంద్వముంగూర్చి సం
[11] ప్రీతిన్ మ్రొక్కఁగనెన్నిమాఱులటనా వేచేతులందాల్చి యా
386 ధాత్రిన్ నిర్గతభారసర్వఘణుఁగందద్దందశూకేంద్రుసం
ప్రీతుంజేయఁగనైతికూర్మకిటి దిగ్వేదండముల్మేలనన్.

బాణః.—కథం పలాలజాలనిస్సారో మే భుజసారః। అత్రైవహి।
పితుః పాదామ్భోజప్రణతిరభసోత్క్షిప్తహృదయః
ప్రయాతః పాతాళం న కతి కతి వారా నకరవమ్
సహస్రే బాహూనాం శిథిలవలయ మాసజ్య సకలం
గళద్భారోద్వేలాం ఫణఫలకమాలాం ఫణిపతేః.

1. "ఇక్కడఁగదా"— ఏమర్థము? మిథిలానగరములోనా? అచటనేనా పాతాళమున్నది? పద్యములో నొక యటశబ్ద మున్నది. ఆ యట యన నెట? పాతాళమందా? ఇటనే అట, అటనే యిట, నని పాతాళమే మిథిల, మిథిలయే పాతాళమని, పిల్లికుంతరములా? మూలముంబట్టి 'ఇక్కడ' ననుమాట 'వేచేతులకు' విశేషణము. రెండునుంజేరి 'యీవేచేతులందు' అనియర్థమిచ్చును. పంతులవారు ఆయన్వయమును గ్రహింపలేదని మూలములోలేనిది పద్యములో నొక 2. యటశబ్దము దూర్చుటచేతను, 3. నాశబ్ద మొకటి చేర్చుటచేతను, విశదమగుచున్నది. 4. తండ్రిదిఁ— అది యేమి? ఏయవయవము? అది యెక్కడపెట్టుకోవలయునో అక్కడ అతఁడే పెట్టుకోలేఁడా? అదియేనా పాతాళంబునకేగినది? మ్రొక్కులు దేనికి? తండ్రిదానికే అని యన్వయమగుచున్నది. మఱియు దానిని పలుమాఱు తనవేయిచేతులందాల్చుటచేత నీధాత్రియందు ఫణిపతికి భారము తగ్గించినట్లును సమన్వయము పాదపూరణది వర్ణప్రభావముచేత గందరగోళించుచున్నది. కూర్మకిటి దిగ్వేదండము ల్మేలనఁగ.—ఇది యమాలకము, పాదపూరణము. 5. 'మేలనఁగ' అనుటకుమాఱుగా 'మ్రొక్కఁగాఁగ' అనిన సరసముగానుండును, కూర్మాదులును మోచునవియేగావున భారావతారణోపకారమునకై యితనికి నమస్కరించిన వని యర్థమగును. ఇక్కడఁగద అనుటకుముందు, '[బాహువులనుజూపుచు]' అని వ్రాసికొని, అట యనుటకుబదులు తమకభ్యాసమైయున్న యహాదమును వేసికొని, దిపదాబ్జమునకు బదులు చరణాబ్జమును పెట్టుకొని, మేలనఁగ అనుటకు మ్రొక్కఁగా నని మార్చుకొన్నచో, పద్యము ఇంతకన్న మేలగును, పంతులవారికక్కఁగానే యుండును, తదీయదోషములు కొన్నితొలంగును.

ఈపద్యములో ముందు రాఁదగినపదము ప్రాయికముగా తర్వాతనే వచ్చుటచే అర్థగ్రహణమందు వృథాక్లేశము కలుగుచున్నది. ఏగి మ్రొక్కఁగ—అనుటలో సహజముగా 6. ఏగిమ్రొక్కినప్పుడు అని యర్థమగును, అటుపై కొంతదూరము చదివినపిమ్మట అది గాదనుకొని 7. మ్రొక్కుటకు ఏగి యని యర్థముచేసికొనవలసియున్నది. [దీనికిఁదోడు తండ్రిదానిని అతనిపాదములంబెట్టి యనియు నొక యర్థము

మధ్యలో అసందర్భపడుచున్నది]. మఱియు 8. మ్రొక్కుటకై యీవేచేతులం దాల్చినట్లు అన్వయమగుచున్నది. 9. పదాబ్జద్వంద్వముద్దాల్చి యనియు అన్వయము తొలిఁదొలి స్ఫురించుచున్నది. తాల్చుటకు కర్మమైన ధాత్రి ముందే వచ్చియుండిన నీదుష్టాన్వయము ఉండదు.

10. ఫణాంగనా సంప్రీతునా అనుట సొంపుగా లేదు, ఫణతనా సంప్రీతుననిన ఇంతకన్న కొంతబాగుగనుండును. 11. చేయఁగనైతి—మూ. నలకరవమ్. చేయనాపదము మూలానుసారముగా వ్యతిరేకమేని గనా పనికిరాదు; తుమున్నంతమేని, చేసితినని మూలార్థము రాదు. పండితులవారు అవిచారితరమణీయముగా వ్యతిరేకముగానే ప్రయోగించియుందురు. పద్యమిట్లున్న నింతకన్న సుఖముగా నుండునని తలంచెద.

బాణుఁడు.—...... దీనియందే;

శా॥ తాతాంఘ్రిద్వికుశేశయీప్రణమనోత్కస్వాంతపద్మండనై
పాతాళంబున కేగి యెన్నితకవల్ బాహాసహస్రంబునన్
ధాత్రిం దాల్చి ఫణీంద్రు నిర్గతభరోద్దామస్ఫటామాలికా
స్ఫీతున్ బ్రీతు నొనర్ప నైతిఁ గిటిదిగ్వేదండముల్ జై యనన్.

17 - వ పుట.

1. మది—య.

[2] ఆ॥ చంద్రమౌళిధరముశయపల్లవశయంబు । గాఁగఁ జేసెనేవికలశసంప్ర
388 తిష్ఠ వీరలక్ష్మీదివ్యసౌధంబులా । మద్భుజములమహిమ మదినెఱుఁగవు.

మూ.—దోష్ణాం న మే విదితవా నసి వీరలక్ష్మీ
ప్రాసాదవిభ్రమభృతాం పదవీం గరిష్ఠామ్
యే చన్ద్రశేఖరగిరౌ కరపల్లవాఙ్క-
పర్యఙ్కశాయిని దధుః కలశప్రతిష్ఠామ్.

ఇందు బాహువులు మేడ యనియు కైలాసము తదుపరి కలశమనియు భావము. ఈ భావమును పదమునం గనిపట్టుట మూలార్థజ్ఞానపూర్వకముగా యత్నించినను 1. కష్టముగానున్నది. ఈ యర్థమువచ్చునట్లుగా పద్యమును ఇట్లన్వయించుకొనవలయును.—ఏవి శయపల్లవశయంబు [ను] చంద్రమౌళిధరము [ను] కలశసంప్రతిష్ఠ గాఁగఁ జేసెనో (చేసికొనెనో) వీరలక్ష్మీదివ్యసౌధంబులు [అగు] ఆమద్భుజములమహిమ[ను] మది నెఱుఁగవు. ఇట్లు మార్చిన, కొంకిబికి చెడకయే అన్వయము కలుగును.

చంద్రమౌళిధరము శయపల్లవశయంబుఁ । గలశసంప్రతిష్ఠగా ధరించి
వఱలు వీరలక్ష్మివైజయంత మయి యే । మద్భుజములు వానిమహిమఁ గనవు.

1. వబప్రాసము. 2. ప్రవరత—ప్రా. 3. ఏ—పా.

బాణుఁడు.—

[5] క॥ శివధర్మ మెక్కువెట్టుట । యవనితనయ నేను బెండ్లియాడుటకై కా
393 దుబహుళ దోర్వ్యూహబల । ప్రవరతప్రథితముగఁ దెలియఁబఱచుటకొఱకే.

4. నేను.—దీనిచోటు సరిగాదు. ఇది పద్యము తొలుత నుండవలసినది. ఇప్పు డున్నతావున నిది యప్రయోజకము. పద్యముయొక్క 5. చప్పందనము మూలముం గన్నఁ దెలియును. కొఱకే—ఈయవధారణ మప్రయోజకము.

మూ.—త్రిపురమథనచాపారోపణోత్కణ్ఠితాధీ
ర్మ మనజనకపుత్రీపాణిపద్మగ్రహాయ
అపి తు బహుళబాహువ్యూహనిర్వ్యూహమాలా
బలపరిణతిహేలాతాణ్డవాడమ్బరాయ.

1 సు—య. 2 యా—పా.

రావణుఁడు.—

[2] క॥ శివగిరిశిఖరముఁ బెఱుకుట । సువిదితమస్మద్భుజబలసుపరీక్షయిదో
395 శివధనురానమనక్రియ । యవనిజకుచయుగళకేళికాసక్తినెయా.

సుపరీక్ష—ఇది సుపారిజాతమువంటిది. యా—ఇది తలవిసరు; పౌనపుట వాక్యపటిమం జెఱుచుట.

1. త్వార్థైకారసంధి. 2. అశ్లీలదోషము.

[3] క॥ ఎవఁడేని సురాసురమా । నవకిన్నరసిద్ధచారణఖగాహులలోఁ
398 దివిచెక్కుడు నీధనువుౝ । దవువాఁడు మదీయసుతకు ధవుఁడుగనుండౝ.

దివిచెక్కుడుౝ—దివిచి+ఎక్కుడుౝ, త్వార్థైకారసంధిదోషము; మఱియు, 2. దివిచి ఎక్కుడు అనుక్రమము సరిగాదు, ముందు ఎక్కుడుట, పిమ్మట దివుచుట. ఈకవి ప్రాసపూరణము దొరకినయానందములో మునిఁగెనేగాని, అర్థము చెడుటం గనలేక పోయెను. అశ్లీ తుదను పాదపూరణార్థమై దొరకిన యుండుకు సంతోషమొందెనే గాని ధవుఁడుగనుండుటకు అనఁగా, ఉంచుకొనుటకు, అను నశ్లీలార్థము సంభవించుటను గనలేకపోయెను. ఉత్తరార్థము నిట్లు మార్చుకోవలయును.—

దివిచెడు నెక్కిడియీవిలు । తవునావీరుండు నాసుతం బెండిలిగాౝ.

మ॥ ఎవఁడేనన్యుఁడుదీని భీమునిదియానిష్వాసమెక్కించితా
[8] నవనిప్రోద్భవఁ బెండ్లియాడినను నేనత్యుద్ధతిౝ మైథిలిౝ
406 జవమారంగను లంకఁ జేర్తును వచస్సంతర్పితం జేయుదుౝ
స్వవశంగా నొనరింతు నెంతయు మహాసంతోషముం గాంచెదౝ.

1. దీనిన్ ఇష్వాసము—భిన్నవిభక్తితాదోషము. 'దీనిభీమునిదియానిష్వాసమును' అనియేని, 'ఇది భీమునిది యానిష్వాసము' అనియేని, ఉండవలయును. 2. ఎక్కించి—ఎక్కువెట్టియనుట మేలు. 3 అవనిప్రోద్భవఁ బెండ్లియాడినను నేను మైథిలిన్ లంకఁజేర్తును—ఇటు సర్వనామముచే పరామర్శ చేయనందున, అవనిప్రోద్భవ వేఱు, మైథిలి వేఱు, అని భ్రమ యుప్పతిల్లుచున్నది. పర్యాయపదోపాదానముచే కథితపదతాదోషపరిహారము గానేరదు. 4. స్వవశ యనగా తనకే తాను వశ్యురాలుగాని ఒరులకుఁ గాదని యర్థమగునేగాని మద్వశ యని యర్థముగానేరదు.—మూలములో రావణునికి వశ్య యని యున్నది. పంతులవారికి స్వశబ్దము మదీయశబ్దార్థక మని యొకభ్రాంతి కలదు. దానిచే వారు అత్యంతాద్భుతముగా పాడుచేసినపద్యమొకటి తృతీయాంకము 32-వ పుటలో 'మిగుల రూపరులు' ఇత్యాది కలదు. అందు స్వజన మనఁగా 'మదీయు' లని పాడుచేసినారు. 5. చేర్తును, చేయుదున్, ఒనరింతున్, కాంచెదన్.—ఇందు తుదిలకారముచే ప్రక్రమము చెడినది; కాంతున్ అన్న సరిగా నుండును, ఛందస్సునిమిత్తము 'పొందుదున్' అన్న సరిపడును. [దీనిన్ అనునది అవనిప్రోద్భవకు విశేషణ మని మూలము గననివారిని భ్రమపెట్టుచో దూరాన్వయదోషము కలుగును. వీరు దీనిని ఇష్వాసమునకే విశేషణముగా ప్రయోగించి రని మూలమందు 'చాప మిదం వికృష్య' యనుచో ఇదంశబ్దమువలెనే తదర్థకముగానే చాపముతోనే ఘటితమై యుండుట సూచకముగానున్నది. మఱి మూలములో సీత యని తొలుతను జనకేంద్రపుత్రి యని తర్వాతను పరామర్శ కలదని సమాధానము చెప్పఁదలంతురో? అట పరామర్శ 'ఏనా' మని సర్వనామముచేత చేయఁబడియున్నది. దానిం గనునది. మూలమందు నయామి, అనునయామి, ఆనయామి, యని ముమ్మాఱును ఏకలకారపురుషవచనప్రయోగము మనోహరప్రక్రమము తెలుఁగులోని ప్రక్రమభంగమునకు లజ్జవెట్టుచున్నది.] మూలముం గనుడు.

అన్యోపి కోపి యది చాప మిదం వికృష్య
సీతాకరగ్రహవిధిం విదధీత వీరః
లజ్జాం నయామి చ గిరానునయామి చైనాం
ద్రాగానయామి చ వశే జనకేంద్రపుత్రీమ్.

తెనుఁగులో.— 6. వీరుఁడు త్యక్తుఁడు; 7. వికర్షణమునకు బదులు ఎక్కించుట. 8. మహాసంతోషముం గాంచెదన్ — ఇది అమూలకము, లంపట వృద్ధవక్త్రోచితము. వికర్షణమునకు పంతులవారి కిష్టమైన పీఁకుధాతువును ప్రయోగించిన మూలార్థముతో గ్రామ్యత్వదోషము వచ్చును. పద్యము నిట్లు మార్చిన మేలగును.

ఎవఁడె నన్యుఁడు వీరుఁడు గ్రుసనిదియానీవిల్లు కర్షించి తా
నవనీపుత్రికఁ బెండ్లియాడినను నే నత్యూర్జితప్రక్రియన్
జవమొప్పంగను లంకఁ జేర్తు మృదువాక్చాతుర్యమేపార బు
జ్జవము ల్సల్పుదు మన్వశంవదనుగా సాధింతు నామైథిలిన్.

పంతులవారు ఈపద్యములో ఇన్నిదోషములు చేయఁగలిగిరి. ఇంత దోషాను కూలమైనయీచోటనుం గూడ మూలకారుఁడు ఈదోషములలో నొకటియేనియు చేయనేరఁడాయెనుకదా: వీరిముందఱ నాతఁడేపాటికవి!

౧౮ - వ పుట.

[4] ఆ॥బాణపంచశతెనిబఱపరబాణుండ । కలదునాదుకేలఁఖడ్గలతిక
410 పంచబాణనీవు పఱపరబాణముల్ । నన్నుఁగూర్చివచ్చునన్నెలఁతుక.

మూ.—రే బాణ ముఞ్చ మయి బాణశతాని పఞ్చ
నన్వస్తి మే కరతలే కరవాలవల్లీ
రే పఞ్చబాణ విసృజ త్వమపి స్వబాణా
న్నన్వేతి సా యువతిలోకలలామవల్లీ.

ఇత్తెన్గులో ఖడ్గలతిక, అన్నెలఁతుక, అనుపదములచే, కరవాలవల్లీ యువతిలోకలలామవల్లీ పదముల స్వారస్యము రాలేదు. 1. రెంటను వల్ల్యుపమానము చెప్పుటచే, బాణబాణములకు ఈవల్లియు, పంచబాణబాణములకు ఆవల్లియు, ప్రతీకారములు గలవని యొక సామ్యచమత్కారము నిబద్ధమైయున్నది. 2. శ్రవణసౌభాగ్యము చెప్పవలసినదే లేదు. 3. సీతకు వల్ల్యుపమాస్వారస్యంబును అల్పము గాదు. 4. తెనుఁగులో యువతిలోకలలామ యను సీతావర్ణనము లుప్తమైనది.

రావణుఁడు.—ఆహా! ఎట్లాత్మశ్లాఘనీయుఁ డగుచున్నాఁడు, పంక్తికంఠుఁడు?
411 ఆత్మశ్లాఘనీయుఁడు—మూ. ఆత్మ నైవ శ్లాఘనీయః [తనచేతమాత్రమే శ్లాఘనీయుఁడు]. ఇందు ఏవకారము ఇతరులచే శ్లాఘనీయుఁడుగాఁడను నర్థమును తెలుపుచున్నది. ఇదియే యిట ప్రధానముగా వివక్షితము, కావున దీనినే తెలుపునదైన యేవకారమునే వదలివేయుట సరిగాదు. తెనుఁగులో సమాసము చేసికొనవలసిన కష్టము సంభవించినయెడల ఏవార్థకమాత్రశబ్దఘటితముగా చేసికొనరాదా? ఆత్మమాత్రశ్లాఘనీయుఁడు అనవలసినది. అగుచున్నాఁడును, తీసివేసి 'ఆహా! ఏమి? ఆత్మమాత్ర శ్లాఘనీయుఁడా పంక్తికంఠుఁడు?' అనిన నీవాక్యము తెలుఁగగును.

శా॥ మామందోదరిగొప్పకొప్పునరహింపంజారుమందారదా
[10] మామోదన్మకరందమానుచును సమ్మానంబునంజొల్పువీ
421 ణామాధుర్యధురంధరధ్వనిని విన్నాణంబునందెల్పుచా
రామద్విక్రమమున్మధువ్రతములుం రంజిల్లఁగీర్తించెడుం.

మూ.—మన్దోదరీకుటిలకోమలకేశపాశ । మన్దారదామమకరన్దరసంపిబన్తః
వీణానినాదమధురధ్వనిముద్గిరన్తో । మద్విక్రమంమధుకరాఅపికీర్తయన్తి.

1. మామందోదరి—ఈమె యెందఱికి ఉమ్మడి? ఇది ప్రాభవ సూచకమైన బహువచనము, ఉమ్మడిసూచకము కాదు, అందురా? అట్లేని, ఈ యాఁదుదానిక డంగల ప్రాభవము రావణునికి విక్రమముకడ లేకపోవుట యేమి? మద్విక్రమ మేమి? మాకు సరిగా అస్మద్విక్రమ మనుఁడు, ఒండె, మత్తునకు సరిగా నామందోదరి యనుఁడు. అందముగా నుండవలయునేని సర్వనామమే మందోదరికి ముందు తీసివేయుఁడు. 2. గొప్పకొప్పే మనస్సును హరించినదిగాని కుటిలతా కోమలతా స్వారస్యము తెలియక పోయినదిగదా? వీనికన్న గొప్పతనమే చిత్తముహరించుట గ్రామ్యకామ్యుచితము. "స్నిగ్ధ నీల మృదు కుఞ్చిత ైకజా మూర్ధజా స్సుఖకరా స్సమం శిరః" అని వరాహమిహిరుఁడు స్త్రీలక్షణమందు మృదుకుంచితత్వములను జెప్పినాఁడుగాని గొప్పతనమును జెప్పలేదు. 3, 4. కుటిల కోమలత్వములచేత సుఖానుభవము, దానిచే రావణుని యైశ్వర్యము, దానిచే విక్రమమును సూచితములు, కావున కుటిలతా కోమలతలు ప్రకృతోపయోగములు. గొప్పతనము ఏ బసివికేనియు నుండును. అటువంటి గొప్పతనము పనికిరాదా యనవలదు, పనికివచ్చును; అందముగాఁ జెప్పిన నందముగానుండును. మూ. పాశశబ్దముచే గొప్పతనము గమ్యమైయున్నది. గొప్పకొప్పున, పెద్దకొప్పున అని యిట్లు గ్రామ్యభంగిగా గొప్పచన్నులు, పెద్దపిఱుఁదులు అని చెప్పుట అసహ్యముగా నున్నది. రహింపన్.—ఏమి రహింపననఁగా యతి రహింపన్ అని యన్వయము. 5. చారు మందారదామ—మందారదామముచేతనే రావణుని స్వర్గజయమును నందనవనపాలికాజనము ఇతనిభార్యకు ఊడిగములు సేయు చుండుటయును సూచితమయినవి. మఱి యీచారెందులకు? ఈ పంక్తిలో చారు ఆపంక్తిలో మకరందము ఇట్లు పంక్తిలో వలపక్షము చేయవచ్చునా? ఈదామమును వర్ణించుటకన్న కుటిలకోమలయను విశేషణములకే చోటు కల్పించుకొన్న మేలు. పూర్వోత్తర ప్రయోజనములు కలుగును. 6. ఆమోదత్—ఈ పదమందు సంస్కృత భాషాజ్ఞానము పిఁచురేగిపోయినది.—ముదధాతువు ఆత్మనేపది. ఆమోదమాన అనవలయును. దానికి పరస్మైపదిరూపము రానేరదు. చ్యుతసంస్కారదో

షము. ఇఁకపంతులవారు తమతెనుఁగు దోషముల నాక్షేపించినవారిని, ‘ఆ సూత్రము నన్నయ్యది గాదు,’ ఆంధ్రశబ్దచింతామణియే నన్నయదిగాదు, అని మున్ను గద్దించినట్లే, పాణినీయమే ప్రమాణముగాదని గద్దింపవలయు. ఆ వినోదముం జూచెదముగాక. 7. సమ్మానంబునం బొల్చు—ఈ సమ్మానము ఎవరికో తెలియునా? యతీశ్వరులవారికి. 8. విజ్ఞానంబునన్—ఎవరిదో యీవిజ్ఞాన మెఱుంగుదురా? యతీశ్వరులవారిదే. 9. రంజిల్లన్—ఎవరో రంజిల్లువా రెఱుంగుదురా? శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యులవారే. 10. ఔరా—ఏల యింత ఆశ్చర్యమనఁగా, నలువురుయతుల కేకభిక్ష చేసినందులకు.

౧౯ - వ పుట.

ఎట్లు వీఁడు పోయెను.—ఎట్లా? నడిచి. మూ. కథ మయం నిర్గతః. దీని
422 కది గోకంబర్డు తెలుఁగు. మన తెలుఁగులో,—ఏమి! వీఁడుపోయినాఁడే!

[13] క॥ నాయుపజీవిదియేడువు । నీయదనన్వినకయున్న నేనిటనీతా
435 తోయజనేత్రంబలిమిన్ । జేయకచేకొనకపోదునేయిటులయ్యోన్.

1. ఉపజీవిది యేడువున్—భిన్నవిభక్తితాదోషము. షష్ఠీవిశేషణములకు ప్రథమవచ్చుట కలదుగాని ఇతరములకు వచ్చుట అరుదు. సర్వనామమున కట్లు ప్రథమవచ్చుట అసహ్యముగానున్నది.—నేను దుర్బలునిఁ గొట్టినాఁడు, దుర్బలుని నేను గొట్టినాఁడు, వాఁడు శత్రువును సంహరించితిని, శత్రువును వాఁడు సంహరించితిని, అని దుర్బలుని నన్నుఁ గొట్టినాఁడు, ఆ శత్రువును సంహరించితిని, అనునర్థమున ప్రయోగములు అసహ్యములు గావా!

2. పద్యములో పాదపూరణములు గుప్పించుకొను కవులెందఱో కలరుగాని వీరివలె వానిచే నశ్లీలార్థములు పుట్టించువారు అరుదు. **3.** ఇందు ‘చేయక’ యని పాదపూరణము. దానిని వదలి, ‘బలిమిం జేకొనకపోదునే’ యన్న నిర్దోషము. దానిని ‘బలిమిఁజేయక’ యని పెంచుటచేత విశేష మేమనఁగా,—తెలుఁగుభాషలో స్త్రీని బలిమిచేయుట యనఁగా బలాత్కారముగా భోగించుట.—ఈ యనార్యార్థము చేయక యను పాదపూరణము లేకున్నం గలుగదు. పద్యమునకు యతిప్రాసములు కుదిరిన ధన్యతలో ఇట్టి యశ్లీలార్థము గూడ పంతులవారి కగపడమి ఆశ్చర్యముగానున్నది. ఇందు పాదపూరణములు.— **4.** దివర్ణము,— **5.** ఈ యదనన్, **6.** ఇట, **7.** తోయజనేత్రన్, చేయక, **8.** ఇటులు, **9.** అయ్యోన్. ఈ పాదపూరణములు పోఁగా శేషము—‘నాయుపజీవియేడ్పును వినకయున్న సీతన్ బలిమిం జేకొనకపోదునే’ ఇన్ని పాదపూరణములు వేసికొన్నందులకు త్యక్తములు ఏ మనఁగా,—

మూ.— అనాహృత్య హతా త్సీతాం నాన్యతో గన్తు ముత్సహే
న శృణోమి యది క్రూర మాక్రన్ద మనుజీవిన.

10. ఉత్సహే—(ఉత్సహింతును), **11**. అన్యతః—(అవలికి), అవలికన కుండ చేకొనకపోదునే యనిన గమన మర్థముగాకుండ చేకొననా యనియే ఒకపక్షమున అర్థమగును. అదియే వివక్షితమో, గమనముకూడ వివక్షితమో అని సందిగ్ధతాదోషము కలుగుచున్నది, అన్యతః అను పదమునుంగూడ తెనిఁగించియుండిన నీదోష ముండదు. పంతులవారి మూలములో నాన్యత: అనుటకు నన్వితః అని పడియున్నది. తెలివిగలవారి కిది తప్పని తెలియకమానదు. అంవలి ఇతశ్శబ్దమును అత్రార్థకముగా ఇట అని తెన్గించి పద్యములో నెకమూల పడవేసినారుగాని, ఇటనుండి అని తెన్గించి 'పోదునే' క్రియకు విశేషణముగా వేయవలసినది. అట్లు చేసిన సగముతప్పు తొలంగును. [అను జీవియొక్క] మహత్తరమైన యాపదను తప్పించుటకైనచో సీతాహరణము మాని తాను పోవుట యుచితముగాని స్వల్పాయాసపరిహారమునకైనచో యుచితముగాదు గావున, ఏడ్పునకు మూలములో **12**. క్రూర మని విశేషణమున్నది. ఆ క్రూరతయే ఇతఁడు సీతాహరణమును మానివేసి యనుజీవిరక్షణార్థముపోవుటకు ఉపపత్తి గావున దానినే వదలుట పంతులవారి సారగ్రహణపరాయణతాపతాకగా నున్నది. **13**. ఇటులయ్యెఁ—అని గొణుగుపూరణము వేసికొని ముగించుట వీథిభాగవతములో "ఏంశేతూ నేంశేతూనే" అని యేడ్చినట్లున్నది.

436 ఈ వృత్తాంతము కేనికి విన్నవింతుము—విన్నవింతము అనవలయును.

ద్వితీయాంకము.

౨౦-వ పుట.

"ఆహా! పెక్కులు చిలుకపిల్లలతోడఁ గూడుకొనుటవల్లం బెల్లుగఁజామనిచాయగలిగిన గటికతీఁగలగములచే బాగుమీఱిన పూఁదోఁటయందు
[2]
438 వాటమైనట్టి యీాయునికిపట్టు నాయుల్లమును జల్లఁజేయుచున్నది."—

మూ.—అహో అయ మనేకశుకశాబకానుగమనికామశ్యామల హరితలతావితాన మనోహర మారామరమణీయసన్నివేశః ప్రదేశః.

పెక్కులు చిలుకపిల్లలు గటికతీఁగలగుములం దున్నట్టు వర్ణించుట సొంపుగా లేదు. ఆరామమునకు గటికలతలా ముఖ్యాంగము? చిలుకలు చెట్లులయందును వల్లికలయందును పండ్లకొఱకు చేరుటః గటికలలోచేరుటకన్న ప్రసిద్ధము. ఆరామమునకును

గఱికకన్న లతావృక్షములు ప్రధానముగదా. 1. గఱికతీఁగలగములచేత — మూ. హరితలతావితాన—పసరువన్నెతీఁగల మేలుకట్టుచేత అనవలయును. దీనికి పంతుల వారిమూలమున 'శాద్వలలతావితాన' అనియున్నది. పలవితానములనుబట్టి శాద్వల శబ్దముతప్పని గ్రహింపవచ్చును. 2. పూఁదోఁటయందు వాటమైనట్టి యీయునికిపట్టు మూ. ఆరామరమణీయసన్నివేశః ప్రదేశః—తోఁటయొక్క మనోహరమయినయుని కిగలదైన యీప్రదేశము అని యుండవలయును.

౨౧-వ పుట.

[26] 464 తాపసుఁడు.—అంతట సంతుష్టుఁడైనయామునిచే నాభూమీశ్వరునికి దివ్య మయిన తాటంకయుగళము పారితోషికముగా నొసఁగఁబడియెను. మఱి, తాటంకద్వంద్వము వెలుఁగొందఁదగినది.

క॥ కానని దివీరజననివి । వీనులకుచితంబటంచు విలసిలునారా
మానికములలోవర్ణవి । తానముతానే తెలిపెడుఁ దథ్యముగాఁగన్.

అందుచేతఁ గౌసల్యకర్ణములయం దునుపఁదగినది యని చెప్పంబడియె. రాచ కొమరు లిరువురిచే ననుసరింపఁబడుచు నమ్ముని నిజాశ్రమంబునకుం జనియెను.—

ఈ భాషితమందు వాక్యవిభాగక్లేశము ఎంతగలదో యరయుఁడు. 1. తాటంక ద్వంద్వము వెలుఁగొందఁదగినది—దీనికి వక్త యెవఁడు. 2. తెలిపెడున్—దీనికి కర్మ యేది? 3. విలసిలున్—దీనికి కర్త యేది? వర్ణవితానమా? అది తెలుపుటకుఁగదా కర్త? 4. వెలుఁగొందఁదగినది—వెలుఁగొందఁదగినది యగుటయా వీరజననివీనుల కుచితమగుటకు కారణము? 5. వెలుఁగొందఁదగినదనఁగా అర్థమేమి? ఇప్పుడు వెలుఁగు లేదా, వెలుఁగొందఁదగినదానికి వెలుఁగుండునా? 6. తగినదో తగనిదో తెలియుటెట్లు? 7. కానన్—దీని సంబంధము పూర్వవాక్యమున నెంతవఱకు? వెలుఁగొందఁదగినది గాననా? 8. పారితోషికముగానొసఁగఁబడియెనుగానను వెలుఁగొందఁదగినదియుఁ గాననా? 9. ఆమునియొక్క సంతుష్టియు ["సంతుష్టుఁడైనయామునిచే"] ఈవీర జననీశ్రవణౌచిత్యమునకుం గారణమేనా? 10. అటంచున్—ఈ యన్నమాట ఎది మొదలు ఎంతవఱకు? 11. విలసిలున్—ఈ సమాపకక్రియను విలసిలన్ అని తుము న్నంతముగానేని, 'విలసిలుచున్ అని శత్రంతముగానేని మార్చినచో ఇప్పద్యమున నే మేని ఇప్పటియసందర్భము కొంత తీఱునా?

మూ.—తదిదం వీరసూకర్ణనివేశోచిత మిత్యసౌ
అన్తఃస్ఫురన్తీ రత్నానాం వర్ణమాలైవ శంసతి.

అట్టియిది వీరజననివీనుల నుంపఁదగినదియని దీనియందు ప్రకాశించుచున్న వర్ణముల [కాంతుల, అక్షరముల] మాలికయే చెప్పుచున్నది.—అని యర్థము. పంతులవారు. 12. 'విలసిలుచు' అనుట స్ఫురన్తీ యనుటకు. 13. అన్తః అని స్ఫురంతికి విశేషణమున్నది. అన్తః అనుదానియర్థము 'మానికములలో' అను లో విభక్తిచేత అనూక్తమైనది. కాని 14. ఆవిశేషణసంబంధము నష్టమైపోయినది. విశేషణత కావలయునేని మానికములలో విలసిలుచు అనవలయును. 15. అటంచున్—ఇది తెలిపెదు ననుక్రియతో ఘటితముగావలయును. 16. విలసిలుతో ఘటితమైనది. ఈ భేదములం గనఁగా ఈయుద్ధృతతాపస భాషితమెల్ల, అందును ముఖ్యముగా ఈ శ్లోకము, పంతులవారికి అర్థముగాలేదని నిస్సంశయముగా తెలియనగుచున్నది. పాదపూరణములు.—వీరజననివివీనులకు—17. ఇందలి వివర్ణము వీనులకు పరమాసహ్యముగా నున్నది.18. మఱియు నిట్లు షష్ఠీవిశేషణమయిన సర్వనామమునకుం బ్రథమ నెట్టుట యసహ్యముగా నున్నది. ఈ ఫక్కికచే, 'వాఁడు మనుష్యని కిచ్చెను' అనువాక్యమునకు ఆమనుష్యునికిచ్చెనని యర్థముగావలయు. 19. ఔరాయని ఇచ్చువాఁడే ఆశ్చర్యపడుటకన్న పుచ్చుకొనువాఁడు ఆశ్చర్యపడిన బాగుగానుండును. దాతయగు విశ్వామిత్రునివాక్యమైన యీపద్యములో ఈయాశ్చర్యము లేకున్న బాగుగానుండును. 20. వర్ణవితానము మూ. వర్ణమాల. మాల యనుట చండాలస్ఫోరకమని దూషింపవలదు, మాలయనుట పూలసరమువలె నొప్పుచున్న యక్షరపంక్తి యని స్ఫురింపఁజేయుటకు. వితానమనుటచే ఆసొబగు పోయినది. 21,22. తథ్యముగాఁగన్—ఇది యతిపూరణము, గొణుగు. ఇది లేకున్న పటిమగా నుండును. ఇది ౧౯-వ పుటలోని నాయుపజీవిపద్యముతుదినుండు 'నిటులయ్యెనే' వంటిది. 23. వెలుఁగొందఁదగినది. మూ. దివ్యమ్. 24. చెప్పఁబడియె—ఎవరిచే?

మనుష్యులకుం దెలియుతెనుఁగున నీ భాషితమిట్లుండును:—

తాపసుఁడు.—అంతట సంతుష్టుఁడై యాముని యా భూమీశ్వరునకు దివ్యమయిన తాటంకయుగము పారితోషికమొసంగి, 'రాజా, ఈతాటంకయుగము దివ్యమయినది. ఇది వీరమాతవీనుల నుంపఁదగినది, ఇట్లని దీనిలో వెలుంగురత్నములవర్ణమాలయే చెప్పుచున్నది. కావున దీనిని కౌసల్యకర్ణములయందునుపవలసినది, అని' చెప్పెను. రాచకొమరుల నిరువురిఁ దోడ్కొని యమ్ముని నిజాశ్రమమునకుం జనియెను. 25. కానన్—మూ. తత్—అది ఇట నవ్యయముగాదు, హేత్వర్థకముగాదు; కౌసల్యకర్ణములయందు 26. ఉనుపఁదగినది—ఉనుపవలసినది అనవలయును.

భిక్షుఁడు—మాల్యవంతునిచే మఱియు నేలయాలకింపఁబడియె. మూ. కథంపునరిదం వృత్తాన్తజాత మాకర్ణితం మాల్యవతా; "కుతః పున రాకర్ణితం

465

మాల్యవతా ” అని తెనుఁగుముద్రణము. మఱి ఈవృత్తాంతమెల్ల మాల్యవంతుని కెట్లు తెలిసినది, అని నాగరముద్రణమునకు తెనుఁగు. మఱి మాల్యవంతుని కెట్లు తెలిసినది, అని తెనుఁగుముద్రణమునకు తెనుఁగు. తెలిసినద్వారమే ప్రశ్నవిషయమని ఈప్రశ్న యొక్క యుత్తరముచే నవగతమగును. వేగులద్వారా తెలిసినదని యుత్తరతాత్ప ర్యము. పంతులవారికి ఇందు కుతశ్శబ్దార్థము తెలియలేదని యేలశబ్దము విశదీకరించు చున్నది. కుతః—ఎవనివలన అని యర్థము, ఇచ్చట ఏల యర్థము కాదు.

తాపసుఁడు.—

[2] తే॥ వార్తకౌతుకకరివిర్యపరమవిమల। మఱిజగన్నుతమృగనాభిమహితగంధ
467 ముంబువునఁదైలబిందువునట్టులఁగ। కేచునీమూడుదమయంతనీజగమున.

అందునుం బలుగుంద్ర వేఁగువాండ్ర నియోగించినవాఁడు మాల్యవంతుఁడు.—

పద్యములో పాదపూరణములు 1. పరమ—య. మూలములో విమల యని మాత్రమేకలదు. పరమవిశేషణ మావశ్యకమేని కేవలవిమలవిద్య ప్రసరింపదా? జయ దేవుఁడు చెప్పినమాట తప్పేనా? 2. మహిత—య. అధిక స్వాధికంపల మ్మని దంచుటు గానున్నది. జగన్నుత అన్నతర్వాత మఱల మహిత యన నేల?

[2] తాపసుఁడు:—[సహర్షంబుగ] ఇప్పుడు చెప్ప మదియంతయు సతాటంక
469 మగు తాటకావనమును.—

ఇటు ప్రస్తావ మేమనఁగా:—విశ్వామిత్రుఁడు కౌసల్యకై దశరథునికి ఒకదివ్య తాటంకయుగళము నిచ్చెనఁట. దానిని లంకేశునితల్లికై దొంగిలించితెమ్మని తాటకకు మాల్యవంతుఁడు (రావణమాతామహుఁడు) వేగువానిచే నాజ్ఞపెట్టినాఁడఁట. ఈ వక్త తాపసుఁడు ఆకమ్మదోయిని మాల్యవంతుని యాజ్ఞచే లంకకు తెచ్చుటకై తాటకా వనముకు పోవుచున్నాఁడు. వీనితోఁబలుకుచున్న యాభిక్షువే తొలిఁ దాటకకు మా ల్యవంతునాజ్ఞం గొనిపోయినచారుఁడు. వీరిరువురు నిటు మిథిలానగరమున నొండొ రుం గలసికొని తెలిసికొనిరి. 'తాటక తాటంకములు తెచ్చి తనకడ నుంచుకొనియున్న దా?' యని మొదటివేగును రెండవవేగు అడుగుచున్నాఁడు, ఆప్రశ్నవాక్య మిది. తాటకావనము సతాటంకమా సవిస్తరముగాఁ జెప్పుము అనిప్రశ్న. ఇప్పుడు చెప్పుము ఇత్యాది వాక్యము అందులకు హాటెంటాట్ భాష. 1. అదియంతయు నని వనమున కువిశేషణమా? ఆయెడల దానినంతయు ననుట మేలు. దానినంతయు ననిన, వనము నంతయు వర్ణింపుమని యభిప్రాయమా? తాటంకహరణ వృత్తాంతము నని యభిప్రా యమేని 2. 'కూర్చి' యని తుది ఘటింపుఁడు, అదిని ఎత్తివేసికొనుఁడు; అప్పటికి సరిపడును.

తాపసుఁడు.—తాటకకు దేనిచేత నంతకపురప్రవేశము ?—మూ. కేన పునః
470 ప్రతిహారాయిత మన్తకపురీ ప్రవేశే తస్యాః? దేనిచేత ననుటకు మూ
లములో 'ఎవఁడు ప్రతీహారుఁ డయినాఁడు ?' అని యెంత యలంకృతమై యున్నదో
కనుఁడు.

౨౨ వ - పుట.

వసంతలక్ష్మియే యవతరించినది.—మూ. అవతీర్ణైవ వసన్తలక్ష్మీః, వసంతల
471 క్ష్మి అవతరింపనే అవతరించినది, అనఁగా రానేవచ్చినది, అనఁగా, ఋ
తుధర్మములెల్ల చక్కఁగా ఆవిర్భవించియున్న వని తాత్పర్యము. మూలములో ఏవ
కారము అవతీర్ణశబ్దముతో ఘటితమైయున్నది. కావున నీయర్థము కలిగినది. వం
తులవారి తెనుఁగులో ఏవకారార్థము వసంతలక్ష్మితో ఘటితమైయున్నది. ఈభేదము
నరయునది. సాక్షాద్వసంతలక్ష్మి, యని స్వారస్య మందురేని ఆసాక్షాత్త్వకథన ప్ర
యోజనము లక్ష్మిత్వకథనముచేతనే గతార్థమని వచించెదను. వసంతలక్ష్మియే వచ్చి
నదా మఱియొండు వచ్చినదా యనుసందేహమునకు అపనోదనపర మీవాక్యమన
ట సరిగాదు, అట్టిసందేహమే యసంభావ్యము. ఋతుధర్మావిర్భావమందు సందేహ
ము కలుగవచ్చును, ఆసందేహము దర్శనముచేత తీఱును, ఋత్వాగమనము మాస
జ్ఞానముచేతనే తెలిసియున్నది. కాన ఆసందేహమును తీర్చునదిగా ఉక్తప్రాదుర్భా
వమును సిద్ధాంతీకరించునదిగా ఆరామశోభ యిట్లు వర్ణితమైనది.

తే॥ తేటిపూఁదేనెఁద్రావెడుతేఁటిబోంట్ల
[17] కాకలీధ్వనియింపయిక్రాలుఁజాల
488 దక్షిణానిలనిర్దిష్టతత్పదగతి
నిందువంజులమంజరియెలమినాడు.

మూ.—ఇహ మధుపవధూనాం పీతమల్లీమధూనాం
విలసతి కమనీయః కాకలీసంప్రదాయః
ఇహ నటతి సలీలం మఞ్జరీ వఞ్జుళస్య
ప్రతిపద ముపదిష్టా దక్షిణే నానిలేన.

1. ఇక్కడ (ఈవంక) మల్లెపువ్వుయొక్క తేనెను (2. సురను) త్రాగిన తేఁటివధూటులయొక్క (3. సురద్రాగువారి స్త్రీలయొక్క) 4. గురుపరంపరో పదేశముచే నేర్చిన కలసూక్ష్మ 5. గానము ఒప్పారుచున్నది. ఇక్కడ(ఈవంక) ద క్షిణదిక్కునుండి వీచు (6. నేర్పరియైన) గాలి 7. అడుగడుగున ఉపదేశము చేయు

ముండఁగా 8. లీలతో వంజులవృక్షముయొక్క- చిగిరించిన లేఁగొమ్మ, నాట్యముచేయు చున్నది.—అని శ్లోకార్థము.

ఇందు సంప్రదాయశబ్దస్వారస్యము [గురుపరంపరోపదేశోత్ప్రేక్ష]; మధు శబ్దశ్లేషయు నష్టములు. [మితమధుపానముచేత పాటయందు రక్తి అతిశయించును]. 9. మల్లీపుష్పోక్తిస్వారస్యమేమనఁగా మల్లెపువ్వులనైన రజతవజ్రాదినిర్మితచషకంబుల నని ధ్వనితము. మల్లెలచే పరిమళితములయిన యాసవ యనర్థమే. ప్రతిపద మ్మనుటచే మంజరీనటి వేసినయడుగెల్ల ముందుగా దానికి అనిలభరతాచార్యుఁడు తెలుపుచుండె నని యభిప్రాయము. అందువలన గాలి యెటు కదలిన మంజరి యటు కదలుచుండుట యట్లు ఆచార్యపర్నితనటనానునటనమునకుం బోల్పఁబడినది. ఈస్వారస్యమేమియు పద్యములో చేరలేదు. ఇందులకు బదులుగా 10. వేజీ 11. తత్—అని రెండుయతిపూరణములు చేరినవి. రెండు ఇహాలలో 12. ఒకయిహ పోయినది. మంజరి ఇందు అని ఇహ వలయునేని కాకలికిమాత్రము వలదా? 13. కాకలీధ్వని—గానము చెప్పవలసినచో ధ్వనిమాత్రమును చెప్పుట మందము. 14, 15, 16. ఇంపయి ప్రాలుఁజాల—యతిపూరణ పాదపూరణభూయిష్ఠము, ఇంచుక్ అనుటకు. 17. ఎలమిక్—సలీలమ్ అనుటకు మందము. తత్పదగతి—ఇందు ఉత్తరమో శనైశ్చరావతారముగా నున్నది, ఇది మంజరికి పరామర్శయా? అనిలమునకుఁ బరామర్శయా? దేనికేని పరామర్శ అనావశ్యకము. ప్రసిద్ధార్థకమా? అవును. ఏమి ప్రసిద్ధి యనఁగా యతిభిత్తిప్రసిద్ధి.—

ఇట్లే ఋతులక్షణప్రాదుర్భావవర్ణనచేత, 'అవతీర్ణైవ వసన్తలక్ష్మీః' అనువాక్యమున ఆప్రాదుర్భావమే వివక్షిత మనియు ఏవకారార్థము అవతరణముతోనే చేర్పవలసినదిగాని వసంతలక్ష్మితోఁ చేర్పఁగూడదనియు చేర్చుట విరసమనియు విశదమయి యుండును. అన్యమహాకవులు ఇట్టితావుల నిదే స్వారస్యముగాఁ దలంచినసంవాదముం గనవచ్చును.

"హన్త! ప్రవృత్తైవ కలముగ్ధ కోకిల సంలాపినీ వసన్తమ్మాసలక్ష్మీః! తథాహి;

అమీ పున రుదఞ్చితా మధురగుఞ్జదిన్దిన్దిరా
స్సుగన్ధిమలయానిలా మదనగర్వనాడిన్ధమాః
అశోకతరుతాడనక్వణితకామినీనూపురా ఘోష సంక్షు(?)...
హాసద్వకుళధూళికాపటలధూసరా వాసరాః(?)...

విశ్వవిద్యా... గ్రంథాలయ...

ఇందు ప్రసన్నరాఘవమందుంబోలె అవతరణ వాక్యంబును దానివెంట తత్సమర్థనశ్లోకంబును నున్నవి. వాక్యములో ఏవకారము లక్ష్మితోనున్నదో ప్రవృత్తితోనున్న

దో గనుఁడు. శాకుంతలము షష్ఠాంకములో కాళిదాసు "కథ ముపస్థిలో మధుమాసః" అని ముందుగా ఉపస్థితశబ్దమునే ప్రయోగించుటచే ఈయర్థమునే తెలియఁజేసినాఁడు.

ఉ॥ చిత్తజరాజశాసనముచేమలయాచలమందునుండియా
[20] గిత్తహుమాయిరౌతుదగుక్రీత్తిశైలముదాఁకభూతలం
508 బిత్తఱిగెల్వఁగోరిసురభీడితబాలసమీరణుండుముక్కా
జిత్తజవైరివ్యాళధరుఁజేరఁగఁజంకుచుఁబోవుఁదిన్నఁగన్.

మూ.— మలయశిఖరాదాకైలాసం మనోభవశాసనా
ద్భువనవలయం జేతుం వాఞ్ఛ న్వస న్తసమీరణః
విహితవసతిం కైలాసాగ్రే భుజఙ్గధరం హరం
మనసి విమృశ న్భీతశ్ఛన్నైః ప్రయాతి సమీరణః.

మలయశిఖరమునుండి కైలాసమువఱకు మదనాజ్ఞచేత భూలోకమెల్ల జయింపఁగోరినవాఁడై వసంతవాయువు కైలాసశిఖరంబునం గాపురమున్నహరుని భుజంగధరుని మనస్సులో తలపోసికొని భీతిగొన్నవాఁడై పయనము సలుపుచున్నాఁడని తలంచెదను.—అనియర్థము.

పాదపూరణకారణ్యము 1. ఆగిత్తహుమాయి రౌతుదగుక్రీత్తిశైలము—కైలాసమనుటకు ప్రా. య. 2. ఇత్తఱి—ప్రా. 3. ఈడిత—య. 4. బాల.— పా. 5. ముక్కా—పా. 6. చిత్తజవైరి.—ప్రా.

మూలములో 7. శిఖరము 8. అగ్రమును చెప్పఁబడినవి; వైరస్యము కొఱకా? వానిని పంతులవారు త్యజించుట స్వారస్యముకొఱకా? బుద్ధిమంతులు లూహింపుఁడు. 9. చిత్తజరాజశాసనము—రాజ—అమూలము. దీనింబెట్టుటచేత నేమి స్వారస్యమనఁగా, ఏతదనుసారముగా సమీరణునియందు సేనాపతిత్వమో సామంతత్వమో కథనీయమైయుండఁగా దానిని మానుటచేత పద్యముచెడిపోవుట. ఏకదేశవివర్తిరూపకముగాఁ గొనరాదా యనిన సమీరణునివిషయి ఏదో నిశ్చయముగాఁ దెలిసినచో ఆయత్నమేని చేయవచ్చును. విషయినిశ్చయము లేదుగదా. 10. భూతలంబు— మూ. భూవలయమ్. వలయశబ్దముచేత అఖిలమని యభిప్రాయము లభించుచున్నది. తలశబ్దముచే నదిరాదు. 11. సురభీడితబాలసమీరణుండు—సురభిచేతను పొగడఁబడిన బాలవాయువు అని సహజముగా నర్థమగుచున్నది, అది మూలాననుగుణము. సురభియొక్క—వాయువు అని మూలము. ఈడితశబ్దముచేత కలిగిన ఫలమిది. సురభిచే పొగడఁబడినది వార్షికవాయువేనియుఁ గావచ్చును. పొగడు

టయేగదా చెప్పఁబడినది, వేఱుసంబంధము కాదుగదా. పట్లుకానేరదు, వసంత మాసములో వార్షికవాయువుండదు, తెప్పించుశక్తి విష్ణుమూర్తి)కైన నటనుగాక మదనునికిఁగూడ నుండదు,' అని వాదించుకొని ఉండదనియే సిద్ధాంతీకరించు కొని వసంతవాయువే యని గ్రహింపవలయును. ఈ ప్రయాస ఉదితశబ్దము లేకున్నఁ గలుగదు. షష్ఠీసమాసమే స్ఫురింపరాదా యనిన ఉదితశబ్దము లేకున్న నదియే స్ఫురించును. ఈ శబ్దముండుటచే, తృతీయాసమాసము ననికదా పని తోఁచిననేగాని యది స్ఫురింపదు. తోఁచనిచో దానితోనె (అనఁగా ఉదయపార్థ ముతోనే) తృప్తియగును. 12. బాలసమీరణుండు—ఇందు బాలశబ్దము నప్రయో జనము. ప్రయోజనం బేమన్న; వాని పంపినరాజు బుద్ధిహీనుఁడనియు. వానింబొం డిన వసంతుఁడు అజ్ఞదుష్టాన్యతర సామంతుఁడనియు. కావున ఆశబ్దముచే పద్యము నకు కడుంజెఱుపు కలదు. 13. ముక్కు—దీని స్వారస్యమేమన ముందుగా వీఁడు కొండనిమీఁదికి పోవుచున్నాఁడు, అతని భుజగముల పాలుగాక వచ్చె నేని మఱలవచ్చు నపుడు [అనఁగా మలయమారుతముగాదు దక్షిణమారుతముగాదు, వసంతమారు తముగాదు, ఉత్తరపుగాలి] కడమ భూవలయమును గెలువయత్నించును, అనఁగా సారాంశము దక్షిణపుగాలి కొట్టుచున్నంతకాలము భూవలయములో మదనోద్దీపన ములేదు, అది మాఱిననేగాని కలుగదు, వసంతములో మరుకేళికి కఱవు—అని స్వారస్యము. ఇది పనికిరాదని తెలిసికొన్న తర్వాత ముక్కు అనఁగా ఎదుట నని యర్థముచేసికోవలయు నని తోఁచును. సమీపమునం దన్నదానికి ఎదుట ననుట సరసముగాని మలయాద్రినుండి వెడలినదానికి మలయాద్రికడనే ఎదుట ననుట సరసముగాదు. చేరఁగ ననియుండుటచే ప్రదేశవాచకముగా ముక్కుశబ్ద మనావశ్యక మయి కాలవిశేషణముగానే యన్వయించి ఉక్తానర్థపరంపరను దుర్నివారమొన ర్చుచున్నది. ఈ పదము లేకున్న నెంతబాగుగా నుండును! 14, 15. మనసీ విమృ శక్కు—అను పదములను దెనిఁగించిన చక్కఁగా నుండును. ఆ గిత్తహుమాయి రౌతు అని యంతయాడంబరముగా ముందు పేర్కొని యుండుటచే చిత్తజవైరి వ్యాళ ధరు ననుచోట, 16. సర్వనామముతో పరామర్శించుట అవశ్యము, అటు చేయ నందున ఆ రౌతు వేఱు చిత్తజవైరి వేఱని భ్రమజనకముగా నేర్పడును. 17. చిత్త జవైరి—సమీరణము భయపడుటకు వ్యాళధరత్వమే చాలినకారణము, చిత్తజవైరి త్వముం గూడఁజెప్పుట అధిక స్వార్థికంఫలమ్మని దంచుట. చిత్తజవైరిగావున అతఁడే చంపును, ఇది వాయువుగాన భుజంగములు భక్షించివేయును, అని స్వారస్య మందు రా? ఆపక్షమున రెండవదాని స్వారస్యమును మొదటిది చెఱిపినదని యెఱుంగునది. గెలువఁ దరలినవాఁడు వైరికి జంకి మెల్లఁగాఁ బోయెనని వర్ణనయా? వైరిలేనిచో

జయించును గాఁబోలును. జైత్రునికి వైరి తప్పఁడు. శత్రుమాత్రునితోనైన, బలాబలములు చూడవచ్చును. గాలి పాములకు భోజనము. ఆస్వభావము తప్పించుకొనశక్యముగాదు. ఆయనవలన అంతభయమేని ఆయనచెంత వీచుచుం బోవునప్పుడు [ఆజ్ఞు అభివిధ్యర్థకము], ఆయనతోఁ బోరకున్నం జాలును, అనఁగా ఆయనకు మదనతాపము పుట్టింపక మిన్నకున్నం జాలును. ఆపాములనోటి నెట్లుకట్టవచ్చును?

18, 19, 20. కైలాసే విహితవసతిమ్—నివసించియున్న, ఏతత్త్యాగము సరిగాదు. శాతుపగు—అను దానియందలి తచ్ఛబ్దముచేత తదీయత తెలియునేగాని తన్నివాసత వాచ్యముగాదు. ఉపపత్త్యంతరఖ్యాతముగాన వాచ్యభంగిగానే చెప్పవలసియుండెడి. తిన్నఁగన్—తిన్నశబ్దమునకు మనోజ్ఞత, యుక్తత, స్వాస్థ్యము, ఋజుతయు నర్థములు. ఇందొకటియు నిట పనికిరాదు. దీనితర్వాతిపద్యములో మన్దమ్మన్దమ్మనుటకు తిన్నతిన్నఁగ నని వీరిప్రయోగమున్నది. ఇటనుంగూడ మందతయే యర్థమేని, ఇటనటంగూడ రెంటను దుష్టప్రయోగమే, మందత ప్రసిద్ధార్థముగాదు

౨౩ - వ పుట.

మ॥ ప్రతిమార్గంబునసల్లతావరతనూవర్గంబు పుష్పౌఘము
[18] త్కృతమాధ్వీకరసంబువర్షముగఁబర్వింపంగఁబూజింపఁగాఁ
526 జతురాళిప్రమదానుగీతపరమాస్తకంబునాజింకనై
క్రిఁతగంద్రిమ్మరుఁదిన్నతిన్నఁగనుబూనిక్రింబూవడింగాడ్పిలన్.

పాదపూరణౌరణ్యము.—మూలములోని పథిపథికి ప్రతిమార్గమని కుదిరినదిగాన, ఆదిలోనే పథిపథినిబోలె ప్రతిమార్గముం బెట్టితిమి. ఇఁక తత్ప్రాసకు మూఁడు ప్రాసపూరణములు సంపాదింపలేమా? 1. ఉత్కృత, 2. చతుర, 3. తగన్,— 4. సత్—జీవగఱ్ఱ. 5. వర్గంబు—యి. 6. పర్వింపంగ—యి. 7. సు—రెండవజీవగఱ్ఱ. 8. పరమ—పా. 9. నా—ఇందలి సువర్ణము కొసరుఁగఱ్ఱ. 10. బూనిక్రిన్—యి. 11. ఇలన్—పా.

మూ.—పథిపథి లతాలోలాక్షీభిః స్రవన్మధుశీకరం
కుసుమనికరం వర్షన్తీభిః సహర్ష మివార్చితః
మధుకరవధూగీతాసక్తం కురఙ్గక మాస్థితః
ప్రసరతి వనే మన్దం మన్దం వసన్తసమీరణః.

12. లతావరతనూవర్గంబు—మూ. లతాలోలాక్షీభిః. లోలాక్షు లనుటచే దర్శనీయుఁడైన వసంతసమీరునిసొబగు గాంచఁగా వారికి కన్నులు శృంగారలజ్జాప్రయుక్తచాంచల్యమును పొందినవని భావము. అది ఎంత కృశాంగు లన్నను

రాదు, ఎంత స్థూలకాయ లన్నను రాదు. తన్నుఁజూచి శృంగారలజ్జాకమనీయలైన యాలతాతరుణులయొప్పిదమును దాఁ గాంచుచు విలంబితగమనుఁడాయెనని మాంద్యసమర్థనపరము. పరతనువు లనుటచే ఇతని సోయగము సున్నయైనది. కాన పంతులవారి మార్పు యథావిధిగా మూలముం బాడుచేయుట యైనది.

13. వర్గంబు—వర్గము ఓఘమును చల్లినదనుటచే ఒక్కొక్కతెయు ఓఘము చల్లెనని నిశ్చయముగాదు. ఒక్కొక్కతెయు నికరము చల్లె ననవలయు.

"మరుత్ప్రయుక్తాశ్చ మరుత్సఖాభం తమర్చ్య మారాదభివర్తమానమ్
అవాకిర న్బాలలతాః ప్రసూనై రాచారలాజై రివ పౌరకన్యాః."

ఆచారలాజై రివ యనునుపమానముచేత నీకాళిదాసీయ శ్లోకమందు నికరము గమ్యమైయున్నది. ఒక్కొక్కలతయు నిండారఁబూచి పువ్వులు రాలునపుడు విస్తారముగానే రాలునుగాన లోలాక్షీభిః అన్నట్లే వర్గశబ్దము లేకుండఁ బ్రయోగించుటయే సరి. 14. ఉత్కృత—ప్రవృత్తనుటకు ఎంత పనికిరానిపదము! 15. ప్రవన్మధుశీకరం కుసుమనికరం వర్షన్తీభిః—మకరందంపుఁదుంపురులు ఓడుచున్న పువ్వుల మొత్తమును కురియుచున్నవైన [లతాలోలాక్షులచేత] అని మూలము. పంతులవారు వర్షన్తీభిః అనుపదము లతాలోలాక్షులకు విశేషణ మనుమాట మఱచి, వర్షన్తీభిః అనునది శత్రంతమనిమాత్రము జ్ఞప్తియుంచుకొని, కుసుమనికరం ప్రవన్మధుశీకరం వర్షన్తీభిః = పుష్పౌఘము ఉత్కృత మాధ్వీకరసంబు పర్వింపంగ, అని శ్లోకంబర్థ తెనుఁగుగా వ్రాసిరా? మూలములో కుసుమనికరమును వర్షించినవి లతలుగావున, ఆవర్షించుటయే పూజించుటయని తెలియుచున్నది. ఇందు 'ఉత్కృతమాధ్వీకరసంబు' కర్మధారయమను పక్షమున లతలు పుష్పముల వర్షింపలేదు, పుష్పములు మకరందమును వర్షించినవి; మకరందవృష్టియే పూజయా? పూజకు పువ్వులవలె మకరందము ప్రసిద్ధప్రధానసాధనము గాదుగాన పువ్వులచే పూజ తోఁచినట్లు మకరందముచే తోఁపదు. మకరందరసవర్షణముచేతనే పుష్పవర్షణము స్ఫురింపదు. ఉత్కృతమాధ్వీకరసంబు బహువ్రీహిగా పుష్పౌఘమునకు విశేషణముగాఁ గొని, పుష్పౌఘమును ద్వితీయార్థప్రథమగాను పర్వించుటకు కర్మగాను జేసినయెడల మూలార్థము వచ్చునుగాని పూజింపఁగా ననుట పౌనరుక్త్యమగును. పుష్పవర్షణముచే పూజయే తెల్పఁబడును. తన్నివారణార్థమై "పర్వింపంగఁబూజార్థమై" అని మార్చుకొన్న సరిపడును. పూజింపంగ నను తుమున్నర్థమునకే ఆ యర్థముకలదు, అందు లేని, కలదు వాస్తవమే, స్ఫురించుట కష్టము. పర్వించుటకై పూజించినపుడు అని యభిప్రాయమో, పూజించుటకై పర్వించినప్పుడు అని యభిప్రాయమో,

ఇత్యాది సమాలోచనాపరంపర సంభవించును. 'ఆయభిప్రాయముననే ఆప్రయోగమే వలయునేని, సందేహబాధ లేకుండుటకై...'వర తనూవర్గంబు పూజింపను త్కృతమాధ్వీకరసంబు వర్షముగఁ బర్వింపఁగఁ బుష్పౌఘముల్' అని వ్రాసికొనియున్న నింతకన్న మేలుగానుండును. మూల మెంతసులువుగా సుఖాన్వయముగా నున్నదో, వీరి తెనుఁగున మూలాభిప్రాయముం బడయుట కెంతభగీరథ ప్రయత్నము వలసియున్నదో యరయుఁడు. ఇట్టివ్రాఁతను కవన మననేల? పన మనరాదా? చతురాళి...ఈ పాదములో కడుం బంతులవారిపక్షపాత మగపడుచున్నది. అళికి చతుర, గీతమునకు సు, ఆసక్తమునకు పరము, [ఎక్కుడికి తగన్], వేసినవారు ప్రమదకు లసత్, నౌకు గా, జింకకు లే, వేసినం గదా నిష్పక్షపాతతా కీర్తి గలుగును 16. సక్తంబునౌజింక = సక్తంబున్ + ఔజింక; నలువదియేండ్లనుండి ఆంధ్రవ్యాకరణము పాఠముచెప్పుదురఁట, భవత్యర్థ వ్యవహిత విశేషణమునకు ప్రథమయగు నని తెలియరైరి. [బాలవ్యాకరణము, కారకపరిచ్ఛేదము, 28-వ సూత్రము]. సక్తబౌజింక ననవలసినది. పాదపూరణముల యాకృతిగణములో ఒకనువర్ణమును చేర్చుకొమ్మందురా? ఏదో నూతనవ్యాకరణరచన చేయుఁడు మఱి. "సక్తాత్మమౌజింక" నన్న నీబాధ యుండదు. 17. తిన్నతిన్నఁగ—తిన్నశబ్దమునకు ఆంధ్రదేశములో మందార్థ మప్రసిద్ధము. మదరాసు తెలుఁగులో ప్రసిద్ధము. 18. ఈపద్యములో పూజింపఁగా అనుధాతువునకు కర్మ యేదో తెలియక విద్యార్థులు కడుంబ్రయాసపడుదురు. మూలములో, అర్చితః అని గాలికి క్తాంతవిశేషణముగా నుండుటంజేసి గాలియే కర్మయని ఆపూజావాచకపదముచేతనే తెలియును. ఇందును మూలమెఱిఁగిన వారికిం దెలియును.

రాముఁడు.—అబ్బాయీ! ఇంతతోఁ జాలు. ఇవుడు గద భగవంతుఁడైన విశ్వా
[1] మిత్రుఁడు పూజనీయుఁడైన యాజ్ఞవల్క్యుని సమాగమసుఖ మెంతతడ
527 వనుభవించుచుండునో, యంతతడ వాయనయొక్క సాయంతన దేవతార్చనమునకుచితములైన కుసుమములను గోయుము.

ఇవుడుగద— 1. ఈగదయిటనేల? ఓయిలక్ష్మణుఁడా, మీయన్నగారియాజ్ఞను పిమ్మట నేయుదువుగాని, ముందుగా ఈగద నెత్తుకొనిపోయి ఆయుధాగారమున వేసిరమ్ము.

ఎట్లెక్కడచండికగుడి? ఇది గోకంబర్డు తెలుఁగు, లేదా హాటెంటాటుభాష.
528 మూ.—కథ మత్ర చణ్డికాయతనమ్. ఏమి! ఇచట చండికాలయ మొకటియున్నది! అనిన మన తెలుఁగగును.

ఇటు రామభాషితము గద్యమొకటికలదు. అంపలివిషయము.—అచటగుడికడనొ
529 క పుష్కరిణికలదు. దాన నొకరాయంచకొలను ఆకస్మికముగా సహచరినివదలి
యవలియొడ్డునకు పోయినది. అంత రామునికి ఒకహంసాంగనాకంఠధ్వని వినఁబడిన
ది. అంత రాముఁడు ఆధ్వనియే ఆయంచకొలను ఆకర్షించినదనియు, అందుచేత
నది అందెలరొదగానుండుననియు, ఎవతెయో యంగన గుడికివచ్చుచున్నదనియు,
యూహించినాఁడు. — “నిజముగనిదియందెలరొద ఈరాయంచకిల్ల తెగించికొనఁబడి
నందున ”.—ఇటు మూలములో ‘ ఈరాయంచకిల్ల తెగించికొనఁబడినందున ’ అనుట
కు—‘రాజహంస శిక్షితహారి’—అని నాగరముద్రణములో నున్నది. అందు హంసయ
నుట హంసీయనుటకు అచ్చుతప్పని నాయెన్నిక. దిట్టఁగా—రాజహంసీరుతమువలె మ
నోహరముగానున్నది, అని యర్థము ; అట్లనుటచే అందెలరొదను వేఱుహంసి కూఁత
యని భ్రమని యుత్కంఠితమై ఆరాయంచకొలను ఆరొదవైపు పోయెనని భావము.
హంసీశింజితమనుటచే హంసమునందు ధృష్టనాయకత్వము సూచితమైనది. అట్టిభ్ర
మయే కవిహృదయముగాన ‘ సహచరింబాసి ’ [సహచరీ మపి విహాయ=సహచరినిఁ
గూడవదలి]అన్నాఁడు. ఒండుచో సహచరీహానకథన మప్రస్తకము, అప్రయోజనము.
అపిశబ్దస్వారస్య మేమనఁగా, ఆసహచరికన్న ఈకాంతయొక్క సౌకుమార్యముచేతనే
(అందెరొదచేతనే) ఈకాంతకానినహంసి సౌందర్యాదిగుణభూయిష్ఠతర యని హంస త
లంచినది.—అందుచేత అయ్యంగనయందియలరొద సామాన్యహంసీరుతమునకన్న నె
న్నియోమడుంగులు మధురతరముగా నుండెనని భావము ; చానంజేసి యాయంగన
యలోకసామాన్యలక్ష్మీసమంచిత యనియు రాజాంగనయైనను గానోవునని యూ
హనీయ యనియు, భావము. శ్రీరాముఁడు అందెలరొద యని శ్రవణముచే తా నె
ఱుంగనేరమియు, హంసను తెలియుటంబట్టి తా నెఱుంగుటయు వింతగానున్నది. హం
సను తెలియుటచే హంసియో, హంసాంతరమో, యని యూహింపనగుంగాని యందె
లరొద యెట్లూహ్యమగును.? హంసరుతమును అందెలరొదను తత్సామ్యమును ఎఱుఁ
గనివానికి, అందెలరొద సజాతిపక్షిరుతభ్రాంతి గొలిపి హంస నాకర్షించునని, యెట్లుతె
లియును? కవులవర్ణనలచే తెలియునందురా? ఆహాహా! ఏమిసమాధానము ! అట్లును
మాఁట నిది యొకవికల్పమేగదా కాఁదగును ; ఈయొకటియే యనియు, ఆరెండుం
గావనియు, రామునికి తెలియుటెట్లు? కాన నిట ఆంధ్రముద్రణమును ఆంధ్రీకర
ణంబును రెండును అంధబలీవర్దన్యాయముం బొందియున్నవి.

ఏదోఒకసుందరి—‘ ఏదోఒకపిశాచి ’ అన్నట్లున్నది. ఇది ఏదోశబ్దస్వారస్య
530 ము. ఎవరో ఒకసుందరి, లేక ఏవతెయోయొకసుందరి, ఒకానొకసుం
దరి— యన్న మేలు.

అంగములన్నిడుఁగన్ — సంశ్లేషము.

ఉ॥ ఏయదియిద్దిఱాతిపయి నేర్పడఁగీచిన పైఁడిగీఁత గాం
[2] గేయపరంటిలోని జిగిఁ గేరెడు నంగములన్నిడుఁగన్ హారి
532 ద్రాయుతనీరపూరరుచి దర్పకుఁ గ్రీడలగీము వాకిటన్
శ్రీయుతమైన దివ్వవలెఁ జెల్వుగ వెల్వడుచున్న వెన్నఁగన్.

ఇప్పద్యములో 1. ఏయదియిద్ది — ఈభాగము పిశాచోచ్చాటనార్థమైన ఱరబ్బిమంత్రపారాయణముగా నున్నది. ఏర్పడఁగీచిన పైఁడిగీఁత — తదర్థమై ఐదుపన్నియలఁ ముగ్గులువెట్టుటగా నున్నది. గాంగేయపరంటిలోనిజిగిఁగేరెడునంగములు. — ఆస్థాపనార్థమై చేసినబొమ్మ యని నమ్మవచ్చును. అంగములన్నిడుఁగన్ — అనునీ సంశ్లేషమే ఆవేశాద్యుచితమైన పటపట పండ్లుకొఱుకుటగా నెన్నం జెన్నగు. హారిద్రాయుతనీరపూరరుచి — బల్యర్థమై పసుపుకలిపినయన్నము రక్తాదికమును! దర్పకుక్రీడలగీము వాకిటన్ — ఎవరివాకిటనే నిడుటకు. శ్రీయుతమైన దివ్వవలె — దివ్వెతోగూడ, చెల్వుగ వెల్వడుచున్న వెన్నఁగన్ — ఇదియే ఆబొమ్మగలమూఁకుడు చేతఁగొని యిలువెలువడుట. — ఈపద్యము ఇంత యద్భుతముగా కుదురుటకు కారణమేమన, ఇది ప్రథమదర్శనంబున శ్రీరాములు సీతను వర్ణించుపద్యము. ఆమె భూమిత్రవ్వఁగా బైలువెడలిన భూతమేగదా, ఇంతకాలము జనకునియింటనుండినది. ఆయన ఉచ్చాటనచేయించికొనఁగా రామునిమీఁదికి వచ్చుచున్నది. దీనిమూలము. —

కేయం శ్యామోపలవిరచితోల్లేఖహేమైకరేఖా
రక్తై రక్తైః కనకకదళీకన్దళీగర్భగౌరైః
హారిద్రామ్బుప్లవసహచరం కాన్తిపూరం వమద్భిః
కామక్రీడాభవనవలభీదీపికేవావిరస్తి.

ఎవరీసుందరి! నల్లనియొరగంటిమీఁద నొత్తియొరసిన బంగారపుగీఱలకు నాట్యరంగంబులును, పసిఁడియరఁటిమోకలోపలిభాగమువోలు పసుపువన్నెగలవియు, పసుపునీటిముంపునకు చెలియైనకాంతిజాలును వెడలఁగ్రక్కుచున్నవియు, నైన యవయవములతో నొప్పారుచు మదనునికేళీగృహవలభీదీపికవోలె పొడతెంచుచున్నది. — అనియర్థము. పద్యమునకు మూలముతో సామ్యమేపాటియో చూచికొనుఁడు. దీపికాసామ్యముకై సీతయందు (రేఖా) కిరణములు, (గౌరైః) పసుపువన్నె, [కాన్తిపూరమ్] వెలుతురును, వర్ణింపఁబడినవి. — ఇది కడునందమైన శ్లోకములలో నొకటి, శాకుంతలములోని ‘చిత్రే నివేశ్య’, మృచ్ఛకటియందలి ‘ఆపద్మాశ్రీరేషా’ ఇత్యాదులవంటిది. పంతులవారితెనుఁగులో గందరగోళముగా భీష్మముఖముగా నున్న

ది. 2. అంగములన్నియుఁ—" లుప్తం శ్లేషానాం" యను నన్నయభట్టీయసూత్రముచే నిది గ్రామ్యము. పంతులవారు ఈసూత్రనిషిద్ధములైన లుప్తంశ్లేషములలో సంశ్లేషమును తాము యథేష్టముగా జేసి తత్ప్రకృతార్థము ఆసూత్రమే నన్నయాచార్యులది గాదని తొలుత వాదించి, ఆసూత్రముగల శ్లోకమే ఆయనదిగాదని ద్వితీయవారము వాదించి, నన్నయభట్టీయమే నన్నయ్యభట్టుదిగాదని తృతీయవారము వాదించి, లుప్తచేసినవారి లుప్తను ఆసూత్రమునే ప్రమాణముగాఁ జూపి దూషించి, తత్త్వను భూషించుకొనియున్నారు.

౨౮ - వ పుట.

తే॥ మోవిబంధూకబంధువు మొగలిరేకు। పన్నెగన్నిప్పపూమొగ్గవలెనుబుగ్గ
పలువరుసదాడిమీబీజపరిభవకర।మగును మోమున్న దమ్మికొసఁగునుగొలువు.

మూ. బన్ధూకబన్ధు రధరః సితకేతకాభం। చక్షు ర్మధూకకలికామధురః కపోలః
దన్తావళీ విజితదాడిమబీజరాజి। రాస్యం పున ర్వికచపఙ్కజదత్తదాస్యమ్.

1. మొగలిరేకువన్నె కన్ను—పసుపువన్నెదియు తెల్లవన్నెదియు రెండువిధములమొగలులు గలవు. పసుపుదానికి తెనుఁగులో గేదంగియనియు పేరు. కామలావ్యాధి బలమైనచో కన్నులు పసుపువన్నె మొగలివలె ఉండును. ఆవన్నెను వ్యావర్తించుటకే గదా జయదేవుఁడు సితకేతక [తెల్లమొగలి] యని సితవిశే-
[4] 536 షణము వేసినాఁడు. దానిని పద్యములోమానకున్న మేలుగానుండును.

2. ఇప్పపూమొగ్గవలెను బుగ్గలు — మూలములో మధుర అని ధర్మము చెప్పఁబడినది. దానిని మానుట బాగుగాదు. 3. "శుకవాణిబుగ్గలు ముకురంబు లనరాదు" అని బుగ్గలు ఇట్లుప్రయోగింపరాదని యప్పకవి చెప్పినాఁడు. పలువరుస యని యిట వరుసం జెప్పినారు గావున దాడిమీబీజరాజి యని మూలములోనున్న రీతిగా అటనుంగూడ వరుసను తెలుపవలయును. 4. తమ్మికి—మూ. వికచపఙ్కజ, వికచశబ్ద ప్రయోజన మరయుఁడు.

చ॥ అడుగులచేతసంచపరు జాంబుజకాంతినధఃకరించెడుఁ
[9] గడుకొనికేలఁగైకొనెడుఁ గ్రమకిసాలసుశోణశోభలఁ
545 విడువకవిద్రుమద్యుతిని వే పలుకప్పనఁగ్రోలులీలను
ప్పడరెడునవ్వువెన్నెలసుధాంశురుచిన్నగువన్నెమిన్నగఁ.

ఈపద్యమునందును ప్రాసముకై ౨౩ - వ పుటయందలి 'ప్రతిమార్గ' పద్యమందు చేసినజిత్తులే చేయఁబడినవి. ఎట్లన, ప్రథమపాదాదిపదము ఇందును శ్లోకార్థమువలనం గుదిరినదే, కడమ మూఁడు ప్రాసములును పాదపూరణ నందనవనమే. 1. కడు

కొని, 2. విడువక, 3.ఒప్పదరెడు—ప్రా. 4.అంచత్—పా. 5.క్రమ—య. 6.సు—జీవగట్టి. 7. వే—య 8. లీల—పా.

మూ.—పదాభ్యా మున్నిద్రా మధరయతి శోణాబ్జరుచిం
కరాభ్యా మాదత్తే నవకిసలయానా మరుణతామ్
ప్రవాళస్య చ్ఛాయాం పశుపవసనాగ్రేణ పిబతి
స్మితజ్యోత్స్నాపూరై రుపహసతి కాన్తిం హిమరుచేః.

ఇందు చతుర్థపాదము సరిగాలేదు. పద కర రదనచ్ఛదములకు ఉపమితసమాసము పెట్టక స్మితమునకుమాత్రము పెట్టుట సరసముగాదు. మఱియు స్మితజ్యోత్స్నాపూర అనునది రూపకసమాసమేని,జ్యోత్స్నయే జ్యోత్స్నను నవ్వుచున్నదని యన్నది. జ్యోత్స్నకు నవ్వు స్వాభావికము గాదు. కడమ మూఁడు పాదములందు ఆయా యవయవములు తమతమ స్వాభావిక కర్మ చేసినవి. పదకరరదనచ్ఛదములు వరుసగా మెట్టుట, పట్టుకొనుట, త్రాగుటయు చేసినవి. అటులే ఇందు నుండవలయును. జ్యోత్స్నవంటిదే జ్యోత్స్నను నవ్వినదనుటయు సరసముగాదు. 9. ఆపాఠ మిట్లుండెనని తలంచెద.

స్మితై ర్జ్యోత్స్నాపూరా నుపహసతి కాన్తా హిమరుచేః.

ఈకాంత చిఱునగవులచే చంద్రుని చంద్రికాపూరములను పరిహసించుచున్నది,— అనియర్థము. నాగరముద్రణములలో పీతడీయాపతారికలలో వీరి తెలుఁగులో నున్నట్లు 'అంగములచేతనే' యని కరణములేదు.

పొల్లుప్రల్లదముచేఁ జాలు—ఇది హాస్యెంటాటు భాష. చాలింపు నీప్రల్ల-
546 దములను, అనిన తెలుఁగగును.

మూలమునకుదిగఁదుడుపు.

[5] క॥ఇందుశిరోమణిరమణీయిందుశిరోమణిమణీయహితసఖియానీ
551 యిందుముఖియిందుసుందరుఁబొందుతమగనిందొరదొరఁబురుషోత్తముసీతా.

మూ.—కాన్త మిన్దుమణిదామకోమలే । కోమలేన్దుముకుటాఙ్కశాయిని
ఇన్దుచారు మచిరేణ విన్దతాం । మిన్దుసున్దరముఖీ సఖీ మమ.

చంద్రకాంతిమణిసరమువోలె కోమలమైన (యోగారి) దానా, బాలచంద్ర కిరీటుని యంకమందు శయనించుదానా, చంద్రసుందరముఖి నాసఖి చంద్రసుందరునిం గాంతుని శీఘ్రంబుగం బడయుఁగాక— అని యర్థము. ఇందలి విశేషణములు సాభిప్రాయములు. 1. ఇందుమణిదామకోమలత్వము శివునిచే దేహమందు ధరింపఁబడి

సందులకుఁ గారణము. 2. కోమలేందుముకుటాంకశాయిని యనుటచే నీవలెనే యుపద్విరహమేని ఓర్వని యీమెకు నీ కాంతునివలెనే యీ పద్విరహమేని ఓర్వని కాంతుని దయసేయుమని యాకూతము. ఇందుచారునసుటచే సుజాలేశయములవలన ఎల్లవారికిని ఈ చంద్రుఁడు మీకుంబోలె శిరసావహింపఁదగినవానిని అని యాశయము. ఇందుముఖి యిందుచారుంబకయుత మనుటలో సప్రకోత్కృష్టసాంగత్యముగా కూర్పుమని ప్రార్థన. కాంతునసుటచే, ఈసీత మనః పూర్తిగా సేవనిం గామించినపో వానిని అనిభావము. నాలుగుపాదములందును ఇందని చెప్పుటచేత—హరధనుస్సును హర చూడాబాలశశాంకాకారముగా ఎక్కువెట్టుటయు, క్రమక్రమముగా టంకారము చేసి ఆకర్షించి పూర్ణశశాంకాకారముగాఁ జేయుటయు, సూచితములైనవి. ఈమె కోరువాఁడు ఇందుమణిదామముపోలె [అశ్రమముగాలీలగా] ధనుస్సునుగ్రహించి [అనమితధనుస్సు వ్రేలుచున్నదామమువలె వంపులేకయుండును], తనచెంత హరముకుటేందునివలె నుండునట్లెక్కువెట్టి [రెండవపాదమున ఇందునికి కోమలవిశేషణమున్నది] క్రమక్రమముగా పూర్ణేందునివలెఁ జేయుచు [ఇందుచారు—కోమలవిశేషణమిట నభిలషితముగాదు], పూర్ణేందునివలెఁ జేసి [ఇందుసుందరముఖి] ముఖమునకుసరిగా తెచ్చి ఆకర్ణాంతము లాగునట్లుగా ననుగ్రహింపుమనియు ప్రార్థనాశయము. పద్యములో 3. కాంతుఁడనుటకుమాఱుగా మగఁడనుట శృంగార మేదినస్పృష్టవక్తకు ఉచితముగానుండును. కాంతశబ్దస్వారస్యము "భార్యావిరహగురుణా" అనక "కాన్తా విరహగురుణా" అన్న కాళిదాసునకును, "భర్త యవజ్ఞ చేసినను" అనక "కాంతుఁడవజ్ఞ చేసినను అన్న యలసాని పెద్దనగారికిని, దెలియును. ఈ మార్పుచే పద్యములోని శృంగారము పోయినది. ఈ తెనుఁగుపద్యమునెల్ల పాడుచేసినది ద్వితీయపాదమందలి 4. హితశబ్దము. పద్యము మగనిచే శృంగారమును కోలుపోయి హితముచే ప్రల్లద మైనది. ఎట్లన—హితసఖియని హితవిశేషణము పెట్టుటచేత ఈ వక్త్రికిని గౌరికిని దీనిహితసఖుల [ఉత్తసఖుల గాదు] మనోరథమును దీనిసిఫారసుచేత గౌరినెఱవేర్చునట్లుగా ఒకయొడంబడిక యున్నట్లును ఆయొడంబడికప్రకారము ఇపు డిది సిఫారసుచేయుచున్నట్లును భావమగుచున్నది. కేవల సఖీశబ్దమయినచో నిర్దేశమాత్రఫలకమై నామోచ్చారణముకన్న కోమలముగాను ఆమెకై యిది ప్రార్థించుటకు కారణమును [అనఁగా చెలిమిని] దెలుపునదిగాను, ఆమెమనోరథ మదియే యని తానెఱుంగుటకును కారణముచెప్పుటగాను, ఆమె వ్యాగ్రూపముగా తన మనోరథమును చెప్పుకొన లజ్జించునుగాన దానిని తాను చెప్పుటగాను, ఉత్కృష్టుఁడే భర్తగావలయునని ఆమెకు ఎంతకోరికయో, అట్టిభర్త ఆమెకు రావలయునని దీనికిని నిజమనోరథమని సూచించుచును, ఉపయోగపడును. కేవలసఖీశబ్ద మిట్టిఫలము

నిచ్చుచు కల్పవృక్షముం బురణించుచుండఁగా వీరి కీ హీతశబ్దము సర్వనాశక మేల కావలసివచ్చినది? రహస్యమెఱుంగుఁడు. ఈ దోషము వీరిది గాదు. జగద్గురువని పేరిడుకొన్న శ్రీశంకరాచార్యులవారిది 5. కలియుగములో యతిని పురాణములు నిషేధించి లోకరక్షణచేసియుండఁగా, భగవత్పాదులవా రేల యతి నుద్ధరింపవలయును? వారట్లుచేయకున్న వీరి కీపద మక్కఱయుండదుగదా, పద్య మింత పాడుగాదుగదా.

రాముఁడు—ఎట్లీమె పెండ్లిగోరునది చెలికత్తె? [ఆలోచించి] ఇదియుచితమే. వయస్సంధియం దీమె యున్నదిగదా? అట్లే.

[అప్రాయస్తృతీయపద్యము]

చ॥ కడవఁగబాల్యమిడుగడఁ కన్మనమారఁగరాఁగమూగ్ధ్యమె
[19] క్కడనెచనంగఁగౌఁగిలిడుకాంక్షపాసంగఁగమిక్కుటంబుగాఁ
570 దొడరకయున్న నెవ్వఁడును దొయ్యలిదైనదిమేనుమానుగా
నడరెడుఁగామదేవతమహాకవచంబుగనిజ్జగంబునన్.

పాదపూరణ మహార్ణవ కల్లోలపరంపర—1. కడఁకన్—య. 2. మనమారఁగ—పా. 3. ఎక్కడనె—ప్రా. 4. మిక్కుటంబుగాన్—పా. 5. దైనది—పా. 6. మానుగా—పా. 7. అడరెడు—[మానసున్ అన్నంజాలును]ప్రా. 8. మహాత్—య. 9. ఇజ్జగంబునన్—పా. 10. పాసంపుజిత్తు—తొలిపాదమున ప్రాసశబ్దము శ్లోకార్థముచేతఁ గుదిరినదే, కడమమూటిలో నొకటి 'తొడరక' శ్లోకార్థాపరిజ్ఞానముచే కుదిరినది, రెండు పాదపూరణాకృపిగణమునుండి కైకొనంబడినవి.

దీనియర్థము:—మూలాభిప్రాయ మీపద్యమున లేనేలేదు. ఈ పద్యార్థము నెఱుంగునట్టి యాస్తికహిందువులు దీనిని పఠించుటచేతను వినుటచేతను తమ కేమి నరకము గలుగునోయని గడగడ వణంకుదురు. ఈ పద్యము ఉండఁదగదు.—11. ఈడు రాఁగన్—బాల్యము కడవఁగన్, అన్నట్లే ఇదియు తుమున్నంతముగా నున్నది; దానికి బాల్యముపోయెనని భూతమర్థమైనట్లే దీనికి ఈడు [యౌవనము] వచ్చెనని యర్థమగుచున్నది. ఆవచ్చుటయందును కడఁక న్మనమారఁగ అనుటచే సంపూర్ణముగానే నెక్కొన్నదనియు నర్థమగుచున్నది. ఇంకను రాలేదని, మూలమందు జయదేవుఁడు ఘోషించుచున్నాఁడు. 12. కౌఁగిలిడుకాంక్షపాసంగఁగ మిక్కుటంబుగా—వర్ణన ముదుగుగానున్నది. లోకమాతయైన సీతకు రామాలంబనమునం గాక కౌఁగిలిపై [కామకేళీవిజృంభణముకై] మిక్కుటముగా కోర్కిపొడమెననుట చక్కఁగాలేదు. ఇటు పద్యార్థముచే వయస్సంధి సమర్థనీయమా,వయస్సంధిచే పద్యార్థము సమర్థనీయ

మా? పద్యార్థముచేతనే వయస్సంధియని సహృదయు లెఱుంగుదురు. రాముఁడు సీత యందు తనకగపడిన లక్షణములనుబట్టి వయస్సంధి నూహించుచున్నాఁడు. సీతా మనోగతమైన యతివేలపరిరంభణకాంక్ష రామునికిం దెలియు టెట్లు? చేష్టలచేతఁ గదా తెలియవలయు. అట్టిచేష్టలు చూపినదేని సీత ధీరోదాత్తునినాయిక గాఁదగునా? చేటి యగును.

తామ్బూలాక్తం దశనమసకృ ద్దర్శయ న్తీహ చేటీ
ఘోటీ హ్రేషావికృతవిరుతం హేతుహీనం హసన్తీ
స్థానస్థానస్ఖలితపదవిన్యాస మాభాసమానా
యానా మార్గే వసతి కుటిలం న త్రితోచ్చైర్నితమ్బమ్.

ఇట్లే చరించినదా సీత రామునియెడుట? అట్టియెడల రాముఁడు సీతకై స్వయంవరమునకుం బోవునా? పులిమీఁదపుట్ర! —13. తొడరకయున్న నెవ్వఁడును— శివశివా! సీత యేమేని, 'యెమ్మకాండ్రనెల్ల తన్నుఁగవయరమ్మని దండోరా వేయించినదా? నిజాకౌశలముచేతనా, పృథ్వరాజునకు వెఱచియా, ఎవ్వఁడుం దొడరమి? 14. మఱియు పంతులవారి మిక్కుటము వెనుకకన్వయమో ముందఱికన్వయమో నిశ్చయము లేదుగానను, వీరికి కాకాక్ష్యాది న్యాయంబులును తెలిసియుండును గానను [అందులకు గమకము 'కవిపండితసంఘము వసంతమందు జరుగవలయు' ననువాక్యమునకు వసంతేతరర్తువునందును జరుగవచ్చునని యర్థము చెప్పుటకై ఇష్టార్థసాధకమైన "కాకేభ్యోదధిరక్ష్యతా" మనున్యాయము నుపన్యసించుటయే]; మిక్కుటంబునకు తొడరుటతో నన్వయమేని హా! హా! చాటుచాటుల కొంచెకొంచెము తొడరిరా? దానికి తోడు ఆమెమేను 15. కవచమువలెనైనదఁట! అందును 16. మహాకవచమఁట! ఏమివర్ణన! కవచము శత్రునారాచాదులనుండి కవచిని రక్షించును. రామునిపై యాయుధ మెత్తువాఁ డెవఁడు? కాముఁడేగదా ఒండ్లపై ప్రయోగించునుగాని. కాముని కీమె యపూర్వాస్త్రమన్న సొంపుగలదు, కవచమన్న నేమిరసము? అందును, మహాకవచ మేమి? శ్రీరామా, నీకాంతమానము గావనీవేని యీయనకు 'వర్మ' గాదు 'మర్మ' అని తోఁపింపవైతివేమి? జఘన్యమతములు మనపంతులవారి కత్యంతోపాదేయములు గావున, "కానలో ముసలిమాను ల్గా వితర్కింపఁగాఁ" ఇత్యాదిప్రయోగంబులబడి యిట సీతాదేహము మానయ్యెను, కొయ్యయయ్యెను, అని పంతులవారు ఒకస్వారస్యమును మనంబునం దాఁచికొని యున్నారు గావలయును. మూలములో "కేనాపి వయసా న స్పృష్టమ్" అనివపువునకుంగలవిశేషణమునకు, 'ఏపక్షిచేతనుం దాఁకఁబడనిది' అనియు నర్థమగునుగావున ఎదిరినరుని లోకులు, "పోరాపక్షీ" యని పక్షిశబ్దప్రయోగముచే ధిక్కరింతురుగావునను, ఆ 'పోరాపక్షీ' న్యా

యంబున ఇటు పక్షిశబ్దద్వారా తన్మూలమైన వయశ్శబ్దమునకు నీచమానవుఁడని యర్థముగా ఎవ్వఁడుం దొడరమి యని తెన్గించినారు గావలయు. 17. లేక,వయశ్శబ్దమునకు వయసువాఁడని యర్థము కల్పించియుందురు. ఇప్పద్యము చదివినపరితాపమాఱ నేతన్మూలశ్లోకసుధార్ణవలహరి నోలలాడుఁడు.

అపక్రాన్తే బాల్యే తరుణిమని చాగన్తుమనసి
ప్రయాతే ముగ్ధత్వే చతురిమణి చాశ్లేషరసికే
న కేనాపిస్పృష్టం యదిహ వయసా మర్మ పరమం
తదేతత్పఞ్చేషో ర్జయతి వపురిన్దీవరదృశః

బాల్యము పోఁగా [పోయినదని యర్థము], తారుణ్యము రాఁగోరుచుండఁగా [తాను ఈమెకు రావలయునని తారుణ్య మపేక్షించుచుండఁగా, తారుణ్యము నీమె కోరుటగాదుసుమా, తారుణ్యమే (కర్త) ఈమెయందు వచ్చి తాను నివసింపవలయునని కోరుట; తారుణ్య మింక రాలేదని భావము.] బేలతనము తరలిపోఁగా, చాతుర్యము ఆశ్లేషరసజ్ఞ మగుచుండఁగా [చాతుర్యము ఈమెను తా వచ్చి కౌఁగిలించుకొనవలయునని ఉవ్విలూరుచుండఁగానని యర్థముగాని, ఈమె ఎవనినేని దిట్టని కౌఁగిలించుకొనుటకై యిల్లువిడిచి లేచిపోనుండఁగానని యర్థముకాదుసుమా], ఏవయస్సుగాని [బాల్యమేనియు యౌవనమేనియు] తాఁకనట్టిది ఈనీలోత్పలనేత్రయొక్క దేహము పంచబాణునియొక్క (విజయ) రహస్యముగా సర్వోత్కర్షము పొందుచున్నది [అనఁగా అత్యంతమదనోద్దీపకముగానున్నది అనిభావము]. 18. ఇందీవరదృశః అనుటకు తొయ్యలి యనుట సపత్నసురభికి బదులు ఈచుకొని పోయినగొడ్డును తోలుటగానున్నది. ఇందీవరసాదృశ్యకథనముచే నక్షులకు ఒకక్రొత్తసిరి బాల్యాపగమప్రయుక్తము వచ్చుచున్నదని భావము. "అక్షులు నీరులు రా నరచూడ్కిఁ గనుఁగొనె" ఆముక్త. "భ్రువోః కాచి ల్లీలా, పరిణతి రపూర్వా నయనయోః." శార్ఙ్గధర. "దూరం యాత్యుదరం చ రోమలతికా నేత్రార్జవం ధావతి." ఇందీవరదృక్త్వస్వారస్యము "ఇందీవరంబులనీను క్రాల్గన్నులశరదిందుముఖులు చామరము లిడఁగ" అని చెప్పినయల్లసానిపెద్దనగారికి తెలియును. రసమంజర్యుద్ధృతములయిన యీ క్రిందిశ్లోకములచే 'తరుణిమనిచాగన్తు మనసి' వర్ణనకు సదృశవర్ణనయు యౌవనప్రాదుర్భావముచేత నేత్రములందు నీలోత్పలకాంతి కలుగుననియు విశదమగును. కావున ఇందీవరదృక్కు బాల్యాపగమ (వయస్సంధి) లింగముగా జయదేవునిచే న్యస్తమైనది. దానిని మాని తొయ్యలి యనుటకన్న వేఱుపాడుకలదా?

సామాన్యతో ముగ్ధా ముదాహరతి.

అజ్ఞప్తం కిల కామదేవధరణీపాలేన కాలే శుభే
వస్తుం వాస్తువిధిం విధాస్యతి తనౌ తారుణ్యవిశ్వసృశః
దృష్ట్యా ఖఞ్జనచాతురీ ముఖరుచా సౌధాకరీ మాధురీ
వాచా కేంచ సుధాసముద్రలహరీలావణ్య మామన్త్ర్యతే.

అజ్ఞాతయౌవనా యథా.

నీరా తీరముపాగతా శ్రవణయో స్సీమ్ని స్ఫురన్నేత్రయోః
శ్యామం లగ్న మిదం కిముత్పల మితి జ్ఞాతుం కరం న్యస్యతి
శైవాలాఙ్కురశఙ్కయా శశిముఖీ రోమావళిం ప్రోఞ్ఛతి
భ్రాన్తా స్త్రీతి ముహుస్సఖీ మవిదితశ్రోణీభరా పృచ్ఛతి.

ఇట్టియీయిందీవరపృచ్ఛనకు తెలుఁగు తొయ్యలి యఁట! ఇంతకన్న తొయ్యనిది అనిన గ్రామ్యమైనను చెన్నపట్టణపుఁ దెనుఁగులో లేవలేని ముసలిదియని యర్థమై యది యొకస్వారస్యముగా నుండును. దానిని స్థాపించుటకు వృద్ధగౌతమ్యుపాఖ్యానమును తేవచ్చును. **19.** పంచేషువనుటకు కామదేవత యఁట!—మదనునిప్రసిద్ధేషువులచే నజయ్యమైనది యీనెవలన సుజయమగునని పంచేషుశబ్దస్వారస్యము. కామదేవత యనుటచే నది లవణసముద్రమునం గలసినది.

౨౫ - వ పుట

[2] క॥ నలుపైనయరఁటియాకుల । నడుమఁగనంబడెడునంగనామణిజలపం
572 బులనడుమఁగానఁబడుశశికలవలెఁదనిపెదుఁజకోరకమునువలెననున్.

1. చకోరకమునువలె—వలెశబ్దముతో సమాసమేగాని వ్యస్తప్రయోగము లేదు. **2.** ఇప్పద్యంబున రెండువలెలున్నవి, అందు ఒకటి యెక్కువ. "శశికలచకోరకమునుంబోలె ననుఁదనిపెదు" అనియుండవలయును.—మూలములో రెండున్నను, ఇందు అంపగింపవు. ఈజీర్ణవసనమును కవసముచేయుదము:—

క॥ నలుపులగునరఁటియాకుల । నడుమం గనఁబడెడుజాలనన్నుం దనువుల్
జలపములనడుమఁ గననగు । కలువలచెలికళ చకోరకంబునుబోలెన్.

౨౬ - వ పుట.

[4] క॥ ఇదెనామదియనుకవలుకు । ముదంబునిడుశారదమగుపున్నమరేయై
576 పొదలెడువెండియునీయెడ । నిదియెజగన్మోహినియననెసఁగెడునాహా.

మూ. మన్మనఃకుముదానన్దశరత్పార్వణశర్వరీ
అహో ఇయమితో నూనంపున రభ్యభివర్తతే.

నామనఃకుముదమునకు ముదమిడుశారదపూర్ణిమారాత్రి యగు నీమె అహా! నిజముగా నిటకే మఱల వచ్చుచున్నది.—అని యర్థము. మూలములో ఇది యెల్ల నొకటియే వాక్యము. మన్మ...ర్వరీ అను సమాసమెల్ల అనువాదపరముగాని విధానపరముగాదు, కావున దానిని విధాన భంగిగా నట్లు వేఱువాక్యము చేయుట సరిగాదు. 1. ఐ పోదలెడు—ఈపదము లెత్తివేయవలయును. 2. ఈయెడ నెసఁగెడు—ఇది 'ఇతోఽభివర్తతే' అనుటకు తెలుఁగు. అభిపూర్వమయినప్పుడు వృతుధాతువు గమనార్థమును దెలుపుననియు ఈవాక్యమునకు 'ఇచటికి వచ్చుచున్నది' అని యర్థమనియు ౫౯౬ వ పుటలో దెలిపియున్నాఁడను. మూలములో సీత రామునిదెసకు వచ్చుట వివక్షితము. పండితులవారు అభివర్తతేపదమునకు ఉండుట యర్థముచేసికొన్నారుగావున, వారి తెనుఁగున ఎసఁగుటయే వివక్షితము గావలయునుగాని ఎసఁగిన ప్రకారముగాదుగావున 3. "ఇదియెజగన్మోహినియన" అని క్రియావిశేషణతాపరముగా వ్రాయుటసరిగాదు. పాదము పూర్తిగావలయునుగాన దీనిని అనువాదముగా ఈజగన్మోహిని యని వ్రాసికొనియుండిన బాగుగానుండును. 4. ఇదె, ఇదియె, యని సీతకు రాముఁడు ప్రయోగించుట కడువిరసముగానున్నది; వృథపత్యాచితము.

ఉ॥ ఒందుతదీనిచూడ్కి యసితోత్పలమాలికమాడ్కి వేడ్కమైఁ
[22] 598 బొందుతఁబూర్ణచంద్రరుచిఁబోల్పఁగుదీనిది నెమ్మొగమ్ముఁగం
బొందుగదీనిచన్నుఁగవపోలెడుఁదామరమొగ్గలందముల్
జెందమముల్ సృజించుఁగదువింతగదీనిదిగొప్పకొప్పుగల్.

మూ.— పహాత్యస్యా దృష్టిర్వికచనవనీలోత్పలతులా
ముఖేన్దుస్సాధిక్యాం వదన మిద మిన్దోః కలయతి
కుచౌ కిఞ్చిన్మీలత్కమలముకులనాం కన్దలయతః
స్తమఃశోభాం చిత్రాం చికురనికురుమ్బం హి కురుతే.

పాదపూరణములు.— 1. మాలిక—పా. 2. వేడ్కమై—పా. 3. పోల్పగు—య. 4. దీనిది—ది—పా. 5. గఁగల్—పా. 6. పొందుగల్—ప్రా. పెల్—ప్రా. 7. కదుల్—పా. 8. దీనిది—ది—పా. 9 ఒగిల్—అన్నిటిలోను అసహ్యమైన పా. 10. వింతగ—య. ప్రాసంపుజిత్తు—తొలిపాదమునం బ్రాసము అర్థావశ్యకపదమే. తృతీయచతుర్థపాదముల ప్రాసములు పూరణములేగదా! ఈయాచారము ఇంతకుమును దే కొన్నిపద్యములలో చూపియుంటినిగదా. ద్వితీయ

పాదమునను 11. అనవీకృతతాదోషమునకుం బాల్పడుటచే అర్థానవశ్యకపదమే లభించినది. అటుని కవి చింతిల్లవలదు; అందులకు పరిహారముగా అర్థానవశ్యకమయిన యతిపూరణము పడినదిగదా.

“ సదా చరతి ఖే భానుః సదా వహతి మారుతః
సదా ధత్తే భువం శేషః సదా ధీరో౽వికత్థనః.
అత్ర సదేత్యనవీకృతమ్...నవీకృతత్వం యథా —
భాను స్సకృద్యుక్తతురఙ్గ ఏవ రాత్రిందివం గన్ధవహః ప్రయాతి
శేష స్సదైవాహితభూమిభార ష్షష్ఠాంశవృత్తే రపి ధర్మ ఏషః. ”

అనుదర్పణోక్తిచే ననవీకృతతాదోషస్వరూపము విశదమగును.

పరిపతతి పయోనిధౌ పతఙ్గః సరసిరుహా ముదరేషు మత్తభృఙ్గః
ఉపవనతరుకోటరే విహఙ్గో యువతిజనేషు శనై శ్శనై రనఙ్గః.

అనునీశ్లోకమున పరిపతతిక్రియనే మఱలచెప్పనొల్లక గదా మానియే వేసినారు. అధ్యాహరించుకోవచ్చునుగాని నవీకరింపకుండుట సరిగాదు. జయదేవుఁడు వహత్యర్థకముగానే గదా కడమమూఁడుపాదములందును కలయతి, కన్దళయతి, కురుతే అని మార్చిమార్చి పదప్రయోగము చేసినాఁడు? 12. మఱియు నిటమూలకారుఁడు తులగాన వహతి యనియు, ఇందువు [కళావంతుఁడు] గాన కలయతి యనియు, కుచములుగాన [మొలకెత్తిన వని యర్థముగా] కన్దళయతః అనియు, అట్లే తమస్సునకు కురుతే, లేక, తనుతే, అనియు, శబ్దప్రయోగములు చేసి యొకానొకస్వారస్యమును నిబంధించినాఁడు. అది పంతులవారు గ్రహింపక ఒందుత ఒందుత యని దంచినారు. 13. ఇందలి క్రియాపదములలో ఒందుతన్, పొందుతన్, పోలెడున్, అని మూఁడు ఌట్టులును, ‘ సృజించు ’ నని నాలవది లోట్టును అగుట అర్థభేదాభావంబుచే ప్రక్రమభంగదోషము నాపాదించుచున్నది. ‘ సృజించెడును వింతగ ’ అని పఠించిన ఆదోషముండదు. 14. ఈక్రియాపదములెల్ల ఆశీరర్థంబులుగానున్నవి. దీనం బ్రయోజనమేమి? ఆమెకిసౌందర్య మిప్పుడులేదా? ఉన్నచో, ఆశీస్సేల? ఉన్నట్లు వర్తమానార్థకముగానే క్రియాప్రయోగముచేసిన బాగుగానుండును, సుందరాంగి యని తెలియును. కురూపయొక్క పతియు నది సురూపగావలయునని కోరును! అందుచే దానికి సౌందర్యము కలదనియర్థమా? అసితోత్పలమాలికమాడ్కి—మూ. వికచనవనీలోత్పలతులామ్—వికసించిన నూతననీలోత్పలముల సామ్యమును,—మూలములో 15. మాలిక లేదు, తెనుఁగులో 16,17. వికచ నవలు లేవు. మూలములో నాలుగుపాదములలోను నైసర్గికపదార్థములే యుపమానములుగా నిబంధింపఁబడినవిగాని కృత్రి

మము ఒకట నయినను లేదు. అందులస్వారస్యమేమనఁగా కలువలును కమలములు ను సరసియందున్నట్లే ఈమెయందును యౌగపద్యముగా అన్నియు ఒకటనె దృగ్గోచరములగుచున్నవి. చంద్రతమస్సులు నింగియందుంబోలె ఈమెయందును ఒకదాని వీఁపున ఒకటిగా నొప్పుచున్నవి. పూర్ణిమయందు మనకభిముఖమైన చంద్రపార్శ్వము ప్రకాశమానమైయుండునప్పుడు మనకగోచరించని పార్శ్వము తమోమయముగాఁ గదా యుండును. అట్లే యీమెముఖకేశభారములు నని కవిహృదయము. కాన నిందు మాలికను జెప్పుట మూలకవిహృదయానుగుణముగాదు. **18**. వేడ్కమై—ఈపూరణము దొరకినందులకు పంతులవారికి వేడ్కయేగాని అచేతనమయినచూడ్కికి వేడ్కయేమి? **19**. తామరమొగ్గలంటముగ— మూ. కించిన్ముకుళతులనామ్=ఇంచుకంత వికసించుచున్న యనువిశేషణ మేలకో, తత్త్యాగము సరియో, బుద్ధిమంతులూహింపుఁడు. **20**. వింతగ—చిత్రామ్ అనువిశేషణము మూలములో తమశ్శోభకు; వీరు దానిని క్రియావిశేషణముగా పాడుచేసినారు. ఎట్లైన మాతో మాకువచ్చిన సరి. **21**. గొప్పకొప్పు—గొప్పకొప్పు మందోదరీపతితోనే పోయినదనుకొంటిమి. “మామందోదరిగొప్పకొప్పన” ఈవిమర్శ—౬౮-వ పుట చూడుఁడు.—మూలములో చికురనికురుంబము చెప్పఁబడినది. కొప్పు చెప్పఁబడలేదు. వీరే సీతనే [ఈప్రసాధనముమాఱకముందే ఈయంకముందే] ౭౯-వ పుటలో “నాతిసీయదిజడ” యని వేణి ధరించియున్నట్లు వర్ణించినారు. ఇప్పుడేని యీవిరోధము జ్ఞప్తికాలేదుగాఁబోలు. **22** పొల్పగుచీనిదినెమ్మొగమ్ము—‘పొల్పగు’ నెమ్మొగమ్మునకు విశేషణమేని వ్యవధానము అందముగాదు, ‘దీని’కి విశేషణమేని ఈపద్యమెల్ల ఆపొలుపునే వర్ణించుచున్నది, మఱల పొలుపనుట కడు విరసము. ఇదియునుంగాక దీనిచూడ్కికడ నక్కఱలేని పొలుపు ఇటుమాత్రమేల? ఈపొలుపు సన్న్యాసినిది, సీతదిగాదు.

1. తనమదికదలికఁదలరినతుంటవింటిదంటచేతనే—ఇది సీతావాక్యము. ఒకసహకారశాఖయాకులపై శ్రీరాముఁడు గీచినకొనగోటిగీఱలం గాంచి ఆయన
[2]
600
గీచినవని యెఱుంగక మదనుఁడే గీచెనని తలంచి సీత యిట్లుపలికినది. మూ. నిజచాపలతాశఙ్కినా స్వయం మన్మథేనైవ=తనతీఁగవిల్లని తలంచి మన్మథుఁడే స్వయముగా.—చాపలత యనఁగా మదికదలికగాదు. తా లేక చాపలమన్నను, తాతో చపలత యన్నను ఆయర్థముకలుగును. **2**. చాపలత యని భావార్థప్రత్యయముపై మఱల భావార్థప్రత్యయము రాదు. సాహిత్య మగపడుచున్నదా?

వబప్రాసము.

ఉ॥ పూవిలుకాఁడునీతనువెపోతనవిల్లనిమధ్యదేశముం
[18] దాఁబిడికింటఁబట్టెభువనత్రితయైకవశీకరోరుము
618 ద్రావిభవత్రిరేఖలనరాజిలువేఖలసందుగీరలం
దోవరవర్ణినీమణియొప్పూత్రివళీకపటంబుడంబునన్.

మూ.—మత్వా చాపం శశిముఖి నిజం ముష్టినా పుష్పధన్వా
తన్వీ మేతాం తవతనులతాం మధ్యదేశే బభార
యస్మా దత్ర త్రిభువనవశీకారముద్రానుకారా
స్త్రిస్రో భాన్తి త్రివళికపటా దఙ్గుళిసన్ధిరేఖాః.

చూపుడుప్రాసము—పూవిలుకాఁడు. కృత్రిమప్రాసములు— 1. తాఁబిడికెంటు, 2. ముద్రావిభవ. పాదపూరణములు.—3. పో—య. 4 తా—ప్రాసార్థము. 5. ఉరు—పా. విభవ—ప్రా.

ఛందస్సు— 6. తాఁబిడికింట.—వీరు "తావలికె" నని వప్రాసముకై ప్రిన్సాఫ్‌వెల్సుచరిత్రములో ప్రయోగించినారఁట. ఏను నేను తానుశబ్దములు ద్రుతప్రకృతికములే గాని కళలుగావని చర్చాపూర్వకంబుగా సముద్రితగ్రంథచింతామణి మయూఖములో నేను సిద్ధాంతీకరించియున్నాఁడ, దానింగనుఁడు. ఆప్రయోగములో వాదేశముతప్పు, ఈప్రయోగములో వబప్రాసముతప్పు. వబప్రాసమునుంగూడ నామయూఖములోనే చర్చించియున్నాఁడ. వీరు రెంటనువ్యాకరణమునుమాత్రమే ధ్వంసించి తనియరాదా? 'తావహియించె ముష్టి' ననరాదా?

సంస్కృతవ్యాకరణజ్ఞానము.—7. త్రిరేఖలు—త్రిరేఖము, లేక, త్రిరేఖి, అనవలయును. "సహస్రకరశాఖల్" 'దశదిక్కులు' చతుర్దశభువనము లిత్యాద్యాంధ్రవ్యవహారమర్యాదచేతను రక్షణీయముగాదు. ఎట్లన నిటముందుగానే త్రి+రేఖా శబ్దములకు తిసృణాం రేఖాణాం సమాహారః త్రిరేఖమ్, త్రిరేఖీ, అని ద్విగు వేర్పడి, తర్వాత అది భువన...విభవ అనుదానితో సమసించినది. ఈదశదిగాదిసమాసములు ద్విగుత్వముంబడిసినపిమ్మట మఱల సమసించి యైనట్టివి గావు. 8. త్రివళీకపటంబు—ఇందు త్రివళీశబ్దము అపప్రయోగము. త్రివళి యని హ్రస్వముగా నుండవలయును. త్ర్యవయవా వళీ ఇత్యాదికల్పన, అయిదువటముల మొత్తమును పఞ్చవటః అని పేర్కొని పఞ్చావయవో వటః అని వివరించిన నెంత సరిగానుండునో అంతసరిగా నుండును. సప్తర్షయః అన్నట్లు సంజ్ఞాత్వకల్పన సరిగాదు. అనభిధానము బాధించును. కానిచో త్రిలోకనాథః అనుచోట తత్త్వబోధినీకారులు సంజ్ఞాత్వకల్పన

చేసికోరాదా; మూలమందున్న హ్రస్వరూపము ఉపారంబాటును తప్పించియుం డఁడగును. ధాటిలోఁ దాఁటినది.

అన్వయము.— 9. మధ్యదేశముఁ— దేనియొక్క మధ్యదేశమో? తనువుయొక్క యని ప్రయాసపడి గ్రహింతురుగాక. ‘పూవిలుకాఁడు తనవిల్లని తలంచి, సీతనులతను మధ్యదేశమున పిడికెటంబట్టుకొనెను.’ అనియిట్లున్న సుఖాన్వయముగా నుండును. మూలములో నిట్లేయున్నది. పంతులవారు చెఱచినారు. మధ్యసీమలో ననిన సరిపడును, తనువును కర్మగా నాక్షేపించును.

10. సీతనువెసో— యతి బాధింపనిచో మూలమునంబలె తనులత ననియే పడియుండుంగదా. 11. తన్వీమ్— అని(తను)లతకు విశేషణమున్నది. ఇందు రెండును అదృశ్యములైనవి. లతాశబ్దము సప్రయోజనము, లత మదనునికి విల్లుగాఁదగునుగదా. అయినను తన్వీలతాశబ్దములు పోయినందులకు తద్విరుద్ధార్థ మొసంగ 12. ఉరుశబ్దమువచ్చినది. ఉరుముద్రయనుటచే గొప్ప రేఖలనియు, అట్లనుటచే నడుము కడుంబెద్దదియనియు, మేరుమన్దరసమానమధ్య యనియు శృంగారరసము వెల్లివొడుచుచున్నది.

“తన్వి శ్రీణీపళవిశాలలోచనా । మేరుమన్దరసమానమధ్యమా
అర్కశుష్కఫలకోమలస్తనీ । పెద్దిభట్టవనితా విరాజతే.”

13. విభవత్రిరేఖలు— అమూలకము, అనావశ్యకము, అప్రయోజనము. ‘ముద్రలన’ అన్నంజాలును. ఉరువిశేషణ రక్షణార్థమై వీనిం బెట్టుకొని ఆవిశేషణమును ముద్రతో సరిపడమి, త్రిరేఖలతోను సరిపడమి, విభవముతో సరిపఱుచుకోవలయును. 14. అటుపైన వశీకార మేది? అదియు ముద్రావిభవము గావలయును ఎంతగుడుగుడుగుంచమో! విద్యార్థులను వేధించుటకు మంచియుపాయము. 15. రేఖలు— గీఱలని రానేవచ్చినది, ఇది మఱలనేల? 16. ఓహో— మూలకారుఁడు గూడ తనకవనమున కింతయాశ్చర్యపడలేదు! 17. కపటంబుడంబునఁ— పద శ్రుతిడంబుగానేయున్నది, గాని కపటమునకు డంబేమి? త్రివళిడంబుకపటంబునఁ— అన్న నర్థముండును.—18. ఇందు (పట్టైఁ) పట్టుటచేత నంగుళీసంధిరేఖలు సమర్థితములా, అంగుళీసంధిరేఖలచే పట్టుట సమర్థితమా?— పద్యముచే స్పష్టపడదు. ప్రకరణముచేతను ఈతెనుంగునం దెలియదు. అందులకు గమకమయిన చాపలతాశంకినేత్యాదివాక్యమును వీరు తప్పగా తెనిఁగించినారు. పద్యంపుమూలములో ఈ ప్రయాస లేదు; యస్మాత్తని పదప్రయోగముచే పట్టుటయే గీఱలచే సమర్థితమై యున్నది.

౨౭ - వ పుట.

[4] క॥ ఇందున్వాసంతీరస । బిందువునిందిందిరములు పేర్మిం ద్రావున్
622 ముందెదిమందిరమయ్యర । విందమునతిమందమునకు నివేశమనాడున్.

మూ.—వాసన్తీరసబిన్దుం । సున్దర మిన్దిన్దిరా ఇహ పిబన్తి
చిరమన్దిర మరవిన్దం । మన్దంమన్దం పరిహరన్తి.

ఈశ్లోకములో రామునిచూడ్కులు రామముఖారవిందమునుండి మెల్లమెల్లగా సీతావాసంతిమీఁదికిం బ్రసరించి తదీయప్రభూతలావణ్యమకరందమును గ్రోలుచున్నవని ధ్వనితమగుచున్నది. మూలమందు చిరమందిరమనుట సీతాలావణ్యముయొక్క యుత్కర్షణగుణాతిశయమునుం జెప్పుటకు. 1. ముందెది మందిరమనుటచే చిరనివాస మనునర్థము రాదు. రామునిచూడ్కులకు రామముఖము అజస్రము నివాసమేగదా. 2. మఱియు 'ముందు' అనుటచే ఇఁకను వాసంతి మందిరమగునని సూచితమైనది. రామునిచూడ్కులకు రామముఖమే మందిరముగాని సీత మందిరము గాదు. ఆచూడ్కులు సీతమీఁదఁ బ్రసరించి మఱల రామముఖమునకే పోవుచుండును. అలసవలిత విలోకనములలక్షణముం బరిశీలింపుఁడు, జయదేవ వివక్షితార్థము తెలియును. పురుషునిచూపులకు తుమ్మెదలను సాటిచెప్పుట సరిగాదని యపహాపడిచేయ శక్యముగాదు.

చ॥ వనతరువల్లికాకుసుమవాసన లొల్లక శైలకన్యకా
ఘనఘనవేణికాభరముకమ్మనితావికిఁ జిక్కి మ్రోయుచున్
వెనుచనియెన్ ద్విరేఫములు వేమఱు భావివియోగచింతచే
వనరుచు వెంటఁబోవు మహీవల్లభుచూపులప్రోవులో యనన్. వసు.

3. పంతులవారీశ్లోకమున సీతారామసంబంధిధ్వనిని గ్రహింపమి ఈ 'ముందు' శబ్దప్రయోగముచేత విశదమగుచున్నది. జయదేవుఁడు లావణ్యమును సూచించుటకై రసబిందువునకు సుందరవిశేషణమును వేసినాఁడు, కాన, దానిని "పేఁకి" చేసి 4 పేర్మిన్=గౌరవముగా, లేక, అతిశయముగా. అని యతిపూజ చేయుటయు మూలహృదయాపరిజ్ఞానమునే తెలుపుచున్నది.

[8] క॥ వదలఁగ శైశవశిశిరము
630 పొదలఁగ యౌవనవసంతమునుగుచగుచ్ఛా
భ్యుదయమొపవుటనునవయువ
తిదితనులతముపమునిడుమదినిగడుమాకున్.

మూ.—నిర్ముక్తశైశవదశాశిశిరా నవీన । సంప్రాప్తయౌవనవసన్తమనోరమశ్రీః
ఉన్మీలితస్తననవస్తబకా నికామ । మేణీదృశస్తనులతా తనుతే ముదం నః.

1. యౌవన—మూ. నవీనసంప్రాప్తయౌవన. 2 వసంతమును—మూ. వసన్తమనోరమశ్రీః—శైశవమునకన్న యౌవనం బెంతయు మనోహరము భోగోచిత మని తెల్పుటకు మనోరమశ్రీః అనుట, పండితులవారు దానినే త్యజించుట! 3. కుచగుచ్ఛాభ్యుదయము—మూ. ఉన్మీలితస్తనసవస్తబకా. 4. ఇటనెల్ల నవీననవశబ్దములనుమాని యువతికిముందు దానినుంచుట తెనాలిరామలింగయ్య తల బోడిచేయించుకొని చంకలో జుట్టుంపించుకొన్నవిధముగా నున్నది. నవబాలా, నవలోలా, నవముగ్ధా, నవప్రౌఢా, ఇత్యాదివర్ణనలు చక్కనగావు. నవయువతిది తనులత—5. దివర్ణము ప్రాసపూరణము. అశ్లీలార్థస్ఫోరకము. దానికి తోడు, తనులత, [తను=సూక్ష్మమైన] ఇత్యాది స్ఫురించును. 'యౌవనము పొడలంగ' అనిముందు చెప్పి మఱలనిట 6. యువతి యనుటచే నైనయౌవనపౌనరుక్త్యముచేత నేమి ఫలము? 7. ఏణీదృశః అనిగదా మూలము? దానిచే నేత్రవర్ణనమైనది, చాంచల్యవైపుల్యాదికములు సూచితములైనవి. 8 ఇంతియగాక ఏణీదృక్త్వము బాల్యాపగమ యౌవనప్రాదుర్భావ లింగములలో నొకటి. ౮౯-వ పుటలో నుదాహృతమైన రసమంజరీ శ్లోకముం గనుండు.

[2] సీత—[పొలయలుకతో] ఇప్పుడు తప్పనుడువుఁ జెప్పనీయొక్క ప్రక్క
632 నెడలివేఱొక్క చక్కి కరిగెప.—

1. ఇప్పుడు—ఇది దేనికి విశేషణము? చెప్పుటకా, ఎడలుటకా, అరుగుటకా? ఈపాటివాక్యమేనియు అసందిగ్ధార్థముగా నుండరాదా! మఱియు రాముండు సీతను తత్సౌందర్యమోహితుండై పెండ్లియాడలేదు, ఈమె పెట్టినయీ 1. ముప్పల్లలోఁబడి 2. యిక్కలం గని వలచి పెండ్లియాడినాండు. నీప్రక్క నన్నం జాలు.

అపేవవి.

[12] తే॥ విమలబిసరోచులుకపోలవిభ్రమములు
644 చంచలసలీలనీలాంబుజములుకనులు
చారువికసదశోకకిసములుకరయము
లతివవిలాసములుమనోహరములవును.

మూ.— అమలమృణాళకాణ్డకమనీయకపోలరుచః
తరళసలీలనీలనళినప్రతిమల్లదృశః
వికసదశోకశోణకరకాన్తిభృత స్స్మితనోః
ముదలుళితాని హన్త లలితాని హరన్తి మనః,

1. మూలమునందలి లలితవిశేషణము 'సుపలుశితాని' యను నది పంతులవారికి నీరసముగానే తోఁచెనో అర్థమే తెలియలేదో, త్యజించినారు. ఈవిశేషణమే శ్లోకములోని సారాంశ మని యెఱుంగునది. 2. సుతనో!—సుతనుత్వము లలితమనోహరత్వమునకు హేతువు. ఆసుతనుత్వమును సమర్థించుటకే తొలిమూఁడు పాదములయుపన్యాసము. కావున ఆవిశేషణ మెంతయావశ్యకమో ఊహించుకొనుడు.— దానిం త్యజించి అతివవి యనుట [నీలోత్పలశ్రీ: అనుటకు త్రొయ్యలిది అనుటయు, ఏణీదృశ: అనుటకు యువిదది అనుటయుంబోలె] అరసికతం బెలుపుటయగాక [యువతిది అన్నట్లే] 3. పరిహాసనీయమైన యొకానొక యశ్లీలార్థముంగూడ ధ్వనించుచున్నది. 4. వీరు సుతనువునకు విశేషణములయిన మూఁడుబహువ్రీహులను పగులఁగొట్టి వాక్యములుగా వెనిగించినందున, మూలమున యుద్దేశ్యములుగా నిబంధించినవి యిందు విధేయములై, విధేయములుగా నిబంధించినవి ఇందు ఉద్దేశ్యములై మూలకారవివక్షితార్థము చెడిపోయినది. చతుర్థపాదము—"అతివవి విలాసములు మనోహరములవును"—ఇందు 5. అవునుపదము లేకున్న బాగుగానుండును. అవుననుటచేత సందేహము స్ఫురించుచున్నది; నిశ్చయము తగ్గినది. మూలచతుర్థపాదార్థము=ఆహా! ఈసుందరాంగియొక్క మదమిశ్రములైన లలితములు మనస్సును హరించుచున్నవి, అని. దీనియీతెనుఁగుపాదము నీరసమై నిష్ప్రాణమై, ఎవ్వఁడేని సన్న్యాసి శిష్యనిర్బంధమునకు లోఁబడి గత్యంతరము లేక శృంగారకావ్యమును పాఠముచెప్పుచు సూత్రప్రాయముగా నిరభినివేశముగా నిరుత్సాహముగా "శుష్కం కాష్ఠం తిష్ఠత్యగ్రే" అనుశైలిగా తప్పనగా అర్థమేడ్చినట్లున్నది. మూలమందు రాముఁడు హర్షించినట్లును అతని హృదయము సీతాలలితములచేత నపుడు అపహృతమై పోయినట్లును [హంతాదిపదసూచితము] అర్థము కలుగుచున్నది. 6. ఇత్తెన్గులో రాముఁడు తనమాట చెప్పకొనట్లును, లోకసామాన్యవృత్తాంతము చెప్పినట్లును, 7. ఇప్పుడాలలితములు మనోహరములు గానట్లును, ఇఁక నెప్పటికో కాఁగలవనియు, ఈమొదలయిన యపార్థములు నిబద్ధములై యున్నవి. మూలమందు తొలిమూఁడు పాదములను బహువ్రీహులం జేయుటచేత, కపోలకాంతిప్రభృతులు లలితమనోహరత్వమునకు కారణములుగా నుపనిబద్ధములైనవి. ఇందు ఆభేదమును తప్పించి నాలుగువాక్యములను పరస్పరసంబంధములేకుండ పరస్పరనిరపేక్షభంగిగా రచించినందున 8. పూర్వోక్తకార్యకారణభావము దాఁగిపోయినది. మఱియు నిందు అశోకకిసలయములు కరోపమానములుగాఁ జెప్పఁబడినవి. మూలమునం జెప్పఁబడిన సామాన్యధర్మము 9. శోణత త్యక్తమైనది. మఱియు నిట అశోకశబ్దమునకు మూలములో వికసత్ [=వికసిల్లుచున్న] అని విశేషణము ఉన్నది. దానింబట్టిచూడఁగా నిట సశోకకుసుమమే జయదేవోక్తముగాని తత్పల్లి

వము గాదని తెలియుచున్నది. అశోకము మామిడి ఇత్యాదులయాకులు పిమ్మట ముదిరిన కొలందియు ముణుంగలుపడుగాని, పొటమరించునప్పుడు విస్తృతములు గానే పొట మరించును. కావున పుష్పమర్థముగాదేని, యీవిశేషణము విరోధించును. 10. పంతులవారు ఈవిశేషణము నుంచుకొనియే కిసలయమనుట వింతగానున్నది. మూలమందు చెప్పఁబడిన సాధారణధర్మము కడు నవశ్యమయినది. శోణత యశోకపుష్పములందు సుప్రసిద్ధము. పంతులవారు అశోకపుష్పము ఎఱుపని యెఱుంగరుగావలయు ఎఱుపుగాదనియు తలంచిరిగావలయు, అందుచేతనే కాఁబోలు ఈ నాటకములోనె చతుర్థాంకము ౭-వ శ్లోకమున 'పుష్పితాశోకశాఖి'యను మూలమునకు తమపద్యములో అపుష్పితాశోకయని భేదమునునట్లుగా 'హర్షదాపుష్పితాశోకనగంబు' అని రచించికొన్నారు. అశోకపుష్పము రక్తమనుటకు ఆపద్యంపుమూలమే ప్రమాణము; తదీయవిమర్శంగనుఁడు. మఱియు నిట వికసచ్ఛబ్దరక్షణార్థము—'అశోకకిసలయము పొటమరించుతఱి చుట్టగానుండును. పిమ్మట విస్తరిల్లును' అని దుర్వ్యాఖ్యచేయుపక్షమందు నీచోపమాదోషము సంప్రాప్తించును; చే యెక్కడ గుఱిగింజయంత చిగురుచుట్ట యెక్కడ? చండభానుండు మిడుంగురుంబురువువోలె తేజరిల్లుచున్నాఁడన్నట్లుండును.

చ॥ తనరునశోకభూరుహలతాముకుళంబుల నంతరాంతరం
బుననిడి పొన్నక్రొన్ననలు భూపతి మాలికగా నొనర్చి చూ
పిన గురువంపుఁగెంపు లెడ వెట్టినమౌక్తికహారలీల నె
క్కొనఁ జనుదోయిపై నునిచెఁ గోమలిలేనగ వంకురింపఁగాన్. విక్రమ.

ఇందు గురువంపు అనుశబ్దముంగనుఁడు, అశోకపుష్పము పెద్దదియని తెలియును. ఇందువలన నిట పుష్పమే అశోకశబ్దార్థముగాని పల్లవముగాదనియు విశదము. పల్లవమే వలయునేని జయదేవునిది విలసత్తుగాని వికసత్తుగాదని వాదింపుఁడు. "చిలుకలు రంజిల్లెన్, చివుళ్లు విలసిల్లెన్," అని యుండలేదా? 11. మఱియు వీరు శోణవిశేషణమును త్యజించుట శ్లోకధ్వనితమును ఎఱుంగమికి లింగముగానున్నది. ఎట్లన—మూలములో మూఁడుబహువ్రీహులచేను వరుసగా శుక్లనీలశోణవర్ణములు చెప్పఁబడినవి. తదుపన్యాసముచేత సీత ప్రకృత్యవతారమని సూచన చేయఁబడినది. చతుర్థపాదముచే భోగప్రదత్వము సూచితమైనది. ప్రకృతి లోహితశుక్లకృష్ణ యనియు భోగదాత్రి యనియు ప్రమాణము.

అజా మేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీః ప్రజా స్సృజమానాం విచిత్రాః
అజో నిత్యో జుషమాణోఽనుశేతే జహా త్యేనాం భుక్తభోగా మజోఽన్యః.

సీత ప్రకృతియనుటకును రాముఁడు ఈశ్వరుఁడనుటకును ప్రమాణము "ఆ యీశ్వరుండ నే నా। మాయయ సీతాపధూటి" ఇత్యాదికము నెఱుంగవలయును. శోణ

శబ్దమును త్యజించుటచేత ఆ విశేషార్థముయొక్క స్ఫోరకము పోయినది. మఱియు, పద్యచతుర్థపాదములో విలాసములు వర్ణింపఁబడినవి. విలాసాదికములు స్త్రీలశృంగారచేష్టలు. ఇవి అమరునిచేఁ జెప్పఁబడినవి.

" స్త్రీణాం విలాసబిబ్బోకవిభ్రమా లలితం తథా
హేలాలీలే త్యమీ హావాః క్రియాః శృఙ్గారభావజాః."

" స్త్రీలయొక్క శృంగారభావమైన రతివలనఁబుట్టిన విలాసాదిక్రియలు హావములనఁబడును...ప్రియుని యొక్క దర్శనముచేత నయిన కటాక్ష భ్రూవికారాదులు విలాసము,...లలితము సుకుమారాంగవిన్యాసరూపమై యొప్పునది;" అని గురుబా. ఈపద్యమూలములో జయదేవుఁడు లలితములను జెప్పఁగా పంతులవారు వానికి బదులు విలాసములను జెప్పినారు. ఈమార్పునకుం గారణమేమి? విలాసము ప్రియదర్శనజనితము గదా? ఇట సీతకు ప్రియదర్శన మెక్కడిది? ఇప్పటికి సీత యింక రామునిం జూడనైనఁ జూడలేదు. రాముఁడు పక్తగదా? తాను ఆమెకు ప్రియుఁడనియు తనదర్శనముచే నామెకు భ్రూవికారాదివిలాసములు గలిగినవనియు నతని భావము కాఁదగునా? ఇది కేవల మసంబద్ధము. కావున నిట విలాసములను జెప్పుట సరిగాదు. మూలకారుఁడు అంగసౌందర్యమును మూఁడుబహువ్రీహుల వర్ణించి తదీయ సుకుమారవిన్యాసరూపమయిన లలితములను తత్పోషితములనుగా వర్ణించినాఁడు. సుకుమారాంగవిన్యాసమునకు ప్రియదర్శనము కారణముగా లక్షణములోఁ జెప్పఁబడలేదు. కావున నది యిట ప్రాసంగియున్నది. ఆసుకుమారవిన్యాసమునకుం గారణముగా "మదలలితాని" అని మూలకవి మదమును చెప్పినాఁడు. 12. పంతులవారికి శరణమైన "మదలలితాని మే విలసితాని హరన్తిమనః" అను నగరలిపిపాఠమునకును, విలసించిన మదప్రయుక్తలలితమనియే యర్థము సేయఁదగును. ఉపపత్తి పూర్వోక్తమే విలాసలలితములకుం గలభేదము తెలియమిచే తెలుంగుకవిగారు ఏచేయైన నేమని పుట్టిచేయి చూపినారు. మార్పున కిప్పుడు కారణము తెలిసినదా? ఈపద్యమెందులకేని పనికివచ్చునా!!!

[5] క॥ ఈముగ్ధాకృతిచేతన్ । శ్రీమహితునిచేఁ గుమారవృషభునిచేనా
649 రామంబియ్యదిసలతము । సోమాస్తిఁగపర్దమువలె సొబగొందుఁగడున్.

సీతాసఖి ఆరామములో రామునిఁగూర్చి చేసినవర్ణన యిది.

మూ.—అనేనముగ్ధాకృతినా సనాథం । నితాన్తకాన్తేన కుమారకేణ
లతావనం కామ మిదం చకాస్తి । జటావనం శీతరుచేవ శమ్భోః.

సుందరాకారుఁడును అత్యంతకాంతుఁడును అగునట్టి యిక్కుమారునిచేత ఈలతావనము, సుందరాకారుఁడును అత్యంతకాంతుఁడును అగు జాబిల్లిచేత శివుని జటావనమువలె ప్రకాశించుచున్నది—అనియర్థము.

మూలములో 1,2 విశేషణములు కుమారశేఖరులకు సామాన్యములై యున్నవి. ఇందు సోమాప్తియని శేఖరోచి సమాసములో పడినందున అతనికి స్ఫురింపకున్నవి. **3, 4.** మఱియు ఉపమానోపమేయవాచకములైన లతావన జటావన శబ్దములను రెంటిని వనశబ్దాంతములనుగాఁ జేయుటచేతను రెంటను ప్రథమావయవములుగా లతాజటా యని రెండేసియక్షరముల యాకారాంత స్త్రీలింగశబ్దములను పెట్టుటచేతను, ఒకానొకసొంపు గలుగుచున్నది. మఱియు నారామ కపర్దసామ్యము లతావన జటావన శబ్దస్వరూపవిశేషముచేతనే సూచితమై యొకానొకశోభను పొందుచున్నది. అది ఆరామ కపర్దశబ్దములచేఁ గలుగదు. ఆరామమనక లతావనమనుటచేతను కపర్ద మనక జటావనమనుటచేతను లతాజటలకు సామ్యము స్ఫురించుచున్నది. **5.** జటావనమనుటచే జటలమొత్తము గొప్పయరణ్యమంతదియని ధ్వనించుచున్నది. ఇది యెల్లపద్యమును త్రవ్వినను కానరాదుగదా?

౨౮ - వ పుట.

కనుంగొనఁగ—అంతర్గడువు.

క॥ కనవేకురంగనయనన । యనములఁగమలస్మయాపహరములనుగనుం
650 గొననగుఁగళిందనందిని । ఘనతుంగతరంగశోభ ఖతలంబెల్లన్.

మూ.—ఉత్తరఙ్గయకురఙ్గలోచనే । లోచనే కమలగర్వమోచనే
అస్తు సున్దరి కళిన్దనన్దినీ । వీచిడమ్బరగభీర మమ్బరమ్.

కనవే—[కర్మ లేదు. ఈ పద్యము 'అపనియాలునేలుతన్' అనునెడ ఏలు ధాతువునకుఁ గర్మ లేమి నాక్షేపించినవాని మొగంబున వేసికొట్టుటకు పనికివచ్చును.] **1.** కనుంగొననగు—కనుంగొనునది యేది? కళిందనందినియా కర్మ? అన్వయ మాతీరున భ్రమపెట్టుచున్నది. మఱియొకతీరున, ఆకాశమంతట యమునాతరంగము లగపడుచున్నవి చూడుమని యీపద్యమునకుం దాత్పర్యముగా భ్రమ గలుగును. కనుంగొననగున్—ఈ లొట్టున కర్థమేమి? ప్రార్థనార్థమా? ఆయర్థము దీనగ్రహించుటకు గమకములేదు. కనుంగొననగున్ = అగపడుచున్నది, లేక అగపడఁగలదు, లేక అగపడుంగాక, చూడఁదగును ,ఇన్నియర్థములలో ఇదే యని నిశ్చయమెట్లు? తాత్పర్య బాధ యెఱింగి పిమ్మటగదా నిశ్చయము చేసికోవలయును. ఆమె చూచెనేని తన్నేత్ర కాంతివ్యాప్తి ఆకాశమందు, యమునావీచిడంబరమువలె నుండునుగాన, అదియే

ఆకాశముననున్నది చూడుమని చమత్కారమా? కనుంగొనన్—(నీవు) చూడఁగా, ఖతలమెల్ల కళింప...శోభ అగున్ అని యన్వయమా? అవక్షుఁడను, అగున్— కాఁగలదు, అగుంగాక ఇత్యాద్యములలో నిటనేది? నానయనములం జూడుమని పూర్వార్థమందు అర్థమా? కనుంగొనన్ అనుమాటలేకున్న ఉత్కష్టముండదు. పాద పూరణప్రభావము తెలిసినదా? మూలములో కనవే అనుటకు ఉత్తరజ్ఞయ అని సకర్మకధాతువుగాను, లోచనములు దానికి కర్మగాను ఉన్నవని నిస్సందేహము. దాన, నీ పృష్టులను పైకి ప్రసరింపఁజేయుము, అని యర్థము సులువుగా వచ్చుచున్నది. మూలములో అస్తు అని ప్రార్థనగానున్నది. పైగా అనుఘాతువుగానున్నది. కాన ఈపై సందేశములు మూలమందు లేవు. పద్య మిట్లున్న ససందిగ్ధముగా నుండునని తలంచెద.

క॥ కనవే కురంగనయనన । యనములతో నీరజాస్త్రయాపహములతో
విను వీథి యవుత యమునా । ఘనతుంగతరంగసంఘగంభీరము గాన్.

651 సీత.— చెలీ, నీయెడనేలకనలుదు? వేఱొందో డెంపముంచుటచే నట్లు తలఁపఁబడితివి.— 1. ఇట వేఱొందో డెంపముంచిన వారెవరు? సీతయా సఖియా? అసందిగ్ధముగా వ్రాయవలదా. సీత యనియే మూలము. ‘వేఱొందో డెంపముంచితిని, అందుచేత నట్లు తలంచితిని.’—అనునది.

[1] సఖి—నమ్మికకిమ్మయిన నావంటిదానియందును, మనస్సుదాఁచుటచేఁ
652 జాలును.— 1. ‘మనస్సు దాఁపకుము’ అనిన తెలుఁగగును.

[అని సీతసలిలంబుగ రాము నాలోకించుచున్నది.]

రాముఁడు—[నిర్వర్ణించి]

మ॥ అగుసర్వస్వముయావనంబునకుగీమాసర్వభోగాళికిన్
[33] దృగుపాత్తంబగుభాగ్యమున్మదజయశ్రీకన్న సౌభాగ్యమా
685 జగదేకంబగుసారమాజనికిమెచ్చంగన్ఫలంబంగజా
ధ్వగశృంగారరహస్యమీరమణియాబాగించుకేఁగాంచితిన్.

ఈశ్లోకము మూలముతో సంబంధపడలేదు. 1. మూలమున సీతచూపు వర్ణింపఁబడినది, పద్యములో సీతయే వర్ణితయైనది.

మూ.— సర్వస్వం నవయావనస్య భవనం భోగస్య భాగ్యం దృశోః
సౌభాగ్యం మదవిభ్రమస్య జగత స్సారం ఫలం జన్మనః
ఆకూతం కుసుమాయుధస్య హృదయం రాగస్య తత్త్వం రతేః
శృఙ్గారస్య రహస్య ముత్పలదృశ స్తత్కాంచి దాలోకితమ్.

ఈయుత్పలాక్షి యొక్క అరవంతచూపు నూతనయౌవనముయొక్క సర్వధనము, భోగముయొక్క యిల్లు, (నా) నేత్రములయొక్క భాగ్యము, మదయుక్తవిభ్రమముయొక్క సౌభాగ్యము, జగత్తు యొక్కసారాంశము, (నా) జన్మకు ఫలము, కుసుమాయుధునియొక్క యభిప్రాయము, రాగముయొక్క రహస్యము, రీతియొక్క తత్త్వము, శృంగారముయొక్క రహస్యము.—అని శ్లోకాక్షరార్థము.

తత్కించిదాలోకితమ్—. అరవంతచూపు అనియర్థము. ఆలోకితమ్మను పదమునకు చూడఁబడినది అని యర్థమను పక్షమున 'మయా' యని కర్త లేమి కొంత లోపముగానున్నది. పైగా కించిత్ అనఁగా కొంచెము అని చూడఁబడుటకు విశేషణము గావలయు. ఇతఁడు కొంచమే చూడనేల? [నిర్వర్ణించి] అనియున్నది, సంహృత దృష్టులతోఁ జూచి యని యుండలేదు; పూర్తిగానే చూచెను. కావున నీయర్థము సరిగాదు. పైగా మూలమందు తత్ అని యున్నదిగాని బాగు అనియుండలేదు. కావున ఈజఘన్యమతముం బట్టియు తత్ అనఁగా సీతచూడ్కియే యర్థముగాఁదగును. ఇంతవఱకు ఆమెయొక్క బాగును అతఁడు వర్ణించియే యున్నాఁడు, ఇప్పుడు సలీలావలోకనమును వర్ణించినాఁడు, అందులకు [సలీలంబుగ నాలోకించుచున్నది] అను కవివాక్యమే గమకము. ఆలోకించినది, ఆలోకముం గాంచినాఁడు, ఆలోకనమును వర్ణించినాఁడు, ఆలోకన మెంతమదనోద్దీపకమో! రసజ్ఞులెఱుఁగుదురు.

జయదేవకవి యీశ్లోకమును శాకుంతలములోని షట్పదాభిభూత శకుంతలానేత్రవిభ్రమవర్ణనకు బదులుగా రచించికొన్నాఁడు.—మఱియు రాముఁడు కాంచితినని చెప్పుచున్నాఁడు, ఆమాట యిపుడుచెప్పనేల? బాగును గంటనేపునుండి కాంచుచు వర్ణించుచు ఉండలేదా? ఇప్పుడు కాంచుట ఆమెయొక్క చూపునేగదా? 2. ఉత్పలదృశః అను విశేషణము చూపువర్ణనలో సాభిప్రాయమై శోభిల్లుచున్నది. ఏయేవ్యాపారమందు ఏయే యవయవములశోభ బుద్ధీంద్రియ గోచరమగునో తత్తద్వ్యాపారవర్ణనమందు తత్తదవయవ వర్ణనాపూర్వకముగా సంబోధించుటయు నిర్దేశించుటయు మహాకవుల మార్గము.—

కిసలయమృదో ర్విలాసిని కఠినే నిహితస్య పాదపస్కన్ధే
చరణస్య న తే బాధా సంప్రతి వామోరు వామస్య.

ఇట నశోకదోహదదానవ్యాపారమందు మాళవికయూరులావణ్యము అగ్నిమిత్రునికి వాయుదేవుని సాహాయ్యంబుచేతనో ఒండు విధముననో బుద్ధిగోచరమైనదని హృదయము.

కింశీతలైః క్లమవినోదిభి రార్ద్రవాతా
సంచారయామి నళినీదళతాలవృన్తైః
అఙ్కే నిధాయ కరభోరు యథాసుఖం తే
సంవాహయామి చరణావుత పద్మతామ్రౌ.

ముహు రఙ్గుళిసంవృతాధరోష్ఠం ప్రతిషేధాక్షర విక్లబాభిరామమ్
ముఖ మంసవివర్తి పక్ష్మలాక్ష్యాః కథమప్యున్నమితం నచుమ్బితం తు.

ఇందు కరభోరు పక్ష్మలాక్షీ శబ్దముల హృదయము నరయుఁడు. ఇక్లే పద్యమందు జయదేవకవి చూపును వర్ణించినాఁడుగావున, తత్పుష్ట్యర్థమై ఉత్పలదృశః అని నిర్దేశించినాఁడు. దానిం గానక పంతులవారు ఆశబ్దమునే రూపుమాపి రమణి యని తెనిఁగించినారు. 3. మఱియు ఉత్పలదృశః అనుషష్ఠిని సర్వనామాదులకు ప్రథమాంతములకు పదింటికి సమానాధికరణతా బోధకముగా ప్రథమగామార్చినారు. ఉత్పలదృశః=ఉత్పలనేత్రయైన సీతయొక్క. వీరుగ్రహించిన విధముననేనియు, ఉత్పలదృశః తత్=సీతయొక్క అది, అనఁగా, రమణియొక్కదానిని, అనవలయును. అట్లు నుంజేయలేదు. ఇట్లు తచ్ఛబ్దమును అన్వయించుకొనుటలోఁ గలుగు నొకానొక యశ్లీలార్థమును వ్రాయవెఱచుచున్నాను. ఉక్తహేతువులచే సీతయొక్క అరవంత చూపును గంటి ననియే యర్థమనియు, పంతులవారు వ్రాసినది యర్థముగాదనియు, విశదమని యెంచి విరమించుచున్నాను. మూలములో పది యుల్లేఖములం జూపు వర్ణింపఁబడినది. 4, 5, 6. పద్యములో మూఁడు త్యజింపఁబడినవి. పాదపూరణములచే నర్థము నిష్పన్నతమై యనర్థములు వెల్లువ్వెల్లుచున్నవి. 7. అంగజాధ్వగశృంగార రహస్యము— ఇందు అనంగుని అధ్వగుఁడనుటచే లభించిన స్వారస్యమేమి? మఱియు నీవిశేషణము ప్రకృతవిరోధి.— అధ్వగునికి శృంగార మేమి? ప్రియావిరహముచే వగచుచుండు వానికి? విప్రలంభశృంగారమా? అదియేనా యిపుడు రామునికి ప్రియమైనది? అంగజ + అధ్వ + గ = మదనుని మార్గము బొందిన, యని శృంగారమునకు విశేషణ మనుపక్షమున 8. మూలమునలేని యీవిశేషణముంబెట్టి యింతశ్రమ పెట్టనేల? అధ్వగుఁడనఁగా తెరువరి యని యోగరూఢార్థమును త్యజించి యీ కేవల యోగార్థమును గ్రహించుక్లేశమిడుటకా యీనీరసవిశేషణము? పాదపూరణప్రభావముం గనుఁడు! 9. ఆబాగు ఈయధ్వగుఁడును ఈయిరువురును యతిప్రాసములకై వచ్చినద్రోహులు. మదవిభ్రమము మూలములో చెప్పఁబడినది. ఇందుదాని తెనుఁగు 10. మదజయశ్రీ— ఈపదమునకు మదించినజయశ్రీ యనునర్థము ప్రథమోపస్థితముగుచున్నది. మదజయముయొక్క శ్రీ యని స్ఫురించుటకు ప్రథమోపస్థితార్థానుపపన్నతాజ్ఞానాపేక్షచే విలంబము గలుగుచున్నది. మత్ + అజియ అనియు భేదము కలుగు

మన్నది. "ఎప్పుడును, కాఁడరమి" అన్నందులకు సరిగా రాముఁడు తా నీమె కోడి పోవునట్లు కలఁచెనని పంతులవారి యాశయమా? 11. మెచ్చంగన్—దీనికి ఏక్రియతో నన్వయము? 12. శ్రీకన్న సౌభాగ్యము—శ్రీపొందిన యనియర్థమా? శ్రీకంటె ఎక్కుడని యర్థమా? 13. సర్వభోగాళికిన్—సర్వశబ్ద ముండఁగా ఇంక ఆళిశబ్దమేల? 14, 15. మూలశ్లోకము పంతులవారికి ఇంచుకేనియు నర్థముగామికి అగున్, పోన్ అను నీరెండు క్రియాపదములు నిదర్శనములు.

పద్యపరపద్యములందలి పాదపూరణ పేతాళములు.— 16. అగు — ప్రా. 17. పో—య. 18. సర్వ—పా. 19. ఆళి—పా. 20. ఉపాత్తంబగు—ప్రా. [మూలవిరుద్ధము]. 21. పియ—పా. 22. శ్రీ—య. 23. కన్న—పా. 24. పో—పా. 25. ఏకంబగు—పా. 26. పో—పా. 27. మెచ్చంగన్—య. 28. అంగజ—పా. 29. అర్ధ్వగ—ప్రా. 30. పో—పా.

వీనికై వేయఁబడిన బలులు.—31. నవ [యౌవనస్య], 32. [మద] విభ్రమస్య, ఆకూతం కుసుమాయుధస్య, హృదయం రాగస్య, తత్త్వం రతేః, 33. ఉత్పలదృశః.

౭౯ - వ పుట.

పొల్లుపద్యము.

తే॥ బాలయమృతపయోధికల్లోలలోల
[9] లోకనములమునింగించునీకడననుఁ
694 గాచెయిదిసుముహూర్తంబుగాకయున్న
బ్రహ్మనిర్మాణములవెట్లుబాగుమీరు.

మూ.—అమృతమయపయోధిక్షీబకల్లోలలోలైః
స్నపయతి తరలాక్షీ యత్రమాం నేత్రపాతైః
అభిభవతి సదాయం సన్ముహూర్తః కుతో వా
మధురవిధురమిశ్రాః సృష్టయో హా విధాతుః.

[స్నపయతి = స్నానమాడించుచున్నది, యత్ర = ఏముహూర్తమందు, సదా = ఎల్లప్పుడు.] శ్లోకార్థము—ఈతరలాక్షి అమృతసాగరముయొక్క బలిసినతరంగములవలె చంచలమయిన తనచూడ్కి—పాతములచేత నన్ను స్నానమాడించిన యీముహూర్తము నాజన్మములో సదా సుముహూర్తము [ఇంతకన్న సుముహూర్తము నాజన్మములో నింతకుమున్ను లేదు, ఇఁక నుండదు; అనఁగా ఈసుముహూర్తము నాకట్టిశాశ్వతసౌఖ్యమును గలుగఁజేసినది, అనిభావము]. అయ్యో! అట్లని యెట్లుసంతసింతును! బ్రహ్మసృష్టులు సుఖదుఃఖమిశ్రములుగదా? [ఈమె యిపుడే ననుఁబాసి

యేగినంతనే నాకు దుఃఖమేగదా?] పద్యమునుండి యీయర్థమును త్రవ్వియెత్తుడు. పంతులవారు స్వారస్యవినాశనధ్వజప్రతిష్ఠాపనాచార్యులుగా 1. తరలాక్షిని ఎత్తివేసి 2. బాలను పెట్టినారు. ఇదియు చూపువర్ణనము. కాన అక్షితారళ్యవర్ణనపరమైనశబ్దముచే మహాకవి నిర్దేశించినాఁడు. ఇట్లు తెనిఁగింతురని యెఱింగానేని కవనమే చేసియుండఁడు. తరళాక్షీస్వారస్యము ౧౦౨-వ పుటం గనుఁడు, తెలియును 3. వీరికి యత్రశబ్దార్థము తెలియక, ఏకడ నని యర్థముచేసికొని ఈకడ నని తెనిఁగించినారు; ఇట ఏముహూర్తమందో అని దానియర్థము. 4. సదాశబ్దము లేక పద్యము పనికిరాదు. 5. మధురవిధురమిశ్రాః= బాగుమీఱు ... దీనిపేరే గోకంబర్డుతెలుఁగు. పెద్దలు శాంతాకారపురాణ మందురు. విధాతుః సృష్టయః=బ్రహ్మనిర్మాణములు, కుతోవా=ఎట్లు, విధురమధురమిశ్రాః [విధురయనుటకు మధుర అంధముద్రణము] = బాగుమీఱు. మహాకవి తరలాక్షీ శబ్దమువలెనే 6. విధాతృ[చేయువాఁడు]శబ్దమునుగూడ సాభిప్రాయముగా ప్రయోగించినాఁడు 7. మునింగించు—మునిఁగించుట యపాయకరమని స్నానమాడించినది, మునుపలేదు. 8. స్నపయతికి అనుగుణముగా నేత్రపాతైకపదసారస్య మెఱుంగుఁడు. 9. హాశబ్దము భావివిరహాసహిష్ణుతాద్యోతకము, కాననే యిట దానిని పంతులవారు మానినారు.

చేటి—రాచకూఁతురా, రాణిగారిచేఁ బంపఁబడినదానను. ఎందువల్లననఁగా

[3] బిడ్డయగుసీతను దోడ్కొనివచ్చి యచెర్చువుగలిగించు మంచినగలచే సిం
697 గారింపవలెనని; అందువలన నాసీత మొగముదామరం గనుంగొని కన్నులు

చల్లగాఁగల వారముగాఁగలమని.—

ఇది తెలుఁగుముద్రణమునకు ఇంచుమించుగా నున్నది. 1. పంపఁబడినదానను.—మూ. ఆజ్ఞప్తాస్మి, ఆజ్ఞాపింపఁబడితిని అనవలయును. 2. ఎందువల్లననఁగా.—మూ. యత్కిల, ఏమని యనఁగా, అనవలయును. ఈవాక్యము మనతెనుంగుననిట్లుండును.—భర్తృదారికా అమ్మగార్లునన్నాజ్ఞాపించిరి, ఏమని యనఁగా, ‘అమ్మాయిని సీతను తోడ్కొనివచ్చి వింతతొడవులతో సింగారింపుము, మాకన్నులు చల్లగా ఆసింగారముతోడి యామోముదామరం గాంచెదము’. అని.—పంతులవారి వాక్యము ఎంతశిరోవేష్టన ప్రాణాయామముగానున్నదో యరయుఁడు. 3. ‘రాచకూఁతురా’ అనియే పిలిచియున్నచో ఆచేటికి తత్క్షణమే మాఁడ్య కశాఘాత నిర్వాసన మంగళము లైయే యుండును.

[4] ఆ॥ చెలియనీదుమొగము చెలఁగుఁజందురుఁడుగఁ। బండువెన్నెలనిడుఁబండ్లడాలు
701 నల్లగలువచండనాతెసీయదిజడ। పాలపోఁతమాడ్కిఁబరఁగుఁజూడ్కి.

ఇందు ఉత్తరార్ధము తెలుఁగులిపిముద్రణము ననుసరించియున్నది. ఆ ముద్ర ణములో 'కువలయదళశ్రేణికద్రాక్షాసేన' భవదచకమ్మృష్టామద్ధారేవవృష్టిః' అని యున్నది. అందు వేరె యెంతకష్టించియున్నదని యున్నది. ఆమాటను పండితులవారు చక్కఁగా పలికినారు. ఇదియేమి యనుకొన్నారా? నాగరలిపి చదువఁదెలియనందున మనోహరమైన రత్నాకరము సెలుంగులేదైరి, నాగరపాఠము:—

అయి దళముఖలేఖా చన్ద్రబిమ్బేన సన్ధ్యా దరదరకరలక్ష్మీ రమ్యజ్యోత్స్నాప్రసృతిః
కువలయదళశ్రేణికన్దరాయా ఘనాన్తే సకలబహులపుష్టా మద్ధారా రేవ వృష్టిః.

ఇందు ఉత్తరార్ధమున కర్థము.—కలువరేకులనెడుదోనెలలోనుండ ప్రవహించుచున్న తెల్లనిగొప్పపాలప్రవాహము నీవృష్టి.—నాగరలిపిచదువఁ దెలియనిఫలము గంటి రా! 2. మఱియు వీరిచట బడనుచెప్పిరిగదా, ఉ–వృటలో పద్యంబున గొప్పకొప్పను చెప్పుటయెట్లు సరిపడును! 3. పండ్లు—ః చెలికండ్లునాల్లెముగ్గలనరాదు...క్రమత వీనికి వీనులు కన్నుదోయి చెక్కులును బలుకరునయు...అనుచుమునువ్వాడిరవియచే కొనఁగవలయు." అని యప్పకవి. 4. 'నీయది' యనికొంతనేవు నిలువుపలచేసిన చో వి వర్ణస్వారస్యము తెలియును.

వనికిరానిపద్యము.

[3] తే॥ అగపడకయునాకనులకునగపడియెడి నెంతయునువింతయింతిమేల్బంతియిద్ది
704 పగలురాలేయిపోయినఁబలుపమిఁగను చవ్చకోరకములకునుచంద్రికవలె.

ఇది కేవలము 1. మూలవిరుద్ధము, కాలవిరుద్ధము, విరసము. 2. పగలు చకోరములకుఁ జంద్రిక యగపడునఁట' 'చంద్రిక చకోరయుగళమునకు పగలు అగపడక మఱల రాత్రిరాఁగానే అగపడుచందమున ఈచెల్వ నానేత్రములకు మఱల అగపడునా?' అని మూలము, ప్రశ్నరూపముగా ఆశంసాసూచకము.

అప్యావిరస్తి భూయోపి మమ లోచనయో రియం
దివసే త్వస్తితా నక్తం చన్ద్రికేవ చకోరయోః.

3. సత్—య. సచ్చకోరకములఁట! దుశ్చకోరకములకు చంద్రిక యగపడ దా? వీనికిమాత్రము పగలగపడమనాఁబోలు. ఇట్టిపాదపూరణములతో 'చీపరపాప రపుల్లలఁజేపలబుట్టిల్లినట్లు' అల్లుటకన్న కవనమును మానివేయుట శ్రేయము.

[2] లక్ష్మణుఁడు.—ఆర్యా ఇదియగపడుచున్నది.
706 రాముఁడు.—అదియెట్లుతిరిగివచ్చెను?

ఇందు ఇది యనుపదమును సీతాపరముగా రాముఁడు గ్రహించినట్లు ఉత్తర వాక్యములవలనం దెలియుచున్నది. లక్ష్మణునిచేత సీతను 1. ఇది యనిపించుట, 2. రాముని చేత అది యనిపించుటయు, రసాభాసముగానున్నది. వృద్ధపత్యుచితమని తెలిపియున్నాఁడ.

శా॥ లీలానిష్ఠితచిత్రసంభవపదన్యస్తేక్షుదండునై చూడఁగా
[7] 713 బాలుండైన సుధాకరుండఖిలునికిం బెంపుంగాంతి నెంతేనియున్
జాలన్ రాగము చేత మించుచును బంచత్తారకావాప్తియై
గ్రాలున్ సంధ్య స్వయంవరాంగనవలెన్ గావించు నామోదమున్.

1. ఒప్పన్—య. 2. అవాప్తి—పా. 3,4. కావించు నామోదమున్—య.

5. ఎంతేనియున్—దీనిని మూలమందుంబోలె అసమాపకముగాఁ బ్రయోగించిననే మేలు; 6. అట్లే పాదపూరణమైన కావించునుకూడ. అట్లు కాదని వాదమాడ నిచ్చయున్నచో 'మించుచము పంచత్తారకావాప్తియా' ననియుం జెప్పకొని రసాభాసమున కానందింపుఁడు. ఇవన్నియు నొక్కతీరు విశేషణములే, ఇందు కొన్ని చేసి కొన్న పుణ్య మేమి? 'కాంతినిండించుచున్,' 'కావించుచున్ మోదమున్,' అని మార్చిన మేలు. అలరుం గ్రపుడబ్బివలె గ్రాలున్సంధ్యయు సమాసమా?

మూ.—ముగ్ధస్య కేళివిజితస్మరచాపయష్టే
రాతన్వతీ రుచి మతీవ సుధాకరస్య
రాగోద్ధురా స్ఫుట ముదఞ్చితతారకశ్రీ
స్సంధ్యావిరస్తి నను కాపి పతింవరేవ.

7. బాలుండైన—మూ. ముగ్ధస్య - సుందరార్థము తెలుఁగులో రాలేదు.

౩౦ - వ పుట.

మ॥ పొనరంజేసి కడుం బ్రబుద్ధకమలంబుల్గాఁ ద్రిలోకంబులన్
[13] దనరం జొచ్చెఁ బయోధిగర్భము నుమార్తండుండితండిప్పుడ
726 వ్వననిధ్యాశ్రయనాభిపంకజము నొప్పన్ విప్పఁ జేయంగఁదా
ఘనకౌతూహలుఁడౌట నోయన హరిఖ్యాతుండు పద్మాప్తుఁడున్.

మూ.—కృత్వా ప్రబుద్ధకమలా మఖిలాం త్రిలోకీ
మమ్భోనిధే ర్విశతి గర్భ మసౌ విదానీమ్
అన్తఃప్రసుప్తహరినాభిసరోజబోధ
కౌతూహలీవ భగవా నరవిన్దబన్ధుః.

ప్రాసంపుఁదిద్దు—1. పొనరఁగ, 2. తనరఁగ, 3. ఘన. [పనినిధి యొక్కట యర్థలక్షణము.] 4. మార్తాండుఁడు—యు. 5. ఒప్పఁగ—యు. [దీనిపూర్వపద్యమును 'శైలానిర్జిత' అనుదానినిగనుఁడు. అంతటఁబడినయదిచిత్తు 'ఒప్పఁగ' పంతులవారికి ఇంక మఱపునకు రాలేదు.] 6. హరిఖ్యాతుండు—యు. 7. (డు)ఁగ—పా.

8. త్రిలోకంబులఁగ—మూ. త్రైలోకీప - స్త్రీలింగస్వారస్యము త్రిలోకీరమణి యనియు, కమలములు పన్నెత్రము లనియు; ఆమాత్రుచే నాస్వారస్యము పోయినది. 9. హరినాభిపంకజము వికసితముగానే యుండదా యనుప్రశ్నకు ఉత్తరము మూలములో ప్రసుప్తవిశేషణముచే ప్రత్తము. సుప్తియందు అవయవసంకోచము స్వాభావికముగదా. ఆవిశేషణముం ద్యజించుట చక్కఁగాలేదు. 10. ఒప్పనొప్పఁ జేయంగ—యతిపూరణార్థంపములో మునుంగుటచేత, ఒప్పఁగ అను పదము క్రియార్థక రూపము యనుదియము పరాకవ్యోఁ గావలయు. కాని చో చేయంగఁ అని ప్రయోగించుకొన నేల? పవనిధ్యాశ్రయుఁడు విప్పనా? అనుప్రాసానందము బోఁగొట్టుకొని విష్ణు నని దిద్దికొనిన సరిగా నుండును. 11. ప్రబోధించుట, మేల్కొలుపుట యన్న స్వారస్యము విప్ప నన్నంగలుగునా? 12; 13. హరిఖ్యాతుండు పద్మాక్షుఁడుఁగ—వినిచే సమాప్త పునరాత్తతా దోషము కలుగుచున్నది. ఇందు-ఁడు ఏవి క్రమంకనంమలకు వేయు పిరంగిగుండు,-ఁడు తత్ప్రతి శబ్దము,-ఁగ చాని కొసరుశబ్దము. ఇంతకన్న, "తనరం జొచ్చుఁ బయోధిగర్భమును బద్మప్రేయసుం డిప్పుడు," అని ద్వితీయపాదముం బఠించి చతుర్థపాదమును "ఘనకౌతూహలుఁడౌటనో యన" అని నిలిపివేసి పాదశేషమునకు బొట్టుపెట్టుట మేలు. 'భగవాను' నకు హరిఖ్యాతుండని తెలుఁగు రావలదా యనిన, సముద్రములో పడిపోయినవానికై యింత యాసక్తియేల? దేవతలయందలి యాసక్తి కాక్షేపింపరాదు. కాననే పద్మాక్షశబ్దమున కుపరిగా మార్తండుఁ డంటి మని సంతసమేని, పద్యమును "అ! వ్వన నిధ్యాశ్రయనాభిపంకజము విప్పం గౌతుకంబొప్పఁగా!దినరా జరుగుఁడు సూర్యుఁడుఁగ మ్మ్యమణి వ్యాధిస్థుండు పద్మాప్తుఁడుఁగ." అని మాత్రము.

శా॥ చాలంజిక్కఁవదోయికీయదిమనశ్శల్యంబుజ్యోత్స్నాప్రియా
[15] పాళీశ్రోటకవాటయుగ్మమునుదెర్వంగుంచెకోల్గాంచఁగఁ
741 శాలిన్విస్పష్టమనోజభూజముబడెంజూపట్టుక్రొమ్మొల్కఁకా
వ్యాలీఘస్మయసామజాంకుశమునువ్యచ్ఛంద్రమోరేఖయా.

మూ.— ఏతత్కోకకుటుమ్బినీజనమనశ్శల్యం చకోరాఙ్గనా
చఞ్చూకోటికవాటయో ర్ఘటితయో రుద్ఘాటికా కుఞ్చికా
దగ్ధస్యాభినవాఙ్కురః స్మరతరో రార్ద్రాగసాం ప్రేయసీ
మానోద్దామగజాఙ్కుశో విజయతే ముగ్ధం సుధాంశోర్వపుః.

1. చాలక, 2. పాళీ, 3. శూలి, 4. అలీక.—నాలుగు ప్రా. 5. కాంచనక—పా. 6, 7. ఒడింజూపట్టు—య.

8. జక్కవదోయి—మూలములో కోకకుటుంబిని చెప్పఁబడినది. 9. కామ్యాలీకస్మయ సామజాంకుశము—దీని కర్థమేమి? (౧) కాముక పురుషులనెడి యాలీకస్మయ సామజములకు అంకుశము, (౨) కాముక పురుషులయొక్క ఆలీక స్మయమనెడు సామజమునకు అంకుశము, (౩) కామియు ఆలీకస్మయమునైన సామజమునకు అంకుశము.—ఇందేది దీని కర్థము. తృతీయార్థము గ్రహించితిమేని జక్కవలకు, వెన్నెలపులుఁగులకు, ఏనుఁగులకును, చంద్రరేఖవలనంగలుగు నవస్థను వర్ణించుట యగును. ద్వితీయార్థముంగొన్నచో, జక్కవలకు వియోగము, వెన్నెలపులుఁగులకు భోజనము, కాముకులకు సంయోగముం గలిగించునది, యర్థమగును. ఆర్ద్రాగసాం ప్రేయసీమానోద్దామగజాంకుశో విజయతే ..... ప్రియులు గోత్రస్ఖలనాదులచే సాపరాధులై యుండఁగా ఆయపరాధము ఇంక తడిగానే యుండుటచేత [అప్పుడే చేసినదగుటచేత], ఇంక క్షమింపశక్యము గాకయునుండఁగా, కోపావిష్టలై యున్న కామినులు ఉద్దీపన విభావమైన యీచంద్ర దర్శనముచే మారుబారికి తాళఁజాలక కోపము మాని కామకేళికై ప్రియులకు వశవర్తినులైరని భావము. పైతెనుఁగుముక్కకు కాముకులగు పురుషులగర్వము ఈ చంద్రోదయమువలన నశించినది అని యర్థమగుచున్నది. పురుషులకోప మనుటచే స్త్రీలయందు గోత్రస్ఖలన పరపురుషాశ్రయణాది దోషము లుండిన వనియు, వానిని క్షమించి, 'నీవెట్లుతిరిగినను సరియే నన్నుంగూడ నంగీకరించినఁజాలు' నని పురుషులు ఆభ్రష్టలను ఉపసర్పింపందొడంగిరనియు వృద్ధవిటోచితార్థము లభించుచున్నది. కామినులును కాములును కాములు అని యేకశేషము చేయుదమన్న సమాధానము కాదు, పూర్వోక్తభ్రష్టా సముపసర్పణము పురుషులకు దుర్నివారముగాన. మంచిరసాభాసము! "స్త్రీణా మీర్ష్యాకృతః కోపో మాన ఇత్యభిధీయతే" అని శృంగారమానము స్త్రీలకే చెప్పుట సంప్రదాయము రసవంతమును గాని పురుషులకు విపరీతము. ప్రేయసామను ననాగరపాఠమును నైకొని, ఆర్ద్రాగసామ్ అను విశేషణమును తడి యేమిరా యని వదలివేసి, మానమునకో మానోద్దామమునకో [మానము—చిత్తస

మున్నతి, కొలత] స్మయ మని యర్థము కల్పించుకొని, పెంకాయ పిచ్చికొండ చేసినారు. **10.** కామ్యాలీఢ యనఁగా నేమి? కామి=కాముక పురుషులచేత, ఆ=అంతట, లీఢ=నాకఁబడిన, ఇదేమి యిది! అర్థాగ్రసామ్—అని నేరముచేసినవారు పురుషులని స్పష్టముగా నున్నందున, మానము స్త్రీలదే యగుట స్పష్టముగాదా? కావున 'ప్రేయసామ్' తప్పు; 'ప్రేయసీ' సరి. మఱియు పురుషులను మదనాతురులం జేయుట కష్టముగాదు. స్త్రీలను జేయుట కష్టము.

నకతేనాపి వర్ణానా మప్యేతే మదనాశయః
తత్రాన్యత్ర నివర్తన్తే నరా ధైర్యేణ యోషితః.

ఇంతియగాక రాముఁడు వక్త; అబలలని స్త్రీలయందు దయాతిరేకము గలవాఁడై యీచంద్రరేఖచేత చక్రవాక చకోర నర జాతులందు స్త్రీలకే యేమి కలుగునో దానినే వాక్రుచ్చినాఁడు. కోకకుటుమ్బినీ, చకోరాఙ్గనా, ప్రేయసీ. దగ్ధమదనతరునవాంకుర మనుట పినిలో చేరినదిగాదు, అది మూఁడవదానికి హేతుకథనము. ఈచంద్రరేఖ అత్యంతమదనోద్దీపక మని చెప్పుటయందు తాత్పర్యమేగాని, దీనివలన మదనునికిం గలుగునవస్థావిశేషమును వర్ణించుటగాదు. ఇది చంద్రరేఖా ప్రథమవర్ణనము; కడమమూఁడును తత్కార్యవర్ణనములు. 'కపిక్ష్మాదయ మిట్లుండుటం జట్టి, జక్కవపోయి యనుట తప్పు; జక్కవనాతి యనవలయు. **11.** ఘూలిప్రస్తావ మప్రసక్తము. **12.** ఉద్యచ్చంద్రమోరేఖయఁట—ఉద్యత్=ఉదయించుచున్న, ఇది తప్పు. సూర్యాస్తమయకాలమందు చంద్రరేఖ యెన్నఁడును ఉదయింపదు. అట్లుదయించునని ఏ సాంఖ్యముచేత సాధింతురో చూపెదంగాక. ప్రకృతచంద్రరేఖ పడమటిదిక్కున నున్నదని దీనికి మూఁడవపద్యమందు కంఠోక్తముగా నున్నది. **13.** ముగ్ధం [నవ్యం] సుధాంశోర్వపుః=లేఁత చంద్రునిమేను. ఈ పద్యమునకుఁ బూర్వవచనమునందు, రాత్రిమత్తకాశినీఫాల స్థలమునందలి గందపుబొట్టువలె రేఱేఁడు వెలుఁగుచున్నాఁడు, అనియున్నది. అందు నేలను పలపెట్టి పరున్న రాత్రి మత్తకాశిని యనలేదు. ఈ రాత్రి శుక్లాదిని తృతీయాది షష్ఠీపర్యంతముగా మంచివెన్నెల దినములలో నొకటిగా నుండవలయును. తూర్పున అర్ధోదితుఁడైన చంద్రుని యూర్ధ్వభాగమని పంతులవారి యభిప్రాయముగాఁబోలు. స్వారస్యము చెప్పవలసినదేలేదు. **14.** బొ—ఇది తుదవిసరేగాని యిపుడు దీనితోపని యేమి? వీరువేసికొన్నా రని దీనికొఱకు పద్యమెల్ల మఱల నిపుడొకఁడు బొఘటితముగా విసరుకొనునా? ఇది యొకవిధమైనచదువునొఱకము. ఈప్రశ్నయే యసంగతము, ఇది పాదపూర్తికి తలవిసరుగావేసిన యాగాని అన్వయమునకు వేసినదిగాదు,

వ్యాకరణపాండిత్య ప్రభావము:—15. కుంచెకోల్—ఇందేమి కోలుశబ్దమా—కోలశబ్దమా? కోలకు అంతలోపమునకు శాస్త్రమేమి? లక్షణనిర్వాహము కేమచేయుచున్నది. 'పాత్రి' లోననునవి పదమధ్యమునకే.

పద్యము రాక్షసప్రీతిగా నున్నది.

మ॥ అలలంబోయినపంకముంగలదిగంగాంచన్మృణాళంబునొ
[24] ప్పలరుంగ్రప్పుడబ్బి పుష్పశరభార్యాసీధుభృంగారనా
765 ళరుచిస్మితము వార్ధి వెన్నభసరోలత్సౌబ్జపత్త్రాంబుబిం
దులసద్ధర్మము చంద్రఖండమిది సంతోషంబు నీ దేరికిన్.

మూ.— కల్లోలక్షిప్తపఙ్కం త్రిపురహరశిరఃస్వఃస్రవన్తీమృణాళం
కర్పూరక్షోదజాలం కుసుమశరవధూసీధుభృఙ్గారనాళమ్
పీతదుగ్ధాబ్ధిబన్ధోర్గగనకమలినీపత్త్రపానీయబిన్దో
రన్తస్తోషం న కేషాం కిసలయతి జగన్మణ్డనం ఖణ్డమిన్దోః.

ప్రాసంపుజిత్తు—తొలిపాదమున అర్థలబ్ధపదమే [అలలన్]. కడమపూరణములు— 1.ఒప్పలరున్, 2.రుచిస్మితము, 3.లసద్ధర్మము. 4.అంచత్—య. 5 ఈప్రాసబాధకై రల మైత్రియు. దీనిం బ్రాసకడగండ్లందము. 6. మూలమందలి యనుప్రాససౌభాగ్యము ఇందు సున్నయైనది:—మృణాళమ్, జాలమ్, నాళమ్; బన్ధోః, బిన్దోః, ఇన్దోః.

7. అలలంబోయినపంకముంగలది—బహువ్రీహివిగ్రహవాక్యము, పద్యానర్హము; పోయినపంకము కలుగుటెట్లు? అలలనుండిపోయి దీనికి [మృణాళమునకు] అంటుకొన్నదా? విగ్రహవాక్యము ప్రయోగించుకొన్నందుల కీయర్థమే లాభము. 'అలలం బంకముపోయినట్టియది' అనిన ఆదోప ముండదు. అంచత్తను యతిపూరణమునకై 8. త్రిపురహరశిరము త్యక్తము. మూలములో స్వఃస్రవన్తీ యనుటచే చంద్రరేఖయొక్క ఆకాశగతత్వముకూడ తెలుపఁబడినది; 9. గంగాపదముచే ఆకాశగతత్వము సూచితముగాదు. మందాకినీపదముచేనయిన సూచితమగును. త్రిపురహరశిరః అని గంగతో ఘటితమైనను సూచితమగును. ఈభేదములచే పద్యపాదము మందగించినది. 10. క్రప్పుడబ్బి—డబ్బిచే అనుప్రాసము పోయెఁగదా, మఱియిది మూలమునకు సరియైనతెనుఁగా? డబ్బి కర్పూరవికారమా, కర్పూరపూర్ణమా? రెండవపక్షంబునం గప్పురమగపడమగాన నది పనికిరాదు, డబ్బియన్ననే చాలును, కప్పురమన్నప్రయోజనము లేదు. ప్రథమపక్షమున డబ్బికి చంద్రరేఖాకృతి యెట్లు గలుగును? సాదృశ్యము

లేదు. కాన దప్పియే పనికిరాదు. మూలమున, 11. కర్పూరక్షోదజాలమని యున్నది. కర్పూరపుముక్కలు నించిన చిక్కము అర్థము. అది సరియైనయుపమానము. అది తుదల సన్నము నడుమ వెడల్పు; రెండే తుదలు; అంటిదారములంబట్టి యెత్తిన నది సరిగా చంద్రరేఖాకారముగానుండును. చిక్కముగాన లోనికర్పూరము వెలికి అగపడుచునే యుండును. ఇట్టిసంచికి జాలకశబ్దభవములు 'జాలెము' 'జాలె' అనియుం బేరులు.

తే. తాను నిల్లాలు కొమ్మయుఁ దనయయుగము
మొదల దీనారములజాలెములు వహించి
సాదఁ గూడి చనంగఁ దస్కరులు దాఁకి
నలుగురను బట్టి ధనమెల్ల నొలిచికొండ్రు. కాశీ.

క. జాలెలఁ బట్టింపుము వది
వేలు నయుతవేలు రెండువేలు నరయు నా
న్నాలవి కుంచెలునకు మన
యేలిక తమ్మునకు యతనియింటికిఁబనుపన్. జైమిని.

"ఒప్పులకుంగ్రప్పుజాలెముగామదనభార్యా" అనిన దబ్బితప్పను. 12. భృంగార నాళరుచిస్మితము— ఇందనవమునదస్మేదమెక్కడ? కలదా? లేదా? నాళరుచి యని నిలుపుదమన్న 'ళరుచి' నగణముగును. తెనుఁగువిభక్తివచ్చినపిదప సంయోగముచే గురుత్వమురాదు. అయినను కవికవనములో నట్టి ఛందోభంగమేనియు అవర్జనీయమేగాన ఇది కవిదిభాగము కాదని నేరకున్నాము. [౧౮౪-వ పుటలో వేసినదను నుత్పలమాలలో చతుర్థపాదము నగణముతో నారంభమైయున్నది, కనుఁడు.] ఇంకొకభేదమున నాళయని ప్రకృతాంతరద మేర్పడును. అది నాళాశబ్దమునకు తత్సమమా? నాళశబ్దమును పంతులవారు చరిత్రాములలోఁ జేర్తురా? 13. వార్ధి వెన్న—ముందుగా నేవార్ధియో తెలియక ప్రసిద్ధిచే నుప్పసముద్రమని గ్రహించి వెన్నయన్నపిమ్మట ఉప్పసముద్రముగాదు పెరుగుసముద్రమని దిద్దుకొనవలయును. 14. రుచిస్మితము— వెన్నకు రుచిగలదనియా లేదనియా? ఒకవేళ నది రుచిస్మితమై యుండెనేని అది యెట్లుండునో అట్లు చంద్రరేఖ యున్నదని యభూతోపమయా? కలదానికే అనువాదమా? ఇది నాళకు విశేషణమా? 15. వెన్నకు ఆకారమేమి? వెన్న యట్లే అర్ధవలయాకారముగానే యుండునా? జయదేవకవి తాఁజెప్పినయన్నియుల్లేఖములందును చంద్రరేఖయాకారమునే ఉల్లేఖించినాఁడు. అనడుమ పాదపూరణార్థము పంతులవారు చేయివెట్టి కవిహృదయవిపరీతముగా ప్రక్రమవిరుద్ధముగా అనాకారోల్లేఖ[illegible]నారు. 16. ఘనసరోలక్ష్మ్యబ్జపత్త్రాంబు బిందులసద్ధర్మము— ఆకాశమనెడు సరస్సున

అగపడు తామరరేకునందలి నీటిబొట్టుయొక్క ఒప్పుచున్న ధర్మమువంటి ధర్మముకలది. మూ. గగనకమలినీపత్త్రిపానీయబిన్దోః. పంతులవారు, ఇట మూలములో కమలిని యనఁగా సరస్సని యర్థముచేసికొన్నారు. కమలినీశబ్దమునకు కమలలతయు కమలసరస్సును రెండును అర్థములే, అయినను ఇట సరస్సుతప్పు, తీఁగయే యర్థము. కమలినీపత్త్రి యనఁగా తామరాకు. గగనమనెడుతామరాకునందలి నీటిబొట్టు అని మూలార్థము. పంతులవారి తెనుఁగులో గగనము సరస్సయినదిగదా. ఇఁక ఆకయినదేది? రూపకసిద్ధియెట్లు? మధ్యలో త్రొక్కిపట్లా? 17. లక్ష్య—అబ్జపత్త్రిమగపడుచున్నదా? 18. అబ్జపత్త్రి—అబ్జపత్త్రి యనఁగా తామరరేకుగాని తామరాకుగాదు. ఆకునకు అబ్జినీపత్త్రి యనవలయును. సంస్కృతము కోశములలో చెత్తకొట్లలో దొరకదు.

"కిం శీతలైః క్లమవినోదిభి రార్ద్రవాతాన్
సంచారయామి నళినీదళతాళవృన్తైః."
"ఉత్సృజ్య కుసుమశయనం నళినీదళకల్పితస్తనావరణమ్."
"గ్లానాస్మి మన్మథలేఖ ఏష నళినీపత్త్రే నఖైరర్పితః." శాకు.
"నళినీదళగతజల మతితరళమ్."

[19. లసత్, 20. ధర్మము—చీపర పాపరవుల్లలు.] రేకు దొప్పగానుండును. దాని యందలిజలబిందువు దూరమునకగపడదు. 21. దుగ్ధాబ్ధిబన్ధోః, 22. జగన్మణ్డనమ్—త్యా.

23. పంకముంగలది—అకర్మకధాతువును అస్త్యర్థకమును సకర్మకముగాఁ జేయుట! ఇదేగావలయు కవితాతత్త్వముయొక్క విత్తు! 24. అలరుంగ్రపువుదబ్బి—తద్ధర్మార్థక విశేషణమునకు హల్లు పరమైనప్పుడు నుగాగమ మెచట విహితము? క్రొత్తవ్యాకరణము త్వరగా చేసివేయుడము, ఆజ్ఞ పుచ్చుకొని యున్నారముగదా!

తృతీయాంకము.

33 - వ పుట.

మ॥ శరసంతాడితతాటకుండువిలసత్సుప్రత్నతాటంకుఁడున్
[16] శరదంభోజపలాయతాక్షుఁడునునై జానొందు శ్రీరాముతో
781 వరలీలాత్తశిఖండమండితుఁడునై భాసిల్లుసౌమిత్రితోఁ
బరమామోదుఁడువచ్చునిచ్చటికివిశ్వామిత్రుఁడీతండహా.

' మూ. తాటక్యా విశిఖతాడితతాడకేన । రామేణపద్మరమణీయవిలోచనేన
క్రీడాశిఖణ్డకధరేణ సలక్ష్మణేన । సాకం మునిః కుశికసూను రితోయమేతి.

ప్రాసదీప్తి—[రేఫ]—ప్రథమప్రాస మర్థలబ్ధము. కదమమయూరుఁడును చీపర పాఠభేదములు. 1. కరక్, 2. కర, 3. అత్ర, 4. పరమామాయుఁడు—కవితాల క్షణవిచారణమును గ్రంథమునందే తెల్పుకొనుచున్నాను. 5. ఖండనప్రశ్న—నెం౧రు యతిగాదు. 6. పాపాంధ—నెం౧రు యతిగాదు. 7. ఘోనిల్లు—నెం౩రు యతిగాదు. 8. అహా! ఇందువలన లోకపూజితుండైనమహాత్మ్యము! విశ్వామిత్రుండు ఉరక్త పరమానందము. ఈయాజ్ఞానుసారిని మందిరమునై ప్రయోగమునందలి 9 స్వామము సాధకసహ నిర్మల. 10. ఒకటే సత్తు.

పరలోకా ర్తపదంపాదుచేదముసై ఘోనిల్లు శామి దైరో— సశాపము పారఁజా టుగానున్నది. మూ.—11. క్రీడాశిఖణ్డకధరేణ సలక్ష్మణేన—12. ఇందు 'సహ' అనియొకపదమును విడిచి దానినే పంతులవారు విశ్వామిత్ర ప్రసిద్ధిప్రయుక్త వక్తృ సంతోషవాచకముగా 'అహా' యని తెలిగించియున్నారా? ఈపక్షమందు లక్ష్మణు నికిమాత్రము శిఖండకమును చెప్పుటకును రామునికినానుటకును గారణమేమి? ఈ శిఖండాదికములు విశ్వామిత్రునికే యని పంతులవారిరహస్యాన్వయమా? రాముని చెంతనున్నప్పుడు విశ్వామిత్రుఁడు తాటకనుకొట్టించినవాఁడై, యజ్ఞము ముగించి కుం డలములు ధరించి, పెద్దకన్నులు విప్పిచూచుచు [రామునితోను], లక్ష్మణునిప్రక్క నున్నప్పుడు నెమలిపురి నెత్తినిపెట్టుకొని [లక్ష్మణునితోను], ఒకమాఱు అతనిప్రక్క ను, ఒకమాఱు ఇతనిప్రక్కను, నడచుచు, అతనిప్రక్కనొకవిధముగాను ఇతనిప్రక్క నింకొకవిధముగాను తన్నుఁదా నలంకరించుకొనుచు, ఆయిరువురితోను వచ్చెను: అని, 13. ఆకారములు విశ్వామిత్రునికే యన్వయించునట్లుగా నొకరహస్య మేల యున్నదేమి? విశ్వామిత్రుని యాకారవేషప్రధానమునకా అహా! అహా! పర మహంసజానుసంయమఘోనిల్లుల ప్రధానము!—౧౧-వ పుటలో 'సీమన' పద్యములో, రాముఁ డు 'శిఖండకాంచితుఁడ' ని యున్నది. ౧౨-వ పుటలో 'వినవే' పద్యములో, రాముఁడు 'కుంచెసొమ్ముగలవాఁడు' అనియున్నది. ౧౫-వ పుటలో, 'పరువవు నెమలిపింఛపుఁగనులచేఁ జై సేయఁబడినచెవులుగలవాఁడు' అని లక్ష్మణుఁడు వర్ణిం పఁబడినాఁడు. దీనికి వ్యత్క్రమముగా మూ.—శిఖణ్డశిఖిపిఞ్ఛముణ్డితకర్ణః [తెలుఁగు ముద్రణము], దానికే శిఖణ్డిపిచ్ఛమణ్డితకర్ణః [అని నాగరముద్రణము]; శిఖణ్డమణ్డనః; శిఖణ్డమణ్డనే; పంతులవారి గీర్వాణుల నన్నిటను శిఖండమనఁగా నెమలిపురియనియే గ్రహించినట్లు విశదమగుచున్నది. నెమలిపురిని రామలక్ష్మణులు ధరించినట్లు ఎచట నుం ప్రమాణ మగపడదు. రాముఁడే ధరించియున్నచో "బర్హైణేవాస్ఫురితరుచినాగో వేషస్యవిష్ణోః" అని బర్హమును గోపవేషముతో చెప్పనేల, రామవేషస్య అనరా

దా? ఇదు ప్రకం గలిగినచో గోపవేషమునందు పక్షపాతమునకుం గారణమేమి? దానికన్నం బూర్వావతారమైన దీనినే చెప్పఁగూడదా? కృష్ణుఁడు ధరించినట్లుప్రసిద్ధము.

చన్ద్రకచారుమయూరశిఖణ్డకమణ్డలవలయితకేశమ్
ప్రచురపురన్దరధనురనురఞ్జితమేదురముదిరసువేశమ్. గీతగో.

మఱియు నీరాజకుమారులకు నెమలిపురిచెప్పినందున ప్రయోజనమేమి? అడవినుండెడచ్చి రని సూచనయా? నవోద్యానములందు మయూరము లుండవా? గొల్లయాచారముచే కృష్ణునికి వచ్చినది. వీరికి రాఁబ్రసక్తియేమి? యాదృచ్ఛికమే న తన్నిమాఱులు లక్షణకన మేల? కాన నెమలిపురిటీక సరిగాదు. పిచ్ఛశబ్దమునకు పీలియను నర్థమే. అట్లే శిఖండకశబ్దమునకును కాకపక్షము (జుల్ఫి)మాత్రమే గాక నెమలిపురియను నర్థమే. ఎవరో పండితమ్మన్యులు ఇచట తప్పుగా మూలమును మార్చినారు. తదనుసారి దుష్టముద్రణమును వీరు లెక్కగించినారు. సంవాదము చూతము. శిఖండమునే యుత్తరరామచరితలో చిత్రపటమందు సీత నిర్దేశించి పలికినది.

“అమ్మహే అనాదరఖణ్డితశఙ్కరశరాసనః శిఖణ్డముగ్ధముఖమణ్డల ఆర్యపుత్ర ఆలిఖితః”— “శిఖణ్డేతి కాకపక్షధర ఇత్యర్థః జుల్ఫితి భాషా” అని టీక.

జుల్ఫాలను చెప్పుటయందు ప్రయోజన మేమనఁగా, క్షత్త్రియబ్రహ్మచారికి అవి యుండును. ఆలక్షణముంబట్టియే ఉత్తరరామచరిత్రలో లవుని కంచుకి క్షత్త్రియబ్రహ్మచారినిగా నూహించి జనకునితోఁ జెప్పినాఁడు.

ఉత్తర. జనకః.—కువలయదళశ్యామస్నిగ్ధః శిఖణ్డకమణ్డనో
వటుపరిషదం పుణ్యశ్రీకః శ్రియైవ సభాజయన్
పునరపి శిశు ర్భూత్వా వత్సః స మే రఘునన్దనో
ఝటితి కురుతే దృష్టః కోయం దృశో రమృతాఞ్జనమ్.

కఞ్చుకీ.—నూనం క్షత్త్రియబ్రహ్మచారీ దారకోయ మితి మన్యే
“శిఖణ్డకఏవ=కాకపక్షనామకకేశభాగవిశేష ఏవ” అని టీక.

బాలుఁడైనయీరాముని వలెనే యని జనకుఁడు చెప్పుటచే రాముఁడు ధరించినశిఖండకంబును కాకపక్షమేగాని నెమలిపురిగాదని తెలియవచ్చుచున్నది. **14.** మఱియు శిఖండకములు రామలక్ష్మణులకు నిరువురికిని ద్వితీయాంకములో చెప్పఁబడియుండఁగా నిట పంతులవారు లక్ష్మణునికిమాత్రము చెప్పి రామునికి చెప్పమికి నిమిత్తమేమి? **15.** సలక్ష్మణేన అని బహువ్రీహిగాఁ గొన్నచో రామునికిమాత్రమే శిఖండకము చెప్పఁబడునుగదా, అది యాక్షేపణీయముగాదా యనిన, శిఖండకము నె

వరించెను గావున. అట్లే గావున, అది ఆ బ్రహ్మచారిలక్షణముగాన రామునికే వివాహముకాకుండెగా లక్ష్మణునికి కానేకాదుగావున అతనికిఁగలదని వేఱు చెప్ప నక్కఱలేదు. కావుననే విశ్వామిత్రుఁడే నటి, రెండుగుణముగానే రామప్రాధాన్యమే విదితీకమని యీవాక్యమునందున్నద్వితీయవాక్యములో రామశబ్దప్రయోగముచేయకయే ఇతఁ డని సర్వనామముచేతనే రామునే ప్రస్తావించుటచేత నెఱుకవడుచున్నది. ద్వితీయాంకములో సీత వివాహముకానుందను చెప్పుటలో తాత్పర్యము, వీరు అవివాహితులు, రామునితోడి నేనును లక్ష్మణునికూడి యూర్మిళయు సపత్నీవిచారములేక సుఖముగానుండి పోయెదము. అని యీశాంగ్రాసూచనము. వాక్యములో శిఖండకప్రస్తావము తైరనసూచకము, అందుచేతనే రామునకం గ్రాస్యమనయీలేదు మహావీరుఁడు, తప్పక శివధనుర్భంగము చేయఁగలవాఁడు, అని భావము. ఈశిఖండకములు వీరికి అయోధ్యలో దశరథుని కిరీటమున్నప్పుడే కలవు.

కాకేన చ కిం శిఖేత్వాహో రాము మస్వరథహతాస్త్రయో
కాకపక్షధర మేత్య యాచతే నైవసాంప్రత మయస్నమిత్యతే.

కాకపక్షధరః = బాలకోచితశిఖాధరః. [బాలకుమారాణాం హి పఞ్చ శిఖా భవన్తి] యదుక్తం బాలరామాయణే "కుమారాపఞ్చకపక్షకా క్షత్రియోచితః క్షత్రాయం మునిః" "బాలానాం తు శిఖా ప్రోక్తా కాకపక్షః శిఖణ్డకః" ఇతి హలాయుధః. — అని వ్యాఖ్యానము....రఘువంశమునందు నిట్లే వర్ణితము.

స వృత్తచూడశ్చలకాకపక్షై రమాత్యపుత్రైః స్వవయోభిరన్వితః
లిపేర్యథావద్గ్రహణేన వాఙ్మయం నదీముఖేనేవ సముద్రమావిశత్.

చలకాకపక్షైః చలశిఖణ్డైః — మల్లి. టీక......విశ్వామిత్రుని ప్రార్థనకు దశరథుఁడు భాస్కరరామాయణములో చెప్పినయుత్తరమును గనుఁడు.

క॥ పదియాఱేఁడులబాలుని । సదమలగుణుఁగాకపక్ష సంయుతు నిట్లే
నదయతఁబుత్తెంచాలను । సదయుఁడవగు రామువలన సంయమివర్యా.

రామలక్ష్మణులు దశరథుని వీడ్కొనుఘట్టమందును ఈశిఖండకములు చెప్పఁబడినవి.

తౌ పితుర్నయనజేన వారిణా । కించిదుక్షితశిఖణ్డకావుభౌ
ధన్వినౌ తమృషి మన్వగచ్ఛతాం । పౌరదృష్టికృతమార్గతోరణౌ.

కించిదుక్షితశిఖణ్డకౌ=ఈషత్సిక్తచూడౌ. మల్లి....ఈశిఖండకమే విశ్వామిత్రయజ్ఞాంతమందును ప్రస్తావింపఁబడినది.

తౌ ప్రకామచలకాకపక్షకౌ । భ్రాతరా వవభృథాప్లుతో మునిః
ఆశిషా మనుపదం సమస్పృశ । ద్దర్భపాటితతలేన పాణినా.

ఈశిశువు ధనుస్సును వంచఁగలఁడా యని జనకుఁడు సందేహపడఁగా—

ప్రత్యువాచ తమృషి ర్నిశమ్యతాం । సారతో౽య మథవా కృతంగిరా
చాప ఏవ భవతో భవిష్యతి । వ్యక్తశక్తి రశని ర్గిరావివ.

అని విశ్వామిత్రుఁడు చెప్పఁగా,

ఏవ మాప్తవచనా త్స పౌరుషం । కాకపక్షకధరేపి రాఘవే
శ్రద్దధే త్రిదశగోపమాత్రకే । దాహశక్తి మివ కృష్ణవర్త్మని.

కాకపక్షకధరేపి=బాలేపి. మల్లి.

ప్రసన్నరాఘవశ్లోకమందును శిఖండకప్రస్తావము బాల్యముం దెల్పుటకని బోధపడుచున్నదా? జనకుఁడు ప్రస్తావించిన యీ కాకపక్షములనే సుమా సీత చిత్రపటములో చూపినది, లవుని శిఖండకములం గాంచినప్పుడు వీనినే సుమా జనకుఁడు జ్ఞప్తిచేసికొన్నాఁడు. అథరోత్తరములు విచారింపక పంతులవారు పాడుచేసినారు.

16. శరమొనలు మొనసై వఱకుంగలవాక్యమున జాబితాశైలి యని చెప్ప నొప్పను. ఇది సరసకావ్యానర్హము.

భాస్కరవిలసితవృత్తము. ఛందోభంగము.

జక్కవపులుఁగులకూఱటగల్గన్ జానుగనొగినవికవగనుభింపన్
[20] 801 జుక్కలగములనునొక్కటమెక్కన్ జుక్కలదొరఁబరిహాసనము నేయన్
దిక్కరిగమనలకుంకుమపూఁత న్దేజరిలఁగఁగలువలు బెగడొందన్
బక్కననఁగఁగనుబాగుగఁదమ్ముల్ భాస్కరుఁడిదెయుదయించెనుగనుమా.

ఈ పద్యములో నెనిమిది తుమున్నంతము లున్నవి. వానికెల్ల ఉదయించెనను క్రియతో నన్వయము. అందాఱింటికి కర్తలు ఆయావాక్యములందే యున్నవి. **1.** 'మెక్కన్', 'చేయన్', అను రెంటికిమాత్రము కర్తను 'భాస్కరు'ని—'కలువలు బెగడొందన్', 'దమ్ములుపక్కననఁగను', 'దిక్కరిగమనలను' దాఁటి [మూఁడువాక్యములం దాఁటి దురన్వయముచేసి] పోయి తెచ్చుకోవలసియున్నది. **2.** ప్రక్రమము చెడుటం జెప్పనే అక్కఱలేదు. ఏతన్మూలసంస్కృతము పంతులవారికి అర్థముగాలేదు.

ఏత త్తర్కయ చక్రవాకహృదయాశ్వాసాయ తారాగణ
గ్రాసాయ స్ఖలదిన్దుమణ్డలపరీహాసాయ భాసాంనిధిః

దిక్కాన్తాకుచకుమ్భకుఙ్కుమరస న్యాసాయ పఙ్కేరుహో
ల్లాసాయస్ఫుటవైరికైరవవన త్రాసాయ విద్యోతతే.

ఇందు ఆశ్వాసోల్లాసత్రాసములు ణిజంతము లగుటచే సకర్మకములైనవి. గ్రాసాదులు సహజముగానే సకర్మకములు. అన్నియు సకర్మకధాతువుల భావవాచకములు. 3. మొదలు ఇదియే పంతులవారికి తెలియలేదు. వీనికి తుమర్థాచ్చభావవచనాత్తను సూత్రముచే చతుర్థి వచ్చినది. సంస్కృతములో, తుమున్ప్రత్యయాంతము తాను ఏసమానక్రియతో నన్వయించునో దానితో సమానకర్తృకముగా నుండవలయును. కావున నీయాశ్వాసాదులకెల్ల భాస్కరుఁడే కర్త, పద్మాదికములు కర్మలు. కావున పద్యమునందు, 4. తుమున్నంతములకెల్ల భాస్కరుఁడే కర్త గావలయును. పంతులవారికి మూలస్వరూపము బోధపడనందున ఇట్లు నిర్వహింపరైరి.

ఇదె దీనిని పరికింపుము—జక్కవలహృదయములను ఊఱడిల్లఁజేయుటకును, చుక్కలమొత్తములను దిగమ్రింగుటకును, జాఱిపడుచున్న చంద్రమండలమును పరిహసించుటకును, దిక్కాంతలకుచకుంభములందు కుంకుమద్రవమును పూయుటకును, తామరలను విరియించుటకును, ప్రసిద్ధవైరులయిన కలువలగుంపులను బెదరించుటకును, భాస్కరుఁడు ప్రకాశించుచున్నాఁడు.—అని మూలార్థము.

వదలిన వానిని పిమ్మట చర్చించెద. చెప్పినదానిం గందము, 5. జానుగనొగినవి కనఁగనుభింపన్—ఇదియమూలకము, ఊఱటనేయన్ అనుటచే గతార్థము. మఱియు నీవాక్యమందలి వర్ణన [జానుగ...భింపన్] 6. శృంగారరసహీనుఁడైన వృద్ధలంపటుని బోని నోటికి ఉచితముగా నున్నది. గ్రామ్యోక్తి ప్రాయముగా నున్నది.

వదలినవి—పులుఁగులకు—జక్కవలహృదయమునకని మూలము. 7. హృదయశబ్దమునం బ్రయోజనమును 30-వ పుటలోని "చాలంజక్కవ దోయికీయదిమన శ్శల్యంబు" పద్యముయొక్క మూలమునంగల "పతత్కోకకుటుంబినీజనమనశ్శల్యమ్" మనశ్శబ్దమునంగని పరికింపుఁడు. 8. స్ఖలత్ [=జాఱుచున్న, ఓడిపోవుచున్న]—పరిహాసకారణమును తెలుపుచున్నది. 9. ఇందుమణ్డల—చంద్రుఁడు రాజుగాన మండలమనుటచే మండలాకారముగా వ్యూహింపఁబడిన యతనిసైన్యము సూచింపఁబడుచున్నది. బింబమనునర్థాంతర ముండనేయున్నది. 10. కాంతా 11. న్యాసములు త్యా.

మార్పులు—దిక్కరిగమనలు—మూలములో వీరికి 12. కుచకుంభములున్నవి. 13. కరిగమనము లేదు సర్వకలాకలాధిపులకు [యూనివర్సిటీవారికి] వెఱచి, పంతులవారు వీరికుచకుంభములను హరించినందున బరువుతగ్గినపిమ్మట నింక కరిగమన మేమిని హరిణప్లుతమే. జయదేవుఁడు వీరి కుచములకుమాత్రము కుంకుమద్రవము పూయింప

నెంచినగాని యంతఃపురవాసు కీర్తిని కుచహీనులనుగాఁ జేసినందులకు పూరణముగా 14. ఏకాశ్లాంతమంతయు కుంకుమపూయించినారు! మంచిస్వారస్యము! మూలకారుఁడు దిక్కులను భాస్కరునికి, 15. కాంతలన్నాఁడు, 16. కాంతాశబ్దముచే దిక్కులకు భాస్కరుఁడు నాయకుఁడని తెలిపినాఁడు. వారికుచకుంభములయందు కుంకుమరసప్రసాధనమును, 17. భాస్కరునిచేతనే చేయించినాఁడు. అది యెల్ల బూతని కాఁబోలు వంతులవారు దానినుదరివేసినారు. ప్రబంధము సరసముగానున్న మడిగాదుగదా. 18. పులకలని మొక్కవగా పెట్టుట వ్యావహారికమైలిగానున్నది. ఇక్కడ లన్నం జాలును.

వంద ఛందశ్శుద్ధత్వార మొకటికలదు.—ఏమనఁ? 19. తుదిని పాదభంగము. 20. మూలమందలి యనుప్రాసస్వారస్యమును తెలేక దాని మఱపించుటకు వంతులవారు వృత్తవిశేషము నవలంబించినారు. భాస్కరోదయవర్ణన యని భాస్కరవిలసిత వృత్తము నల్లినారు. అయ్యబ్బో-టలో వృత్తలక్షణమును మఱచి తుదను ఛందోభంగము గావించి యభాస్కరవిలసితమును తాండవించినారు. భనజయభననసగ అని యప్పకవి దీనికి లక్షణముచెప్పినాఁడు. ఇందు తుదిని ననగకు మాఱు [నయించెను గనుమా]నినగ వచ్చినది. తప్పులు నేయువా రప్పకవి నొప్పుదురా? పద్యమునకు మూలమునకు సరినేయఁగడంగనుగాని కొంత చక్కఁజేసెదను.

జక్కవకవల కూజితనేయఁగ జయ్యనఁదొగతుటుముల బెగడింపఁగ
చొక్కంగములను మొక్కుటమెక్కఁగ జొక్కులదీరఁ బరిహాసనమొనర్పఁగ
దిక్కరిగమనలఁ గుంకుమపూఁతఁగ దేజమొసఁగ మొసఁగఁగఁ గయి నేయఁగ
ఇక్కనఁజలరుహపాళి నగింపఁగ భాస్కరుఁడిదె యుదయ మొనగెఁగన్నా.

౩౮ - వ పుట.

చ॥ చెలువుగఁగుంకుమాంబువులచేఁదడుపంబడుఁగాత భృంగసం
[23] 829 కలితసుమాళిచే నెరయుఁగాతఁగదంబొలుపంతకంతకున్
సలలితమాతము త్రైములచప్పరముల్ వెలయంగనల్వగం
బురవనితాళిచేని పుదు ప్రోలివి పెందెరువుల్ పొరింబొరిన్.

ఇందు నెరయుటకుఁ బొలుపు కర్త; 1. తడుపంబడుఁగాత—అభిహితమేది? తెరువులనుటకు వలనుపడదు, 'పొలుపు నెరయుఁగాత' మనువాక్యము అర్థమున్నది. మఱియు, 2. నెరయుఁగాత—ఎచట? ఇండ్లలోనా, వీథులలోనా, దేహములయందా? చతుర్థపాదమందలి తెరువులలో ననుటకు గమకము లేదు. 3. ఉత్తరార్ధములో సలలిత[illegible]గుటకు కర్త తెరువులా? చప్పరములా? 4. వెలయంగ, నల్వగన్—ఈ రెంటిలో పాదపూరణమేది, కర్తతో అన్వయించునదేది? 5. వెలయుటకు చప్పరములు కర్త

యా, తెరువులు కర్తయా? 6. చప్పరములు వెలయఁగా తెరువులు లలితమాత అని యన్వయమా, తెరువులు వెలయఁగ చప్పరములు లలితమాత, అని యన్వయమా? ఏయన్వయము గ్రహించినను తెరువులు పూర్వార్థమునకు పొసఁగవు. మూలము.—

పయోభి స్సిచ్యన్తాం బహుళవిలసత్కుఙ్కుమరసైః
ప్రసూనైః కీర్యన్తాం పరిమళమిళల్లోలమధుపైః
చతుష్కైః పూర్యన్తా మవిరళలసన్మౌక్తికమయై
ర్ముదా పౌరస్త్రీభి ర్నగరపథరథ్యాఙ్గణభువః.

పౌరాంగనలు సంతోషపూర్వకముగా రాజవీథిలో తమయిండ్లముందటి ప్రదేశములను కుంకుమరసభూయిష్ఠములైన జలముతో తడుపుదురుగాక [...ప్రదేశములందు కుంకుమరసమిశ్రజలమును కలయంపిచల్లుదురుగాక], పరిమళాకృష్టములై వచ్చిమూఁగుచున్న సతృష్ణమధుపములుగల పువ్వులతో చల్లుదురుగాక [ప్రదేశములందు ... పువ్వులను చల్లుదురుగాక], పట్టముగాఁ గ్రుచ్చఁబడినముక్తామణులతోఁ జేయఁబడిన చప్పరములతో నింపింతురుగాక [...ప్రదేశములందు ... చప్పరములను నిర్మింతురుగాక].—అని శ్లోకార్థము.

పంతులవారు శ్లోకమున కర్థముగాక, 7. సిచ్యన్తామ్ 8. కీర్యన్తామ్ 9. పూర్యన్తామ్, అనుకర్మార్థక యగంతములను 10. భావార్థక యగంతమునకు ఏకవచనమే యను నియమము నెఱుఁగక భావార్థకయగంతములనుగాఁగొని, చెత్తచెదారము చేర్చి గోకంబర్థు తెనుఁగు చేసినారు. ద్వితీయపాదములో కొంచెము మేల్కొని పాలుపు ఎక్కువగా చేర్చికొన్నారు. తృతీయపాదములో అట్లే వెలయంగను చేర్చుకొన్నారు. తదుపంబడుటకు కర్త లేమియు, పాలుపు వెలయంగలను కల్పించుకొనుటయు, భావార్థకయగంతములనుగాఁ గొన్నందులకును. 11. నాలింటిని నాలుగు స్వతంత్ర వాక్యములనుగాఁ గొన్నందులకును సాక్షులు. ఈయర్కులకు మూఁటికిని కర్త పౌరస్త్రీలు. పయోభిః, ప్రసూనైః, చతుష్కైః, ఈమూఁడును కరణతృతీయలే గాని కర్తృతృతీయలు గావు.

12. చెలువుగ—ప్రా. 13. కడుఁ — పా. 14. అంతకంతకుఁ — పా. 15. నల్వుగఁ—పా. 16. ఇవుడు—పా. 17. వి—పా. 18. పొరింబొరిఁ—పా.

భృంగసంకలిత— 19. మూలములో పరిమళాకృష్టములై తేంట్లు వచ్చి మూఁగినట్లున్నది. 20. ఇందు, తేంట్లున్న సరియే, లేనిచో చంపియేని తెచ్చి పువ్వులతోఁగ ఖుపవలసినదని యభిప్రాయము స్ఫురించుచున్నది. 21. మూలమందలి మధుపశబ్ద

ముదే వృక్షంలో మధుపకూవ నుండవలయునని సూచితమైనది. **22.** పరిమళ **23.** మకరందపానములనుటచే క్రొత్తవియు శ్రేష్ఠములునని యర్థము లభించుచున్నది. దానిచే శాస్త్రిగారికి రథ్యాంగణాలంకారము నుంచవలసిన తాత్పర్యము సూచితమైనది. **24.** ప్రోలివ వెంపెరుకుల్ అనకపోయిన, ప్రోలిమహాపథముల్ అన రాదా? వికార మొందదుగదా! ఈసౌభాగ్యములో **25.** లరప్రాసకడగండ్లు కూడ. లరిల కష్టము మీరు వాదింపదుగదా! పుంస్కోకిలచే నిప్పుడు ప్లోలివి పెంటెలుపుల్ పాలించాలికా - అని అన్నింట లకారములే పెట్టి ప్రతిరంజన చేసికొనరాదా! అచ్చతెలుఁగుపదములలోఁ గూడ లరల కష్టమా? అవును; పూర్వము అచ్చతెలుఁగులోఁ గూడ వబల కష్ట మని సొంతపత్రికలో వాదము మీరు ప్రకటించియుండ లేదా? మూలములో శాస్త్రిగారు వాదము **26.** చెప్పఁబడినది. ఇందు త్యక్షము. ఇదే సరి. వారు నవ్వుచుం జేసిన నేమి, యేడ్చుచుం జేసిన నేమి? ఎటయినను పురాలంకారమైనం జాలును. మఱియు భృంగములకై చెవుఁదిగురుచు ఏడ్చుచున్నారట, వారికే మోద మెట్లుకలుగును? **27.** తెరువులు— మూలములో రథ్యాంగణము లనుటచే వారివారియింటిముంగిలి వారువారు అలంకరింపవలయునని యర్థమగుచున్నది. అంగణమును మీరు మానినందున, వేటే జాడుమాలీలు అక్కఱలేకుండ వీధులెల్ల శాస్త్రిలే చక్కఁజేయ వలసినదని యర్థమేర్పడినది. ఇది మంచి స్వారస్యము! **28.** నెరయు—ఇందు రాకు నా పెట్టిన తెరువులు అన్ని పాదములందును సంబంధపడును, అన్ని సమాపకక్రియలచేతను అవియే అభిహితము లగును.

దీనిమూలము పంతులవారికర్థమయినదా? కాలేదు.

[4] క॥ అంగుగనా కేడెనిమిది । యంగంబులనేవనియందమనంగీకృతము
833 య్యంగనఁద్రయిరాజ్యశ్రీయుంగడుకొనియోగలక్ష్మియనురాజిల్లున్.

ఇందు **1.** అయ్యె ననుక్రియకు కర్తయేది? త్రయీరాజ్యశ్రీ యోగలక్ష్ములేని రాజిల్లునకుఁ గర్తలేవు. ఈమూఁడును రాజిల్లునకు కర్తలేని అయ్యెనునకు కర్తలేదు. కడుకొనియనుగోడచే దాయవిభాగమేని, పూర్వవాక్య గతములగుటచే ఆ కేడెనిమిది యను మూఁడుసంఖ్యలును త్రయీరాజ్యశ్రీలకు రెంటికే యన్వయించును. యోగలక్ష్మికి అందొకటియు నన్వయింపదు. ఈమూఁటికిని ఆమూఁటికిని యథాక్రమ మన్వయ ముండుననని బుద్ధిమంతులకు ఆశంకయేని గలుగదా? చదివినవారికి త్రయికి ఆఱంగములు శిక్షావ్యాకరణచ్ఛందోనిరుక్తజ్యోతిష కల్పములు, రాజ్యశ్రీకి ఏడంగములు స్వామ్యమాత్య సుహృత్కోశరాష్ట్ర దుర్గబలములు, యోగమునకు ఎనిమిదంగములు యమనియమాసనప్రాణాయామప్రత్యాహార ధ్యాన ధారణాసమాధులు, అనియు

యథాక్రమసంబంధము మూలకవిసృష్టియయ్యె యుండుననియు, స్ఫురింపదా? ఇది పంతులవారు మూలమన్వయముగాక గోకంబర్డుతెనుఁగు గావించినారు; విద్యార్థులు తన్ను కొనియని భావించినారు. గోకంబర్డు మర్యాద మెట్లనఁగా,— 2. అంగుగ 3. కనన్ అను ప్రాసబంధమును విడువలేయఁగా, నిక్షేపను.—

అఙ్గైరఙ్గీకృతా యత్ర షష్ఠిస్సప్తభిరష్టభిః
త్రయీ చ రాజ్యలక్ష్మీశ్చ యోగవిద్యా చ దీవ్యతి.

షష్ఠిస్సప్తభిరష్టభిరఙ్గైః = ఆఱేడెనిమిది యంగంబులన్, యత్ర = ఎవనియందున్, అఙ్గీకృతా = అంగీకృతమయ్యెన్, త్రయీ = త్రయి, చ రాజ్యలక్ష్మీః = రాజశ్రీయున్, చ యోగవిద్యా చ = కడుకొని యోగలక్ష్మి యును, దీవ్యతి = రాజిల్లున్.

గోకంబర్డ స్వయముగాక సరియైనయన్వయ మేమనఁగా (వరుసగ) ఆఱు, ఏడు, ఎనిమిది యంగములతో స్వీకృతయై యెవనియందు త్రయియు, రాజ్యలక్ష్మియు, యోగవిద్యయు రాజిల్లుచున్నవో [ఆ రాజర్షి జనకుఁడు ఇతఁడు అని పూర్వమున కన్వయము.] పంతులవారు 4. అంగీకృతా యనుమాటకు అంగీకృతమయ్యెన్ అని సమాపకార్థము చేసికొని మూలార్థముం గోలుపోయిన పాడుపద్యమిది. దీనిని ఏసాంఖ్యముచే సాధింతురో చూచెదంగాక.

కం॥ ఆఱుగ నాఱేడెనిమిది । యంగంబుల నెవనియందు నంగీకృతమై
రంగుగఁ త్రయి రాజ్యశ్రీ । యుం గడుకొని యోగవిద్యయును రాజిల్లున్.

అనిమార్చికొన్న సరిపడును; కనన్ అను ప్రాసపూరణమునకు రంగుగ నని ప్రాసపూరణము వచ్చినదిగాన పంతులవారికి మార్చిన నష్టి యేమియు లేదు. పంతులవారు ఈయాంధ్రీకరణము చేయుచున్నతఱి బి. యే. పరీక్షకు సంస్కృతము చదువుచున్న విద్యార్థుల నెవ్వరినేని దీనియర్థ మడిగియుండరాదా? పోనీ చేసినపిమ్మట నేని పండితుల నెవ్వరికేని చూపుకొనియుండరాదా? తనకుం దెలియకున్న నెవ్వరికిం దెలియదా? ఎవ్వరును ఎన్నటికిని కనిపట్టరా?

3౫ - వ పుట.

తలవిసరు.

శా॥ తాఁకున్ జ్యోస్నినవంబుదిగ్దశకమున్ దారంబుకంఠంబునీ
[4] లోకంబంచు వెలుంగుఁదేజముకడున్ లోజ్యోతియాత్మీయమే
837 మీకున్నాకొసుసేంహపీఠిన్నృపలన్ మీశాంతిఁబద్మాసనం
బోకల్యాణులురాజులీరునిమివంశోత్పన్నులేయాఁడురా.

1. ఆత్మీయమే—ఈయేకారము తుదివిసరు 2. పొదురా—ఈయకారాంకార ముతలవిసరు 3. మీశాంతి — పూర్వవాక్యమునుండి 'మీకున్' 'వాకొను' అను రెండును అధ్యాహరింపఁదగి యుండఁగా అందొకదానిని మానక ఒకదానినిమాత్రము 'మీ' యని, మానుట సరిగాదు. ఈ 'మీకు' పూర్వార్ధమందలి నాలుగువాక్యము లందును అకృష్టము. మఱియు మీ వేసికొన్నను వాక్యభంగిచే వాకొనుతో మీకును రాకమానదు. 4. మీకు మీశాంతిఁ బద్మాసనంబు వాకొనునని రసాభాసము ఫలము. ఈపద్యమును ముఖ్యముగా ఆతలవిసరుకొఱకుదాహరించితిని.

శతానందుఁడు.—ఇట్లేయిది.

తే॥ సక్తిలేకయుస్రద్రాజ్యసరసునందఁ
[8] జారువారాంగనోద్ధూతచామరోర్మి
845 వెలిగొడుగుఁదమ్మి రాజహంసులురహింత్రు
యోగిరాజపథంబుననున్నవారు.

దీనికి తెలుఁగుముద్రణములో మూలము :—

శతానన్దః—ఏవ మే నైతత్.

వారాఙ్గనాకరతరఙ్గితచామరోర్మ్యా । శ్వేతాతపత్రశతపత్త్రిణి రాజహంసాః
క్రీడన్తి రాజ్యసరసి స్వరసం చ ధీరాః। యోగీన్ద్రచన్ద్రనుగమే పథి సంచరన్తః.

నాగరముద్రణములో మూలము :—

శతానన్దః—భగవన్ సత్య మేతత్ । ఏతే హి.

వారాఙ్గనాకరతరఙ్గితచామరోర్మి । శ్వేతాపత్రశతపత్త్రిణి రాజహంసాః
క్రీడన్తి రాజ్యసరసి స్వరసంచధీరాః। యోగీన్ద్రచన్ద్రనుగమే పథి సంచరన్తి.

పంతులవారు అవిచారితరమణీయముగా తెలుఁగుముద్రణమును తప్పుగా తెనిఁగించుకొన్నారు. తెనుఁగుముద్రణములో...చామరోర్మ్యా,...పత్త్రిణి,...సరసి అను మూడుసప్తములలో తొలివి సరస్సునకు విశేషణములు. పంతులవారు రెంటిని అవిశేషణములనుగా తెనిఁగించినారు. తొలిది విశేషణవిశేష్యసాధారణరూపముననేయున్నదిగాని, రెండవది విశేషణముగానిచో...శతపత్త్రే అని యుండవలయును. కమలపరముగానే శతపత్త్రిశబ్దమునుసాధించుట "సహస్రపత్త్రంకమలం శతపత్త్రంకుశేశయమ్" ఇత్యాదిప్రసిద్ధికి విరుద్ధముగా నున్నది. మఱి ద్విగువుపై మత్వర్థీయమును బెట్టవలయును. ద్విగువు శతపత్త్రి అని జీబంతమగును. అటుపై ఇన్ప్రత్యయము

రాము. కాన శతపత్త్రిక అనుసమాసము శ్వేతాతపత్త్ర శతపత్త్రశబ్దముపై ఠక్ ప్రత్యయము రాఁగా నైనదానిసప్తమ్యేకవచనాంతరూప మని యెఱుంగనగును. పండితులవా రిభేదముం గనలేక 1. దీనినికూడ అవిశేషణముగానే తెనిఁగించినారు. చామరోర్మ్యా అనువ్యస్తశయ్య దీనిని చెఱిచినది....అరసులకు చామరోర్మి శ్వేతాతపత్త్ర... అను నాగరపాఠము మేలు. 2. మఱియు నీతెలుఁగుపాఠములో శతానందుఁడు 'ఏతేహి' అని యారంభింపనందున పద్యములో ఎవరేని యోగిరాజులు నడచుకొనుతీరు వర్ణితమైనది. ఈజనకాదులు నట్టివారు అని భావమో 'వీ రంతటివారా, వీరిని తమ రట్లు పొగడుట న్యాయ్యము గాదు,' అనియే భావమో, సందిగ్ధముగా నున్నది. నాగరముద్రణములో శతానందభాషితము 'ఏతేహి' అని యారంభించుటచే ఈజనకాదులు రాజ్యమును యోగమును రెంటిని సాధించుమహాపురుషులు అని తదీయస్తుతిగా పరిణమించి ప్రకృతాన్వయి యగును. మఱియు పండితులవారు 3. స్వరసమ్—సు+అరసమ్=సక్తి లేక అని తెనిఁగించినారు. కవిహృదయ మది యని నాకు తోఁపదు. స్వరసమ్=ఆసక్తితో అనియే అర్థము. సక్తిలేక చేసిన రాజ్యము క్షేమమెుందునా? విరుద్ధధర్మనిర్వాహకులని చెప్పుటయందే తాత్పర్యము. సక్తిలేకున్న రాజ్యము నెఱవేఱదు, సక్తియున్న యోగము నెఱవేఱదు, రాజ్యయోగములకు సక్త్యసక్తులచేతనే విరోధము, ఆవిరోధము చూపుటయే ప్రక్రాంతము, అవిరోధమే వీరిమహిమాతిశయమునకు కారణము. కావున సక్తిలేక యని రాజ్యపరముగాఁ గొనుట సరిగాదు. 4. మఱి పద్యములోనేమి తన్మూలాంధ్రముద్రణపాఠమందేమి చతుర్థపాదమెల్ల సమాప్తపునరాత్తదోషదూషితముగా నున్నది. నాగరపాఠమందు క్రీడన్తి సంచరన్తి అని రెండును 'లట్టులే అగుటచేత ఒకటి కొకటి యుపసర్జనముగాక తుల్యబలములై రెండును విధేయములయి పూర్వోక్తవైధర్మ్యమును స్ఫుటీకరించుచున్నవి. 'వీరు ఆసక్తితో రాజ్యమును ఏలుదురు, ధీరులై [అనఁగా నిస్పృహులై] యోగమును సాధింతురు,' అని తాత్పర్యము నిచ్చుచున్నవి. 5. మఱియు సంచరన్తి యనులట్టున కావశ్యకమయిన చకారము సంచరన్తః అను శత్రంతమునకు ప్రతిబంధక మగును. 6. మఱియు సరస్సులో అంతటను సంచరింపక ఊర్మిలోనేని యంతటను సంచరింపక 7. ఒకతమ్మి యందు క్రీడింతురఁట? వీరిని తమ్మిలో గోడకుర్చీ కూర్చుండఁబెట్టినారా? 8. ఊర్ములు తమ్మియుఁగలసరస్సులో, చామరంబులును శ్వేతాతపత్త్రంబును గల రాజ్యములో, సంతతం గ్రీడించుచుందు రన్న కవనమగును. సహృదయులే కారణ మూహింతురు. ఈతెనుఁగుముద్రణముచేతను, తదీయదోషార్థాపరిశీలనచేతను, ఆంధ్రీకరణము పాడైనది.

౩౮ - వ పుట.

మ॥ తనచూడ్కింబొనరించికోపగుణరక్తచ్ఛాయముల్ జెన్నలా
[14] కనునాకంబనుభిత్తివ్రాయమనువేడ్కందేవతాచిత్రమో
859 యనఁగానాయెసుధాకరారుణులగేయంబైనబింబంబుల
స్థమెసంగాంచసుధానులాక్షలప్రకారంబుల్గల్గుచిప్పలే.

మూ.—శరాకీకృత్య స్వాం స్పృశ మసమకోపారుణరుచిం
సురశ్రేణీచిత్రం గగనతలభిత్తౌ రచయతః
సుధాంశో ర్భానో శ్చ ప్రథమరచితం బిమ్బయుగళం
సుధాలాక్షాసాన్ద్రప్రకటితపాత్రద్వయ మభూత్.

విశ్వామిత్రుని నూతనసృష్టృతాప్రభావమును జనకరాజు వర్ణించుచున్నాఁడు. పంతులవారికి మూల మర్థముగాలేదు. పద్యమున కిది యర్థముగానోవును.—"పూర్వము ఈవిశ్వామిత్రునికి ఆకాశభిత్తియందు దేవతాచిత్రము వ్రాయుటకు చంద్రసూర్యులు సుద్దనీళ్లను లత్తుకనీళ్లను గలచిప్ప లైనారు." 1. ఇది బ్రహ్మకృతచంద్రసూర్యవిషయకముగా నిట నగపడుచున్నది. విశ్వామిత్రకృత చంద్రసూర్యపరముగా శ్లోకముండున్నది. ఇదే పంతులవారు మూలార్థము గ్రహింపనందులకు గుర్తు. శ్లోకమునం, విశ్వామిత్రుఁడు సురశ్రేణీచిత్రము వ్రాయువాఁడై ముందుగా చంద్రసూర్యులను వ్రాయఁగా తద్బింబములు ఆయనకు కడమవారిని వ్రాయుటకుం బెట్టుకొన్న సుద్దనీళ్లపాత్రంబును లత్తుకనీళ్లపాత్రంబునో యన నొప్పారుచుండినవి, అని యుత్ప్రేక్ష.

కోపగుణరక్తచ్ఛాయముల్ 2. గుణశబ్దముం దీసివేయునది. ఇది పాదపూరణమేగాని స్వారస్యముం జెఱుచుచున్నది. కోపము గుణ మనియెవరికిఁ దెలియదు? దాని నిట చెప్పవలసినప్రసక్తి యేమి? చెప్పినఫల మేమి? ముఖావయవచంద్రుఁడు అన్నట్లున్నది. గుణశబ్దమునకు మడుంగు లర్థముచెప్పి సాధింతురా? సందిగ్ధార్థతా దోషము. 3. నాకం బనుభిత్తిన్—స్వర్గమునుంగూడ చెప్పునదియైన నాకశబ్దముకంటె మూలమందలిగగనతలభిత్తిశబ్దము ఎంతయు శ్రేయము. 4. వేడ్కన్—విశ్వామిత్రుఁడు కోపముచే సృజించెనేగాని వేడుకచేతఁగాదు. 5. దేవతాచిత్రము—మూ. సురశ్రేణీచిత్రమ్ - శ్రేణీశబ్దముచేత చిత్తరు వనునర్థము సుభముగా అసందిగ్ధముగా నగపడుచున్నది. దేవతాచిత్రమనుటలో దేవతానిర్మితమని దేవతాసంబంధియే నియు నగునద్భుతమనియు నర్థమగుచున్నది. ఆలేఖ్యార్థము ఇంత సులువుగా స్ఫురింపదు. 6. గేయంబైన—ఈమాటయే పద్యమునెల్ల పాడుచేసినది. 7. ప్రథమరచి

నమ్ అని సూత్రములో పింఛవిశేషణము. 8 అప్పుడ్—ప్రా. 9. ఈనకార మప్రయోజకము. ఇట్టి సముచ్చయమునుగూడ పాదపూరణము నేసికొనుటకన్న హిత మరసి వస్త్రకథనము మానుట కడుంగడు శ్రేయము. 10. ఓయనఁగాన్—ప్రా. 11. ఒకిన్—ప్రా. 12. కాంచెన్—ప్రా. 13. ను (లాకు)—ప్రారబ్ధపూరణము. 14. పి—కలబిసము.

నీకమతాన్వయము.

చ. ఎవని వినూతనత్రిదివసృష్టిసముద్యమసంభ్రమంబునా
[16] యవనిఁబడం ద్రిశంకువు నాకమునందుననుండి త్రోయనా
875 కవిభుఁడు సాఁచఁ బాదమును గాంచె వికాసముఁ బొందె దేవతా
ప్రవరులు గేలు మోడ్చి రిపభక్తిఁ గనెన్ ముకుళత్వ మంతయున్.

1. అవనిఁబడన్—ఈపదమునకు వినువవ్వుటకై అవనింబడినది సంభ్రమం బని యన్వయమై యుండును; త్రోయవలెను వినఁగా పడినవాఁడు త్రిశంకువని దిద్దుపాటగును, 2. నాకవిభునివినఁగా, త్రోయననుపదమునకు త్రోసినవిమ్మట, త్రోసినయంతట నని యర్థమగును; పాదమువలెను వచ్చినంతట, [త్రోయలేదు] త్రోయుటకై యని యర్థము దిద్దుపాటగును. 3. కాంచె ననఁగానే పాదమును గాంచె నని తోఁచును; వికాసమున్ అనుద్వితీయను వినఁగా పాదమునుగాదు వికాసము ను అని దిద్దుపాటగును. [కాంచుటకు సంభ్రమంబు కర్త యనియుం దెలియును.] 4. కనెన్ వఱకు వినఁగా, సంభ్రమము భక్తిఁబొందినదని యన్వయించును; ముకుళత్వమును వినఁగా భక్తి ఇడుటకు విశేషణమని దిద్దుపాటగును. పతీణగతి హిందూ మతము, వామగతి మహమ్మదీయమతము, ఉభయమిశ్రము నీకుమతము, గాన దీని నీకమతాన్వయ మనందగును. ఇట్టి దుష్టాన్వయవ్యాజంపుఁబఠితృహింసనము మూలమందున్న జయదేవుని సంస్కృతపండితులు కవియందురా! తారతమ్యముంగందము.

త్రిశజ్కోః స్వర్లోకా దవనితలపాతం రచయితుం
శునాసీరే కోపా ద్వికసితపదాబ్జే వికసితః
యదీయో సౌ నవ్యత్రిదశనగరారమ్భరభసః
సురస్తోమే భక్త్యా ముకుళితకరాబ్జే ముకుళితః.

ఇందలి యన్వయసౌఖ్యముం గన్నవిమ్మట, 5. వికసిత—వికసిత యని, 6. ముకుళిత—ముకుళిత యనియు, ఆపదమునే అనవీకృతముగాఁ బ్రయోగించిన స్వారస్య

ము నెఱింగి, పిదప తెనుఁగులో పదములు మార్చినయెడ స్వారస్యమును గ్రహింపుఁడు. పైగా వికాస ముకుళనములతోఁగూడ 7. పదాబ్జే 8. కరాబ్జే యని ఉభయత్ర అబ్జశబ్ద ప్రయోగమున స్వారస్యమేమేనికలదో యరయుఁడు. ఉ.భ్రంశముల కెల్ల జడలుగా మనకు వచ్చినవేవియన— 9. నందన, 10. చాల, 11. ప్రవరులు— ప్రా. 12. ఎంతయుఁ.— ఇంమలకైపోయిన వేదన 13. శునాసీరుని కోపము [కోపాత్]. [కెంపజ్జములు] 14. నగరము, — ఈమార్పులకును రసాభాసమునకు మూలవిరోధమునకును మనకుం గలిగినదేమన—15. అహా! అని యాశ్చర్యము. 16. ఎవనిది—ఇదేదో కీన్నిని మఱవఁగూడదు.

చ॥ కనలిన వేల్పు జేనివపఘాతము చేత నధోగతుంద్రిశం
[9] ౭౮౪ కుసిఁగనిపృష్టియీాతనిది కోపవిపాటలకాంతినెంతయుఁ
గనిముకుళీకృతోరుకరకంజ విరాజితమాచుసంజచా
డ్పునవమరాళ్యుపాసితగఁబోల్చె మహాత్ములక్రోధమల్పమే.

1. ఈతనిది—అతనిదానిస్వారస్యము ఈతనికే తెలియును. 2. విరాజితమాచు సంజ—విరాజిత యాచుసంధ్య యన్నమేలు; ఉపాసిత యను స్త్రీలింగమునకు సరిపోవును. 3. మహాత్ములక్రోధ మల్పమే—ఈమాట యనఁగూడదు, ప్రక్రాంత విరుద్ధము. విశ్వామిత్రునియంతమహాత్ములు మఱిలేరనుట ప్రక్రాంతము, ఇతరులుం గలరని తెల్పుచు ఇది విశ్వామిత్రుని కపకర్ష పెట్టుచున్నది 4. ఇది యమూలక మనుటకు ఈదోషములే నిదర్శనములు. 5. ఉరు—చేతులు ఎంతపెద్దవైన నేమి?—పా. 6, 7. నెంతయుఁ గని—పా. ప్రా=వి; 8, 9. గఁబోల్చె=అయ్యెఁ—య.

[4] ౮౮౮ క॥ సకలజనలోచనోత్సవ। నికరమునకునిరవుగనిటనెగడునెతండీ
నుకుమారుఁడుహరితమణిప్రకరముకల్పద్రుమమనభ్రాంతిఁగొలిపెడుఁ.

నాగరముద్రణపాఠము.

మూ.—సకలజనవిలోచనోత్సవానా।మయ మయనం కతరః పునః కుమారః
హరితమణిమయూఖహారిణో యః।కలయతి కల్పతరోః ప్రరోహలీలామ్.

పంతులవారు, [మయూఖ=]మయస్య; [ప్రరోహ=] ప్రమోహ అను తెనుఁగు ముద్రణమును అనుసరించినారు. నాగరముద్రణము నుత్తరార్థమున కర్థము:— పచ్చలకాంతి కిరణములచే మనోహరమైన కల్పవృక్షంపుమొలకయో యననొప్పు చున్నాఁడు.

1. రాముని కల్పవృక్షంపుమోక యనుటకును కల్పవృక్షమే యనుటకుం గల భేదమును సహృదయుల నడిగి యెఱుంగవచ్చును. 2, 3. నికర ప్రకరములు—క

ప్రాసస్థానము. 4. ప్రభ— ప్రదేశవాచకము. దీనితోఁగూడి ఇప్పుడు అని కాలవాచకము నొకశబ్దమును వేసికొనియుండవచ్చును. వదలివేసినారు.

తెలుఁగుమూలము:—ఇతఁడెవఁడు? ఇతనికే యీతఁడు గదా.

[5]
593 ఆ. నల్లగలువరేకునానెంతమీఱి । చెంతలనుండిచెవులఁజెన్నుమీఱు
ఖంజరీటనయనకర్ణాగ్రమునయున్న । కాంచనప్రభకముకాంతుఁడనను.

సంస్కృ.—(మూలము) అయం చ కతరో యః ఖల్వస్యాః ।
నీలనీరజసముజ్జ్వలకాన్తేః । దక్షిణే వసతి కాఞ్చనగౌరః ।
లోచనస్య సుహృదః శ్రవణాన్తే । సన్నివిష్ట ఇవ చమ్పకగుచ్ఛః.

పంతులవారి తెనుఁగుమూలము బొత్తుగా అర్థముగాలేదు. మూలార్థమిది:- (స్వామి). ఖంజరీటకాంతియైన సులోచనాలోచనముచెంత శ్రవణాగ్రమందు కాంచనగౌరమైన సంపెంగ పూగుత్తివలె ఇంచుకరక్తుఁడైన యీతని [రాముని] సమీపమున నున్న కాంచనగౌరుఁ డితఁ డెవఁడు? ఇందు, నీలనీరజసముజ్జ్వలకాన్తేః అనునది బహువ్రీహి. అస్యాః యను రామకర్తృనామమునకును, లోచనమునకును, రెంటికిని విశేషణము. పంతులవారు దీనిని 1. కర్మధారయముగాను, 2. లోచనముతో సంబంధములేనిదానింగాను తెనుఁగుఁజెప్పినారు. అట్లే కాంచనగౌరః అను కర్మధారయము లక్ష్మణపరమైన కతరశబ్దమునకును చంపకగుచ్ఛమునకును రెంటికిని విశేషణము. ఈవిశేషణములు సరిలేక పంతులవారు లోపములెట్లని గ్రహింపరు గాక యని నిర్వాహసామర్థ్యాభిలాషచే తత్ప్రతిశాబ్దకముగా 3. ఇతనికే యీతఁ డని తెలిపినారు. ఇతనియొక్క—గాని ఇతనికే గాదు. పద్యంపుఁబ్రథమపాదమును రామవిశేషణ బహువ్రీహిగా చెప్పుకొని షష్ఠ్యంతముగాఁ బ్రయోగించుకొనియుండినచో 'ఇతనికే' అన్నను సామానాధికరణ్యము స్ఫురించును. ఇప్పుడు ఈకి షష్ఠిచేత జీగియెవ నవో తెలియదు. 4. కుజీయు ఇతనికే యీతఁడు గదా యనియిటనే ముగించుటచే ఈవాక్యంపుఁబదములకు పద్యముతో సంబంధము కలదని పంతులవారు తలంపమి సూచితమగుచున్నది. 'నల్లగలువ జిగిగలయితని చెంత' నన్నమూలార్థానుగుణ మగును. ఖంజరీటనయన కర్ణాగ్రమున—(౧) ఖంజరీటమువంటి నయనములుగల చెలువయొక్క కర్ణాగ్రమున, (౨) ఖంజరీటపతియొక్క నేత్రకర్ణములతుదను, (3) ఖంజరీటము యొక్క నేత్రముతోడి కర్ణముతుదను, (౪) ఖంజరీటమువంటి నయనముతోడి కర్ణముతుదను, అని నాలుగర్థములగుచున్నవి. ఇందు నాలవది ఉపమానపూర్వపదోపమేయోత్తరపద కర్మధారయసమాస వంతముగానున్నది. అట్టిసమాస మరుదు. పెద్దలు ప్రయోగించిన పింఛధరాదికములు కొన్నిటికే వామనాదులు గతి చెప్పి

యున్నారుగాని, ప్రచురప్రయోగానుగ్రహము చేయలేము. కాన నది యిట దుష్టము. అయినను పంతులవారికి ఆక్షేపమక్కఱలేదు. ఆతప్పుడుసమాసమును వీరు ప్రయోగించుకొనువారే. ఉ. “నీకమలాంఘ్రులకోసి జానకీ”. కాన నిట నీనాల్గును అర్థములే. అయినను ఒకటియు మూలానుగుణము గాదు. 5. ఖంజరీటనయనయొక్క నయనమునకు చెంతను కర్ణాగ్రమునందు అని యర్థమగునట్లు వ్రాసికొనియున్నయెడల కొంతవఱకు సరిపడును.—విద్యార్థులు మేలుగదా, ఉపాధ్యాయులవలన ఏమిసమాసమో, ఏమన్వయమో నేర్చుకొందురు! కవి యఁట! సంస్కృతము తెలియునఁట! కటకట!

32 - వ పుట.

ఈపుటలో నైకప్రాసమహిమ కలదు. ఎట్లన, ఇందు వప్రాసవృత్తములు
[3] మూఁడు గలవు. మూఁటను తపుధాతువు ఒకప్రాసము. ‘తపునీ రాముని
896 యందు’ ‘తపంగనేత్రోత్సవ’ ‘తపఁజూడంబడుచేని కీర్తులు’.

అక్కట!

[6] ఆ॥ మిగులరూపరులుసమిద్ధసహజసౌహృ। దులవువీరియందెదోమదీయు
902 లనెడితలఁపుఁగొందునలకౌస్తుభామృత।కరులయందువలెనుగరమరిదిగ.

మూ.—ఏతయో రహ ముదారరూపయో । రుల్లసత్సహజసౌహృదశ్రియోః
కామపి స్వజనతాం విభావయే । కౌస్తుభామృతమయూఖయోరివ.

ఇది రామలక్ష్మణులంగని వారెవ్వరో యెఱుంగఁగోరినవాఁడై వారింగూర్చి శతానందుఁడు విశ్వామిత్రునితో పలుకువచనము.

1. మదీయులు—ఇదితప్పు. వీరు పరస్పరము స్వజనము అనఁగా బంధువులు అని తలంచెదను—అని మూలము. ఈశతానందవచనమునకు విశ్వామిత్రులవారు ‘ఈయిరువురిస్వజనభావమందు మేము సాక్షులము’ అని యుత్తరము చెప్పినారు. తదనుగుణముగానే ఆమాటపై జనకమహారాజు ‘వీరు సోదరులా’ యని విశ్వామిత్రులవారిని ప్రశ్న వేసినాఁడు. విశ్వామిత్రులవారు అవునన్నారు. ఇందువలన రామలక్ష్మణులు ఒకరికొకరు బంధువులని శతానందుఁడు తలఁచెనని విశదమేగాని, తనకు రామలక్ష్మణులు బంధువులని తలంచినాఁడనుట పరిహాసనీయము. 2. మదీయులను నుడువును కౌస్తుభామృతకరోపమానము వెక్కిరించుచున్నది. కౌస్తుభామృతకరులు శతానందునికి బంధువులా? ఈమదీయశబ్దముచే పంతులవారికి స్వజనశబ్దార్థము తెలియలేదనియు మూలశ్లోకము ఇంచుకేని బోధపడలేదనియు, విశదముగదా. శ్లోకతాత్పర్యము.—కౌస్తుభామృతకి

రణుల కెట్లు వట్టియన్యోన్యబంధుత్వము గలదో అట్లే ఈయిరువురికిని ఒకరితో నొకరికి అట్టిబంధుత్వముకలదని వీరి యుదారరూపసహజసౌహృదశ్రీలచేత నూహించుచున్నాను;—అని. 3. ఇట రామలక్ష్మణులు అన్నదమ్ములగుదురని శతానందునియూహగాని తనకుబంధువులని కాదు. కౌస్తుభచంద్రోపమానముచే ఆభ్రాతృభావము లభించుచున్నది. కౌస్తుభచంద్రులిరువురును సముద్రపుత్త్రులేగదా, అందుచే భ్రాతలే గదా? ఉదారరూపసహజసౌహృదశ్రీలు కౌస్తుభామృతకరులందును గలవు. రూపమున సంశయము లేదు, సౌహృదము ఇరువురును ఒండొరుం బాయనోపక హరియెడనే (ఒకచోటనే) ఒకండు వక్షంబునను ఒకండు వామనేత్రంబునను నెక్కొనుటచే తెలియుచున్నది. —4. పద్యములో రూపసౌహృదములు రామలక్ష్మణులకుమాత్రమేచెప్పఁబడినవి. కౌస్తుభామృతకరులకు లేవు. 5. అలకౌస్తుభామృతకరులయందువలెను—వలెశబ్దయోగమందు సమాసముగదా? విభక్తిలోపముగదా? 6. కరకురిదిగ—పద్యము పాడుచేసినవిధము కరకరిదిగ! మూలమును ఇట్లు నాశనముచేసినవారికి సంస్కృతము తెలియుననియు తెలివిగలదనియు ఒట్టుపెట్టిచెప్పినను నమ్మఁదరమా?

[3] స్వవర్ణకాంతిన్ జితచంపకోత్పలుల్ । సువర్ణనీలోత్పలసుందరచ్ఛవుల్
905 తపంగనేత్రోత్సవదానదక్షిణుల్ । ప్రవీణులీలక్ష్మణలక్ష్మణాగ్రజుల్.

1. స్వవర్ణకాంతిన్ జితచంపక—[తనవర్ణశోభచేత జయింపఁబడిన...] ఇట్టి యన్వయము తెలుఁగుభాషలో కలదా? 2. ప్రవీణులు—వీరు ఆగంతుకులు అపరిచితులు, వీరిప్రావీణ్యము శతానందుని కేమియగపడినది? 3. సులక్షణా అను మూలమున కీచొప్పు, మూలమునకు ద్వాత్రింశన్మహాపురుషలక్షణములు గలవారని తాత్పర్యము. ఈ యతిప్రాసలబాధ నెట్లుతప్పించుకొందుము? 'సులక్షణుల్లక్ష్మణలక్ష్మణాగ్రజుల్' అని వీరేల లవప్రాసము సులయతియు వేయరు? ముద్రణములు దొరకవా వీనిని సాధించుటకు? లవప్రాసమునకు,—

క॥ నావుడునందమహీపతి । కేవెరవునబ్రహ్మహత్య యేతెంచెదుదిన్
శ్రీలలితుండుబహుశ్రుతుఁ । డేవెరవునఁబరిహరించె నెఱిఁగింపుదగన్.

విక్రమార్కచరిత్ర 62 (34).

ఇఁక సులయతిలో ఉకారాకారమైత్రికి,—

తే॥ అబ్ధిమథియింపనుక్కటనవతరిల్లు । నాఁటనెరివొందుచాడ్పుననవవనవర్తు
లక్ష్మిఁదిలకింపమదికినుల్లసనమొసఁగు। మందరంబునమున్నెనునుమయుఁగూడి.

పాండురంగమాహాత్మ్యము 67 (208).

చతుర్థపాదము గనుఁడు. మఱి సలలయతిమైత్రికి,—పారిజాతాపహరణములో తుది

భాగమున ఒకశార్దూలములో శ్వర్వలకు ప్రాసమైత్రి పడియున్నది కనుఁడు. శరలకు ప్రాసమైత్రియే యంగీకార్యమైనపిమ్మట యతిమైత్రి కాక్షేప మేమి? శరలసామ్య ముచే సలలకు మైత్రిసిద్ధము. లరమైత్రికి ప్రవీణు లీలక్ష్మణలక్ష్మణాగ్రజులే ప్రమాణము.

రాముఁడు.—[జనాంతికముగ] వత్సా యుక్తము. ఇతఁడు సకలగుణవిశదుం
906 డు తండ్రివలె వినఁబడుచున్నాఁడు.

ఈ ఘంటాటు వాక్యమునకు తెలుఁగు—"వత్సా, నిజముగా సకలగుణవిశదని నాయనను గావలయు కొనియాడుచున్నారు."

3౮ - వ పుట.

లక్ష్మణుఁడు—ఔను. మఱి తఱుచుగఁ బొగడఁబడియెడు.

907 ఈలాట్టు ఆశీరర్థకమయగుంగాక. అయినను అర్థనిశ్చయము లేదు. "ఆహా! మఱలం బొగడుదురుగాక!" అనిన వివక్షితార్థమువచ్చును.

విశ్వామిత్రుఁడు దశరథునిప్రభావమును జనకునిమ్రోల నుతించుట.

శా॥ వ్యాళోద్యద్భుజ దండఖండితధను ర్వ్యాపారమేవానికిన్
[11] 918 లీలామాత్రముగా నడంగనసురీలీలావతీభ్రూలతల్
పౌలోమీకరజక్షతాంకితమునా వాస్తోష్పతిక్షేత్రమా
కాలంబందు నసృగ్విపాటలరుచిం గాంచున్సిరిం గ్రచ్ఛఱన్.

మూ.—యస్యోద్యద్భుజ దణ్డచణ్డిమలస త్కోదణ్డ లీలాయితైః
నిష్పీతే దనుజేన్ద్రచన్ద్రవదనాభ్రూవల్లరీవిభ్రమే
లక్ష్మీమస్రవిపాటలద్యుతిమయీ మాలమ్బతే కేవలం
పౌలోమీకర జాఙ్కురవ్యతికరా దాఖణ్డలీయం వపుః.

దీనియర్థము—(దశరథుని) బాణలీలలచే నసురేంద్రస్త్రీల భ్రూవిభ్రమములు నిశ్శేషముగాఁ ద్రాగఁబడఁగా [ఇతనిబాణలీలలు అసురేంద్రస్త్రీలకు వైధవ్యము కలిగింపఁగా, అనఁగా అసురాధిపులనెల్లం జంపఁగా] దేవేంద్రునిమేన యుద్ధలభ్యములయిన నెత్తురుగంట్లకు బదులుగా శచీనఖలబ్ధములయిన యెఱ్ఱగీఱలు శోభిల్లుచుండును. [అనఁగా, ఇంద్రుఁడు తనశత్రుల నీరాజు సంహరించుటచే తాను యుద్ధప్రసక్తి యెఱుంగక తనభార్యతోఁ గ్రీడించుచు సుఖముండును. అట్టిమహావీరుఁడు ఈదశరథ మహారాజు అని తాత్పర్యము]. ఈయర్థమేమయినం బద్యములోఁ గలదేమో చూతము. అసురీ లీలావతీభ్రూలతల్—మూ.దనుజేన్ద్రచన్ద్రవదనాభ్రూవల్లరీ విభ్రమే—1. అ

ఈపద్యము పనికిరాదు.

మ॥ చెలఁగంగా నెవఁడింద్రశత్రువిజయశ్రీతోడనే యీడ్చె మౌ
[20] ర్వీలతన్ భూవలయంబుతోడనె ధనుర్బింబంబు దోర్మండలిన్
952 నలిఁ దాల్చె న్మది వేల్పుఱేఁడు విపచంటం గన్న గోర్వంకనే
లలితంబున్నపముఞ్ శరాసనముఁ గేలం గాముపోలుంగదా.

ఇదియు దశరథపరాక్రమవర్ణనమే. పూర్వభాగ మనన్వితము.—ఎవఁడు ఇంద్రశత్రువిజయశ్రీతోడనే మౌర్వీలత నీడ్చి చెలఁగంగా—అని యన్వయక్రమము. ద్వితీయపాదమున నన్వయము లేదు. 'ధనుర్బింబంబును ఈడ్చి చెలఁగంగా' అని యన్వయమేని భూవలయంబు నీడ్చి యనియు లభించును. 1. భూవలయము నీడ్చు టన్నట్టియసంబద్ధము. [భూవలయ ధనుర్వలయములను] 2. బిభ్రతి — ధరింపఁగా ననియున్నది; అత్యంతావశ్యకమైన ధరణమను త్యజించుట వింతగానున్నది. ఉత్తరార్ధము మూలవిరుద్ధము.— ఇంద్రుఁడు తన 3. మదిలో నఖక్షతమును దాల్చునేగాని చేత శరాసనముం దాల్పఁడు, అని యిట నుత్తరార్ధము. మూలములో, శచీకుచకుంభములయందుం దాఁ జేసిననఖక్షతముం గాంచినవాఁడై మనస్సులో [సాదృశ్యోపస్థాపితమైన] 4. ధనుస్సును దాల్చునేగాని కేల [ధనుస్సుం] దాల్పఁడు;—అని భావము.

మూ.— యస్యైన్ద్రారివిజయశ్రియా సహ ఝటి త్యాకృష్యమౌర్వీలతాం
సాకం భూవలయేన చాపవలయం దోర్మణ్డలే బిభ్రతి
పౌలోమీకుచకుమ్భసీమని రహః పశ్య న్నఖాఙ్కం నవం
ధత్తే చేతసి కేవలం న తు కరే కోదణ్డ మాఖణ్డలః.

ఎవనిదోర్మండలము ఇంద్రారిజయశ్రీతోఁగూడ అల్లెత్రాటిని లాగి, భూవలయముతోఁగూడ ధనుర్వలయమును ధరించియుండఁగా, ఇంద్రుఁడు ఏకాంతమందు శచీకుచకుంభ సీమయందలి తననూతననఖాంకమును గని మనస్సులో ధనుస్సును దాల్చునే [నఖాంకసాదృశ్యముచే ధనుస్సును స్మరించునే]గాని చేత ధనుస్సును దాల్పఁడాయెను; అనియర్థము.— పంతులవారు బిభ్రతియనుటకు 5. చెలఁగంగా అని, యస్య అనుటకు 6. ఎవఁడు అని, వ్రాసికొన్నారు. 7. ఆకర్షణభరణములకు దోర్మండలము కర్త యని యెఱుంగలేకపోయినారు. వానికి దశరథుని కర్తగా చెప్పుటకన్న 8. తద్బాహువును కర్తగా చెప్పుటయందుఁ గలస్వారస్యము మహాకవులకే తెలియును.

అనవేమ మహీపాల స్వస్త్యస్తు తవ బాహవే
ఆహవే రిపుదోర్దణ్డచన్ద్రమణ్డలరాహవే. శ్రీనాథుఁడు.

పంతులవారు దోర్మండలేపదమును 9. అధికరణసప్తమిగాఁగొని, తప్పుపై తప్పుగా యస్యషష్ఠిని [యశ్చేన్ద్రా]ప్రి] ఎవఁడని ప్రథమగా మార్చుకొని 10. బిభ్రతి పదమున కర్థము తెలియక పూర్వార్ధమును తగులఁబెట్టినారు. పంతులవా రిపుడుమే ల్కాని 'ధనుర్బింబంబుదోర్మండలి' నొకటియే సమాసముగా వాదించి ధనుర్బింబము తోడిదోర్మండలి యని టీకించి మఱియుమఱియు రసాభాసముచేయుదురో చూతము! 11. ఇతనిబాహువు ధనుస్సుందాల్పఁగానే భూవలయము ఆబాహువు నాశ్రయించినది, మౌర్వి నాకర్షింపఁగానే అసురజయశ్రీ వచ్చి సేవింపందొడంగినది, యను కార్యకారణబోధనాస్వారస్యము పద్యమునం దెందు చూతము!—పద్యమును దిద్దిపెట్టెదను.

చెలఁగెన్ వేనిభుజంబు లింద్రవిమతశ్రీతోడనే యీడ్చి మా
ర్వీలతన్ భూవలయంబుతోడనె ధనుర్బింబంబునుం దాల్చుచున్
నలిఁ దాల్చె న్మది వేల్పుఱేఁ డువిదచంటం గన్నగోర్వంకచే
లలితంబు న్నవమున్ శరాసనముఁ గేలం గాదు పోలుంగదా.

12. ఝుటితి—త్యక్తము. 13. భూవలయ చాపవలయ అని రెంటను వలయశబ్దప్రయోగము చేసినస్వారస్యము నరయుఁడు; అనుప్రాసమాత్రముగాదుసుమా? 14. ఉవిదయే మేలో పౌలోమియే మేలో ఊహింపుఁడు. 15. చంటన్ మేలో కుచకుమ్భసీమని మేలో! 16. పోలుంగదా—ఊకవనము దీనికి కర్త.

మౌర్వీలతన్—ఇట్టిసమాసము తెనుఁగునం గుదురదు. తెనుఁగునం గర్మధారయంబు త్రికస్త్రీ)ముగంతధాతుజవిశేషణ పూర్వపదంబయియుండును. పంతులవారు దీనిని ఆర్ష మందురో, పార్వతివామభాగముపలె సాధింతురో! 17. కష్టములలో కష్టముగా వ్యస్తపదములనుగానే కొందము, సామానాధికరణ్య ముద్భావింతము, దానికి సాదృశ్యమును టీకింతము. 18. లతన్—పంతులవారు లలిన్ అన్న మేలుగానుండును, నలికి ఉద్ది కుదురును.—19. రహః—త్యక్తము. 20. నవమున్—దీనిని గోర్వంకకే విశేషణముచేయవలయు, శరాసనమునకుఁజేసి ప్రయోజనములేదు. ఆయుద్ధకాలములో నిశ్చింతగా క్రీడాపరుఁడై యుండుటను తెలుపును. ప్రాఁతనఖాంకము దానిం దెలుపదు. పంతులవారికవనములో అదృష్టవశమున నవము గోడమీఁదిపిల్లిగానేని కుదిరినది. ఆపిల్లిని ఇట్లు గోడమీఁద నుంపఁగూడదు. దానిని వంకపైకి దుమికింపవలయును. గోర్వంకనే అనఁగా గోర్వంకచేతనే అని యర్థమని యిపుడు వాదింపరా? అట్లేని ఆతృతీయార్థము నిట్లు పందిటపై దాఁపనేల? అదియే యుద్దిష్టమేని గోర్వంకచే అనియే చెప్పకొనియుందురు. గీర్వాణవాణీపరిచయ కవితాతత్త్వవేదనములు ఏపాటివో బోధపడుచున్నవా?

జనకుఁడు.—పుత్త్రావలోకనశీతలములు రెండు దశరథునికి దృక్కులా? ఈ
953 జాతెంటాటుభాషను తెనిఁగింతము. అహా! దశరథునిరెండుకనులును పుత్త్రావలోకనశీతలములు!

౩౯ - వ పుట.

రెండవహానివలెనుండు ఖండపరశుకోదండముచే—ఇది జనకుఁడు విశ్వామిత్రు
954 నితో తదీయ వక్రభాషితమునుసూచి చెప్పినమాటలోనిది. మూ. [భగవన్ అనేన భవతో వక్రకమనీయేన వాగ్విలాసేన] ద్వితీయేనేవ హరకార్ముకేణ [కిమపి కౌతుకితోఽస్మి.]—రెండవహరకార్ముకమో యన నొప్పుచున్న [మీవక్రభాషితముచే]...అన్నం దెలుఁగగును.

1. పదబిడప్రాసము.

మ॥ ఇదదేయెద్ది సురాద్రిగంబరఁగె విల్లెత్తంగదుస్సాధమెం
దొదవెన్నారికఁబన్నగేంద్రుఁడిషువై యొప్పెందెగోవిందుఁడున్
[16]
970 మృదుచేవంపుగవంపఁబడ్డదియునై యిష్వాసతత్యున్నతిన్
గదిరెంగ్రాలెఁబురాంగనాశ్రుపుల వానన్ శాక్రమైశంబునై.

2, 3. కదిరెన్,—క్రాలెన్—ఈరెండుక్రియలకుం గర్తలేదు, 4. వంపఁబడ్డదికి విశేష్యములేదు. మధ్యలో ఎందుశబ్దపరామృష్ట మగుటచే, దానిని దాఁటి ఎద్దిశబ్దము వీనికడకు రాఁజాలదు. విభక్తివిపరిణామ మని యొకటి వినియుందురుగాన, ఇటు విభక్తివిపరిణామముచేసి ఎందుశబ్దమునే ఎది యని నన్వయించుకొనరాదా యందురు. ఉపాయమే; దానినే యాశ్రయింపక ఎందుకు అంటిరేల? 'ఎత్తంగదుస్సాధమౌ నొదవెన్' అన్నం జాలునుగదా? ఈకుయుక్తి వలదు. 5. 'ఇది అమర్త్యగాహకార్ముకము ఎద్ది సురాద్రిగంబరఁగె...' అనియిట్లు అన్వయక్రమము వాక్యక్రమమును రావలయును. అదితో చేరవలసినది దుర్విగాహకార్ముక మనుమాట, దానిని ఎద్దితోడివాక్యముకడుపులో వేయుట సరిగాదు. ఇదిశబ్దమే దిగివచ్చి కదిరె క్రాలెలతో నన్వయించునన్న, ఆపక్షమున అది యెద్దులను ఎందును ఎత్తివేయునది. అన్వయసారళ్యముం గోరుదురేని మూలముం గనుఁడు.—

మూ.—ఏతత్తద్దుర్విగాహం తుహినగిరిమయం కార్ముకం యత్ర జజ్ఞే
మౌర్వీ దర్వీకరాణాం పతి రుదధిసుతానాయక స్సాయక శ్చ
దోర్దణ్డై శ్చణ్డిమాశే ర్నత మపి య దభూ దున్నతం కార్ముకాణామ్
బాష్పామ్భోవృష్టయే చ త్రిపురమృగదృశా మైశ మప్యైన్ద్రమాసీత్.

6. సంకుచన్మధ్యమ—సతతశబ్దమునే ప్రయోగించి యున్నచో నది మహోన్నత మను విరోధాభాసార్థవిరోధము స్ఫుటముగాఁ జేసియుండు. ఇపుడది స్ఫురించుట సులువు గాదు. 7. శాక్రమైశంబునై—ఐశత యనుశబ్దము శాక్రత విహితము. విరోధాభాస మందు తాత్పర్యము. మూఁడును ఇట వ్రుండినవి. పురాంగనాశ్రువులవానచే నైశమయినట్లు ఇటం జెప్పఁబడినది. ఇది యయుక్తము. ముందే అది ఐశము, వానచే శాక్రమైనది. ఐశమయ్యును పురాంగనాశ్రువులవానచే శాక్రమైనది అని యుండవలయును. ఐశత్వము పురాంగనాశ్రువులవానకొఱకే కలిగినదని వాద మేని మూలమున ఐశం చైన్ద్రం చాసీత్తని జయదేవుని దిద్దుడు. విరోధాభాసకు సున్నకెట్టుడు. 8. ఆపినద్ధమునకు సున్నచుట్టెవంతులవారు విరోధాభాసమునకు సున్న పెట్టనే పెట్టినారు. ఒకరియుపదేశమునకు వారేల వేతురు? మఱియు వానచే శాక్రమైనదనిమూలము; 9. వానచే అనుటచే ఆయర్థము ధ్వంసితము. 10. ఇష్వాస తయ్యున్నదె—మూలోక్తనిర్ధారణార్థ మతుసనంబడుటయు, తతి యొకటి ఎక్కువగా చేరుటయు రెండువిశేషములు. 11. సురాద్రిగం బరఁగె—తుహినగిరి మయ మని మూలము. జయదేవుఁడు ఈనాటకంబున ఈవిల్లు హిమాలయమనియే పల్మాఱు చెప్పినాఁడుగాని మేరువనలేదు. వీరేల మార్చిరి? మార్చినవారు అంతటను మార్చి కారణమేని చెప్పిరా? లేదు. దీనితర్వాతిపద్యములో తుహినాద్రియే యనిరి. "తుహినప్రాతాప్తి". 12. మయమనుటచే నిపుడును ఈవిల్లు తుహినగిరియే యని దీని దువ్విగాహత సమర్థింపఁబడుచున్నది. 13. పరఁగె—పూర్వము తుహినగిరిగా నుండినది యనుటచే నిపుడు నిస్సారమైనదని యర్థము లభించుచున్నది. మొన్న సీమె పతివ్రత యన్నయెడల, నిన్నటివిశేషము వేఱే చెప్పనక్కఱలేదు. కాన పరఁగె నను భూతము నుచ్చాటనచేయవలసినది. 14. దోర్దండములకు బదులు చే వంపుగ ననుట బాగుగాదు. 15. చంద్రమౌళినిగుఱించి మఱియొకచో వ్రాసెద. 16. బాష్ప ప్రస్తావమందు మృగపృక్షద నిర్దేశ స్వారస్యమునకు ౧౦౭-వ పుటం గనుఁడు. పద్యము నిట్లు మార్చిన కొన్నిదోషములు తొలఁగును, ప్రాతిస్విక చిహ్నములు మాత్ర మట్లే యుండును.

ఇదె యావిల్లు హిమావనీధరమయం బెత్తంగ శక్యేతరం
బౌదవెన్నారిగనొంపహీంద్రుఁడిషువై యొప్పెన్ రమానాథుఁడున్
ఎది చాపంబుల నున్నతంబె నతమై యీశానుదోశ్శాఖలం
దెది యైశానము యైంద్ర మయ్యెఁబురలోలేక్షాశ్రువార్యప్లుతిన్.

'ఇషదేశేయొద్ది' యను బాలబిభీషికయుం దొలంగినది.

971 విశ్వా.—ఎఱుఁగుదున్నానుగదా—ఎఱుఁగుదునుగదా యనిన తెలుఁగను. సందర్భము నెఱిఁగి గ్రహింపుఁడు. "భగవానుఁడా యెఱుఁగవేమి?" యని జనకుఁడు వైవస్త్యము చెప్పఁగా దానికి విశ్వామిత్రుఁడు చెప్పినయుత్తర మిది.

౪౦-వ పుట.

972 "క్షైత్రేం ద్రసారంపవా"—పద్యముతుద; పా—తలవిసరు.

[8] క. మారీచమారిచవరుఁడము । క్రూరసుబాహునికిదుష్ట ఘోట్టాణంబున్
980 ఘోరముతాటకకుఁగా । గ్రాపాలిలక్ష్మణుకర మందనువుముమున్.

1. ఘోరము—ప్రా. 2. ఏమిసమంజసస్థానము! ఇట దానిఘోరతం బేర్కొన్న నేల? రామప్రథాపవర్ణనపరమేని జయదేవోక్తవిశేషణములలో నీయభిప్రాయము లేదా? అంతకన్న నిందు స్వారస్యముగలదా? 3. పా—ప్రా. ఈమాట యిట అత్యంతాగ్రాహ్యము. దీనివలన ఈపద్యమెల్ల పాడయినది. ఏమిప్రాసదారిద్ర్యము! 4. ఇది యాశ్చర్యకర సందర్భముగాదు, అవిల్లు అక్కనమనుటకుం బ్రమాణములేదు. 5. మున్—పనికిమాలినమాట, అప్రసక్తము.

మారీచమారీచరం । సుబాహోరపవాహనమ్
న్యస్యతాం లక్ష్మణకరే । తాటకాతాడనం ధనుః.

మూలపుస్తకములందలి యీపాఠములోనే తప్పున్నది. 6. రామధనుస్సు మారీచుని విశ్వామిత్రాశ్రమములో చంపలేదు. 7. సుబాహువును [అపవాహనమ్] అవలికి విసరివేయనులేదు. మారీచుని సముద్రములోనికి విసరివేసినది, సుబాహువును చంపినది. లేఖకులును పాఠకులును మూలము నట్లు మాపినారు. ఇట్లుండనగు.

సుబాహుమారీచరం । మారీచస్యాపవాహనమ్
న్యస్యతాం లక్ష్మణకరే । తాటకా తాడనం ధనుః.

సుబాహువును చంపనేర్చినదియు, మారీచుని పాఱవేసినదియు, తాటకంగొట్టినదియునగు ధనువును లక్ష్మణునిచేత నుంచుము. ఈనాటకమందు సుబాహువు మఱల రాలేదు, మారీచుఁడు పంచమాంకమందు వచ్చినాఁడు, కాన సుబాహునికే మారి, మారీచునికే అపవాహనము. 8. అపవాహనమనఁగా పంతులవారు దుష్టఘోట్టాణమని వ్రాసినారు. అట్లే అపహాయము, అపమనుష్యుఁడు, అపకన్య, ఇట్టివ్యవహారము దుష్టహయాదికములకుం గలదా? యమసదనమున వైచినదని స్వారస్యము కల్పింతురు గావలయు. అబ్బ! ఏమి సాహిత్యము!

వాయవ్యాస్త్రై స్ఫుటితకరణిరా లమ్భన స్తాటకేయః
ప్రాప్తోఽవ స్మరణమసుభి ర్విప్రయుక్త స్సుబాహుః
కృత్తోత్సృష్టా భువిచకరుణా శ్చర్యబీభత్సహాస
ప్రాసక్రోధో త్తరరసమృషిభి ర్దృశ్యతే తాటకేయమ్.　　　మురారి.

వాతాస్త్రయోగా ద్ధరణీధరాభం యస్తాటకేయం తృణవద్వ్యధూనోత్
హన్తా సుబాహో రపి తాటకారిః స రాజపుత్త్రో హృది బాధతే మామ్.
[భవభూతి.

మారీచనీచమపి రాక్షస మాశరవ్యా
శ్రీ పక్షజేన రఘునాయక సాయకేన
మత్స్యైరయోనిధి భయేన నిమగ్నమూర్తి
ర్ద్వేషం పుపోష జలమానుష నిర్విశేషమ్.
సుబాహు రాహవోన్మత్తః కృత్తః కాకుత్స్థపత్త్రిణా
మునీనా మఖభ్రేతః ప్రేతనాథాతిథిర్యయౌ.　　　భోజ.

విశ్వామిత్రుఁడు.— ఎట్లిదిమీకవిదితము ? ఎందువలనననఁగా, సీతనిచేత.

[5] క॥ పొందిధనుర్నిగమములాగి । ప్రమందించినిశాచరులశరంబులచేతన్
985 బొందుగమఖరక్షయెనా । కుందనఁగావింపఁబడియెగురుదక్షిణగాన్.

1. పొందుగన్—ప్రా. 2. తగన్—ప్రా.

మూ.— ప్రాప్య చాపనిగమా నితః క్రమాత్ । సంప్రతాప్య విశిఖైర్ని శాచరాన్
అస్మదీయమఖరక్షణక్రియా । దక్షిణేన గురుదక్షిణీకృతా.

3. ఇతః = నావలన, త్యక్తము. 4. అస్మదీయ (మఖ) = నాదైన (యజ్ఞము), త్యక్తము 5. దక్షిణేన = ఉదారునిచేత, త్యక్తము.— ఇది రామునిగురించి విశ్వామిత్రులవారు జనకునితో పల్కుట. పొంది, ప్రమందించి, కావింపఁబడియె.— ఈమూఁటిని కర్మార్థకములం జేసికొనినను మూఁటిని కర్త్రర్థకములంగాఁ జేసికొన్నను ఇంతకన్న బాగుగానుండును. కర్మార్థక ప్రయోగ మంత బెల్లమేని,

పొందఁబడె ధనుర్నిగమము । ప్రమందింపంబడి రలుగుల మానినిదిండుల్
పొందుగ మఖరక్షయెనా । కుందగఁ గావింపఁబడియె గురుదక్షిణగాన్.

అని మార్చుకొనవచ్చును, కర్మార్థక మంతబెల్లముగాదేని పద్యమంతయు నున్నక్షేయుంచి "కావింపఁబడియె" ననుపదమును "కావించినాఁడు" అని మార్చుకోవచ్చును.

జనకుఁడు.—ఎట్లు? ఏమి? ఈ రావణారుండు కుమారుండు?—రాముని జూచి
986 జనకుఁడు విశ్వామిత్రునితో చెప్పుట.—కడమయన్ని విషయము లట్లుండ 'నీఁడు' అన్నంతమాత్రమున రాముఁడు విశ్వామిత్రులవారు లేకున్న జనకరాజును ఏగతి పొందించి యుండెనో? ఏమి పంతులవారి యౌచిత్యజ్ఞానము? 'ఇతఁడు' నియేని వ్రాయరాదా? మఱి యీవాక్యమును ఇట్లు ప్రశ్నగా తనుపఁబెట్టక, ఎట్లు! ఈ రావణారుండీ కుమారుండు! అని యాశ్చర్యపడిన నెంతబాగుగా నుండును. శివశివా! సర్వనామములను పృథక్కరించి మీరు ఈ గ్రంథమునెల్ల నేమి యసహ్యముచేసినారు!

జనకుఁడు.—ఇది యనువృత్తము. వత్స రామభద్ర గుర్వాజ్ఞ యనుష్ఠింపఁబడుఁ
987 గాక.—ఇదియనువృత్తము.—మూ. ఇద మనువృత్తమ్. 'ఇదె యనువృత్తము' అనిననేగాని దీని యర్థము తెనుఁగున రాదు. మంచితెనుఁగు గావలయునేని "ఇదెయనుసరించితిని" అనుఁడు.

౪౧-వ పుట.

ప్రతీహారి—[ప్రవేశించి] ఒకయుఁడుటువిన్నవింపఁబడుచున్నాఁడు, హజార
[2] ము మొగసాలఁబబువుఁ జూడవేఁడియేఁడో యొక పాఱుఁడున్నాఁడు. అం
989 దువలన రావచ్చునా?

జనకుఁడు.— ప్రవేశింపవచ్చును.

ప్రతీహారి—[పయలువెడలి బాలునితోడఁ బ్రవేశించుచున్నాఁడు.]

1. అందువలనరావచ్చునా?—మూ. తత్కిం ప్రవేశ్యతామ్?=అతనిం బ్రవేశపెట్టుమని యాజ్ఞయా? ఇది పంతులవారిభాషలో "అందువలనం బ్రవేశపెట్టఁబడవలసినవాఁడా?" 'అగును. ఇవు డున్నదియన్నట్లు ఏమర్థ మనఁగా,— నేను లేనియెడల అతఁడు అచట నేమేనితప్పించునో, కాన, అతనిని హజారములోనుంచి నేనిచటివచ్చుట తమకు సమ్మతమా, లేక, అచటనేయుండు మందురా?— అని. ఇది ముఖ్యముగా అందువలనయొక్క స్వారస్యము. పంతులవారికి అంతట ప్రాణప్రదమైన కర్మార్థకప్రయోగము ఇచట నేలపనికిరాకపోయినది? ఇట దానిని సరిగా నాశ్రయించియుండిన నీయపార్థము స్ఫురింపదు. 2. ప్రవేశింపవచ్చును—మూ. ప్రవేశ్యతామ్, ప్రవేశపెట్టఁబడుఁగాక. ఇటనుంగూడ కర్మార్థకమును మానుట అపార్థమునకే. కర్మార్థకప్రయోగముచే "నతనిని నీవు తోడితెమ్ము." అని భావమేర్పడుచున్నది. కర్త్రర్థకముగాఁ బ్రవేశింపవచ్చుననుటలో తోడ్కొనిరమ్మను నర్థము లేదు. మూలములో ప్రశ్నోత్తరముల రెంటను తోడ్కొనివచ్చుట యర్థమగుచున్నది. రాచనగరులోఁ బ్రతీహార్యాదులు తోడ్కొనిపోయి దర్శనముచేయింప

గాచో ఆగంతుకుఁడు ఎట్లు సన్నివేశ మెఱిఁగిపోయి రాజు నెఱింగి కాంచును. ప్రతిహారితోద్వాహ మనావశ్యక మని పంతులవారికి తోఁచినందోఁచెఁగాక జయదేవుఁడు తదావశ్యకతను "బాడబునితోడఁ బ్రవేశించుచున్నాఁడు" అను నీతర్వాతి వాక్యమునం దెలుపుకొన్నాఁడు. రసికు లెఱుంగుదురు.

బ్రాహ్మణుఁడు.—ఆసనమేల నేనుసందేశహరుఁడను గదా, దాని వినుము.

[3] 992 1. దాని నన దేనిని? సందేశముననఁజనదు. ఇట్టిసమాసగతమును సర్వనామము పరామర్శించుటసరిగాదు. మూ. అల మాసనేన సందేశహరః ఖల్వహం త దాకర్ణయ. పంతులవారికి 2. 'తత్' అనఁగా అర్థము తెలియలేదు. 'కాన' అని యర్థము; 'దాని' అని గాదు. 3. సందేశము పుంలింగము, తత్తు నపుంసకము; ఆభేదమేనియుం దెలియలేదు. జోరా సాహిత్యము!

శా॥ క్షత్రస్త్రీకులకజ్జలోరువిషము న్జాలంగమున్గ్రోలితా
[15] 1007 నీత్రైలోక్యముఁజేసితెల్లఁగను గీర్తిధ్ధాట్టహాసద్యుతిన్
గోత్రేశప్వాసునిఁగొల్చునిష్ఠ నెదినిక్కున్సామ్యధర్మాప్తినో
ధాత్రింబ్రాభృగురాముగొడ్డలియదే తాఁవెల్వునీక్రియన్.

మూ.—పీత్వా కజ్జలకాలకూట మఖిలక్ష్మాపాలనారీవృశాం
నీత్వా కిం చ యశోట్టహాసమహసా లోకత్రయం శుభ్రతామ్
చణ్డీశం చరితైకదేశకలనా దద్యాపి య స్సేవతే
సో వై దేవ స జామదగ్న్యపరశు స్త్వా మేవ మాభాషతే.

కొల్చున్, నిక్కున్, అనుసమాపకక్రియాద్వయముచేత వాక్యద్వయమైనది. సామ్యధర్మాప్తినను విశేషణము నిక్కుటకుమాత్రమే చెల్లుచున్నది. 1. దేనితో సామ్యమో 2. ఏధర్మములో సామ్యమో తెలియరాదు. కాన పద్య మసంగతార్థమైనది. విషపానాట్టహాసములు సామ్యధర్మ మని టీకనేయుదురేని, అందులకు గమక మేది? శివసామ్యధర్మాప్తి ననియేని చెప్పినచో ఆధర్మములు స్ఫురించును, అట్లు చెప్పమిచే ధర్మోపమానములు లేవు. కేవల వాచకోపమేయములు కలవు. వాక్యార్థ మగునా? "రాముఁడుపోలె" అనుమాత్రాన నుపమ యేర్పడునా? నిక్కుట సామాన్యధర్మము గాదు, పాదపూరణపిశాచము. "నిక్కుంవత్సదృక్త్వాప్తి" నన్నఁగొంత బాగుపడును. ఇటు దీనికొలువన నేమి? సామ్యధర్మమును బొందుటయే, అనఁగా శివకృత్యము తాను జేయుటయే, అనఁగా శివునికిం దాను పనిచేసిపెట్టుటయే. 3. కావున నిట కొలువుదెఱుగాను సామ్యధర్మాప్తి వేఱుగాను చెప్పుట సరిగాదు.

ఇట నిట్లు సమాధానము చెప్పవలయుగాఁబోలును :— క్షత్ర... కొల్చెగా' అనువాక్యములో విపర్యస్తకరణము చెప్పఁబడినది, దాన నాసామ్యమే కొలువని తెలియుచున్నది, 'నికృ... ప్తి' ననువాక్యముచేత నది యనూక్తమైనది యని. ఈసమాధానమునందు వరశువునకు తాను శిశునికి సాటి యనుననహంకారము ప్రాప్తించును. ఆయహంకారము నేస్యనేపకభావమునకు కేవలవిరుద్ధముగా నున్నది. కాన రెండు వాక్యములు చేయుట సరిగాదు. 4. మఱియు మూలములో చరిత్రైకదేశకలనాత్తని ఏకదేశమాత్రసామ్యము చెప్పఁబడియున్నది. మఱియు కలనాత్తనుట తత్కృత్యకరణరూపనేవాకథనపరముగాని సామ్యోక్తిపరము గాదు. ఆయేకదేశతను చెప్పమియు 5. అవివక్షితమయినసామ్యమును చెప్పుటయు పాడుచేయుటగాదా? "కక్షిగాననిచో రవిగాననేర్చునే" అనిపెద్ద లందురు. కన్నులయెదుట నున్నయేకదేశముం గానమి కవిలోపమునా? "గోత్రేమ్యానుఁ జరిత్రలేశసమత నైల్చి న్నదా యేదా" అని మార్చిన మఱికొంత సరిపడును.— 6. క్షత్రస్త్రీ—మూ. త్మపాలనాత్, తారతమ్య మరయుఁడు— 7. కుల — మూ. అఖిల. 8 మూలములో దృశావని యున్నది. అదియిందు త్యక్తము. "ప్రత్యర్థిసీమన్తినీ చక్షుఃకజ్జల," "నయనాఞ్జన మూర్తిశాయాః" ఇత్యాదిరీతిగా చక్షుర్వాచకపద సమేతముగా జయదేవకవిప్రయోగించిన యభిప్రాయ మెఱుఁగుఁడు. 9. ముక్—పా. వివక్షితానుకూలము. 10. మూలములో జనకుఁడు స్వల్పదేశాధిపతి యని సామంతమాత్రుఁ డని తిరస్కారమును దెల్పునై దేహాశబ్ద ముండఁగా దానికి బదులిందు ఉత్కర్షవ్యంజకమైన ధాత్రీంద్రశబ్దముం బెట్టుట మరిగాదు. 11. నీకీక్రియగా—ఈ క్రియ ననఁగా ఉక్తకజ్జలపాన త్రైలోక్యవశీకరణములచేఁ గొలుచుటను, సామ్యప్రాప్తిచేసికొంటను; అనియర్థము లభించుచున్నది. అది వివక్షణీయముగాదు. ఈ వక్ష్యమాణమును చెప్పుచున్నది, అని వివక్షితార్థము. "తాఁ బల్కునీ కిట్లుగాఁ" అని మార్చిన నయ్యర్థము వచ్చును. 12. అదే అనుచో ఏకారమవధారణార్థక మప్రసక్తము. దానినీపూర్వార్ధమిట్లు మార్పవచ్చును, "గోత్రేంద్రా భృగురాట్కుఠార మది నీకుం బల్కుఁ డా నిట్లుగాఁ." 13. కాలకూట మనుటకు ఉరువిషమనుట చక్కఁగలేదు. 14. ఇద్ధ—య. 15. తా, తా,—రెండేల? తడగిడతో మనియు చెప్పకోలేదేమి?

[4] 1011 జనకుఁడు—[జనాంతికముగ] అంతవఱకు జామదగ్న్యునిచేత నిజకోపాగ్నియొక్క విస్ఫులింగముతోలంగాను.

శతానందుఁడు.—ఇంతపట్ల కేమి? గంభీరభుజసారభైరవారాముఁడుగదా, రాముఁడు.

[తెలుఁగుముద్రణములో మూలము.]

జనక.—[సనాస్తికమ్] ఆఙ్గిరస ఉపక్షిప్తప్రస్తావస్సయం జామదగ్న్యేన నిజకోపానలస్య విస్ఫులిఙ్గః.

శతానన్దః. — కిమేతావతా, గమ్భీర భుజసారభైరవారామః ఖలురామః.

1. జనకవాక్యములో జామదగ్న్యేన అనునది కర్తృతృతీయ, పంతులవారు హేతుతృతీయం జేసినారు. 2. ఉపక్షిప్తః అనునది కర్మార్థకక్తప్రత్యయాంతము, దానిని తొలంగానని కర్త్రర్థకముగా తెనిఁగించినారు. 3. దానికి తొలఁగించుట యర్థముగాదు, వేయుట యర్థము. “వపుషిపథాయ తత్రతవశస్త్రి ముపక్షిప్తః” మాలతి. ‘జామదగ్న్యుఁడు ఇప్పటికి మనమీఁద తనకోపాగ్నినెరసును వేసినాఁడు’ అని యర్థము. జామదగ్న్యునికోపాగ్ని జామదగ్న్యునిచేతనే తొలంగుట యెట్లు? క్షమించితి నని తెల్పినాఁడా? 4. కిమేతావతా అనఁగా ఇంతపట్లకేమి యని యర్థముగాదు. ఇంతమాత్రాన నేమిభయము? అని తాత్పర్యము.

౮౨ - వ పుట.

జనకుఁడు.—ఆంగిరసా! నీచేతనైతము పరిశీలింపఁబడని సన్నివేశముఁగల
[5] రామునికిఁ గర్తవ్యము గలుగుఁగాత. తమ్మిపూవండతోఁగూడిన కేలుదా
1016 మరగల సీతయొక్క స్వయంవరాంగణావతరణమునకుఁ గంచుకి పంపఁ
బడుఁగాత.

1. ఇట ‘నీచేతనైతము — గలుగుఁగాత’ అనువాక్యమునకు శతానందుఁడు కూడ రామునిసన్నివేశమును బరిశీలింపలేదని యర్థమగుచున్నది. గోకంబర్షు తెనుఁగననిట్టిదే. ఏతన్మూలము,—“ఆఙ్గిరస భవతాప్యపరిశీలిత సన్నివేశస్య రామస్య ప్రత్యనన్తరీ భూయతామ్” దీనికర్థము,—ఆంగిరసుఁడా రాముఁడిచటిసన్నివేశము నెఱుఁగఁడుగావున, నీవును అతనితోఁగూడ పొమ్ము, అని. 2. సన్నివేశ మిట రామునితలమెటనున్నదో కాలెటనున్నదో, అదిగాదు. ఆయుధాగారమెటనున్నదో, శివధను స్సెటనున్నదో అది. 3. “కౌశికస్య ప్రత్యనన్తరీభవావః —” మూరారి. “ప్రత్యనన్తరః సన్నిహితః” అని రుచిపతి. పంతులవారు ప్రత్యనంతరశబ్దమున కర్థము తెలియక, కర్తవ్యము గలుగుఁగాక అని యేదో ఒకటి వ్రాసి, 4. పరిశీలనకు ఆంగిరసుని యుష్మచ్ఛబ్దము ద్వారముగా కర్తను జేసినారు. 5. ప్రత్యనన్తరీ భూయ

తాఁజూ—షవి యాంతిము గాదా? దీనికి కర్త్రర్థకత గలుగునా? అది యేని యాలో చింపవలదా?

రసాభాస మాలిని.

కరకిసలయకేలింగాంచుముక్కంటివిల్లా
[26] శరధియయుతకయాకర్షంబుఁగావింపవంతన్
1042 సరసజరసయుక్తింజాలఁగాఁగ్రాలుసీతా
తిరుచికువలయాంచద్దామసృష్టల్నిగిడ్చెన్

మూ.— కరకిసలయకేలీచారు చణ్డీశచాపే
దశరథతనయేన స్వైర మాకృష్యమాణే
రజసరసవికాసీ సీతయా పుఞ్జితోసౌ
కువలయదళదామశ్యామకాన్తిః కటాక్షః.

రాముఁడు శివచాపమును ఆకర్షించుచుండఁగా (అనఁగా అల్లె త్రాటిని లాగుచుండఁగా), సీత [ఆ చాపమున] కలువదండవంటి శ్యామకాంతియైన తనకటాక్షమును దొడిగినది, అని సారాంశము. 1. ధనుస్సు వంచినవాఁడు రాముఁడు, అమ్ము గూర్చినది సీతయు, నని చమత్కారము. రాముని ధనురాకర్షణమును సీత సాభిలాషముగాఁ జూచుచుండె నని తాత్పర్యము. కువలయదళదామ 2. శ్యామకాన్తిః 3 పుఞ్జితః అనువిశేషణములు బాణత్వస్ఫూర్తి కొఱకు. 4. ఆమెచూడ్కి ఆధనుస్సు మీఁదప్రసరించి అందు బాణమువలె నొప్పుచుండె నని భావము. 5. నీలోత్పల శరమును సూచించుటచే రాముఁడు ఆకృష్టచాపుఁడు మదనుఁడుగాను, 6. సీత అతనికి ధనువున నీలోత్పలబాణముఁ గూర్చుచున్న రతీదేవిగాను, అగపడి రని భావము. 7. రాముఁడు ఒకచే విల్లెత్తి రెండవచేత నాకర్షించుచుండఁగా సీత, 'ఎంతటి బాహుశాలులును కదల్పలేని యీధనువును ఈ ముద్దుచేతు లెత్తి యాకర్షించుచున్నవిగదా,' యని హర్షోత్ఫుల్లలోచనయై యాచేతులం జూచుచూడ్కి ఆచేతులలో ఆరినుండి లస్తకముబడి ఇందీవరబాణము వోలె నిగిడియుండె నని హృదయ మెఱుంగవలయును. "చూడు వేడుక, సీతారాములచే ముక్కంటి విల్లెక్కువెట్టుట తుద ముట్టింపఁబడుచున్నది." అని ప్రతీహారి పలుకుటయు, కంచుకి విమర్శించి విహసించి "ఓరీ! తెలిసెను. ఇం దిదిగదా!" అనుటయు [ఈ పద్యమునకు అవ్యవహిత పూర్వభాషితములు] ఇందు అనుసంధానము చేసికొన్నయెడల, రాముఁడు విల్లు చేఁదినవాఁడును సీత కోలం దొడిగినదియు నని, ఆ యిరువురిచే ధనుస్సంధానకృత్యము పూర్తి యాయెననియు ఈ పద్యముభావముగా తేటపడును. ఈ యభిప్రాయమెల్ల

దృష్టు లనుపదముయొక్క 8. లింగ 9. వచనములచేతను 10. పుంఖితశబ్దమునకు తో
డిగా ననక నిగిడ్చె ననుటచేతను ధ్వంసితమైనది. నిగుడ్చుట పుంఖితశబ్దమువలె బాణ
త్రాస్ఫోరకముగాదు. 11. కువలయాంచద్దామ దృష్టుల్—దృష్టులు వ్యస్తమా, అంత
యు నొకటియే సమాసమా. మూలములో శ్యామవిశేషణము కటాక్షమునకు బాణసా
మ్యమును సమర్థించుటకు. 12. కటాక్షశబ్ద పుల్లింగము శరసామ్య పరిస్ఫురణమునకు
అత్యంతోపకారకము. దృష్టిః అను స్త్రీలింగము తదీయస్ఫూర్తి ప్రతిబంధక మైనదని
చెప్పినాఁడఁగదా. 13. కువలయాంచద్దామ దృష్టుల్—ఈ సమాసము తప్పు.
దామమంటె దృష్టు లనియుపమానపూర్వ పదోపమేయోత్తర పదసమాసము శాస్త్రీ
యము గాదు. "కమలాంఘ్రులు" వంటిది. 14. పాదపూరణార్థమై అంచచ్ఛబ్ద
మును వేసికొనుటకన్న సమాససౌష్ఠవమునకై కువలయదామాంచద్దృష్టులు అని
వ్రాసికొనుట మేలు. 15. గాంచు—గ్రాల అనవలయును. లీలాహారు అని మూ.
లీలచేమనోహర మగునట్లుగా అని ఆకృష్యమాణే పదమునకు విశేషణము. 16. దా
నిని వీరు చండీశచాపమునకు విశేషణముచేసి చెఱిచినారు. ఇందులఫల మేమనఁగా
ఆవిశేషణము నిష్ప్రయోజన మగుటయే గాక కరకిసలయ మెవరిదో 17. సందేహ
ముకూడఁ గలిగినది. బహుశః ముక్కంటి దని స్ఫురించును. మూలముబడి ఆకర్షణక్రి
యకు విశేషణముగా నిబంధించుకొన్నచో తత్క్రియాకర్త యగురామునిదే యని
స్పష్టపడును. 18. వింటవంపన్-వంచుచుండన్—ఆకృష్యమాణే అని మూ. రాముఁ
డు వింటిని లాగుచుండఁగా సీతబాణము గూర్చెననిగదా హృదయము. వంచునప్పు
డు కూర్చుటొనరపడదు, లాగుచున్నప్పుడైననో రామునియొక్కయేచేత అల్లెత్రా
డున్నదో ఆచేత సంధానార్థము బాణ ముంపవచ్చును. 19. ఆకర్షంబు గావింప
వంపన్—ఆకర్షించుటకై వంచుటయా, వంచుటకై యాకర్షించుటయా? ఈ తగ
వు తీరుట యెట్లు? 20. మూలములో వంచుట లేదు. అహో పాదపూరణవంప
కొంపచెఱుచుచున్నది! 21. సరభసరసయుక్తిం జాలఁగాఁగ్రాలు—ఈరవంతవృ
త్తములో ఇంత యీకొండవీటిసీమ చేంత్రాటిచుట్టు రభసరసవికాసీ యనుటకుం
దెలుఁగు. 22. మూలములో ఇది కటాక్షమునకు విశేషణము. తదనుగుణముగా నిట
ఈత్రాడు దృష్టులకువిశేషమేని "సీతాతరుణి కువలయాంచద్దామదృష్టుల్" అను
మొత్తమెల్ల నేకసమాసము గావలయును. 23. ఆపక్షమున నిగిడ్చెన్ అను సకర్మ
కక్రియకు అకర్మకతాప్రయోగప్రాప్తి యగును. వ్యాకరణము చెఱుచుటగాని
భాషాసంజీవనమా యిది? దృష్టులకు విశేషణముగా నిందు ప్రయుక్తముగాదేని మూ
లానుగుణము గాదు. రభసరసవికాసీ—హర్షరసముచే [వేగముచే] వికసిల్లుచున్న

[కటాక్షము. బాణము ధ్వనితము]. 24. సరజసరసయుక్తిన్=ఇందు, స అనఁగా కూడుకొన్న, యుక్తిన్ అనఁగా కూడికచే. స=యుక్తి. ప్రకూర్పు మాటలపంపు తత్త్వవిక్షుగాని కవితాతత్త్వవిక్షుగాదు. 25. ఈ పంక్తిలో విరామ మెగిరిపోయినది. అయ్యా, ఒకటి యడిగెద. శృంగారరసమందు 26. కటాక్షమునకును దృష్టికిని హస్తిమశకాంతరము కలదా లేదా? "అపాంగస్థే తస్యయిమధుకర శ్రేణిదీర్ఘాః కటాక్షాః," "విద్ధో మ్యనేన న విషేణ న పక్ష్మలాక్ష్యా గాఢం నిఖాత ఇవ మే హృదయే కటాక్షః." "హృదయ మశరణం మే పక్ష్మలాక్ష్యాః కటాక్షై రపహృతమపవిద్ధం పీతమున్మూలితం చ." "యదాలోకస్థానే భవతి పురమున్మాదతరళైః కటాక్షైర్నారీణాం కువలయితవాతాయన మివ," ఇత్యాది కవివచ మరయుఁడు.—
ఆగ్రుడ్డి కిది మెల్లి:—

కరకిసలయకేలిం గ్రాల ముక్కంటివిల్లా
శరధి యపుడు యాకర్షంబు గావించువేళన్
అరనిడె రభసోల్లాసాఢ్యముల్ సీత యింపీ
వరవశమయమాలావామముల్ దృక్శరంబుల్.

౮౩ - వ పుట.

లక్ష్మణుఁడు.—[ససంభ్రమంబుగ] అత్యాహిత మత్యాహితము.
[ఈ క్రిందిపద్యముయొక్క కవనమునకుం దగినట్లే యీయవతారిక కుదిరినది.]

మ॥ హరినిద్రం దొలఁగించి సర్వనృప శౌర్యావార్యగర్వంబుని
[15] 1057 ద్దురఁ బొందించి దిశేభకర్ణములపాస్తంభించి తామేటిమే
టిరహిన్ స్రుంచి యుగాంతకాలఘన కోటీగర్జ నిర్జించి సం
భరితంబయ్యె వికర్షితేశ్వరధను ర్జ్యాంగోద్భవ ధ్వానమే.

1. కర్షిత—కృష ఆకర్షణే విలేఖనే చ, తుదా. ఆత్మనే. సక. అనిట్; కృష ఆకర్షణే విలేఖనే చ భ్వా. పర. సక. అనిట్; కావున కృష్ట అనవలయును. ఈ పంతులుగారికి సంస్కృతము తెలియమికిని సంస్కృతముం దెనిఁగింప నీయన యధికారి గామికిని ఈ తార్కాణ యొకండ చాలదా?

2. ధ్వానమే—ఏకారము తలవిసరు; రూపాంతరము ధ్వానమా. ఈవిసరుచేత, 3. ధ్వానమే హరినిద్రం దొలఁగించినది, ధ్వానమే గర్వంబు నిద్దురఁబొందించినది, ఇత్యాద్యన్వయపరంపర వ్యాపరించినది. 4. ధ్వానమే యని యీనిర్ధారణ ~~వేఁటి?~~ ఈపనులుచేసినది ధ్వానమా మఱియొకటియా యని యెవరడిగిరి? ధ్వానముమాత్రము

కనకమహాపుల నన్వయించి సంభావితంబయ్యె కేవలమాత్రము ధ్వానమే యన్వయించు ననుకొన్నారా?

మూ.—ద్విష్టైస్త్రిపురారేః సకలభుజభృతాం చాలయ చ్ఛౌర్యదర్పం
విశ్లిష్టా దిక్కుమ్భికర్ణాఞ్చలచలనకళాం కమ్పయ న్కార్త్యరాజమ్
ఆర్యస్తాహూంకృతైః ప్రళయఘనఘటాఘ్వానధిక్కారధీర
ష్టంకారః కృష్యమాణ త్రిపురహరధను ర్వల్లిభూ రావిరస్తి.

మూలార్థము—[ఆ]ని ప్రసు ళంగిపఱుచుచు అన్నస్తుతిచే లోంబై [అన్నపరాక్రమ మ్మును మిగులఁ బొగడుచున్నదై]. ప్రళయకాలమేఘముల గర్జితమును ధిక్కరించుట చేతే ప్రచండమై, కృష్యమాణ శివ ధనుర్వంగముపలనఁబుట్టిన ధ్వని తవిర్భవించుచున్న ది.—అని యర్థము.

పద్యము—బాహుశాలు లనుటకు నృప యని. (కర్ణాంచల) చలనకళయనుటకు పొత్తని. కార్త్యరాజును గంపిల్లఁజేసి యనుటకు రహించి యని, కృష్యమాణ[లాగఁ బడుచున్న] యనుటకు వికర్షిత [లాగఁబడిన, లేక, లాగింపఁబడిన] యని, త్రిపురహార అనుటకు ఈశ్వర యనియు—ధ్వంసితము.

5. బాహుశాలుల శౌర్యగర్వమని మూలములో బాహుబలము చెప్పఁబడినది. ధను స్సును వంచు నీప్రసంగమున బాహుబలకథనస్వారస్యమును గ్రహింపలేక వీరు బాహు బల మర్థముగానీయకుండ నృపశౌర్యగర్వంబని యల్లినారు. జనకుఁడు అసురసుర నిశాచరోరగ నరకిన్నరసిద్ధచారణులలో నెవఁడు శివధనుస్సును వంచినను సీతను వాని కిచ్చెద నని ప్రతిజ్ఞ చేసెను గావునను, బాణరావణాదులుగూడ వంపలేక యోడిరి గావు నను, వారికన్నను రాముఁడు బాహుబలాఢ్యుఁడని యర్థముగావలయునని జయదేవుఁ డు భుజభృతా మని ప్రయోగించినాఁడు. దానిని వారిలో నేకదేశమునకు నరపాలక మాత్రులకు నియమించుట రసముచెఱుచుటగాదా? బాణరావణులకన్న బాహుబలా ఢ్యులా నరపాలకమాత్రులు? ఈప్రకరణములో ఈతెలుఁగుకవివలె ఉక్తశౌర్యగర్వమనక భోజరాజు బాహుశౌర్యమే చెప్పిన స్వారస్యముం గనుండు.

రామే బాహుబలం వివృణ్వతి ధనుర్వంశే గుణారోపణం
మా భూత్కేవల మాత్మనా తిలకితే వంశేపి వైకర్తనే
ఆకృష్టం నితరాం తదేవ న పరం సీతామనోపి ద్రుతం
భగ్న స్తస్య న కేవలం క్షితిభుజాం దోస్తమ్భ దమ్భస్యచ.

బాహుబలం వివృణ్వతి—ఈమాటంగనుఁడు. దోస్తమ్భదమ్భస్య చ—ఈమాటుం గనుఁడు. "భగ్నం ధను ర్దృష్ట్వా రాజానో నిర్వాపితనిజభుజగర్వాబభూవు రిత్యర్థః"

[ధనుర్భంగము గని రాజులు తమ బాహుబలము అఱిపోయిన వారైరి]. భోజరామాయణమందు క్షత్త్రియులే నరపాలురే వచ్చినారు గాన క్షితిభుజామనుట విరుద్ధము గాదు. మహాకవివాక్కుల భావము నెఱుంగ జన్మాంతరపుణ్యము వలయును.

6. ఈకవి యేమో పొత్తుచెఱిచెనుగదా—మూలములో దిగ్గజములు తమచెవుల యంచులను కదలింపక నిలిచినవని యున్నదిగదా? అనఁగా నిర్ఘాతపోయిన యని యర్థమగుచున్నది. పొత్తుచెడుట యెట్లు? ఈ చెవి కదలక నిలువఁగానే ఆ చెవియు కదలక నిలిచిపోయెనుగదా? ఇది పొత్తేగాని పొత్తుచెడుట గాదు. పొత్తు చెడెననుటచే నిర్ఘాతపోయి జడత్వము వాల్చెననునర్థము రాలేదు. భోజరాజు ఈజడత్వమునే ఇంకొకప్రకారముగాఁ జెప్పినాఁడు. దిగ్గజములు (ఒక లెఱుఁగక) వెఱ్ఱిఘీంకారము చేసిన వని చెప్పినాఁడు. అందును ఈస్వారస్యము వచ్చియున్నది; కనుఁడు.

నవః కఠినకర్షణ త్రుటిత చాపజన్మా క్షణా
ద్దిశాం ద్విరద ఘీంకృతైః కృతహరిత్ప్రతి స్వాగతః
జగద్భ్రమణ కౌతుకో చ్చలిత రామ కీర్త్యగ్రణీ
ప్రయాణ పటహధ్వనిం ప్రథయతి స్మ తారధ్వనిః.

ఇంత స్వారస్యముగా మహాకవు లెంచినవర్ణను మీరెంత నీరసముగా గ్రహించిరో!

7. కూర్మజాతి స్థైర్యమునకు ప్రసిద్ధికెక్కినది. అట్లుండ మందరమును మోచినది భూమిని మోచుచున్నదియు నగు నాదికూర్మముమాట చెప్పవలయునా? దానిని మూలమందుంబోలె [కమ్పయన్] కంపిల్లఁజేసి యనుటలోనే స్వారస్యమో, దానిని రహిన్నెంచి యనిగాని, దానిరహిని నెంచి యనిగాని చెప్పుటలోనే స్వారస్యమో సహృదయు లరయుఁడు.

8. మూలములో త్రిపురహరధను వని యుండఁగా నిట నీశ్వరధను వనుటలో భేదము లేదా? త్రిపురహరశబ్దముచేత సూచితమైన యీచాపప్రభావము, త్రిపురదాహరూపము, ఐశ్వర్యప్రస్తావముచే లభించునా? ఈశ్వరశబ్దముచే దీనిప్రభావము మీలితమైపోయినది. మహానుభావుని వెండ్రుక యన్నట్లయినది. మఱియు నిట త్రిపురహరుని ధనువనుటకంటె త్రిపురహరమైన ధనువనియే జయదేవునిచే వివక్షితమనియుఁ జెప్పందగు. ఇది ధనుఃప్రభావము కథనీయముగాని ధనుర్ధరప్రభావముగాదు. అట్టి మహానుభావునికి దుర్బలసాధనముచేతనుంగూడ జయముకలుగును. రామక్షిప్తమైన యిషీకమాత్రము కాకాసురుని మూఁడులోకములుం ద్రిప్పలేదా? మూర్ఖుఁడు కొండయెక్కి కొలిచికొలిచి యెఱుంగుదూరములను గణకుఁడు పిడికెడు యష్టియంత్రముచేత కనిపట్టఁడా?

9. పంతులవారు ప్రకారాంతరముగా నేనియు చెప్పక కేవలనీరస మని త్యజించినది, ఆర్యశ్లాఘాగభీరః అనువిశేషణము ఎందుకట్టియలు గానియట్టి భోజభవభూతులకు ఎంతసరసముగాఁ దోఁచినదో కనుండు:—

“ఆర్యశ్లాఘాగభీరః”.—జయదేవుఁడు.

“టంకారధ్వని రార్యబాలచరిత ప్రస్తావనాడిండిమః”.—భవభూతి.

“నవః కఠినభైరవః... ప్రథయతిస్మ టంకారధ్వనిః”.—భోజరాజు.

ఈవిషయమున భవభూతి భోజరాజుల హృదయంగమవర్ణన మెల్ల జయదేవకవి సంగ్రహముగా “ఆర్యశ్లాఘాగభీరః” అని సూచించినాఁడు. లక్ష్మణుఁడు వక్తగదా? అన్నప్రభావమును చెప్పకొనఁడా? ఈపద్యమునవతారిక 10. “అత్యాహితమత్యాహితే” మనునది యొకయసంగత పాఠమునకు తెలుఁగని “ఆర్యశ్లాఘాగభీరః” అను నుత్సాహసూచక పదముచేతనే తెలియుచున్నది. “అత్యద్భుతమత్యద్భుతమ్” ను పాఠమును తెనిఁగించి యుండవలసినది. లక్ష్మణునికి భయమేమి? ఆఁడుపిల్లయా? ధనుర్భంగధ్వనివర్ణన కిదే యారంభముగదా. ఇందు రామప్రస్తావము లేనిచో ఈభంజనకృత్యమహిమ యాతనిదిగా విశేషస్ఫూర్తి యగునా? మఱి యింపలివిక్షిప్తశబ్దము అపశబ్దముగాక ప్రేరణార్థకమా? ఈప్రభావమెల్ల ఈధనుస్సును “ఛేదించిన” విశ్వామిత్ర జనక శతానంద కంచుకి ప్రతీహారులదని ఈతెనుఁగుకవి హృదయమా? ఇందు కార్యమయిన భంగధ్వానముయొక్క వర్ణనచే కారణమైన రామమహిమను వర్ణించుటయందు తాత్పర్యము. ఆధ్వనియే రామశ్లాఘాధ్వనిగా నున్నదని లక్ష్మణుని యభిప్రాయము. “ఇది ధనుర్భంగధ్వని గాదు, ఒక్కమడి నెల్లెడల నుప్పతిల్లినయార్యభుజస్తుతిధ్వని, ఆధ్వని హరినిద్రాభంగాదికమునకుఁ గారణమైనది. దాన నాలోచించుకొనుఁడు, ఎంతధ్వనియో? అంతధ్వని యెంతస్తుతియో? అంతస్తుతికి కర్మమైన యన్నభుజబల మెంతయో యూహించుకొనుఁడు, అది లోకాతీతము సుమా.” అని లక్ష్మణభావము; గాని, ధనుస్సు విఱిచినందులకు అన్నను అతనితమ్ముఁడైనందులకు తన్నును, కంచుకి కఱ్ఱతోఁ గొట్టునేమో యనియు ప్రతీహారి తిట్టునేమో యనియు భయపడి దాఁగుటకు విశ్వామిత్రులవారిని గడ్డములో చోటడుగుట గాదు. మఱియు లక్ష్మణుఁడు పోయి చూచి వచ్చినాఁడా హరి మేల్కాన్నాఁడో లేదో? ఈవర్ణన యలంకారమాత్రమేగదా? అలంకారము ధ్వన్యతిశయపరమై, తదతిశయము రామమహిమాతిశయ ధ్వననపర్యవసితము గాదేని, రచ్చసోమరిభాషితమా? కానిచో దీనికి కథానుప్రవేశప్రసక్తి యెట్లు? ఆదినము జనకులవారిచాకలి కదుండెల్లగా వస్త్రము లుదికినాఁడనికూడ నేల యిట వర్ణింపరాదు? బోనినోటి

జనక మహారాజు ఆదినము గంటకు అరపడి పొగాకుపొడుము ముక్కున బొక్కినాఁ డనియు నేల యిట వర్ణింపరాదు ? "ఆర్యశ్లాఘాగభీరః" అనునదియె ఈశ్లోకమునకెల్ల కిరీటభూతమైన విశేషణము, శ్లోకమున కెల్ల దీనియందె తాత్పర్యము. కావున, ఈ మహిమానువర్ణనమెల్ల రామార్పణ మగునట్లు తాత్పర్యస్ఫోరకముగా వక్తృత్వా హాగమకముగా మహాకవి ప్రయోగించిన యార్యశ్లాఘను త్యజించుట రసైకవిద్వేషముగానున్నది.

11. మఱియు నిందు భంగధ్వని పుట్టియుంబుట్టకముందే యీవర్ణన చేయఁబడినదిగదా [కథాసందర్భమును గ్రహింపఁగలవారి కిందు సందేహ ముండదు]. ఇట్టి తొలఁగించి, పొందించి, త్రుంచి, నొంచి యిత్యాది భూతవాచకములను క్త్వార్థకములం బెట్టి [సంభరితంబయ్యె] నిండెను అని భూతముగా వర్ణించుటయే సొంపో, మూలమునందుంబోలె. భిన్దన్, చాలయన్, క్షిపన్, కమ్పయన్ [తొలఁగించుచు, పొందించుచు, త్రుంచుచు, నొంచుచు,] ఏవం ప్రకారముగా వర్తమానవాచకములను శత్రంతములను ప్రయోగించి ఆవిరస్తి [ఉప్పతిల్లుచున్నది] అని వర్తమానముగా వర్ణించుటయే సొంపౌ. రసజ్ఞులకు నేను జెప్పవలయునా? **12.** అక్లేకర్షిత (లాగింపఁబడిన) యని క్రియాసమాప్తిద్యోతకమయిన పంతులవారి క్తాంతమునకును తదపరిసమాప్తిద్యోతకమయిన కృష్యమాణ [లాగఁబడుచున్న] అనుజయదేవుని మానప్రత్యయాంతమునకును గల జంబుకదేవలోకముల యంతరము నరయుఁడు.

13. కవి యిట మూలములో ప్రసిద్ధావస్థలను స్వభావోక్త్యలంకారముగా వర్ణింపఁదగినవానిని ఉద్దేశించినాఁడు. ఎట్లన, హరికి నిద్ర, భుజబలదర్పితునికి బజ్జబిగిసికొన్నియున్కి [అవష్టంభము], దిగ్గజములకు గజస్వభావసులభమైన చెవితుపలకదలిక, కూర్మమునకు స్వభావసిద్ధమయిన స్థైర్యము. స్వభావము దురతిక్రమముగదా? అట్టియీ స్వాభావికావస్థలను రామభగ్నధనుష్టంకారము హరిభుజబలదర్పితదిగ్గజకూర్మరాజులకు తొలంగించి తద్విరుద్ధావస్థల నాపాదించిన దని కవి,—నిద్రాం భిన్దన్, దర్పం చాలయన్, చలనకళాం క్షిపన్, కూర్మరాజం కమ్పయన్, అని, వర్ణించినాఁడు. ప్రకృతిసిద్ధావస్థనే విపర్యాసించిన దనుటచే ధ్వని కృత్యాంతాతిశయము స్ఫురించుచున్నది. తెలుఁగుకవి యీస్వారస్యము గ్రహింపమి తదస్ఫోరకముగా, 'పొత్తుఁ ద్రుంచి' 'రహిన్నొంచి' యనుటచే తెలియుచున్నది.

14. జయదేవమహాకవి మూలములో లక్ష్మణభాషణ కాలమందు వర్తమాన, ములయిన హరినిద్రా, బాహుశాలిగర్వ, దిగ్గజకర్ణచలన, కూర్మరాజస్థైర్యములను,నా

లిగించునని, భిద్యతే, వాలయతే. భిద్యతే, కమ్పయతే, అని శత్రంతధాతుకర్మలనుగాఁ జెప్పి. అప్పుడు అవర్తమాన మయిన ప్రళయజలధరధ్వానమును ఆరీతిగా అనఁగా శత్రంతధాతు కర్మనుగాఁ జెప్పక యొక విచ్ఛిత్తి విశేషమును చూపినాఁడు. ప్రకారాంతరముచేతనుంగూడ నీభేదము గూఢమై యున్నది. 15. ఎట్లన ఈనాలిగింటిలోని ప్రాకర్ష చలనస్థైర్యములు నాలుగు పూర్వావస్థలు; మేల్కొనుట, ఊఁగుట, నిశ్చలత, కంపము, ఈనాలుగు ధనుర్భంగధ్వనివలన వచ్చిన యుప్పటియవస్థలు. ఈపూర్వావస్థలుగాని ఈయుపాంత్యావస్థలుగాని భంగధ్వని కుపమానములు గావు. కనుక కవి వీనిని నాలిగింటిని ఒకవిధముగా అనఁగా శత్రంతధాతుకర్మలనుగాఁ జెప్పి, ఇట్టిదిగాక యుపమానత్వం బొరసినదైన ప్రళయజలధరధ్వానమును అభేదము తెలియునట్లుగా సమాసఘటితముగా వేఱువిధముగాఁ జెప్పినాఁడు. తెనుఁగుకవి యీసౌవర్ణ్యము నెఱుఁగక ఈభేదమును స్ఫురింపనీక [అయిదవది అవర్తమానమనియు, ఉపమానమనియు తెలియనీక] కడమనాలిగింటివలెనే ఏనవదానింగూడ [తొలఁగించి, పొందించి, త్రుంచి, నిక్కించి] భంగధ్వనికర్తృకకృత్వర్థకసకర్మకధాతుకర్మగా రచియించెను గదా. ఇది సర్వము ప్రసన్నరాఘవాంధ్రీకరణానధికారితాపాదకము గాదా.

నఙ్ప్రాసభాగ్యము.

మ॥ కను మాకర్ణముగాఁగజ్యాలతనులాగన్ వ్రేల్చిగుల్లారయం
[14] 1071 గనుభ్రూభంగము లేదు రామునికిభగ్నంబయ్యెనీశానువిల్
ఘనకంఠధ్వని లేదహంకృతిజహుంకారంబుదీర్యద్ధను
ర్గుణటంకారముతద్విభంగరవమొక్కొండెల్లెడన్నిండెడున్.

మూ.—జ్యావల్లీం లలితాఙ్గులీ కిసలయై రాకర్ణ మాకర్షతో
న భ్రూ ర్భఙ్గురతాం గతా రఘుశిశో ర్భగ్నం ధను ర్ధూర్జటేః
నాహంకార తరఙ్గితో ధ్వని రభూ త్కణ్ఠేఽస్య దీర్య ద్ధను
ష్టఙ్కార స్తు చకార తారతరళ శ్శబ్దాద్వితీయం జగత్.

ముద్దువచ్చుచున్న వ్రేలుచిగుళులతో అల్లెత్రాటియను లాగుచున్న రఘుశిశువుయొక్క బొమలు భంగురములు గాలేదుగాని ధూర్జటిధనుస్సు భగ్నమైనది. అతని కంఠమున అహంకార హుంకారము కలుగలేదు గాని విఱుగుచున్న ధనుస్సుయొక్క టంకారముమాత్రము తారతరళము లోకమును శబ్దమాత్రమయముగాఁ జేసినది.—

1. ఆకర్షతః [లాగుచున్న; ఇంకను పూర్తిగా లాగలేదు]—ఈమాటకు లాగన్ [లాగియామెను] అనియు, 2. రఘుశిశోః—[రఘుశిశువునకు] అనుటకు మాఱుగా రా

మునకు అనియు [ఇట్టి శిశుతం జెప్పుట శిశుతలోనే ఇంత వీర్యవంతుఁడే యితఁడు, ఇఁక యువయైన నెంతటివాఁడగునో యని బాహుబలోత్కర్షను ధ్వనించుటకొఱకు], 3. తారతరళీః అనుటకు తెనుఁగు మానివేసియు, నీరసీకరించినారు. రసము తగ్గించి నందులకు పూర్తికై పునరుక్తులను మిక్కుటముగా పెట్టినారు. 4. ధ్వని=హుంకారంబు, 'ఘనకంఠధ్వని లేవహుంకృతిజ హుంకారంబు'. 5. దీర్యత్=భంగ [మొందుచున్న] 'దీర్యద్ధనుర్గుణటంకారము, తద్విభంగరవము'; 6. ఆరయంగను=ప్రత్యక్షముగాఁ జూచుచు వర్ణించుచు "ఆలోచింపఁగా రామముఖమున బొమముడి లేద" నుట యన్వాయముకాదా? 7. ఇచట మూలమందు టంకారశబ్దముచే గుణధ్వని కథితమని వీరు శబ్దార్థజ్ఞానహీనులై తలఁపఁబడినారు. గుణటంకారం బొకటియు భంగరవ మొకటియు మొత్తము రెండగునుగాని వీరు చెప్పినట్లు ఒక్కండ యెట్లగును? సంఖ్యానమ తెలియని సాంఖ్యముగా నున్నది. రెండు నొక్కటిగా కలసిపోయెనని వాదింతురేని, మంచిది, కలసినవి రెండని శతానందునకు ఎట్లు తెలిసినది? మూలమందలి టంకారము ధనుర్భంగధ్వనిగాని గుణధ్వని గాదు. "దీర్యద్ధనుష్టఙ్కారః" అని యేతన్మూలమందే కలదుగదా? "శిశువపురాముని" "అయెంబూర్ణములే" "శ్రీరామా" అను మూఁడు పద్యములందును గుణధ్వని వర్ణితమైనది. "కరకిసలయలీల" యందు ఆకర్షణము వర్ణింపఁబడినది. "హరినిద్ర" "కొండగవి" "కనుమాకర్ణము" "తనరంగంతుక" అను పద్యములందు వరుసగా "ధనుర్భంగోద్భవధ్వానమే" "విల్లుండులుగాఁగఁబుట్టిన బిట్టులివు" "దీర్యద్ధనుర్గుణటంకారము" [ఇదితప్పు, ధనుష్టంకారమనియే యుండవలయును], "ఐదళమ్ఘ్యతేశచాపోల్లసత్స్వనవారాశి" అను పదములచే భంగధ్వానము వర్ణితమైనది. టంకారశబ్దము భంగధ్వానపరముగా ఈగ్రంథములోనే. ఈ "హరినిద్ర" పద్యముయొక్క మూలములో [ధనుర్భంగోద్భవధ్వానమనుటకు] "టఙ్కారః కృష్యమాణ త్రైపురహర ధనుర్భఙ్గభూః" అని ప్రయుక్తమైయున్నది. భవభూతియు ధనుర్భంగధ్వానమునకు టంకారశబ్దమును ప్రయోగించినాఁడు.

దోర్లీలాఞ్చిత చన్ద్రశేఖరధనుర్దణ్డావభఙ్గోత్థిత
ష్టఙ్కారధ్వని రార్యబాలచరిత ప్రస్తావనా డిణ్డిమః
ద్రాక్పర్యస్త కపాలసంపుటగళ ద్బ్రహ్మాణ్డ భాణ్డోదర
భ్రామ్యత్పిణ్డిత చణ్డిమా కథ మహో నాద్యాపి విశ్రామ్యతి.

8. మఱియు భంగధ్వానముతోఁగూడ గుణటంకారముం జెప్పుటయం దొకవింత యేమనఁగా, విల్లు విఱుగకున్ననేగాని గుణధ్వని పుట్టదు. కాన విఱుగుచున్నదాని గుణటంకార మనుట కేవల మవిచారితరమణీయమైనమాట. స్వోక్తివ్యాఘాత మేనియు

వాదించుకోవలెనా? 9. అహంకృతిపెనుహుంకారంబు—నీని కర్థమేమి? అనియు, హుంకృతినియు, భంగకృతినియు, ననిమూఁటివెంట నైనా ఒక్కండు? మంచి సాంఖ్యము! "ఘనకంతంబునఁ లేదు" అనిమాటుతమా యనిన 10. బాలునికి ఘనకంత మేమి? ఏం వాఁచినది? తనపెండ్లికి తానే నన్నాయి యూఁదుచున్నాఁడా? విల్లు 'పీఁకు' టకు ఘం పట్టినాఁడా? కంఠకృతిని అనిన క్షమ్యర్థమ్వత్యయంగాఁ గొండమున్న ధ్వని గల దని యర్థమగును 11. అధ్వని హుంకారము గాక మఱి యేమి? రోదనధ్వని యా? మూల శ్లోకమునకెల్ల రాముఁడు అత్యంతాక్లేశముగా ఆమహాకార్ముకమును ఎక్కుపెట్టె లాగె ననియు అది యతనిబలమునకు ఆఁగలేక విఱిగె ననియు తాత్పర్యము.

మూలములో "అక్లేశవియ నాకర్షించుచున్న రామునికి" అని, రామునే కర్తనుగాఁ జెప్పుటచే శ్రమపడినవానికి భ్రూభంగము గాలేదను వర్ణనమునవిచ్ఛిత్తి గలిగినది. 13. ఈతెనుఁగున వ్రేళ్లు లాగినవి, రామునికి భ్రూభంగము లేదు, అని యున్నది. ఇది విధ్యుక్తముగా పాడుచేయుట; పృష్ఠతాడనంబుచే దంతభంగప్రసంగముగా నున్నది. కవనము గాదా, రస మక్కఱలేదా? మూలకవి యేల రామునే కర్తనుగాఁ జెప్పెనో దానిని గ్రహింపవలదా? ఒజ్జలు లేరా? 14. నత్రాసవైభవము.

౨౨ - వ పుట.

అశ్లీలము.

[2] క॥ జనకునితనయలఁ బైకొను । ననుజులతోఁ గూడరాముఁడనువొందఁగఁ దా
1073 మనుసీతాకల్యాణం । బును గావించుకొనుఁ గాతముదనుజదలిర్పన్.

రాముఁడును అతనితమ్ములును ఉమ్మడిగా జనకతనయల నందఱిని బైకొందు రు, అని ఈపద్యమునకు—అర్థమగుచున్నది. 1. అశ్లీలార్థతాదోషము. ఉత్తరార్థ మున సీత రామునికిమాత్రమే భార్య యగు ననియు, ఉమ్మడి గాదనియు, తెలియు చున్నది. సీతను కల్యాణముచేసికొనుట యనఁగా వ్యావహారికభాషలో సీతను పెండ్లి యాడుట, సీతకు మగఁడగుట. 2. సీతాకల్యాణముచేసికొనుట యనఁగా ఆయర్థము గానేరదు, సీతకు పెండ్లిజరిగించుకొనుట, వరుని సంపాదించి అతనికి సీతనిచ్చి వారి పెండ్లికార్యమును నెఱవేర్చుట. కల్యాణశబ్దమునకు అగ్రాంథికము యైన వివాహార్థము నాశ్రయించినను ప్రయోగము సరిగానందున సీతను రాముఁడు పెండ్లియాడెనను తాత్పర్యము కనుపడ దితార్థము రాలేదు.

చతుర్థాంకము.

౨౫౯-వ పుట.

[7] క॥ మణిమయమంగళదీపము। జనకన్యపునిమండపమున జ్వలియించులలిన్
౧౦౮౦ జనుదెంచెంజండానిల। మునువిఫలాగమముగనగు మొగినెటునటకున్.

ఛా.—మణిమయమఙ్గళదీపో। జనకనరేన్ద్రస్య మణ్డపే జ్వలతి
చణ్డానిలోఽపి ప్రాప్తో। యస్మిన్ విఫలాగమో భవతి.

ఇందుత్తరార్ధము సరిగా అంగీకరింపఁబడలేదు. **1.** చనుదెంచెన్—మూలములో నిది సమాపకము గాదు. దీనిని సమాపకముచేసినదోషమున మణిదీపముతో సంబంధించిన "ఎటు" పదమునకు అసంబంధము వదలి దానికై (ఎటుకై) దీపముతో సంబంధములేని **2.** "అటు" పదముం గల్పించుకోవలసివచ్చినది. "ప్రాప్తించినదైనచండానిలముగూడ ఏమణిమయమంగళదీపమునందు నిష్ఫలాగమమగునో (ఆ) మణిమయమంగళదీపము జనకరాజుమండపమున జ్వలియించుచున్నది," అని సరియయినతెనుఁగు. "చనుదెంచినచండానిల। మును విఫలాగమముగానెముగియును దేనన్" అనిన మూలమునకు సరిపోవును. యచ్ఛబ్ద మిష్టము గాదేని "చనుదెంచెం జండానిలమును విఫలాగమముగాఁగ ముగియును దానన్" అన్నచో మూలమందలి యచ్ఛబ్దమునకు మణిమయమంగళదీపముతోఁ గలసంబంధము విశదమగును. అసంబంధము వదలించుట శ్లోకతాత్పర్యవిరుద్ధము. "జనకరాజుమంటపమున రాముఁడు వెలుఁగుచున్నాఁడు, వచ్చినపరశురాముఁడుగూడ ఇతని నోర్వఁజాలఁడు," అని సూచన. "ఏదీపమందు" అని సిద్ధముగానున్నసంబంధమును మాని 'ఎటునిష్ఫలమగునో అటుకువచ్చెను'—ఏవస్తువునందు నిష్ఫలమగునో ఆవస్తువుకడకు, లేక, ఏచోట నిష్ఫలమగునో ఆచోటికి, అని, ఏదాచోటు? లేక, ఏదావస్తువు? ఆకాశమా? పర్వతమా? అని, యూహించి యూహించి చివరకు శిరోవేష్టప్రాణాయామభంగిగా మణియమంగళదీపముకడకు వచ్చిన రావచ్చును, రాకపోయినం బోవచ్చును. మనగ్రంథముచదువవచ్చినందులకై విద్యార్థులంజంపఁగూడదు. ఈపద్యమున కలంకారములు: **3.** లలిన్, **4.** మొగిన్. **5.** విఫలాగమమునగు—ఇందలిసముచ్చయము పా. **6.** దీనిచే 'మొగినెటునటకున్' ఈభాగము అనావశ్యకమైనది. **7.** అద్భుతాన్వయము.—ఎటుతో చనుదెంచుటకు సంబంధములేదు, అటుకుతో అగునకు సంబంధములేదు. 'అటుకు' పల్లటీగొట్టి చనుదెంచుమీఁదపడవలయు.

పరశురాముఁడు.—ఇతఁడు ముక్కంటి విల్లెక్కిడుటచేత కన్యాదానము సేయఁబూనినాఁడు.—ఈవాక్యము మూలమునకు సరియేగాని దీనికి అర్థము లేదు. 'ఎక్కిడుటచేత' అనక 'ఎక్కిడువానికి' అనిన అర్థము గలుగును. 1081

క॥ మహిఁబడె వెలిఁగెల్లపాల్
[4] బహుళగళద్రుధిరధూతబహుధారమిదే
1085 యహిభూషణశిష్యునియది
మహితము పరశువ జనకము మహిని నెనర్చున్.

మూ.—అవనిపతిసహస్రకత్తమాలా । బహుళగళద్రుధిరౌఘధౌతధారః
త దివ మజనకం జగ ద్విధత్తే । పరశు రయం జమదగ్నినన్దనస్య.

1. ధూత=విసల్పఁబడిన, కంపింపఁబడిన. రక్తము ధారను [గండ్రగొడ్డటివాదరను] కంపించుట యెట్లు? ధౌత అని యుండవలయును. ధౌత=కడుగఁబడిన. ఏతద్భావముగానే మూలములో, రుధిరౌఘ—రక్తప్రవాహము చెప్పఁబడినది. పంతులవారికి ఓఘశబ్దస్వారస్యము చేతనేనియు, తెనుఁగుముద్రణములోని "ధూత" శబ్దము ధౌత యనుటకు అచ్చుపొరఁబా టని తోఁపకపోయినది! అటు గాదు, తత్స్వారస్యమే తెలిసియుండదు, కాననే ఆశబ్దమునే త్యజించివేసినారు. ఇటనే గాక ఇంకొకపద్యములోఁగూడ నీగ్రంథములో తెలుఁగుముద్రణమందలి యచ్చుతప్పుచేత వీరు ధౌతకు బదులు ధూత పెట్టి స్వారస్యముం జెఱిచియున్నారు. [౫౨ - వ పుట.] 'ఓరుద్రాక్షు' పద్యమును తద్విమర్శమును గనుఁడు. 2 అహిభూషణశిష్యునియది—ప్రాసకై జమదగ్నినందనశబ్దము నిట్లు తెనిఁగించుకోవలసివచ్చినది. జమదగ్నినందనశబ్దమం దిది యభిప్రాయము.—జమదగ్నిని (నాతండ్రిని) చంపినందులకు క్షత్త్రియుల నింతవఱకు చంపుట యైనది. [మదీయగురుహరధనురాకర్షణ పరిపణనదోషముకై] ఇప్పుడు జనకుని చంపవచ్చితిని. ఆతప్పునకు అంతదండన చేసితిని, ఈతప్పునకు వదలుదునా? [సామర్థ్యమున కదియే తార్కాణ]. అని యభిప్రాయము. మార్పులో నది రాదు. కాన మార్పు సరిగాదు. 3. మహితము—ఏది మహితము? పరశువు కాదు, ప్రాసము. 4. బహుధారము—పరశువున కెన్నివాదరలుండును? ఒకటికెచ్చున్ననుండుఁగాక రెంటికెచ్చుండునా? అనౌచిత్య మెఱిఁగి, పిమ్మట ప్రచురార్థమైన సంఖ్యార్థమును మాని, పృథుత్వాద్యర్థకల్పన చేసికోవలయునా? పంతులవారియతులు విద్యార్థులకు గుండెతల్లడముగా నున్నవి.

౪౭ - వ పుట.

స్రగ్ధర. కశ్మలపద్యము.

తనరంగా దేని ధారాదళితపరిపతద్బాహుశాఖాసహస్రం
[11] బున నుద్యద్రక్తధారల్ పొలిచె జితనవాంభోజమిత్రాంశుజాలం
1096 డనఁగం దత్కార్తవీర్యుం డమరపురనుపృక్షార్థచాపుష్పితాశో
కనగం బయ్యెన్ స్వపారాంగనలకధికశోకప్రదాశోకమయ్యెన్.

స్ర.—యస్యాస్త్రస్ఫారధారాలూనచ్ఛిన్నతద్బాహుశాఖాసహస్ర
ప్రోద్గచ్ఛద్రక్తధారానిచయపరిసరచ్ఛైలరాజాంగజాలః
క్ష్మాపాలః కార్తవీర్యస్స్మరపురనుసృతాం పుష్పితాశోకశాఖి
భ్రాన్తిం పశ్చాత్సకీర్తేర్నిజపురనుసృతాం శోకశాఖీ బభూవ.

ఇందు పూర్వార్ధమున అర్జునుఁడు సురపురస్త్రీలకు అశోకశాఖిగా నగపడినను, నిజపురస్త్రీలకు శోకశాఖిగా నగపడెనని తాత్పర్యము. దానికి తెనుఁగుపద్యమందుఁ గలుగుదోషములను గనుఁడు 1· ధారా పాతి=ధారచేత ఛేద్యఁబడిన=ధారన్ పతి [స్త్రీలింగయోగ్యవిశేషణము]. 2. సహస్ర ప్రోద్గచ్ఛత్=సహస్రమునుండి వెడలుచున్న=సహస్రంబున నుద్యత్ [పంచమ్యర్థసప్తమి]; నిర్ణయసహస్రావయవముతో నన్వయింపక సహస్రావయవము అన్వయించుట తెలుఁగుమర్యాద గాదు. ఇది రామునిచే హత పాలితల. నేను క్రీడత్యాగమకము [నే నాడుచున్న బంతి]. నేను క్రీతకేదారము [నేను కొన్నపొలము] అన్నట్లున్నది. ఇది ఆంధ్రభాష గాదు. ఆంధ్రభాషాసంజీవనమైన నననేమో? ఇట్టిదే 'బాహుసహస్రంబున నుద్యద్రక్తధారల్' [సహస్రశబ్దమునకు ఉద్యచ్ఛబ్దముతో నన్వయము కవి కభిమతమైయున్నది]. 3. ఈదోషములు తొలంగుటకై ధారన్=ధారయందు, అని సప్తమ్యర్థముచేసిన [భిన్నవిభక్తితాదోషము ఉగ్రంథమందు స్పష్టచరమే]. పరిత—సహస్రంబునన్ అనుసమాసమును పరశుధారావిశేషణముగా బహువ్రీహిగా బలిమిచేసినీ, రక్తధారల్ తనరఁగా అని యన్వయింపకున్న, రక్తధార లొకచోట అశోకభ్రాంతి యొంపెకచోట నని 'పృష్ఠతాడనాద్దన్తభఙ్గః' అనున్యాయము సంభవించును. కాన అకల్పన పనికిరాదు. 4. జిత, అనఁగన్—ఇందు జితయనునది యుపమావాచకము, అనఁగన్ అనునది యుత్ప్రేక్షావాచకము, రెంటినిఁబెట్టినందుకు చిత్తవిక్షేపసూచకము. 5. పాలిచెన్—దీనికి కర్త కార్తవీర్యుఁ డనవలయును; రక్తధార లంపున్న, తనరంగన్ పాదపూరణముగావలయును. ఇష్టాపత్తి యన్నచో, బాహువులు కార్తవీర్యుని వనుటకు గమక ముండదు. మఱియు, దేనన్=ఆకార్తవీర్యుండు, అని పరశుకార్తవీర్యులకు ఐక్యము సంభవించును. కాన రక్తధారలు కర్తగానేరవు. కార్తవీర్యుఁడే గతి. 6. అపక్షమున, అయ్యెన్ అని క్రియాంతరమున్నది గదా, పాలిచెను పూర్వకాలికంబునకు క్త్వార్థకప్రత్యయము మేలపెట్టలేదు. పూర్వకాలికము గాదని వాదమేని సముచ్చయ మేల పెట్టలేదు. వాక్యభంగియం దేనియు ఏకకర్తృకతాస్ఫోరణము లేదు. పాలిచె నని పాలియించుటకన్న పాలిచి యని క్త్వార్థకముచేసిన నెంతయు మేలు. 7. హర్షదాపుష్పిత—హర్షద+అపుష్పిత అని భేదమో? హర్షద+ఆపుష్పిత అనియో భేదమో? ఆసందేహముతీఱ పలుమాఱు పద్యమెల్లం బర్యాలోచించుకోవలయునుగదా?

అప్పుడే శ్లేష లేదునా? నిశ్చయముగా లేదు. మూలమునం దేదును. హర్షకృత్పుష్పిత అన రాదా? ఇం దేసందేహబాధయు నుండదుగదా? 8. అమరపురసుదృక్షర్షహా శోక యని యిచట సుదృక్కులను సమాసములోఁ బెట్టి, పౌరాంగనల కని పౌరాంగనలను వెలిఁబెట్టుటయు 9. మొదట అశోకనగంబయ్యె నని, నగశబ్దము వేసి, యిట అశోకము అని నగశబ్దము మానుటయుం బ్రక్రమభంగము లనిపించుకొనును; ఇంక సుసంగమము కుదరమిని చెల్లును 'మూలములో నీదోషము లేదా? అట మొదట అశోకమును చెప్పి తర్వాత శోకమును చెప్పుట ప్రక్రమభంగముగాదా?' అని సంప్రదాయవిదులవంటి ప్రశ్న. ఇదియే పూర్ణముగా పద్యములో పాడుచేయఁబడిన భాగము. 10. మూలములో అశోకశబ్దమున కవి శ్లేష పెట్టినాఁడు. సురస్త్రీలకు శోకము తీర్చుచెట్టు అని శ్లేషించి, ఆశ్లేషచే అంతఃపురస్త్రీలకు శోకము పుట్టాయెనని విరోధమును సూచించి, చమత్కారము చేసినాఁడు. తెలుగుకవి సమాసమున దూర్చి వెలిఁబెట్టినందులకు జయదేవుఁడు ఎట్లు నిర్వహించినాఁడో కనుఁడు; 11. సురపురసుదృశాం—నిజపురసుదృశామ్.—సరికి సరిగా తూఁచికొలిచి ప్రయోగించినాఁడు, తద్విచ్ఛిత్తి కాహ్లాదింపుఁడు. పద్యమును కొంచెము చక్కఁజేయుదము.

తనరన్యద్ఘోరధారాదళితపరిపతద్బాహుశాఖాసహస్రా
స్తనవోద్యద్రక్తధారాప్రకరజితనవాబ్జాతమిత్రాంశుజాలుం
డనినైయాకార్తవీర్యుండమరపురసుదృగ్హర్షకృత్పుష్పితాశో
కనగంబైక్రాలియున్శోకనగమునిజపూఃకామినీపాళికయ్యెన్.

5 ఆప్త—పాదపూరణమే, పంతులవారికి ప్రాయికమే.

పంతులవారికి దీనిమూల మన్వయింపలేదు.

శా॥ రేవావాహినిఁగట్టెఁగట్టువడిచెన్రేకెత్తునారావణున్
[8] దేవారాతినదెద్దియర్జునభుజానీకంబెటన్నగ్గెరా
1104 డ్దేవీదృగ్జలపూరమన్నెపమునందీపించునెద్దానిక్రీ
డావారంబదెయిద్దినాపరశువీడన్విడ్చుధారాంబువున్.

1. కట్టెన్, కట్టువడిచెన్,—ఏకకర్తృకములు, కర్తముందురామిచే సముచ్చయము లేమి సరిగాదు. 2. అదెద్ది—అదిశబ్దము ముందు ప్రయుక్తమగుటచే వాక్యాలంకారమాత్రమైనది. ఎద్ది యర్జునభుజానీకంబు=ఏ యర్జునభుజానీకంబు. కట్టుటకు కట్టువడుచుటకును భుజానీకంబు కర్తయైనది. కాన మున్గుటకు కర్త లేదు. అదెద్ది యను సరిగాదు. 3. ఎదద్ది యన్న సరి. అట్లు దిద్దిన, కట్టుటకు, కట్టువడుచుటకును ఎది కర్తయగును; అద్ది భుజానీకంబు=[ఆభుజానీకంబు] మున్గును. 4. అదె యిద్ది నాప

దశువు అనుటచే. ఎటులన్ ఎద్దాని అనునవి పరశువును చెప్పునవైనవి. పరశువునందు మునిగినది, పరశుక్రీడ బాష్పజలరూపమున నున్నది, అని యన్వయమైనది. ఇది సరి గాదు. ధారాజలమందు మునిగినది, ధారాజలక్రీడ బాష్పజలరూపమున నున్నది, యని యర్థము గావలయును. మునుగుటం జెప్పుటయు, జలముగా నుత్ప్రేక్షించుట యు [ధారా] జలమనుటకు గమకములు గావా. పైగా, జనకుఁడు పరశువునకు 'నీధారాజలమును విడువుము' అని చెప్పిపంపినాఁడు. పరశురాముఁడు పరశువును పితృపూర్వపద్యమందును, తద్ధారాజలమును ఈపద్యమందును వర్ణించి, "అట్టియీ పరశువు అట్టియీధారాజలమును ఇపుడు విడుచును," అని సోత్ప్రాసముగా నిట నుపసంహరించుచున్నాఁడు. కాన "అదె దాని నాపరశు వీడ న్విడుచు" నని దిద్దు కొన్న సరిపడును. ధారాజలమునకు చెప్పినవర్ణనను పంతులవారు పరశువున కన్వ యించుట వింతగాదు. వారుచేయు నన్వయమెల్ల నట్టిదిగానే గదాయున్నది.

మూ.— యే నాబధ్యత నర్మదామ్బుని పరః సంఖ్యే చ లఙ్కేశ్వర
స్తస్యాస్త న్నిరమజ్జ దర్జునభుజక్షోణీరుహాం మణ్డలమ్
క్షత్త్రస్త్రీనయనామ్బుపూరమిషతః ఖేలన్తి యత్కేళయః
తత్త్రాస్య క్షరశు ర్మమాయ మధునా ధారాజలం ముఞ్చతి.

5. కట్టువడిచెన్—సంఖ్యే—యుద్ధములోఁ గట్టెనని మూలము. 6. చ— కట్టెన్ కట్టువడిచెన్ అను రెంటికిని తెనుఁగులో సముచ్చయలోప మగపడుచున్నది. ఇందులకుఁ బూర్తికై 7. రేకెత్తు—య. 8. దేవారాతిన్.—ప్రా. "రేవావాః నైఁ గట్టెఁ గట్టె ననిలో" అన్న సరిపడును. మూలార్థము.—ఏ యర్జున భుజ శాఖిమండలము నర్మదాజలమందు వంతెనను, యుద్ధములో రావణునిని, గట్టెనో, ఆయర్జున భుజశాఖిమండలము ఏధారాజలమందు [జలమువంటి యే వాదరయం దు] మునిఁగిపోయెనో, ఏధారాజలముయొక్క కేళులు క్షత్త్రస్త్రీబాష్పప్రవాహమి షచే క్రీడించుచున్నవో, అట్టి యాధారాజలమును ఇదె యానాపరశువు ఇప్పుడు విడుచుచున్నది.—ఆ గ్రుడ్డికీమెల్ల.

రేవన్వంతెనఁ గట్టెఁ గట్టెను దశగ్రీవున్ రణాగ్రంబునన్
దేవారాతి నెవద్దియర్జునభుజానీకం బెట మ్మగ్నమై రా
డ్డేవీవృగ్జలపూరకైతవమునన్ దీపించునెద్దాని క్రీ
డావారం బదె దాని నాపరశు వీడ న్విడు ధారాంబువున్.

౪౭ - వ పుట.

మూలవిరుద్ధము. పంతులవారికి మూలమర్థముగాలేదు.

ఉ॥ కొండలకొమ్ములంజిదిమిగొప్పతనంబునుగాంచిమించు నా
[11] ఖండలువాలుసిగ్గెనయఁగంగడునర్జునబాహుశాఖలం
1115 జెండిపరేతరాజపురిఁజేరఁగవాకిలియైనదిద్దినా
చండపరశ్వధంబునకుశ్లాఘయెరావణకంఠఖండనల్.

మూ.— యః కృత్వార్జునభూరుహోద్ధృతభుజాశాఖాసహస్రచ్ఛిదాం
దమ్భోళే ర్గిరికూటపాటనపటోః శ్యాల్లీయ్యతో లజ్జతే
తస్యైతస్య పరేతరాజసదనద్వారః కుఠారస్య మే
కా శ్లాఘా దశకణ్ఠకణ్ఠకదళీకాణ్డావళీఖణ్డనే.

కార్తవీర్యార్జునుఁడను వృక్షముయొక్క యద్ధృత భుజములనియెడు వేయి కొమ్మలను ఛేదించినదయ్యును, ఏనాకుఠారము కొండల కొమ్ములను అగల్చుటయందు సమర్థమైన వజ్రాయుధమువలన, తన పరువుచేత తాను లజ్జపడుచున్నదో [నేనెంతయేని కొయ్యలు నఱికితినేగాని కొండలనఱుకనైతిఁగదా యని తనయందున్యూనతను భావించుకొని తనలో తానే అవమానపడుచున్నదో] అట్టియీనాకుఠారమునకు యమధర్మరాజునింటి ద్వారమునకు పదిమెడలవాని మెడయరఁటిబోదెలను కోయుటయం దొకకీర్తియా!—అని యర్థము.

5. 1. పద్యములో పరశువు వజ్రాయుధమునకు సిగ్గుకలిగించినట్లున్నది. అది సమర్థితము కాదు. వజ్రము చేయనేరనిపని యిదియేమి చేసినది? మూలములో వజ్రాయుధమునకు పరశువే అవమానపడినట్లున్నది. కొండలుకొట్టుదానికన్న కొయ్యలుగొట్టునది యల్పసారమేగదా? పంతులవారు ఈమార్పున కనుగుణముగా 2. రావణకంఠఖండన యన్నారు. దశకంఠ యనలేదు, 3. కంఠకదళీ కాండావళీ యనునర్థమును రానీయలేదు. వేయిశాఖలు కొట్టిలజ్జించుచున్నయట్టిది పది యరఁటిబోదెలు కొట్టఁగడంగునా?—అని చమత్కారము. సారాంశము కొండకొమ్ములు కొట్టనైతిఁగదా యని చింతిల్లుచున్నదానికి అరఁటిబోదెలు కొట్టుటచే నొకశ్లాఘయాయని. 4. శాఖలన్—మూలములో శాఖాసహస్రము చెప్పఁబడినది. 5. అర్జున—మూ. అర్జునభూరుహ. 6. చెండి, ఐనది యని సమానాశ్రయతయు పూర్వకాలికతయుం బెట్టుటచే అర్జుననికి ప్రేతరాజపురీప్రవేశమునకు వాకిలి యని విశేష మర్థమగునే గాని ఎంతటివానికేని యమసదనప్రవేశిక యని సామాన్య మర్థముగానేరదు. ఇట

సామాన్యమందు రసముగాని విశేషమందు లేదు. 7. మూలములో సామాన్య మాత్రమేగాని విశేషముగాదు. 8. లజ్జలేయను సమాపకమును సిగ్గెనయఁగ నని అసమాపకముగా మార్చుట రసము చెఱుచుట. 9. చేరఁగఁ—దీనికి కర్త ఏది? ఏపందిరి మీఁదనెక్కి—యున్నది? 10. ఇద్ది—దీనికి విశేష్యమేది? ఇద్ది నాచండపరశ్వధంబునకు అనఁగా ఈ నాచండపరశ్వధంబునకు అని రహస్యార్థమా? భిన్నవిభక్తితాదోషము—షష్ఠీవిశేషణములకు ప్రథమయగుట గలదు అని వాదమా? సర్వనామముల కట్టి ప్రథమ పరమాసహ్యముగా నుండును. 11. మఱియు ఈ భిన్నవిభక్తికతచేత పరశ్వధము వాకిలిగాదని యర్థ మసందిగ్ధముగా లభించుచున్నది. పరశ్వధమే వాకిలిగావలయు నేని ఐనదియని సమాపకముగానే వ్యస్తముగానే ఉండవలయునేని, ‘వాకిలియైనది ఈ నా పరశ్వధము, అట్టిదీనికి శ్లాఘయె’ అని ముందుగా పరశ్వధమును చెప్పి తర్వాత సర్వనామమును. చెప్పవలయును ‘ఐనది’ వ్యస్తముగా నుండనక్కఱ లేదని వాకిలియైన యిట్టి నాచండపరశ్వధంబునకు...అన్నం జాలును. ఈపద్యమునే కొంచెము బాగు చేయుదము.

కొండల కొమ్ము గల్చు శతకోటికె నెయ్యది లజ్జఁ గూరుఁ దాఁ
జెండియు నర్జునద్రుమము విచిత్రభుజాలతికాసహస్రముఁ
జెండకు తార మంతకుని సద్మకు ద్వార మదేమి కీర్తికై
ఖండన సేయఁ బంక్తిగళకంఠనళీకదళీప్రరోహముల్.

లక్షణజ్ఞానము.

[2] తే॥ దక్షిణాంభోధిమధ్యమస్థానమునను గొంకణము నెన్మిదవ దానిఁ గొఱలఁ జే,
1117 లంకకాతంకమును మిగులంగఁ జేయ। నస్త్రదంబకభూతాగ్ని యడరుఁగాక.

1. చేసి—ఈ పదమువలన పరశురాముఁడు ఇప్పటి కింక కొంకణమును సముద్రమునుండి సాధింపనట్లును, ఇఁకమీఁద పోయి సాధించునట్లును అర్థమగుచున్నది. ఇంతకు పూర్వమే సాధించియున్నట్లు ఈయంకమందే భూరిప్రమాణ మున్నది. మఱియు ఇప్పటి కింక సాధింపకయే యున్నచో కొంకణమునుపే రెట్లేర్పడును? పరశురాముఁడు మిథిలకిపుడు కొంకణమునుండియే వచ్చినాఁడు. కాన ఈపద్యము సరిగాదు.

దక్షిణస్యామ్బుధేర్మధ్యే కృత్వా కోఙ్కణ మష్టమమ్
మద్బాణ జన్మా దహనో లఙ్కాతఙ్కాయ జాయతామ్.

దక్షిణసముద్రమునడుమ కొంకణమని యెనిమిదవద్వీపమును (కృత్వా), కల్పించి నాదైన బాణాగ్ని (యిపుడు) లంకాద్వీపనాశనమునకుం గడంగుఁగాత;—అని

యర్థము. **2**. కృత్వా— ఇది క్త్వాంతముగాదు, చేసియని యర్థముగాదు. ఇది క్వనిప్ ప్రత్యయాంతము, కర్తను చెప్పునది; "చేయునట్టిది" అని యర్థము, "చేసినట్టిది" యని భావము. దీనికి శబ్దము చెప్పెద.—కృత్వా, కృత్వానౌ, కృత్వానః, కృత్వన్ శబ్దః నకారాన్తః పుల్లిఙ్గః ప్రథమైకవచనాన్తః. దీనికి తత్సమము కృత్వ. "అన్యేభ్యోఽపి దృశ్యన్తే" 3-2-75—ఛన్దసీతినివృత్తమ్. అన్యేభ్యోఽపి ధాతుభ్య ఉనకారాన్తేభ్యో మనిన్ వనిప్ క్వనిప్ ఇత్యేతే ప్రత్యయా దృశ్యన్తే...అపి శబ్దః సర్వోపాధి వ్యభిచారార్థః...దృశిగ్రహణం ప్రయోగానుసరణార్థమ్.—అని కాశిక.

జామదగ్న్యుఁడు.—

చ. ఏదివిభవోలె వక్రతవహింపఁ ద్రిలోకవసజ్జనాళికిన్
[22] 1139 మదమడఁ జూడఁగూడనిది మానెనుబూస్త్రియి కాలికూలియా
యదిశివ ధర్మమిపశర ఘాత్మజుచేతను భగ్నమయ్యెనే

తాండ్యాయనుఁడు.—[భయకౌతుకములతోఁ దనలో] ఇతఁ డేమిచెప్పెనో?

జామ.—నిష్ఫలఁపు శస్త్రిధారను మునింగెను రాఘవవంశమంచహా.

ఇందలి యన్వయభేదములు.—ప్రథమవాక్యమునకు [ఏది...కూలి]; **1**. త్రిలోక వసజ్జనాళికి ఏది విభవలె వక్రింపఁగా [ఏశివధనుస్సు త్రిలోకమును నాశము చేయఁబూనఁగా]. **2**. ఈ ధనుస్సు వంగఁగానే త్రిలోకనివాసులకు మదముడెను. **3**. చూడఁగూడనిదైనయేది వక్రింపఁగా, త్రిలోకజనమునకు మదమడఁగా. **4**. త్రిలోక జనమునకుఁ జూడరానిదైన యేది వక్రింపఁగా పూస్త్రియి మదమడ మానెనో. **5**. ఏది వక్రింపఁగా త్రిలోకజనమునకు మదమడఁగాఁ జూడరానిదైన పూస్త్రియి మానెనో.—ఇంక నిట్టియన్వయములు పెక్కులు గలవు. ఇందు కొన్నిట విభియు ఈ ధనువును విరోధులగుటచే పురత్రయి మానెనని యర్థమగును. ఇదే వాక్యభంగిచేతను పదసన్నికర్షాది గమకములచేతను వచ్చెడియర్థము. కొన్నియన్వయములలో పుర త్రయిఁగూర్చియే యిది వక్రింపఁగాఁ బురత్రయి మానెను అని యర్థముకలుగును. ఇది వ్యవహితాన్వయాది బహు దోషపూర్వకముగా స్ఫురించునర్థము. ఇట్లు నానా సందేహముల విద్యార్థులను అడవులపాలుచేయుటయా యుత్తమకవనము? ఈ తెనుఁగుభాషలో వాక్యరచన నేర్చుకొనువారికి దిద్దిపెట్టువారు లేనందున ఇట్టి భాషావిషకవన ఫక్కికలు తామరతంపర లగుచున్నవి. మూలముం గని కాని కథ నేర్చి కాని పిదప నీ యాంధ్రీకరణమును గ్రహింపరాదా యనుదురా? 'కడుపునిండిన గారెలుచిఱుచేఁ' దనుమాట స్మరించుకొనుఁడు. ఈపద్యములో నింకొక చమత్కార మున్నది. **6**. ఏమన—జామదగ్న్యుఁడు తృతీయ పాదాంతమున వాక్యమును ముగింపలేదు. పదము

నేని ముగింపలేదు. [భగ్నమయ్యేనేని] ఏనిశబ్దముయొక్క పూర్వాక్షరము 'ఏ' ఈపాదము తుదిని, ఉత్తరాక్షరము 'ని' చతుర్థపాదము తొలిని ఉన్నవి. ఏనిశబ్దమును విన్ననేగాని తాండ్యాయనుఁడు "ఇతఁ డేమిచెప్పనో" అని పలుకం బ్రసక్తిలేదు. అట్టిచో ఈ తెలుఁగుకవి పదమధ్యమందే పద మిది యని తెలియక ముందే తాండ్యాయనునిచే అప్రసక్తము భాషింపించినాఁడు. మఱియు రంగభూమియందు జామదగ్న్యనటుఁడు 'నే' యని ముక్కు తెఱచుకొని, నేకారమును తాండ్యాయనభాషితము ముగియువఱకును ముక్కుతో ఊదుచునే యుండవలయును. ముక్కుతో నేల యని కసిరియవలదు, నకార మనునాసికముగదా? అట్లుచేయనిచో ఏనియను రెండక్షరములకును ఏకపదత్వము అభిప్రేత మని తెలియదు. నే యని కొంత నేవు ముక్కుస్వరము నీడ్చుచుండనిచో అనఁగా అవిలంబితముగాఁ బైపదద్వ భాగముతో ని గలిపిచెప్పినచో తాండ్యాయననటుని భాషితమున కవకాశము కలుగదు. వీని కవకాశము ఇచ్చుటకై నేయని నిలిపి, వీనిమాట యైనపిమ్మట, ని అని యెత్తికొనిన, ఏనిపదముకథ దొంగ ఇంట దూఱుచున్నప్పుడు గృహస్థుని ప్రశ్నకు 'చో' యనియు, పిమ్మట చౌర్యము ముగించి వెడలిపోవుతఱిని 'రః' అనియు నివేదించి-విజయంచేసిన కథగా నుండును. ఏమి యీచేయఁగలవిన్నపముల కవనము! తృతీయపాదమున పదమును ముగించుకోరాదా? "భంగమొందినన్ । విదితకుఠారధారను మునింగెను రాఘవవంశమిప్పుడే" అనరాదా? పాదమధ్యములోనే నిలుపఁదగువయున్నచో జామదగ్న్య నటభాషితమును "భగ్నమయ్యెనే । ని"...అని నిలిపి...పిమ్మట "దలఁచు" అని యందుకోరాదా? ఈ యరణ్యమునకు మూలమయిన యుద్యానవనము:—

> జామ.—దుర్ధర్షాస్సుర సిద్ధకిన్నరనరై స్త్యక్తక్రమం వక్రతాం
> ప్రాప్తే యత్ర విధాతరీవ తరసా త్రిస్రోపి దగ్ధాః పురః
> తద్భగ్నం యది రాఘవేణ శిశునా చణ్డీపతేః కార్ముకమ్
> తాణ్డ్య.—[సభయకౌతుకం, స్వగతమ్] కి మధునా వక్ష్యతి!
> జామ.—త ద్భగ్నం కుల మేవ తర్కయ మనా జ్మచ్ఛస్త్రి ధారామ్భసి.

దీనికి లోకసామాన్యమైన తెలుఁగు:—

జామ.— సురసిద్ధకిన్నరనరులకు అజయ్యములయిన మూఁడుపురములును ఏది విధివోలె వక్రము కాఁగా ఒక్కుమ్మడి [త్యక్తక్రమమ్] హఠాత్తుగా [తరసా] దగ్ధములై పోయినవో, ఆచండీశకార్ముకము రాఘవునిచే శిశువుచే భగ్నమాయనేని,

తాండ్యా.— [భయకౌతుకములతో స్వగతము] ఇప్ప డేమనునో?

జాను.— దానివలన నెఱుంగుము రఘువుయొక్క కులమే మదీయశస్త్రీధారాజలమందు మగ్నమాయెనని.

ఇట శ్లోకములో పూర్వార్థమున పద్యమందలి సందేహార్హాని లేవు. ఉత్తరార్థమున పాదసంధిలో సగముపదమటు సగముపదమిటును లేవు. ఏని వాచకమైన యది శబ్దము తృతీయపాదమందే యున్నది. పంతులవారు తృతీయపాదమందలి యదికిని, చతుర్థపాదమందలి తత్తునకును, రెంటికిని ఒకటియే మొత్తముగా ఏని యని తెనిఁగించి, యది తచ్ఛబ్దములకు ఏనిపదమును దాయభాగములు సాంఖ్యసమ్మతముగా పంచి తృతీయపాదమందలి యదికి తృతీయపాదాంతమున ఏ యనియు, చతుర్థపాదాదితత్తునకు చతుర్థపాదాదిని ని యనియు కొంతవఱకు స్థానముం గూడ తప్పింపక ప్రయోగించినారు. 7. మూలములో— జయదేవుఁడు [భగ్నమ్ మగ్నమ్,] అది భగ్నమైనదని మగ్నమగును అని శబ్దశ్రవణమాత్రముచేఁ గలిగించిన ప్రతియోగిభావస్ఫూర్తిని ఇందు 'మునింగెను' అని తెలుఁగులోకి ముంచివేయుటయు, 8. "సురసిద్ధకిన్నరనరైః" అని, వారివారి ప్రభావాతిశయములు స్మృత్యారూఢము లగునట్లుగాను, 9. అందువలనన ట్టిమహిమాన్వితులకేనియు దుర్ధర్షములని పురములప్రభావాతిశయము తోఁచునట్లుగాను చేసినప్రయోగమును, త్రిలోకవసజ్జనాళికిన్ అని తుస్సు చేయుటయు, 10. మహోగ్రునిదనియు, కావున 11. మహోపటువనియు స్ఫురించునట్లుగా చణ్డీపతేః కార్ముకమ్మని— ప్రయోగించినపదములకు ఉగ్రతాపటుతలం బొడయడంచి విభూతి పెండెకట్లును లింగకాయలును స్ఫురించునట్లుగా 12. శివధర్మ మనుటయు, 13. "రాఘవేణ శిశునా" శిశువు ఇంతపని చేసినాఁడని చెప్పినచో తెనుఁగుసామాజికులు భయపడుదు రని ఆమాటను మానివేయుటయు, కార్యకారణసంబంధము స్ఫుటోపస్థితమగునట్లుగా, రాఘవుఁడట్లు చేసినందులకు రఘుకులమును నాశముచేసెదనని ఉభయత్రరఘుసంబద్ధముగా చెప్పినసొంపును, 14. దశరథాత్మజుఁ డిట్లు చేసినందున రాఘవవంశమును నాశముచేసెదనని, [దశరథుఁడు రఘువంశ్యుఁ డనియెఱుంగనివారికి నిశ్చయముగాను, ఎఱింగినవారికి తత్పర్యాలోచనావధికముగాను, "దశాననోఽహరత్సీతాం బన్ధనం తు మహోదధేః" అనుసామెతను స్ఫూర్తికి తెచ్చుటకై] నిర్మూలించుటయు, 15. "మచ్ఛస్త్రి" అస్మచ్ఛబ్దముచే మూలకారుఁడు శస్త్రిము వక్తయైనజామదగ్న్యుని దని తెలుపఁగా, నాదని జామదగ్న్యుఁడు పల్కుట అహంకారము, విరుద్ధము, అప్రసక్తము ననియు, తన దన్నచో రాముఁడు భయపడి జ్వరాక్రాంతుఁ డగుననియు పిమ్మటవిభూతి మంత్రించి పెట్టవలసివచ్చు ననియు, ఇట్టిది సంభవింపకుండుటకై జామదగ్న్యునిచే నా యనిపింపక మాన్పుటయు,—ఇంక, 16. త్యక్తక్రమమ్, 17. తరసా, 18. అపి, 19. ఏవ, 20. మనాక్, 21. అమ్భసి—వీనిం

ద్యజించుటయు, మూలమునకు మెఱుంగుపెట్టి, జయదేవకవిని చచ్చుదుగాఁ దనిపించి, ఆంధ్రభాషావధూటిని కడుపార విషముద్రాగించి సంజీవనము సేయుటగాదా? ఇంతవింతకు **22.** "అహా" యని యాశ్చర్యపడవలదా? పద్య మల్లుటనులువుగాదు. సంస్కృతభాష వీథిలోనిచెత్త గాదు. ఛందోవ్యాకరణానుసరణాభినయమాత్రము కవనము గాదు.

౮౭ - వ పుట.

లక్ష్మణుఁడు పరశురాముం గని స్వగతముగా వర్ణించుట.—

మ॥ విలునారిన్మయియుద్ధిమౌంజినిసదా త్రించాల్చుఁదీక్ష్ణాగ్రముల్
[8] 1147 విలసిల్లున్ములుకుల్గుశాగ్రములుగా విద్యోతధారంబుసూ
జ్జ్వలమౌగొడ్డలియుంగమండలువునిచ్చన్వీరశాంతంబులె
ల్లలమింగూడెనుజూడనిట్టులెకఁడున్నే యబ్రమెండేనియుక్.

మూ.— మౌర్వీం ధనుస్తను రియం చ బిభర్తి మౌంజీం
బాణాః కుశాశ్చ విలసన్తి కరే శితాగ్రాః
ధారోజ్జ్వలః పరశు రేష కమణ్డలుశ్చ
తద్వీరశాన్తరసయోః కి మయం వివర్తః.

ధనువు నారిని, ఈదేహము మౌంజిని, ధరించియున్నది; చేత వాడికొనలుగలవి బాణములు కుశలు నున్నవి; ఈగొడ్డలి ధారోజ్జ్వలము, అట్లే యీకుండికయు; కాన, వీరశాంతరసములు రూపు దాల్చి యిట్లయినవా?—అని యర్థము.

1. వీరశాంతము లెట్లుకూడినవని యర్థము గాదు. **2.** వివర్తమనఁగా పంతులవారికి అర్థము తెలియలేదు. ఈయంకములోనే ఈపద్యమునకు నాలవదైన "చక్కఁదనంబు" పద్యముయొక్క మూలములో "మూర్తైస్త్రిభిః మసౌ రసైర్వీరచిత శ్శృఙ్గారవీరాద్భుతైః" అనువాక్యమునం గలభంగినే, "మూర్తైః కిం విరచితః" అనుపదములం జెప్పినయర్థమునే యిటజయదేవమహాకవి వివర్తశబ్దముచేత చెప్పినాఁడు. పంతులవారు మూర్తశబ్దమర్థమై యట "రసత్రయి నిర్మితమయ్యె నియ్యెడన్" అని సుటికి బారెడు ఎచ్చుతక్కువగా తెనిఁగించినారు. ఇట వివర్తశబ్దము కొంపముంచినది. వీరశాంతరసముల వివర్తమా యితఁడు! అనఁగా వీరశాంతరసములు రూపు దాల్చి యితఁడైనవా? అనియర్థము. అందుచేత ఇట వీరశాంతరసములసమగ్రత పరమావధి యితనియం దగపడుచున్న దనునభిప్రాయము ప్రధానముగా వివక్షితము గాని, వీరవిరోధిశాంతి, శాంతవిరోధివీరము, అని వానిపరస్పరవైరుధ్యము ప్రధానముగా వివక్షితము గాదని యెఱుంగునది. **3.** మూలములో గొడ్డటికిని కుండికిని రెం

టికిని ధారోజ్జ్వల మని యొకటియే విశేషణము చెప్పఁబడియున్నది. వాసరచే ప్రకాశమానము గొడ్డలి, జలధారచే వెలుంగుచున్నది కుండి యనిశ్లేష. తెనిఁగింపులో విద్యోత = ఉజ్జ్వల; ఈపునరుక్తి యేల? రెండువిశేషణముల మొత్తమే ఒక్కొక్క విశేష్యమునకుం జెల్లునేని పునరుక్తిదోషము దుర్నివారము. ఒకటి గొడ్డటికి ఒకటి కుండికి నని దాయవిభాగమా? అపక్షమున యథాక్రమమా? అట్లని జలాభావము చేయుట అధర్మము; వాసర జలము రెండుంగల ధారను జయదేవుఁడు గొడ్డటికి కుండికి రెంటికిని ఆస్తిపెట్టిపోఁగా, దాయవిభాగముచేయ నధికరణకులుగా వచ్చిన వారు, వాసరను గొడ్డటి కిచ్చి, కుండికి నూజ్జ్వలమని బూటకమిచ్చి దాని భాగస్థుఁయిన జలమును మాయము సేత నాయముగాదు. విద్యోతధారాంబు నూజ్జ్వలము న్న కొన్నిదోషములు తొలంగును. "ములుకు ల్దర్భలునుం గరంబునఁ గడుం బొల్పొం దు ధారాంబునూజ్జ్వలమా" అని మార్చిన నీదోషములు తొలంగును. ఈకవనమునకు ఈపాటిసౌష్ఠవమే యెక్కువ. ఈపద్యారణ్యానిలో, 4. సదాప్తి—ఒక ముదియెలుగు—య. 5. ఇచ్చ, లేక, నిచ్చ—ఒకగుంటనక్క—య. 6. జూడనిట్టులొకఁడున్నె యబ్రమెందేనియుక్—ఒకదాసరిపాము—య. పా. 7, 8. నుసత్తులు రెండు కొంపజెట్టులు.' ఇవిపాదపూరణ జీవాతువులని మీకు గట్టిపాఠమైనదిగదా.

రాముఁడు.—విస్మయనీయశీలురకు శిఖామణియని చెప్పనొప్పు. ఇతఁడుగదా?

ఉ॥ బంగరుకొండయొండెగలపంటవలంతినిదీని హైమమౌ
[4] శృంగమొకండెయుండుపనిచెల్వునఁగశ్యపమౌనికిచ్చె దా
1151 నాంగముగంగిరీశతనయాధికశక్తియుఁదూఁటువేయలే
మింగనికొంచగుబ్బలినిమించినురంధ్రముఁజేసెముల్కిచేన్.

మూ.—ఏకస్వర్ణమహీధరాం క్షితి మిమాం స్వర్ణైకశృఙ్గీం యథా
గా మేకాం ప్రతిపాద్య కశ్యపమునా నస్వాత్మనే శ్లాఘతే
కిఞ్చ క్రౌఞ్చగిరిం గిరీశతనయవ్యావిద్ధశక్తిక్షతం
విద్ధ్వా బాణగణై రుదాత్తహృదయో వైలక్ష్య మాలమ్బతే.

అర్థము:—ఒంటిపైఁడికొండగల యీభూమిని ఒంటిపైఁడికొమ్ముగలగోవుంబోలె దానమిచ్చి తనియకున్నాఁడు, అనఁగా దీయమానమైన గోవునకు రెండవకొమ్ము గూడ బంగారముగానున్న బాగుగానుండునట్లుగా, దీయమానమైన యీభూమికిం గూడ రెండవస్వర్ణపర్వతము ఉన్న బాగుగానుండును; అట్లు లేకపోయెనుగదా యని చింతిల్లుచున్నాఁడు. మఱియు, క్రౌంచగిరిని బాణగణములచే ప్రక్కలించియు తత్పూర్వమే అది కుమారునియీఁటెపోటుఁబడి యుంటం జేసి ఒకఁడుకొట్టినదానిం గొట్టుట

యొకపరాక్రమమా, అంతను ఒకఁడు ఒకయాయుధముతోఁ గొట్టినవానిని పెక్కులాయుధములతోఁగొట్టుటయు నొకపరాక్రమమా, యని లజ్జించుచున్నాఁడు. అట్టియుదాత్తహృదయుఁడీపరశురాముఁడు.—ఇందు సారభూతమైనవిషయములు రెండు, —1. తనియమియు 2. లజ్జించుటయు; అవియే విస్మయనీయశీలతాసమర్థకములు. శ్లోకార్థతాత్పర్యము తెలియంగక యీరెండుసారాంశములను పంతులవారు తొలఁగించినందున వారికవిత ఊచుకొనిపోయినది. 3. అధికశక్తి యని అధిక విశేషణము చూడఁగా వీరు ఈఁటె యని యర్థముచేసికోలేదేమో యనిసందేహ మగుచున్నది. 4. అక్షతమ్మను నీరసపాఠమును అవలంబించినట్లున్నది. అది తప్పుపాఠమని వైలక్ష్య్యప్రస్తావముచేతనే యెఱుంగవచ్చును.

అద్భుతమైనతప్పులు.

జామ.—[విలోకించి] వీఁడర్థముగ్ధుఁడుగదా? ఎందువలననన్ వీనిఁగామించున్నాఁడు. చెప్పుటయందు రాముఁడనిపలుచున్నాఁడు.

[ఇట్లు, 'ఎందువలననన్' 'గామించుచున్నాఁడు'—అనుటకు అచ్చుతప్పు
[5] లు పడినవని తలంచి వ్రాయుచున్నాఁడ]. 1. వీఁడు—ఎవఁడు వీఁడు?
1156 2. ఎవఁ డెవనిఁ గామించుచున్నాఁడు? ఎవఁడబ్బా అంతటివాఁడు! పురుషుఁడు పురుషునే యేలకామింపవలయును? స్త్రీని కామింపరాదా? 3. ఒకవేళ, నన్ వీనిన్, అనఁగా, ఈ నన్ను, అని పంతులవారిహృదయమా? వాఁ డెవఁడో జామదగ్న్యనే కామించినాఁడా? ఆహాహా! ఎంత యుద్రేకము! వహవ్వా ఏమి స్వారస్యము! ఈవాక్యార్థమునుమాత్రమే చెన్నపురీనగరసౌధములలో నాడించినంజాలును కడమయీనాటక మెల్ల నేల? మూలము:—

జామ. [విలోక్య] అర్థముగ్ధః ఖల్వయం జనః య దేనం కామ ఇతి వక్తవ్యే రామ ఇతి జల్పతి.

దీనికర్థము.—జామ. [విలోకించి] ఈమనుష్యుఁడు (తాండ్యాయనుఁడు) సగముమూఢుఁడు గదా, ఏలన ఇతనిని కాముఁ డనిపేర్కొనవలసియుండ రాముఁ డని ప్రేలుచున్నాఁడు.—4. కామశబ్దములో కాకార మొక యర్థము, మకార మొకయర్థము, రామ యనుటచే కాకారము తప్పినాఁడు; మకారము సరిగానే చెప్పినాఁడు; అనఁగా సగములో తప్పినాఁడు, సగము సరిగానే చెప్పినాఁడు. కావున అర్థముగ్ధుఁడు అని పరశురామాభిప్రాయము. ఇదియెల్లం బంతులవారు వెల్లిఁగలిపినారుగదా? తాండ్యాయనుని యుద్రేకమునకన్న, పంతులవారు మూలమును ఈ తెనుఁగువాక్యముచే చేసిన పాడుకన్న, వారు ఏపొరఁబాటులచే నీతప్పు చేసినారో ఆహా

పెంపాటులు స్వారస్యముగలవై యున్నవి.—వారికి నాగరము చదువ తెలియనందున “నీకన్న భ్రష్టలేము, నిన్ను విడచిన నాకు గతిలేదు” అన్నసామెతగా తెలుఁగుము ద్రణమే శరణ మయినది. అందులో రెండక్షరములలో అచ్చుతప్పు పడినది. 5. కామ ఇతి అనుటకు కామయత అని ముద్రితమైనది. అంతటితో పంతులవారు బుద్ధి విని యోగించి, కామయతే అని యుండవలయునని భ్రమసి, అట్లుమార్చుకొని, జామదగ్న్యుని కొంపముంచినారు. వీరును తాండ్యాయనునంతవారే నాలుగు అక్షరములలో రెండే తప్పినారు. కడమతప్పులు దీని నాశ్రయించినవి. ‘అర్ధముగ్ధేఽభ్యాయంజనః యదేనం కామయతేఽవక్తవ్యేఽకామఇవెజల్పతి.’ అనిభేదించుకొని తగులఁబెట్టినారు. సాంఖ్యాచార్య పర్యవిత కవితాతత్త్వవిత్ప్రౌఢాంకమఁట? తిలకాష్ఠమహిషబంధనము కాదా?

చ॥ చక్కఁదనంబుమిక్కిలిగఁజాటును కామునికన్నమిన్నయం
[2] చెక్కువయైనకైబలిమియీశ్వరుఁడీశ్వరుఁజేయుఁగ్రిందుగన్
1158 మిక్కిలికంటిమూళికశిమేలిమిఁగాంచునుమార్ధవ్యమన్ననీ
చక్కనిమూర్తియెట్టులురసత్రయినిర్మితమయ్యెనియ్యెడన్.

1. రసత్రయిన్—ఏవి యామూఁడురసములు? చెప్పమిచే ధ్వనిశృష్టి యేమేని గలిగినదా? వృథాగా పర్యాలోచనక్లేశ మేల యిడవలయును? మూలములో “మూర్తి స్త్రిభి ర్మసా రసై ర్విరచితా శృఙ్గారవీరాద్భుతైః” అని శృంగారవీరాద్భుతరసములు కంఠోక్తముగా చెప్పఁబడినవి. వానిని వీరు మఱుఁగుసేయ నేల? వానితో పద్యము కుదురమికన్న వేఱేమి కారణము? 2. “ఎట్లురసత్రయి నిర్మితుఁడాయెను”—అనుట సరిగాదు. “రసత్రయిచే నిర్మితుఁడా యేమి?” అన వలయును.

౪౯ - వ పుట.

జామదగ్న్యుఁడు [విమర్శించి స్వగతంబుగ].

[2] శా॥ ఏలాసద్వినయాప్తుఁడున్శిశువునానీరామునందీరసం। బు
1160 [స్మరించి సక్రోధంబుగ]
బాలేశూలిశరాసమించుగడగాహావీఁడెఖండించెఁగా।
[విచారించి సకరుణంబుగ]
బాలారత్నమునీత నాశరమునన్వైధవ్యముంబొందరా। దు
[మఱియు సదర్పంబుగ]
పేలాశాంతమువ్రంబదర్వ్యఘమునాడీరేణుకావైరియున్.

ఇట నీపరశురామభాషితములు నాల్గును మూలములో నాల్గుపూర్ణపాదములుగా నున్నవి. ఎక్కువతక్కువలు లేవు. వీరికట్లు కుదురక వీరు, 2. పదచ్ఛేదములు పెట్టినారు. ఇది ప్రయోగమందు సహృదయహృదయోద్వేజకము. ఇట్లు మార్పఁదు.—.పాదాంతమున వాక్యము ముగియును, పంతులవారికవనమునకుం దీనిపోదు.

ఏలా యీను వినీతుఁడుగా శిశువునానీరాముపై నింతగా(న్)
బాలే శూలిశరాస మింపుగడగా హా వీఁడు ఖండింపఁడే
బాలన్ సీతను గూర్పరాదుమదిషుల్ వైధవ్యదీక్షాబ్ధిలో(న్)
ఏలా నైఁచును రేణుకాగళహారం బీనాకుఠారంబిటన్.

క॥ ముక్కంటివిల్లువిఱుచుట । మిక్కుటమగుగర్వముగనిమెఱనైడుఁగడునీ
1161 యొక్కభుజంబులువీనియ । స్రుక్కనఁబరశువునకేనుదృప్తియొనర్తున్

దీనిమూలములో అస్రుక్కులకు మధునాసమానై =మధువుతో సమానములైన, అని విశేషణమున్నది, అది పంతులవారికి పద్యములో కుదిరినదిగాదు.

.ముక్కంటివింటివిఱుచుట । నిక్కెడినీబాహువులివ్వి నే మధునిభమై
మిక్కిలి నెక్కొనువీనియ । స్రుక్కుఁ బరశువున కిపుడె తృప్తి యొనర్తున్,

అనిమార్చిన నాయుపమయు వచ్చును.

అజ్రవిత్తుపురాణము.

[5] క॥ ఎదియిపుడునుద్రిపురాసుర । సుదతీవిరహవ్రతంబుచొప్పడఁజెప్పన్
1166 విదితముగాకున్నదియది । విదితముశివధర్మమయ్యెవిదితమునీచేన్.

మూ.—యే నోపదిష్ట మద్యాపి పురస్త్రీవిరహవ్రతమ్
న భగ్నం భవతా భగ్నం జగద్గురుశరాసనమ్.

పద్యార్థము.—ఎది [=ఏశివధర్మము] ఇప్పటికిని త్రిపురాసురస్త్రీలు విరహవ్రతమాచరించుచున్నారని చక్కఁగాఁ జెప్పుచున్నదో, అది [=ఆశివధర్మము] [ఇంతవఱకు] విదితము [=భగ్నము] కాకయుండినది; విదితము [=తెలిసినది], ఆశివధర్మము నీచేత విదితము [= భగ్నము] అయినది. పద్యతాత్పర్యము :—ఈ శివచాపము [ధర్మమనఁగాచాపంబు] త్రిపురాసురులను సంహరించినది, ఇంతవఱకు భగ్నముగానిది, ఇవుడు నీచే భగ్నమైనది.—

1. ఇట శివధనుస్సునకు ఇంతవఱకు భగ్నముగానిది యని వర్ణనము మందము; శివధనుస్సు భంగము నొంద దగినదని గాని, భంగమునొంద వలసినదనిగాని ఎవరు తలంతురు! వీరు మూలములోని భగ్నములను రెంటిని 2. శరాసనమునకే విశేషణ

ముగా గ్రహించినారు; 3. ఉపదిష్ట మ్మనుపదమును కారకక్రియఁగాఁ గొన్నారు. ఇందలకారణము ప్రథమాంకములో ౪ - వ పుటలో దేనికిసచ్చరిత్ర మను పద్య మందు చెప్పఁబడియున్నది. శ్లోకమునకు అన్వయ మేమనిన;—యేన [జగద్గురుశరాసనేన] ఉపదిష్టం పురస్త్రీవిరహవ్రత మద్యాపి న భగ్నం (తత్) జగద్గురుశరాసనం భవతా భగ్నమ్.—దీనియర్థము:—ఏ జగద్గురుశరాసనముచేత నుపదేశింపఁబడిన త్రిపురస్త్రీవిరహవ్రతము ఇప్పటికిని భగ్నముగాక యున్నదో [ఇప్పటికిని ఆచరింపఁబడుచున్నదో], ఆ జగద్గురు శరాసనము నీచే భగ్నమైనది.—తాత్పర్యము.—ఈ శివధనుస్సుచే త్రిపురాసురులు దొరిరి. అట్టిమహిమగల యీధనుస్సును నీవు విఱిచినాఁడవు.—ఇట్, దేనియుపదేశమునే భంగింపఁగూడదో దానినే నీవు భంగించితివి;—అని దోషారోపణము. ఈ శరాసన మహిమకు ప్రత్యక్షనిదర్శనము పురస్త్రీవైధవ్యవ్రత మున్నది చూచుకొమ్మని మహిమాస్థాపనము. దాని యుపదేశమునే భంగింపఁగూడకుండఁగా దానినే భంగించుట దోషాతిశయ మని యాశయము. దానికపచార మొనర్చినవానికి మరణదండన తద్భార్యావైధవ్యమును తప్పవు అని చెవరించు. ఇట్, ఉపదేశ వ్రత జగద్గురు పదములు ఎట్లన్యోన్యార్థ పోషకములో అరయుఁడు. శరాసనమే జగద్గురు వని కవిహృదయము. గురువుగానిచో ఉపదేశ మెట్లుచేయును? ఇదియునుంగాక జగత్తెంతగురువో [భారమో], ఇదియు [ఈశరాసనంబును] అంతగురువు [భారమైనది], జగత్తంతయు నెంతదియో ఇదియు నంతమహిమగలది, యనియు నాకూతము. మఱియు జగద్గురువనుటచే లోకములకెల్లగురువు, నీకుం గురువు, గురుభంజనపాతక మొనర్చితివి, వధ్యుండ వని యభిప్రాయము. చెప్పక అనురీతిగా ఉపదిష్టమనునది సమాపకమే అగునేని, ఉపదిశ్యతే అని, లడంతముగానే యుండును, భూతార్థమైక్తాంతముగా నుండ నేల? 4. ఉపదిష్ట 5. జగద్గురుపదముల స్వారస్యమును 'చెప్పక శివధర్మము' అనుపదములు చెఱిచినవి. తెనుఁగుకవికి మూలార్థము విదితముగానందున నిట్లయినదిగాని, శివధనుస్సు విదితమైనందునంగాదు. ఇది ఉత్తవిత్తుసాహిత్యము గాదు, అబ్రవీత్తుసాహిత్యముగానున్నది.

జన.—నీ వెట్లు నిరపరాధుఁడ వవుచున్నావు?—నీ వెట్లు నిరపరాధుఁడవు?.

1167 అన్నం దెలుఁగగును.

౫౦ - వ పుట.

జామ.—గంధ దిగ్ధముఖంబగు శిలీముఖంబునునాటి నాయుల్లమునుఁ జల్ల

1168 జేయుచున్నావు.—

గంధమనఁగా పరిమళము, వాసన, పరిమళద్రవ్యము. ఇట ద్రవ్యమే అయిన ను కస్తూరి, జవ్వాది, అత్తరు, లోనగునవియెల్ల గంధములే గాని వానివలనశైత్యము

గలుగదు; చందనమువలనం గలుగును. మూలములో చందనదిగ్ధమ్మని యున్నదాని నిట్లు చెఱిచినారు. తెనుఁగులో చందనమునకు గందమని పేరుగాన, తత్ప్రకృతియైన గంధశబ్దంబును చందనవాచకము యని భ్రమసి వీరిట్లు ప్రయోగించినారు. సాహిత్యము మిఱుమిట్లు గొలుపుచున్నది.

ఆ॥ ఓరిరామ కామవైరికార్ముకమర్మ। ఘాతజాతపాతకాకఠోర
1169 ధారమిడుతారమారసీతాకర। గ్రహణమఱఁగనీదుగళముఁద్రెంచు.

మూలములోని యను ప్రాసలాలిత్యము మూలపదగ్రహణముచే ఈ తెన్గున వచ్చినది. ‘ఠోర’ యని యాశ్చర్య పడుట అన్యాయ్యము.

హే రామ కామరిపుకార్ముకమర్మఘాత। సంజాతపాతకత వైషకఠోరధారా
సీతాకరవ్యతికరప్రతిబన్ధబన్ధుః। కణ్ఠం పురా విశతి నిష్కరుణః కృపాణః.

చ॥ ఎఱుఁగుదె జామదగ్న్ని గుహుఁడేపునఁ జేసిని యుద్ధమూని నా
[4] నెఱకయి బల్మిఁ బోకడఁప నేరక క్రోధముతోడఁ జూచెను
1173 క్కఱియను గాలకంధరకరాంచితకాంచనగర్భమస్తకం
బులనని యాస్యవైఖరిని పొలూకనైదె బలము న్మదీయముల్.

మూ.— జానీషే న హి జామదగ్న్యమపి రే యద్దీర్ఘదోఃకన్దళ
ద్వన్ద్వాస్కన్దితబాహునా రణభువి స్కన్దేన మన్దౌజసా
నాస్రాక్షీ ద్భుజసంపదం మమ కథం వక్త్రానుసారా దితి
క్రుద్ధే నోద్ధత మైక్షి శఙ్కరకరన్యస్తం విధాతుః శిరః.

ఇందలి తాత్పర్యము.—కుమారస్వామి జామదగ్న్యునితో బాహుయుద్ధముచేసి అందు తన బాహువులను జామదగ్న్యుఁడు కదలనీక అతని రెండుబాహువులతో పట్టుకొనఁగా తాను ఓడిపోయి, నిర్వీర్యుఁడై తనకు తలలసంఖ్యకు సరిగా చేతులను [౧౨ చేతులను] బ్రహ్మ యేల సృజింపఁ డాయెనని శంకరకరగత బ్రహ్మకపాలమును క్రోధముతో చూడ సాగెను.—దీనికి అర్థము తెలియక, ఈ చమత్కార మెల్ల నీతెనుఁగున నేలఁగలిపినారు. పంతులవారు పద్యమును పాడుచేసిన విధమున మహావినోదమున్నది. 1. నాస్రాక్షీత్—ఇది సృజ [సృష్టిచేయుట] ధాతువుయొక్క లుఙ్ని ఎఱుంగలేక, అచ్చుతప్పని తలంచి, నాద్రాక్షీః అని దృశధాతువుయొక్క లుఙ్మధ్యమ పురుషైకవచనముగా దిద్దుకొని, యిట్లు తెనిఁగించినారు. 2. వక్త్రానుసారాత్ = ఆస్యవైఖరిన్, నాద్రాక్షీః = చూచితివిగావా.= కనైదే. 3. మమ భుజసంపదమ్ = బలము న్మదీయముల్, ఇతి = అని.—4. ఉఱుక్—ఏమి యుఱు ననఁగా

ప్రాకృతశిరశ్ఛేదము ఉండును. ఏలయనఁగా కుమారస్వామికి ఉపనీయ మగునట్లుగా లలాటలిపి లిఖించినందువలన;—అని యూహింపవలసి యున్నది. పంతులవారు ఇప్పుడె బి. ఏ. సంస్కృతవిద్యార్థులతో నేని కలిసి యీ గ్రంథమును పఠించియుండిన నిట్టిపొరపాట్లు తప్పియుండును. ఇట్లు మార్చిన మూలార్థము వచ్చును.

ఎఱుఁగవె జామదగ్న్యు నని నెవ్వఁడు వోర్వఁగ నాత్మబాహులు
క్రొఱ బిగఁబట్టి షణ్ముఖునిఁ ద్రైశకరక్షము ఘాతమస్తముల్
మిడిమిడిఁ జూచె మూర్ధములచొప్పున లెక్కఁగ బాహుసంపదల్
బెడఁదమి యేమి నా కనుచుఁ బోయక రోషకషాయితాక్షుఁడై.

రాము.— పోచుందుము!

శా॥ సీతోఁబోటనుమాటయంటయనుజన్మమాకువిప్రోత్తమా
[6] ఖ్యాతుల్మీరలుసచ్ఛ్లాఘ్యులరుమేమాచుందుమద్యుమ్నులే.
1179 లక్ష్మ.—సత్యమేయిది.
నీతంబేకగుణంబుమాకువిలుపూనిక్కంబు లేందాకుఁ మీకనన్
ఖ్యాతంబౌనవగుణంబుబలమైయజ్ఞోపవీతంబిలన్.

రామ.— భో బ్రహ్మన్ భవతా సమం నఘటతే సంగ్రామవార్తాపినః
సర్వేహీనబలా వయం బలవతాం యూయం స్థితా మూర్ధని.

లక్ష్మ.— జామదగ్న్య ఏవ మేతత్.
యస్మా దేకగుణం శరాసన మిదం సువ్యక్త మూర్వీభుజా
మస్మాకం భవతాం పునర్నవగుణం యజ్ఞోపవీతం బలమ్.

మూలోత్తరభాగము—మాకు రాజులకు ఏకగుణమైనవిల్లు బలము, మీకు నవగుణమైన యజ్ఞోపవీతము బలము;—అని. మాబల మేకగుణము మీబలము నవగుణము, అనఁగా, మాబలమునకు మీబలము తొమ్మిదిమడుంగులు, అని పరశురాముని బలాధికత నంగీకరించిన ట్లభినయంబును, మావింటికి ఒకదారమే మీయజ్ఞోపవీతమునకు తొమ్మిది దారములు అని యర్థాంతరముచేత హేళనంబును నిబద్ధములు. ఉర్వీభుజులకు మాకు బ్రాహ్మణులకు మీకు అని విప్రక్షత్త్రియజాతి సామాన్యాన్వయిగా పల్కినమాట. అర్థాంతరమందు నూతనమైనగుణము [దారము] గలది యని నవగుణ శబ్దమునకు చెప్పకొండి, జీర్ణతాదికారణములచే తఱుచుగా నూతనయజ్ఞోపవీతముం దాల్తురుగదా.—ఇందువలన ఏకగుణనవగుణశబ్దములు బహువ్రీహిసమాసములు. అందాక

దానిని ఏకగుణమును గ్రుడ్డివానిచేతి రాతి సామెతగా పంతులవారు సమాసముగానే ప్రయోగించినందున వారి కర్థమైనను గాకపోయినను విద్యార్థులు బహువ్రీహిగానె అర్థము చేసికోవచ్చును. 1. నవగుణమును వారు యథావిధిగా పాడుచేసినారు. కర్మధారయముగా గ్రహించిన ట్లగపడుచున్నది. కర్మధారయమేని నవగుణః అని పుల్లింగముగా నుండవలదా? ఏమిసాహిత్యమిది? మఱి తొమ్మిదిమడుంగు లను నర్థమేది? ద్వి, త్రి, చతుర్, పంచము, షట్టు, సప్తము, అష్టము, నవము, దశము—ఈరీతిగా సంఖ్యావాచకములను తత్సమీకరింప మహాసంకల్పముచేసినారా? సంజీవనార్థము ఏమి చేయరాదు!

2. సప్పలాఘ్యులరు—ఈసత్తేల? గిన్నెలకు. 3. ఔచుందము—ఈమాటయే లేకున్న ఒకవ్యాధి లేకున్నట్లుగదా? 4. పూన్కి—పాదమును చెఱిపిన యతిపూర్ణము.

5. పంతులవారు నాలవపాదమందలిబలశబ్దమును మూడవపాదమందలిశరాసనమునకు విధేయముగా గ్రహించిన ట్లగపడదు. 6. సువ్యక్తమను పదమునే తృతీయపాదమందు శరాసనమునకు విధేయమునుగా గ్రహించినట్లు తోఁచుచున్నది. దానికే సీతమన్నట్లు అగపడుచున్నది. సువ్యక్తమనునది క్రియావిశేషణము, ప్రసిద్ధముగా అని యర్థము. పూన్కిలేకున్నబలిమిగానైన విల్లును బలముతో నన్వయించుకొందుము.

౫౧-వ పుట.

జామ.—ఆహా! ఈరాచకొమరునిమాటనేర్పు!...

ఈరాచకొమరుని—మూ. క్షత్రియవటోః. పంతులవారికి, 1. వటుశబ్దార్థము
[1] తెలియలేదు. సంస్కృతనాటకాపరిజ్ఞానము తెల్లమగుచున్నది. వటుశబ్దము
1180 తిరస్కారముం దెలుపును. నిందయందుఁ బ్రయోగింపఁబడును. ఇది
మూలములో ప్రయుక్తము. 'రాచకుఱ్ఱని' అనిన నాస్వారస్యము కొంచెము వచ్చును. మహావీరచరిత్రలో జనకుఁడు పరశురాముని గుఱించి "కర్ణే రట నక్రటు కథన్న వటు ర్వ్యషహ్యాః" అని వటుశబ్దప్రయోగము చేసినందులకు పరశురాముఁడు "ఆః దురాత్మన్ క్షత్రియాపసద, మా మేవం వటు రిత్యధిక్షిపసి" అని కోపించి తిట్టిన ఘట్టముంగనుఁడు. ప్రయోగాంతరములు పెక్కులుగలవు.

లడప్రాసభాగ్యము.

మ॥ తొడరన్సంగర మందు దేనిదియయా దుర్వారధారాహతిన్
[12] గడునీరేణుక మయ్యెక్షత్త్రిశిశు రక్తవ్యాప్తి చేధాత్రియ
1192 క్కడఁదద్బాల కులన్వరించుసుమనః కన్యాళి లీలాంబుజో
జ్జ్వలదామంబుల దొపరాగమున నాస్వర్గంబు రేణూత్కరున్.

మూ.— యత్ర క్రామతి సంగరాఙ్గణభువం దుర్వార ధారాఞ్చల
క్షుణ్ణక్షత్త్రకిశోరకణ్ఠ రుధిరై ర్నీరేణుకా భూరభూత్
తాదృగ్బాలవర స్వయంవర పర స్వర్లోక కన్యాకర
క్రీడాపుష్కరదామరేణుభి రభూ ద్ద్యౌ రేవ రేణూత్కటా.

ఏకుఠారము రణాంగణమందు చరించుచుండఁగా, దుర్వారమైనవాఁడియొక్క అంచుచేత నఱుకఁబడిన క్షత్త్రియశిశువుల కంఠముల రక్తములచేత భూమి నీరేణుకమైనదో, (మఱియు) అట్టిబాలవరులను తామే వరించుటయందు ఆసక్తలైన స్వర్లోక కన్యలయొక్క కరములందలి క్రీడాపద్మమాల్యములయొక్క రేణువులచేత ఆకాశమే రేణుభూయిష్ఠ మాయెనో, [అట్టికుఠారము లక్ష్మణుని బాలుఁడని క్షమింపదు, అని పూర్వమున కన్వయము].

పద్యములో నాలుగుప్రాసములును బాదపూరణములే. **1**. తొడరన్, **2**. కడున్, **3**. అక్కడన్, **4**. ఉజ్జ్వల. **5**. దేనిదియయో = దేని. **6**. దామంబులదో = దామంబుల.

7. తొడరన్—ఇది క్రామతికి తెనుఁగని వాదింతురు. ఆపక్షమున దీని కర్త యేది? మూలములో నేది యనిన, యత్ర కర్త. యస్మిన్ క్రామతియని యర్థము. ఏకుఠారము చరించుచుండ నని భావము. పంతులవారియన్వయ మెఱుంగక వాట్టోకమ్ తర్జిమాగా క్రామతికి తొడరనని మొదటవేసి, **8**. యత్రకు అక్కడనని తుదను [పూర్వవాక్యముతుదను] వేసినారు. యత్రకు ఏకుఠారమనియర్థమేగాని, ఎక్కడ నని గాదు. **9**. దేనిదియయో—అవధారణార్థకమయిన [అ]కారమేల? అక్కడ ననఁగా స్వర్గమందు అని వాదింతురు గాఁబోలు. ఆపక్షమున నప్రసక్తము. సంగరమందనివాదించుచో, యత్ర కిది తెన్గుగాదు., ప్రాసపూరణమాత్రమే, **10**. సంగరమందని నియమించుటచే వారిశవముల నని యేర్పడును. **11**. స్వర్గంబున్—ఆకాశమని చెప్పవలయును. పరాగమున "నభ్రంబెల్ల" అన్న సరిపడును. **12**. రేణూత్కమున్—మూ. రేణూత్కటా. ఇటు పంతులవారు, ఏకదేశవికృతస్యానన్యత్వాత్తనున్యాయము, నవలంబించినట్లున్నది. ఒకటివర్ణమేగదా మానినారు. ఉత్కశబ్దమునకు కోరికగలది యర్థము. "ఉత్క ఉన్మనాః"—అమరము. అదే పాణినీయసూత్రంబును. "తచ్ఛ్రుత్వా తే శ్రవణసుభగం గర్జితం మానసోత్కాః" మేఘసందేశము. ఇష్టమైనశబ్దము వేసికొని దానికిష్టమైనయర్థము చెప్పుకొనెదమని ప్రతిజ్ఞయా?

౧౭౨-వ పుట.

ఓరాజా ఓరుద్రాక్షధారివగుము!

శా॥ ఓరుద్రాక్ష సరోజ్జ్వలద్గళులు గండో శ్రోత్రి యక్షత్రియుల్
[8] ఘోరాజిం బోనరింపశక్తి యెదిమీకుం గోర్కి వమ్మేయవుం
120 వారస్యుల్లస పంచశాఖకలిత ప్రాంచత్కృపాణోరుధా
రారాద్ధూత రిపుద్విపాస్తమదపంకాళుల్ ప్రవీరుల్ పరుల్.

మూ.—యుష్మాకం భో స్సుఘటితజనుః న్యస్తపద్మాక్ష కణ్ఠా
మిథ్యోత్కణ్ఠా కిమితి సమితి క్షత్రియ శ్రోత్రియాణామ్ శే
తేఽన్యే చఞ్చత్కరతల చలచ్చణ్డ నిస్త్రింశ ధారా
ధౌతారాతి ద్విపమదమసీ పఙ్కపూరాః ప్రవీరాః.

మీరు రాజన్యశ్రోత్రియులరు తాపసవృత్తి నున్నవారు, మీకేల యుద్ధాసక్తి? కరకలితచండకృపాణధారలచే శత్రుగజమదమసీపంకమును కడుగునట్టిప్రవీరులు మీ బోంట్లు కారుగదా?—అనఁగా ఆప్రవీరులు కత్తి కేలఁ బూని రణాంగణమున నగ పడినమాత్రాన తద్దర్శనముచే శత్రుద్విపములు తమ్ము వారు చంపివేయుదురని భయాకులములగుటచేత వానిగండతలములందలి నల్లనిమదజలము లింకిపోవునని యుత్తరార్ధమున భావము.—పద్యములో, 1. ఓశబ్దముచేత పూర్వార్థము, 2. ధూతశబ్దముచేత నుత్తరార్థమును చెడిపోయినవి. సంబుద్ధమునకుం ముం దోకారముసరి, విధేయమునకుముం దోకారము పెట్టుట యెట్టిది? ఓ శ్రోత్రియక్షత్రియులారా రుద్రాక్షసరోజ్జ్వలద్గళులు గండు అనవచ్చును. 'ఓరుద్రాక్షధారులారా శ్రోత్రియక్షత్రియు లరుగండు' అనవచ్చును. రెంటను ఓకార ముంచుట భాషగాదు. సంబుద్ధ మేదో విహితమేదో సందిగ్ధము. శ్రోత్రియులను రుద్రాక్షలు ధరింపుఁడనుట సిద్ధసాధనము. రుద్రాక్షధారి క్షత్రియులను శ్రోత్రియులు గండనుటయు సిద్ధసాధనమే. కాన నిందేదియు రెండవదానికి విధేయము గాఁదగదు. 3. మూలములో ఇవి రెండును [యుష్మాకమ్]జనకాదులకు అనువాద విశేషణములుగానే యున్నవి. 4. ఈగండును గుండువేసికొట్టిన పూర్వార్థమున కర్థముకల్గను. ఉత్తరార్థములో 5. ఆస్తశబ్దముచే నొకస్వారస్యము కలిగినది. ఏమన కృపాణధారచే ధూతమై మదపంకము రిపుద్విపములచేత పొందఁబడినదని. మూలకారునిహృదయ మేమనఁగా—రిపుద్విపములమదపంకము పోయినదని. దానికి కేవలమువిరుద్ధ మర్థమగునట్లు రచించుట కౌశలవిశేషముగదా? ఈపాదుపాదపూరణము లేకపోయిననేమి? ద్విపేంద్ర అనిప్రాసికోరాదా? —ధూత— 6. ధారాశబ్దమందు జలధారయని శ్లేషయభిప్రేతముగాన ధౌతయన

పలుగుదు. మరిమనీషలంకమని యుండు 7. మషిని త్యజించుట సరిగాదు. ఏనుఁగుమప మున్నిట్లా కాటుకవలెనుండును. వీరు ధాతయనుటకు ధూతయనుట యిదిరెండవ మారు. ఉపమర్శ ౧౫౫-వ పుటచూడుఁడు. 8. కోర్కులవమ్మేయగున్—ఆశ్లేష అయినది.

౫౩ - వ పుట.

పరశురాముఁడువక్త.

[2]
1202 అయ్యైయ్యయుద్ధంబులందున్ హతనృపతిశిరోఘాప్తిఁగాపాలికంబై
వెయ్యంబౌనక్షమాలన్ దివిరియిడుదువందింతుఁ దక్షైత్రపాలున్.

1. ఇడుదున్—నేను ధరింతునని యర్థమా? లేక, క్షేత్రపాలుని కొసంగుదు నని యర్థమా ? ద్వితీయపక్షమున క్షేత్రపాలున్ అని ద్వితీయ సంప్రదానము నెట్లు తెలుపును? ఆదిమాన్వయమందే విభక్తివిపరిణామము అన్యాయ్యము. “తెవిరి యొసఁగి వందింతు” నన్న ఇంతకన్న మేలు. ఇట వందించుట ప్రధానముగా వివక్షితముగాదు, ఇడుటయే ప్రధానముగా వివక్షితము. కావున ఏకవాక్యకరణముచే నేకప్రాధాన్యమును సూచింపవలయును. 2. శిరోఘాప్తి—అన్యత్రచర్చితము. “హతనృపతిశిరఃప్రాప్తి” అన్న నప్రయుక్తతాదోష ముండదు.

“ వినాయకంప్రకుర్వాణోరచయామాసవానరమ్.”

మ॥ కొనుమన్నీవుప్రసన్నభావమునువాగ్దోషంబునాపెన్నకిం
1203 కెనయించెన్మదిఁగిన్కనుంబలుమఱున్హేరాళముంగాయశం
బనువిత్తంబునుజిత్తముంగితవునట్లత్యంతముంబాపునీ
ఘనతన్మిన్నకపల్కకుండుముజగత్ఖ్యాతుండయోభార్గవా.

దీనికిపంతులవారికి దొరికిన తెలుఁగుముద్రణమందలి మూలము:—

ప్రసీద న్వాగ్దోషా ద్విరమ కురు మే చేతసి గిరం
చిరం యత్సాయానై ర్బహుభి రిహ వారై శ్చిత మభూత్
యశో విత్తం చిత్తం కితవ ఇవ విక్షోభ్య తరళ
స్తదేకస్మిన్ వారే భృగుతిలక మా హారయ ముధా.

ఈపద్యమున కర్థము చెప్పుట దుర్ఘటము సరియేగదా మూలమునకు సరిపెట్టుట యంతకన్న దుర్ఘటముగనున్నది. ఈతీరున నుండునని తోఁచెడిని:—

ప్రసీదన్—కొనుమన్నీవు ప్రసన్నభావమును, మేవాగ్దోషాద్విరమ—వాగ్దోషంబు నా దెన్నక, చిరమ్—ఇంక, కురు చేతసి—ఎనయించె న్మదిన్, గిరమ్—కిన్కనున్, బహుభిరిహ వారైః—పలుమఱున్, సాయానైః—హేరాళముంగా, యశోవిత్తమ్—

యశంబనువిత్తంబును, చిత్తః—చిత్తముౘ, కితవఇవ—కితవునట్లు, విక్షోభ్యతరళః—అత్యంతము న్బావునీఘనతౘ. [త దేకస్మిౘ వారే,దీనిని వదలి వేయుడము], భృగు—ఓభార్గవా, తిలక — జగత్ఖ్యాతుండ, ముధా — మిన్నక, మాహారయ — పల్కుకుండుము.

కర్త యేది కర్మ యేది యని ఇత్యాదితుచ్ఛప్రశ్నలు వేయవలదు. ఈరీతిగా తెనిఁగించుట తప్పుగాదు. ఇట్లు వ్యాఖ్యచేయు సంప్రదాయము కగిలినదేగాని లేనిదిగాదు.

చెప్పులోనిరాయిచెవిలోనిజోరీఁగ । కంటిలోనినలుసుకాలిముల్లు
ఇంటిలోనిపోరునింతింతగాదయా । విశ్వదాభిరామవినరవేమా.

చెప్పు — గురూపదేశమును, లోని — హృదయములో, రాయి — ప్రాసికోనుము; చెవి — దుర్మార్గులుచెప్పుమాటను, లోని — హృదయములోనికి, జోరీఁగ—చొరనీయకు. కంటి — చూచితివా ? లోనినలుసు — లోపలినలుసును, హృదయములోనినరసింహస్వామిని; కాలిముల్లు — యమునిదండము [నరసింహభక్తులను] ఏమియుంజేయఁజాలదు. ఇంటి — వింటివా ? లోనిపోరు — లోపలియరిషడ్వర్గము యొక్కపోరాటము. ఇంతింతగాదయా—ఇంతవింతకాదయ్యా, అది యెంతవింతయో! విశ్వ.

పంతులవారికి కొంచెము నాగరలిపి పరిచయమున్న నీపద్య మింతపాడై యుండదు.

ప్రసీద త్వం రోషా ద్విరమ కురు మే చేతసి గిరం
చిరం య త్సాయాసై ర్బహుభ రిహ వారై శ్చిత మభూత్
యశో వృత్తం విత్తం కితవ ఇవ విక్షోభతరళ
స్తదేతస్మిౘ వారే భృగుతిలక మా హారయ ముధా.

దయసేయుము, కోపము మానుము, నామాటమనస్సున కెక్కనిమ్ము; ఓయి భృగువంశాభరణా, చిరకాలము క్లేశపూర్వకముగా నీవార్జించినయశశ్చరితమును, కలఁకఁబాఱిన జూదరి ధనమునుం బోలె ఈమాఱు వృథాగా ఓడిపోకుము.—అని యర్థము. పద్యమునకు దీనికిని తారతమ్య మారయుఁడు.

[1] ఆ॥ వాగ్విడంబనైకవైదుష్యులైనమీ । యెడనుబ్రచురవాణియేమిటికిటఁ
1204 బరులయునురుగొనెడుశరములనావాని । సైఁపుడీరలెల్లసైరణమెయి.

దీనిమూలములో చతుర్థపాదము “సర్వేపి యూయం సహితా స్సహధ్వమ్,”—మీరలెల్ల కలసిసైఁపుఁడు—అనియర్థము. 1. సహితాః అనఁగా సైరణకలవారైయనుట సమంజసముగాదు. సైఁపుఁడు అనుటచేతనే ఆయర్థము వచ్చినది. అం

పక్షిని యాగపశ్యముగా నాకముచేసెద ననియు. అంపఱుం గలిగివచ్చినను నన్నో ర్వంజాల రనియు భావము.

౫౮ - వ పుట.

ఉ॥ కులిశకఠోరమైనవిలుకోలదిభగ్నమె భగ్నమయ్యెనా
[5] 1209 జలననుసీహృదిఘోరముసై ఖరిమగ్నమెమగ్నమయ్యెనే
మెులయునుశైవమైనమఱియుఁ విలువైష్ణవమైననేమినా
బలుపగుదోస్విలాసము|మవంబుగణంపదుదేనినేనియుఁ.

మూ.— తతోప్యుద్దండం కులిశకఠినం భగ్న మేతేన భగ్నం
మగ్నం శల్యం తవ హృది మహ న్మగ్న మా స్తావతాకిమ్
త్రైంయక్షం వా భవతు యది వా నామ నారాయణీయమ్
నైత త్క్రాఇచ్ఛి ద్వికణతి మే దుర్మదో దోర్విలాసః.

1. ఏతేన = నావలన, ఇది భగ్నమునకు కర్త, పద్యములో భగ్నమునకు కర్తయో మగ్నమునకు కారణమో, సందిగ్ధముగా నున్నది. రెంట నర్థము వే ఱగుట చేత రెండు ననఁజనదు. మగ్నంశల్యం తవహృది=నీహృదయములో శల్యము గ్రుచ్చుకొన్నది. ఇట 2. వైఖరి నని యుపమావాచకము ప్రయోగించుటచే మూలము మందీకృతమైనది. 3. ఆస్తావతాకిమ్ — ఏమెులయు ననుట నసుగటు. 4. నాబలుపగుదోర్విలాసము—బలుపగు ననురచన అసహ్యముగా నున్నది. బలితపు అన్న బాగుగా నుండును. శైవమైన మఱియుఁ వైష్ణవమైన నేమి? 5. మఱియుఁ ఉయతెపు ముతేకున్న నెంతయు బాగుగానుండును. ఇదితప్పదుగాన, విలు శైవమైనను మఱియును వైష్ణవ మైనను, అనియేని శైవమైనను విలు మఱియును వైష్ణవమైనను, అనియేని యున్నసరిగా నుండును.

జామ.—...ఏమిరా! ఏరా! [కులిశకఠోరమైనయనుపద్యమును చదువు చున్నాఁడు].
[5] 1214 రామ.—ఇది పలుమాఱు చెప్పఁబడుచున్నదే? [ఆదేపఠించుచున్నాఁడు]
జామ.—బాగు. ఇందుచేతనే నేను స్మరింపఁబడుచున్నాను?
రామ.—అదేమి?

తెనుఁగులిపిముద్రణములో మూలము.

జామ.—...కిమాత్థరే [తతోప్యుద్దండమిత్యాది పఠతి.]
రామ.—నన్విదం భూయో వ్యుచ్యతే. [త దేవ పఠతి].

జామ.—సాధు. కిమనేన స్మారితోఽస్మి.

రామ.—కింతత్.?

నాగరముద్రణములో మూలము.

జామ.—కిమాత్థ నే! కిమాత్థ । త దేవ పఠతి ।

రామ.—నన్విదం భూయోఽప్యుచ్యతే! పున స్తదేవ పఠతి ।

జామ.—సాధు స్మారితోఽస్మి.

రామ.—కింతత్

జామ.—ఏమంటివిరా, ఏమంటివి! [అని యనేకపఠించుచున్నాఁడు.]

రామ.—ఓయి, ఇదె మఱల నెప్పెదను. [మఱల అదే పఠించుచున్నాఁడు].

జామ.—చక్కఁగా జ్ఞప్తియైనది.

రామ.—ఏమది?

తెలుఁగుముద్రణమందలివాక్యముల కభిప్రాయమును క్లేశముచే నెఱుఁగవలసి యున్నది. 1. "భూయస్—అవ్యయమ్. భువే భావాయ యస్యతి యస భావే క్విప్ । పునరర్థే" శబ్దస్తోమమహానిధి. కాన పలుమా ఱనుటకన్న మఱలననుట మేలని తలంచెద. 2. స్మరింపఁబడుచున్నాను—స్మారితఃఅనుపదము ణిచ్చుపై క్తాంతమైనది. కాన ప్రేరణార్థము కలదు. కాన స్మరింపింపఁబడితెని అనవలయును. పంతులవారు ప్రేరణాప్రేరణములభేదమును కనిపట్టలేమి శోచనీయముగా నున్నది. 3. నేను స్మరింపఁబడుచున్నాను అనఁగా నన్ను జ్ఞప్తిచేసికొనుచున్నా రని యర్థము, క్లేశము. మూలవిరుద్ధము. 4. ఇందుచేతనే— ఇట మివర్ణము అచ్చులోపొరఁబాటుననష్టమై-దా లేక వీరు చేసిన తెలుఁగే యిదా? వీరిమూలములో 5. కింశబ్దమున్నది. వీరితెలుఁగులో అవధారణార్థకము ఏకారమున్నది. అవధారణమే ఆంధ్రీకర్తకు సమ్మతమేని ఇందుచేతఁగాదని యాప్రశ్న కుత్తరమగును, అసంబద్ధము. ఏమిశబ్దమేయేని ప్రశ్న చేయుట యసంగతము,...తా నింక ఆశ్చర్యపడవచ్చును. అదేమని రాముఁ డడుగవచ్చును.

3 పాదములు ఉత్పలమాల. ౧ పాదముచంపకమాల.

ఉ॥ దేనిదినార్తిమ్రోఁతహరిదివ్యకరాహతిఁగల్గి యంతటన్
[11] 1225 వానినిఁదామభృంగములధ్వానముచేద్విగుణంబయానుర
శ్రీనశినేతకౌక్షయనుశోకరవశ్రుతిపాతకాళికిన్
బ్రాణపముభంగినొనదిదివైష్ణవకార్ముకరత్నమేనుమీ.

1. వాని [=వానియొక్క] ప్రాధాన్యమెంతము గాదు. 2. సుదాము, 3. సుశ్లోక—ఉపాదపూరణ సువర్ణము వంటివానికి కడుం బ్రియముగానున్నదిగాని, ఇందులో ముఖ్యముగా రెండవపదములో సూ పెట్టుకొనుటకన్న కవనమును పేరెత్తకుంట మేలు. అట్లుచేయ నిష్టముగాదేని యాకవమునకు ఆపేరు పెట్టుకొనందగును. ఇట్టిపాడుకవన మేలచేయవలయు? 4. ద్విగుణంబు—అకారము పాదపూరణము. 5. అవధారణ మసంగతము. 6 రత్నమేనుమీ—ఈయేకారమును ఇదిశబ్దముతో చేర్చి ఇదే అన్నను బాగుగానుండును, అది శబ్దమును అందనిమార్చి అవైష్ణవకార్ముకరత్నమే అన్నను సరిగా నుండును. ఇప్పుడున్నవిధము హృదయంగమముగాదు. ఆ రాముండే వచ్చె ననుటకు, వాడు రాముండే వచ్చె ననునంతటితెలివి ఆంధ్రుల కంటికిని ఇంకను రాలేదు. 7. అదిది వైష్ణవకార్ముకరత్న మనుటకంటె, ఇదవైష్ణవకార్ముకరత్నమనుట తెలుగువలె నుండును. 8. చేనిదినారి—ఉపాదపూరణదివర్గమునకు అలవాటు అయినారము. 9. పాతకాళికిన్—పాతకశబ్దమునకు పరెంచువారు ప్రశ్నమోపస్థితార్థము. పాతమే యిట వివక్షిత మని యెఱింగి స్వార్థకప్రత్యయకల్పనను గ్రహింపవలయును. 10. అదిది—పిశాచోచ్చాటనకు పనికి వచ్చును.

11. ఈపద్యములో ఛందస్సు శ్రుతి మిదిరి రాగానం బడ్డది. కఖగఘవజాది ప్రాసములు మస్తసంధులు చాలక, ఆత్మస్తుతికి నన్యనిందకును ఆంధ్రభాషాసంజీవని కలదనుధీరతచేత వీరు ఈయద్భుతపద్యమును రచించినారు. ప్రాస మొకపాదమున గురుపూర్వక మయిన నన్నిపాదములందును అట్లే యుండవలయు ననునియమము ఎగిరినది. ఉత్పలమాలలో తొలిగణము భగణమను నియమంబును ఎగిరి పోయినది. ప్రాకను జగణమున నన్నియు లఘువులే యనియు, లఘువు లుండె ననియు, ఇత్యాదివాదములు ఆంధ్రభాషాసంజీవనిలో నుప్పతిల్లవా? ఇట్టివారిచేతంబడి భాషాదేవత యెన్నికడగండ్లపాలయినది! ఆమెకు స్వర్గమం దేమయిన శాపము తగిలియుండునా?

[3] ఆ॥ శార్ఙ్గి కేలుదమ్మిం జెలువులీలలనేది । శార్ఙ్గమద్దియిద్దిచాపరత్న
1228 మిడుకొనంగవలంతువేనిగైకొనుమిడు। కొనంగంజాలవేనియునువిడువుము.

మూ.—కరపఙ్కేరుహక్రోడే క్రీడితం యేన శార్ఙ్గిణః

తదేతద్యది శక్నోషి గృహాణ విగృహాణ వా.

1. చాపరత్నము—పాదపూరణము. శార్ఙ్గిచేతిశార్ఙ్గమనుటకన్న చాపరత్నమనుటచే విశేషణమేమి? 2. ఇడుకొనంగ—సాధింప అనవలయును. 3. విడువుము—ఇదితప్పు; పోరుము [నాతో] అనియర్థము. విగృహాణ అనుమాట కర్థము తెలియ

కదే నీతిచంద్రిక విగ్రహతంత్రము వ్రాసినారఁట! "యత్కృతేరీన్ విగృహ్ణీమ" భట్టి. "భర్త్రానా విగృహీతో౽హం భూయాసం జీవకః కథమ్" భట్టి. "విగృహ్య చక్రే నముచిద్విషా బలీ" మాఘ. ఇత్యాద్యలం గనునది. ఇక్కడిసాహిత్యమున కాశ్చర్యపడునది!

ఉ॥ పొందదుశైవమైనవిలుపోలికనీయదిభంగసంగతిన్
[15] 1243 మందచలమ్ముఁజెందయినమారఘురామునిచేతనీతఱిన్
బొందుగఁజక్రమట్లొనరెఁబూర్ణముగాఁగనువంపఁబడ్డదై
యందమునైనవైష్ణవశరాసనమియ్యదివింతయెంతయున్.

1. మారఘురామునిచేత—అని పేరుకూర్చితమ్ముఁడు అన్నను పలుకుట యనుచితము. మూలములో అన్న యనియర్థముగా ఆర్యేణ యనియున్నది, "ఆర్యేతి చాగ్రజః" సాహిత్యదర్పణము. 2. మఱియు నితఁడు "రఘు" అనుటచేత తాను అనఁగా లక్ష్మణుఁడు రఘువంశ్యుఁడు గాఁడని యర్థమగుచున్నది, అది యొకస్వారస్యము! మఱియు రఘువంశ్యమహిమాతిశయధ్వననమా యనిన, వాక్యములో నట్టిదేమియు లేదు. విల్లు విఱుగకుంట దానిసారమేగాని రామునిమహిమ గాదు.

మాశామ్భవం ధనురివేదమపి ప్రయాతు । భఙ్గప్రసఙ్గమితిమన్దచలద్భుజేన
ఆర్యేణకార్ముకమిదమహో సహేలం । చక్రీకృతం భగవతో గరుడధ్వజస్య.

శివునివిల్లువోలె నిదియు విఱిగిపోవునేమోయని వెఱచుచు మెల్లమెల్లనే కేలఁ బూని, ఆహా! అన్న అవలీలగా ఈహరిధనుస్సునుకూడ చక్రాకారముగా వంచినాఁడు.—అని యర్థము. దీనింబట్టి పంతులవారి పూర్వార్థ మెంతపాడయినదో యెఱుంగవచ్చును. 3. "పొందునొ శైవమైన విలుపోలిక నిద్దియు భంగ 4. మృష్ణతిన్" అని మార్చిన సరిపడును. 5. "నప్రయాతి" అనఁగా "పొందదు" గాని, "మాప్రయాతు" అనఁగా "పొందదు" గాదు, "పొందకుండుఁగాక" అని యర్థము. 6. మూలములో రామునితలంపుగా నున్నది. ఇందులో కవనము కుదురక ఆవిశేషము త్యజింపఁబడినది.

ఒకటి రెండు పాదపూరణంపుఁబులకండంపుఖండములం జూపెద.— 7. ఈతఱిన్—పా. 8. పొందుగ—ప్రా. 9, 10, 11. పూర్ణముగాఁగను వంపఁబడ్డదై—య. పా. [ఈయరణ్యరోదనమెల్ల చక్రమట్లొనరె ననుటలో గతార్థము.]

12. అందమునైన—ప్రా. [ఇది సహేలమునకు తెనుఁగందురు. 13. సహేలము చక్రీకృతమునకుం గ్రియావిశేషణముగాని కార్ముకమునకు విశేషణము

గాను.] 14. 15. ఏంత మెంతయుఁ—పా. [అహో అనువానివలె, ఆశ్చర్య ద్యోతకశబ్ద ముండవలయునుగాని; ఈటీక యేల? పాఠముచెప్పువారు దానికర్థము నానీమాట చెప్పుకోవచ్చును.]

౫౫ - వ పుట.

సుయువతీ! అపప్రాసము.

మ॥ స్రగ్॥ పాడమెక్కెన్ శ్రీరామబాణంబు మొదటవిలసత్పూర్ణబాణాసనానన్

[18] 1261 గడెమిన్మిన్నంటెనంతంగలఁజెభృగుసుతఖ్యాతనాకాఖ్యముస్వ

తెలిపుల్గానాఁగనెక్కెం ద్రిదివసుయువతీదివ్యపుష్పాంచితంబై

గడుఁగీర్తింగాంచివచ్చెం గదిసిపొదికలంకారముం జేయఁజాలన్.

మూ.— ఉద్భిన్నశ్చాపచక్రాదమరపరివృతవ్యోమరథ్యావగాహీ

బాణోఽయం రాఘవస్య త్రిదశపురగతిచ్ఛేదకృద్భార్గవస్య

హంసీభూతస్స్మరస్త్రీకరకమలగళత్పుష్పసౌరభ్యలుభ్య

ద్భృఙ్గీసంగీతభఙ్గీపరిచలితయశాస్తూణపర్యఙ్కమేతి.

రామబాణము చక్రీకృతమైన ధనుస్సునుండి వెడలి, దేవతలు తనకు దారితొలఁగి యీఁగ, ఆకాశావకాశమునం బోయి, భార్గవుని స్వర్గగతిని ఛేదించినదై, అమరాంగనలు గురిసిన పువ్వుల పరిమళమునందు లుబ్ధములై తదనుసారముగా చేరిన తుమ్మెదల గానములచేత వ్యాపించిన తన యశస్సుచేత తాను హంసమై, వచ్చి తూణము పైమంచమును చేరుచున్నది. శ్లోకమునకుం బద్యమునకుంగల యంతరముం గనుఁడు. 1. చక్రీకృత మనుటచే ఆకర్ణాంతము లాగఁబడిన దనిభావము. 2. చక్ర మనుటకు బదులు పూర్ణ మనుట నవ్వుటకు బదులు ఏడ్చుటగానున్నది. 3. అమరపరివృతవ్యోమరథ్యావగాహీ — స్వర్గమువైపు బహుదూరముపోయిన దనియు, అమరులకుంగూడ భయప్రద మనియు భా. ఈ విశేషణముచేతనే తెలియుచున్నది, అట్లు స్వర్గమువైపు పోవుట భార్గవుఁడు స్వర్గమునకుఁ గట్టుకొన్నమార్గమును కూల్చివేయుట కని. ఉత్తరార్థమునకుం దెలివిడి.—రామవిజయోత్సవాభినందనముగా సురాంగనలు పూలవాన గురిసిరి. ఆ పువ్వులవెంట తత్పరిమళాకృష్టములై తుమ్మెదలు వచ్చి విశేషించి సంగీతము పాడుచుండినవి. ఆ పాటయే రామమహిమను లోకమెల్లం జాటుట యైనది. దానిచే రామయశస్సు వ్యాపించినది. యశస్సు తెలుపుగాన, ఆయశస్సుచే ఆ బాణము తెలుపై హంసవలె నైనది. అట్లు యశస్వంతమై వచ్చి యాబాణము మఱలం బొదియందు మంచముమీఁదనుం బోలె పవ్వళించినది. పంతులవా

రు పులిమీఁదపుట్రగా ప్రస్థరకు మహాప్రస్థర పెట్టుకొనియు మూలార్థమును శంకా యపిచ్చికొండ చేయుటకు కారణ మూహింపుఁడు. తుపానుచే తోఁట భగ్నమైనం దులకు లాభమేమనఁగా సమృద్ధిగా [పచ్చి] వంటచెఱకు:— 4. పాడమెన్—[బాణ సనమునుండి వెలువడెనేగాని పుట్టలేదు]. 5. మొదట—పా. 6. విలసత్—పా. 7. కడిమిన్—ప్రా. 8. అంతన్—పా. 9. ఖ్యాత—య. 10. వే—పా. 11. దొ—పా. 12. ను—పా. [దీనికై కవనము మానివేయ వలసినది.] 13. దివ్య—య. 14. కడున్—ప్రా. 15 కలంకారమున్ 16. జేయుఁ 17. జాలన్—య. 18. భృగుకులము వానిని రఘుకులమువాఁడే జయించెనని సూచించుటకు భార్గవస్య అన్నందులకు సరిగా రాఘవస్యఅన్నాఁడు. ఈ కాలములో ఇంతవాఁడు మఱి లేఁ డఁటగదా ! ఈశ్వరా యని మూలశ్లోక మెవరియొద్దనేని చదువుకొని తదర్థ మెల్లను సరిగా వచ్చునట్లు నాలుగుసీసములుగాని అయిదుపుంజీలగీతములుగాని, ఒకసో దె గాని చెప్పకోరాదా?

ఉ॥ కోకిత్రైలోకియిద్దియెసఁగున్గనిమోదము నేదితోఁచినన్
[15] 1276 ప్రాకటమౌవికాసమునభాసిలుమానిమనోంబుజౌఘమున్
శ్రీకువలాభుఁడేఁడితఁడుచెల్వగుబాలుఁడుసన్మనోహరుం
డేకరణిందదుజ్జ్వలమతీడ్యముజ్యోతిజనించెనిట్లిహా.

1. ఎసఁగున్—య. [2. ఎసఁగున్గని యనుట కనుసనుటకు డొంకతెరు గుడు]. 3. ప్రాకటమౌ—ప్రా. 4. భాసిలు—య. [5. వికాసమున భాసిలు=వి కసిలు]. 6. శ్రీ [కువల]—ఇది కుదిరినకవనమేనా? శ్రీకువలాభుఁడఁట! 7. ఎందు లో సామ్యము? కువలయ దళశ్యామలతనుః—కలువ ఱేకువలె శ్యామలమైనదేహము కలవాఁడు, అని మూలము. మూలము టీకయు తెలుఁగు మూలమునుగా, నున్నవి. 8. శ్యామతలోనని చెప్పక యెట్లుతెలియును? వివక్షితము కుదురనిచో పద్యమేలచే యవలయు? ఎఱుకతవలె గద్దె చెప్పకోరాదా?] 9. చెల్వగు—య. 10. సన్మనో హరుండు—పాదపూరణ మనోహరుండు, కేవలము పదముల దంపుడుగాఁడు. 11, 12. ఉజ్జ్వలమతీడ్యము—పా. య.

తత్—ఉత్తత్తు ఏది తోఁచినన్ అనుచోటియేది కుత్తరము. ఇట 13. తదు జ్జ్వలము + అతీడ్యము అని ఛేదమో? ఏల్లనొకటియే సమాసమో? సమాసమున ఉజ్జ్వలమతులచే ఈడ్యమని యర్థవిశేషమున్నది. 14. తత్తుతోఁజేరఁగా ఆయు జ్జ్వలమతులచే అని యర్థమా? ఉజ్జ్వలమతీడ్యమైనట్టి యల్లదియని యర్థమా? మొదటిది కాదని తలఁచినవాఁడు ధన్యుఁడు. ఏపక్షమందైనను. తత్తు జ్యోతికి చెంప

పంక్తినది. 15. దానిని ఈ సమాసములో వేయుట యన్యాయ్యము. అసుందర పురుషుని. సుందరుఁ డగునాపురుషుని, అనుటకు తత్సుందరం పురుష మ్మనుట కవి లాఘవ్య విత్త్వ మనిపించుకొనును గావలయు! అస్థానపతితమైన యీతత్త్వచేత చమత్కారము చెత్తయనది. “ఏకరసంజనించె నది యీద్యుతమం బగుజ్యోతి యిట్లహా” అని దిద్దునది.

[2] క॥ పురవైరిశరాసనమున । శరముగనేఁడయ్యెవాఁడె సఁగబాలుండై
12౭౮ యరిపెఁగనే విల్లెక్కెడ । నరుదెంచెఁబురాణపురుషుఁడనిమదిఁదలఁతున్.

మూ.— ఆపూరణాయ పురవైరిశరాసనస్య
బాణాత్మనా పరిణతః కిల లీలయాయః
ఆరోపణాయ పునరస్య స ఏవ శార్ఙ్గ—
బాలాత్మనా పరిణతః పురుషః పురాణః.

ఇందు, ఆపూరణాయ, ఆరోపణాయ,—బాణాత్మనాపరిణతః, బాలాత్మనా పరిణతః—అను పదప్రయోగములచే స్ఫురించు 1. సాధర్మ్య 2. వైధర్మ్యవివక్ష పద్యములో సర్వమంగళంబైనది.—పంతులవారు స్వారస్యము గ్రహింతురా?

మూలమునకు తలక్రిందు.

[2] తే॥ కమలలోచననీచేతఁగన్నవాఁడ । నధరభావంబునీమహిమాతిశయము
12౮౦ చేతనిఁకనీవుదేవతాశ్రేణిమౌళి । మణులనధరీకృతములఁగామనుపలేవె.

మూ. కమలబన్ధువిలోచన య స్త్వయా । స్వమహిమోన్నతై రధరీకృతః
న కి మసా వధరీకురుతే నర । స్త్రిదశకోటికిరీటమణీ నపి.

ఓయి కమలబంధువైన [కమలమువంటి, సూర్యుఁడనెడు] నేత్రముగలవాఁడా, ఏపురుషుని నీవు నీమహిమను హెచ్చించినవాఁడవై యధఃకరించితివో, [నీవు ఆపాటి సరకుగొన్న] యాపురుషుఁడు దేవోత్తమోత్తములం గూడ నధఃకరింపఁడా?- అనియర్థము.

నీచే నధఃకరింపఁబడిన భాగ్యమువలననే నేను సర్వదేవతలకన్న నుత్కృష్టుఁడ నైతినని రామోత్కర్ష భావము. రాముఁడు మనుష్యమాత్రుఁడని తలంచినవాఁడేని పరశురాముఁ డిట్లు చెప్పుట కేవల మసంగతము. తదధరీకృతుఁడు తానే సర్వత్రిదశోత్కృష్టుఁడగునెడల రాముఁడు సాక్షాత్పరబ్రహ్మస్వరూపుఁడుగావలయును. ఇందులకు స్ఫోరకము కమలబంధు [సూర్య] విలోచన యనుట. ఇదే రామాధరీకృతు

నకు తనకు ఉత్కర్ష యనుటకు సమర్థకము. కమలబంధువునకు సూర్యునికి లోప
నమువలెఁ బ్రియుఁడా అనియును అర్థము. తనవంశములో నింతమహిమగలవాఁడని
సూర్యునికి ఇంతప్రేమ. కావున ఈశ్లోకమునకెల్ల ఈ 1. బంధుశబ్దమే ప్రాణభూతము.
పంతులవారు దానినే తీసివేసినారు. కమలలోచనము చేతనే హరిని సాధించెదమందురు.
అయినను స్ఫోరకము నెత్తివేసికొనుట కుశలముగాదు. సూర్యునిసాధించు టెట్లు?
క=శిరమున, మల=మలముగలవాఁడు; ఏవంరీతిగా కమలమును హింసించి సూర్యుని
సాధించెదమందురు గాని, "అహింసాపరమోధర్మః" అంపటికిని హింసారుచి యుం
డదు. మఱియొకవిశేషము. పంతులవారిపద్యములో, 2. మూలభావమును మూలఁద్రో
యఁగానది "రామా నన్నుజయించినందున నీవు సురలకన్న నెక్కువవాఁడవైతివి"
అని తలక్రిందుగాఁబడినది. హా! ఏమిపాండిత్యమిది!

కవిరా॥ వెలయఁగఁజేయుము పవ్వఁగీర్తిని వేడ్కనుగంగయనంగఁగడుఁ
[18] లలనలకన్నులనిద్దురచీఁకటు లంబెడఁబాపెడువెన్నెలనా
1298 నలరుతమిద్దిజగత్త్రయి త్వద్విశిఖార్దితరావణమూర్ధచయ
ప్రలసనహృష్టభుజంగనరామరరాజివిరాజితమాజిభవా.

మూ.—యశఃపూరం దూరం తను సుతనునేత్రోత్పలవనీ
తమస్తన్ద్రాచన్ద్రాతప తవ సహస్రాణి శరదామ్
ఇయం చాస్తాం యుష్మచ్ఛరశిమితలఙ్కేశ్వరశిరః
స్రితోత్సఙ్గా నన్దత్సురనరభుజఙ్గా త్రిజగతీ.

యశఃప్రవాహమును దూరముగా వ్యాపింపఁజేయుము; అందగత్తియలకన్నుఁగలువలవనముయొక్క నిదురమంపునకు వెన్నెలవైన యోరాముఁడా, వేలకొలఁది యేండ్లు తేజరిల్లుము. ఈత్రిలోకీకాంత యొడిలో రావణశిరంబులు నీబాణములకు తెగిపడునుగాక, దానికి సురనరభుజంగులు సంతసింతురుగాక.—అని యర్థము.

ఈశ్లోకమునకును పద్యమునకును సంబంధము స్వల్పముగనేయున్నది. 1. వెన్నెల—వెన్నెల నిద్రను పోఁగొట్టునా? కలుగఁజేయు నని చెప్పఁదగును. 2. పోఁగొట్టునట్లే తెలుఁగున వర్ణితమై యున్నదిగదా? మఱియు నిద్రను జెప్పినంజాలదా, 3. కన్నుల నిద్దుర యననేల? కన్నులనిద్దుర, ముక్కులనిద్దుర, అని యిన్నినిద్దురలున్నవా? మఱియు 4. కీర్తిగదా వెన్నెలగా నుత్ప్రేక్షింపఁబడినది? కీర్తి నిద్రను పోఁగొట్టునా? మఱియు 5. లలనలకన్నులం జెప్పుటలో విశేషణమేమి? పురుషులకన్నులకు వెన్నెల పనికిరాదా? 6. పురుషులకు రామునికీర్తి పనికిరాదా? 7 అతనికీర్తి ముఖ్యముగా స్త్రీలలోనేనా ప్రచురము? ఇటు నాంధ్రీకరణము కడురసాభాసముగా నున్నది. 8 "అందగత్తె

యలి కన్నుఁగలువలకు వెన్నెలవంటివాఁడా" యని రామునికి విశేషణముగా నున్న మూలభాగమును సరిగా అన్వయించుకో లేక. 9. సంబుద్ధివిశేషణమును అసంబుద్ధికి విశేషణముగా గ్రహించి చేసిన పాడు ఇది. 10. చన్ద్రాశ్రితపయను సంబుద్ధి యశఃపూరమునకుఁగాని, త్రిజగతికిఁగాని విశేషణ మగుటెట్లు? శారదాదేవత కేమికడగండ్లు వచ్చినవి! దానికి ఓయిచంద్రాశ్రయమా యని యర్థము. 11. అర్దిత=పీడింపఁబడిన, దీనిని హింసించి దీనివలన నలుకఁబడినయనునర్థమును "కీఁకి" నారు. 12. ప్రలసన మననేమి? లసన్తే షే. క్రీడాయాం దీప్తౌచ—ఇంతేయర్థముగాని యిటం బొసంగదు. 13. ప్రలుఠన అన్న మేలు. దొరలుట యర్థమగును, పొసంగును.

"శివశిరసిరాంసియాని రేజుః । శివశివతానిలుఠన్తిగృధ్రపాదైః."

14. ఉత్తరార్థమునకు రావణసంహార మింతకుముందే అయియున్నట్టు లర్థమగుచున్నది. ఆయర్థమును నివారించుటకు, 15. "విరాజితమై యలరుత" అనవలయును.

ఆచారలోపము రాకుండఁబ్రయోగించిన పాదపూరణములు.—16. వేడ్క—య. 17. గడుఁ—పా. 18. రాజి—య.

పంతులవారు మూలార్థముం గనమి, వివక్షితార్థము వచ్చునట్లు పద్యము లల్లలేమి, సంస్కృతము నెఱుంగమియు, నిందు విశదమగుచున్నవి.

పంచమాంకము.

౫౭ - వ పుట.

యమున.—నానైదోడు సుగ్రీవుఁడనువాఁడు గలఁడు.—

[1] 1299 ఇటం బ్రకరణమేమనఁగా—యమున దుఃఖాక్రాంతయై యుంటం గని గంగ కారణ మడిగినది. యమున ఈయుత్తరము చెప్పినది. ఈయుత్తర వాక్యమునకు ఆరంభములో నాగరముద్రణములో. 1. "ఎక్కందావ" అనఁగా ఒకకారణ మేమనఁగా, అని యున్నది. అది తెనుఁగుముద్రణములో లేనందున వీరి యీయాంధ్రీకరణములో లేకపోయినది. ఈ ముక్క లేనిదోషము దీనితర్వాత నైదవ వాక్యములో గంగ "రెండవ కారణమంతయుందెలుపుము" అని ప్రశ్న వేయుటచేత స్పష్టపడుచున్నది. ఇట యమున ఒకకారణ మేమనఁగా అని యారంభింపనిచో నింకొక కారణంబునుంగలదని గంగ కెట్లు తెలియును? దివ్యజ్ఞానమయినచో ప్రశ్నోత్తరసంభాషణ యేల? పంతులవారికి నాగరలిపి తెలిసినను, పూర్వోత్తర సందర్భా సందర్భములను గ్రహించుపాటి తెలివియున్నను, బాగుగానుండును.

యమునావాక్యములో "నేనంగీకరించుమనుచు" అని యున్నది. ౫౯ - వ కృతి
[1] లో గంగ "హా రఘుకులకుటుంబకాంతా! కపటివి," అన్నది. అందు
1300 లకు యమున "ఎవరికెరుక సంగతితెలియదు..." అని యుత్తరమిచ్చి
నది. ఈ మూఁడువాక్యములను మూలములో 1. కుటుంబశబ్దమే ప్రయుక్తమై యున్నది. పంతులవారు వంశకుటుంబములను అభేదముగా వ్యవహరించినారు. "కుల కుటుంబ" మను ప్రయోగముచే వంశకుటుంబములు భిన్నపదార్థములని యిటనే విశదమగు చున్నది. కన్నుదెఱచి చూచినంతనే తెలియును? నిజకుటుంబమునఁ గలుగవలెను రాగము నిజవంశజనులయందుండదు. తెలిసిచేసినను తెలియకచేసినను మార్పు రసమును చెఱచినది.

౫౯ - వ కృతి.

యమున.—[సంగతిబలిమో] నీ తెలుపునకు నే.

[7] గంగ.—ఇది యూహింపరానిది.

1307 యమున.—[సుడివడుచునుఁ దిరుగుడుపడిన మదిగలది యగుచున్నది.]

గంగ.—[మనస్సులో] ఏమిటి? నిజముగా నిదే యేమో వూని యలమరుచున్నది. [విమర్శించి] అటుగాకయే యుండుఁగాక. దైవముయొక్క సంవిధానచాతుర్యము నెవఁడెఱుఁగును?—

1. యమునవేసము వేసికొన్న పాత్రము సుడివడుచునఁ దిరుగుడువడిన మది గలదగుట నభినయించుట యెట్లు? అసంబద్ధముగానున్నది. దీనిచేతనే యెఱుఁగవచ్చు నిట నేదో పొరఁబాటు గలదని. 2. తెనుఁగుముద్రణములో భవతీ అనుదీర్ఘము భవతి అని హ్రస్వముపడినది. ఆపొరఁబాటును దిద్దుకోలేక, దానికై, 3. "యమున" అని యొకకర్తను నిర్మించుకొని, 4. గంగావాక్యమును కవివాక్యముగా మార్చి, మూలములో లేనిదానిని, 5. "గంగ [మనస్సులో]" అని ఒకటికల్పించుకొని, 6. 'ఏమిటి?' అని యొకటి సృజించి, 7. అలమరుచున్నావు అను నర్థముగల మధ్యమపురుషక్రియను, అలమరుచున్నది అని ప్రథమపురుషముచేసి ప్రసన్నరాఘవమును రసాభాసము చేసినారు. మూలము తెనుఁగుముద్రణము బడి :—

గఙ్గా.—అసంభావనీయ మేతత్—ఆవర్తభ్రమితహృదయా భవతీ నూన మళీకమేవ కిమ ప్యనుభూతవతీ. [విమృశ్య] అథవా కో జానాతి విధేః సంవిధానవైదగ్ధ్యమ్.

గంగ—ఇది తలంపరానిది. సుడులచే కలఁగుండువడిన హృదయముగల దానవై నిశ్చయముగా నీవేమో లేనిదానినే యనుభవించితివి. [విమర్శించి] అట్లుగాదు దైవముయొక్క సంవిధానవైదగ్ధ్యము నెవ్వ రెఱుంగుదురు.

ఇట్టిదియెల్ల సంగావాక్యమే. దీనిని కి వర్ణదోషముచే పంతులవారును సంగలోనే కలిపినారు. కాన సంతోషింప వలసినదే.

సరయువు—...ఇదిగదా, లజ్జాపంకమున మునిఁగియున్నదానికి సగ మవ
[4] 1311 లంబనముగలది నాశరీరసంతాపము.

1. మునిఁగియున్న దెవరు? మునిఁగియున్న దేది? 2. మునిఁగియున్నందులకు అని గ్రామ్యార్థమా? 3. "సగమవలంబనముగలది శరీరసంతాపము" అనఁగా ఏదో ఒకానొకటి శరీరసంతాపమును సగము కాపాడుచున్నదని యర్థము. ఈ సంతాపమునకు పూర్ణావలంబనము కలిగినచో ఇప్పటికి సరయువు చచ్చియుండునని పర్యవసాయి మగుచున్నది. మూలార్థమిదిగాదు. సంతాపమునకు దేనికే అవలంబనముకలదనిగాదు. 4. సంతాపమే సరయువునకు సగము ప్రాణరక్షకముగా నున్నదని మూలము. ఇట్లుండవలయును:—ఈశరీరసంతాపమేగదా లజ్జాపంకమున మునింగియున్న నాకు సగమవలంబనము? మూ. (తె.) అయంహి లజ్జాపఙ్కేనిమజ్జన్త్యాః అర్థావలమ్బనః మేగాత్రసంతాపః.

సున్న. ఛందోవిభవము శసప్రాసము.

మాలిని॥ దశరథపురపౌరోదారకాంతాశ్రుధారల్
భృశగళితములుండా పేర్ధముల్మత్స్యపాళిన్
[8] 1319 గుశముసుడుకఁజేయన్ గొంచుఁబెంపొందు మేనే
ననురునురనిసిగ్గోయంబ కాంతుంద్యజింతున్.

మూ.—బహుశగళితై స్సంతాపోష్ణై స్తటాన్తవిసారిభిః
దశరథపురీపౌరస్త్రీణాం విలోచనవారిభిః
ఉపచయవతీం సంతాపోష్ణాం నిజాం దధతీ తనూం
ముహు రహ మయే మాత ల్లజ్జాం వహామి జహామి చ.

1. ఉదారకాంతాశ్రుధారల్—ఉదారలైన కాంతలా, ఉదారములైన ధారలా? "ఉదారో దాతృమహతో ర్దక్షిణే ఽప్యభిధేయవత్" మేదిని. 2. కాంతాశ్రుధారల్—ఎవరింట వారేడ్చిన నాబాష్పములు వెల్లువలై ఎత్తయిన సరయూతటము పయిం బొరలి, సరయువులో పడినవా? ఇది లోకాతీతమైనయత్యుక్తియే. అత్యుక్తికొఱకేనా పంతులవారు ఉదారవిశేషణ మిడుట? "అత్యుక్తి రద్భుతాతథ్యశౌర్యౌదార్యాదివర్ణనమ్." మంచియౌదార్యమే! మూలములో 3. "తటాన్తవిసారిభిః" అని యశ్రులకు విశేషణమున్నది. దానిచే నదికి వచ్చినవారిబాష్పములు తట

సమీపమందు దొరలినవి యని యర్థ మగుచున్నది. పంతులవారు మార్చుటకుం గార ణ మేమన, వారిని అవిశేషణమంవలె 4. విసారిభిః పదము నుంచినది. విసారి యనఁగా మత్స్య మనియు నర్థము కలదు. పంతులవారిట అయర్థము చేసికొని 'తటాన్తవిసారిభిః' అను సమాసమునకు శాంతాకారవురాణ శక్కిగా 5. 'తటపట యని వేలునట్లు కాల్పఁబడెన' అని యర్థము తలంచినట్లు తోఁచుచున్నది. కా కున్న మత్స్యముల నుడికించిన దని చెప్పుటలో నిట నేమి స్వారస్యము గలదు? జలము నుడికించిన దన్న వర్ణన చాలదా? 6. తృతీయపాదములో వీరు ముందు తాపమును పిమ్మట జలోపచయమునుం జెప్పినారు. చతుర్థపాదములో లజ్జను పొం దుటయుం త్యజించుటయుం జెప్పినారు. యథాసంఖ్యముగా తాపముచే లజ్జ క్షీ ణెను జలోపచయముచే లజ్జపోయెను అని సిద్ధించుచున్నది. ఇంతకన్న విపరీత మేమి కలదు? పంతులవారు మూలములోనున్న యథాసంఖ్యాలంకారమును గ్రహింపమి కిని శ్లోకార్థము నెఱుంగమికిని ఇంతకన్న తార్కాణ వలయునా? మూలముబడి, 7. ఉపచయముచే లజ్జవహించితిని [భర్త గతెంచినంతట బలియుటచే లజ్జగదా], 8. తాపముచే లజ్జ త్యజించితిని [తాపము భర్తృమరణజనితశోకమును సూచించు ను గదా], అని వివక్షితము. ఈయర్థము తెలియక క్రమము మార్చిరి.

గంగ.—...హా రామచంద్రైకజీవితా!

[5] 13:24 సరయువు.—[తనలో] వీనికే విలాపమిది.
గంగ.—హా మహారాజా! దశరథా! [అని మూర్ఛిల్లుచున్నది].

యమున.—[పైఁటకొంగున వీచుచున్నది.] అక్కా! ఊఱడిల్లు మూఱడి ల్లుము. ఎల్లగోనములచే వగచుటకుఁ దగినవాఁడా తండు..

గంగ.—[ఊఱడిల్లి] సఖీ! సరయూ! నీకొకరికేగాదు.—...

గంగ దశరథునిగూర్చి రామచంద్రైకజీవితా అనియేడ్చినది. సరయూవాక్య ములో—1 వీనికే అనఁగా ఎవనికి? దశరథునికా? రామచంద్రునికా? 2. విలాప మిది—ఏవిలాపము? గంగావిలాపమా? రాముని ప్రవాసమువలన దశరథుఁడు మృతినొందఁగా గంగకే విలాపము గలిగినదని యభిప్రాయమేని, వీనివలని అనవల యును. రామునికిఁగలిగిన ప్రవాసదుఃఖముకై గంగయేడ్చినదని తాత్పర్యమా? రామ ప్రవాస మింక గంగకు తెలియనే తెలియదే? మఱి యీతప్పయొక్క చరిత్రమేమ న,—అస్యైవ విలసిత మేతత్ అని మూ. దీనియొక్క విజృంభితమే యిది, అని యర్ థము. 3. దీనియొక్క యనఁగా రామచంద్రైక జీవితత్వముయొక్క; దశరథ

జీవితమైన రామచంద్రుఁడు అరణ్యమునకు పోయినందున దశరథుఁడు గతజీవి డాయెను, అని యభిప్రాయము. పంతులవారి తెనుఁగుముద్రణములో విలపిం చుని నీకారమునకు పీకారము అచ్చుపడియున్నది. ఈపండితులకు అచ్చుపొరఁబా టనునది యుండదుగాన పీరుదానిని గ్రహించి యిట్లు పాదుచేసినారు.

యమునాభాషితము వింతగా నున్నది. ‘ విపుపకము, విషుపకము; న కృతగా విపుత్రము’ అని యర్థముగానున్నది. 4. పగవరుఁ నవాఁ డినుట కర్షము కాఁగా విపత్తము అని కావా? ఇదియు ఆశోచనీయః అనుపమున అచ్చు పొరపాటు వల్ల వాఁడు నష్టును పలుకుటచేఁ గలిగినదే. ఆశోచనీయుఁ డనఁగా ధన్యుఁ డు అని తాత్పర్యము.

5. నీకొకరితే కాదు— శ్రోత్రి సరయువు స్త్రీ). కావున ‘ నీకొకతెకే గాదు’ అన్న మేలు.

౫౯ - వ పుట.

[2] 1326 [సరయువు కెరలిఁగదలించుటతో నటించుచున్నది.—ఇది కవివాక్యము. సరయూపాత్రమునకు కర్తవ్యోపదేశము. 1. ఈమాట ప్రకారము ఆపాత్ర మేమి చేయవలసినది? చిన్నపిల్ల లొకరి నొకరు వెక్కిరించు కొనునట్లు వెక్కిరించుచు నెగురవలసినదా? ఇదిచూచుటకేనా రసజ్ఞులు వచ్చుట? మూ. అథ రస్ఫురణం నాటయతి= మోవియదరుటను అభినయించుచున్నది. 2. పంతులవారి తెనుంగులో తో అని తృతీయ యేమి?

[6] 1332 ఆ॥ సుజనుఁడైనయట్టిస్వజనునియందుఁగ। ల్గినది చెడదదోసమనుగనినది
తగఁదెలుంగనాడఁబడఁదజూడంగను। గలదెయింతకంటెఁగష్టపాటు.

ఇది సరయూ స్వగతోక్తి; గంగ దశరథునికి రామవియోగము కలిగినదని సర యూ వాక్యమువలన నూహించి, అవృత్తాంతమును సవిస్తరముగాఁ జెప్పుమని యడిగి, అంతలో మఱల వలదని, మఱల అంతలో అంతయుం జెప్పుమనఁగా, గం గకు స్వజనవిపత్ప్రియుక్తమైన యాతల్లడముం గాంచి సరయువు గంగనుగూర్చి తన మదిలో ననుకొనుమాట యిది. ఇంతవఱకు రామవియోగరూపమైన విపత్తనియే గంగకు ఎఱుకగాని ఆవియోగముతో దోసము సంబంధపడియున్నదని గంగకు ఎఱు కలేదు. కాన ఈపద్యములో దోసమునుగనినది అనుమాట సరిగాదు. 1. చతుర్థపాద మమూలకము.—మూలము నాగరముద్రణము.

న జ్ఞాతుం నాప్యవిజ్ఞాతుం నేక్షితుం నావ్యపేక్షితుమ్
స్వజనః స్వజనే జాతం విపత్పాతం సమీహతే.

సుజనస్స్వజనేయని పాఠాంతరము. తెలుఁగుముద్రణము.—

నజ్ఞాతుం నాప్యవజ్ఞాతుం నేక్షితుం న పరీక్షితుమ్
సుజనే స్వజనే జాతం విపత్పాపం సమీహతే.

నాగరముద్రణార్థము.—బంధువు బంధువునకు సంభవించిన యాపత్ప్రాప్తిని ఎఱుంగనుం గోరఁడు, ఎఱుంగకుండనుం గోరఁడు, చూడనుం గోరఁడు, ఒప్పరికింపనుం గోరఁడు.—అట్లేగదా గంగ దశరథునికిఁ గలిగినవిపత్తునుగుఱించి యిపుడు వ్యవహరించినది. **2.** అవజ్ఞాతుమ్—అనఁగా నిందించుటకు. నిందించుట ప్రకృతవృత్తాంతముగా గంగ కన్వయింపదు. కాన అవిజ్ఞాతుమ్ అనుటయే సరి. అట్లే నాప్యపేక్షితుమ్మే సరి. **3.** సుజనే అనుసప్తమిచే సమీహతే అనుక్రియకు కర్తలేకపోయినది. కాన ప్రథమయే యుండవలయును. **4.** పంతులవారు సమీహతే శబ్దార్థము నెఱుంగక తగదని యర్థముగాఁ దలఁచి, ఈతుమున్నంతముల కన్నిటికిని కర్మయై ద్వితీయాంతముగానున్న విపత్పాపమును ప్రథమగాఁగొని సమీహతేకు [అనఁగా తగదునకు] కర్తగాఁ జేసినారు. సమీహతే అనఁగా కోరుచున్నాఁడు. "స్వార్థే కస్మిన్ సమీహా పునరధికతరే త్వా మనార్యం కరోతి" ముద్రా. "ఇచ్ఛా కాంక్షా స్పృహేహా తృడ్వాఞ్ఛా లిప్సా మనోరథః" అమరము. "ప్రియాణి వాఞ్ఛన్త్యసుభి స్సమీహితుమ్".—భారవి. "సమీహిష్ట తం కారయితుం కృతాత్మా" భట్టి. **5.** తగదని తగనిపని సుజనుఁ డేల చేయును? గంగ యేల చేయును? తగక యేమి? ఎఱిఁగినం గదా సాయపడవచ్చును? కోరమి యేమనఁగా దుఃఖాసహత్వముచేత. **6.** దోసమునుగనినది—ఈవిశేషణము మూలానుసారియుఁ గాదు. విపత్పాపమ్—వీరితెలుఁగుప్రకారము, పాపజాతములు విపత్తునకు విశేషణములు. కాన 'జాతాం విపదం పాపాం' అని యుండవలయును. తప్పులో తప్పుగా ప్రథమ చేసికొన్న జాతా విపత్పాపా కావలయును. ఎట్లును లేదు. కాన పాపమును విశేషణముచేయుట సరిగాదు. విపత్పాప మనఁగా విపద్యుక్తమయినపాప మని యన్వయింతురేని, పాపయుక్తమయిన విపత్తని తెనిఁగించినారేమి? పాపము ప్రకరణవిరుద్ధము గదా? పాత మనునాగరపాఠమే సరి. పాత మనుటచే నెత్తిమీఁద పిడుగుపడినట్లె వచ్చిపడిన దని స్వారస్యము.

ఆ॥ తనదుప్రతిన నెఱపితనరుఁ బ్రజఁబరి
[6] పాలనంబొనర్చి వాసిఁగనుట
1338 యనెడునిదియెన్నృపులకమహాస్వర్గద్వార
మదియనర్గళముగనగపడియెడి.

మూ.—ఇద మేవ నరేన్ద్రాణాం స్వర్గద్వార మనర్గళం
య దాత్మనః ప్రతిజ్ఞా చ ప్రజా చ పరిపాల్యతే.

తమ ప్రతిజ్ఞను ప్రజను పరిపాలించుటయే రాజులకు గడెయ తీసిన స్వర్గద్వారము. —అని యర్థము. పంతులవారు 1. "తనరుటన్" అని ప్రతిజ్ఞానిర్వహణమును ప్రజాపరిపాలనమునకు కారణముగానో ఫలముగానో చూపినారు. పూర్తి అసంగతము. 2. అనర్గళమను విశేషణమును వ్యర్థముచేయుట మూలధ్వంసనము. యతిపూరణములు—3. తనరుచు, 4. వాసిగనుట. 5. ఆహాహా, 6. గనగనద యొప; ఈరీతి నున్న శ్రేయమనితలంచెను.

ఆ॥ తానొనర్చుప్రతినతిప్పక నెఱవుట । మేలుగాఁగ ప్రజలనేలుటయును
అవనిపతులకిదియ పాకృతార్గళమండి । యమరరాజధానిద్వారముగను.

మ॥ మునునీవిచ్చినదౌవరద్వయము నిప్డున్నాకనీ రాముఁడే
[6] 1344 వనవాసంబున కేగుతన్ భరతుఁడే పాలించుతన్నామిసం
చనఁగైకేయిదిమాటవించు జనకున్ వ్యగ్రాత్మునిన్ ద్రొక్కి పి
డ్రోగ్గనిసంతృప్తినిరాముఁడేగెనుమహాఘోరాటవీవాటికిన్.

1. ఇచ్చిన—ఇచ్చినదాని నిమ్మనుట చక్కఁగా లేదు; ప్రతిశ్రుతము నిమ్మనుట సరి. మూలములో "దేయముగా దేనిని చెప్పితివో దాని నిమ్ము" అని యున్నది. 2. ఇప్డున్—ఉనకారము పాదపూరణము. 3, 4. రాముఁడే ఏగుతన్ భరతుఁడే లించుతన్—ఈయవధారణార్థకైకారములచే నింతకుముందు రాముఁడు పాలింపవలయుననియు భరతుఁడు ఏగవలయుననియు నొకయేర్పాటు జరిగియున్నట్లర్థ మగుచున్నది; మూలములో నీయవధారణములు లేవు. 5. కైకేయిదిమాట—ది వర్ణము. 6. సంతృప్తిని వీడ్కొని అనియు నన్వయ మగుచున్నది.

[5] 1349 క॥ చలువలచేఁడరుగంగన్ । విలాతికెంజుట్టికలకము నెట్టనఁగనుటన్
గలువలెజిగిచెడవుజగం । బులుగాచీఁకటనిమునుఁగుఁబోఁడిమివీడన్.

పద్యార్థము.—కలువలుమాత్రము జిగిచెడవు, జగములు జిగిచెడును. 1. జగంబులుగా—ఉగాకుబదులు ఎకారము వేసిన కలువలుం జెడును అను నర్థము వచ్చును. 2. జగంబులెచీఁకటినిమున్గ—అభిన్నావస్థాపదేశమునకై భిన్నపదోపాదానంబు దుర్బలీకరణముగా నున్నది. 'కలువలుమాత్రంబొ జగంబులె చీఁకటిలోన మున్గి పోఁడిమివీడున్.' అనుట మేలు. 3. చీఁకటిలో మునుఁగుటను చెప్పుటచేతనే పోఁడిమి వీడుట గమ్యమైయున్నది. గమ్యమును వాచ్యముచేయుటచే ఉత్తమకావ్యత్వ

హాని కలుగును. పోఁడిమివిడక్ అనుముక్క లేకున్న మేలు. 4. చుట్టటికము నెట్టనఁ గనుటక్—చుట్టటికముచే ననుటకు యతిపూరణడంబరము. 5. విలాతికి కలువలు చుట్టములా, విలాతికి కలువలఁ గేఁడు చుట్టమా? అని సందేహము గల్గును. 'చలువలఁ గేఁడు విలాతికి వెలలంగా నాతనికిని ప్రియబంధువులౌ,' అని పూర్వార్థమును మార్చుట మేలు.

౭౦-వ పుట.

శా॥ కైకేయీవచనంబులన్ దశరథక్ష్మాభర్తయొక్కింతసే
పేకాంతంబునమోహముం గ్రుధనిరూపింపంగఁజోరార్థితుం
[8] 1357 డాకార్పణ్యధురంధరుండుకరగం బౌరత్నముంబోలెమా
ర్వాకాండంబులఁబోలెఁదావిడిచెహా ప్రాణంబులన్వెండియున్.

మూ.—నరేన్ద్రైః కైకేయీవచనపరిపాటీవివశితః
క్షణం మోహక్రోధప్రసరభరయో రన్తరగతః
సుతం చోరగ్రస్తో మణిమివకరస్థం నకృపణః
తృణానీవ ప్రాణా న్నృప రయ మముఞ్చ ద్దశరథః.

"కైకేయీప్రార్థనకు దశరథమహారాజు డిల్లవోయి ఒక్కింతసేపు మూర్ఛాక్రోధములకు గోచరుఁడై చోరగ్రస్తుఁడైన లోభి తనచేతనున్న మణినిబోలె కుమారుని [రాముని] విడువఁజాలఁడాయెను, గడ్డిపరకలనుంబోలె ప్రాణములనుమాత్రము విడిచివేసెను." అని యర్థము. 1. పద్యములో రామప్రస్తావమే లేదు. 2. ప్రాణములనే రత్నమువలెను గడ్డిపరకలవలెను విడిచివేసెను, అని యున్నది. ప్రాణములను రత్నోపమచే విడువలేక విడువలేక విడిచెననియు, గడ్డిపరకయుపమచే సులువుగా విడిచెననియు, ప్రల్లపముగా నున్నది. భాషాంతరీకరణమందు ఇంతకన్న పాడుచేయుట యెట్లో! పంతులవారికి తప్పు గల్గినవిధము వింతగానే యున్నది. ఎట్లనిన, వీరికి శరణ్యమయిన తెనుఁగుముద్రణములో "సుతం చోరగ్రస్తో" అనుటకు మాఱుగా శృంగభంగముగా "సతం చోరగ్రస్తో" అని యున్నది. సరి! మఱి అచ్చుతప్పు దిద్దుకొనుపాట తెలివియా? అసంగతత్వముం గనుపాటితెలివియా? 3. సః కృపణః తం మణిమ్ అని యన్వయించి దంచినారు. కవిహృదయ మెఱుంగలేక అచ్చుతప్పులు కవిప్రయోగముగా నెంచువారిగతి యింతయే. 4. క్రుధ నిరూపింపంగ—నిరూపించుటకు క్రుధ కర్తగా నాభాసిల్లుచున్నది. ఇందలివిపర్యాసపరంపరలో నిది పంతులవారికి సమ్మతము ఇది కాదని యెఱుంగుటకు యోగదృష్టి వలసియున్నది. మూలముంబట్టి క్రుధ కాంచుటకు కర్మ గావలయును. 5. "నిరూపింపంగ" అనుసీ యత్యర్థ

పాదపూరణము లేకున్న నిస్సేకము పాతకులకుం గలుగదుగదా. 6. క్రుధయు గొన్నది యనియే మూలమం దున్నది. ఇదు మోహమున్న క్లేశ మహాక్రుధ యన్న మూలమునకు సరిపోవును. ప్రాణములను విలువలేనివానినింబోలె సులువుగా విడిచెనని తెలుపుట కు తృణా (నివ) అని సామాన్యవాచకము మూలమందుండఁగా, దానికి 7. దూర్వా కాండంబులంబోలె నని తృణవిశేషవాచకముం బ్రయోగించుట మందము. గడ్డిలో నెల్ల దూర్వ అతినికృష్టమా? గణేశపూజాదికమందు, స్వయంవరమాల్యములందు, మంగళసమాలంభనములయందు, నుపయుక్త మగుటచే ప్రశస్తమని యెన్నఁబడుచున్న ది. కావున దానిని చెప్పుట ప్రస్తుతవిరుద్ధముగానున్నది. 8. శ్లోకములోని పరిపాటి విపరీతః అనుచో స్త్రీలింగవిశేషస్వారస్యముచేత (శక్తి) ఉండెడుపాటు చేతనుం బోలె ఆమెమాటచేత దశరథ నిహృదయము క్షీణపోయెనని ధ్వనితమగుచున్నది.

నాతల్లులను గొలుచుచుఁ గొన్నిదినములు గడపుము.—ఇది శ్రీరాముఁడు వారు
[5] సీతతోఁ బల్కినమాట. 1. ఇది మూలములో శ్లోకపూర్వార్ధము. దీని
1362 యుత్తరార్ధము—“వనంబునకు నాతోడఁ జనుదేరవె రామరో” అను నమృతవాహినీ పూర్వార్ధము. ఈయమృతవాహినిలో 2. ఉత్తరార్ధము సరయూవాక్యము. రామభాషితము సీతకు ఉపదేశకము కల్పద్వయము, ఏకైకకల్ప మేకైక శ్లోకార్ధముగా మొత్త మేకశ్లోకముగా నుండుట యెంతయు సప్రయోజనముగాను మనోహరముగాను ఉన్నది. పంతులవారు అందలి పూర్వార్ధమును గద్యీకరించి, ఉత్తరార్ధముతో సరయూగద్యమును పద్యీకరించినందులకు స్వారస్యాతిశయ మేమి ప్రా కారణముగా నగపడదు. ఈరెండు కల్పములకును మూలశ్లోకము.—

అన్యాః శుశ్రూషమాణా మే । శరదః కతిచి న్నయ
వనం వనజపత్త్రాక్షి । సమాగచ్ఛ సహైవ వా.

ఇట్లు మూలములో సీతతో రాముఁడు చెప్పినరెండుకల్పంబులును ఏకశ్లోకముగా నున్నమేలని సరయువు వాని నేకశ్లోకముగాఁ జెప్పి ఆప్రాధాన్యము మఱవ నీకుండుటకు తనభాషితమును పద్యములో పెట్టక గద్యములోనే పెట్టుకొన్నది. 3. మూలమునందలి వాశబ్దముచే రాముఁ డీరెండుకల్పములను ఆదిలోనే ఆలోచించుకొని యుండె ననియు, ప్రథమకల్పము విన్నక్షణమే ద్వితీయకల్పము చెవిని బడకముందే సీత మూర్ఛిల్లె ననియు, వాశబ్దము ముందు వినఁబడినచో మూర్ఛిల్లదనియు, విశద మగుచున్నది. అందుచేత ఆమెయొక్క రామానురక్త్యతిశయము విశదమగుచున్నది. పంతులవారు వాశబ్దమును త్యజించినందున, అది తమపదములవలెనే పాదపూరణ మని తలంచినందున, ఈస్వారస్యము చెడినది.

"యామి నయా మితి భవే వదతి పురస్తాత్ క్షణేన తన్వఙ్గ్యాః
గళితాని పురోవలయా న్యపరాణి పున స్తదైవ దళితాని."

4. అను శ్లోకముతో సదృశముగా జయదేవకవి యిందు సంవిధానము కల్పించి శ్లోకము రచించినాఁడు. అట వలయగళనముగని తోడ్కొని పోదలఁచెనని స్వారస్యము. అటను "యామి" అనియున్న పురోవలయములు గళితములు గావు. అందు వాశబ్దములేదు. మూలముబడి చూడఁగా రాముఁడు గురుజనముకడ తనభార్యానురక్తిని ప్రకటించుచుండెనని రసికులకు విశదమగును. పంతులవారిప్రక్రియంబట్టి చూడ రాముఁడు తొలుత ఈతోడను నాకేల యని సీతను పొలఁగించుకొన యత్నించెనని యు, మూర్ఛ చూచి చచ్చునని వెఱచి స్త్రీహత్యాభార్యాహత్యల కొల్లక గత్యంతరములేక తోడ్కొనిపోనంగీకరించె ననియు అనురక్తిశూన్యుఁ డనియు స్వారస్య మేర్పడుచున్నది.—5. రామరో—వనజపత్త్రాక్షీయని మూలము. ఇది మూర్ఛితురాలికి సీతకు సంబుద్ధి. కన్నులెఱచుట మూర్ఛదేఱినందులకు నిదర్శనముగాన, కన్ను తెఱవు మను ప్రార్థనను ఈసంబుద్ధి సూచించుచున్నది. మూఁతపడియున్నకనులకు.వర్ణన యేమని దీనిని పంతులవారు కొట్టివేసినారు.—

గతం భయం భీరు సురారిసంభవం । త్రిలోకరక్షీ మహిమా హి వజ్రిణః
త దేత దున్మీలయ చక్షు రాయతం । మహోత్పలం ప్రత్యూష సీవ పద్మినీ.

అని కాళిదాసీయవిక్రమోర్వశీయమందు మూర్ఛదేఱుమనుటకు మాఱుగా కన్నుదెఱవుము, అనియున్నది. అట్టిస్వారస్య మిటనుంగలదు. చౌకకట్టియయ్యె వ్యాఖ్యయుఁగాని స్వారస్యమేల!

[5] క॥ సీతో డంగూడినాకుఁ । బ్రీతెన్నాలుగుయుగములు వేసనలుజాముల్
1367 సీతో డంగూడకున్నను । యాతన్మన్వంతరంబు లన్నియయేండ్లున్.

ప్రీతిన్—ప్రా. వేసన్—య. 1. మూలములో, ప్రీతి గమ్యము. పూర్వార్థమున కెల్ల నదియే తాత్పర్యము. దానినే వాచ్యభంగిం గూడఁజెప్పుట, ఉత్తమకావ్యమును పాడుచేయుట, మూలములోనే టీకం గూర్చుట. ఈమాట యిట నావశ్యకమేని ఉత్తరార్థములో "దుఃఖముచేత" అని చెప్పవలదా? ఏమి కౌశలమిది! నలుజాములలోలేని స్వారస్యము, 2. వేసలో నున్నదా? 3. ఔతన్—లొట్టునకు ఆశీర్త్యాపసంప్రార్థనవిధు లర్థములు. అందొకటెయు నిట పొసంగదు. కాన నిట లొట్ప్రయోగము సరిగాదు. ప్రాసతకారముకై యర్థమును చెఱుచుకొనుట! ఇఁక పంతులవారు నిజస్తోత్రపాఠకులు ఏనుశబ్దము కళయని వాదించినట్లే తామిట తద్ధర్మార్థకప్రథమ

పురుషైకవచనము కళయనివాదించి, పౌ+తస్మన్వంతరములు [ప్రసిద్ధమైనమన్వంతరములు] అని యర్థము సాధింతురుగావలయు, విక్రమము చూతము. 4. మఱియు దీని మూలము అనుష్టుప్పు. దానికన్నం బెద్దదైనకంపమ్ముం దొరంకొనియు వీరు అంయుక్తమయిన పదునాలుగును ఇందు చెప్పనేరకపోయినారు. అన్ని యనుసంఖ్యాసర్వనామముచే 'నాలుగు' పరామర్శింపఁబడుచున్నది. అన్నియె యనఁగా మన్వంతరసంఖ్య యని, పదునాలుగనియుం బన్నుదురుగావలయు. అన్నియె యనుసంఖ్యావాచకము ప్రతిపదోక్త సంఖ్యావాచకమయిన నాలుగును పరామర్శింపక గౌణమయిన మన్వంతరమును తడవుట న్యాయ్యముగాదు. పైగా అన్నియె యని యవధారణార్థకము అసంగతముగానున్నది. 5. ఉత్తరార్ధములో పదునాలుగు మన్వంతరములు పదునాలుగు ఏండ్లుగాఁగడచిపోవునని యర్థమగుచున్నది. మూలపరిశీలనము.

త్వయా సమం మే చత్వారి । యామా ఏవ యుగాన్యపి
చతుర్దశ సమా స్త్వాం తు । వినా మన్వన్తరాణి మే.

జానకినిఁ జూచుటకే యిట్టులుండ, లక్ష్మణుం జూచుటకు నీ వెట్టివాఁడవు?—
1363 కౌసల్య రామునితో పలికినమాట యిది. దీని కిట్లర్థ మగుచున్నది.—
"నీవు జానకినే సరిగా చూడలేకున్నావు, ఇఁక లక్ష్మణుని నీవు సరిగాఁ జూతువా?" అని. మూ. లక్ష్మణే సమీక్షితరి కో భవాన్ జానకీసమీక్షణస్య: జానకిని నీవు విచారించుకో నక్కఱలేదు. జానకిని విచారించుకొనువాఁడు లక్ష్మణుఁడున్నాఁడు—అని దీనికర్థము. దీనిని పంతులవారు ఆవిధముగా తెనిఁగించుటకు ఏమేమి యూహలఁబాట్లు పడినారో ఊహించుట కష్టముగానున్నది. "చెప్పలోనిరాయి" యుపదేశముగా తెనిఁగించియుందురు.

౬౧ - వ పుట.

చ॥ ప్రముదిత వక్త్రశోభగల రామునికిం జడలల్లెలక్ష్మణుం
[11] డమరఁగ మల్లెమొగ్గలన నగ్గలమైన నిజాశ్రుబిందులన్
1379 శ్రమమునఁ దడ్పెలోకమె భృశంబుగశోకము దాల్చునట్లుగా
నమయకచెల్లయేమనుచు నాదటనాడెప వీడెఁబోఁడుముల్.

మూ.—నికామం రామస్య ప్రముదితముఖామ్భోరుహరుచేః
జటావల్లీ ర్మల్లీముకుళ సదృశై ర్బాష్పపృషతైః
నిషిఞ్చ న్సౌమిత్రిః కథమపి వితేనే ఖలు యథా
తథా జాతం మాతః కరుణమయ మేతజ్జగదపి.

1. జడలల్లె—మూలములో జటావల్లీః [=జడ లనుతీఁగలను] అని యున్నది. తీఁగలనుట అశ్రువులను మల్లెమొగ్గలన్నందులకు కడు పోషకముగా నున్నది. అనా బసు తెనుఁగులో పోయినది. 2. అపురఁగ, 3. అర్గళమైన—యతిప్రాస బంధువులు. 4 చతుర్థపాదము అజాగళస్తనము, లోకమెల్ల శోకము పాల్చునట్లుగాఁ— 5 ఇట్లు పేని నుపసర్జనీకరించుట సరిగాదు. ఇదే యిందు విధేయము, రచనాభంగిచే దీని ప్రాధాన్యమును దెలుపుట ఆవశ్యకము; 'అట్లు లక్ష్మణుఁడు చేయఁగా నీలోక మెల్ల శోకము పాలాయెను'—వివరించినా నుండవలయును. 6. 'అట్లు' అనుటచేత శోకము పాల్పడేదనియు నర్థమగుచున్నది. మూలము చూడుఁడు. విధేయప్రాధాన్య మెంత చక్కఁగా ప్రతిపాదఁబడి నిర్వహింపఁబడియున్నదో! 7. కరుణమయ మ్మనుమయట్ ప్రత్యయ మెక్కడ, తొల్చుట యెక్కడ? 8. శ్రమముసఁ పడుట్వేమి? ఏమి శ్రమ? 9. ప్రాసశ్రమకన్న నెంచ నగపడదు. కథమపి యత్నగౌరవమును తెల్పునుగాని శ్రమ మునుగాదు. 10. తద్విరుద్ధము శ్రమముగానే యున్నది, శ్రుతి సుఖముగాదు. 11. శోభఁగల—కలుసుభాషయోగమున ద్వితీయ నిడుపాఠ మేలకో తెలియలేదు.

[5] ఆ॥ సీతచాలబాలచిఱుతవారలుమీరు। పక్కనుండుదిక్కు దైత్యనిలయ
1384 మందువలనఁజెప్పుమయ్యవత్సలతచేఁ। జనకమిహవాచికినిఁకరాము.

మూ.— బాలా విదేహతనయా తరళౌ భవన్తౌ
దిగ్దక్షిణా చ రజనీచరచక్రజుష్టా
తద్వత్స వత్సలత యైవ ముదాహరామో
మా రామ గచ్ఛ నయపథీన పథీనాశామ్.

1. బాల.—. 2 చిఱుతవారలు — చిట్టిలుగారని యర్థమగు చున్నది, మూ. తరళౌ = చపలులు, అనఁగా కౌతుకప్రవణులు, 3. దైత్య—ఒకఁడా, ఇద్దఱా? చక్రశబ్దస్వారస్యము కలదా? 4. అయ్య—మూ. వత్స, అనురాగసూచకముగాన త్యక్తము. 5. ఇఁక—దివ్యమయిన ప్రాసపూరణమేగాని, అర్థమున కంతర్గడువు. మఱియు నింప మూలమందుఁ గల 6. నయపథీన యనురామ విశేషణము నీరసమని పరిహరింపఁబడినది. బాలా తరళ నయపథీనాదిశబ్దముల స్వారస్యముచే శ్లోకభావమే మన,—మీరు క్రొత్తక్రొత్త చిత్రములుగాంచుచు ఏమఱియుండఁగా ఎవరేని దైత్యులు మిమ్మును కపట మెఱుంగనేరని దానిని హరింతురు. నీవు నీతిజ్ఞుఁడవు. అడుగు ద్రొక్కనేల కాలుగదుగనేల. అట్టియర్థములు కలుగుతావునకు పోకయేయుండుటమేలు. కానన్నికిపకపోకము, అని.

[8] 1392 క॥ పురజననయనాన్వితమై, పరిపలయావాహమూనిపడెఁ బెరాముం
దురుసురమురజధ్వనితత, గురుగంభీరరవఘుష్టగాఢకోలాహలమై.

మూ — సురమురజగంభీరగంభీరనాదః। ద్విగుణగుణధ్వని చాపకర్తృహస్తః
పురజననయనాన్వితం పతాకః। సకలజయావామ జగామ రామభద్రః.

ప్రాసజేత్తు—ప్రథమప్రాసము మూలాన్వర్థము. పంతులవారేమను 1. పర, 2. ఉరు. 3. గురు—కృత్రిమపంతములు 4. పడెఁ—పడఁగ రామునికిజయదేవుం డుచ్చటలేడు. జయదేవుఁడు పెల్లఁగానే నడుమనిచ్చినాఁడు, సీతకూడనున్న దిగదా. పాపము' ద్వరగా నడువలేదుగదా? పంతులవారు తమ 5. యతిబాధచే సీతారాము లను గనికరము లేక తఱుముచున్నారు 6. ఉరుసురమురజ— ఎంతపెద్దవో వీరు చూచి వచ్చినారా? ఎట్లు తెలిసినది? 7. గభీరగభీరనాదము పోయినది, తోలుమాత్ర ము నిలిచినది. 8. శార్ఙ్గ—ఇది రామునికి పంతులవారు ప్రసాదించినది. జయదేవుఁ డిచ్చినది కాదు.

సరయువు.— సఖీ! గంభీరముగామ్రోయు సురమృదంగంబులచేతం గంభీర
1393 మైనమ్రోఁతయేమో నీవెఱుంగకున్నావు.

మూ.—సఖి, న జానాసి।గమ్భీరం ధ్వనద్భి స్సురమురజైః కిమపి గమ్భీరం ధ్వ నితమ్।—చెలీ, నీ వెఱుంగవు; గంభీరముగా మ్రోఁగుచు సురమృదంగములు గంభీరవిష యమునే సూచించినవి—అని యర్థము. మ్రోఁత సరిగాదు. సురలు మృదంగము వాయించుటచే సూచించిన యర్థ మిది, రాముఁడు దక్షిణమునకే గఁదరలెనుగావు న, ఇఁక రావణాదినిధనమగు ననియు, తమకెల్ల నేమము కలుగుననియు. ఈయుత్సా హముచే దేవతలు నాందీనాదము చేసిరని హృదయము. పంతులవారు ధ్వనితశబ్దార్థ ము గ్రహింపక మ్రోఁత యని తెనిఁగించి యీయర్థమును నివారించినారు.

[10] 1403 క॥ వనవాసోత్కంఠుండగు। తనపతితోఁగూడనరుగుధరణీసుతచే
తనుమంజులమంజీర। స్వనమునబంధులుదెలిసిరిసాధుచరితముఁ.

1. సాధుచరితముఁ— ఎవరిచరితమును? సీతచరితము నని స్ఫురించుచున్న ది. 'ఆమెకు సాధుచరిత మొకరు బోధింపవలసినప్రసక్తి లేకపోయెను, భర్త వెంట నామె చనుటచేతనే ఆమెసాధువృత్తము ఎల్లరకుం దెల్లంబాయెను,' అని యర్థమా? లేక, 2. అమెనడవడింబట్టి సాధుచరితమును బంధువులు నేర్చుకొనిరని యర్థమా?

మూ.— గహనవిపినవాసోత్కణ్ఠయా సంప్రయాన్తం
ప్రియతమ మనుయాన్త్యా తత్క్షణం సీత యైవ

చరణకమలగుఞ్జన్మఞ్జుమఞ్జీరశబ్దైః
స్ఫుటతర ముపదిష్టా బాన్ధవా స్సాధువృత్తమ్.

ఇందు సీతయే సాధువృత్తము నుపదేశించిన దని [ఉపదిష్టాః] యున్నది. తెలిసీరనుపదమువలెఁగాక [ఉపదిష్టాః] అనుట అసందిగ్ధముగాను ప్రకృతసముచితముగాను ఉన్నది. పంతులవారు మూలమర్థముగాక యిట్లు చెఱిపినారు. మూలములో 3. సీతయా, కర్తృతృతీయ. పంతులవారి 4. 'ధరణీసుతచేతను' హేతుతృతీయ. మక్కికి మక్కిగా పడిన 5. మంజీరస్వనము ఈపాదుచేత, నిరుపయోగమైనది. 'మఞ్జీరశబ్దైః' కరణతృతీయ. సీత [నోటిమాటలచే నుపదేశింపక] అందియలశబ్దముచే నుపదేశించెను, అని కర్తృకరణతృతీయల స్వారస్యము. 6. ఏవకారార్థమును త్యజించుట గొప్పలోపము. బంధువు లేమని సీతకు ఉపదేశించిరా యనుప్రశ్నకు ఈపద్య ముత్తరము. 7. పతి—మూ. ప్రియతమమ్, 8. చరణకమల, 9. స్ఫుటతరమ్, 10. తత్క్షణమ్.—త్య. ఈపదముల ప్రయోజనము నరయుఁడు. పద్యము నిట్లు దిద్దుకొనిన మేలు గలుగును.

క॥ వనవాసోత్కంఠుండగు । తనవల్లభు వెంటఁజనుచు ధరణిజయే శో
భనమణినూపురమంజు। స్వనమునబంధులకు నేర్పె సద్వృత్తంబున్.

౭౨ - వ పుట.

చ॥ మునుజనునాథు వెన్కఁబోరిఁబూనిక వేగముగానె యేగునా
[15] 1418 జనకజయంఘ్రులంగిసలసచ్ఛవులంగను బాంధవాళులన్
గొనబయి కాకరాలెఁగడు గొప్పగ నశ్రులు శీతలోష్ణముల్
గనఁబెను ముత్తియంబులనఁ గానటు లేలఘటిల్లె నోకనన్.

మూ.—పురః కాన్తం యాన్తం విపిన మనుయాన్త్యా స్సరభసం
తదా తౌ సీతాయాః కిసలయనిభౌ వీక్ష్య చరణౌ
ముహు శ్శ్వేతా స్తప్తాః కిమపిచ ముహు ర్బద్ధనయనైః
సమం ముక్తా ముక్తామధురరుచయో బాష్పకణికాః.

1. మునుజను—విపినమునకని మూలమందున్నది, 2. బంధుజనశోక బాష్పములకు ఉపపత్తికై జయదేవునిచే పెట్టఁబడినది. పంతులవారు పరిహరించినారు. దానికిబదులుగా సారవంతములను 3. బోరి 4. పూనికలను దూర్చినారు. 5. వేగముగానె—మూ. సరభసమ్— 'రభసో వేగహర్షయోః.' హర్షము మీఱ ననిన మేలు.

6. గానె—ఈయవధారణార్థక మేల? సందేహము పుట్టించుటకా? 7. గొనబయి కాక—అశ్రువులలో గొనబును గొనబుకామియు తెలియుట యెట్లు? ఆక్షేపము కలదా? 8. ఈయసంగతోక్తి పంతులవారిస్వాంతము. 9. ప్రాసపోటుచే పడినది. 10. కడుగొప్పగ—అమూలకము, పెనుముత్తియము లనుచోటి పెను చాలదా, ఈకడుగొప్పతాఁకనేల? అధికస్యాధికంఫలమ్మని పంచుటగా నున్నది. మఱిచిపెనికడు గొప్ప అశ్రువులగొప్పతనమును చెప్పదు, యతీశ్వరులవారిమహిమను చెప్పుచున్నది. 11. శీతలోష్ణముల్—ఒక్కొక్కయశ్రువును ఒకవైపు చల్లనిదిగాను, ఒకవైపు వెచ్చనిదిగాను, లేక చలువయు వెట్టయు రెంటనిం బుట్టించునదిగాను, ఉండెననియర్థమగుచున్నది. కొన్నియశ్రువులు చల్లనివి, కొన్ని వెచ్చనివి, కొన్నిమాఱులు రాల్చినవి చల్లనివి, కొన్నిమాఱులు రాల్చినవి వెచ్చనివి, అని మూలములో "ముహుశ్శీతాః ముహుస్తప్తాః" అని యున్నది. 12. కనఁబెను—ఇదియు ప్రాసపోటు తప్పించుకొనుటకు పల్కుటయే. 13. ముత్తియంబు లనఁగా— ముక్తామధురరుచయః— ఇవిచెఱకును దాని పిప్పియునుగానుండలేదా? 14. అటులేల ఘటిల్లెనొకనక్—అటులనఁగా ఎటులు? గొప్పలైన ముత్తెములవలెనా, శీతలోష్ణములుగానా? గొనబయికాకయా?—... ఏవిషయమందు ప్రశ్న? అసంగతోక్తిగానున్నది. కాన నిది యేల ఘటిల్లినదో నేనె ఱుంగుదును, పాదపూరణార్థము ఘటిల్లినది. 15. మూలములో ముహుర్ముహుస్నమవ్ అనుటచే భావశబలత చెప్పఁబడినది, తెనుఁగులో సున్నయైనది.

గంగ...—అప్పుడుసుఖభోగమును సుమిత్రయుఁ జిన్నవాఁడైన లక్ష్మణుని చే నపేక్షింపఁబడలేదా?

సరయువు.—కోరఁబడినదే.

[5] ఆ॥ పెద్దయన్న వెంటఁబ్రభుశక్తిఁజనువాని । కయ్యయోధ్యయయ్యెనడవిమఱి
1423 భోగమెల్ల రామభూమీశ్వరుండె సుమిత్ర సత్పవిత్రధాత్రిపుత్రి. [యు

గఙ్గా.—తదా సుఖభోగస్సుమిత్రాచ ద్వయమపినాపేక్షితం వత్సలక్ష్మణేన.
సర.—సమీహితమేవ.

జ్యేష్ఠానువృత్తిప్రవణస్యతస్య । విముఞ్చత స్తాం నగరీ మయోధ్యామ్
భోగ స్సమగ్రోఽపి హి రామ ఆసీ । దభూత్సుమిత్రా జనకాత్మజైవ.

గంగావాక్యములో భోగసుమిత్రలంగూర్చియే ప్రశ్నయున్నది. పంతులవారి పద్యములో అయోధ్యాభోగసుమిత్రలంగూర్చి యుత్తరమున్నది. అడుగనిది అయోధ్య యొకటె యెక్కువ. మూలములో సరయూవాక్యములో[శ్లోకములో] అది

గిన రెంటికే ఉత్తరమున్నది. ఇటు నాంధ్రీకరణము శాంతాకారచెప్పలేనిరాయి పురాణములకు రెంటికిని అతీతమై పోయినది. శ్లోకార్థము:—అన్నను అనువర్తించుటయందు ఆసక్తుఁడై అయయోధ్యానగరిని వదలుచున్న యాతనికి [లక్ష్మణునికి] రాముఁడే సమగ్రమైన భోగమాయెను, జానకియే సుమిత్రయాయెను.—1 పంతుల వారు రెంటికి మూఁడేల చెప్పవలయు? తప్పడుసాంఖ్యమునకు ఫలమైయుండును. అన్నయని మూలమందుండఁగా పెద్దయన్న యన నేల? జయదేవునికన్న స్వారస్యముగాఁ బల్కువారావీరు? 2. పోనీ, తాముకల్పించుకొన్న యధికోత్తరమునకు సరిగా ప్రశ్న నేమేనిమార్చుకొన్నారా? 3. పృథుశక్తియేమి? శక్తిప్రసక్తియేమయ్యా? 4. భక్తి యనరాదా? సక్తియనియేని వ్రాసికోరాదా? 5. కోరఁబడినదే.—మదరాసు లెక్చరు. కోరఁబడినవే యనిన ఉత్తరెలుఁగగును.

శా॥ అమ్మా యెక్కడి కేగెఁదండ్రి సుతయింద్రాస్థాని కేలావియో
[9] 1432 గమ్ముంగల్గఁగ నాత్మపుత్రునిది పోఁగానేల యాతండర
ణ్యమ్ముంగూర్చి నృపోక్తినాతఁడెటు లన్యాయంబుగం బల్కెవా
క్యమ్మేబంధము గాఁగనాదిఫలమేమానీకు రాజ్యంబయో.

ఇది మేనమామయింటినుండి వచ్చిన భరతునకుం గైకేయికిం జరిగిన సంభాషణము. పద్యము ఇట్లు వాక్యములుగా విడుచున్నది.—(౧) భ. అమ్మా యెక్కడి కేగెఁ దండ్రి? (౨) కై. సుత, యింద్రాస్థానికి. (౩) భ. ఏలా? (౪) కై. వియోగమ్ముం గల్గఁగ నాత్మపుత్రునిది. (౫) భ. పోఁగా నేల యాతండరణ్యమ్ముంగూర్చి? (౬) కై. నృపోక్తిని. (౭) భ. ఆతఁ డెటు లన్యాయంబుగం బల్కె? (౮) కై. వాక్యమ్మే బంధముగాఁగ నాది. (౯) భ. ఫల మే మా? (౧౦) కై. నీకు రాజ్యంబు. (౧౧) భ. అయో!

1. ఇందు (౧)లో ఎక్కడి కేగె నని ప్రశ్న యసంగతము. ఏగెనని భరతునికిఁ దెలియదుగావున. ఏగెనని తెలిసిన, ఎచటికో అదియును దానితోనే తెలిసియుండును; కాన, 2. ఎక్కడ అని మాత్రమే అడుగఁదగును, (౫) ఆపుత్రుఁడడవికి పోనేలయని ప్రశ్న. 3. అడవికిపోయెనని భరతునికెట్లు తెలియును? అసంగతాంధ్రీకరణము! దీనిమూలముం గనుఁడు.—

(౧)మాత స్తాతః క్వ?(౨)యాత స్సురపతిభవనమ్,(౩)హా కుతః?(౪)పుత్రశోకాత్ (౫)కోసౌ పుత్రః? (౬) చతుర్ణాం త్వమవరజతయా యస్య జాతః. (౭) కిమస్య? (౮)ప్రాప్తోసౌ కాననాన్తమ్.(౯)కిమితి?(౧౦)నృపగిరా.(౧౧)కిం తథాసౌబభాషే?(౧౨)మద్వాగ్బద్ధః.(౧౩)ఫలం తేకిమిహ?(౧౪) తవ ధరాధీశతా.(౧౫)హా హతోస్మి!

(౧) అమ్మా! నాయన యెక్కడ? (౨) స్వర్గమునకుఁ బోయెను. (౩) అయ్యో! యేల? (౪) పుత్త్రశోకముచేత. (౫) ఏ పుత్త్రుఁడు? (౬) నీయన్న. (౭) అతని కేమి? (౮) అతఁ డడవికిఁ బోయెను. (౯) ఏల? (౧౦) రాజునాజ్ఞచే. (౧౧) ఆయన యట్లేల యాజ్ఞాపించెను? (౧౨) నామాటకుఁ గట్టుపడి. (౧౩) అందువలన నీకేమి ఫలము? (౧౪) నీకు రాజ్యము. (౧౫) అయ్యో! చెడితిని!— కినిం ఇట్టి వ్యసనంబుల భ్రంశముల నెఱుంగుదుము. 4-7. ఈ ౧౫-వాక్యములలో ౪ వాక్యములు, ప్రతాపరుద్రీయములో ఊరకనేపోయి ముక్కవోలె పద్యములో ఎగిరిపోయినవి. 8. వియోగమ్మున్ గల్గఁగ— ఇందు పాపఫ్రారణ నుపర్ణహారమా? కల్గుధాతుసకర్మకత్వాహారమా? 9. తంత్రి— నీముగఁడు అన్న నింతకన్న నుచితముగా నుండును. ఇట్లు నాశము చేసినవారే కవితాతత్త్వ పటుత్వమునఁచో నిరకఁ గానివారెవరు?

౬౩ - వ పుట.

[2] 1. ఓసికోమలకంఠమా!— ఈమాట మగహంసకు సంబుద్ధి. మహత్త్వవి
1434 - వక్షోర్హ్వమైనదానిని నదీదేవతలతో సంభాషణాదివ్యాపార మొనర్చు
చున్నదానిని మహాత్స్యుచితముగా సంబోధించుట సరిగాదు. విక్రమార్కచరిత్రములో శుకమును కవి "శుకవిభుతోడన్" అనియెను; రాజు దానినే "చాతురీధామ శుకరాజసార్వభౌమ," "శుకాగ్రగణ్య." "శుకకులేశ్వర," అనియును సంబోధించినాఁడు. ప్రసన్నరాఘవములోనే ౭౩-వ పుటలో "అన్న పుష్పంధయా" అని రాముఁడు తుమ్మెదను సంబోధించినాఁడు. ఇదియుచితము; ఓసి యనుచితము. అట్లే, యీహంస తన్నుఁగూర్చి తాను 2. అలసినదానను అని మహాత్రిగానో అమహత్తుగానో చెప్పుకొనుటయు ననుచితమే. ఇటనెల్ల మహద్వ్యవహారమే సరి.

మ॥ తనువెన్నంటిన పౌరులం బరువడిన్ దామాన్చి విఘ్నాలనాన్
[11] మునుమున్నేగవిరాగిసద్గుణుఁడు రాముండొక్కఁడొక్కమ్మడిన్
1445 జనియెన్ సీతయుఁ దద్విభూతియనఁగా సంతుష్టయై వెన్కవే
వ్కనుబోయెన్ విడువన్ సుమిత్రసుతుఁడున్ గాఢప్రమోదాప్తినాన్.

మూ.— విఘ్నానివానుసరతో వినివార్య పౌరా
నగ్రే స్వయం నయ ఇవైష జగామ రామః
ఏనం విభూతి రివ సానుజగామ సీతా
తాం లక్ష్మణస్తు సుఖలాభ ఇవాన్వగచ్ఛత్.

వెంటవచ్చుచున్న పౌరులను విఘ్నములనుంబోలె వెనుకకు మఱల్చి రాముఁడు నయమువలె తాను ముందు చనియెను; అతనిని విభూతివలె ఆసీత వెంబడించెను;

ఆమెను సుఖలాభమువోలె లక్ష్మణుఁడు అనుగమించెను.— విఘ్నములను తొలఁగించుకొని నయ మవలంబించిన నెట్లు తప్పక విభూతి గలిగి, దానివలన నెట్లు తప్పక సుఖలాభము కలుగునో, ఆరీతిని పౌరులను వారించినరామునితో సీతాలక్ష్మణులు కలసి కూడఁబోయిరి;—అని భావము. ముప్పురును ఉత్కృష్టస్వభావులనియు భావము. పద్యములో స్వారస్యము తప్పకడమయెల్ల నున్నది. మూలములో పౌర రామ సీతా లక్ష్మణుల యుపమానములైన విఘ్న నయ విభూతి సుఖలాభములకు వాచకములందు ఉపమేయసమలింగతా నిర్వాహంబువలనిసొంపు పద్యములో 1. గాఢప్రమోదాప్తినాఁ— అనుచో లక్ష్మణోపమానమును స్త్రీలింగముగాఁ జెప్పుటచే పంతులవారు చెడఁగొట్టినారు. ఇందువలన ఆస్వారస్యమునే వీరు గ్రహింపలేదనుట స్పష్టముగాఁదోఁచె. 2. విరాగి.— కేవలప్రకృతవిరుద్ధము. విరాగికి విఘ్నము దేనికి? రాగముచేతనే గదా నయప్రయోగము? ఔపమ్యము విరాగితో నెట్లుపొసఁగును? రాముఁడు విరాగియేని సీతనేల తోడ్కొనిపోవును? సీతకై కిష్కింధలో నేల విరహమున వేఁగును? సీతకై రావణసంహారమేల చేయును? పిమ్మట పట్టాభిషేక మేల పొందును? ఇప్పుడడవికి పోవుట వైరాగ్యముచేతఁగాదు, పితృవాక్యపరిపాలనకొఱకు. 3. గాఢప్రమోదాప్తి— సుఖలాభమని మూలములో నున్నందులకు ఇందు ప్రమోదాప్తి. మూలములో పుల్లింగనిర్వాహమునకై లాభశబ్దము చేర్పఁబడినది, అర్థమునకు సుఖశబ్దమే చాలును. ఇందు ఆప్రయోజన మెఱుఁగక అనావశ్యకముగా శబ్దడంబర మాత్రలోలుభులై ఆప్తిశబ్దమును స్త్రీలింగమును జేర్చుకొని ప్రమోదశబ్దమందు సిద్ధమైయున్న పుల్లింగమునుగూడ పంతులవారు అనుపయుక్తము చేసికొన్నారు. పాండిత్యము పీఁచు లేఁగుట యన నిట్టిదే.

4. తను, వా—రెంటనొకటి యేనితొలఁగింపఁదగు. 5. విరాగి—పా. 6. ఒక్కమ్మడిఁ—పా. 7. 8. సంతుష్టయై వేడ్కను—పా. ప్రా. 9. 10. ఈరెండును ఉత్ప్రేక్షాపకర్షకములు. 11. గాఢ—య.

మార్దవప్రకటను=మృదు.

చ॥ సికతిల మున్నమంబునయి చెన్నలరారెను దారిమార్దవ
[12] 1457 ప్రకటనుశాద్వలంబిలయు వాహినిప్రబ్బలి గల్గిచల్లనై
నికటమునందుముందలరు నీరజినీకుముదిన్యుపేతమై
వికటము నైమరాళరవ విభ్రమమైన సరస్సులెస్సఁగన్.

మూ.—పన్థా స్స్వయం సికతిలో మృదుశాద్వలా భూః
పాతస్తయా ప్రకటితయా శిశిరా న పూరే

అగ్రే చకాస్తి సరసీ చ కుముద్వతీయం
కాదమ్బ కూజిత కరమ్బిత హంసనాదా.

దారి సమము ఇసుకతెర, నేల మెత్తనిపచ్చికమైదానము; ఇదిగో చెంతనే చల్లనియేఱు ప్రబ్బలులుగలది, ముందు కలువసరస్సు గలదు. అందు కాదంబరుతము హంసరుతముతోఁ గలసి చిత్తము నాకర్షించుచున్నది.—ఇంతలఘువైన యీయర్థమును ఈపద్యములో ఎట్లు గోనెలో కట్టి కొట్టినారో కనుఁడు. వసంతతిలకకు చంపకమాల పెట్టుకొనియు, 1. వాహిని ప్రబ్బలిగల్గి చల్లనైనికటమునందు, అనువాక్యమున క్రియవదలుకొన్నారు; ఆలోపమును తీర్చునది మూలములో ఇయమ్ ఉన్నది, 2. ఇందులో తల్లోపము రెండవదియైనది. 3. నికటముకా + అందుకా అని రహస్యమా? నికటమునుపొందును, నికటమందుండును, నికటమందున్నది. డొంకతిరుగుడు. 4. కాదంబకూజిత కరంబితము ఎగిరిపోయినదిగదా? దీనినెగురఁగొట్టనేల? దీనికి బదులు నీరజినిం దూర్పనేల? పద్యము కుదురుటకై యిన్నియిడుమలా? కుదిరినదా? మరాళరవవిభ్రమము బహుప్రీహియగుటెట్లు? సరస్సునకు విశేషణమగుటెట్లు? సామానాధికరణ్యోక్తిచేత విభ్రమ బాహుళ్యోక్తియా? సరాళముగాదు. 5. చెన్నలరారెను—ఈభూతమేల? ఇప్పుడులేవని యర్థమా? 6. మృదు అనుటకు మార్దవప్రకటను; ఇట్టి బేతాళ పదబంధము జయదేవుని కలవడునా? 7. అయిచెన్నలలరారెను — ఇది నున్నకు సమానము. 8. లెస్సగకా—పూర్ణానుస్వారము. ప్రాసముకోసము సదూరే నికటమయినది; 9. వికటు, 10. ప్రకటము లెక్కువగా వచ్చినవి. 11. నీరజినిని చిన్నయతీశ్వరులవారు ఉంచుకొన్నారు. 12. చెన్నలరారెనును పెద్దయతీశ్వరులవారుంచుకొన్నారు.

హంస—తర్వాతఁ బ్రాణనాథుని వెనువెంట జానకి చనుచున్నది.

మ॥ హరిణంబుం గనిభీతముం గరుణయాయత్తాత్మయై చెన్నఁగా
[11] హరిణాక్షీమణి నీతస్వాంశుకము చేనాత్మేశ్వరేష్వాసముకా
1468 వరలీలా స్థిమయుం గిడెం వరిమడికా స్వశ్రోత్రభూషాయిత
స్ఫురితంబౌ వరిమొల్కఁ గైకొనియిడెకా సాఁపాంసగానింపుగకా.

మూ.—తతః ప్రియతమానుపదం గచ్ఛన్తీ జానకీ।
భీతం విలోక్య హరిణం కరుణార్ద్రచిత్తా
పత్యుర్నిజేన పిదధే ధనురంశుకేన
కేదారసీమ్ని సదయం కలమప్రరోహా
హాదాయ సాధు విదధే శ్రవణావతంసమ్.

1 చనుదెన్నది—మూ. 'చన్నుదెన్నే'—స్తంభితము, చనుచు, లేక, చనుచున్నదై అనవలయును. ఇది యనువాదమూ ప్రమాదా శ్లోకార్థమును విభించుటకు. 2. అట్లు ప్రాసకొన్నచో పద్యములో 'హరిణాక్షిసీత'తో కనిలేమ. తరువాతి భాషితము వక్త్రంతరముదైననే యిట్లు సమాపక క్రియను ప్రయోగింతురు. ప్రాసజిత్తు—ప్రథమప్రాసము మూలార్థలబ్ధము కదనుమూఁదును మనీ నేరేడుఁబండ్లే. 3. హరిణాక్షీ మని, 4. పరలీలాప్తి. 5. స్ఫురితాంబా. 6. సాంపాంపఁగా—పత్రుపయైన యతి బూరె=కంపుగాక, 7. స్వ=దివ్యమయిన యతి లత్తు. స్వశ్రోత్రభూషాయితస్ఫురితాంబు—దీనికర్థమేమి? తనకర్ణభూషవలె నాచరించిన కాంతిగలదైన, అనియుత్ప్రేక్షము. అట్టి యాపరిమొలకను దైకొని ఎవరికి చెను?—హరిణమునకిడెనా? తానుధరించెనా? అవతంసముగా ధరించెననుట కిదికొంకపెరుగుదా? 8. మూలములో సదయముగా అవతంసించెనని యున్నది. పంతులవారి కాదయ లేకపోయినదేమి? ఈ దయ కూడదని పంతులవారి తాత్పర్యమేమో? మహాకవులెల్ల కూడునందురు, కారణమరయవలయును. "అవతంసయతి సదయమానాః" శాకుంతలము. వరిమడిని వీరు చెప్పినారు. 9. మూలకారులు కేదారసీమను [గనిమను] చెప్పినారు. పంతులవారి రచనలో ఆమె పొలముత్రొక్కుకొని పోయిన ట్లర్థముప్పతిల్లుచున్నది. సదయమన్న త్రొక్కలేదని యర్థమగునుగదా? 10. పంతులవారు భూషాయిత అనిక్రాంత మిదుట చూడఁగా, శ్రవణావతంసం కలమప్రరోహమ్ = నిజశ్రవణ భూషగానుండిన వరిమొలకను, విదధే=(లేడికి) పెట్టెను, అనియే యన్వయించి యుందురని తోఁచుచున్నది. 11. వరి (మడి), వరి (మొలక) అని అనవీకృతము.

మ॥ ప్రియమారంగ సరస్తటంబుననదీ వ్యాలైకతం బందునం
[12] 1480 బ్రియునెక్కింతయుఁ బాయఁజాలనిదియా శ్రీచక్ర వాకాంగనం
దయివారంగని దారివారకప్రమోదంబుంగనెక్ రామస
ద్దయితారత్నము సీతయాత్మగుణయుక్తప్రీతి యుక్తంబెకా.

మూ.—తటభువి సరసీనాం సైకతే నిమ్నగానాం
పరిసర మపహాతుం చక్రవాకీం ప్రియస్య
క్షణమపి న సమర్థాం లోల మాలోకయన్తీ
పథి జనకతనూజా ప్రాప హర్షం శుచం చ.

దారిలో సరస్తటముల నదీపులినముల క్షణమేనియు ప్రియునిఁ బాయఁజాలని చక్రవాకిని సతృష్ణముగాఁ గని జానకి మోదఖేదములకు భాజనమాయెను. [ఇప్పటికూటమికి సంతసంబును రాత్రిగల్గువియోగమునకు ఖేదమును.] పద్యములో, 1. మోదము

మాత్రమే చెప్పఁబడినది. తన్మూలమైన తెలుఁగుముద్రణములో “ పక్షి జనకత్తనూజా ప్రాపహర్తం తనూజా ” అని చతుర్థపాదము. తుదితనూజాశబ్దము అచ్చుపొరఁబాటని యొకరు చెప్పవలయునా? అది పద్యమున సమన్వయమునకు రానందున దానివలని మనకేలయని పంతులవారు దానిం బరిహరించినారు; “స్వస్థాన వేషభాషాభిమతాస్సన్తః” అనుమాటను లిపికిఁగూడ నన్వయించి, పరదేశలిపి యని నాగరమును నేర్చుకొనరైరి. **2.** ప్రియమారంగ—ప్రా. **3.** హృత్—ఇదేయతెప్పుదయము. **4.** దియా—పా. **5.** శ్రీ—పద్యములో శ్రీయోగము రాములవారికిఁగూడ లేదు. **6.** యతీశ్వరుల వారికటాక్షముచే చక్రవాకాంగనకుఁ గలిగినది. **7.** పయివారణ౯—ప్రా. **8.** వారక—ప్రా. సద్దయితారత్నము. **9.** సత్తు చాలదా, **10.** రత్నముకూడనేల? ఈసద్దయితైకవచనమే మానివేయవచ్చును, దోషములేదు. **11.** అత్మ...బెకా—సొంతకవనము. ఉదితనూజాశబ్దమునకుబదులు ఖచమ్ అనుపదముంట నెఱిఁగిన పంతులవారు ఈసొంత కవనము చేసియుండరు. ప్రీతిమాత్రమేగదా యిందుచెప్పినారు? **12.** దొంగదొంగను మెచ్చును, అంకటాలు అంకటాలినిమెచ్చును, అట్లుమెచ్చుటయుక్తమే అను పంతుల వారి సిద్ధాంతమును వారివంటివారే మెత్తురు. ఆహా సొంతకవనము! ఏల జయదేవకవి వాక్కును సొంతనుడుల మైలచేయుట!

౬౮ - వ పుట.

కౌను౯.

చ॥ అలఁతిగ నెండయుండఁగనె యాఁబయనంబది యైనమెండుగా
[7] నిలుకడ గల్గుచుండెడును నీరజబంధుని డాలుడీల్పడ౯
1487 వెలయుఁ బ్రయాణముప్పుటి రవింగనలేమిని గన్నుమూయఁగా
జలజిని వీడుపట్టుగను జక్కఁగనెక్కొను కౌనునక్కడ౯.

మూ.—యావ త్తోష్ణం తపతి తపన స్తావ దేవ ప్రయాణం
విశ్రామ శ్చ ప్రసరతి రవే రంశుజాలే కరాళే
యాత్రోద్యోగః పునరపి రవే ర్లమ్బమానే విమానే
యావన్మీల త్యథకమలినీ తావ దావాసబన్ధః.

ఎప్పటికి సూర్యుఁడు కొంచెము వేఁడియెక్కునో అప్పటివఱకే ప్రయాణము; సూర్యునికిరణజాలము తీక్ష్ణముగా ప్రసరించుచుండునప్పుడు విశ్రామము; సూర్యుని విమానము వాలుచుండఁగా మఱల పయనముతొడఁగుట; ఎప్పటికి తామరతీఁగ కన్ను మూయునో అప్పటికి విడియుట.—

1. అలఁతిగనెండయుండఁగనే—ఎండ ప్రయాణమున కవశ్యమని యర్థము. ఎండవేఁడిమొక్కటమ్ముంచే అని మూలానుసారముగా చెప్పుకొనుట యిట్లుగాను. అవధారణార్థకమయిన యెకారమును అలఁతితో చేర్పఁడు. "ఎండ అలఁతిగనే యుండఁగా" అనుఁడు. 2. అది మెండుగానైనన్—అని యన్వయక్రమము. (ఆ) పయనము విస్తారముసాగినతర్వాత అనియర్థము. మూలమదికాదుగదా? అదియనఁగా ఎండయని ఆసన్నమును పయనమును అతిక్రమించి గ్రహింపవలయు. మూలముం గనకున్న ఈప్రయాస యుండనేయుండదు. 3. డాలు మబ్బడ్డమయినను డీల్పడును. కాన విమానము వాలఁగానని జయదేవుఁడు చెప్పినదేసరి. 4. ప్రయాణముల్—ఈ నకారము పాదపూరణవికారము. 5. రవింగనలేమిని— సాంతకవనంపులక్షణములు పూర్తిగాఁ గలవు. రవిం గనఁగల్గిన జలజిని కన్నుమూయునా? రవింగనలేమిని అన్నంజాలదా, జలజిని కన్నుమూయుటను జెప్పనేల? ఇది చాలదా, దానిం జెప్పనేల? ఇది రవిం గనలేక యనెని గన్నప్రాంత, 6. చక్కఁగ నెక్కొనుచౌను నక్కడన్—ఇది సన్న్యాసిమతము. ఇందు రామునికి పంతులవారు బసయేర్పఱిచినారు. దీనియర్థము వీడుపట్టుగను అన్న రానేవచ్చినది. కడమ యన్నివిశేషము లటుండ నిండు. 7. చౌనున్ ఏమి? ముక్కుకొనసొక జుట్టుగా నున్నది. కొన్నియెడల ద్రుతంబుమీఁదద్రుతంబన్నారే గాని సర్వత్ర యనలేదు. ఈయౌనున్ ద్రుతము ఆంధ్రస్వభావమున లేదు. దీనిని సమర్థింప వ్యాకరణములు తెచ్చినను లక్ష్యములు తెచ్చినను సర్వము భాషాస్వభావదూరమని పరిహర్తవ్యమే. ఈప్రయోగము వింతగానే యున్నది.

1488 "మార్గమునయందు సీతక్షమాతనూజ"— క్షమాతనూజ సన్నా కొఱకువచ్చినది.

1489 ఎడతెఱపిలేని తెరువరులకు — వ్యవధానములేకుండ గుంపుగా నడచు పథికులకు అని దీని కర్థము. మూ. నిత్యపథికానామ్; ప్రతిదినము పయనము నడచు పథికులకు అని యర్థము.

అరణ్యరోదనపద్యము.

శా॥ శ్రాంతశ్రాంతయునయ్యెసీతపతికిన్ సంసేవసేనెంగమున్
[16] వింతల్గాగనువల్కులాంచలమునన్ దిన్నంగవీచోవుగా
1505 నంతన్ రాముఁడువిశ్రమాంబుముఖుఁడై యాజానకిన్ జూచిచే
శ్రాంతశ్రాంతుఁడయయ్యెవెండియుఁబథశ్రాంతింగనదేమియున్.

గం.— ఆహోవినయముయొక్క ముహిమ్మ!

పద్యార్థము.—తాఁ బడలియు సీత రాముని తనచీరకొంగుతో వీచుచు సేవించెను. అంత నతఁడుతన మొగమునందలిచెమ్మట యింకిపోయినను, ఆమెచూపు తనపైఁ బోలయఁగా కడు బడలినవాఁడాయెను; గాని మార్గాయాసమునుమాత్రము మఱి పొందఁడాయెను. పద్యార్థార్థము— 1. ఆమెచూపు—దీనికి ఆమె తన్ను ఏడ్పుచుం జూచెననియు అందువలన తాను దుఃఖితుఁడాయె ననియు నర్థమగుచున్నది. 2. మఱి ఆయన మార్గాయాసము పొందమి యెట్లో అది యీశ్వరునికే యెఱుక! మార్గాయాసమేమో మఱల నడచినం దప్పదు. 3. జానకీదృష్టి యనఁగా జానకిని తాఁగాంచుట యనుపక్షమందు, ఆమెయొక్క ప్రయాసకు ఆయన దుఃఖితుఁడాయె నని యర్థము. మఱి మార్గాయాసముపొందమి యేమో అది పూర్వాపక్షమే. వీరే దీనితర్వాతిపద్యములో «డస్సినప్రాణకాంతునికా» అని [తనకు విరుద్ధముగా తానే] సాక్ష్యము చెప్పుకొనుచున్నారు.

కాన్తేనాథ ప్రణయమధురం కిఞ్చిదాచఞ్చలేన
శ్రాన్తాశ్రాన్తా జనకతనయా వల్కలస్యాఞ్చలేన
చక్రే వీతశ్రమజలకణస్నిగ్ధముగ్ధాననశ్రీః
శ్రాన్తఃశ్రాన్తః స పునరనయా లోచనస్యాఞ్చలేన.

సీత బడలినప్పుడెల్ల శ్రీరాములవారు ప్రణయమధురముగా ఈషచ్చంచలమైన తనవల్కలాంచలముతో (నారవస్త్రంబునంచుతో) ఆమెకు వీచిరి. ఆమె దానిచే మొగమ్మున చిఱుచెమరు వోయి మనోహరవికాసమును మఱల పొందినదాయెను. అట్లే ఆయన అలసినప్పుడెల్ల ఆమెయు ప్రేమమధురముగా ఈషచ్చంచలమైన తనలోచనాంచలముతో [కడకంటితో] ఆయనను గనియెను. దానిచే నాయన నెమ్మొగమ్ము చిఱుచెమరువోయి మనోహరవికాసమును మఱల పొందిన దాయెను.— రాముఁడు వల్కలాంచలముచే నామెయలఁతం దీర్చెను, ఆమె లోచనాంచలముచే రాముని యలఁతం దీర్చెను, అని పరివృత్త్యలంకారము. «పరివృత్తిర్వినిమయో న్యూనాభ్యధికయోర్మిథః। జగ్రాహైకం శరం ముక్త్వా కటాక్షాన్ స రిపుశ్రియః» చంద్రాలోకము. ఈపరివృత్తినే «అహో కమనీయతా వినిమయస్య» అని గంగ దీని తర్వాతివాక్యమున తెల్లముచేసినది. [వినిమయ మనఁగా ఒకటియిచ్చి యొకటి బదులు పుచ్చుకొనుట.] ఇచట వల్కలాంచల వీజనమునకును నేత్రాంచల దర్శనమునకును వినిమయము ఎంత కమనీయముగా నున్నది! ఆమాటయే గంగావాక్యమున కర్థము. పంతులవారు పద్యమును పాడుచేసినట్లే ఈగద్యపుముక్కనుకూడ, కంపానీటరు వీరాస్వామిగారిని ప్రమాణీకరించి «అహో కమనీయతా వినయస్య» అనుపాఠము

ప్రణమును యథాస్థితముగా తెనిఁగించి చూపినారు. శ్లోకహృదయము—రామునిప్రేమచే సీతబడలిక తీఱెను, సీతప్రేమచే రామునిబడలిక తీఱెను, అని. 4. పంతులవారిపద్యములో వినిమయము లేదు, 5. శ్లోకసారమయిన ప్రేమకూడ, ప్రేమయే, లేకపోయినది. సీతయే రాముని యలంతం దీర్చినట్లున్నదిగాని, రాముఁడు సీతయలంతందీర్చినట్లు లేదు. 6. పంతులవారివర్ణన యువజానియైన వృద్ధపతి కుచితముగా నున్నది. ఒకపిశాచి పరిచారికామర్యాదగా పంతులవారు వ్రాసినారు, శృంగారరసోత్తరంగముగా జయదేవమహాకవి వ్రాసినాఁడు.

దుష్యంతుఁడు శకుంతలంగూర్చి,

> కిం శీతలైః క్లమవినోదిభి రార్ద్రవాతాన్
> సంచారయామి నళినీదళతాళవృన్తైః
> అఙ్కే నిధాయ కరభోరు యథాసుఖం తే
> సంవాహయామి చరణా వుత పద్మతామ్రౌ. శాకు.

మాలతిలో, యూథపతివృత్తము.

> కణ్డూకట్మలితేక్షణా మనుచరిం దన్తస్య కోట్యాలిఖన్
> పర్యాయవ్యతికీర్ణకర్ణపవనై రాహ్లాదిభి ర్వీజయన్
> జగ్ధార్ధై ర్నవశల్లకీకిసలయై రస్యాః స్థితిం కల్పయన్
> ధన్యో వన్యమతఙ్గజః పరిచయప్రాగల్భ్య మభ్యస్యతి. భవభూ.

నాగపతే శ్లాఘ్యయౌవనః ఖల్వసి, కాన్తానువృత్తిచాతుర్యమప్యస్తి భవతః

> లీలోత్ఖాతమృణాళకాణ్డకబళచ్ఛేదేషు సంపాదితాః
> పుష్యత్పుష్కరవాసితస్య పయసో గణ్డూషసంక్రాన్తయః
> సేకః శీకరిణా కరేణ విహితః కామం విరామే పునః
> యత్స్నేహా దనరాళనాళనళినీ పత్రాతపత్రం ధృతమ్. భవభూ.

పంతులవారు చేసినయద్భుతాన్వయము— 7. పంతులవారు కాన్తేన అనఁగా రామునిచేత అని గ్రహింపరు. కాన్తేన [మనోహరమైన] వల్కలస్యాఞ్చలేన [నారచీరయంచుచేతను] 8. ప్రణయమధురం [సేవను—ఇది కంటకారిరసవైద్యము.] 9 చక్రే [చేసెను] అనియు, 10. వీత...శ్రీః [రామునికి విశేషణము, ఇట్టివాఁడై] సః [రాముఁడు], అనయా [జానకిచే] లోచనస్యాఞ్చలేన, 11. శ్రాన్తఃశ్రాన్తః [శ్రాంతశ్రాంతుఁడాయెను]. శ్లోకార్థమెఱుంగలేనివారు తెనిఁగింపఁబూనుట ఉట్టికెక్కలేనియమ్మ స్వర్గమునకెక్కఁ జూచుటగాదా. 12. పథశ్రాంతియంట—పథయని

యసంగతత్వమెట్లు? పక్షిః అని ప్రాతిపదికము. సమాసాంతమందు తత్వము వచ్చును గాని మధ్యమందు రాదు. పంతులవారు పక్షము అను తత్సమమునుబట్టి పక్షః అని ప్రాతిపదికముం గల్పించుకొన్నారు గావలయు. పక్షిక్రాంతె యని దిద్దునది.— 13. సం— య. 14. వితర్జాఁగను—ప్రా. 15. తెన్నంగ—య. 16. పక్షిక్రాంతెంగనందేమి యున్— దీనియసంగతత్వముచేతనే ఇది యతిభిక్షోక్షమయిన సొంతపాక మని యెఱుంగఁదగును.

ఉ॥ చేరువ రాఁగ మన్కి, మును జెచ్చెరఁ గొన్న మెయజ్జలేత
[14] చ్చారుకరంబునుండి కొని చాపము దన్నిన ప్రాణకాంతునిన్
1519 ధీరసమూహరాన్వితుని దిన్నఁగఁ గెంజిగురాకులం బగం
గారహి వీచు సీతవిధికార్య సమంచితవైజయంతినాన్.

1. అన్వయపదపంక్తిక్రమ మిందుఁ గలదు.— మన్కి చేరువ రాఁగ, దన్నిన ప్రాణకాంతుని చారుకరంబునుండి చాపము కొని... అతనిన్, అనుక్రమము తెనుఁగుభాష కనుకూలము. ప్రాసజెత్తు గలదు— చేరువ— అర్థలబ్ధము 2. ధీర, 3. చారు—[అప్రసక్తములు], 4. రహి.— ఈమూఁడు ప్రాసపూరణములు. 5. తత్— పా. ఇది లేకున్న మేలు. దీనిస్వారస్య మేమన— ఎవనిచేతినుండి యని యొకప్రశ్న కల్పించుటయు, రాముఁడు అనంతరోపాత్తుఁ డగుటచే రామకరమునుండి యని తోఁచమిచే; 6. నన్యుఁ డెవఁడా యని పూర్వవాక్యాలోడనము చేయించుటయు, అటు భంగము నొంది రాముఁడే యని తలంపవలయుటయు, ననునీక్లేశము. 7. గా— యతిలంకె. 8. త— అనఁగానే తగంగా అనునర్థము వచ్చినది. యె— పా. 9. తిన్నఁగ— య. ఈపదమునే మందార్థమున వీరు పూర్వము ప్రయోగించి యుండిరిగదా, ఇపుడిట తూర్ణార్థమున ప్రయోగించిరి గావలయు. ఇఁకను 'తిన్నః కామధేనుః' అని కల్పింతము. 10. తగన్— పా. 11. సమంచిత— పా.

ప్రత్యాసన్నే భవతి నిలయే సంప్రయాతా పురస్తా
త్తూర్ణం హృష్టైః కతిపయపదై శ్చాపమాదాయ హస్తాత్
శ్రాన్తం కాన్తం నవకిసలయైః సానుజం వీజయన్తీ
జాతా సీతా సముచిత విధిప్రక్రియా వైజయన్తీ.

12. వీచుసీతవిధికార్య సమంచితవైజయంతినాన్— మూ. వీచుచు సీత సముచితవిధిప్రక్రియా వైజయంతి యైనది. మార్పువలన వైజయంతీత్వమునకు విధేయత పోయినది. శ్లోకమునకెల్ల నేతద్విధానమందే తాత్పర్యము. 13. మఱియు సమంచితమైనది విధిగాని వైజయంతిగాదు. సముచితకు బదులుగా నిది ఎక్కుడనేని ఒకదోషు

డినం జాలునని వేయఁబడినది. మహాభారములో ఆదిపర్వతమన్నట్లు పడినది. **14**. మూలములో, వీజయంతి, సముచితవిధిప్రక్రియచేత [స్వార్థికాణ్ ప్రయుక్తమైన యాదివృద్ధి ప్రక్రియచేత] వైజయంతి యైనది, ఆదివృద్ధి పొందినది, క్షేమ మెనసినది, యనుచమత్కారము కలదు. ఇందు అది యెక్కడ?

౭౫ - వ పుట.

1520 క్షితిపతిపుత్రయుగ్మకముచెంపలఁజెమ్మటఁబాపనోపె—

చెంపల—గ్రామ్యము. చెక్కుల అనవలసినది. 'చెంప యింపొందెడుఁగా' అని ౨౫-వ పుటలో మఱల నీశబ్దమును ప్రయోగించుకొన్నారు. ఇది వాడుకలో కలదే యందురు. వాడుకలో నివన్నియుం దెచ్చిపెట్టుదురా? పేఁకుట "వంటిదే"

శా॥ వీరల్గాస్వరసావనప్రమవరపృథ్వీపాలమాళ్యుజ్జ్వల
[11] 1531 శ్రీరత్నస్ఫురదంశుమాంసలపదప్రేంఖన్నఖప్రాంకితుల్
దూరోన్ముక్తచతుస్సముద్రలహరీతోయోత్థశుక్తిస్థల
ద్రారాజద్వరశుక్తిభూవలయముఁగా దాల్తురీ ధరామండలిన్.

మూ.— ఏతేహి స్వరసావనప్రమనిఖిలక్ష్మాపాలమాళ్యుజ్జ్వల
న్మాణిక్యస్ఫురదంశుమాంసలపదప్రేఙ్ఖన్నఖజ్యోతిషః
దూరోన్ముక్తచతుస్సముద్రలహరీవిక్షిప్తశుక్తిక్షి
న్ముక్తాపఙ్క్తివినిర్మితైకవలయాం భూమణ్డలీం భుఞ్జతే.

తెలుఁగు ముద్రణములో "వలయం భూమణ్డలం" అని మార్పు.

1. తాల్తురు—మూ. భుఞ్జతే—ఆత్మనేపదికి అనుభవింతు రని యర్థము. భుఞ్జన్తి అనుపరస్మైపదికి ఏలుదురని యర్థము. రెండును గానిది తాల్తురు అనునది దీనియర్థము కాదు. **2**. జయదేవకవి భుఞ్జతే అను నాత్మనేపదిరూపముచేతను, మణ్డలీ మను స్త్రీలింగముచేతను ఈరాజులకును సర్వభూమికిని నాయికానాయకభావమును నిబంధించి, **3**. ముక్తాపఙ్క్తివినిర్మితైకవలయా మని వలయాభరణధారిణి యనుటచే భూమండలియొక్క నాయికాభావమును పుష్టినొందించినాఁడు. తెనుఁగు ముద్రకుఁడు నపుంసకలింగము పెట్టి ఆభావమును చెఱిచినందున పంతులవారు తదేకప్రమాణకులు కవితాతత్త్వదూరగులై దానిని తాము నుధ్ధరించక పోయినారు. మండలిన్ అని స్త్రీలింగమే వీరు పెట్టినారే యనిన ఆస్త్రీలింగము వీరియిష్టమునకు విరోధముగా వీరితో జగడమాడ వచ్చిపడినది. దానికి వీరు వలయముఁగా అని అనువత్తు

గా బహువ్రీహిచేత వాతవేసినారు. స్త్రీత్వము చెప్పనిచో వలయో క్తిస్వారస్య ము లేదు. 4. మఱి తాల్తురన్నందులకు బాహువునందని చెప్పవలసినది. అట్లు బాహు శబ్దమును లేదు, మఱి తాల్చుట యేమి? తాల్తురను రక్షించుకొనుటకు ధరా మండలియందు...శుక్తిభూవలయమును ధరింతురని యర్థము చెప్ప నుప్పమింతురేని, ధూరాదివలయాంతసమాసము భూమండలికి విశేషణముగా బహువ్రీహిగా భూకా ర్కశ్యమును దెల్పునది, యిప్పుడు నిష్ప్రయోజనమగును, కృత్స్నభూప్రభుత్వ మును జెప్పనేరదు. అల్పభూప్రభుత్వమునేనియుఁ జెప్పనేరదు. అట్టివలయమును వర్తకులవలననుండి విలిచి పడయవచ్చును. కావున తాల్తురు యనికై వేసికొన్నచే గాని పద్యమునకు పనికిరాదు, మూలార్థము గాదు. «వీరల్బాహువునన్వసత్రమనిభి లోర్వీపాల” అని మార్చుకొన్న తాల్తురు రక్షితమగును.

5. వర, వర,—ప్రథమపాదములో నొకటి, చతుర్థములో నొకటి—«నిఖిలో ర్వీపాల’ అనిమూలార్థమునే చెప్పికొన్న నొకవర తప్పును. 6. ‘రారాజన్నవమా క్తి కాథ్యవలయశ్రీ’ అన్నచో స్త్రీత్వంబును గలుగును, వర తప్పును, నవముక్తావల యధరత్వమను విశేషమును లభించును.— 7. శ్రీ—ఇది శ్రీమత్పరమహంసపరివ్రాజ కాచార్యులవారి కటాక్షముచే రత్నములకు గలిగినది, రాఘవులకుఁగూడ [నేతపవ తారకవాక్యమందు] లేకపోయినది. 8- ప్రాంకితుల్—జ్యోతిషః అని మూలము; 9. నఖములచే ప్రకృష్టమైన గుర్తుగలవారు.—అననేమి? ఇట్టి నఖములు మఱెవ్వరి కి లేవు, ఇవే వీరికి వ్యావర్తకధర్మము; అని డొంకచుట్టి రావలయును. లేక, అట్టి నఖములచే భూషితులా? [నఖాలంకృతు లన్నమాటయా?] ఏయర్థమేనియు అంకి తులన్ననే చాలును, ప్రశబ్ద మనావశ్యకము. 9. లహరీతోయ—తోయలహరీ అన్న మేలు. ఇది విక్షిప్తకు బదులు పడినది. 10. విక్షిప్త యనఁగా విసరివేయఁబడిన, విసరివేయుటచే నేలకుఁ దగిలి సంధి యెడలి శుక్తి నోరుతెఱచిన దని యర్థము లభిం చుచున్నది, దానినుండి జాఱుట న్యాయ్యము. ఉత్థమైనమాత్రాన మఱల మున్గవ చ్చును. దానినుండి జాఱుటకు న్యాయములేదు. ధూతాస్త అన్న సరిపడును. 11. శుక్తిస్థలత్—శుక్తిభూ—శుక్తి అనవికృతము.

౭౭ - వ పుట.

ఖరదూషణులను రాముఁడు జయించెనని హంస చెప్పుచున్నది.

[5] 1536 క॥ అంతట ముహూర్తమాత్రన । నెంతయుజలీలచేరహించిల్వఁబఱెౘ కాంతుఁడులక్ష్మణుఁడు.

సరయువు.— [సహర్షంబుగ] రామభద్రునిచేతనా ?

హంస— కాదు కాదు.

సరయువు.— భగవతి భాగీరథీ ! నన్నుఁగాపాడుము. రాక్షససమూహముచే నని చెప్పెనో ?

హంస.— అరితతి । గంతుగొనఁగ నులియురాము కార్ముకమణిచేఁ.

గంగ.— ప్రథమక్షణమునన గనుపఁబడిన బీరెండగలదిది యమృతవృష్టిగాదు.

1. శాంతుఁడు— ప్రాసకోసము శాంతివహించినాఁడు. 2. రాక్షససమూహముచేతనని చెప్పెనో ?— మూలములో నిట్లు ప్రశ్నగాలేదు. సందేహమేనియు తెల్పలేదు. 'నిశ్చయముగా రాక్షసచక్రముచేత నని చెప్పను' అని యున్నది. "నూనం నిశాచరచక్రేణేతి వక్ష్యతి." 3. గంతుకొనఁగనులియు— గంతుగొనునట్లుగా అని యర్థమా! గంతుకొన్నతర్వాత యని యర్థమా? అసందిగ్ధముగానున్న మేలు.

4. కాదు.— హంసవాక్యము మొదట రామాపజయము చెప్పునదివోలెఁ దోఁచి, తర్వాత రామజయమును చెప్పినది. కావున ఆవాక్యమును గంగ ప్రథమక్షణదర్శితతీవ్రాతప మైనయమృతవృష్టి యన్నది. పంతులవారు ఈయర్థ మెఱుంగక 'అమృతవృష్టి గాదు' అని వ్రాసినారు. రామజయవార్త అమృతవృష్టి గాదఁట! మఱేమి? కాలకూటవృష్టియా? పంతులవారు ఈతప్పుచేసినవిధము వినోదకరముగానే యున్నది. 5. ఏతన్మూలవాక్యమందు కంపొసిటరుగాఁడు అక్షరము లేక ప్రొప్రయిటరువారి యాజ్ఞప్రకారము నేకు నే వేసినాఁడు. "నేయంప్రథమక్షణసందర్శితకఠోరతపా పీయూషవృష్టిః" నేయమ్ అనుటకు నేయమ్ వేసినాఁడు. నాగరము తెలియదాయెను. సంపర్కమువలన అచ్చు తప్పు నెఱుంగు తెలివి లేదాయెను. బి. ఏ. విద్యార్థుల నడిగినగౌరవహాని! ఇఁక నిట్లుగాక మఱెట్లగును!

చ॥ వరకురువిందనేత్రముప్రవాళవిషాణముమౌక్తికోల్లస
[3] 1539 ద్గురుతరచిత్రమండనముకోమలహాటకకాయమైయహా
హరిణముగల్గెనుండడవినంతటభూరిమనోహరంబుసం
చరదమరాగమోయనఁగజంగమరోహణశైలమోయనన్.

1. అహా— పాదాంతాద్భుతము. 2. సంచరదమరాగమోయన— అమరాగమోత్ప్రేక్ష మహాకాయత్వమును జెలుపును. 3. రోహణశైలతోత్ప్రేక్షయునట్టిదే. అగమాత్రోత్ప్రేక్షయే మహత్త్వమును దెల్పునఁట, మేర్వగోత్ప్రేక్షమాట చెప్పవలయునా? వరాహ సింధురాది మహాకాయములకుం గూడ మహత్త్వము వర్ణనీయ

మైనచో నతిశయోక్తి కవులు సేయుదురు. «వృక్షోద్యానములకు మదేభములు ప్రా
ముత్రోడి నగంబులో యనఁగ," క్రొవ్విన దగ్గొండకైవడి గనుకనొక్క యుంటగాని" «అప్పాలమువరాహపోతములు భూవర తొండములేనియేనుఁగుల్." ఏనుఁగే మహత్త్వముం దెల్పును, ఆపై నగము, ఆపై మేరునగము. తేరులను, దేవాలయగోపురములను మహాకవులు మహత్త్వాభిధానార్థమై మేరురోహణములతోఁ జోల్తురు. మేరురోహణములచే సువర్ణమణిమయత్వము స్ఫురింపదా యనిన, నిశ్చయము లేదు. రెంటిచేతను మహాకాయత్వము తప్పదు.

మేరురోహణాభేదాధ్యవసాయము [తత్సాదృశ్యకథనమును] మహాకాయత్వము చెప్ప హేతువుచేతనే భాస్కరుఁడు అభేదాధ్యవసాయ సాదృశ్యములం జెప్పక

«రోహణాచలము మేరువు గూడి యరుతరప్రభలీల హరిణంబుఁ బడనెనొక్కొ."

అన్నాఁడు. పడనెనొక్కొ అన్నాఁడు గనుఁడు. పంతులవారు భాస్కరామాత్యునివర్ణనాఘక్కి కాసపడినారేగాని దానియర్థమును గ్రహింపనేరక, వైద్యుని యొక్క సంచిమోఁతగాఁడు ఆసంచిని దొంగిలించి గ్రామాంతరము పోయి, జీవికార్థమై అట ఆగుళిక యీగుళిక అటుగఁ దీసి యిచ్చి వైద్యము చేసినట్లు చేసినారు. మఱియు నంతపెద్దదిగా అగపడినచో అది యేదో మహాభూత మని సీత భయపడదా? మఱి దానితోలు కొన్నియెకరాలు గప్పునట్టిది, నెత్తిని గట్టుకొని మోచికొని ఊరూరు వారేగదా ఇఁక తిరుగవలసినవారు? ఈరసాభాసములెల్లం గనఁగా నీచతుర్థపాదము పంతులవారిసొంతకవనమని విశదము గాదా?
గ౯

౬౭ - వ పుట.

తే॥ భ్రూజితాసమశరచాపముగనుజాప
[5] విజితయువతీవరభ్రూనువిభ్రమముగ
1544 సీతకడకంటిచూడ్కిదాఁజేరెదాని
రాముఁడునునసితోత్పలశ్యాముఁడుమఱి.

మూ.—భ్రూవల్లీవిజితమనోజచారుచాపః
చాపశ్రీజితయువతీమనోహరభ్రూః
సీతాయా స్తమనుససార లోచనాన్తః
కాన్త శ్చ స్ఫురదసితోత్పలాభిరామః.

1. మూలములో 'స్ఫురదసితోత్పలాభిరామ' అను విశేషణము సీతాలోచనాంతమునకును సీతాకాంతునికి [రామునికి]ని ఉభయమునకు అన్వయించుచున్నది.

ఇందు లోచనాంతమునకు సున్నపడినది. 2. అనుసార అనుటకు వేరె ననుట సరి గాదు. వేరె ననుటచే రామునికి మృగము దొరకెననని యర్థమగుచున్నది. అనుసరించెను అనుటచే మృగము పోవుచునే యుండినది, రాముఁడు వెంటఁ బోవుచునే యుండెను, దొరకలేదని యర్థమగుచున్నది. 3. 'మఱి' యేమి? పార్థము [రాముఁడు] నుకై లోనే వచ్చినది గదా? 4. వర—పా. 5. సు—పా.

శా॥ భీతార్తంబయియార్చునామృగముతో వేగంబెయేగంగ శ్రీ
[11] సీతాకాంతదిశాంతమాతురతతో శ్రీలక్ష్మణుండుండఁదన
1555 న్స్వీకృతుండై చనియెందదాశ్రమమురక్షింపంగనందుండక
ప్రీతిం బ్రీఁగనివచ్చెనచ్చటికహాభిక్షుండొకం డెవ్వఁడో.

మూ—త్రాసాతురేణ హరిణేన సహైవ తేన
దూరం ప్రయాతి హృదయే జనకాత్మజాయాః
సౌమిత్రి రాశ్రమపదా త్సహ కార్ముకేణ
ద్రాఙ్నిర్జగామ చ వివేశ చ కోఽపి భిక్షుః.

1. తదాశ్రమము రక్షింపంగనందుండ కప్రీతికై—అమూలము. 2. ఆర్చు—ఇదియు నమూలకమే. పంతులవారు దీనిచే లక్ష్మణా యని మారీచుఁ డార్చుటను సూచించినారు. 3. అప్రీతికై—అనుటచే సీతాకృతలక్ష్మణదూషణమును సూచించినారు.

4. "యత్స్యాదనుచితం వస్తు నాయకస్య రసస్య వా।
విరుద్ధం తత్పరిత్యాజ్య మన్యథా వా ప్రకల్పయేత్॥"

అనఁగా నాయకునికి అనుచితమేని రసమునకు విరుద్ధమేనియు అగు వస్తువును వదలివేయవలయును, వేఱువిధముగా మార్పనైన మార్పవలయును— అని యాలంకారికనిబంధన. జయదేవుఁడు తదనుసారముగా నిట జానకి లక్ష్మణుని "నీవు నన్నుఁ గామింపఁ గోరియున్నావు." ఇత్యాదివాక్యముల దూఱ నాడిన కథాంశమును నాయికకు అనుచితమని [నాయకుని కనుచిత మని చెప్పి నవారితాత్పర్యము నాయిక కనుచితమైనను మానుమనియే, మార్పుమనియే], చెప్పక మానివేయఁగా, [తదనుసారముగా తత్కారణమైన మారీచకృతలక్ష్మణసంబోధనాదికమునుంగూడ సూచింపక విడువఁగా,] ఈతెనుఁగుకవియొక్క విపరీతబుద్ధికి అదియే తప్పక చెప్పవలసినదని తోఁచినదిగదా! ఎంతయప్రీతికాక యామెయొక్క సంరక్షణ నుపేక్షించి వెడలిపోవును? పద్యమున చోటులేకపోయెనుగాని, ఉన్నచో నిస

ట పంతులవారు సీతచే లక్ష్మణుని బూతులుగూడ తిట్టించి యుందురు. జయదేవుఁ డేమి జాగరూకత వినియోగించిన నేమిఫలము? వీరు “నాయన గావలె లేదవ”ని రాఘవపురుషులకు [పోలీసులుబంట్రౌతులకు] చెప్పివేసిరిగదా.

5. సీతాక్రాంతవిస్వాంతము—ఈపాదపూరణ దివర్ణస్వారస్యము చక్కఁగా బోధపడినదేగదా! 3 ఏగంగ స్వాంతము అనువృత్త్యామహాతంబును పరిచితమేగదా! ఇట విశేషము—రాలకు రప్పలకును శ్రీకారములు కాఁగా 7. పాదపూరణ శ్రీకారమొకటి సీతకును, 8. యతిభిక్షాప్తశ్రీ లక్ష్మణునికిని కలిగినవి. 9. ఆశ్రమము రక్షింపంగ—సీతారక్షణము చెప్పిన మేలుగానుండును. ఆశ్రమ మనఁగా వీరి యావాసమా, అం దేమిధనము కొల్లపోవు నని భయము? ఋషులను రక్షించుటయా? సీతకు అపాయములేదా? ఆమెకన్న నెక్కుడా ఋషులు? 10. అహా—ఈహాంసపు భిక్షు వెవఁడో తెలియదు. ఏల వచ్చినాఁడో తెలియదు, ఈయహాకారము సంతోషమునకా, ఆశ్చర్యమునకా? ఏదియు పొసఁగదు. పాదపూరణమునకు. మూలములో ఒక్కమాటేనియు నహాకారము చేయనియీహాంస వీరితెనుఁగులో పలుమాఱు చేసి నీచజన్మదౌర్భాగ్యమును చక్కఁగా పొందినది.

ఇటు జయదేవకవి ప్రయత్నపూర్వకంబుగా మూలకథాక్రమమును మార్చినాఁడు. మూలకథలో,—మారీచుఁడు రామబాణహతుఁడై చచ్చుచు లక్ష్మణా యని యార్చెను. వాఁడు చచ్చినతర్వాత, లక్ష్మణుని పరుసములాడి సీత రాముకడకుఁ బంపెను. తర్వాత రావణభిక్షువు పర్ణశాలకడకు వచ్చెను. ‘లక్ష్మణా’ యను మారీచ శబ్దము వినఁబడఁగానే సీతమానసము రామునిమీఁదికిఁ బోయెనుగాని మారీచు మీఁదికిఁబోలేదు. రామరక్షణార్థము లక్ష్మణుం బంపినదేగాని మారీచానయనార్థము గాదు. 11. రామబాణము మారీచునికి తగులకముందు ఈసర్వ మసంగతముగాన, ఈయనుచితవృత్తాంతము నెల్ల నడంచియే జయదేవుఁడు హననమునకు ముందు లక్ష్మణనిర్గమనముం జెప్పినాఁడు. ఆమెమనస్సు త్రాసాతురమయినహరిణముతోఁ గూడఁ బోయినదని చెప్పినాఁడుగాని రామునిమీఁదికి పోయినట్లు చెప్పలేదు. కావున లక్ష్మణుఁడు భయాతురమై పోయిన యామృగమునే ఆమెతలపోయుచుంటం గాంచి, ఆమెకై దానిం బట్టుటకు రామునికి సాహాయ్యార్థము పోయెనని యిట జయదేవహృదయము. అందువలన ఆర్పు లేదు, అప్రీతి లేదు, ప్రీతియే. కాన ‘నాఽప్రీతిః’, అనువర్ణనచేత, పంతులవారు కథ యెఱిఁగినవారికి ఈవృత్తాంతమునే సూచించుటయు, ఎఱుఁగనివారికి అప్రీతియేలకో, అప్రీతయేని ఏల పోయెనో ఆకారణములు తెలియక పద్యము అయోమయ మగునట్లుగా చేయుటయు, జయదేవకవికి కరము హృదయశల్యము. నాటక లక్ష్యలక్షణంబులమొగంబు వీరెఱుంగుదురఁట!

హంస.—కావున నీవు నీదివ్యవారియందు వాల నాకనుజ్ఞనిమ్ము....మూ. త దనుజానీత మాం దివ్యసలిలావతరణాయ. నాగరముద్రణములో తదనుజానీత మాం దేవ్య స్సలిలావగాహనాయ. పంతులవారితెనుఁగు ఈరెంటికిం దప్పటయగాక నదీదేవతలు చెప్పిన యుత్తమురనకుంగూడ తప్పినది. 'సరస్సులో క్రీడింపుము.' అని యుత్తరము. ఆయుత్తరము పల్కినది గంగ. హంసయడుగుట సరయువును. 1. నీవు నీ...ఇమ్ము - తప్పు. మీరు నాకు...ఇండు, అన్న తెనుఁగుముద్రణమునకు సరి. 2. నాగరముద్రణముంబట్టి దివ్య అనుట దేవ్యః అనుటకు తప్పుగదా. ఓదేవతలారా నాకు నీరుచొర నెలవొసంగుఁడు—అన్న నాగరమునకు న్యాయమునకును సరిపడును.

౭౮ - వ పుట.

చ॥ హరిణదృగంగనామణియుపంచితముల్గదయివ్వియందియల్
[19] 1574 వరమణిమండితంబులువలన్మృదులస్వనముల్ధరింపుమీ
విరహముఁగాంచరెప్డుఁబతిప్రీతికెపాత్రముకాదురింతులీ
స్ఫురదురునూపురప్రసరముల్ధరియించినవీనిశక్తిచేన్.

మూ.—అధిచరణ మమూ శ్చమూరునేత్రే। మృదురణితౌ మణినూపురౌ విధేహి
అహ రపి విరహం న యన్మహిమ్నా। హరిణదృశ స్సహ వల్లభైర్లభన్తే.

ఈపద్యములో పంతులవారు మూలార్థము సరిగాఁ జెప్పనేరక, సారము మాని చెత్త చేర్చి, ఉన్నది వదలి లేనిది చెప్పి తూ లనిపించినారు. చెత్త గాక మిగత పద్యము—:హరిణా(క్షీ)ఈమణియందియలను మృదులస్వనములను ధరింపుము. వీనిశక్తిచే ఇంతు లెప్పుడును విరహము గాంచరు.—కడమపద్యము మునిసిపాలివారిది. 1. పద్యములో విరహము గాంచరు అనియున్నది. మూలములో వల్లభులతోడి విరహమని యున్నది. విరహమనఁగానే పంతులవారికి భర్తృవిరహమొకటియే యర్థమగును గాఁబోలు. విరహమన నెడఁబాటు; ఎవరితో నెడఁబాటో ఇచ్చోట అవశ్యము చెప్పవలయును. అంతకుముందు పలుమాఱు భర్తృవిరహ మనుభవించిన దానికి ఒకవేళ విరహ మన్ననే చాలినను చాలునుగాని అట్టి దెఱుఁగని సీతతో స్పష్టముగాఁ జెప్పవలసినదే. పైగా అపూర్వమహిమోక్తి గావున ఆనూపురములను పదిలముగా కాపాడుకొనుటకును విశ్వాసముతో ధరించుటకును వానిమహిమ స్పష్టముగా తెలియుటకై స్పష్టముగా కంఠోక్తముగా యద్విరహమో చెప్పవలసినదే. అట్లు చెప్పమి తెనుఁగులో దోషము. 2 పతిప్రీతికె—ఇంకొకనిప్రీతి నేల తోఁపింపవలయు? ఏమి యీయౌచిత్యము! ఈయవధారణార్థకము లేకున్నఁ గదా మేలు! సీతకీమెను ఇంకొకని [రావణుని] ప్రీతియేగదా ఎల్లముప్పులందును ముంచినది?

3. పతిప్రీతికిం బాత్రము కాదరు—ఈమాట మూలములో లేదు. ఈసాంతమువలని స్వారస్య మేమనఁగా రామునికి ఈమెయందు నెంతయు ననురక్తి ఈసూత్రముల ప్రభావమో ఆయనయొక్క సహజసౌజన్యకార్యమో తెలియదు. సత్యభామ ద్రౌపదిని ఇట్టిస్త్రీయలు భర్తలను వశపఱుచుకొనుటకై నీకేమేని గలవాయని యడిగి యీవా ట్లు విన్నకథ ననుసంధింపుఁడు. 4. ఈముసలిది అరుంధతమ్మ యీవాదొంగవిద్యలు నేర్పుటకా? ఇంక రామునికి మందుపెట్టుమని వేరువెల్లంకి యేమైన నిచ్చినదా? ఆమె యట్టిది గాదు. ఆమెకు కొంచెము శృంగారరసముగూడ నెఱుకయే. 5. ఆమె వల్లభశబ్దము ప్రయోగించినది, పంతులవారికి శృంగారమన్నం బలుకెప్పి, వీరు పతి యన్నారు. ఈరెండుశబ్దములకును భేద మెఱుంగఁ గోకయేని, పతి=నాథ,—అని; వల్లభ=ప్రియ,—అనియు మనసుం దుంచుకొని ఈశ్లోకముం జదువుఁడు:—

పురాభూ దస్మాకం ప్రథమ మవిభిన్నా తను రియం
తతో ను త్వం ప్రేయాన్ వయ మపి హతాశాః ప్రియతమాః
ఇదానీం నాథ స్త్వం వయ మపి కళత్రం కి మపరం
హతానాం ప్రాణానాం కులిశకఠినానాం ఫల మిదమ్.

అరుంధతీదేవతకు కవనకౌశలముకూడ నున్నది. ఆమె సీతను 6. చమూరునేత్రే అని సంబోధించినది, నూపురప్రభావోక్తిలో 7. హరిణాక్షులు...విరహముపొందరు, అన్నది; ఇందుచే నీవును హరిణాక్షివిగాన నీవును వీనిచే నిర్విరహముగా సుఖముందు వని చమత్కారముగా పలికినది. ఆహరిణాక్షీ మనకవనములో ఇంతి యైనది. ఆచమత్కారము గంతుగొన్నది. 8. అరుంధతీదేవతకును పంతులవారికిని లౌకికవిషయములోఁ గూడ భేదము కలిగినది. ఆమె పగలుకూడ విరహము గలుగదని చెప్పినది, వీరు ఎప్పుడుం గలుగదనిరి. పగలెల్ల పదిగంటలకాలము బయట కొలువుగొలిచి వచ్చి రాత్రి యెల్ల నింటనే యుండువానిభార్యకు విరహమా కాదా? ఆమె నిత్య విరహిణియా? విరహ మెఱుఁగనిదా? ఆమెను విరహిణి యనరు. ఎప్పుడును విరహములేనిదిగానే ఆమె వ్యవహరింపఁబడును. పంతులవారి యొక్తివలన ఇట్టిస్థితి యర్థమగును. భర్తృప్రవాసాదిహేతువుంచే అనేకదినవిరహముండదని ఎప్పుడుశబ్దమునకు అభిప్రాయము గాఁదగును. అరుంధతి పగలుగూడ అనుటచే పంతులవారు చెప్పినట్టివిరహము ఉండదు సరియేగదా పగలు కార్యాంతరవ్యాపృతుండై రాముఁడు సీతను విడిచి యుండుటయును సంభవింపదు, సీతతోనే యుండునని అధికఫలము నిచ్చుచున్నది. పగలు వియోగమున్నను పంతులవారి యొక్తి అబాధితమే, అబాధకమే. అరుంధతీకటాక్షమే శ్రేయముగానున్నది. ఆంధ్రకవనకౌశలము కొంచెము చూతెము. అది అరుంధతికి లేదు.

9. హరిణప్లుతంగనామణి—ఇందు ఈగంగజాతర యేల? హరిణప్లుతా—అన్నం జాలునే; పా. 10. ఉదంచితము—అందెలకు విశేషణము, నిష్ప్రయోజనము, యత్తికై వేసికొన్నది. పైకి లేచినదని దీనికర్థము. అందెల కన్వయించదు. గౌణార్థము కల్పించుకోవలయును. అందెల కేల? వానిప్రభావము ఉత్తరార్థములో కంఠోక్తమే. యతికే దీనిని విశేషణముచేసిన పరిగానుండును. 11. ఇవ్వియందియల్—ఈయందియ లనుటకు సుజరాతికేటితెనుఁగు. 12 మణిమండితంబులు—అరుంధతి మణినూపురములన్నది. వీరు మండితశబ్దస్వారస్యముచే మణినూపురములు కావని సాక్ష్యముచెప్పినారు. 13. వలత్—దివ్యమయిన యచిపూరణము. 14. ఉస్ఫురదురు—పరామర్శలో మడమల నీవర్ణన యేల? 15,16. వర స్ఫురత్తులు ప్రాసార్థముగా నివర్ణనార్థముగాదని పంతులవారి వాదము. అపక్షమున ఉరువిశేషణ మేల?—పెద్దలైన కాలినుండి జాఱిపోవా? కనుకనే రావణుఁడామెం గొనిపోవుచుండఁగా ఒక కాలిది జాఱిపోయిన దని పంతులవారివాదము. 17. ఆకాలు ఆమెకు జనకుఁడు యజ్ఞభూమి దున్నించినప్పుడే నాగలి తగిలి గాయమై అప్పటినుండి యెదుగనే లేదని నావాదము. 18. ప్రవరముల్—శబ్దములను. చింతకాయతొక్కుగా దంపవలయు. కవనమున్న నేమనుకొన్నారు. ఈతూలు న్యాయస్థానములందు పనికివచ్చునా? మహాకావ్యమందు దీనికి గణనగాని? 19. వీనిశక్తిచేతా అనిచెప్పనే చెప్పినారు గదా మఱివేఱే 'ఉస్ఫుర...చిన' అని యీమెట్టయేల? రెంట నొకటి మానవచ్చును. "ఇంతులు......వీనిశక్తిచేతా" అని నడుమబొట్టుపొడిపించి అచ్చువేయింతము. ఈతుంటును నల్లఁబూసలదండగా అరుంధతికినూపురములకు బదులు సత్కారముగా ఇచ్చి వేయుదము. ఆచారముగాదని ఆమెగొననిచో నష్టియే యుండదు.

సరయువు.—తద్వృత్తాంతమిప్పుడు నేల చెప్పఁబడుచున్నది?—

[4] హంస చెప్పినదానికి తర్వాతికథను గోదావరి సాగరునితోఁ జెప్పుచున్నది.
1578 గంగాయమునాసరయువులు ప్రవాహవేగమున సాగరుం దఱిసి అటను రామప్రవాస ప్రస్తావముగా నుంటకచ్చేరుపడిరి. అందు సరయువు పల్కినమాట యిది. 1. ఇప్పుడనగుటచే ఇంతకు పూర్వము ఇచట చెప్పఁబడుచున్నట్లు ఒకయసంగతార్థము దుర్నివారముగానున్నది. 2. ఈయిప్పుడు అమూలకము. 3. ఏల చెప్పఁబడుచున్నదని ప్రశ్నయేల? ఏల చెప్పఁబడఁగూడదు? 4. మూలమం దిది ప్రశ్నగాదు. ఇందు దానికుత్తరమును లేదు. మూ. కథమిహాపి తద్వృత్తాన్తశేషః స్తూయతే—ఏమి! ఇటను ఆవృత్తాంతశేషము చెప్పఁబడుచున్నది! అని యాశ్చర్యము మూలార్థము. ఇహాపి అనఁగా ఇచ్చోటను గాని ఇప్పుడును గాదు.

1579 మదోద్రేకాతిరేకమందునై—తలకెంపు రేకలు వేసికొన్న జాం. ఇది యుద్ధప్రవృత్తి యగుట యెట్లు? రావణునికి విశేషణ మగుటయెట్లు?

1580 మాతలమైతిమి—గంగ పక్తి; మాతల మని స్త్రీలింగముగా పలుకవల యును.

మూలవిరుద్ధము.

చ॥ దనుజుని కేలుదాఁకమికిఁ దాననసూయయొసంగినట్టిన
[9] ద్విసుతతరాంగరాగము నవెల్వడి వెల్గాకఁ జంటరాని వే
1589 ల్పనఁగ వెలుంగుచుం గవలయచ్ఛదశీతముగానయైతనం
తనె వెసనీతఁ గ్రమ్మెనుఘనమ్ము తటిత్తునఁ గన్నతటిక్ష.

మూ.—రజనిచరకరాగ్రస్పర్శసంపాతవిఘ్నం
రచయితు మనసూయాకల్పితాదంగరాగాత్
బహుళ మనలపుంజః పింజరజ్యోతి రుద్యన్
కువలయదళశీతం సంవృణోతి స్మ సీతామ్.

గోదావరి సాగరునితోఁ జెప్పుచున్నది. అనసూయ యిచ్చినమైపూఁతనుండి నిప్పుముత్తము పనిమివెలుఁగుగలది వెలువడినదై రావణునియొక్క చేతితాఁక సీతకు తగులకుండ విఘ్నముచేయుటకై దట్టముగా కలువరేకులవలె చల్లఁగా సీతను చుట్టుకొన్నది.—అని శ్లోకార్థము. వాస్తవముగా అగ్ని యంగరాగమునుండి వెలువడినట్లు మూలములో నుండఁగా, పంతులవారు 1. "అంటరానివేల్పనఁగ" అని అగ్ని వెలువడలేదని కేవలము మూలవిరుద్ధము వ్రాసినారు. ఎందఱో విద్యార్థులు బియేకు చదువుచుండిరే, ఒకరికడనేని వీరు ఆమూలాగ్ర మీగ్రంథమొకమాఱు చదువుకొనియుండరాదా? అన్నెల్ల తంటాలుపడి సాధించినదే యేమో యిది! ఆవెల్గు నిప్పుగానిచో తర్వాత రావణుఁడేల వరుణమంత్రముచే మబ్బుతునుకం దెప్పించి దానిని చేతికి చుట్టుకొని అట్టిచేతితో సీతను బట్టుకొన్నాఁడు. ఇట పంతులవారికి జయదేవుని మూల మర్థము గానియట్లే రావణునికి ఆవెలుఁగర్థము గాలేదా? 2. అనసూయ రావణహస్తము సీతకు తగులకుండుటకై యీయంగరాగ మామెకొసంగినది యని పద్యాన్వయము; అదిసరియైనయన్వయముగాదు. 3 మఱియిందు తుదిని ఘనమ్ము తటిత్తునఁ గని నని యొకయుత్ప్రేక్ష వాడబడినది. ఘనము నలుపుగదా; దానికిని వెల్గునకును ఏమి సాదృశ్యము? తటిత్తునుండియే ఘనము పుట్టునా? ఈవెలుఁగు సీతాంగరాగమునుండియే పుట్టి ఆమెచుట్టు వ్యాపించినది. ఇది కేవలము పనికిమాలిన సొంత యుత్ప్రేక్ష.

ప్రాసజెత్తు—దనుజ—అర్థాగతము. 4. సద్వినుతతర, 5. అనఘ, 6. తనం తనైనెస—పనికిమాలినమాటలు. 7. తాన్—యతిపూరణము. 8. ఘనమ్ము...జేన్—యు. 9. వెలుంగుమన్—ప్రా.

౬౯ - వ వృ.

జటాయువు రావణు నెదుర్కొనుట.

శా॥ ఓరీపాపుఁడనేఁగనుంగొనఁగరామోర్వీశరామన్ హరిం
[11] తేరాచౌర్యముచేశిరీశ్వరశిరఃస్థేందూల్లసద్రేఖనాన్
1600 ఘోరాస్మన్నఖరాళినీతలలునేఁగ్రోధోద్ధతిందన్నిని
న్నేరాచంపెదఁబత్సుపర్ణుఁడమృతాన్వీతోరగంబుంబలెన్.

మూ.—ఆః పాపిన్ పశ్యతో మే రఘుతిలకవధూం చోరవృత్త్యాపహర్తుం
సీతాం శీతాంశులేఖా మివ గిరిశశిరశ్శాయినీ ముద్యతోసి
ఏష చ్ఛిత్వా శిరాంసి ప్రఖరనఖముఖై ర్దీప్తచూడామణీని
త్వా మద్యాహం గరుత్మా నురగ మివ సుధాకాంక్షిణం సంహరామి.

ఓరి పాపీ; నేను చూచుచుండఁగానే [నాకనులయెదుటనే] న న్నలక్ష్యపెట్టి, శివశిరశ్శాయినిం జంద్రరేఖం బోలె రామభార్యను దొంగతనముగా నపహరింపఁ గడంగితివి. ఇదిగో వాడికొనగోళ్లతో చూడామణిదీపితములైనతలలను ద్రుంచి నిన్ను నేను, సుధాకాంక్షియైన యురగుని గరుత్మంతుఁడువోలె పరిమార్చుచున్నాను.—అని శ్లోకార్థము. కాంక్షిణమ్మనుటకు రక్షిణమ్మని పాఠాంతరము.

1. పాపుఁడనేన్—నేను పాపుఁడను అని యొకయర్థవిశేషము స్ఫురించుచున్నది. అస్మన్నఖరాళి—అస్మత్పదము బహ్వర్థకము; మాయొక్క యని యర్థము; నేను చంపెదన్ అనునేకవచనములనడుమ నీబహ్వర్థకము చక్కఁగా లేదు. 2. క్రోధోద్ధతిన్—ఈమాట చెప్ప నేం? మైత్ర్యతిశయముచేఁ జంపునా? అట్లు రావణుఁడు తలంచునా? 3. తన్ని—మూ. ద్రుంచి [ఛిత్వా]; చంపువిధ మిది, తలలు ద్రుంచుట; తలలను తన్ని మఱియొకవిధముగా చంపెదనని యభిప్రాయము గాదు. కాళ్లతో తన్ని యనుట సరిగాని, గోళ్లతో తన్ని యనుట తెలుఁగు గాదు. కావునను మూలానుగుణము కానందునను, తన్ని యనక ద్రుంచి యనవలయును. అమృతాన్వీతోరగంబుంబలెన్—4. ఉరగునింబోలె నని పుల్లింగంబు వేసిన సరిగా నుండును. ఇచట సీత కుపమానంబుగా సుధయు, రావణుని కుపమానంబుగా నురగుఁడును మూలమందు చెప్పఁబడినారు. అందులకై నపుంసకమయిన యమృతాది

శబ్దమును ప్రయోగింపక మూలకవి స్త్రీలింగమును గోరి సుధాశబ్దమును ప్రయోగించినాఁడు. 5. వీరు అమృతమని నపుంసకలింగముచేసి ఆయుధమును పెట్టినారు. 6. మఱియు మూలములో, చూడామణులతో వెలుఁగుచున్న, అని శిరములకు విశేషణమున్నది. 7. శిరములని యున్నదేగాని నీశిరములని లేదు. 8. అట్లే ఊరక గోళ్లతో అని యున్నదేగాని నాగోళ్లని లేదు. అందువలన గరుత్మంతుఁడు సుధాకాంక్షిని భుజగుని చూడామణిదీపితములయినఫణములను గోళ్లతో త్రుంచి చంపినట్లు, నిన్ను గోళ్లతో చూడామణిదీపితములైన శిరములను త్రుంచి నేఁజంపెదను, అని రావణభుజంగు లిరువురికి గోళ్లను వానితోఁ త్రుంచి సంహరించుటయు అన్వయించుచున్నవి. 9. పద్యములో నివి రావణునికిమాత్రమే అన్వయించుచున్నవిగాని ఉరగుని కన్వయింపలేదు. చూడామణులు లేనే లేవు. 10. అమృతాన్వితోరగం బనఁగా నేమి? అమృతము త్రాగినదని యర్థమా? అమృత మెచటనేని పుక్కిటనో మఱియెచటనో పెట్టుకొనియుండినదని యర్థమా? అమృతమును కోరిన, లేక అమృత [కలశ]మును రక్షించుచున్న అను మూలము బాగుగానున్నది. 11. ఉల్లసత్—శిరఃస్థుఁడు ఇందుఁడనియు, అతనిరేఖ యనియు అర్థమగుచున్నది. శిరస్థ్సము ఇందురేఖగా అన్వయము కావలయును.

గోదావరి.—అంతట...ఆకెది.

[5] తే॥ క్షణములేదుగదాజనకజదియందె
1605 క్రందనముసేయుచిలఁబడెఁగరుణముగను.

మూ.—తస్యాః క్వణ న్కిమపి నూపుర ఏక ఏవ
క్రన్ద న్నివాతికరుణం చరణా త్పృథివ్యామ్
ఆ స్తిష్ఠ తిష్ఠ నిహతోఽసి ఖలేతి జల్పన్
దూరాజ్జటాయురపి ఖడ్గహతః పపాత.

తెనుఁగుముద్రణము—తస్యాఃక్షణంనఖలు...క్రన్దన్నపాతకరుణం...

1. ఆమెయొక్క యందియలలో నొకటిమాత్రము అతిదీనముగా ఏమో యేడ్చునదియుంబోలె శబ్దించుచు పాదమునుండి నేలఁబడెను; తెలుఁగుపద్యము దాని మూలమును ఈ నాగరమూలమునకు దిగఁదుడుపుగానున్నవి. మఱి కవనకౌశలము:—2. ఆకెదియని ముందున్నదిగదా, మఱల జనకజది యననేల? 3. ఏక ఏవ ఒకటియే (యందె) యని చెప్పుటయేమి? ఏకవచనముచేతనే గతార్థమేని జయదేవుఁడు ఏకశబ్దమును పైగా ఏవకారమును ఇన్నిటిని చేర్పనేల? 4. అప్రసక్తముగా ఎన్ని యవధారణార్థకములు పాదపూరణార్థము వేసినారో! ఆవశ్యకమయినచోట

ఒకటివేయఁ బుద్ధి పుట్టకపోయెనుగదా? 5. ఒకయంచె కాల మిగిలినందువలనఁ గదా మఱల ఆమెకు రామసంయోగము కలిగినది.

౭౦ - వ పుట.

[7] తే॥ సంపదలునుదురాత్ములకింపునిడవు । తుదకునాపదలనెయిడితొలఁగుఁగాన
1612 ఆపదలునుమహాత్ములకడలునిడవు । తుదకుసంపదలిడుటచేనిదితగుఁగద.

మూ. ప్రాయో దురన్తపర్యన్తా స్సంపదోపి దురాత్మనామ్
భవన్తి చ సుఖోదర్కా విపదోపి మహాత్మనామ్.

1. ఇంపునిడవు—ఇడ కేమి? ఇడును. తుదకుఁగదా ఆపద? అంతవఱకు ఇంపే. **2.** అడలునిడవఁట!—ఇడవా? శ్రీరాములవారు సీతావియోగముచే నెంత దుఃఖించిరో రామాయణములోఁ జదువలేదా? అది గహనమేని ఈపుటకు మూఁడవ పుటమొదలు అనఁగా ౭౩ - వ పుట మొదలు ఈయాంధ్రీకరణమే కనుఁడు. తప్పకుండ, అడలు నిడును. పైగా ఈ తర్కము వింతగానున్నది. తుదకు ఆపద యిడునుగాన ఇంపు నిడవఁట! ఎక్కడికార్యకారణభావ మిది! ఇంపునిడనివి యుండి యేమి లేకేమి? అట్టివి తొలఁగు నని వెలపింపనేల? ఇంపులేకపోయిన ముంపా, అను భయావస్థయా? అనుభయము సంసారు లెఱుంగుదురా? కనుక ముంపే, అనఁగా ఆపదయే, సంపన్నులగు దురాత్ములకు సతతము నాపదయే, తుదకాపద యన్నవిశేషమేమి? ఆపూర్వావస్థ ఆపదగాదు దుఃఖమాత్ర మందురేని, ఆపత్ఫల మదియే గదా. అదియే ఉండగా నిఁక ఆపదను వేఱ చెప్పనేల? మఱి నిజకారణమైనయాపద లేక ఆదుఃఖముమాత్రము ఎట్లుండును? **3.** అట్లే తుదకు సంపద వచ్చువఱకు అడలా, సంతుష్టియా, అను భయావస్థయా. క్షేమము ఆపదలవలన సంసారులకు లేదుగదా, కాన సంతోషమే, అనఁగా సంపదయే. కాన తుదిని సంపదయన నేల, సతతము సంపదయే. అదిలేక సంతుష్టియెక్కడిది? **4.** ఇది తగుఁగద—ఇది తగనే తగదుగదా? ఇంపు నిడమి, అడలు నిడమి మిథ్యగదా, మఱి మిథ్య తగు టెట్లు? సంపదలు దురాత్ములకు దౌరాత్మ్యమును పోఁగొట్టిన నదితగును. ఆపదలు మహాత్ములకు రాకున్న నది తగును. ఇదియన్ననో తగనే తగదు. **5.** ఈముక్క లేకున్నను పద్యము తగదుగద? ఇట్లు ఈపద్యమును పంతులవారు జయదేవకవికవనములో సొంతము చేర్పఁబోయి అపవిత్రముచేసి సాధించినారు. **6.** జయదేవుఁ డనునదే మనఁగా—ప్రాయికముగా సంపదలుకూడ దురాత్ములకు తుదకు విపత్తునే కలిగించును, అట్లే ఆపదలుకూడ మహాత్ములకు తుదకు సుఖమే యిడును.—పెంపఁబోఁగా వెంటయైనది. **7.** "తుదకు సంపదలనెయిడి తొలఁగుఁగాన" అని ముగించిన అవ్వామూలుగయినను అమరిక యనిపించుకొనును.

[నేపథ్యమందు] సఖి కాళింది వర్థిల్లుచున్నావు.

[6] యమున.— మఱియట్లు సూచీకలాకాశల్యక్షతమునైన నాకోర్కెను
1618 లఘుకరసముచేఁ బడుచున్నది.—

ఈ యమునావాక్యము అసంబద్ధముగా నున్నది. సూచీ...చున్నది— ఈ భాగమునకు అర్థము,— దుఃఖితురాలైన నాకు సంతోష మొసంగుచున్నది, అని. దుఃఖకారణము నిజకుటుంబకమయిన రామాదులకుం గలిగినవిపత్తు. యమున ఈ 'మఱియట్లు' లోనగు వాక్యమును 'వర్థిల్లుచున్నావ' ను నేపథ్యోక్తిని గుఱించి పలికినది. నేపథ్యమందు ఆమాట పలికినవా రెవరో యమున కింకఁదెలియలేదు. ఇట్లుండఁగా సద్యశ్శ్రుతమైన వర్ధనవచనమునుగుఱించి ఎప్పుడో విన్నవానిం గుఱించి పోలె 1. 'అట్లు' అనుట సరిగాదు, ఇట్లు అన్నను మేలు. 2. అకర్తృక వాక్యము. పంతులవారు ఈ వాక్యమును ఇట్లు పాడుచేసిన విధములో వినోదముకలదు. 3. వీరు ఛాయం దెనిఁగించినారు. ఛాయ.— 4. తథా పునః సూచీకలాకా ఇత్యాది. ఇది యమునాప్రాకృత వాక్యమునకుం దప్పుఛాయ.— ప్రాకృతవాక్యము. 5. కా ఉణ సూఈ సలా ఆ ఇత్యాది. సరియైన ఛాయ— కా పున స్సూచీకలాకా ఇత్యాది. దానికి తెనుఁగు— 6. మఱి యీమె ఎవరు సూచీకలాకా ఇత్యాది. వాక్య మసంగతమని తెలిసినచో సంగతిక్రై యరయిక గలుగును. అసంగతమనియే తెలియదే, ఇదేమి ప్రతిభావిశేషమో! అసంగతమని తెలిసికొన్నమాత్రాన నేమి ప్రయోజనము? ఛాయాదోషము తెల్పువాని నెక్కడ తెత్తము?

తుంగభద్ర.—...(రామునికి) తన్నును సుగ్రీవునిని సమర్పించిన హనుమంతుం డప్పగిదినేమో చెప్పుచుండెను. ఎట్లనఁగా?

శా॥ లీలామాత్రముచేవధించిమునువాలిన్ బైఁడిలేడింబలెన్
[18] శ్రీరాముండువలీముఖేశపదవిం జెందించిసుగ్రీవునిన్
1636 శూరత్వంబునమిత్రశత్రునతిమానున్నాకమొదించెన
ధ్ధీరత్వంబు ననాత్మగోత్రపతినందించెన్ హరిన్స్వామునున్.

మూ.—...రామభద్రే...ఆత్మానం సుగ్రీవంచ సమర్పయతా తథా కిమపి వ్యవసితం హనూమతాయథా.

స హేలం హత్వైనం హరిణమివ హైమం రఘుపతిః
కపీనాం సామ్రాజ్యే ప్రణత మభిషిఞ్చన్ రవిసుతమ్
అపి ధ్వంసాత్సఖ్యు ర్నృపతి మపచక్రే పలభుజా
మపి క్రీతం చక్రే నిజకులగరిష్ఠం దినకరమ్.

1. హనుమంతుం డప్పుడిదేనేమో చెప్పుచుండెను; 2. ఎట్లనఁగా,—ఈ చెప్పుచుండెనుయొక్క స్వారస్యముచేత దాని తర్వాతిపద్యము హనుమద్వాక్యముగా తోఁచును. అది తుంగభద్రావాక్యమేగాని హనుమద్వాక్యముగాదు. 3. వ్యవసితమనఁగా చెప్పుచుండెనని యర్థము గాదు. [వ్యవసాయము=యత్నము] అట్లు యత్నించెను, ఎట్లన, ఆయత్నము వలన—అని తెనిఁగించి యుండవలసినది.

శ్లోకతృతీయపాద మర్థముగాక పంతులవారు పంచపాండవులలెక్క చేసినారు. శ్లోకార్థము:—రఘురాముఁడు బంగారులేడినిం బోలె లీలామాత్రమున వాలిని గూల్చి సూర్యపుత్రునికి సుగ్రీవునికి కపిరాజ్య మిచ్చుటచే, రావణునికిం గూడమిత్ర ధ్వంసరూపమైన యపకార మొనర్చెను, తనవంశమునకు మూలపురుషుఁ డయిన దినకరునికింగూడ ప్రీతిగావించెను.—4 పలభుజాం=మాంసభోజనులయొక్క, నృపతిం = ప్రభువును [రావణుని], 5. సఖ్యుః=తన్మిత్రుఁడైన వాలియొక్క, ధ్వంసాత్= నాశముచేత, అపచక్రే=అపకరించెను. 6. రావణునికి మిత్రుఁడు వాలి, రాముఁడు వాలిని చంపుటచేత మిత్రమారణ రూపమయిన యపకారము రావణునికి చేసెను. వాలి రావణునికి మిత్రమని యిట జయదేవుఁడు కంఠోక్తముగానే చెప్పినాఁడుగదా. 7. ఈ విషయమును దీయన మురారి భవభూతులమార్గమును త్రొక్కినాఁడు, వారు అనర్ఘరాఘవ మహావీర చరిత్రములలో ఆయిరువురికిని మైత్రిచెప్పినారు.

శునశ్శేఫః—అస్తి కిష్కిన్ధాయాం పురన్దరస్య నన్దనో వాలీ నామ ప్లవఙ్గరాజః। తం చ రజనీచరచక్రవర్తినా దశకన్ధరేణ సహ ప్రవృత్తమైత్రీక మవలోక్య వానరాచ్ఛభల్లగోలాఙ్గూలప్రభృతీనా మాచార్య స్సర్వామాత్యానుమతో జాంబవా నవాదీత్॥—మురా. ౨. అం.

(దను:)—ప్రార్థ్య మాల్యవతా వాలీ యుష్మ ద్ఘాతే నియుజ్యతే
తేనాపి రావణే మైత్రీ మనురుధ్యాభ్యుపేయతే.

రామః—ఏష ఏవ పన్థా శ్చారిత్రస్య
నతాదృశః సుహృత్కార్యే మాధ్యస్థ్య మవలమ్బతే...

లక్ష్మణః—ఆర్యే వాలిరావణయోః కిన్నిబన్ధనా మైత్రీ?

శ్రమణా—కైలాసే తులితే, జితే త్రిభువనే, దృప్యన్తమభ్యాగతం
దోర్యుద్ధాయ దశాస్య మిన్ద్రతనయః ప్రక్షిప్య కక్షాన్తరే
సాంధ్యం కర్మ సమాప్య సప్తసు నదీనాథే ష్వథో ముక్తవా
నస్మత్తాయ సరాయ నాకితపతే సఖ్యం చ తస్మై దదౌ.

రామునిమీఁదికి మాల్యవంతుఁడు వాలిని ప్రయోగింపఁగా వాలి [నేపథ్యభాషితమున] మాల్యవంతునిఁగూర్చి యీయుత్తరము పలికినాఁడు—.

త్వన్నియోగా త్ప్రయుక్తోపి వధః సాధోః కరిష్యతే
స్వామ్యేని నను మిత్రస్య యో గురు ర్గురు రేవ సః.

[సాధోః=రామస్య, మిత్రస్య=రావణస్య]

వాలి.—...యదనేన మాల్యవతా వాలిస్సమైత్రీపవిత్రేవ మనుస్మార్య తత్ర భవతో రఘూద్వహస్య నిధనే నియుక్తోస్మి।...అనతిక్రమణీయం చ సుహృద్వాక్యమ్। ధిక్ త్వం నిపాతహేతుభూతం సుహృత్త్వాత్ప్రార్థిని వేశమాపరిత్యజ్యతా మిదం సౌహార్దమ్.

ఏవమాదికము పిరవదినిపంచమాంకమున వాలిరావణమైత్రికి బహుళప్రమాణము కలదు. ప్రపంచ మిట్లుండఁగా ఈమైత్రిం బడయనేరక పంతులవారు పాపమును పాడు చేసినవిధము చమత్కారముగానే యున్నది. ఈమైత్రిని పంచపాండవసంఖ్యానరీతిం బొరయించినారుగదా. పాదాన్వయము చేసినరీతిం గనుఁడు: మిత్రశత్రుర్నాకమొందించెన్—అనుటకుం దెలివిడి:—సఖ్యుః = [మిత్రుఁడైన సుగ్రీవునియొక్క] మిత్ర, 8. ఫలభుజాం నృపతిం [=పంతులవారు ఫలను పల అన్నుపొరఁబాటని తలంచినారు. కాన, ఫలభుజాం=క్రోఁతులయొక్క; నృపతిమ్=ప్రభువైనవాలిని అనఁగా సుగ్రీవుని యొక్క—] శత్రుర్, ధ్వంసాత్ =[చంపుటచేత] నాక మొందించెను. మొత్తమునకు, మిత్ర శత్రున్నాక మొందించెనని యర్థము వచ్చినదో లేదో చూచుకొండి.

ఇఁక కవనసౌభాగ్యము.— పాదపూరణా రణ్యము:—మును, 9. శూరత్వం బున, 10. అతిమానుష్, సద్ధీరత్వంబున.

11. మును—ముందు వాలిని చంపి తర్వాత సుగ్రీవునికి కపిరాజ్య మిచ్చెనని యీవాక్యార్థక్రమముచేతనే తెలియుచుండఁగా, మును అని ప్రయత్నపూర్వకముగా నిటుం జెప్పనేల? దీనిస్వారస్యము:—12. ఈమునుపదము ఎంతవఱకు కన్వయించును? చెందించుటకు గూడనిది విశేషణమా? 13. పొందించుటకుం గూడనా? 14. అందించుటకుం గూడనా? 15. ఇంతవఱకే అని తెలియుటకు నేతన్నివారకము తర్వాతశబ్దము రాలేదు గదా. 16. మఱి వధించుటకుమాత్రమే అయినయెడల, చెందించుటకు 'తర్వాత' అను విశేషణ మక్కఱలేదా? ఈ మునుశబ్దము కుదురనికవనమని చక్కఁగా తెల్పుచున్నది. 17. ఈసౌభాగ్యములో రలప్రాస భాగ్యముగూడ; అది 18. 'సద్ధీరత్వము'.

౭౧-వ పుట.

సాగరుఁడు.—ఇది యిశ్లేష. సకలజనకుముదానందకరుఁడుగదా. రామచంద్రుఁడు. ఇందే యంతయుం దిలకింపుము.

[ఏతత్పద్యశ్లోకము పంతులవారికి నూఁదిబెజ్జమంతయేనియుఁ దెలియలేదు.]

ఉ॥ ఉండెదు నీభగీరథజయుక్ రవిజాసరయూసరిద్వరల్
[14] మెండగుకూర్మిఁ గూడుకొని మిక్కిలినన్నలరించువారు వీ
1650 రొండన నేనుసాగరుఁడ యుక్తముగా రఘువంశపక్షమే
యుండిన మాకు రాముని శుభోదయభావమె సంగుడుంబ్రమే.

ఇటం బ్రకరణము—గంగా యమునా సరయూ గోదావరీ సమేతునితో సాగరునితో తుంగభద్ర చెప్పినది:—సీతాన్వేషణార్థము సుగ్రీవుఁడు హనుమదాదులం బంపెనని. అందుకు సాగరుఁడు బ్రతికితినని సంతసించెను. గోదావరి 'నీ వొక్కఁడవె గావు, ఈసకలలోకమును బ్రదికినది' అని నిజాహ్లాదమును దెలిపెను. అంత సాగరుఁడే సకలలోకాహ్లాదము ననువదించి సమర్థించుచున్నాఁడు. ఆసమర్థనమే యిది. మూ.

సాగరః—...ఇహైవ తావ త్పశ్య.

నేదీయసీ హి సరయూ స్తపనాత్మజా వా
భాగీరథీయ ముదయ స్సగరా న్మమాపి
ఇత్యన్వయా ద్రఘుకులే యది పక్షపాతః
తద్వత్సలా కిమితి వామపి చిత్తవృత్తిః.

ఎట్లనఁగా:—ఈసరయువు రఘుకులరాజులకుఁ గడు సమీపముననుండునది, ఈమె [యమున] సూర్యునివలనం బుట్టినది, ఈమె [గంగ] భగీరథునివలనం బుట్టినది; నేనును సగరునివలన నుదయించితిని. ఈ సంబంధముచేత మాకు రఘుకులముమీఁద పక్షపాతమేని, మీయిరువురిచిత్తవృత్తియు ఈరఘురామునియందు వాత్సల్యము పూనియున్నదే అందుల కేమి హేతువు? [రామచంద్రమాధురియే హేతువు. అది సకలలోకసంవననమనుట సిద్ధాంతము; అని, శ్లోకావతారికలో "సకలజనకుముదానందకరుఁడు రాముఁడు" అని చెప్పినయర్థమును సమర్థించుట.]

1. పంతులవారు ఈమూఁడునదులకును రఘుకులజులకును సంబంధమును మూలకారుఁడు చూపినాఁడని యెఱింగిన ట్లగపడదు. 2. ఎఱింగియుండిన సరయువునకును రఘుకులజులకును సంబంధమును వీ రేల తెల్పరైరి? కడమ రెంటను అప్రయత్నముగా కాకతాళీయముగా తన్నామములయందే ఆ సంబంధము శబ్దవ్యుత్పత్తిమహిమచే నగపడుచున్నది. వీరు ఆసంబంధమిట్టు తత్పక్షపాతమునకు కారణముగా నుపన్యస్తమని యెఱింగిన, మూలకారుఁడు వాక్యత్రయముచేత విధేయముగా ఆ సంబంధము నుపన్యసించియుండ వీ రేల, 3. అవిధేయతను పొనరిచి ఏకవాక్యముచేసి విధేయములనెల్ల

నుద్దేశ్యభంగిం బొందించినారు. ఆకాక్ష్యాకారః సంబంధము నెప్పుడు వీరు కూర్చినారో అప్పుడే వీరు పద్యముం జెఱచినారు. మఱి వీరుచేసిన శ్లోకాక్షరాన్వయము: 4. వీరు నేదీయసీ యనునది ఒక్కొక్కనదికి [మూఁటికి] విధేయమని తలంచినారు. తపనో ద్భవా భాగీరథీ పదములు ఉద్దేశ్యమాత్రములనియు, యమునా గంగా పదపర్యాయ మాత్రములనియు నిరర్థకప్రాయములనియు తలంచినారు. అందువలన ఉభగీరథజ యుక్తా రవిజానదయా సరిద్వరల్—అని మూలమందలి యుద్దేశ్యవిధేయము లన్ని టిని ఏకరాశిగా ఉద్దేశ్యములనుగా తెనిఁగించినారు. నేదీయసీపదమును రబ్బరుతో తె లాగి ద్వితీయపాదముగాఁజేసి, ఆమూఁటికిని కొట్టినారు. [5. నేదీయసీ = మొండగు -కూర్చుఁగూడుకొని మిక్కిలి సన్నిల రించువారు.] 6. నేదీయసీ యనఁగా, సాగరుని సరస నున్నదని యర్థముగాదనియు, రఘుకులరాజధానియగు నయోధ్యచెంత ప్రవ హించుటచే రఘుకులజులకు సరసనుండునదని యర్థమనియు ఇక్కడే తెలిపియున్నాఁ డనుగదా. తనకు సరసనున్నది,ఉన్నారు, అని వీరు దానిం బాడుచేసినారు. 7. అన్వ యాత్—దీనికి యుక్తముగా అని వీరితెలుఁగు. యుక్తముగదా అనియే యర్థమో? యుక్తమగురీతిని అని యిది క్రియావిశేషణమో? ఎటయినను తప్పేగదా? 8. ఉండిన —ఇది, భూతార్థకవిశేషణమా వేదాన్వర్థకమా? యుక్తముగా అనునది ఉండినకు క్రియావిశేషణమనియు ఉండినపదము భూతార్థకవిశేషణమనియుఁ దలంపవచ్చును. అట్టిమాకు అని చతుర్థపాదముతో నన్వయము. 9. రఘువంశపక్షపాతముచే రామ పక్షపాతమును సాధించుచున్నాఁడు. మూలము వేదాంతియో దీని దేహాంతియో? 10. రఘువంశపక్షమే—పక్షపాతమునకు పక్షమనుట అజవములో వాడుక. చెన్న పురి యజవ తెనుగులోఁగూడ నీవాడుకగలదు. అఘల మిటు నీరాఘవములో ప్రసన్న మైనది. కవితాతత్త్వములో నిట్లశిష్టవ్యవహారానుగుణముగా ప్రయోగములు చేయ వలసినదని యున్నది. కావున నాత్తరాములారా ఆక్షేపింపకుఁడు. తుదిపాదమున నున్న పెద్దచమత్కారము—తద్వత్సలా కిమితి వా మవిచిత్రవృత్తిః—పంతులవారు, 11. వామపి = మీయిరువురికిం గూడ, అనఁగా గోదావరీ తుంగభద్రలకుం గూడనని గ్రహింపలేక వామవి యనియు, కడకు యన్వయముగాక, 12. చిత్త అనుశబ్దమును చిత్ర అనియు, మార్చుకొన్నారు. తద్వత్సలా కిమితి వామవిచిత్రవృత్తిః అని మార్చు కొన్నారు. శాంతాకారపురాణమే. తద్వత్సలా వామవిచిత్రవృత్తిః కిమితి, అని య న్వయమఁట!.అనఁగా తద్వత్సలా వృత్తిః వామవిచిత్రా కి మితి, అనఁగా తద్వత్సలా వృత్తిః వామా విచిత్రా కిమితి. అనఁగా, తద్వత్సలావృత్తిః వామేతి విచిత్రా కిమ్.— తద్వత్సలా వృత్తిః=రాముని శుభోదయభావము, వామేతి=ఎసంగుట, విచిత్రాకిమ్ =అబ్రమే? ఈపాండిత్య మబ్రమేగదా.—13. జయదేవకవి ప్రమాణశాస్త్రి పారా

వారపారీణుఁడు తన్మర్యాదను ఇట్టి కార్యకారణభావావధారణప్రస్తావమున అన్వయ పక్ష శబ్దములచే స్మరణకుం దెచ్చినాఁడు. 14. అవతారికలోని తావచ్ఛబ్దము పంతులవారు ‘ అంతయు ’ నని తెనిఁగించినరీతిని సాకల్యార్థముగాదనియు, పరిచ్ఛేదార్థమనియు విశదమగును.

షష్ఠాంకము.

౭౨ - వ శ్లో.

రాముఁడు.—శా॥ సౌమిత్రీ ప్రతలంబు నేరవలయుం జంపాంశుఁ డేచుంగడున్

లక్ష్మణుఁడు.— రామా రాత్రి ప్రొద్దునుద్దియెది రేరాజేతఁ డేరాజిలున్

[11] రా.— సోముండేతఁడటంచు నెట్లెఱిఁగితో [ల.] నూపట్టుం జింకయిందు

1661 రా.— ఓమ ప్రేయసి ! హా మృగాక్షి ! యెటనుండో గ్లాముఖీ ! జానకీ.

1. అన్నను రామా యని నామగ్రహణముచే సంబోధించుట అనుచితము.

> ఆత్మనామగురోర్నామ నామాతికృపణస్యచ
> శ్రేయఃకామో న గృహ్ణీయా జ్జ్యేష్ఠాపత్యకళత్రయోః.

2. కావుననే మూలములో రఘుపతే అనియున్నది. 3. ఈపదముచేత లక్ష్మణుని యొక్క వినయాతిరేకంబును 4. రామునికి తాను భృత్యుఁడను భావ...ను. 5. రఘువంశమునకెల్ల ప్రభువైనయట్టి మహాసత్త్వునికి ఇంత విహ్వలత్వము ... డని బోధనయు, ఇన్ని ధ్వనించుచున్నవి. రామా అనుటచే నన్నియు ... పోయినవి.— 6. ఇందు—చంద్రుఁడని పల్కుచునే ఇందున్ అని అనుమాత్తుగా వ్యవహరించుట సరిగాదు. మూ. ధత్తే కురఙ్గం యతః = జింకనుదాల్చి యున్నాఁడు గావున. 7. సోముండీతఁడటంచున్ =ఇది; [ప్రా.]. మూలమెంతమనోహరమో !

> సౌమిత్రేనను సేవ్యతాం తరుతలం చణ్డాంశు రుజ్జృమ్భతే
> చణ్డాంశోర్నిశి కా కథా రఘుపతే చన్ద్రోఽయ మున్మీలతి
> వత్సైతత్ద్విదితం కథన్ను భవతా ధత్తే కురఙ్గం యతః
> క్వాసి ప్రేయసి హా కురఙ్గనయనే చన్ద్రాననే జానకి!

8. ప్రొద్దు 9. సోముఁడు అని నవీకరించుట యందముగాదు. అశ్లే, 10. కురంగ, 11. చంద్రశబ్దములే-జింక, రేరాజు అనువానికి ప్రయోగించి యుండవలయును. ఆస్వారస్యము మూలమునం గనుఁడు. ఉపపత్తివిస్తర మూహించుకొనుఁడు.

[18]
1679

చ॥ అమృతకరుండనీకరములారయఁగైరవబాంధవంబులౌ
నమరెడుజాగరూకములెయ్యెభువనాళివిచేష్టచేష్టలన్
సమమతిఁజెప్ప వేలయదిశ్యామమదీయవసించునెక్కడన్
సమృగుఁడవామపీడఁకనిశాచరుఁడాదువుచింపమామవే.

మూ.— అమృతకర కరా స్తే బాన్ధవాః కైరవాణాం
సకలభువనచేష్టా జాగరూకా జయన్తి
న కథయసి కథం త త్కుత్ర సా ప్రేయసీ మే
శ్యామసి మృగనయనా యా కిం న వక్తాస్యుదాసీ.

1. జయదేవునికి "అరయఁ" కుంజనే కైరవబాంధవములని తెలిసినది. 2. ఔ —శోభనములంచఁగాహము. ఇదియు అరయుటయుం జేసి పాదమును పూరించినవి. సకలభువనచేష్టాజాగరూకతకు కారణము 3. కైరవబాంధవత్వము. బంధువులయినకైరవములకై తిరుగునప్పుడు సకలభువనముయొక్కయు చేష్టలం గనును అని తాత్పర్యము. కావున చేష్టాజాగరూకతను స్థాపించుటకై యుపన్యస్తమైన కైరవబాంధవత్వమందు, అరయన్ ఔ అని అప్రసక్తపదములు ప్రయోగించి 4. సందేహమును అప్రసిద్ధతను తోఁపించుట సరిగాదు. సకలభువనచేష్టా అనుచో భువనశబ్దము బహువచనమున సమసించినదిగాదు. పాతాళమందు చంద్రుఁడేఁడి? "నాగీచేన్న రసాతలం శశభృతాశూన్యం ముఖేస్యాఃస్థితే," కావున 5. భువనాళి యనుట సరిగాదు, పైగా రాముఁడు తనభార్య స్వర్గపాతాళములకుం బోయియుండు నని కూడ తలంచునా? కాన ఆళియనుట అప్రసక్తము వ్రాయుటగా నున్నది. జాగరూకములెయ్యె— 6. ఎ—ఏయవధారణము లేకయే జయదేవునికి వివక్షితార్థనిర్వాహ మైనది. ఏయనకుఁగాకపోయినదా? యతికొఱకు ఐకారమునకు వ్యవధానమునేయుటకై యీయన కిది కావలసివచ్చినది. 7. సమమతి— మంచిప్రాసమతి. 8. అది శ్యామ—అసహ్యముగానున్నది. 9. మదీయ—తా నుంచుకొన్న దేమో యనుసందేహము పుట్టించుచున్నది. 10. కుత్రసా ప్రేయసీ మే అనువేఁడుకో లెక్కడ? అదిశ్యామమదీయ వసించునెక్కడన్ — అనునసేడమూకభాషిత మెక్కడ? 11. వసించు — ఈఘట్టములో నింతకన్న పనికిమాలినపద ముండునా? 12. ఎక్కడ నున్నది అని యడుగవలయునేగాని, నన్ను వదలి లేచిపోయి యెక్కడ గుడిసె వేసికొని యున్నదని గదా యర్థమగుచున్నది? శ్యామ యనఁగా యౌవనమధ్యస్థ యేని,

శీతకాలే సుఖోష్ణా యా గ్రీష్మే తు సుఖశీతలా
తప్తకాఞ్చనసంకాశా సా స్త్రీ శ్యామేతి కథ్యతే.

అని నిర్వహించఁబడినదేనియు, ప్రేయసి యనుటతో సాటియా? ప్రేయసీ అననందువలన ఆపదముచేఁ బేర్కొనఁబడిన సర్వనామాలు కాదనియు ఆసంబంధము స్పష్టముగాఁ జెప్పఁబడినది కాదనియు ద్యోతితమగుచున్నది. తృతీయపాద మిట్లు పాడయినది. చతుర్థము.— 13. పోదువు. 14. పోదువు, ఈపదము లిందు పనికిరావు. ఇటనివి లేకున్న కవనమునకు మెఱుఁగు. 15. ఈపాదమునకు మూలములో రావణుని వంటివాఁడవని భావముగాని చందమామవు గావని భావముగాదు. సమృగత్వ నిశాచరత్వములు చంద్రునియందునుం గలధర్మములే. 16. మృగసహాయః అనుపదమును సమృగుఁడ వనుట పిష్టీకరించుటయే. రావణునికి మారీచుఁడు సహాయుఁడు, రాము నెలయించుకొని పోవుటచే రావణునికి సీతను దొరకించినాఁడు. సమృగ అన్నమాత్రాన అట్టిసాహాయ్యకరణము స్ఫురించునా? 17. త్వమపి = నీవును [రావణుని వలెనే అనిభావము], అట్టియపిశబ్దార్థముం దెనుంగునం దృజించుట పిష్టీకరించుటయే. 18. చందమామవే అనుట మూలవిరుద్ధ మని తెల్పితిని గదా.

లక్ష్మణుఁడు.—[తనలో] కష్టా! తెట్లయల యెట్లీమానసీయుని మానసముం
[2] బొరలించుచున్నది? అటులవుటవలన వేఱుగ నరుగఁజేయుదును.

1681 లక్ష్మణః— [స్వగతమ్] అయే కథ మభిషఙ్గతరఙ్గైః తరళయ త్యార్యమానసమ్। త దన్యతో నయామి.

1. పంతులవారు అభిషంగతరంగ మనఁగా తెట్లయల యని వ్రాసినారు. తరంగ మనఁగా అలకదా, పోఁగా శేషము అభిషంగమనఁగా తెట్లు గావలయును. తిట్లేలని? ఎవరుతిట్టిరి, ఎవరిని? అగమ్యగోచరముగా నున్నది. మృగసహాయుఁడవు నక్తంచరుఁడవు అని చంద్రు ననుట లక్ష్మణులవారికి గొప్పతిట్టుగాను కూడనిమాటగానుం దోఁచినదాయేమి? “ఇంతింత గావయా విశ్వ.” అభిషంగశబ్దార్థము నెఱుంగక యీతిట్లు. తెనుఁగునిఘంటువు చూచుకోఁగా పంతులవారి కీయర్థము దొరకినది, ప్రయోగించుకొన్నారు; అప్రసక్తార్థ మని యూహించుకో లేదా? గత్యంతరము గానక వారిమిత్రులు “భుజగోహారియే సత్వతమంబ” న్నట్లు ప్రయోగించుకొన్నారు. అభిషంగ మనఁగా గొప్పదుఃఖము.—రఘువంశమందలి యీక్రిందిప్రయోగములం గనుఁడు.

అథ తం సవనాయ దీక్షితః ప్రణిధానా ద్గురు రాశ్రమస్థితః
అభిషఙ్గజడం విజజ్ఞివా నితి శిష్యేణ తదాన్వబోధయత్.

అభిషఙ్గజడమ్ = దుఃఖమోహితమ్. మల్లి. ఇట అజుని భార్య యిందుమతీ మృతి నొందినదుఃఖము; రామునికి సీతాపహారదుఃఖంబును అట్టిదే, అదే శబ్దము.

అథ వ్యవస్థాపితవాక్కథంచిత్ సౌమిత్రి రన్తర్గతబాష్పకణ్ఠః
ఔత్పాతికో మేఘ ఇవాశ్మవర్షం మహీపతే శ్శాసన ముజ్జగార.
తతోఽభిషఙ్గానిలవిప్రవిద్ధా ప్రభ్రశ్యమానాభరణప్రసూనా
స్వమూర్తిలాభప్రకృతిం ధరిత్రీం లతేవ సీతా సహసా జగామ.

ఇట సీతకు శ్రీరాములు తన్ను అరణ్యమందు విసర్జింపించిన దుఃఖము.

పుష్పంఫలంచార్తవమాహరన్త్యో బీజంచ బాలేయ మకృష్టరోహి
వినోదయిష్యన్తి నవాభిషఙ్గా ముదారవాచో మునికన్యకాస్త్వామ్.

నవాభిషఙ్గామ్ = నూతనదుఃఖామ్. మల్లి.

వెలుపలిప్రపంచ మితరు నన్నది. కాన, కూపములోని యట్లని తెనిఁగించుకొన్నం జెల్లదు. వనటయల యనిమార్చుకొనునది.— 2. వేఱుగ అనఁగా ఇతరులతోఁ జేరక యని యర్థమగును, ఒంటరిగా ఈయనను పొమ్మనెడను అని వాక్యార్థమగును. ఈయన మనస్సును వేఱువిషయముమీఁదికి మఱలించెద ననికర్తవ్యము. సీతాపహరణదుఃఖమును మఱపించుటకై యట్లు చేయుట.

మ॥ మునునీచేడియతోడఁగూడుకొనినోమున్నానియేదానిచ
[10] క్కనిచెక్కిళ్లదిడాలుఁగ్రోలితివివేడ్కన్ జూడ్కికింబండువై
1691 తనరంగానలసీతనెమ్మొగముఁజెంతన్నాకుఁగాన్పించిధ
న్యునిఁజేయంగదెనన్ను నన్నద్విజమాజ్యోత్స్నాప్రియోత్తంసమా.

మూ.— తస్మై విదేహతనయావదనం నివేద్య
భ్రాత శ్చకోర కురు మాం చరితార్థవృత్తిమ్
పీతా యదీయకమనీయకపోలకాన్తిః
కాన్తాసఖేన భవతా శశినం విహాయ.

1. మును—ప్రా. 2. చక్కనిచెక్కిళ్లదిడాలు—ఇట చక్కనియనునది చెక్కిళ్లకువిశేషణముగానున్నది; డాలునకువిశేషణముగానుండవలసినది. 3. దివర్ణస్వారస్యము తెలిసీయేయున్నదిగదా. 4. వేడ్కన్—య. ఏడ్చుచుఁగ్రోలునా? 5 చూడ్కికింబండువై తనరంగాన్—చకోరము తనరసనకుంబండువైనం ద్రాగునుగాని నేత్రమునకుమాత్రమైనం ద్రాగదు, శాల్యోదనము మాని మల్లెపువ్వులరాశిని భుజించునా? అసంగతముగాన నీముక్కసొంతకవనమే, ప్రా. 6. అల—సీతకు విశేషణమా నెమ్మొగమునకా? 7. చెంతన్నాకుఁగాన్పించి—ఉన్నయెడలం జూపునా, లేనియెడల సృజించునా? 8. ఇది సొంతమే, య. 9. మూలములో నివేదించి యని యున్నది, అట్లనఁగా, ఎచటనున్నదో తెలిపి అనియర్థము. 10. ద్విజమా—ఈమాట యేల? పా.

౭౩ - వ పుట.

ప్లెష్టిపిపత.

[6] కల్లోలినినీవలెనె । యల్లలనకురంగనయనయనుం గ్రృశతన్
1697 సల్లలితవుసహజగుణ । త్యోల్లసితవుసీత దావమొందున్నట్టియున్.

1. నీవును కురంగనయనవు, అల్లలనయు కురంగనయన అనియర్థ మగుచున్నది. ఈయర్థమెల్లరేని 2. ఆకురంగనయన అనవలసినది. 3. లలన యననేల? కురంగనయన యన్న లలనయని తెలియదా? చేదా కురంగనయనను పొమ్మనుడు. మూలములోరెండునుండునా, ఉన్నచో జయదేవుని కీయూషవర్షుఁ డందురా, పీయూషవర్షుఁ డందురుగాని. 4. సల్లలితవు—ప్రా. 5. గు—పా. 6. ఉల్లసితవు—ప్రా.—ప్రాసజిత్తుకలదు :—కల్లోలిని అర్థలబ్ధము, కడమవి పుల్లలే. మఱియున్—పా.

మూ.—కల్లోలిని త్వమివ సాచ కురఙ్గనేత్రా।నూనం కమప్యనుదినం క్రశిమాన మేతి
ఏతావదస్తి భవతీహ నిసర్గశీతా।సీతా పునర్వహతి కామపి తాపముద్రామ్.

జీర్ణారణ్యము.

మ॥ వికసల్లోచనరోచిరాశిలహరీపీతంబులామోదమా
[21] త్రకముల్గాఁదగుకర్ణపూరములనాఘ్రాణించి ల్చికించిద్రుతిన్
1718 బ్రకటింతీవుగదామదంగనకుమిత్రత్వంబుసంధించియా
యకమోమెందుఁగనంబగుందెలుపుమయ్యాయన్నపుష్పంధయా.

మూ.—ఉన్మీలన్నయనాన్తకాన్తిలహరీనిష్పీతయోః కేవలా
దామోదా దవధారణీయవపుషోః కాన్తాసఖేన క్షణాత్
యత్కర్ణోత్పలయోః స్థితేన భవతా కిఞ్చిత్సముద్గఞ్జితం
భ్రాత ష్షట్పద కుత్ర తత్కథయ మే కాన్తం ప్రియాయా ముఖమ్.

రాముఁడు వక్త. ఏమత్ప్రియాముఖముయొక్క కర్ణావతంసంబులైనయుత్పలములు తదీయనయనాంతకాంతిప్రవాహములందు మునిఁగి యదృశ్యములు కాఁగా, పరిమళమాత్రముచేత వానియునికి నెఱిఁగి వానియందు నీవు నీకాంతతోఁగూడ తీఱికగా నెలకొని యుబుసులాడుచుంటివో, అన్నా తుమ్మెదా, ఆమత్ప్రియాముఖ మెచటనున్నదో చెప్పుమా.—ఈశ్లోకమమృతతరంగిణిగా నున్నది. సీతానేత్రము లుత్పలములకన్న నందము లనియు, తత్కాంతులు ఉత్పలకాంతులకన్న పలుమడుంగులు ఎక్కుడనియు ఆదియందే తెలియుచున్నది. మఱి ఈతేఁటికి విరామకాలములభింప

వాని నిది లీనకాంతయగు దేవితో ఉద్యోష్ఠిలో లాటల హిమవద్విపిన పదుపుయున్నైన యేకాంతప్రదేశమునఁ గడుపఁగోరినవై, అట్టి ప్రదేశ మరయుచు నకాంతమునా సీతా కర్ణోత్పలములకడకు వచ్చినది. ఆయ్యుత్పలములు సీతానేత్రకాంతిప్రవాహముచేత మిళితములై యుండుటచేత అదృశ్యములుగా నుండినవి. అట్లయినను పరిమళవ్యాప్తి చేవానియునికి యెఱుకపడినది. అంత నీతేటి తానోరినట్లే రహస్యములై ఒరుల కంటికగపడనివైన యాకర్ణోత్పలములలో తనప్రియతోఁగూడఁ బ్రవేశించి ఏకతమున తద్గోష్ఠివినోద మనుభవించుచు విస్రంభాలాపంబుల సుఖముగా కొంతకాలము నట్లె ల్ల కొంతతడ వీచెవికలువయందును గొంతతడ వాచెవికలువయందును, ఉబుసుపు చ్చుచుండెను.— అట్టియాశ్రితరమణీయప్రదేశముంచే మీ కుడకర్తయయిన నాశ్రి యాముఖమును నీ వేమఱవు నీకాంతయు నేమఱదు, కాన తద్వృత్తాంతము మీకుఁ దెలిసియుండును, నాకుఁ జెప్పుము. నన్నుఁ బాసియున్న నాప్రేయసి యావినోద ప్రదేశములను భరింపదు, నాతోనున్న భరించును, మమ్ముఁ జేర్చిన నీకు నుపస్థితలాభ మగును, కావున తద్వృత్తాంత మవశ్యము చెప్పుటమేలు:— అని భావము. పద్యము లో కర్ణోత్పలము లనక 1. కర్ణపూరము లనుటచేతను, ఆమోదమాత్రావధారణీయ స్వరూపము లనక 2. ఆమోదమాత్రకము లనుటచేతను, మూలమునకును పద్యమున కును హస్తిమశకాంతర మైనది. 3. కాంతాసఖుఁడవనుటకు మదంగనకు మిత్రత్వంబ నుటచేత నందనము జీర్ణారణ్యమైనది. కాంతాసఖుఁ డనఁగా వల్లభతోఁ గూడుకొ నియున్నవాఁడు. ఇచట పెంటతుమ్మెదతోఁ గూడికొనియున్న పోతుతుమ్మెద యర్థ మనిగ్రహింపనేరక, మదంగనకు మిత్రత్వంబు సంధించి యని చెప్పుకొన్నందున ఎంత రసము పోయినదో, ఎంత చెడినదో, చెప్పవలయునా! ఈదోషోద్ఘాటనమునకు జమ గొని చెలరేఁగి, కాంతాసఖశబ్దమునకు కాంతతోఁగూడి యున్నవాఁడు, కాంతాద్వితీ యుఁడు అర్థమే కాదని పంతులవారు ఒకచేయి చూచ రని నేఁదలంపనుగాని,

> అతిరుణమపతాండవోత్సవాన్తే ష్వయ మచిరోద్గతముగ్ధలాంఛనస్య
> మణిముకుట ఇవోచ్ఛ్రితః కపర్దే సహ స విష వధూసఖః శిఖణ్డీ. ఉ.రా.

ఇత్యాద్యభియుక్త వ్యవహారమును గురుముఖంబుగ నేర్చిన స్తిమితపదుదు రని తలంచెద. ఇంతయేల దీనికి పూర్వతరముగు శ్లోకంబునంగల "కాన్తాసఖేన భవతా శకునం విహాయ" అనుచోటి కాంతాసఖశబ్దమును వీరే యెట్లు తెనిఁగించినారు? "నీచేడియతోడఁ గూడుకొని" అని తెనిఁగించినారు. అటు సరిగా వ్రాసినవా రిటుఁ దప్పుటకు కారణమెట్టిదిగా నుండును? కుదురనిపాండిత్యముగా నున్నది. మూలభా వకర్థము తెలియుటకే ఎవరికైనా తెలిసిన వారి నడిగి యౌచిత్యమున వ్రాయుట నేర్పు. సీతయైనా

సుమెచ్చున్యాయముగా తెలియనివాని నెవనినైన యడిగి యీవాక్యమున కర్థము నే ర్చియున్న నుంబరు 4. మఱియు అవతంసమును గ్రమ్మినది నయనాంతకాంతిగా నినయనకాంతిసామాన్యము గాదు. కావుననే మూలకారుఁడు అంతశబ్దమును బ్ర యోగించినాఁడు. పంతులవారు దాని నెత్తివేసికొని నిష్ప్రయోజనమైన 5. యాళి శబ్దమును కూర్చుకొనుట నీరసతావతాకాప్రతిష్ఠాపనముగా నున్నది. 6. "కాన్తమ్మై ప్రియాయామ్ముఖమ్" అనుచెఱకునకు 'అయకమోము' పంక్తినుండి పీఁకివేయఁ బడుచున్న పిప్పి. 7. నిష్పీతయోః అనుటకు పీతంబును అట్టిదియ. కర్ణోత్పలము లనుటకు 8. కర్ణపూరములఁట! ఉత్పలమేని సావర్ణ్యముంబట్టి నేత్రాంతకాంతిచే మిళిత మగును, కర్ణపూరమాత్రముం జెప్పిన, అదియేవర్ణముదో? "కనకకమలైః కర్ణవిస్రంసిభిశ్చ." "చారుకర్ణే శిరీషమ్," అవతంసయన్తి దయమానాః ప్రమదాః శిరీషకుసుమాని," "కృతన్న కర్ణార్పితబన్ధనం సఖే శిరీషమాగణ్డవిలమ్బికేసరమ్," "గిరాం దేవి షష్ఠ్యాశ్రుతికలిత కహ్లార కలికామధూళీమాధుర్యం తీవతి," సౌగంధికకహ్లా రశబ్దములు ఇంచుకయెఱుపును దెలుపును గలిగి మిక్కిలి పరిమళించుచుండు కలువపే ర్లు" అని లింగాభట్టీయము. "యస్యాఙర్ధాంభవానీ వృత్తి ప్రేష్ణా కువలయదళప్రాపి కర్ణే కరోతి," "నిజే పాజే కృత్వా వకుళలతికా బాలముకుళం యయోశ్శ్రుతే గుఞ్జన్మధుప మవతంసం రఘుపతిః," "కేదారసీమ్ని సపయంచ యవప్రరోహా మా దాయ సాధు విదధే శ్రవణావతంసమ్," "శ్రవణనియమితేన కాన్తమన్యా సమ మసితామ్బురుహేణ చక్షుషా చ." "శ్రవణపూరతమాల పల్లవచయంబు," "వతం సితసారసంబునక్," "సువృళశ్శ్రవణాగ్రే సన్నివిష్టఇవ చమ్పకగుచ్ఛః," "ధా వతి శ్రవణోత్తంసలీలాదూర్వాఙ్కురం కుతః." ఇయటిలోక మిట్లుండుటంబట్టి కర్ణ పూరవర్ణ మిదియే యని నిశ్చయము లేదు. మఱియు కర్ణపూరశబ్దముచే కుసు మములేయనియేని, ఏకుసుమములో అవిప.యమేని, నేత్రాంతకాంతులకు సవర్ణ ముల యనియేనియు, తెలియరాదు. ఆమోదమును జెప్పినందున కుసుమకిసలయ ములలో నన్యతరములని తోఁచును. 9. మదంగసద మిత్రత్వంబుసంధించి యను టచే, తెలుఁగుపద్యములో ఈతుమ్మెద లటం జేరుటకుఁగారణముగా సీతామైత్రి చెప్పఁబడినందున, ఇవి యితరమధుపములకుం గానరానిచోటని గోరిన వని తెలి యనందున ఆమోదోక్తిచే కర్ణపూరము కుసుమపల్లవముల నన్యతరమని తెలిసినను ఏవర్ణముదో తేటపడదు. మూలములో, 10. కాన్తాసఖేన యనుటచే ఈతుమ్మె దలు రహస్యప్రదేశమును వెదకుచున్నవని తేటపడుచున్నది. దానిచేత ఆకర్ణోత్పల ములు ఈతేంక్లువర్ణము వే యని, అనఁగా, 11. నల్లనివే యని తెలియుచున్నది. 12. నిష్పీతయోః పదమందలి నిరుపసర్గవలన [నిర్=నితరామ్. పూర్తిగా] నే

త్రాంతకాంతి సవర్ణములని యెఱుకపడుచున్నవి. సవర్ణములు గానిచో పూర్తిగా పీతములు గానేరవుగదా. నేత్రాంతకాంతులు నీలములుగదా. « ఆమోక్ష్యన్తే త్వయి మధుకరశ్రేణిదీర్ఘాః కటాక్షాః." « నీలోత్పలాని దధతే కటాక్షై రతినీలతామ్." ఇందువలన మూలములో నీలోత్పలములు చెప్పఁబడినవని విశదము. కవితగా మూలమందు ఉత్పల శబ్ద ప్రయోగముచే ధ్వనితమైన, 13. యుపమానిధానము ఇందు ఎంత త్రవ్వి చూచినను చేతికి తగులదు గదా? మూలములో « ఉన్మీలన్నయనాన్తకాన్తిలహరీ నిస్స్యూతయోః యత్కాన్త్యోర్యయోః" అనుచోట,—

« మీలితం యదిసాదృశ్యా ద్భేద ఏవ న దృశ్యతే
రసో నాలక్షి లాక్షాయా శ్చరణే సహజారుణే."

[ఒకపదార్థము మింకొకపదార్థమునం గలసినప్పుడు ఆరెంటికిని సాదృశ్యహేతువుచే భేద మేర్పడకున్నయెడల మీలితాలంకార మగును. ఉ. నిసర్గారుణమయిన చరణమందు పూసిన లాక్షారసము అగపడకపోయినది.] అని నిరుక్తోదాహృతమయిన, 14. మీలితాలంకారంబును, « ఆమోదాపదధార్తణేయవపుషః" అనుచోటను,—

« భేదవైశిష్ట్యయోః స్ఫూర్తా వున్మీలితవిశేషకౌ
హిమాద్రిం త్వద్యశోమగ్నం సురాః శీతేన జానతే."

[భేద మగపడినయెడల నున్మీలితాలంకార మగును. ఉ. నీయశస్సులో మునిఁగిపోయిన హిమాలయమును దేవతలు చలిచేత తెలిసికొందురు.] అని నిరుక్తోదాహృతమైన, 15. యున్మీలితాలంకారంబును, గలవు. ఆరెండును పంతులవారు పరిగ్రహించిన యిత్తెన్గుకబ్బంబున నిర్మూలిత ప్రమీలితము లైనవిగదా? పంతులవారు పీఠికలో వ్రాసికొనినప్రకారము « హృద్యంబుగ నీకృతియం దాద్యంబుం గాంచినట్లు" ఇందు కేని గలదా? 16. ప్రకటిం తీవుగదా—నీవు ప్రకటింతువుగదా, నీవుగదా ప్రకటింతు, అనుట తెలుఁగుక్రమము. 17. పుష్పంధయా, ఈపదముచేత ఆసవపానార్థము తుమ్మెద కర్ణపూరకువలయముం జేరినదని ధ్వని కల్గుచున్నది. అందులకుఁ గాదనియు నిజప్రియాగోష్ఠీవిస్రంభభాషణమున కనియు, 18. «కిఞ్చిత్సముద్గఞ్జితమ్" [కించిద్రుతిగ ప్రకటింతీవు]అనుపదములు ధ్వనించుచున్నవి. మూలకారుఁడు ఈవిరుద్ధధ్వని రాకుండ, 19. షట్పదశబ్దముం బ్రయోగించినాఁడు. 20. ఆయకయఁట—శ్రీరామునికి సీత అక్కయే గదా? ఇది, 21. ప్రియా యనుటకు పంతులవారితెలుఁగు కడురమణీయము; శ్రుతిముదిరినది. ఇట్టిపద్యమున నేకవింశతిసంఖ్యాకదోషములు దేదీప్యమానములుగా నున్నవి. ఇదియే సుఁడీ కలికాలసాంఖ్యము!

[8] క॥ ఇది కనుఁగొను మిదె వెలుపలఁ బొడవించుకొను గాంచి లోనఁ బోరిరాగంబున్
1726 నదితటమున నెప్పుడుఁ దన ముదితను గనుఁగాని కదియ దెనయదు కరుణన్.

1. కరుణన్—పద్యమందెల్ల సారభూతమైన పదము స్వారస్యముగానే పడెనది. 2. కరుణచేతనేగదా చక్రవాకము చక్రవాకిని గదియదు? ఏమని కరుణయని యనుకొనెను? కదియకున్న విరహముచేఁ జచ్చును, కదిసినం బ్రదుకును గాన. బ్రదుకఁ జూడదని కరుణ విపరీతకరుణ యనఁగూడదు, అది మంచిచక్రవాకిగాన చచ్చిన వెంటనే స్వర్గమునకుఁ బోవును. అది అటుల త్వరగాఁ బోవుఁగాక యని దానికాంతుఁడైన చక్రవాకము దానిం బట్టియక దూరదూరమున నిలుచుచు అది తత్క్షణమే చచ్చుటకై యీశ్వరుని ప్రార్థించుచున్నది, అనఁగా శ్రేయము చేయుచున్నది. సవ్యసాచిగ-సాధింపఁగలవారుగాన దీనికే కరుణలేదని యర్థమును సాధింతురేని, జక్కవకు వెంటి మీఁద కరుణలేమి లోకవిరుద్ధము. 3. మూలములో కరుణమ్—అని స్త్రీలింగము గాక, ఏడ్చెడు ననుక్రియకు విశేషణముగా, కనికర మగునట్లు అని యర్థముగా, శబ్దము ప్రయుక్తమై యున్నది. 4. కరుణన్ అను స్త్రీలింగశబ్దమునకు దయచేత నని యర్థము. పంతులవారి కీభేదము తెలియలేదు. సంస్కృతము తెలిసినట్లు తెనిఁగింపందొడంగి నారు. మూలమునకు సరిగా నుండవలయునేని కరుణముగా అనవలయును; ఆపద మును ఏడ్చెడు అనుక్రియకు విశేషణముగా దానికి ముందు ప్రయోగింపవలయును. "కరుణం రటన్తీమ్" అని మూలము. మూలములో ముహుః అనియున్నది. 5. గొంతెండునట్లు సదా ఏడ్చుచున్నదని హృదయము. అది యిందు లుప్తముగదా. [illegible] యిందు, 6. నదితటమున అని యున్నది. మూలములో, 7. పారేతరఙ్గిణి—నదికి అవలియొడ్డున నని యున్నది. పోతొకయొడ్డున పెంటియొకయొడ్డున నని యెడబాసినతీరు చెప్పఁబడియున్నది. ఆయర్థమునిం దణఁచివేయుటకుం గారణ మేమి? తెలియమియే. 8. కాంచి—కర్త యేది? ఇదియా; ముదితయా? ద్వితీయపక్షమున ఇది పైరాగముగలది లోరాగముగల ప్రేయసియేడ్పు నుపేక్షించుచున్నది, అని పద్యార్థము. ఈపక్షమందును రథాంగముల కనురక్తిలేమియే తెనుంగుకవిహృదయమగును.

మూ.—యోఽయం బహిః కలితకుఞ్జమరేణురాగ
మన్తస్తు సంభృతదయం హృదయం దధానః
పారేతరఙ్గిణి ముహుః కరుణం రటన్తీ
మాలోకతే సహచరీం న తు సన్నిధత్తే.

ఐంద్రజాలిక సీతాదర్శనమున రామునికిరాఁగలయవస్థ సూచితము.

ఉ॥ ఈయది చక్రమిందుపుదయింపఁగనుం బ్రియవిప్రయోగముల్
[13] 1739 జాయమగంధురామజియు సంగమసౌఖ్యముఁ బొందఁబొందఁగన్
జాయను జానిగానికడు నాకన నెన్నొకొ యయ్యెనయ్యయో
యోయన దుఃఖదంబులు విధూష్ణకరోదయముల్ క్రమంబునన్.

మూ.—అయ ముదయతి చన్ద్రో విప్రయోగం ప్రియాయాః
శ్రయతి తపతి సూర్యే సన్ధ్య మక్షీకరోతి
మమ తు జనకపుత్రీవిప్రయుక్తస్య యాతం
శత మధిక మతీతం చన్ద్రసూర్యోదయానామ్.

1. సంగమసౌఖ్యము—ముసలివక్తి కపిలము. 2-9. పొందఁగన్, మఱియు, సౌఖ్యము, గానిపడు, అన, అయ్యయో, ఓయన, దుఃఖదంబులు, క్రమంబునన్—పాదపూరణములు. ఈ పాదపూరణకార్యములో పునరుక్తి!—10. గానిపడు= దుఃఖదంబులు, 11. క్రమంబునన్ = ఓయన; మూలములో, 12. శతమధికమతీతమ్ అని యుండఁగా దానిని ఎన్నొకొయని మార్చుటకుఁ గారణమేమి? 13 మూలమందు శతశబ్దముచేత సీతాపహరణము మొదలు ఇప్పటికైన కాలపరిమితిని జయదేవుఁడు సూచించినాఁడు. ఆనాటకప్రయోజనము నిండు వీరు సున్న చేసినారు. ఒకపద్య మేని మూలమునకు సరిగా కుదురరాదా?

౭౮-వ పుట.

నిజశబ్దార్థము తెలియక పంతులవారు పాడొనర్చిన వాక్యరత్నము. [3-పది].

[నిజ=తన; నా కాదు.]

[తెరలో] సఖా! రత్నశేఖరా! చిరకాలమున కగపడితివి.

[17] 1756 లక్ష్మణుఁడు—[ఆకర్ణించి] ఇదియేమి? [మఱియుఁదెరలో] చెలికాఁడా చంపకాపీడా! ఇది యిట్లు. నేనింతకాలమువఱకు, నఖిలమాయానిధియు, మాయావిదులలో నగ్రేసరుండును నైన మయుఁడను దానవునియొక్క కూఁతురును, నాతోఁబుట్టువు, నపునామె ననుసరించుటకు లంకయందు నునికిఁగొనియున్న చిత్రరూపుఁడను దానవునివలన, సకలమయినయింద్రజాలకలనఁ దెలిసికొనుచుంటిని.

లక్ష్మణుఁడు.—అవు నిది యెవరో యిరువురు విద్యాధరుల సంవాదము.

ఈసందర్భమువలన నిట కిష్కింధకడ నిరువురువిద్యాధరులు రత్నశేఖరచంపకాపీడులు చిరకాలమునకుం గలసికొన్నారనియు, ఆయిరువురిలో రత్నశేఖరుఁడు లంకలో ఇంద్రజాలమునేర్చి అప్పుడె అటకువచ్చినాఁడనియు విశదము.—

ఇటు పంతులవారి నేపథ్యవాక్యమందున్నట్లు ఈరత్నశేఖరుఁడు మయపుత్త్రిఁ డేని 1. అసురుఁడుగదా కావలయును, లక్ష్మణుఁడు వీనిని విద్యాధరుఁ డనుట యెట్లు పొసంగును? 2. ఇంతియగాక వీఁడు మాయావిశ్రేషరుఁడైన తనతండ్రివలన నేర్వక యొరునివలన నేర్చుట యేమి? 3. మఱియు వీఁడు ఎవనిపుత్త్రుఁడో వీనిసఖునికి దెలియకుందునా? సఖునితో 4. ఇప్పుడు 5. అస్పష్టముగా తండ్రిపేరు చెప్పుకొనేల? 6. మయప్రస్తావమువలన ప్రయోజనమేమి? మఱియు 7. తనతోఁ బుట్టువును తనతోఁబుట్టువనియే నిర్దేశింపక మయునికూఁతు రనుట యెట్టిది? 8. వీనికి దానికిని తల్లియొక్కటేయ తండ్రులు వేర్వేఱా? ఇది తంజావూరిగాయకుఁడు పాడినట్లు బహుజోరుజోగా నున్నది! ఈనేపథ్యవాక్యమందు విశేషములు—రత్నశేఖరుని తల్లిని మయుఁ డుంచుకొన్నాఁడు, దానికిని మయునికిని గలిగినకూఁతును చిత్రరూపుఁడు తా నుంచుకొనుటకు [లేక తన్నుంచుకొమ్మని] ఆశ్రయించుచున్నాఁడు. 9. అకూఁతురు [అవునామె] 10. దుశ్చరిత్రగావునను తనతల్లియొక్క దోషమువలనఁబుట్టినదిగావునను, 11. దానిపేరు చెప్పుటకు తాను [రత్నశేఖరుఁడు] లజ్జితుఁడైనాఁడు.—ఆహాపంతులవారు నిజశబ్దార్థము నెంతచక్కఁగా నేర్చుకొన్నారు! ద్వితీయనేపథ్యోక్తికి మూలము:—

పయస్య చమ్పకాపీడ, ఏవ మేతత్ । మయా హి యత్త్రం సమయ మఖిలమాయానిధే ర్మయనామ్నో దానవస్య పుత్త్రీం నిజసహోదరీం మన్దోదరీ మనువర్తితుం లఙ్కాయాం కృతాలయా చ్చిత్రరూపనామ్నో దానవాత్ సకలమిన్ద్రజాలక మాపదానేన స్థితమ్ ॥

ఇందు రత్నశేఖరుఁడు వక్త. వీఁడు విద్యాధరుఁ డని లక్ష్మణవాక్యముచే స్పష్టము. అట్టి వీఁడు 12. మందోదరీభ్రాత యెట్లగును? అగునేని యసురుఁడుగాక విద్యాధరుఁడెట్లు? సంస్కృత విద్యార్థులకు ఇట నాతోఁబుట్టువను తెల్గు తప్పనియు [13. నిజ = తన], తనతోఁబుట్టువు [చిత్రరూపునితోఁబుట్టువు] అనవలసినదనియు, 14. మయపుత్త్రుఁడు చిత్రరూపుఁడు [రావణుఁడు జానకీకాంక్షియైనందున దుర్మనాయమానయై యున్న] తనతోఁబుట్టువును మందోదరిం దేర్చుటకు లంకలో కొంతకాల ముండఁగా నతనియొద్ద 15. ఈవక్త రత్నశేఖర విద్యాధరుఁడు ఇంద్రజాలము నేర్చుచుండె ననియు విదితమగును. ఇప్పుడు స్పష్టము గదా:—మయుఁడు మాయానిధి, 16. కాన వానిసుతుఁడు చిత్రరూపుఁడును మాయానిధియే, 17. ఆచిత్రరూపుఁడు చంపకాపీడుని కపరిచితుఁడుగా నుండనోపును గాన నతఁడు [అనఁగా రత్నశేఖరునిగురువు] ఎవరో, ఏకారణమున నంతటిమాయా

నిశ్చయో, ఏల యడుగుచుండెనో అన్యప్రాంతవిస్తరమును చంపకాపీడునకు రత్నశేఖరుఁడు నిదర్శనముగా కారణాంతరములో చెప్పుట అత్యంతప్రసక్తము. ఇదంతయు లకు ఈవాక్యమె ట్లన్వయించినది? సందర్భశుద్ధి యెట్లు కుదిరినది? మాటకు మాట పెట్టుటయే యాంధ్రీకరణమా? అబద్ధపు ప్రాణము తప్పైనను సంగతముగా నున్నది. ఇది «కర్ణాకారసంకీర్త్యా కర్ణంధిత్స్వాస్సంసూచ్య» అనుయోగము ప్రకారము పెద్దపండితుఁడు వైద్యము చేసిన కథగా నున్నది.

1. పద్యార్థము తెలియమిచే పొడమిన సూక్తిరత్నము. [౨-వ ఉదాహరణము].

[2] 175ర [తెరలో] సఖా! రత్నశేఖరా! ఐనదియేమో, నిదర్శనమును గావింపుము. [తెరలో] చెలికాఁడా! చంపకాపీడా!

క॥ నరులకు సురాసురులకుం । గరుడోరగసిద్ధసాధ్యగంధర్వులకున్
గరమరిదియైన చిత్రము । నెరవారఁగఁ జూపుమెవనిపృత్తమొసరెడున్.

ఇది బమగొని చెప్పినదే. మొదట చంపకాపీడుఁడు [ఇంద్రజాలవిద్య యెఱుఁగనివాఁడు] రత్నశేఖరైంద్రజాలికుని, విద్య చూపుమని యడిగినాఁడు. దానికి ఉత్తరముగా రత్నశేఖరైంద్రజాలికుఁడు చంపకాపీడునే చిత్రము 2. చూపుమని యడుగుచున్నాఁడు. ఇది బమ కాదా? ఇంతకన్న నసంగతముండునా? మూలము.—

అసురసురనిశాచరోరగాణా మపి నరకిన్నరసిద్ధచారణానామ్
కథయ జనవిలోకనైకచిత్రం స్ఫుటమిహ కస్య విజృమ్భతాం చరిత్రమ్.

సురాసురరాక్షస భుజంగనరకిన్నరసిద్ధసాధ్యచారణులలోపల ఎవనిచరిత్రమును జనులకుఁ జూడదగిన త్యద్భుతముగా నుండుదానిని స్ఫుటముగా నిట చూడఁగోరెదవో చెప్పుము.—అని యర్థము. పద్యము నిట్లుమార్చిన మూలానుగుణముగాను సమన్వితముగాను ఉండును.

సురనరనిశాచరులలో । గరుడోరగసిద్ధసాధ్యగంధర్వులలోఁ
గరమద్భుతంబు నెవ్వని । చరితముఁ గనఁ దివిరెదీవు చయ్యనఁ జెపుమా.

[దీనిమూలము పంతులవారి కన్వయము కాలేదు.]

ఆ॥ సీతలక్ష్మండు గౌతమీతీరత । పోవనములఁ బార్శ్వములను బరఁగఁ
గడపినాఁడనిమిషకలన నెయ్యవియట్టి । దినము లింకముందు నెఁ గరుపడెడు.

ఇట రాముఁడు తనయెదుట సీతయున్నట్లు మతిభ్రమచేత తలంచి, అంతలో సీత లేమి నెఱింగి, మతిభ్రమ తన్ను వంచించినదని చింతించి, అంతలో వంచనగాదు, ఉపకారమే చేసినదని పలికి ఉపకరించుటనే సమర్థించుచున్నాఁడు. మూలము:—

[7] గోదావరీతీరతపోవనేషు । సౌమిత్రిసీతాపరిపూర్ణపార్శ్వః
1765 ముదా నిమేషా నివ యాన్యనైషం । దినాని తాన్యేవ పురః స్మృతాని.

సీతయు లక్ష్మణుఁడును ఇరుప్రక్కలం బరఁగ, గోదావరీతీరతపోవనములయం దు సంతోషముతో నిమిషములనుబోలె నేదినములను గడపితినో ఆదినములే [మతి భ్రమచే] మరల స్మరణకు తేఁబడినవి.—'పురస్కృతాని' అని పాఠాంతరము; ఎదు టఁ బెట్టఁబడినవి, అనఁగా ప్రత్యక్షీకరింపఁబడినవి; అని యుపకారసమర్థనము. తపోవనములు గడపుట కధికరణము; పంతులవారు దానిం గ్రహింపలేక 1.పరఁగుట కధికరణముగా చెప్పిరి. అట్టియీయధికరణమును తెచ్చి మధ్యను గ్రుచ్చుటచే 2. పార్శ్వములు తపోవనపార్శ్వములనియు రామపార్శ్వములుగావనియు నర్థము గాఁ దోఁచుచున్నది. మూలములో బహువ్రీహిచే రామపార్శ్వలనియేర్పడుచున్నది. 3. అందలప్రయోజనము కొఱఁత యేమియు నెఱుంగనివాఁడనై యనునభిప్రాయ మే. అదియు 4 పరిపూర్ణవిశేషణముచేత చక్కఁగఁ బోషితమైనది. తెలుఁగులోపై మార్పులవలన స్వారస్యము తపోవనములో లీలనమై పోయినది. 5. ఇంకముందు అ నఁగా ఇటుతర్వాత భవిష్యత్కాలములో అని అర్థమగుచున్నది. ముందు అనఁగా మొదల నని యర్థముచేసికొందమన్న, 6. ఇంకను=ఇటుతర్వాతను అనునర్థము ఆప్ర యాసను విఫలీకరించుచున్నది. దీనికి, ఇప్పటికిని అనఁగా ఆదినములు పోయి చిర కాలమైనప్పటికిని, అని యర్థము చెప్పకొన్న కొంతసరిపడును. మూలముంగనక యిది స్ఫురించునా? వారు ప్రకరణోపస్థితార్థముగానే చేసియుందురు. కాకతాళీయ ముగా ఈవ్యాఖ్య కెడముకలిగియుండును. తెనుఁగులో 7. ముదము త్యక్తముగదా!

[16] క॥ ఇదివేనిచేతఁజూపెక్ । ముదమునగోదావరియలమొత్తములనిరుల్
1781 ముదితపియవివచనసుఫల్ గుదురుగఁజెవిచేరలఁజవిఁగొందుఁబలుమఱుక్!

1. ఇది=సీత. రాముఁడు వక్త. ఇది యనుటకన్న మాయింటిది, మాయబ్బా యులతల్లి అనరాదా? ఈపిశాచి యనియేనియు, తుదకు ఈశక్తి అనియేనియు చెప్ప రాదా? ఏమిశృంగారరస మొలుకుచున్నది ఈపదములో! 2. ముదితవి—ఇది య నితోడఁగిసపిచప మఱల నిట ముదిత యనుట అర్థస్ఫూర్తిభంజకముగానున్నది. 3. ఇది యనుటచే పురోవర్తిని యని యర్థమగుచున్నది. అది యన్నను మేలు. మూ లములో సర్వనామము నామవాచకమునకు తర్వాత వచ్చినందున ఈదోషమగపడ లేదు. 4. పలుమఱు చవిఁగొందుక్—మఱల త్రాగుదునో అని మూలము కోర్కెని తెలు పుచున్నది. గొందునెమఱలక్—అనిమార్చినయెడల సాధనప్రయాస మక్కఱలేక యే వక్త్రభీష్టమని తెలియును. అర్థమందుసందేహముచే నిట్లువ్రాసియుందురు. 5. అల మొత్తము 6. సిరుల్—కమల కిరణ విశేషములు అని మూ:—

రామః—[పునః సకరుణమ్] అపి నామ

తాన్యేవ పక్ష్మలదృశో వచనామృతాని
భూయోఽపి కర్ణపుటయో రహ మాపిబేయమ్
యై ర్వ్యాకరిష్యదనఘా వికసత్ప్రమోదా
గోదావరీకమలినీవిచేష్టితాని.

సీత యొక్క వచనామృతములతో గోదావరీకమలినీవిచేష్టితములను వికసత్ప్రమోదయై నాకుఁ జూపెనో ఆపక్ష్మలాక్షియొక్క ఆవచనామృతములను మఱల నేను వీనుఁజేరల ద్రావుదునా? — ఏవచనామృతములను రాముఁడు వినవేఁడుచుండెనో ఆవచనామృతములే రత్నశేఃరేం ప్రజాఃకథా ప్రభావ ప్రత్యక్షీకరిష్యమాణ నిద్రితోత్స్వప్నాయమాన సీతా భాషితముగా గోదావరీత్యాదికమయిన యాతర్వాతిపద్యములో రామునికి వినఁబడియెనని సంవిధానవైచిత్రి.—కమలవీచివిచేష్టితాని=7. తత్కాలమందు ఆవీచిచేష్టితములు రామునికి వింజామరవీచుటగాను, 8. కమలచేష్టితములు వెల్లగొడుగుపట్టుటగాను, నుండెను. అట్లని దీనితర్వాతిపద్యము "గోదావరి" యను నది దీనికి తెలివిడిగానున్నది కనుఁడు. అట్టి యాసౌభాగ్యమునకు, వికసత్ప్రమోదయై, దానిని సీత శ్రీరాములకు నివేదించక తా ననుభవించదుగావున, ఆయనకు ఆకమలవీచివిచేష్టితములను సవ్యాఖ్యానముగా జూపెను, ఆవ్యాఖ్యావచనామృతములే మఱల నాచెవిని బడునా యని రామాశయము. చేష్టితమును నీరు లనుటచేతను, కమములను వదలుటచేతను, మొత్తమును కొట్టుటచేతను, పంతులవారు జానకీవ్యాఖ్యను పర్యాలముచేసినారు. పంతులవారు 9. సలిలవీచివిచేష్టితాని యను తెనుంగులిపిలోని తప్పుపాఠమును పాడుచేసినారు. 10. ఈపద్యంపుశ్లోకమునకు దీనితర్వాతిపద్యంపు శ్లోకము వ్యాఖ్యయని కనిపట్టనేరకపోయినారు. 11. పక్ష్మలదృశః—సీత నింతమాటు యనవచ్చునాయని 'ముదిత' యన్నారు. దీనికిని తెనుంగుముద్రణములోని 'నీరజదృశః' అనుదానికిని రెంటికిని నిష్పక్షపాతముగా కరకకాయకొట్టినారు. 12. వికసత్ప్రమోదా యన్నాఁడుగాన, ఆప్రమోదవికాసము ముఖమునంగదా తెలియును, అందును నేత్రములందుఁగదా చక్కఁగా తెలియును, కావున 13. తత్ప్రమోదమేదురములయిన యానేత్రములను శ్రీరాములవారు ఉత్కంఠాపూర్వకముగా స్మరించుచున్నారని ఆపక్ష్మలదృక్పదముచేత మహాకవి మనకుం జెప్పినాఁడు. పంతులవారు అట్టిస్మరణము సదాచారము గాదని, బూతని, శృంగారలంపటులదురాచారమని, వానిని రానీయక ముదితయని తెలిగించినారు. ఉక్తక్రియాసంబద్ధావయవవర్ణనాపూర్వక నిర్దేశసౌభాగ్యమునకు ౧౦౨-వ పుటం జూడుఁడు. 14. పలుమఱుక్—

వెండియుననియర్థముగా భూయశ్శబ్దమునకుఁ బనిచో నెల్ల పంతులవారు పన్నాఅనియే తెనిఁగించుచున్నారు. భూయస్......పునరర్థే—పునః...ద్వితీయవారే, అని యుభయత్రశబ్దస్తోమమహానిధి. 15 పమరుగ—పాదు ప్రాసపూరణము. ఇంతకన్న ప్రాసము చెడినను జెడుఁగాకయని. [ఓకూ, మజచిఁని ప్రాసము చెడుటయని యొకటి లేదుగదా, ఏయక్షమున కేయక్షరమైనను ప్రాసకు పనికివచ్చునుగదా] కుయ్యాక అనిచెన్నపట్టణపుఁబెనుఁగుగా వేసికొనిన స్వారస్యముగా నుండును. 16. ఇదియెల్లం జూడ వేనిచేత అను కరణతృతీయకంటె వేనితో అనుసహార్థతృతీయ మేలని తోఁపదా?

[పూర్వశ్లోకోక్త కమలవీచివిచేష్టితములకు తెలివిడి.] ము.

[5] క॥ గోదావరియోసొబగుఁడ। తాఁదాల్పుంజేతనువెలిదామరగొడుగు౯
1786 బ్రోదిగనలకెలసీకురు। నేడకయేమీనునీకునిదియరుదుగదా.

శ్లో.—తవ సుభగ ఉన్నిపస్తి। తరఙ్గసితచామరం రఘుమృగాఙ్క—
ధవళకమలాతపత్రం। ధరతి గోదావరీ స్వహస్తేన.

సొబగుఁడ—మూలములోని 1. రఘుమృగాంక అనుసంబుద్ధి త్యక్తము. ఈవిశేషణము సౌభాగ్యమునుమాత్రము చెప్పుచున్నది. అది రఘువంశరాజశ్రేష్ఠ అనియర్థమిచ్చుచు 2. రాజవు గాన నీకు రాజోపచారములు [ధవళాతపత్రధవళచామరములు] సమర్పించినదని ధ్వని. ఇంత సారవంతముగానిచో పంతులవారేల త్యజింతురు! 3. చేతను—స్వహస్తేన అని మూ. స్వయముగాఁ జేయుసత్కారము ఉత్కృష్టముగదా. అందుకై స్వశబ్దము ప్రయుక్తము. అప్రయోజనముం గనలేమి నిందు త్యక్తము. ఈరెంటికిని బదులు వెంట యేమియు రాలేదా యనిన; రా కేమి? 4. నేడకయే, 5. నిదియరుదుగదా; అని రెండురానులువచ్చినవి. పూర్వపద్యములో కమలము నేది మొత్తములు వెట్టినదోషము ఇప్పటికేని బోధపడియుండునా?

౨౫ - వ పుట.

ఈ గోదావర్యాద్యైంద్రజాలిక సీతాస్వప్నభాషితమును శ్రీరాముఁడు వాస్తవ సీతదే యని యానవాలుపట్టుచున్నాఁడు:—

చ॥ పరిమితమాటుహృద్యమగువాగ్విభవంబొనుకోమలంబయా
[17] సరసముమాధురీధురిఁబ్రశంసితమింకను నేమనంబను౯
1803 స్వరమునవీణియందనరుపంచమముంబురణించుదీనికి౯
వరకలకంఠకంఠరుతిపన్నడెదు౯ శ్రుతివాపభూమియై.

పరిమితకమనీయ కోమలాలాప వాగ్విలాసః
సరసమధురకాకుస్స్వీకృతా కాపి రేఖా
స్వనిరతిన విరచ్ఛన్న విరచ్ఛుమ స్యామపాకే
శ్రుతిరపి కలకణ్ఠకణ్ఠనాదానుకారీ.

ఈ సీతాస్వప్న సమాలాపము యొక్క గుణములు వాగ్, రేఖా, స్వర, శ్రుతులు. క్రమముగా నాలుగుపాదములందును వర్ణింపబడినవి. గోపాలశాస్త్రివిరచితమే ఆస్వప్న సమాలాపము. అదన్నమే పూర్వము గోదావరీతీరమందు సీత శ్రీరాములవారితో తాను పల్కినపల్కు. సీత నింక నిజప్రత్యక్షములో శ్రీరాములు చూడలేరు. సీతయొక్క ఈసమాలాపము విని యిది యామెదే యని యానవాలు పట్టుచున్నాఁడు. సరసము—పంతులవారు ద్వితీయపాదమందు వర్ణింపబడిన విశేష్యము యైన 1. రేఖనువదలివేసి 2. రేఖాకాకులం దఱిమివేసి, కాకు విశేషణములయిన 3. సరస 4. మధురములను ప్రథమపాదమందలి 5. వాగ్విలాసమునకే తమ భాషలో వాగ్విభవమునకే విశేషణములనుగా ననుగ్రహించినారు. ఇట్లు ధ్వంసము సేయుట "సరసము! మాధుర్యము ప్రశంసనీయము. ఇంకనునే ఏమనంజెనునే!" దఱిమివేసిన రేఖాకాకులకు బదులు ఏమియు లేదా యనిన, లేకేమి? సమృద్ధి 6. ఇంకను + 7. నేఁ + 8. మనంజెనునే == ఇంక రాముఁడు బ్రదుకవచ్చును. దీనివలన నిప్పటికి సీతయేయని రామునికి నిశ్చయమైనది, అని యభిప్రాయముగుచున్నది. అట్లేని మఱి పండుగగా రెండుపాదముల స్వరశ్రుతులను వర్ణింపనేల? "అదే యుంది" అని రాముఁడు పల్కినప్పుడు ఈనిశ్చయజ్ఞానము లేదా? లేనిచో అదేయి దని యెట్లు పల్కినాఁడు? నిశ్చయజ్ఞానము ముందే కలిగినది, దానినే వాగ్రేఖాది గుణపరీక్షచే దృఢపఱుచుకొనుచున్నాఁడు. కాన, ఇంకను నేమనంజెనునే అను వాక్యమునకు మత్కృతద్వితీయవిభాగమే ఆంధ్రరచయిత తలంచినదేని, ఆవాక్యమిట నుండఁదగదు, పద్యముతర్వాత, పద్యమునకు వెలిగా నుండవలయును. ఏల యనఁగా పద్యమెల్ల "ఆలాసునసే" అనునారంభసామర్థ్యముచేత సీతాసమాలాపతా సమవధారణాపరము గదా? మొదటివిభాగమే తెలుఁగుకవికోరినదేని, ఈముక్కకు ఎక్కడను చోటు వలవదు. మఱల నుత్తరార్ధమందు పంతులవారు 9. స్వతంత్రముగా నిబద్ధమైన శ్రుతి స్వరూపవర్ణనను తృతీయపాదోక్త స్వరవర్ణనాంగముగా ననుగ్రహించినారు. 10. దీనికిఁ—స్వరమునకు అని యన్వయించుచున్నది; పంతులవారి యభిప్రాయము వాగ్విలాసంబున కనియో? మూలచతుర్థపాదార్థము:—శ్రుతియును కోయిలయెలనాగకూఁతకు సరిపడుచున్నది. పంతులవారు ఈపాదములోఁగూడ సొత్తు మార్చినారు. 11. జయదేవుఁడు సీతాలాపమున కిడినశ్రుతిని వీరు కోయిలకూఁత

కిచ్చివేసినారు. మార్పులు చేయనేల. తనకు వచ్చము మూలమునకు సరిగా కుదుర కున్న పద్యకవనమును నిరాకరించి గద్యకవనము చేయరాదా? ఎంతసుఖముగా నున్న జయదేవవాక్కు తెలుగులో ఎన్నియిడుమలంబడినదో యరయుడు. ఈ పద్యములో నింకొక చమత్కారమున్నది—అది యేమనగా—పరాకున పిల్లవాని జుట్టు తీసివేసినదివాకిట్టి అంపుకై శాపాలుపెట్టినయప్పుడు పుట్టిడి కరుగెత్తి పోయిన చమత్కారము. 12. కలకంఠికంఠి అన్నచోటను స్త్రీప్రత్యయము 13. మాధురీ ధురతల కెక్కినది. మాధుర్యాః ధురా, [లేక, మాధుర్యాః ధురా] = మాధురీధురా నూ॥ బుకర్పూర్వఫ్కరా మానకై. ఇప్పటికిని తెలియకున్న ఎవ్వరినేని వైయాకర ణుల నడుగునది. ధురీణ అని ధ్వనిసామ్యమువచ్చినమాత్రాన సంతసిల్లరాదు. —

14. వాగ్విభవంబా—ఇది ప్రథమోపాత్తముగాన దీనికి వికారమక్కఱలేదు. లేకున్న మేలు; అనంతరోపాత్తములకున్న నుంపవచ్చును. 15. అయా—ఇంతయవధారణ మేల, ఈసంకేతజ్ఞాపనమేల? 16. వాద—సంవాదమునుపాడుచేసి వాదముచేసినం దున శ్రుతి ఆలాపమందుండటలేక కలకంఠికంఠరుతియందుఁ జేరినది. కలకంఠియని, పాపము! మూలకవి ప్రయత్నపూర్వకముగా చెప్పకొన్న స్త్రీత్వమందు ఏమియు స్వారస్యములేదా? తీసివేయవలసినదేనా? సీతాకంఠముగాన, 17. మృదుత్వాతిశ యము లభింపలేదా? సహృదయులే ప్రమాణము.

[పూర్వోక్తపద్యము వెంబడివాక్యమిది.]

[విలోకించి] ప్రియురాలు మఱి యెక్కడ? ఎట్లది యదృష్టచంద్రరేఖము చం
1804 ద్రాతపము?—విలోకించినవాఁడు శ్రీరాముఁడు. ఈవాక్యము అయు నది. అదృష్ట...పము—సీతనుగానక, “ఇదేమి సీతాసమాలాపము వినఁబడుచున్న ది, సీత యగపడదు,” అని యభిప్రాయముగా పల్కినమాట. మూ. తత్కథ మదృష్ట చన్ద్రరేఖ శ్చన్ద్రాలోకః. అప్పయ దీక్షితులవారు పీయూషవర్షజయదేవకృతాలంకార శాస్త్ర ప్రకరణమయిన చంద్రాలోకమునకు కువలయానందమను వ్యాఖ్యఁజేసియు అందు మూలకారులైన యీజయదేవుని పేరు తెల్పకపోయినందువలన ఇట నిది జయదేవుని స్తోత్రవచనమని సంప్రదాయజ్ఞులయిన పెద్దలు పల్కుదురు చంద్రాలోకశబ్ద మును చంద్రాతపయని మార్చిన తెల్గుముద్రణము ననుసరించి యీయైతిహ్యాస్ఫూర్తికి మనపంతులవారు భంగ మొనర్చినారు.

అంతటఁ జూడఁబడుచు జానకిప్రవేశించుచున్నది—చూడఁబడుచు అననేల?
1805 ఇప్పటి కీనాటకములో రంగమందు ఎందఱు ప్రవేశింపలేదు? అప్పడెల్ల ఈమాట కావలసివచ్చినదా? ఇది తప్పడు ముద్రణమునకు తప్పతెలుఁగు. తప్పడు

మూలము.—తతః ప్రవిశతి నిరూపయిష్యమాణా జానకీ. పండితులవారికి నిరూపయిష్యమాణా శబ్దమందలి భవిష్యదర్థక ప్రత్యయమున కర్థము తెలియలేదు. నిరూపయిష్యమాణా అని యున్న నేమర్థమో ఆయర్థమే దీనికి గ్రహించినారు. దీని కిటువర్ణింపఁబడఁగలదై యని భవిష్యత్త్వర్థము. మఱి దీని కేని పొందికయెట్లు? ఇది "యథానిరూపయిష్యమాణా" యని యుండవలసినందుకు యథాశబ్దము అచ్చులోపోయినది. యథానిరూపయిష్యమాణా=వర్ణింపఁబడఁగల ప్రకారముగా=చేయఁబోవు వర్ణనకనుసరించి. ఇట సీతా ప్రవేశసమయమం దుండవలసినవిధము దీని తరువాత వచ్చు యాదిగా ఒకకేల నిత్యాది పద్యమందు వర్ణితమైయున్నది. ఇట సీతాపాత్రము ఒకకేల నశోకశాఖ పట్టుకొని రెండవకేల చెక్కిలియుంచుకొని కన్నుల బాష్పకణములురుల కేశపాశము విస్రస్తమై నితంబముపైఁ గ్రమ్మ నిదురలో నున్నదిగా ప్రవేశింపవలయును. ఇట్లే ఆమె యీతర్వాతి పద్యమందు వర్ణింపఁబడియున్నది. ప్రవేశ సన్నివేశ విశేషము ముందే చెప్పఁబడియున్నచో యథానిర్దిష్టా అని తెల్పుదురు. ఆసన్నివేశ విశేషమిట ముందుఁ జెప్పనందున, ఇఁక చెప్పనున్నందున భవిష్యదర్థకముగా కవి యథానిరూపయిష్యమాణా అని తెల్పినాఁడు. దీనింగూడఁ గనిపట్టమి కవితా తత్త్వవిత్త్వమే.

సీతాప్రవేశసన్నివేశకథనము.

మ॥ ఒకకేలంగయికోఁబడెంబగనశోకోర్వీజసచ్ఛాఖవే
[17] ఱొకకేలందినచంద్రమస్సరుచియయ్యెం జెంపయింపొందెడుఁన్
1822 సుకచంబుల్ లులితంబునై పిఱుఁదుపై సొంపొందెడుంబొర్లుచున్
ప్రకటంబౌఁగదపక్ష్మలేఖవిగళద్బాష్పోరుపుష్పౌఘమై.

1. సచ్ఛాఖ, 2. సుకచము—ఈ సుపత్తులు కవనకళాదుర్గతులకు మేరురోహణములుగదా? 3. తగన్—నిద్రలో చక్కఁగా పట్టుకొనుట యెట్లు? 4. చెంపయింపొందెడున్—చెంప యనఁగానే యింపుపోయినది. చెక్కు సొంపొందెడున్, అనుకోరాదా? రాదు. ఏలయన, సొంపొందెడున్ అని తృతీయపాదములో చెప్పకోవలసియున్నది. అట నింపొందెడున్ అనరాదా? రాదు. అట యతికై అసొంపు, కాన నిట ఇంపొందెడున్ తప్పదు. కావున దానికి పూర్వము చెక్కు అని యుంకారాంతము పొసఁగదు, కాన 'చెక్కుచెన్నారెడున్'. గండమునకు వెఱతురా? మఱి, 5. శోభ యెడలినదని వర్ణింపవలసిన యీ ఘట్టమున ఆదిలోనే శోభనేవర్ణించుట, దానినే ప్రధానీకరించుట, శోభాదరిద్రత నుపసర్జనీకరించుటయు, వైరస్యధురంధరత్వముగా నున్నది. చెక్కు వెంపేదెడున్ అని దిద్దుఁడు. 6. సుకచంబుల్—మంచి వెండ్రుక—సీతకు ఒకటి కెచ్చు లేదా? ఇదేటికవనము! ఈవర్ణన కెవ్వరి కేని యేడ్పు

రాదా? ఈ యేకవచన హారమేమి? దీనికై, 7. లుళితంబునై అని యొకపాదపూరణ నకారమేమి? సుకచంబు ల్లుళితంబులై యనియేల చెప్పకోరాదు. కచశబ్దార్థము పంతులవారు నేర్చుకొన్న బాగుగానుండును. కచము=వెంట్రుక. కావుననే కచశబ్దము తలకట్టును చెప్పుచో బహువచనమందే ప్రయోగింపఁబడును, భారాదిపదఘటిత సమాసమున నేని ప్రయోగింపఁబడును. "కచాః కళిన్దజాతీరతమాలస్తోమమేచకాః" చంద్రా. "అస్యాః కచానాం శిఖినశ్చ కిన్ను విధిం కలాపౌ విమతే రగాతామ్" నైషధ. "వికచకచకలాపః కిఙ్క్విదాకుఞ్చితోయమ్" "అస్యాః సపత్నైకవిధోః కచౌఘః స్థానే ముఖస్యోపరి వాసమాప" నైషధ. నామలింగానుశాసనముం గనుఁడు—"చికురః కున్తలో వాలః కచః కేశ శ్శిరోరుహః" అని వెంట్రుకం జెప్పి "తద్వృన్దే కైశికం కైశ్యమ్" అని వెంట్రుకలమొత్తమును అమరుఁడు చెప్పినాఁడు. 8 సొంపొందెడుక—ఈ ద్రోహి యతికి సొంపుగాని, ఆమెయొక్క మర్దశకు తల్లడిల్లుచున్న రామునికేమికొంపు? సొంపేడెడుక అని దిద్దునది. 9. ప్రకటంబు—ప్రా. 10. పొఁగపై—పా, 11. ఉరుపుష్పాస్త్రము—పుష్పముచేతనే పెద్దపెద్ద బాష్పములని యర్థము గలుగుచుండఁగా ఉరు అనుట పిరంగిగుండ్లయంత బాష్పమని తెల్పుటకా? 12. మూలములో మొత్తమును స్తబకమన్నాఁడేగాని, బాష్పముల నవకణములనే చెప్పినాఁడు, మహత్త్వము నపేక్షింపలేదు. పుష్పములం జెప్పుటకన్న కోరకములం జెప్పిన కొంత మేలుగా నుండును.

మూ.— ఏకేనాలమ్బితేయం శిథిలభుజలతాశోభినా శోకశాఖా
హస్తేనాన్యేన చాయం దినతుహినకరక్లాన్తకాన్తిః కపోలః
ఏష స్రస్తో నితమ్బే లుఠతికచభర స్త్యక్తకాఞ్చీకలాపే
నేత్రోత్సఙ్గే చ బాష్పస్తబకనవకణైః పక్ష్మలా పక్ష్మలేఖా.

13. శిథిలభుజలతాశోభినా—అని హస్తమునకు విశేషణము, నిద్రావస్థను సూచించుచున్నది. అది పద్యములో త్యక్తము. ఇటశుభ ధాతువున్నను అది హస్తసౌందర్యవర్ణనాపరమని తలంపఁదగదు. సామాన్యమైన యొప్పిదమును మాత్రమే తెల్పుచున్నది. ఏలయన, తత్కారణముగా భుజలతాశైథిల్యము చెప్పఁబడినది. 14. దినతుహినకరక్లాన్తకాన్తిః—ఈవిశేషణమందు స్పష్టముగా క్లాంతశబ్దముచే సొంపేదుటయే చెప్పఁబడినది; ఇది పద్యములో విపరీతముచేయఁబడినదిగదా. 15. త్యక్తకాఞ్చీకలాపే—ఇదియు సొంపేదుటం దెలుపునదే నితంబవిశేషణము, పద్యములో నిదియు త్యక్తము, పైగా సొంపుచే వికృతము. 16. కాంచీభూషణరహితమైన యని యర్థము. 17. కాంచీభూషణమును వదలవలసిన యవస్థ సీతకుఁ గలిగె

నని రామునిదుఃఖము. దుఃఖమును సంతోషముగాను, సంతోషమును దుఃఖముగాను. తెలియించుట కవితాతత్త్వ విశేషాంశము. ఏడమూకమా?

చ॥ వికసితనీలనీరజమువిభ్రమముంగనుకన్నుదోయి ప్రా
యికసుమకోమలాంగముపహించునహా శిరీషత్వమెంతయున్.

[16
1898

[వెండియువిమర్శించి.] కనినిది మనస్సంతోషమునకు. సన్ను మంచు దీనిచేనెఱంగోమాడఁబడినాఁడు. ఇనటినికి.

ఇఁకఁబలుకంగఁగనక్రదెన్నఁ బవాళనుశోభఁదెన్నకున్
బ్రకటముగాముప్రకణవారముమౌక్తికరాశినాఁడఁగన్.

మూ.— ఆమీలన్నవనీలనీరజకలా మాలమ్బతే లోచనం
నైశిల్యం నవమాలికాసహచరైరఙ్గైరపి స్వీకృతమ్

[పునర్విమృశ్య] నూన మనయా హృదయప్రమోదాయా కో౽పి స్వప్నే
పృష్టం, తథాహి।

ఆలాపాక్షరశ్ స్ఫురన్ కలయతి ప్రేఙ్ఖత్ప్రవాళోపమా
మానన్దప్రభవాశ్చ బాష్పకణికా ముక్తాశ్రియం బిభ్రతి.

ఇంద్రజాలికసీతావస్థను రాముఁడు వర్ణించుచున్నాఁడు. ముకుళితమగుచు నేత్రము నల్లగలువమొగ్గతో సాటినెందుచున్నది. నవమాలికలకు ఈడుజోడయిన యవయవములు వాడిపోయినవి. [వెండియు విమర్శించి] నిజముగా ఈచెలువ ఉల్లమునకు మోదమిడునట్టికల యేదో కన్నది. అట్లే, ఏలన.—[కలలో పలవరించిన] మాటచేత మోవి అదరుచు చలించుచున్న తలిరుతోడ సామ్యమునొందుచున్నది. ఆనందమువలనఁ బుట్టినకన్నీటి బొట్టులును ముత్తెములసొంపును పొందుచున్నవి. —అని యర్థము.

1. వికసిత—ఇది గొప్పతప్పు; నిద్రించుచున్నదానికన్ను వికసించినకలువవలె నుండునా? ఏమికవన మిది? 2. ప్రాయికసుమ కోమలాంగము = సామాన్యపుఁ బుష్పములవలె మృదువయిన దేహము. ఉత్కృష్టకుసుమమును చెప్పుట పోయినది, మూలోక్తమైన నవమాలికలను జెప్పుటయుం బోయినది, ఇదేమి సాధారణపుష్పములం జెప్పుట! మూలమందు అవయవములం జెప్పఁగా ఇట దేహమునే చెప్పుట! అవయవములని బహువచనమందు స్వారస్యము లేదా? 3. శ్రీరాములు ఒక్కొక్కయవయవమునుం దిలకించి వాడుట నెఱింగి రనిస్వారస్యము; దేహముం జెప్పిన నది రాదు. నవమాలిక శిరీషమువలె కోమలతకు ప్రసిద్ధము, స్త్రీయవయవములకు కవిప్రియమైనయుపమానము.

"తవ న జానే హృదయం। మమ పునర్మదనో దివాపి రాత్రిమపి
నిర్ఘృణ స్తపతి బలవత్। త్వయి యుక్తమనోరథా న్యఙ్గాని."

ఇందు అఙ్గాని యను బహువచనంపుఁబ్రయోజనము నెఱింగి యిట మన శ్లోకములో ననుసంధింపుఁడు.

"త్వదఙ్గమార్దవే దృష్టే కస్య చిత్తేన భాసతే
మాలతీశశభృల్లేఖాకదళీనాం కఠోరతా."
"అఙ్గానా మకఠోరతా యది దృషత్ప్రాయైవ సా మాలతీ."

మాలతీనవమాలికలు రెండును జాజిభేదములే. ఒకదానివంటిదే ఇంకొకటి.

తగునిదీత్యాదిగద్యము తప్పుముద్రణమునకుం దెలుఁగు.—మానమనయా హృదయప్రమోదాయ స్వప్నేపి కోపి దృష్టః—యద్యస్యాః॥ మానమనయా = దీనిచేత కొలత = తగునిది. హృదయప్రమోదాయ = మనస్సంతోషమునకు. స్వప్నే = స్వప్నమందు, అపి = ౦, కోపి = ఎవఁడో, దృష్టః = చూడఁబడినాఁడు. యది = ఐన, అస్యాః = దీనికి.— **4.** స్వప్నమందెవఁడో కనఁబడినాఁడని యెట్లు తెలియును? ఇంతకన్న నసంబద్ధముండునా? ఎవఁడేని పురుషుఁ డగపడిననే గాని మనస్సంతోషము లేదా? ఏమికోఁత యిది! ఎవఁడో అని రాముఁడెట్లు చెప్పును? **5.** తన్నే గదా రఘుమృగాంక అని సంబోధించిపలవరించినది? **6.** తనతో గోదావరీతీరమందు పలికినమాటనే గదా యిపుడు మఱల పలవరించినది? ఈవిరోధములు పంతులవారి కేల తోఁపవు? సరియైనపాఠంపుఁదెనుఁగు వ్రాసినది కనుఁడు, తెలుఁగుముద్రణము తప్పని స్వప్నేపి యను నపిశబ్దమువలనం దెలియదా? మానమేమి? వ్రాసినమూలముంబట్టి తెలుఁగుముద్రణమును దిద్దుకొనుఁడు. **7.** అవుడు—అధరమునకు ఇంతకన్న సింగారమైనపదము లేదా? కెమ్మోవి, మోవి, పెదవి యివెల్ల పాడుమాటలా? **8.** ఔడనఁగా పెదవిక్రిందిభాగము, ఔడుగఱచుట యనఁగా వీరులుకోపావేశముచేత పైపలువరుసతో క్రిందిపెదవిక్రిందిభాగమును కఱచుటగదా?—ఇట అవుడనుపదము కేవలము పనికిరానిది, అతివిరసముగానున్నది, కవితావిషముగా నున్నది. **9.** మూలములో మోవియదరుట వర్ణింపఁబడియున్నది. అదరుటచే పలవరింతయు దానిచే స్వప్నంబును సూచితములు. అదరుమోవి కుపమానముగా **10.** చంచలప్రవాళము చెప్పఁబడినది, రెంటంగలచలనమును పద్యములో గంటుకొట్టినది. అందులకు బదులు **11.** సువర్ణము వచ్చినది. ఇప్పటి కొకసువర్ణముచేతనే [సువిభ్రమ] పద్యము బరు వెక్కినది. ఇది రెండవది చేరినది; సుశోభయఁట! సువర్ణములు అంకమున కిన్నియనఁ గాని పుట కిన్ని యనిగాని ఒకక్లృప్తి యున్న మంచిది; పద్యపద్యమునకు ఇష్టమువ

స్వప్నమైనచో చూచుట కష్టముగాదా? 12. ఇది క్రొత్తపంక్తికముగాన సింహా కప్రకటము చేయదగును. అట్లోగా. క్రొత్తపంక్తికముగాన దానియందు ప్రకటం బు. అట్టిపదమయోచితముగా మార్పుగాడ చేసికొనుచుండవలయును. కేవలము ప్రత్యేకపదముగా పోయినది. 13. దాని—ఆనందబాష్పపదముతోడను ముక్తైములరా లవలె నున్నవని పరిపక్వస; ముక్తైములు రాలినా నిలుచునుగాని బాష్పములు రాలినగా నిలుచునా! అహా సొంతరాలి యెంత చేయ వెన్ననది! స్వతంత్రించివేసిన యడుగా ర్థ నెంతలియాకులోనే పడలయునా! రాల యన్న సరిపడును. రాలు బాష్పకణ ములు ముక్తైపరిముకలవలె నున్నవని భావమగును.

అనేన కర్పూరయతా కపిస్తాచ్చుత్రేభ్యస్త్రాలితమా స్తనేషు
ప్రత్యర్పితాః స్ఫుటసంచేయకాసా ముక్తాప్రభయాసూత్రేణ వినైవహారాః. రఘు.

14. "ఇంక" స్వారస్య మింకనె యెఱుంగనగును. 15. అహా, 16. ఎంత యు—ప్రా. పా.

సీత.— [కనులుదెఱచి] అయ్యో! ఎట్లుమనును? గోదావరి ఎక్కడరయె
[3] కక్కడ? ఎక్కడనల్లకలువపూవంటి యామనిచాయవాడు రాముడు? లం
1841 కాపురియెక్కడ? ఎక్కడరాముడే మనుగడగాగల సీత? [అనిమూర్ఛి ల్లినది.]

మూ.—సీతా.—[ఉన్మీల్యలోచనే] హద్ధిహద్ధి। అణ్ణారిసో మే జీఅలోఓ
గోలానఈ కహిం సా ణీలుప్పలసామలో కహిం రామో
లఙ్కాణఅరీ అ కహిం కహింఅ రామెక్కజీవిదా సీతా.

ఛాయ.— హాధిక్ హాధిక్! అన్యాదృశో మే జీవలోకః
గోదానదీ కుత్ర సా। నీలోత్పలశ్యామలః కుత్ర రామః
లఙ్కానగరీ చ కుత్ర। కుత్ర చ రామైకజీవితా సీతా.

1. ఎట్లుమనును—తెలుఁగుముద్రణములో మూ.—కహం అణ్ణారిసో జీఅలో ఓ. ఈప్రాకృతవాక్యమునకు తెలుఁగుముద్రణములో ఛాయ లేకపోయినది. అందు వలన పంతులవారు దీని కర్థము తెలియక, తర్వాతివాక్యమునుబట్టి 'ఎట్లుమనును' అని యొకతడుకు అడ్డముపెట్టినారు. ప్రాకృతవాక్యార్థము—ఏమి! ప్రాణిలోకము వేఱు విధముగానున్నది! అనఁగా, అందాక తనకు స్వప్నములో గోదావరి, రాముఁడు పుండరీకాతపత్రము వీచీచామరముగా ప్రపంచము అగపడుచుండెను. ఇపుడు అదే మియు లేక లంకాదిక మగపడుచున్నది, అని భావము. 2. పంతులవారివాక్యము "గోదావరిఎక్కడ...సీత"—మూలములో ఆర్యావృత్తముగా నున్నది. తెలుఁగు

ముద్రణములలో ఛాయకుముందు, 3. వ॥ అని ముద్రితము గానందున వీరది పద్యమని తెలియంగలేక గద్యముగాఁగొని గద్యీకరించినారు. ఆపాటి యీపాటి తెలివిగలవారికి ఛాయను చదువునప్పుడే ఇది పద్యచ్ఛాయయని పొడకట్టును. తెనిఁగించుటకై పుస్తక శల్యపరీక్షగా చదివినవారికి తెలియమి వింతగానే యున్నది. తెలియనిదానికి మసీ పూసి నేరేడుఁబండుచేసికట్టుట చమత్కారమే.

౭౬-వ పుట.

[4] క॥ తనకూఁతునైన సీతం । జనవుమెయిన్ నేఁడఁదేర్ప సమకట్టిదిదే
1845 ఘనకఠినప్రకృతికయో । తనదుశిశువునందు నేని దయయెట్లొదవున్.

మూ.—నిజా మపి సుతాం సీతాం నేయ ముద్బోధయిష్యతి
నిజేష్యపత్యే కరుణా కఠినప్రకృతేః కుతః.

1. తనకూఁతునైనసీతన్—నిజా మపి సుతామ్—పదన్ అని విభాగము సాధ్యమయినను, స్ఫురించుట సులువుగాదు. అపి శబ్దార్థమును స్ఫుటముగా చెప్పవలసినది. "తనసుతయైననుసీతన్" అని వ్రాసిన మేలు. 2. చనవుమెయిన్—చనవు లేక సమకట్టునా? చనవులేక నేఁడఁదేర్చుటకైనచో సమకట్టునా? ప్రాసపూరణము. [ఇది=భూదేవి.] 3. ఘన—దివ్యమయిన ప్రాసపూరణము.

4. తుదిని పాదభంగము. ఇట కందలక్షణము రూపఱినది. నరలు పాదాదినున్నవి. ఇదియే సులక్షణమని పంతులవారిక నేలవాదింపరు? తిమ్మకవిని అప్పకవిని తిప్పలని మఱల పెట్టరా? అయినను దిద్దిపెట్టెదను. "తనదుశిశువునందు నేని"—పంతులవారు తనదు అనురుచ్యరూపమునకై ఛందస్సును గోలుపోయినారు. "అపి మాషమషం కుర్యాచ్ఛన్దోభఙ్గం న కారయేత్." అని పెద్దలు చెప్పుదురుగదా.

మ॥ చెలికాఁడైన యశోకమానిజసఖిన్ శీఘ్రంబుగాఁ దేర్పమి
[6] ల్లిలనంబల్లవహస్తశీకరముల ల్లింపెల్లుచుం బల్లఁగన్
1851 వెలయంగంపన కంటినీటనిదిము న్నీపాదునం బోసిని
న్నలరించెంగద ప్రత్యహంబునుదయా యత్తైకచిత్తంబునన్.

మూ.—స్నిగ్ధాశోకద్రుమ నిజసఖీం తూర్ణ ముద్బోధయైనాం
సిక్త్వా సిక్త్వా కిసలయకరస్రంసినా శీకరేణ
ఏతస్యాః కిం నయనకమలస్యన్దిభి స్సాన్ద్రసాన్ద్రై
ర్బాష్పైర్వైరనుదిన మపి త్వం న సిక్తాలవాలః.

1. కలికాలప్రైరయశోకహా—ఇట్లు తెనుఁగువాఁ డెక్కడయును సంబోధింపఁడు. 2. కలికాలపా. అశోకమా, అనుట తెనుఁగు. మఱియు. 3 వాఁడు ప్రత్యయానుసారముగా అశోకుఁడా అని మహత్తునకు నెక్కుటు క్రియము. 4. ఇది—సాగరముగా లేదు. 5. పయాయప్రైకప్రేరణునకు—ఇది యొకవికారము మఱల వచ్చినది. సీత నిక్కమెప్పుడు రాముఁడనోగముచే నని వాల్మీకి జయదేవులు తెలిపిరి. అట్లుగాక ఓ, అశోకముమీఁది పయఁడేనటు! బాపురే! ఈ రహస్యము వీరి కెట్లు తెలిసినది? కలికాలసాంగ్యముచే నయిన ప్రత్యక్షదృష్టివలనం దెలిసినదా? 6. ఆహా యది భేష ప్రభావము!

వినఁదగనిదియు నీనిచే చూడుటకు నెట్లుగలుగును.—ఇది వినఁదగనిదే,
1852 సంస్కృతభాష వీరికి తెలియనందునకు మంచి లఘూదాహరణము. దీని మూలము—కథ మనాకర్ణితకేన ప్రత్యాఖ్యాత మనేన=ఏమి వినికి నశోకమే నిరాకరించినది యిది!

త్రిజట.—చెలి! అకాలముహూర్తమయిన యీ నీముఖరేఖచే నూహింను
[4] చున్నాను. ఎందుచేతననఁగా. సముజ్జ్వలమైన దానిని దేనినో చూచిన
1356 దానవని. చెలి! ఇదియిట్లే నేనిప్పుడు కలలో గోదావరియొక్క తీరం బై కొనఁబడిన యలతుంపురునీవురుచేతను, వెల్లదామరయెల్లిచేతను, గొలువంబడు నా మగనిఁ గనుఁగొంటిని.

ఈవాక్యము చదువఁగానే మూలము చూడనక్కఱలేకయే, 1. 'ఎందువలననఁగా' తప్పనియు, 'చెలి! యిట్లే' మొదలుగాఁగల వాక్యమెల్ల నీచభాషిత మనియు కూన లకుంగూడ విశదమగును. వీరికి తెలియమి వింతగానున్నది. ఎందువలననఁగా—మూ. యతః=ఏమనఁగా. శబ్దమునకు రెండర్థములున్నను సమయోచితముగా నర్థమూహింపవలయు. భోజనకాలమందు సైంధవము దెమ్మన్న గుఱ్ఱముం దెచ్చి విస్తరికడఁ బెట్టవచ్చునా? పంతులవారిమూలములో ప్రాకృతవాక్యమునకు ముందు, 2. 'నీ' యని యున్నను దాయకు ముందు 'నీ' లేదు. ఇందే నాట్యశాస్త్రము చనీచవాక్యమును త్రిజటకుం గూర్చుటకు? తప్పుఁజూపినవారిపై "నిక్కలాపయములు" అని పద్యములు పాడలేమా. అట్టివి అల్లలేమా? మఱియు నిట విశేషాంతరము—పంతులవారి మూలములో గోదావర్యాః అని ముద్రకుఁడు ఎన్నిచోట్లనో మానిన విసర్గను ఇట వేయించినాఁడు. మఱి పంతులవారికే ఉపపత్త్యనుపపత్తి విచారమేల? 3. తటాలున గోదావరియొక్క యని తెనుఁగున ముట్టించినారు. 4 కొలువఁబడుటకు కర్త యెవరని విచారించినారుగారు. గోదావరిచే అనవలయును, విసర్గను విసర్జింపవలయును. కోపపడఁగూడదు, నిర్మలావయవపద్యములు పాడఁగూడదు.

ముద్రణములలో ఛాయకుముందు, 3. ప॥ అని ముద్రితము గానందున వీరది పద్యమని తెలియంగలేక గద్యముగాఁగొని గద్యీకరించినారు. ఆపాటి యీపాటి తెలివిగలవారికి ఛాయను చదువునప్పుడే ఇది పద్యచ్ఛాయయని పొడకట్టును. తెనిఁగించుటకై స్తన శల్యపరీక్షగా చదివినవారికి తెలియమి వింతగానే యున్నది. తెలియని దానికి మనసి వ్రాసి నేరేడుఁబండుచేసి పట్టుట చమత్కారమే.

౭౬-వ పుట.

[4] క॥ తనకూఁతురైనసీతం । జనవుమెయిన్ నేఁడు దేర్పఁ జనుకట్టదదే
1845 ఘనకఠినప్రకృతికయో । తనదుఃస్థయయందు నేసి యయెడ లాఁచవున్.

మూ.—నిజా మపి సుతాం సీతాం నేయ ముద్బోధయిష్యతి
నిజేప్యపత్యే కరుణా కఠినప్రకృతేః కుతః.

1. తనకూఁతురైనసీతన్—నిజా మపి సుతాం—ఽనన్ అని విభాగము సాధ్యమయినను, స్ఫురించుట సులువుగాదు. అపి శబ్దార్థమును స్పష్టముగా చెప్పవలసినది. "తనసుతయైననుసీతన్" అని వ్రాసిన మేలు. 2. చనవుమెయిన్—చనవు లేక సమకట్టునా? చనవులేక నేఁడుదేర్పుటకై సచో సమకట్టునా? ప్రాసపూరణము. [ఇది=భూదేవి.] 3. ఘన—దివ్యమయిన ప్రాసపూరణము.

4. తుదిని పాదభంగము. ఇటు కందలక్షణము రూపఱినది. నరలు పాదాదినున్నవి. ఇదియే సులక్షణమని పంతులవారిఁక నేలవాటింపరు? తిక్కకవిని అప్పకవిని తప్పులని మఱల తిట్టరా? అయినను దిద్దిపెట్టెదను. "తనదుశిశువునందు నేని"—పంతులవారు తనదు అనురుచ్యరూపమునకై ఘంటసున్నను గోలుపోయినారు. "అపి మాషం మషం కుర్యా చ్ఛన్దోభఙ్గం న కారయేత్." అని పెద్దలు చెప్పుదురుగదా.

మ॥ చెలికాఁడైన యశోకమానిజసఖిన్ శీఘ్రంబుగాఁ దేర్చుమి
ల్లిలనంబల్లవహస్తశీకరముల ల్లించిల్లుచుం జల్లఁగన్
[6] వెలయంగండున కంటనీటినిదిము న్నీపాదునం బోసిని
1851 న్నలరించెంగడ ప్రత్యహంబునుసయా యత్యైకచిత్తంబునన్.

మూ.—స్నిగ్ధాశోకద్రుమ నిజసఖీం తూర్ణ ముద్బోధయైనాం
సిక్త్వా సిక్త్వా కిసలయకరస్రంసినా శీకరేణ
ఏతస్యాః కిం నయనకమలస్యన్దిభి స్సాన్ద్రసాన్ద్రై
ర్బాష్పోత్పీడై రనుదిన మపి త్వం న సిక్తో లవాలః.

1. చెలికాఁడైనయశోకమా—ఇట్లు తెనుఁగువాఁ డెవ్వఁడును సంబోధింపఁడు. 2. చెలికాఁడా, అశోకమా, అనుట తెనుఁగు. మఱియు, 3. కాఁడు ప్రత్యయానుసారముగా అశోకుఁడా అని మహత్త్వము చెప్పుట శ్రేయము. 4. ఇది—నాగరముగా లేదు. 5. దయాయత్తైకచిత్తంబునకు—ఇది యొకవికారము మఱల వచ్చినది. సీత నిత్యమేడ్చుట రామవియోగముచే నని వాల్మీకి జయదేవులు తలంచిరి. అట్లుగాదఁట, అశోకముమీఁది దయచేతనఁట! లాటలాట! ఈ రహస్యము వీరి కెట్లు తెలిసినది? కలికాలసాంఖ్యముచే నయిన ప్రత్యగ్దృష్టివలనం దెలిసినదా? 6. ఆహా యతి భిక్షా ప్రభావము!

వినఁదగనిదియగు దీనిచే మాటుపలు కెట్లుగలుగును.—ఇది వినఁదగనిదే,
1852 సంస్కృతభాష వీరికి తెలియనందులకు మంచి లఘూదాహరణము. దీని మూలము—కథ మనాకర్ణిత కేన ప్రత్యాఖ్యాత మనేన=ఏమి వినిపించుకోకయే నిరాకరించినది యిది!

త్రిజట.—చెలీ! అకాలమనోహరమయిన యీ నీముఖరేఖచే నూహించుచున్నాను. ఎందువలననఁగా, మనోజ్ఞమైన దానిని దేనినో చూచినదానవని. చెలీ! ఇదియిట్లే నేనిప్పుడు కలలో గోదావరియొక్క తీరంపై
[4]
1856 కొనఁబడిన యలతుంపురుసీవురుచేతను, వెల్లదామరయెల్లిచేతను, గొలువంబడు నామగనిఁ గనుఁగొంటిని.

ఈవాక్యము చదువఁగానే మూలము చూడనక్కఱలేకయే, 1. 'ఎందువలననఁగా' తప్పనియు, 'చెలీ! యిట్లే' మొదలుగాఁగల వాక్యమెల్ల సీతాభాషిత మనియు కూనలకుంగూడ విశదమగును. వీరికి తెలియమి వింతగానున్నది. ఎందువలననఁగా—మూ. యత్కిల=ఏమనఁగా. శబ్దమునకు రెండర్థములున్నను సమయోచితముగా నర్థమూహింపవలయు. భోజనకాలమందు సైంధవముం దెమ్మన్న గుఱ్ఱముందెచ్చి విస్తరి కడఁ బెట్టవచ్చునా? పంతులవారిమూలములో ప్రాకృతవాక్యమునకు ముందు, 2. 'సీ' యని యున్నను ఛాయకు ముందు 'సీ' లేదు. ఇఁక నాక్షేపణేమి ఆసీతావాక్యమును త్రిజటకుం గూర్చుటకు? తప్పుఁజూపినవారిపై "నిర్మలావయములు" అని పద్యములు పాడలేమా. అట్టివి అల్ల లేమా? మఱియు నిట విశేషాంతరము—పంతులవారి మూలములో గోదావర్యాః అని ముద్రకుఁడు ఎన్నిచోట్లనో మానిన విసర్గను ఇట వేయించినాఁడు. మఱి పంతులవారికి ఉపపత్త్యనుపపత్తి విచారమేల? 3. తటాలున గోదావరియొక్క యని తెనుఁగున మట్టించినారు. 4 కొలువఁబడుటకు కర్త యెవరని విచారించినారుగారు. గోదావరిచే అనవలయును, విసర్గను విసర్జింపవలయును. కోపపడఁగూడదు, నిర్మలావయపద్యములు పాడఁగూడదు.

సీత.—ఏది తలఁపఁబడనిదో, అదియు నీజగమునఁ గలదుగదా? రామునిమోము
[2] సుందరుం జూడని దగుచును జనకునికూఁతురు మనుచున్నది. అందువల్ల
1858 సో యీనా యనుజయిన నాపెనిమిటిచే నుపేక్షింపఁబడినదానను.

1. ఇటు ఒకవింత యేమనఁగా, “ఏది...మన్నది”—ఈ వాక్యము మూలము
లో ప్రాకృతమందు ఆర్యావృత్తముగా నున్నది. పంతులవారి తెనుఁగుముద్రణములో
పాదములు విడఁదీసి ముద్రింపలేదు. ఇఁక కవితాతత్త్వవిత్తుగారికి ఆర్య యని తెలి
యుట యెట్లు? ఆ ప్రాకృతవాక్యమును అర్థానుగుణముగా ప్రాకృతముగానే నోట
చదివినను ఆర్యయని నడలోనే తెలియును. ఇంతటి పండితులకు ప్రాకృతము అర్థాను
గుణముగా చదువఁ దెలిసియుండునా? మఱి యింక గతియేమి? వచనముగా దంచు
టయే? 2. “అందు...దానను”—అను ముక్కకు మూలము—తస్మాత్కిమనునా
జీవితేన ఉపేక్షితాస్మి ఆర్యపుత్రేణ—కావున, ఏల యీజీవితము? ఆర్యపుత్రు
నిచే నుపేక్షింపఁబడితిని. ఇది పంతులవారిమూలము, తదర్థమును. నాగరముద్రణములో
తత్ కి మనేన స్వప్నేన జీవితేన వా ఉపేక్షితాస్మి ఆర్యపుత్రేణ. అర్థము - కావు
న, ఈస్వప్నముచేనేమి ఈజీవితముచేతనేమి? [రెండును నిష్ప్రయోజనములు అని
తాత్పర్యము]. ఇందు స్వప్నముంజేర్చుట కడు సరసముగా నున్నది.

౭౭ - వ పుట.

[14] క॥ మొరసెడునందియయేనిఁ । దొరకెఱిఁగింపదననుమఱిదొలఁగన్దానే
1872 పొరసెనెమూగతనంబది । యొరులననఁగనేలదయ్యమొత్తిడియిడఁగాన్.

ఇదియు సీతావాక్యమే ప్రాకృతమూలకమే, అయినను దీనిఛాయకుముందు
ప॥ [పద్యము] అని గుర్తుండుటంబట్టి దీనిని పంతులవారు పద్యీకరించినారు. ప॥ లేని
చో గద్యీకరించి యుండరా? మూ.—ఛా.—

వాచాలేనాపి కథితా నాహం నాథస్య నూపురవరేణ
అథవా విధివిధురవశాత్తేనాపి మూకత్వం ప్రాప్తమ్.

1. ‘మఱి తొలఁగన్’, 2. ‘ఒరుల ననఁగ నేల’—య. ప్రా. యతిపూరణము
నిరర్థకము, 3. ప్రాసపూరణము మూలమందు నూపురమూకతకును విధివైధుర్యము
నకునుం జెప్పఁబడిన కార్యకారణ భావమును పోఁగొట్టినది. 4. మఱియు ఇటు నుప
న్యస్తమైన మూగతనము అసమర్థితము. 5. దైవ మొత్తిడి సీతకిడినదా, నూపుర
మున కిడినదా? 6. దైవ మొత్తిడి యిడిన నొరుల ననరా దనఁగా, అత్యాప్తమిత్ర
మైనదైవమే యిట్లు నేయఁగా ఇతరులు నేయరా, అనియర్థమా? దైవమొత్తిడియిడే
నప్పుడు ఇతరులుచేయునపకృతియు దైవప్రేరితమేగాన మూలకారణమైన దైవమునే

యనవలసినదిగాని తప్పశంవదుల నన్యులనని ప్రయోజనములేదని భావమా? మంచిది 7. యీపక్షమున నూపురము బుద్ధిపూర్వకముగానే సీత కపటారముచేసినట్లు అర్థము సిద్ధించుచున్నది. ఇది 'అనఁగనేల' అనుపదముల స్వారస్యము. 8. మూలములలో సీత నూపురముమీఁద చెప్పు మోపలేదు. అది సీతాదశను రామునికి చెప్పఁగోరినదియయైనను దానిమాటిని సీతాద్వేషి దైవము నొక్కవేసినది అని సీత తలంచినది. సీత కరుణాభరణగాని కపియా? కాన నీప్రాసపూరణము మూలకుతారమే. 9. వాచాలమన బహుభాషి. మొఱయుట యనఁగా భాషణ మగునా? 10. ఎఱిఁగింపఁటి—చెప్పినదికాదని మూ. 11. కథనము మాని ఎంతమొఱనిసను రాముఁడు వినికోనిచో నిది యేమిచేయఁగలదు? మొఱయుటచే నెఱింగించుట యెట్లు? బహుభాషణశీలమయ్యును ఈమాట చెప్పకపోయినదని నిందు. చెప్పమి విరోధము. 12. వాగ్వ్యాపారమును లెలుపుధాతువునే యిటఁ బ్రయోగింపవలసినది. మూగతనమనుట వాగ్వ్యాపారశక్త్యభావము నేగదా? 13. నూపురవరమని మూలములో నుత్కృష్టచెప్పఁబడినది. చెప్పమి నూపురదోషముగాదు దైవదోషమనుటచే. అవరత్వము, సమర్థితము. అరుంధతీ వ్యక్తము ప్రధానసంతమనియు నభిప్రాయము. కాన 14. వాగ్వ్యవహారంబునం జెప్పినను చెప్పఁగలయది యని యాశంక. పద్యములో వరము నేల త్యజించిరి! ప్రయోజనము తెలిసినను తెలియకపోయినను మూలములో నున్నదియిటనువేసిన గ్రహించువారు గ్రహింపరా? పనికిరానిమాట యని నిశ్చయించుకొని వీరు "పీఁకి" వేసినారు.

[3] క॥ ఎవఁడో పీఁడ్రాకకేశ। ప్రవరుండుమహాబలుండు ప్రాకారంబుల్
1875 నవలీలదాఁటిలంకం। బ్రవేశముం జేసె మ్రోఁతఁబడనిపిడుగనన్.

1. ఇట ప్రాకారంబుల్ + నవలీల అనియే పదములో, ప్రాకారంబుల్ + అవలీల అనుపదములను పంతులవారి వ్యాకరణముంబట్టి సంధిచేసి ప్రాకారంబున్నవలీలగావించి తర్వాత అచ్చులో ఒకనకారమట ఒకనకారమిటను ముద్రించుటయో? 2. మ్రోఁతఁబడనిపిడుగు—వీరిసొంతము. 3. మ్రోఁతలేనిపిడుగన్న నర్థముండును. 'మ్రోఁతలేక పడుపిడుగు' అన్నను అర్థము కలదు. పడక మ్రోఁతమాత్రము గలిగినపిడుగు, పడనుంబడక మ్రోఁతయు లేనిదైన పిడుగు, అని పంతులవారి సొంతకవనమున కర్థములు, రెండును రెండే. వాని కిట నర్థసంగతి యెట్లో?

ఓరోరి లంకానివాసులారా! చాలుంద్రాసముచేతను, రాక్షసరాజకుమారుఁ
[5] డక్షుఁడు పీఁడతికుపితుఁడగుచుఁదానే తదభిముఖముగ ముఖరథనుర్ధరుండ
1880 గుచునరుగుచున్నాఁడు.—

1. ఈవాక్యంబును అకంపంబును రెండును మూలములో నేపథ్యభాషితములు, సంస్కృతము. ఈగద్యలోనిది "ఓరో...చేతను" మూలములోను గద్యమే. కాని 2. "చాలుంద్రా...న్నాఁడు"—ఈభాగమెల్ల మూలములో పద్యార్థముగా నున్నది. దీనికి పూర్వార్థము పైకందంపుమూలము. ఈరెండును గలసి ఒకవసంతతిలకగా నున్నవి. అందులో ఆపూర్వార్థమునకు ముందు తెలుఁగుముద్రణములో ప॥ అని పద్యచిహ్న మున్నది. కాన దానిం బద్యీకరించినారు. ఉత్తరార్థము మొదల ప॥ అని గుర్తులేదు. 3. అటుపై పర్యవసానము చెప్పవలయునా? దానిం బంతులవారు గద్యీకరించినారు. చదువునప్పుడేనియు పద్యమని తెలియదా? ప్రాకృతము తెలియలేదు సరి, సంస్కృతముకూడ పద్యమని తెలియకపోవలయునా? 4. భయముగొల్పినది, భయముతీర్చినదియు, నగునీరెండువాక్యములును బహుకారణములచే నన్యోన్య తుల్యములు. రచనయందును ఒకటివలె నొకటి పద్యముగానుండుటయే సొంపౌ, 5. అందులోను ఒకటి పూర్వార్థముగాను రెండవది యుత్తరార్థముగాను ఉండుటయే సొంపౌ, రెండవది యిట్లు వాజ యగుటయే సొంపౌ యూహింపుఁడు.

[10] 1890 శా॥ ప్రద్యుమ్నజ్వరవేదనాపరితద్బాష్పప్రసూనిక్షోభ్యమా
ణద్యుస్త్రీకుచకుమ్భకుంకుమరజోన్యస్తాపరాధోజ్జ్వలం
బుద్యద్దిగ్గజదంతదంతశిఖరప్రోల్లేఖవిఖ్యాపిత
ప్రద్యోతోరుజగజ్జయంబిదియెనావక్షంబునిగ్గోరెడున్.

1. మదనజ్వరమెవరికి? స్వర్గస్త్రీలకా? 2. బాష్పము లెవరివి? స్వర్గస్త్రీలవా? పూర్వార్థమునకీ యర్థము సహజముగా వచ్చుచున్నది.—స్వర్గాంగనలు [భర్తృవియోగమొంది] మదనవేదనచే నేడువగా వారియశ్రువులచే వారికుచములఁ గుంకుమ కరఁగి పోయెననియు. వారియాకష్టమునకు కారణము, అనఁగా, వారిమీఁద ఆయపరాధము చేసినది, రావణునియుర మనియు.—ఇది రావణునికరవాలమునకుఁ బొసంగునేగాని యురమునకుఁ బొసంగదు, కాన నీయర్థ మసంగతము. 3. పద్యభంగిలో క్షోభ్యమాణ మేది? రజస్సు గావలయు. రజస్సు వారికుచములదేగాన, బాష్పములు వారివేగావలయును, కాన కందర్పజ్వరము వారిదే గావలయును. ఇది యసంగతమైనది. క్షోభ్యమాణము రావణునియురమం దంటుకొన్న స్వర్యోషాకుచకుంకుమరజ మందము. 4. అది యేని తా నున్నప్పుడు పెట్టనియపరాధము క్షోభ్యమాణమై పెట్టునా? 5. అట్లేని క్షోభ్యమాణము అపరాధ మందము. ఎక్కడిదా యపరాధము? రజస్సుచేఁ గలిగినది. ఆరజము ధరించుట అనఁగా సురాంగనలను హరించుట యపరాధమని రావణుఁడొప్పుకొనునా? 6. ఆరజము ధరించుట అనఁగా

వారింగామించుట, సీతవిషయమున నపరాధమే, సీతవిషయమై తపేకపరాయణుఁడు గానుండవలసినదిగదా యని టీకచేయుటము. అపక్షమున మందోదరింగామించుట సీతవిషయమున నపరాధముగాదా ? మందోదరీకుచ కుంకుమముం గూడ నిందు మొత్తముచేయవలదా ? కాన అపరాధంబును ఔత్సుక్యమాణము గాదు. కాన పూర్వార్ధమున్ని భంగులను అసంగతార్థమే, మాటలప్రోవు. ఇంతయసంగతిచేత నేనియు అచ్చు తప్పులను శంకింపక తాత్పర్యము గనలేక ముక్కలుముక్కలుగా తప్పులతడుకను తెనిఁగించుకొన్నారు. 7. మదనజ్వరము సీతకై రావణునికిఁ గలిగినది, ఔత్సుక్యమాణము ఇతని హృదయము.—

కన్దర్పజ్వరవేదనాపరిగత ద్వాక్షస్స్వను త్సుక్షితం
స్వర్గస్త్రీకుచకుమ్భకుఙ్కుమరజై స్సైయాపరాశోజ్జ్వలమ్
ఏతత్త్వాం సురదన్తిదన్తశిఖరోల్లేఖాఙ్కవిఖ్యాపిత
ప్రస్ఫూర్జచ్చతురస్తవిశ్వవిజయం వక్షస్స్థలం యాచతే.

ఇదిగో నావక్షస్స్థలము నీకై నన్ను మదనుఁడువెట్టు బాములచే నాయేడ్చు కన్నీటివెల్లిచేఁ గడుగఁబడినది. బందీకృతసురసుందరీ కుచకుంభకుంకుమమును కౌఁగిలింతలందు దొంగిలి ఆదొంగసొత్తును దాల్చి దానిచే ప్రకటమయిన యాదొంగతనపునేరముచే వెలుగొందుచున్నట్టిది, మఱియు దిగ్గజములకోరలకొనలు దున్నినగంట్లే నాసర్వజగజ్జయమునకు విఖ్యాపనశాసనలేఖముగా ధరించియున్నట్టిది. అట్టియీ నావక్షస్స్థలము నిన్ను [నీవు కావలయునని, నిన్ను ధరింపవలయునని] కోరుచున్నది.—అనియర్థము. ఇటు సీతమీఁద రావణునికిఁ గలకామాతిశయము, సురాంగనాసంగి యని యతనిసౌభాగ్యాతిశయము, వారికన్నను సీతయందుఁ గలయాదరాతిశయము, అతనింగూడుటచే సీతకు రామాదులవలన నేమియు భయముండదని యతనివిక్రమాతిశయమును, అట్టివానియనునయమును గ్రహించుట మంచిదని సూచనయు రావణవాక్యాశయము. 8. ఔత్సుక్యమ్మని భిన్నపదముగా విడఁదీసికొనక తడుకును నమ్ముకొని కలిపి దంచినఫల మీరసాభాసమని యెఱుంగఁదగును.— 9. ప్రద్యుమ్న— పంతులవారికి ప్రాసార్థము మంచివాఁడే దొరకినాఁడుగాని. రావణునికాలములో నితఁడు లేఁడు, మూఁడవతారములే యెడము. కృష్ణపుత్త్రుఁడుగదా యితఁడు. 10. గజదంతియఁట !—ఇప్పటికి శ్రుతి ముదిరి చక్కఁగా రాగానఁబడినది. హిందు వద్గిరి పర్వతపుమెట్టకొండ మలదిబ్బకవనముగా పరిణమించినది. ఆహాహా ! చెకుము కిశాస్త్రిజోస్యము ! అక్షరము తప్పదాయెఁగదా ! పంతులవారికి పేరిగానిపై కినుక న్యాయ్యముగాదు. గజదంతికవికి అట్టినరమానవకవియైన పేరిగాఁడు అచ్చరకోట్లు గావు అచ్చరనిబ్బరా లిచ్చివేయఁడా ! ఇం కొకఁడు ఈరసమును మెచ్చఁగలఁడా !

౭౮ - వ పుట.

చ॥ నఱుకుకొనంగమున్నుమఱినాతలలుద్భవమొందిమ్రొక్కఁన
[9] 1899 కఁఱటిమెడవానికేనినతికైదశమంబదివంగదద్దినా
నెఱితలయిద్దిమ్రొక్కుచునునీకమలాంఘ్రులకోనిజానకి
కొఱలఁగనిన్నుఁగోరుఁగడుఁగూర్మినిగొప్పతనంబుగాంచవే.

1. ఈదశమశిరము ఏల వంగలేదు? మెడవాయువా? 2. ఇది యుద్భవమొందినదా లేదా? 3. నఱుకుకొనినతలలు మఱల ఉద్భవమొందిన వెట్లు? 4. ఈదశమము నఱుకుకొన్నదా, నఱుకుకొననిదా? దశమమువంగలేదనఁగా తొమ్మిది వంగిన వని యర్థమైనదేగాని ఇది నఱికినది కాదని. ఉద్భవమొందినది గాదని అర్థముగాదు. 5. కఱిమెడవానికేని వంగదన్న విశేష మేమి? హరికి వంగినదా? లేక, హరునికి ప్రసక్తిగల్గియు వంగలేదా?

మూ.—యత్సంతుష్టపతే పురా పురభిద శ్ఛేదోత్సవచ్ఛేదినా
న క్రోధాదనమన్నవోద్గతశిరశ్రేణౌ నమస్యామపి
ఏతత్తద్దశమం శిరో మమ నమత్త్వత్పాదపాథోజయో
రవ్యాజం మిథిలేన్ద్రపుత్త్రి భవతీం ప్రేమాతురం యాచతే.

పూర్వము నేను నాతలలు ఖండించి శివపాదములను వానితో పూజించినప్పుడు, తొమ్మిది తలలు ఖండితములై యీపదియవతలమాత్రము శేషిల్లి యుండఁగా, శివుఁడు నాభక్తికి మెచ్చి నాకు మఱల ఆతొమ్మిదితలలు ఉద్భవిల్లునట్లు చేయఁగా, ఆక్రొత్తతలలవరుస శివునికి ప్రణమిల్లుచున్నప్పటికిని, ఈనాదశమశిరము తన ఛేదనోత్సవమునకు భంగముకలిగించినాఁ డన్నకోపముచేత ఆయనకు నమస్కారము చేయదాయెను. అట్టి యీనాదశమశిరము ఇపుడు ఓమిథిలేంద్రపుత్త్రి నీపాద రాజీవములకు నిష్కపటముగాఁ బ్రణమిల్లి, ఆతురమై నిన్ను ప్రేమను యాచించుచున్నది. ఈయర్థవృష్టి పద్యచ్ఛత్త్రిసంధన్నులమీఁది కేమయిన చినుకునో కనుఁడు.

6. నతికై వంగదు—నతి=వంగుట. నతి నేయదు, లేక, వంగదు, అనుట సరి. 7. కమలాంఘ్రులు—తప్పుసమాసము. బింబాధరాది కతిపయ సమాసవిశేషములకు వామనాదులు గతి చెప్పినమాత్రాన విశృంఖలముగా తాదృశసమాసఘటన విద్వత్సమ్మతము గానేరదు. 8. కొఱలఁగ—ప్రా. 9. గొప్పతనంబు గాంచవే—ఈమాట చెంచితపాటుసరణిం బురణించుచున్నది. "నన్ను పెండ్లాడవే చెంచీత నీకు బహువున్నె ముంటదే చెంచీత"—ఈపిప్పి అమూలకము.

సీత.— తే॥ అపుడునినుఁగాంచులంకేశునవనితనయ
[5] 1904 రావ.— వేఁడెదోకాలమేటికివేఁడెదీవు
దానిఁదెల్పుముపేఁడెదియేనిఁజేయు
[ఇటు రావణవాక్యశేషము వసంతతిలకముగానున్నది.]
సీత.— వెలఁగునేనిఖద్యోతరుచినిజలజిని.

ఇటు మూలములో సీతాభాషితములు రెండును అర్ధమర్ధముగా నొకయనుష్టుప్పుగాను రావణుని గీతపాదములు రెండును చిన్న గద్యవాక్యముగాను, వాని కడమవాక్యము వసంతతిలకగాను ఉన్నది. 1. వీరు రావణగద్యమునకు గీతము పెట్టనేల, పెట్టిరిపో, 2. ఒకపాదము శేషించియుండఁగా ఆఛందస్సును అతనిచే మాన్పింపనేల? సీతవాక్యము గీతములోనే ముగియవలయునని నియమమేని, 3. ఇతఁడు పద్యము ముగించి పద్యమారంభింపవలయునను నియమ మక్కఱలేదా? ఇతఁడు గీతము ముగించి వసంతతిలకపాదములు మూఁడు చెప్పిన, సీత తదీయచతుర్థపాదమున నుత్తరమీయరాదా? ఇరువురికిని ఏకవృత్తము కూడదేని వీనికి 4. ఆమెగీత మేల పెట్టవలయును? సీతకు చిన్నవృత్తమే పెట్టి అర్ధమర్ధముగానే ముగింపరాదా, 5. రావణగద్యపద్యములు గద్యపద్యములుగానే యుంపరాదా. మూలాతిక్రమణముచేత నిట అంశము చెడినది.

౮౯ - వ పుట.

రావ.— ఈచంద్రహాసాసి... కాలవ్యాళము. కావున..... రావణభుజాశ్లేషభేషజమును గ్రహింపుము.

సీత.— శా॥ ఓరీరాక్షసమానుమానుముఱకీయోజంగడుంబ్రేలెడే
[8] 1912 మారానాపగుకంఠసీమనెవఁడేనంటుండొరుండెవ్వఁడున్
శ్రీరామోరుభుజాసితోత్పలవనశ్రీధామదామంబునన్
క్రూరాత్ముండగునీకృపాణముననేన్ గోల్కొందుమంచేటికిన్.

రావ.— అయముదీర్ణః కరవాలకాలభుజఙ్గస్తదిదానీమేవ రావణభుజాశ్లేషభేషజ మనుజానీహి.

సీత.— విరమ విరమ రక్షః కిం ముధా జల్పితేన
స్పృశతి న హి మదీయాం కణ్ఠసీమాన మన్యః
రఘుపతిభుజదణ్డాదుత్పలశ్యామకాన్తే
ర్దశముఖ భవదీయాన్నిష్కృపాద్వా కృపాణాత్.

చాలింపు చాలింపుము సోఁకా, అనృతములు ప్రేలి యేమి ప్రయోజనము? ఉత్పలశ్యామకాంతియైన రామభుజదండమేని, నిష్కరుణమైన నీఖడ్గమేనియుఁ దక్క వేఱొండు నాకంఠసీమను దాఁకనేరదు.—అనియర్థము. అనఁగా నాకంఠమునకు నీకృపాణము తగులఁగలదుగాని నీభుజము తగులనేరదనిభావము. పంతులవారి సాహిత్యహీనతకు మంచియుదాహరణము. రావణుఁడు చంద్రహాసము పామనియు, ఆపాముసు చేరనీయనిమందు తనభుజాశ్లేషమనియు సీతకుఁ జెప్పినాఁడు. ఆమె తనకు వేఱువ్యాధియున్నట్లును అది రామభుజ రావణకృపాణముల నొకటిచే శమిల్లునట్లును, మాత్రలు కషాయములు ఏమియు అక్కఱలేనట్లును చెప్పినది. 1. ఇది చెవిటిదాని యుత్తరముగా నున్నది.— 2. ఓరిరాక్షస—మూలములో రక్షః అని నపుంసక లింగశబ్దముచే సంబోధించినది. ఆసంబుద్ధి శ్రీరామునిముందఱ నీవు నిస్సారుఁడవని తిరస్కారమును సూచించుచున్నది. 3. ఒరుండు.—మూలములో అన్యః, అన్య శబ్దయోగముచే భుజదండకృపాణములకు పంచమి వచ్చినది. భుజదండ కృపాణాన్యతరము దక్క నేఱొండు తాఁక దని యర్థము. ఆపంచమియేలవచ్చినదో పంతులవారు గ్రహింపలేదు. 4. ఒరుండు అను మహాద్రూపము సరిగాదు. 5. అన్యః అను పుల్లింగము పురుషపరముగాదు. దండకృపాణముల పుల్లింగమునుబట్టి యిటను వచ్చినది. రావణబాహునిరాసపరము. వేఱొకటి [అనఁగా నీబాహువు] అని ప్రకృత తాత్పర్యము. 6. క్రూరాత్ముండగు నీకృపాణమున—మూ.—భవదీయాత్ నిష్కృపాత్ కృపాణాత్—దీనివలన రావణుఁడు క్రూరాత్ముఁ డని శబ్దార్థము లభింపదు. 7. భవతో నిష్కృపస్య కృపాణాత్—అనియున్ననెట్లో అట్లు వీరు తెనిఁగించిరి. భవదీయ యన్న భవతః అనునర్థము వచ్చుట కలుగుగాన ఆభ్రమచేత నిట్లయినది. జయదేవుఁడు ఖడ్గమునకు చెప్పిన క్రూరతను ఈయన రావణునికిఁ జెప్పి కవనమును వనము నేయనేల? ఈరెంటఁ నేది కవనమో భవభూతి చెప్పుచున్నాఁడు వినుఁడు:—

రే హస్త దక్షిణ మృతస్య శిశో ర్ద్విజస్య
జీవాతవే విసృజ శూద్రమునౌ కృపాణమ్
రామస్య బాహు రసి నిర్భరగర్భఖిన్న
సీతావివాసనపటోః కరుణా కుత స్తే.

నిష్కరుణతను బాహువునకుం జెప్పెనుగాని రామునికిఁ జెప్పలేదు. కవితారసమెచటఁగలదో!

ఓరక్షోధమ మానుమాను ముఱికీయోజం గదుం ప్రేలెదే
యోరా! నాదగుకంఠమొందెదియుఁ దానంటంగ రాఁజాలునే!

శ్రీరామోరుభుజంబు నీలజలజశ్రీధాముకం బొక్కఁడుఁ
గ్రూరాత్మంబగు నీకృపాణలత యొక్కొండిద్దియుం దక్కఁగాఁ.

8. మూలములో ఉత్పలశ్యామకాన్తేః అను విశేషణము కృపాణమునకుంగూడఁ జెల్లును. పంతులవారు దానిం గనలేదు.

"కరవాలకాలభుజగః."

"పార్శ్వభూమినభీరుభటకదంబకరాళహేతిచ్ఛటాచ్ఛాయలిరులుకొనఁగ."

"కీర్తింప్రసూతేధవళాంశ్యామాతవకృపాణికా."—చంద్రా.

"బాహుసౌధక్రీడఁబరఁగుపంచవలంతితొయ్యలినిడుపకస్తూరిబొట్టు...

నరసవిభుకృష్ణరాయభూనాథచంద్రుచేతననిలోనమించుకౌక్షేయకంబు."

"నిస్త్రింశోయంసజలజలదవ్యోమసంకాశనీలః."—ముద్రా.

[పాండిత్యపరమావధి.]

[4] తే॥చంద్రహాసమ శ్రీరామచంద్రవిరహ। హరిభవాస్మత్తనూతాపమార్పుమీవు

1916 కాంతిజితశుక్తిభవచూర్ణకమవుదాల్తు। ధారచేతనుశీతలవారినార.

మూ.—చన్ద్రహాస హర మే తనుతాపం। రామచన్ద్రవిరహానలజాతమ్

త్వం హి కాన్తిజితమౌక్తికచూర్ణం। ధారయా వహసి శీతల మమ్భః.

1. పంతులవారు కాంతిజితమౌక్తికచూర్ణమును చంద్రహాసమునకు విశేషణముగా గ్రహించినారు. చంద్రహాసము పుల్లింగమనియు నపుంసకలింగముగాదనియు నెఱుంగరైరి. 2. కాంతిజితాది అంభస్సునకు విశేషణము. తాపమార్ప జలముగ్రహించినప్పుడు ఆజలమునకు స్వచ్ఛతా శీతలతాది మనోహరగుణంబులు ఉన్నచో ఫలము గలదుగాని, ఆజలమునకు ప్రభవమైనకొండయొక్క గుండ్లు ఎంత యెత్తైన నేమి? తెలుఁగుముద్రణములో "చూర్ణః" అనియున్నదేమో అని శంకింపవలదు. అందులో "చూర్ణం" అనియేయున్నది. ఇంకొకచో నీచంద్రహాసమునకు 3. మౌక్తికవ్యక్తహాసః అనివిశేషణమున్నది. ఇదే మౌక్తికచూర్ణవర్ణమేని దీన ముత్తెములు ఎట్లు అగపడును! కాన నిట నీయుపమను దీనికి చేర్చుట సరిగాదు. "ఉత్పలశ్యామకాన్తే ర్దశముఖభవదీయా న్నిష్కృపాద్వాకృపాణాత్" అని ఇది ఇందీవరకాంతియని ఏతత్పూర్వశ్లోకమం దున్నది. అదియు నిట విరోధించును. చంద్రహాసశబ్దలింగమునుగూర్చి దూరప్రయాణములు పంతులవారు చేయ నక్కఱలేదు. ఈగ్రంథమందే ఆశబ్దము నాలుగుమార్లు వచ్చియున్నది. నాలుగుమార్లును పుల్లింగముగానే యున్నది. ఆస్ఫూర్తియేని యున్నచో నిచట వీరికి సందేహమేని కలుగదా! "తదయం చన్ద్రహాస ఏవ మే బలా దానేష్యతి." "పశ్య అయమసౌ మే!...చన్ద్రహాసః." "భిన్నస్వర్గేభకుమ్భస్థల

బహుళగళన్మౌక్తికవ్యక్తహాసః । కస్యాక్రీడత్కరాగ్రే గ్రైఢశపతియశశ్చన్ద్రహాచన్ద్రహాసః." "ఆకర్ణిత స్తవదశాననబాహుదణ్డ శ్రీఖణ్డకాననఫణీవనచన్ద్రహాసః." సంస్కృతమునకును వీరికిని చాలదూరమనుటకు ఈలింగజ్ఞానాభావనిదర్శన మొక్కటి చాలదా? 4. హరి—ఇటనిహతార్థతాదోషము. "నిహతార్థత్వముభయార్థస్య శబ్దస్యాప్రసిద్ధేర్థే ప్రయోగః। యథా। యమునాశమ్బర మమ్బరం వ్యతానీత్ । శమ్బరశబ్దో దైత్యే ప్రసిద్ధ ఇహ తు జలే నిహతార్థః." అని సాహిత్యదర్పణము. ఇట్లు దిద్దుఁడు.

చంద్రహాసమ శ్రీరామచంద్రవిరహ । వహ్నిజాతమునాడు తాపంబు నార్ప
కాంతిజితశుక్తిభవచూర్ణకమగువారిఁ । దాల్తు వీవు సుశీతంబు ధారచేత.

[కవిహృదయము నెఱుఁగమి.]

శా॥ కఱచుంగట్టడి సైంహికేయుఁడు శశింగ్రౌర్యంబునం గోరలన్
[8] నెఱిమంటన్దవవహ్ని గాల్చెడు నుజన్నే గంధపుం జెట్టునున్
1924 మొఱకౌ వీఱిఁడి ద్రెంచు నుత్పలసరంబున్ సౌరభోపేతమున్
బెఱుకుం బద్మిని మత్తహస్తి పరహానిం జేయు దుష్టుం డహా.

మూ.—చాన్ద్రీం లేఖాం దశతి దశనై ర్దారుణైః సైంహికేయః
నవ్యాం వల్లీం దవదహనక శ్చాన్దనీం దన్దహీతి
అభ్యున్మత్తః కవలయమయీ మ్మాలికా మాలునీతే
మాలా దున్మాలయతి నళినీం దుష్టహస్తీ కరేణ.

రాముఁడు వక్త. ఇందు కవి ప్రయత్నపూర్వకముగా రావణోపమానములను రాహుదావాగ్న్యున్మత్తదుష్టహస్తులను పుల్లింగశబ్దములచేతను సీతోపమానములను చంద్రలేఖా, చందనవల్లీ, కువలయమాలా పద్మినులను స్త్రీలింగశబ్దములచేతను వచించినాఁడు. అతఁడు పడ్డదెల్ల వ్యర్థప్రయాసమేనా? కవిహృదయము కవితాసౌభాగ్యము నెఱుంగని మనకవితాతత్త్వవిత్తుగారు సీతోపమానములను పుల్లింగంబులను అమహత్తునుం జేసి [1. శశి, 2. సరంబు—పుల్లింగములు 3. గంధపుం జెట్టు—అమహత్తు] ఆసౌభాగ్యమును రూపుమాపినారు. 4. మఱియు, సీతను చంపుచున్నాఁడు రావణుఁడని పరితపించుట రామహృదయముగాని, దుష్టులు పరహానిచేయుదురని కలువాయివేదాంతములు పలుకుటగాదు. 5. కాన "పరహా...డహా" యనుసొంతకవనము ప్రకృతవిరుద్ధము. 6. ఉన్మత్తుఁడు దుష్టుఁడా? 7. చన్నే—ఈయేడ్పిటనేల? 8. గంధపుంజెట్టు.—సంస్కృతమయిన గంధశబ్దమునే వీరు చందనపరముగా ప్రయోగించుట కిది రెండవయుదాహరణము. [మూ. ౫౦ - పుట చూడుఁడు.]

చ॥ కువలయదామశోభనిదిగో పచరించుఁగృపాణమియ్యిలా
[5] భవగళమందు నిందున నెప్రబ్బెడుఁజీఁకటినల్లఁజూడఁగాఁ
1929 దవదనుకై వడిన్ జలధిఁదానెమునింగియుగంబు సర్వమున్
సవచెడిదిర్దిరందిరుగుసంస్కృతిదప్పెడునిష్ఠునాకహా.

ఇటు రాముఁడు వక్త. దీనికై పంతులవారికి దొరకినమూలము:—

రుధిరకరుణస్ఫీతం స్ఫీతం తమః పరిజృమ్భతే
జలధిసలిలే మగ్నం సర్వం యుగం పరివర్తతే
కువలయదళస్రక్సంశ్లేషోసవైకపదేపదం
యదయయమదయస్సదాకణ్ఠేకరోతికృపాణకః.

ఇందు 1. సంశ్లేషోసవై, అనుసంధిదోషంబును, 2. సదాయనుగణదోషము ను ఆర్షములని తలంచిరేమో? పంతులవారు దీనికి చేసినయర్థసమన్వయము:— కువలయదళస్రక్సంశ్లేషః = కువలయదామశోభన్, ఏకపదే = ఇదిగో, సోయంవాక్య పాణకః = కృపాణము, సీతా [సదా] కణ్ఠే = ఇయ్యిలాభవగళమందు, పదంకరోతి = పచరించున్. యత్ = ఇందుననే, రుధిరకరుణస్ఫీతం తమః = చీఁకటినల్లన్, పరిజృమ్భతే = ప్రబ్బెడున్, స్ఫీతమ్ అదయః = చూడఁగాఁదగదు అనుకై వడిన్, జలధిసలిలే = జలధిన్, మగ్నమ్ = తానెమునింగి, సర్వంయుగమ్ = యుగంబుసర్వమున్, పరివర్తతే = సవచెడిదిర్దిరందిరుగు, ం = సంస్కృతిదప్పెడునాకునిష్ఠహా. ఈయసంబద్ధ పలాపమును ఆర్షమనియెంచక విద్వాంసులచేత దిద్దించియున్న నెట్టులగుననఁగా!
—[నాగరముద్రణము.]

విధి రకరుణః స్ఫీతం స్ఫీతం తమః పరిజృమ్భతే
జలధిసలిలే మగ్నం విశ్వం యుగం పరివర్తతే.
కువలయదళస్రక్సంశ్లేషత్సవైకపదే పదం
య దయ మదయ స్సీతాకణ్ఠే కరోతి కృపాణకః.

దైవము దయలేనిది, అతివిస్తారము చీఁకటి వ్యాపించుచున్నది, లోకము స ముద్రజలములో మునిఁగినది, యుగము మాఱుచున్నది, ఎందుచేత ననఁగా,—కలు వరేకులదండను దాల్చుటయనుపండువునకు ముఖ్యాస్పదమైన సీతాకంఠమందు ఈక త్తి కనికరములేనిది అడుగిడుచున్నది గావున. రసమునకును పద్యమునకును ఏమేని సంబంధము కలదా?

3. పరివర్తనమనఁగా నిట దిర్దిరందిరుగుటగాదు, యుగము కాలము తిరుగును గాని దిర్దిరనెట్లుదిరుగును. "యుగశతపరివర్తా నేవ మన్యోన్యకృత్యై ర్నయత

ముభయలోకానుగ్రహశ్లాఘనీయైః." దిర్దిరం దిరుగుట స్థూలపదార్థములకు చెప్పందగును, "ధరణీచక్రము దిర్దిరందిరిగెఁ బాతాళంబు ఘూర్ణిల్లె." 4. యుగము కాలరూపము సముద్రములో మునుంగుటెట్లు? సర్వ మసంగతమే.—ఇందు 5. లఘువు మీఁద వప్రాసముగాన తవదు వచ్చినది, సరియే, ఇదిగో ద్రుతప్రకృతికముగదా పచరించుతోడిసంహితలో ద్రుతకార్యము రాలేదేమి? ద్రుతప్రకృతికము కాదని వాదింతురేమో, ఆచమత్కారము చూతము.

౮౦ - వ పుట.

సీత.—...చంద్రహాసమువాదరచేతఁ దొలంగింపఁబడితినో.—మూ. చన్ద్ర
1930 హాసధారయా పథేరితాస్మి= చంద్రహాసమువాదరచేత తిరస్కరింపఁబడితినో, అనఁగా చంద్రహాసము నన్నుఁనఱుకక వదలివేసెనో;—సీత మృతిం గోరుచున్నదై చంద్రహాసము తన్ను నఱుకక వదలినందులకు చింతిల్లుట యిది. కాన తొలఁగింపఁబడితినో అనుట కేవలవిరుద్ధము, తొలగింపఁబడనయితినో అన్న వివక్షితార్థము వచ్చును, తొలఁగించుట భూలోకమునుండి యని యర్థసిద్ధ మగును.

[9] సీత:—దీనిచేనేమి? అందాక, ప్రోవయిన నిప్పులకుప్పనువలె నామేనిని
1939 చల్లఁగఁజేయుచున్నాను.

మూ.— కిమనేనతావ దుపనయ దహనపుఞ్జం యథా శీతలయామి ఇమాన్యఙ్గాని. దీనికిపంతులవారి యర్థము.—కిమనేన = దీనిచేతనేమి? 1. తావత్ = అందాక, 2. ఉపనయ = ప్రోవయిన, 3. దహనపుఞ్జం యథా = నిప్పులకుప్పనువలె ఇమాన్యఙ్గాని = నామేనిని, శీతలయామి = చల్లఁజేయుచున్నాను. ఇందు, యథాశబ్దమును దహనపుంజముతో చేర్చినవింత యటుండఁగా ఉపనయశబ్దమునకు ప్రోవు నర్థము నేయుట కడు నాశ్చర్యముగా నున్నది. 4. ఉపనయ = తెమ్ము, దగ్గఱ చేర్పుము. ఉపపూర్వకము నీధాతువు, లోణ్మధ్యమపురుషైకవచనాంతము. 5. యథాశీతలయామీ మాన్యఙ్గాని = ఈయవయవములను నేనుచల్లఁ జేసికొనుటకుఁగాను. యథాశబ్దమున కీయర్థమునం ప్రమాణము— "దర్శయ తం చౌరసింహం యథా వ్యాపాదయామి" పంచతంత్రము. మఱి యిం దింక నొకవిశేష మేమనఁగా, పంతులవా రాంధ్రీకరించినది తప్పుఛాయ. తన్మూలప్రాకృత మిట్లున్నది:—కిం ఇమిణా తా ఉవణేహి మే దహణపుంజఅం జహ సీదలేమి ఇమాఇ అంగాఇ. దీనికిసరియైనఛాయ:—కి మనేన. త దుపనయ మే దహనపుఞ్జకం యథా శీతలయామిమా న్యఙ్గాని. 6. ఇందు తావత్తునకు బదులు తత్తున్నది, 7. ఉపనయను సమాసమున జొరనీయక దానివెంబడి మే యొకటి యున్నది. తత్ = కావున, మే = నాకు.

ఇపుడు ఉపనయకు సరియైన యర్థము తెలియకపోయినను, ప్రోవర్థముగా భ్రమసినవారు, ఓ ప్రోవా యని చెప్పుకోవలసినదేగాని, ప్రోవయిన యని చెప్పుకొనుట సాధ్యముగాదుగదా. మఱియు, 8. పంతులవారివాక్యమునకేని వారన్వయించిన ప్రకారము తన్మూలమయిన ఛాయకేని నిప్పునంబడెద నని యర్థము కాలేదుగదా: తచ్ఛ్రవణమాత్రాన త్రిజట 'పాపము, శమిల్లుత' అని [రెండుమార్లు] పలుకనేల? 9. 'అపుణ్యము నుదాహరించుచున్నా'నని యు నుడువ నేల? మూలాను గుణమైనను కాకపోయినను వ్రాసినవ్రాఁత ముందువెనుకలకు సమరసపడవలదా? సీత మఱల "నిప్పుదెమ్ము నాకోర్కిం దీర్చికొనియెద నని దీనికి మూఁడవవాక్యమున నడుగుచున్నది. దానిచేత అగ్నిప్రవేశమే యిటనుం జెప్పఁబడిన దనుట స్పష్టము. లోక్టే తెలియదు, ప్రాకృతము పెద్దనున్న; ఇట్టి యాంధ్రీకరణ సాహసికులగతి యింతకన్న నేమగును?

పనికిరాని పద్యము. యతిసు.

[3] క॥ హిమకర్షచియుతమరకత । సుమణిమయమనోజ్ఞపట్టసుందరమందున్
1942 సమలయజరసమునందు । న్రమణునియెదయందణఁతువిరహతాపంబున్.

త్రిజట వక్త్రి. 1. సుమణి—ఈ సు ఏల దాపరించినది! మరకతమణితృణగ్రాహి యందురు. ఆతృణమే యీసు. ఇది యస్థానమున నెంత యసహ్యమో, అలవాటయిన పదములలోఁ జొప్పించిచూడుఁడు, తెలియును. భోజసురాజు, సుకాళిదాసునకు రాజ్యమిచ్చెను. జనకసుభూపతి సద్దశరథసుమహారాజుతో వియ్యమందెను. ఇటుసద్వటసువృక్షము సుమేఘసుమండలముం దాఁకుచున్నది. ఇత్యాదులెంతయసహ్యములో మరకతసుమణియు నంతయసహ్యము. 2. మనోజ్ఞమైన పట్టమువలె సుందరమఁట! "సున్దరం రుచిరం చారు సుషమం సాధు శోభనం। కాన్తం మనోరమం రుచ్యం మనోజ్ఞం మఞ్జు మఞ్జులమ్," అమరము. మనోజ్ఞము=సుందరము. ఈరచన, నీయశస్సు తెల్లనిగంగవలె తెల్లనిది, నీకత్తి నల్లని యమునవలె నల్లనిది, అన్నట్లున్నది; స్వానందింపుఁడు. 3. రమణునియెదయందు—రమణుఁడు అనఁగా మనోజ్ఞుండును. రావణుఁడు మనోజ్ఞుఁడు గాఁడా? ఏల నిప్పులో పడెదవు రావణు సేవించి సుఖముండుము, అని త్రిజటాభిప్రాయమా? ఎంతపనికిమాలినపదము పడినది! మూ. రామ అనియున్నది. ఎట్లుపాడైనదో కనుఁడు.

హిమకరకిరణకరమ్బిత । మరకతమయపీనపట్టకప్రతిమే
అవిరళమలయజసరసే । రామోరసి తాప మపహరసి.

౮౧-వ పుట.

తే॥ అయ్యోయయ్యోయశోకమిదయ్యనయ్యెఁ
[5] గాసశోకంబు నాదుభాగ్యంబుకతన
1947 రామవిధివైధురియున్నఁటయేమియూహ
నేయఁగానీదుదైవంబుచెయిదికడిఁది.

మూ.— అయే కథ మశోకోపి మమాయం శోకతాం గతః
కిన్నోపపాదయే ద్వత్స రామస్య విధివైధురీ.

1. అయ్యోయయ్యో — మూలములో నింత యేడ్పులేదు. 2. అశోకమిదయ్యు— అశోకమయ్యె నిది, అనియేని, ఇది యశోకమయ్యె, ననియేని యున్న మేలు. 3. సశోకంబు—మూలములో శోకతా మనియున్నది. వీరు చేసినమార్పులో విరుద్ధార్థ మయినది. సశోక మనఁగా దుఃఖపడుచున్న దర్థము గాని దుఃఖ మిడునది యర్థము గాదు.

రక్త స్త్వం నవపల్లవై రహమపి శ్లాఘ్యైః ప్రియాయా గుణైః
త్వా మాయాన్తి శిలీముఖాః స్మరధను ర్ముక్తా స్తథా మామపి
కాన్తాపాదతలాహతి స్తవ ముదే తద్వన్మమా ప్యావయోః
సర్వం తుల్య మశోక కేవల మహం ధాత్రా సశోకః కృతః.

4. ఊహ నేయఁగా నీదు—ఊహ నేయించినమాత్రాన విధియొక్క క్రౌర్యాతిశయ మేర్పడదు. విపరీతంబులఁబుట్టించిన నేర్పడును. కాన నోపపాదయేత్ అనుపాఠమున కేని నసంభావయేత్ అనుపాఠమున కేని, (దేనిని) ఉపపన్నము సేయదు, సంభవింపఁజేయదు, అనియే యర్థము చెప్పుటసరి;—ఊహను చెప్పుట సరి గాదు. 5. విధివైధురి...నీదు అనువాక్యమున వచ్చినయర్థమే మఱల దైవముచెయిది కడిఁది యని వచించుట పునరుక్తిదోషగ్రస్తంబగు చచ్చుడుపాద పూరణంబు.

[7] ఆ॥ చిన్ననాఁటనుండి శ్రీరామచంద్రుని । కేలిఁ బ్రేలుపట్టి క్రాలెడీవు
1954 వేఱుసీతయనఁగ వినుత వెట్లే లంకఁ । బొందినావు రత్నముద్రికయహా.

మూ— యా శైశవావధి మనోరమరామచన్ద్ర
హస్తాఙ్గుళిప్రణయినీ సుభగా సువృత్తా
అన్యేవ సా జనకరాజసుతా కథన్ను
లఙ్కా ముపాగతవతీ మణిముద్రికేయమ్.

సీత వక్త్రి 1. కేలిఁబ్రేలుపట్టి—శుష్కం కాష్ఠం తిష్ఠత్యగ్రే కవనము. మూ. హస్తాఙ్గుళిప్రణయినీ. పద్యములో 2. సుభగా 3. సువృత్తా యను ప్రధానవిశేషణ

ములు త్యక్తములు. సుభగా=లెస్సయైనసిరి గలది, భర్తృవాల్లభ్యము గలది. సువృత్తా=చక్కఁగాగుండ్రమైనది, మంచినడవడిగలది. 4. వినుతవు—ఈమాట లేకున్న మేలు ఇది యుండుటచే సామ్య మేధర్మమందో స్పష్టముగాదు. ఇదిలేకున్న 'వేఱునీతయనఁగ' అనువాక్యము క్రాలుట కుపసర్జనమైన శ్రీరామచంద్రుని కేలిబ్రేలి పట్టుట సామాన్యధర్మ మని వచించును. 5. లంకకువచ్చుటయు సామాన్య ధర్మముగానే యగపడుచున్నది. కాన క్రాలెదీవు అని వేఱువాక్యము చేసి యీధర్మమును సామాన్యములో చేరనీయమికన్న 'క్రాలునీవు' అని క్రాలుటను విశేషణముచేసిన శ్రేయము, వచ్చుటయు సాధర్మ్యమునం జేరును. 6. పొందినావు—ఈరూపము లక్షణకారులచే ననుగృహీతముగాదు. మహత్తైన పొందినాఁడవు, ఇతరమైన పొందినదానవు అని రూపములు. బాలవ్యాకరణము, క్రియా. ౧౧౭ - వ సూత్రముం బరికింపుఁడు. 7. అహ—ఇది కొసవిసరు. ఆఱవదాని కీయాశ్చర్యము.

౧౫౨ - వ పుట.

లాలించుచున్నది.—మూ. లాలయన్తీ=లాలించుచు; ఈ స్వల్ప భేదముచేత
1955 బాధయేమా? 'లాలించుచున్నది' యనఁగా సీత యుంగరమును కొంచెము సేపులాలించి, లాలన నిలిపి, అటుతర్వాత ఉంగరమును రామలక్ష్మణులనేమ మడిగెను అని యర్థమగును. 'లాలించుచు' అనఁగా లాలనను నిలుపకయే లాలనకాలమందే నేమ మడిగె నని యర్థమగును. ఇది భేదముగాదా? మఱియు "లాలించుచున్నది" యని కవివాక్యమును సమాపకముగాఁ జెప్పినచో దానితరువాతి భాషితమునకు ముందు పాత్రముపేరు వ్రాయవలయును. అట్లు వ్రాసియుండలేదు. అందువలన ఈ కవివాక్యమునకు ముందుభాషితమెవరిదో దీనితర్వాతి భాషితమును వారిదే అని యెఱుంగనగును అందురేని, అట్లు లాలనయైనపిమ్మటనే తర్వాతి భాషితభాగము పలికెనని యభిప్రాయమేని ఏకభాషితములో నడుమ "లాలయిత్వా" [లాలించి] అని కవివాక్యము అసమాపకముగానుండుట సంప్రదాయముగాని సమాపకముగానుండుట గాదు.

సీత.— మఱియెందుచేత మానుసులకుఁ గ్రోఁతులకు నిటువంటిచెలిమికలిగినది?

హను.— రామబాణముచేతనే.

[8] తే॥ వాలికిడఁబడెస్వరోకబహుళవైభ। వంబుమొదటను బిమ్మటవాలిదైన
1963 తారతోడుతఁదన్మహోదారరత్న।మకుటమర్పితమతనికిమహితచరిత.

సీతా.— కేన పున ర్నరవానరాణా మీదృశం సఖిత్వం నిర్మితమ్.

హను.— రామబాణే నైవ.

వాలినే విసృజతా ధనురజ్కం । నాకలోకలలనాకుచకేళిః
తారయా సహ మదీయత చాస్మై । వానరేన్ద్రపదవీమణిమాళిః.

అర్థము.—సీత.— ఎవనిచేత మఱినరవానరుల కిట్టిసఖ్యము కావింపఁబడినది ?

హను.— రామబాణముచేతనే.

వింటియొడిని వీడుచున్నదానిచే [రామబాణముచే] వాలికి సురాంగనాకుచకుంభకేళియు ఇతనికి [సుగ్రీవునికి] తారతోడికపిరాజ్యపదవీమణిమాళియు నీఁబడినవి.

1. కేన—దీనికి కర్మార్థకమయిన అదీయతయొక్క కర్తయైన రామబాణేన అను కర్తృతృతీయయే యుత్తర మగుటచేతను, [ఇది నిర్మితమ్మను కర్మార్థక క్తాంతము తో ఘటితమై యుండుటచేతను] ఇది కర్తృతృతీయగాని హేతుతృతీయ గాదు. మఱియు వీరుతలంచినట్టిది హేతుతృతీయమే యగునెడల నిర్మితమ్మని కర్మార్థకముగా నుండక జాతం నిర్వృత్తం సంపన్నమ్— ఏవంగితిగా కర్త్రర్థముగా నుండును. కావున దీనిని ఎందుచేత అని తెనిఁగించుట తప్పు, ఎవనిచేత అనవలయును. 2. నిర్మితమ్—కావింపఁబడినది. భాషాస్వభావమునకు విరుద్ధముగా తలబీకరగాయగా విద్యార్థులనేడిపించు ననంత సంఖ్యాకపద్యానుబంధములలో నొకటి దీనికై మిగిలించుకోరాదా ? అట క్కర్తృతృతీయ యని తెలిసియున్న నిట పద్యానుబంధముపడి యుండును. అట నదియున్న, ఇట నిది హుళిక్కి.

వాలికీత్యాది — 3. వింటియొడిని వీడుచున్న యను విశేషణమందున్న శ్లోకార్థములతుదిఁగల 4. యనుప్రాసమందును గలభావపుష్టిని సహృదయులే ఱుంగుదురు. మఱి వింటియొడి వీడుచున్న అనువిశేషణముయొక్క స్వారస్య మేమన వింటిని విడియు విడకముందే వాలికి స్వర్గము, సుగ్రీవునికి కపిరాజ్యమును గలిగినవని, ఆకృత్యమున రామునికిఁగల యత్యంతసౌకర్యము ధ్వనితమగుచున్నది. దానిచే రామునిమహాసామర్థ్యము తోఁచుచున్నది. మూలములో 5. విసృజతా అను శత్రంతముచే హేతుకార్య సహత్వలక్షణమైన యక్రమాతిశయోక్తికై చెప్పఁబడిన యాగపద్యమును బ్రద్దలుచేసి, 'మొదట, పిమ్మట,' అని టీకవ్రాసినపాడుచేఁత శోచనీయముగా నున్నది. 6. కేన అనుప్రశ్నకు రామబాణముచేతనే అని యుత్తరమైపోయినది. దానితోనట్లు సంబంధించిన యారామబాణమే 'ఇఁడఁబడె' 'అర్పితము' అనువీనికి కర్త యగుట సరియయిన యన్వయముగాదు; తత్పరామర్శక పదమిందుఁ గావలయును, అది లేమి లోపము. మూలములో విసృజతా అనుతృతీయావిభక్తి తదాకర్షకమున్నది. 7. మహోదారరత్న మకుటము—"ఉదారోదాత్త మహతోః" అమరమున్ దాత్రర్థ మిట పనికిరాదుగాన మహదర్థము చెప్పుకోవలయును, దాన మహామహారత్న

అని యర్థమగును. అట్లు చెప్పరాదా యనిన, చెప్పరా కేమి? చెప్పవచ్చును, బజాఱుభాగవతములో రూపాయ పొగడింపులో చెప్పలేదా మహామహాపంతులవారని? 8. ఇంద్రుఁడు అర్జునునికి కిరీట మిచ్చినట్లు రాముఁడు ఈమహామహారత్నమకుటమును సుగ్రీవుని కిచ్చెనని యర్థమైనదేగాని వానరరాజ్య మిచ్చిన ట్లర్థముగాలేదు. మూలములో ఆవెలితి లేదు, 'వానరేన్ద్రపదవీమణిమాళిః.' కవిహృదయము చెత్తదిబ్బమీఁద పడియుండదు.

హను.—క॥ ఒగిబహుళపక్షశశివలె

[5] రఘునాథుఁడుకృశతఁగాంచుఁబ్రతిదినమందున్

1968 సీత.—అయ్యో! అయ్యో!

హను.—తగునతనికువలయద్యుతి

యగపడుననుభావముక్రియనడరితెలుపుగాన్.

సీత.—ఇపుడేమోతేఱుకొనుచున్నాను.

ఆర్యపుత్త్రిలు నాకై దుర్బలులైనారా యని సీతయడుగఁగా హనుమ చెప్పునుత్తరము ఈపద్యము.

మూ.— బహుళపక్షశశీవ దినేదినే । రఘుపతిః కృశతా ముపయాతి సః
కువలయప్రతిమా ద్యుతి రస్య తు । ప్రవికస త్యనుభావవశంవదా.

శ్లోకమున ఉత్తరార్థమునకు అర్థము—రామునియొక్క కువలయసన్నిభమైదేహకాంతిమాత్రము ఆతనిప్రభావముచేత వికసిల్లుచున్నది.— 1. ఇందు తెలుపైయడరినదని చెప్పలేదు. ఈమాట విని సీత తేఱుకొనుచున్నాను అని చెప్పినది. 2. కార్శ్యమునకు అయ్యోఅయ్యో యని యేడ్చినట్టిది అతిపాండిమకుమాత్రము తేఱుకొనుటెట్లు? రెండును విరహకార్యములేగదా? సామాన్యముగా సువర్ణచ్ఛాయగలవాఁడే తెల్లఁబడిన దిగులుపడవలసియుండును. ఇందీవరవర్ణుఁడే తెల్లఁబడిన ఇఁక ప్రాణాశ వదలుకోవలసినదేగదా? అందులకు సీత తేఱుకొన్నదఁట! ఏమివర్ణనయిది! మూలములో ఈతెలుపులేదు. కానను త్తరార్థాంధ్రీకరణము రాభణుఁ డైనది. వాస్తవమేమనఁగా— దేహముకృశించినదిగాని తేజస్సుకృశింపలేదు. కార్శ్యముపలన తేజస్సు మఱియు విశేషముగా వికసించినది.— అతేజమువలన కార్శ్యము అగపడుటలేదు.—ఇదియుత్తరార్థభావము. సీత కార్శ్యమునకు చింతించి, తేజోవికాసమునకు తేఱుకొన్నది. ఇది యీక్రింది శాకుంతలశ్లోకమును బోలియున్నది.

ప్రత్యాదిష్టవిశేషమణ్డనవిధి ర్వామప్రకోష్ఠార్పితం
బిభ్రత్కాఞ్చన మేక మేవ వలయం శ్వాసోపరక్తాధరః

చిన్తాజాగరణప్రతాన్తనయన స్తేజోగుణాదాత్మనః
సంస్కారోల్లిఖితో మహామణిరివ క్షీణోపి నాలక్ష్యతే.

ఇప్పద్యములో 3. గఘుప్రాసాద్భుతము. లఘువుపై గప్రాసముగాన 4. ఒకి 5. తగులు తగిలినవి.

౮3 - వ పుట.

సీతకు రాముఁడు పంపినసందేశము.

చ॥ అమృతకరుండుచండకరుఁడంబుధరుండుపవానలుండుస
[7] ద్విమలసరిత్సమీరణముభీమఫణిశ్వసనానిలంబుగా
1975 నమరెడువల్లిబల్లెముగనాఁగుపలాటువియోఁగెటుకాటువో
సుముఖిరోసీవియోగమునఁజొప్పడెనాకుజగంబువింతగన్.

1— 4. సత్, గా, నమరెడు, గనాఁ, —పా. పా. ప్రా. య. శ్వసనానిలమునకు 'గానమరెడు' కావలసియుండునేని కడమవానికి అక్కఱలేదా ? 5. భీమఫణిశ్వసనానిలంబు— ఫణి మనకు భయంకరముగానున్నను కుపితము కాదని విషము గ్రక్కక శాంతముగానే శ్వసించుచుండును. విషశ్వసనముకై కవి కుపితఫణినిని చెప్పి నాఁడు. కాన భీమ యనుట చెఱుచుటయే. 6. వల్లికి మూలమునం గల నవవిశేషణము ఇట పోయినది. 7. వింతగన్— అమృతకరుఁడు అట్లైన మయినను వింతయే, అంబుధరుఁడు కాకియయినను వింతయే. మఱియు, వింత కాశ్చర్య పడవలసినదేగాని దీనితర్వాతిపద్యములో చెప్పినట్లు నెంజెలిపడనేల ? వింత కాశ్చర్యము, ఱేడునకు నెంజెలియు న్యాయ్యములు. చల్లనివాఁడు కాల్చువాఁ డగుట యిత్యాదిగా పూర్వము తనకు నేమమిడినవెల్ల నిపుడు ప్రాణహరము లగుచున్నవని ప్రాతికూల్యము చెప్పఁబడినది. మూలములో విపరీతమని యున్నది. అమృతకరుఁడు చండకరుఁడగుట పూర్వము రాముని కనుకూలమైన దిపుడు ప్రతికూల మగుటయే కదా ?

హిమాంశు శ్చణ్డాంశు ర్నవజలధరో దావదహనః
సరిద్వీచీవాతః కుపితఫణినిశ్వాసపవనః
నవా మల్లీ భల్లీ కువలయవనం కున్తగహనం
మమ త్వద్విశ్లేషే సుముఖి విపరీతం జగ దిదమ్.

"విపరీత—...ప్రతికూలమ్" శబ్దస్తోమమహానిధి. ఈచంద్రాదు లన్నియు నీతోడి యీవియోగమున నాప్రాణమును హరింపనున్నవి, త్వరలో నినుఁగలయనేని బ్రతుకను, అని. యుపన్యాసము.

చ॥ ఎవనికిఁజెప్పియిప్పాలమునేనెడఁబాయుదునెంజెలింజెలీ
[4] యెవఁడెఱుఁగుంగలండుమనయిద్దఱయొద్దికచెల్మిబల్మిఁదాఁ
1979 దవనెఱుఁగున్నదాత్మయె సదా నినునంటియెయుంటునీమనం
బవుగదనామనంబువలెనక్కటపొక్కదనేమినేయుదుణ్.

మూ.— కస్యాఖ్యాయ వ్యతికర మిమం ముక్తదుఃఖో భవేయం
కో జానీతే నిభృత ముభయో రావయోః స్నేహసారమ్
జానా త్యేకం శశధరముఖి ప్రేమత త్త్వం మనో మే
త్వామేవైత చ్చిర మనుగతం తత్ప్రియే కిం కరోమి.

నేను ఈకష్టమును ఎవరితోఁజెప్పి దుఃఖశాంతి చేసికొందును? [అందులకై]మనయిరువురియొక్క రహస్యమైన స్నేహసారమును ఎఱిఁగినవాఁడు ఎవఁడున్నాఁడు, ఓచంద్రముఖీ, మనప్రేమతత్త్వము నెఱిఁగినది నామన స్సొకటి కలదు, అదియు చిరకాలమునుండి నీకడనే యున్నది. [నాకడలేదు, కావున దానితో చెప్పుకొనుటకు లేదు] కావున నేమిచేయుదును ప్రేయసీ! — అని యర్థము. 1. పద్యమందు ద్దుత్తరార్థమునకు చచ్చుడువాయువు తగిలినది.— 2. ఒద్దిక—నిభృతశబ్దమునకు రహస్యమైన, అన్యుల కవిదితమైన, యని యర్థము, ఒద్దిక యర్థము గాదు. ఎవ్వరెఱుంగరనుటకు ఈవిశేషణము సమర్థకముగాన రసవంతమగు పదమే చెడినది. వీరికీ పదమున కర్థము తెలియదు. ౘా౨ - వపుటలో వినుతారాపతి పద్యములోఁగూడ ఈపదమును[నిభృత] తెన్నగణ్ అని పాడుగావించినారు. అవిదితుఁడనై, నేనగపడకుండ ననియుట నర్థము, రావణునికరమున అక్షశిరమును హనుమంతుఁడు తానగపడకుండ పడవేసినట్టు సీతతో చెప్పుట. ఈశ్లోకమును బరిశీలింపుఁడు:—

నపుంసక మితి భ్రాన్త్యా తాం ప్రతి ప్రేషిత మ్మనః
స తు తత్త్రైవ రమతే హతాః పాణినినా వయమ్.

ఈపద్యములో 3. అక్కట 4. పొక్కద అనకున్న శ్రేయము. ఈవక్తవ్యమునే ఇంతకన్న నెంతయు నందముగాఁ జెప్పుటకేగదా కడమపద్యమెల్ల.

సీత.— ఇదేనాప్రతిసందేశము. వారక కాఱుచున్న కన్నీటినెలయేటిచేఁ గలి
1980 గినడయ్యును నాచూడ్కి నీయొక్క నెమ్మొగమ్మునోయగమ్మను నీరానఁ గోరుచున్నది.—ఇందు, “వారక.. చున్నది” అనువాక్యము సీతాప్రతిసందేశము గదా? భావాలంకృతిసమృద్ధమై యున్నది. రామసందేశము శ్లోకరూపముగా నుండెను గదా, సీతాప్రతిసందేశంబును అట్లే శ్లోకరూపముననే కవి రచియించి యుండవలయునని ఔచిత్యలుబ్ధులకుం దోఁపదా? పంతులవారికిం దోఁపకపోయెఁగాక! దీనిప్రాకృత

మూలము ఆర్యావృత్తము. పంతులవారి తెలుఁగుముద్రణములో పాదవిభాగములులేక ముద్రితమైనది. ప॥ అని ముందు గుర్తు లేకపోయినది. ప్రాకృతవాక్యమును నోట చదువుటకేని వచ్చియున్న ఆనడలోనే ఇది యార్యయని యెఱుంగవచ్చును, ఛాయ వలనంగూడ ఒకపాటి తెలివిగలవారు ఇది యార్యయని యెఱుంగుదురు.

బహుళకళన్నయనజల । నిర్ఝరపర్యాకులాపి మమ దృష్టిః
తవసుభగవదనసహచర । లావణ్యరసం పిపాసతి.

ఈవిభాగము నేను జేసినది. పంతులవారి మూలపుస్తకములో లేదు. ఇందు ప్రథమపాదాంత ల[లఘువు], చతుర్థాంతమునకు ముందుందు స[లఘువు], ఈరెం ను గురువులైన నిది యార్యయేగదా. పైగా, ఆర్య కంఠమువలెనే గదానడచును. ఈ యార్యను గనిపట్టలేమి యిది యేటిప్రతిభయో ఏటికవితాతత్త్వమో తెలియరాదు! దీనితర్వాత సీతచెప్పినయార్యకుముందు పంతులవారిమూలములో ప॥ అనిచిహ్నంబును, అర్ధార్ధవిభాగచిహ్నంబును గలవు, కాని దానినిమాత్రము పద్యముగానే రచించినారు.

[3] 1983 ఆ॥ ఎట్లొ రాజపుత్రుహింసించితక్షుని । వానరాపశదుఁడపాఱుదెటకు
నిన్ను మన్నిగొనఁగ నెన్ను రావణునాజ్ఞ । నింద్రజిత్తుకార్ముకేంద్రమూని.

మూ.—హత్వా కథఇచ్చిదపి రాజకుమార మక్షం
రే వానరాపశద కుత్ర పలాయితోసి
త్వాం హన్తు మిచ్ఛతి దశాననశాసనేన
దర్పోద్ధతో ధృతధను ర్నను మేఘనాదః.

ఇదినేపథ్యభాషితము. 1. హింసించి తక్షుని—హింసించి యక్షునిఅని ర్థకముగా మార్చి తర్వాతిదానితో ఏకవాక్యముచేసిన కార్యకారణభావము సుగమముగా నుండును. 2. మూలములో అక్షే క్త్వాంతముగా నున్నది. 3. ఇది భర్త్సన వాక్యము, ఇందులో నుత్తరార్థము కేవలభర్త్సనము. అట్టివాక్యము 'జజ్ఞెమిజ్ఞ్వా' అన్నట్లు అనునాసికభూయిష్ఠముగాను అవీరవ్యంజకవర్ణకముగాను ఉండుట కవితాతత్త్వదవిష్ఠతం దెలుపుచున్నది. రసభావోచితముగా పదసంఘటనచేసిన మహాకవులు తెలియనివారేనా?

జ్యాజిహ్వాకావలయితోత్కటకోటిదంష్ట్ర
ముద్గారఘోరఘనఘర్ఘరఘోషమేతత్
గ్రాసప్రసక్తహసదన్తకవక్త్రయన్త్ర
జృమ్భావిడమ్బివికటోదర మస్తు చాపమ్. భవ.

౧౭౫ - వ పుట.

హను.—...ఇంతవఱకైన మాటలతోఁ జాలును— మూ. తవల మఱిపర మాత్మాపలాపేన—[ఇది ఆంజనేయులు సీతయొద్ద సెలవుగొనుచు చెప్పినమాట.] కావున ఇఁక నన్ను దాఁచుకొనక ప్రకటించుకొనియెదను.—మాటలే అర్థమేని ఆత్మ యననేల? అపలాప యనుటకు అచ్చులో మొదటి ప వర్ణము పోయినది. ఈమె
1984 తో సంభాషించుటకై హనుమ ఇంతసేపు రాక్షసులకు అగపడక యుం డెను. ఇపుడు సంభాషణ యైనదిగాన, వచ్చినకార్యమైనది గాన, ఇఁక మఱల వారలకు తన్ను ప్రకటించుకొనఁబోవుచున్నాఁడు.

సప్తమాంకము.

౧౭౬ - వ పుట.

[విభీషణునివాకిటిచెత్తతోట్టి]

[8] తే॥ అభ్యుదయసిద్ధితమకెప్పునర్థిఁగోరు।సుజనులనురాగమున నెందుచూడరుగ
1992 చవితినాఁటిశశాంకలేఖవలెఁదలఁచి।పరసతిఫాలపట్టికఁబరఁగినఁగడు. [ద

1. ఇతరులకభ్యుదయము గోరువారు చూతురా? 2. కొంతకాలము కోరువారు చూతురా? 3. అనురాగమునఁ గానిచో ద్వేషమునఁ జూతురా? 4. పరఁగకున్నఁ జూతురా? 5. తలఁపకచూతురా? దీనిని వేయిమడుంగులు మెఱుఁగుగా మార్చెదను.—బొట్లుపొడిచినచోట బొమ్మజెముడు (నాగజెముఁడు) పొడలు నిర్మూలితములు.

అభ్యుదయసిద్ధి......గోరు । సుజనులు......చూడరుగద
చవితినాఁటిశశాంకలేఖవలె...... । పరసతీఫాలపట్టికఁ......

6. తలఁచి—ఏవిషయమున శశాంఖలేఖవంటిదని తలఁతురు? 7. ఆకృతిలావణ్యములయందా? తలఁచిశబ్దము తీసివేసిన అద్రష్టవ్యతయందు అని నిశ్చయముగాఁ దెలియును. 8. పైగా చవతి చంద్రుని చూడనట్లు పరస్త్రీఫాలమును చూడరని కవి చెప్పవచ్చినాఁడుగాని, సుజనులు పరస్త్రీఫాలపట్టికను చూడనప్పుడు వారిమనస్సులో చతుర్థిశశాంఖరేఖయు తత్సాదృశ్యంబును ఆరూఢములై యుండునని చెప్పరాలేదు. దీనిమూలము మొలచిన కైట్లున్నదో చూడుఁడు.

ఉదర్క(—)వృద్ధి మిచ్ఛద్భి ర్నసద్భిః ఖలు దృశ్యతే
చతుర్థిచన్ద్రలేఖేవ పరస్త్రీఫాలపట్టికా.

[రావణునిదియిది.]

[7] 1999 ఆ॥ కొఱలుపరవనితలకుచ కుంభములయందు । ఘోరవైరికుంభికుంభములను
బడవురక్తిశక్తిఁబరమ భీరువులవి । దృష్టులునుబృషత్క-వృష్టులుమఱి.

మూ.—పరస్త్రీకుచకుమ్భేషు కుమ్భేషు పరదన్తినాం
నిపతన్తి న భీరూణాం ముష్టయః శరవృష్టయః.

1. పరస్త్రీ పరదన్తి యని పరశబ్దమును మార్పమిలో సొబగున్నది. పర, ఘోర అని మార్చుటచే నది పోయినది. 2. కుమ్భేషు కుమ్భేషు అని మార్పమిలో సౌభాగ్యము కలదు. కుంభములయందు, కుంభములను అను మార్పుచే నది పోయినది. 3. ఘోర—వైరులు ఘోరులా, కుంభులు ఘోరములా, కుంభములు ఘోరములా? 4. పృషత్క-వృష్టులు పడమికి కారణము ఘోరతయా భీరుతయా? భీరువులకు ఘోరమే గాన ఘోరతను చెప్పనేల? ఇట ఘోరత కారణమేని అట కొఱలుట కారణమా? అటఁ గూడ ఘోరశబ్దము వేయవలదా? ‘ఘోరపరవనితలకుచకుంభములయందు’ అనియే కవనముచేసిన స్వారస్యము మహాల మంటును.—5. రక్తి శక్తి అన్నారుగదా? రక్తి కలదని తాత్పర్యమా? లేదని తాత్పర్యమా? లేనిచో భీరుతాదోషము గాదు, వైరాగ్యదోషము. రక్తి కలదనుపక్షమున, రక్తిఁబడవు, రక్తిలేక పడును అని స్వారస్యమునకు అవకాశము కలుగును. అట్లే శక్తికిని. 6. మఱి—ఇది యీపద్యముమ్రాతి నెకపొగచుట్ట. 7. కుచకుంభములందు దృష్టులా పడును? ముష్టులని నేఁదలంచెద. కు. కుంభముల దర్శనమాత్రముచే సంతుష్టి యాతయాముల కేగాని యువలకుఁగాదని మతము.

మధు తిష్ఠతి వాచి యోషితాం హృది హాలాహల మేవ కేవలమ్
అత ఏవ నిపీయతే ధరో హృదయం ముష్టిభి రేవ తాడ్యతే.

దృష్టులు పడవనఁగా నేమర్థము? రహస్సాన్నిధ్యముకలుగదని యర్థమా? రహస్సాన్నిధ్యమందు దృష్టిమాత్ర భోగము చాలదుగాన ముష్టులనియే చెప్పఁదగును. రహస్సాన్నిధ్యముకానిచో రెండును లేవు. కాన ముష్టిశబ్దమే జయదేవునిదని తలంచెదను.

ఆ॥ ...పరవనితలకుచకుంభములను... । ...పరకుంభికుంభములను
బడవు......భీరువులవి । ముష్టులునుబృషత్క-వృష్టులును,...

పంతులవారిపద్యముకంటె నిది వేయిమడుంగులు మేలు.

౮౭ - వ పుట.

[విరుద్ధమతికృత్తు.]

చ॥ శివునిశిఖాగ్రసంగంబయినసింధువునున్నిరసించులీలమై
[17] 2016 నెవడెనకీర్తియెవ్వనిదియేకడుగుందెస లన్నగోడలన్
పవలిత పట్టివాఁడవెటు ధాత్రితనూభవపైనయోయిదే
యవును బులస్త్యసంతతియ శోబ్జునికింగ నట్టికందిఁకన్.

విభీషణుఁడు రావణునికిఁ జెప్పుట—1. లీలమైనెవడెనకీర్తి—లీలమైన్+ఎ+వడిన్+అ+కీర్తి అని యొకభేదము. లీలమైన్+ఎ+వడిన్+అకీర్తి అని యొక భేదము. ప్రథమచ్ఛేదంబున రావణునికీర్తి గంగను నిరసించినదని యర్థము, రెండవ భేదంబున రావణునియకీర్తి గంగను నిరసించినదని యర్థము. కీర్తియనియే మూలము. ఇట్లు విపరీతార్థమగునట్లు రచించుట కవనకౌశలము నున్నయని పడగయెత్తుట. 2.ఎవ్వనిదియే—2-5. ఈపాదమున నిప్పటికైనయవధారణార్థకముల లెక్క—ఎ+అ+ఏ = మూఁడు. ఇందొక్కటియేనియు నావశ్యకముగాదు. ఇన్నిటిని వీని నిట దగ్గఱ దగ్గఱఁగానే పెట్టుట గొగ్గిపండ్లతో వెక్కిరించినట్లున్నది. 6. పడిన—ఇది ప్రాసబంధువని యెవ్వరెఱుంగలేరు. 7. దెసలన్నగోడలన్—ఇది విగ్రహవాక్యశైలి, 'పద్యాక్షము' గాదు. 8 మూలములో రావణుఁడే పులస్త్యసంతతి శీతద్యుతికి లాంఛనమని యున్నది. ఇందు వీరు తదీయ జానకీప్రణయము అట్టిలాంఛన మని వ్రాయుచ్చినారు. ఈమార్పునంగల స్వారస్యమేమో తెలియలేదు. వీరు మూలమున కిట్లపార్థము చేసికొని యుందురు. 9. నిషేధించుటగాన నీవే లాంఛన మవుదు వనుటయే మేలు. అతని వలన నితరులకుఁ గలుగుచెఱుపు నుపన్యసించుటకంటె నతనికే గలుగుచెఱుపు నుపన్యసించుట దుష్కృతమును మానుటకు బుద్ధి పుట్టించును. మూలానుసారిగాఁ జేయవలయు నన్న నిట్లు మార్పవచ్చును. "ధాత్రితనూభవమిఁద నగ్రజా। యవుదు పులస్త్యసంతతియశోబ్జుని కింకను లాంఛనంబుగాన్" 10. తగునట్టికం దొకటి కలదా? మూలసారళ్యముం గనుఁడు.

యస్య త్య్రమ్బకమౌళిఖేల దమల స్వర్లోక కల్లోలినీ
లీలా లజ్ఘన లమ్పటేన యశసా దిక్భిత్తయః శోభితాః
సోఽపిత్వం జనకాధిరాజతనయాబద్ధాభిలాషః కథం
హా జాతోఽసి పులస్త్యసంతతియశశ్శీతద్యుతే ర్లాఞ్ఛనమ్.

11. అమల అనుట అతిక్రమణము ధావళ్యమందు అని తెల్పుటకు. 12. కల్లోలిని. యనుట పెదపెద్దయలలు విఱుగునప్పుడు ఆవిఱువులోఁ గలుగుధావళ్యము కడమ

యలభావశ్యముకన్న నెక్కుడుగాన దానింగూడ నితనియశ మతిశయించినదని తెల్పుటకు. 13. లంపటశబ్దముచే నాసక్తి సూచితముగాన ఆయశము నిరంతర వర్ధిష్ణు వని తెలియుచున్నది. 14. జనకాధిరాజతనయా—అధిరాజ అని పూజార్థక ఘటితముగాంగూడ జనకుని చెప్పుటచేత—ధనురారోపణపణము, అందు ఇతండు భగ్నుండగుటయు, రాముండు సిద్ధి నొందుటయు, అందువలన, 'జానకి బలవద్భర్తృక తదభిలాషచే నీకపాయ' మనియుంగూడ, నభిప్రాయము; మహాపవిత్ర యను నభిప్రాయంబును జనకోక్తిచేత సిద్ధమే. జాన. నీవు లోంబడదు, బలాత్కారణమందు నీకు నాశము, హింసనమందును నాశమే. అని ఫలితము. ధాత్రీతనూభవ యనుటచే నీ- రెండవ యభిప్రాయముమాత్రము వచ్చునుగాని మొదటిది రాదు. 15. బద్ధాభిలాష— అభిలాషయే పాతకము ప్రాణహరము, తాంకిన నేమాదువో యని భావము. 16. తవిలితి వనుటలో—నీచోపసర్పణము సూచిత మగుచున్నది ఇది నీచోపసర్పణము గాదు, లోకమాత్రుపరస్పణము కాన నీపద మిట ననుచితము. 17. జాతోసి—అయియున్నావు, అని యర్థము. ఇంక రావణునికి నాశమే గాని సీతాపాతివ్రత్యభంగము చేయంజాలండుగాన, ఇప్పటికిం బొందినయభిలాషవలననే లాంఛనమైనాండు గాని, ఇంక నొందుదోషమునం గానేరండుగాన, అగుదువని భవిష్యద్వాచకముగాం జెప్పుట సరిగాదు. [తద్ధర్మార్థకముగాన కాలనియమ మక్కఱలేదని వాదింతురా? ఆపక్షమున కాలసామాన్యవాచకము చెప్పుటకన్న వక్తవ్యకాలమాత్రవాచకమునే చెప్పుట మేలు.] కొంచెపాటిమార్పు:—

శివునిశిఖాగ్రసజంబయినసింధువునూర్మ్ములదాంటిలీలమై
యెవనియశఃప్రవాహమవహేలగమించునెుదిక్తటంబులన్
డవడనకట్టియీవెయిటుధాత్రితనూభవఁగోరియన్నలా
యవుదెవులస్త్యసంతతియశోన్నృతరోచికలాంఛనంబుగాన్.

[9] తే॥ రోషభీషణపాటలలోలదృష్టి । గర్వమున నెత్తంబడినట్టిఖడ్గముష్టిఁ
2025 బొనరురావణుచేవంశభూషణుండు । బెగడకెదఁదన్నఁబడెనువిభీషణుండు.

మూ.—కోపపాటలితలోలదృష్టినా । కిఞ్చిదున్నమితఖడ్గయష్టినా
రావణేన నయధర్మభూషణ । స్తాడితో హృది పదా విభీషణః.

1. భీషణశబ్దవ్యవధానముచేత పాటలత రోషకార్యమని యొకయన్వయము, సహజమని యొకయన్వయము, రెండు గలిగినవి. మూలములో ఈవ్యవధానము లేదు. ఇందు ఈసందేహము ఫలము, విశేషము. దోషము. 2. తర్వాత భూషణ, భీషణ, యని వచ్చినయనుప్రాసమునకు నందొకటి భీషణము నిటంబెట్టుట అపకర్షకము.

3. వృష్టివికారమునకు రోషము కారణము, ఖడ్గోద్యమనమునకు గర్వము కారణము, తన్నుటకు బెగడమి కారణము అని పంతులవారితాత్పర్యమా? ఖడ్గముష్టి నెత్తుటలో గర్వమేల చెప్పవలయు? ఆగర్వము తన్నుటలో లేదా? ఆగర్వమే వృష్టిలోలనములో లేదా. అటుమాని యిటుమాత్రము చెప్పనేల? ఆగర్వము వానికి ఇంతకు ముందు లేదా? మఱి యిట నీదుపన్యాసంబున నలమేమి? పాడము కుదురుటయే. 4. ఎత్తఁబడినట్టిఖడ్గముష్టింబోనరు—ఇది తెనుఁగు కాదు. ఆంధ్రు లిట్లు పలుకరు, 'ఖడ్గముష్టి యెత్తి' యందురు. 5. ఇది విగ్రహవాక్యము వద్యానర్హము. 6. ఇటనెకపానరు రెండుబహువ్రీహివిగ్రహముల కుమ్మడియగుట లాఘవమేగాని పతౌణులయ వ్యక్తగణితమర్యాద నందుచున్నది. $3a + 3b = 3 (a + b)$. ఈవిగ్రహణ సంకలన సంశ్లేషణములు కటురసాపకర్షకములు, కావ్యానర్హములు. మఱియు 7. గర్వమున నెత్తఁబడినట్టి ఖడ్గముష్టింబోనరు—ఇందు అప్రసక్తముగా గర్వమున ననియుం జెప్పుటచేత కత్తిని పూర్తిగానే ఎత్తెనని యర్థమగుచున్నది. మూలములో 8. కిఞ్చిదున్నమిత అనఁగా కొంచెమెత్తినఅని యున్నది. కొంచెమెత్తుట కోపావేశాభ్యాసదోషము చేత, అక్లేయుంచుకొనుట తన్నఁబోవుకోపావేశములో దానిపైని దలంపులేమిచేత, తలంపులేమి కొంచెముగానే యెత్తినందులచేత. కాన, కొంచెముగా అనునర్థమును విపరీతము నేయుటసరిగాదు. 9. బెగడక—విభీషణుఁడా రావణుఁడా? పంతులవారు సువిభీషణుండు అనిగ్వాయ నది యచ్చుపొరఁబాటుచే నువిభీషనుండని పడినదా?

ఉ

కరా.—జానకీవిరహవిహ్వలుండగు లంకానాథుని మనోవినోదముకొఱకు

[6] నెవఁడో యొకచిత్రకారుఁడు రచియించిన యీచిత్రపటము తద్గోచర
2031 ముగాఁ గావింప నొకానొకనిచేతనిచ్చి పుచ్చిన దిచ్చిత్రపటమని, మాల్యవంతునిచే నాజ్ఞాపింపఁబడితెని.— వీనిని ఉన్మత్తవైద్యశాలకుపంపవచ్చును. వీని పేరు కరాళకుఁడు, వీఁడు రావణునికి మహామంత్రియు మాతామహుఁడు నగు మాల్యవంతునిపరిచారకుఁడు. వీనిచేత నొకచిత్రపట మున్నది. ఈవాక్యమువలననే తెలియవలసినదిగాని దీనివలనం దెలియకుండ పంతులవారిచే ఇది విరచితమైనది. ఈ కరాళకభాషితమునకు అర్థసంగతి కలదా? ఇందులో మాల్యవంతునివాక్యము ఎది మొదలుగా నెంతవఱకు? మూలమువలన విడునా, కనుడము :—

మూ.—ఆదిష్టోస్మి మాల్యవతా, జానకీవిరహవిహ్వలస్య లఙ్కేశ్వరస్య మనోవినోదనాయ కేనాపిచిత్రకారేణ విరచితం చిత్రమిదం తద్గోచరీకరణాయాయమికస్యాపిహస్తె దర్శనీయమిదం చిత్రమితి॥

1. పంతులవారి వాక్యములలోని యనన్వితదోషము "రచియించిన యీచిత్ర పటము" అనుమాటలను "రచియించినది యీచిత్రపటము" అని సమాపకముగాఁ జేసినం గొంత తీఱును. పిదప. 2. ఇచ్చి పుచ్చినది అనుటకు ఇయ్య వలసినది. అని మార్చిన కడమయు ముప్పాతిక దీఱును. 3. శుకరాళకుఁడే దీనిని రావణునికడకుం గొనిపోలేదు. పిమ్మట దీనిని ప్రహస్తుఁడు తెచ్చి రావణునకుం జూపి వివరించినాఁడు. 4. కావింపనొకానొకనిచేత, అనుచో, కావింప సమర్థుఁడగు నొకనిచేత అని మార్చిన సరిపడును. 5. పంతులవారిమూలములో అయమితి అనునది అలమితి కేఁగాని అయమలమితికేఁగాని ఇంకఁగాని పొరఁబాటనియు. [6. అర్హే పర్ణనీయమను నీ అర్పణీయమనుటకుఁ బొరఁబాటనియు] తలంపఁదగియున్నది. పంతులవారు తప్పు దిద్ది తెనిఁగింపకపోయినను మార్పక గోకంఠర్ధుగా నయినం దెనిఁగించిన నింతకన్న బాగుగానుండును. మార్చినవారు తెనుఁగులో సమన్వితమగునట్లేని మార్పరాదా?

[పంతులవారికి చంద్రమశ్శిలా, పద్మచ్ఛాప శబ్దములకు అర్థము తెలియదు.]

శా॥ ఓరీనూఱుముచంద్రమశ్శిలపయిఁ బ్రోత్సాహివై చందనం
[10] బోరీకూర్పుము చామరంబుఁగడునేర్పొంపం గదఁ జంద్రాంశులన్
2041 సారోదారమృణాలసూత్రతతిచేఁ జొనుండఁబద్మచ్ఛద
స్ఫారాబ్జింపవులన్ రచింపుమణిప్రస్రగ్వర్య మోరీవెసన్.

మూ. రేరే చన్దన మిన్దుమణ్డలశిలాపట్టే సముద్ఘృష్యతాం
రేరే చామర ముజ్జ్వలై శ్శశికరైః శ్వేతం వినిర్మీయతామ్
రేరే బాలమృణాళతన్తులతికాసూత్రేణ పాథోజనీ
పత్త్రస్థై రుపబిన్దుభి ర్మణిమయో హార స్సమాసూత్ర్యతామ్.

1. ఇన్దుమణ్డలశిలాపట్టే — మండలశబ్దముచే చంద్రుఁడేగాని చంద్రకాంతశిల కాదని జయదేవుఁడు తెల్పినాఁడు. చంద్రమశ్శిల యని చంద్రకాంతమేగాని చంద్రుఁడుగాఁడని పంతులవారు రాద్ధాంతీకరించినారు. 2. చంద్రుని సానచేయుట శైత్యశ్వైత్యాధిక్యములకు. అవియేల, సంసారిపక్షముగా నుంచుమని పంతులవారి తాత్పర్యము. ఇందూపలము, శశిస్పృషత్తు, అనుపదములం గనుఁడు.

యదగారఘటాట్టకుట్టిమస్రవదిన్దూపలతున్దిలాపయా
ముముచే న పతివ్రతౌచితీ ప్రతిచన్ద్రోదయ మభ్రగఙ్గయా.
విధుకరపరిరమ్భా దాత్తనిష్యన్దపూర్ణైః
శశిదృషదుపక్లృప్తై రాలవాలై స్తరూణామ్

విఫలితజలసేకప్రక్రియాగౌరవేణ
వ్యరచి స హృతచిత్త స్తత్ర భైమీవనేన. నైష.

క॥ నెలపాడువుల సురనది ని ।ర్మలతరతపగారకుట్టిమప్రవదిందా
పలతుందిలాపయగుచుం । దెలివాందుఁబతిప్రతౌచితీసంప త్తిఁ. శృ. నై.

3. మణ్డల—దీనిగర్భములో ఎట్టిదివ్యమయినయుపమను ఇమిడ్చినాఁడు జయదేవమహాకవి! మండలమనుట గుండ్రనిసానను సూచించుటకు. గంపవుసానకు పూర్ణచంద్రునికన్న నుత్కృష్టమైనయుపమానము గలదా! ఈమండలశబ్దార్థమును వదలుట ప్రాణమువదలుటయే. 4. శిలాపట్టమనుట నున్ననిసానయని తెల్పుటకు, శిలామాత్రమెల్ల చందనము నూఱుటకుఁ దగిన యాకారముగా నుండునా? 5. పంతులవారు ఈయాకారలోపమునకును చంద్రునితీసిరాయివేసినందులకును బదులుగా ఈ రాతిమీఁదనే చందనమును బలమంతయువేసి ప్రోత్సాహముతో నూఱిన నీచందనమే చంద్రునిపై నూఱినదానికి సమమగునని రాద్ధాంతీకరించినారు. 6. ఉజ్జ్వలైః శ్వేతమ్—వెలుంగునట్టి (కిరణములతో) తెల్లని (చామరమును) అనుట కళంకభవములైన నల్లకిరణములను చేరనీయక కట్టు మని హెచ్చరిక. ‘నల్లకిరణములుచేరినను రాపణులవారు విరక్తులు కోపింపరు కడు నేర్పొప్పినం జాలు’ నని పంతులవారి తా. నల్లకిరణములు విరహతాపమును చల్లార్చునా? పంతులవారి నడుగవలయును. ఇంకొక విషయమందుం గూడ పంతులవారు జయదేవునితో డీకొనుచున్నారు. 7. ఆతఁడు [పాథోజినీపత్త్ర] తామరాకులను చెప్పఁగా వీరు [పద్మచ్ఛద] తామరరేకులను చెప్పినారు. 8. ఆలోపము జలబిందువులు [స్ఫార] పెద్దవిగా నున్నందియునని వాదించుచున్నారు. తామరాకునకు “నళినీదళకల్పితస్తనావరణమ్,” “నళినీదళతాళవృన్తై,” “మన్మథలేఖ ఏషనళినీపత్త్రేనఖైరర్పితః,” “నళినీపత్త్రభాజనగతముదకమ్మమహాన్తేసన్నిహితమాసీత్.” శా. “ఆనీరమె మొత్తెమట్లు నళినీదళసంస్థితమైతనర్చు.” తె. భ. “కృశాఙ్గ్యాస్సంతాపం వదతి నళినీపత్త్రశయనమ్,” “స్థిత మురసివిశాలం పద్మినీపత్త్రమేతత్.” రత్నా. ఇట్టి వెన్నియేనియుఁ గలవు. తామరాకున జలబిందువులు ముత్తెములవలె తళతళ ప్రకాశించినట్లు, తామరరేకున నొప్పవు. మఱియు ఏవన్నె రేకున నావన్నె గా నగును. చెందామరలో పద్మరాగమణులవలె నగును. పైగా ఖేదవిశేషములతో అగపడుటయే దుర్ఘటము. ముక్తాహారమేగాని పద్మరాగాదిహారము చలువగొలుపదు. 9. పర్యము—పా. 10. సర్వదోషములు సువర్ణముచే నిర్ధూతములగు నని పంతులవారు సుమణియని సువర్ణము పెట్టుకొన్నారు. ఈసువర్ణము శ్రయించి చంద్రమశ్శిలా పద్మచ్ఛదశబ్దములకు అర్థము తెలిసికొనియుండిన ఇంతకన్న నెంతయు మేలని తలంచెద.

౮౮-వ పుట.

ముని.—విరహసంతప్తుఁడైన లంకేశ్వరునికి శీతలోపచారార్థముగా నిశాచరు
2042 లేల నియోగింపఁబడుచున్నారు?—

విరహితే శీతలోపచారము గాక యేమిచేయు మనును? నిశాచరులనుగాక మఱి యెవరిని నియోగింపుమనును? కిఫంశబ్దమును చక్కఁగా తెనిఁగింపలేనిచో, ఆమునిని ఏలశబ్దమును గిద్దములలో ముడిచికొమ్మనుఁడు. రావణుఁడు సీతావిరహవిహ్వలుఁడని యీముని కరాళకునివలన వినియే యున్నాఁడు. వినికి అగ్గిపలాస్తిరి వేయవలసినదే.

"అమృతాంశుండు" పద్యము. 1. పులుముట—'పీఁకుట' వంటిది. 2. కుజ
[3] దళము—కంజనీదళమనవలయును. 3. గంధము—చందనపర్యాయము
2045 గా ఈపదమును వీరు ప్రయోగించుట యిది ప్రథమపర్యాయముగాదు. ఈసారనిరాసములో రలయతిభాగ్యముగూడ.

[3] కరాళకుఁడు—[తెరవైపుచూచి] ప్రహస్తుఁడనువాఁడు వీఁడేల రాజ
2048 ద్వారమును జేరుచున్నాఁడు?

1. ఈవక్త కరాళకుఁడు, మాల్యవన్మహామంత్రియొక్క పరిచారకుఁడుగదా. వీఁడు ప్రహస్తమంత్రిని వీఁడనుట యెట్టిదో. పైగా, 2. మంత్రి రాజద్వారమునకుఁ బోవువిషయమున నొకజిజ్ఞాసయా? అపూర్వమును గుఱించి పలికినట్లు పలుకుచున్నాఁడుగాని, ఏరాచకార్యమునకు పోవుచున్నాఁడో యని జిజ్ఞాసగాదు. ఇట్టి జిజ్ఞాస యిట్టిపరిచారకునికి సుసంభవముగాదు. పంతులవారు కాలేజిపండితులని యెఱిఁగినవాఁడు ఒకనాఁడు వీరు కాలేజికి పోవుచుండఁగాఁ గని, 'ఏల పంతులవారు కాలేజికి పోవుచున్నారు?', అని యడిగిన నెట్లుండునో అట్లున్నది. రాచకార్యములను గుఱించిన జిజ్ఞాసయేని ద్వారశబ్ద ముండదు. కథంశబ్దము వచ్చినవాక్యములనెల్ల పంతులవారు ఇట్లే పాడుచేసినారు. 3. వీఁడు ప్రహస్తుని 'అనువాఁ' డననేల? 'వీఁడ' న్నదిచాలదా? అతండు విన్నయెడల వీనిని పుటంబువేసి యుండఁడా? అనువాఁడు చచ్చుడుతెనుఁగుముద్రణముయొక్క దోషము.

[2] నీవు కార్యము నిర్వర్తింతువుగాక—పంతులవారికి నాటకభాష తెలి
2050 యదు. మూ. భవానపి సాధయతు. 1. నీవును పొమ్ము అని యర్థము. 2. కార్యనిర్వర్తన మర్థమేని సాధయతునకు కర్మ యుండును.—"ప్రాయేణ ణ్యన్తకః సాధిర్గమేః స్థానే ప్రయుజ్యతే॥ యథా శాకున్తలే ఋషీ గచ్ఛావ ఇత్యర్థే సాధయావస్తావత్" అని సాహిత్యదర్పణము నాటకప్రకరణములో నున్నది. వీరికి "ఒక

భాష యటుండనిండు సామాన్య కావ్యపరిచయముగూడ నసదుగానున్నది. నైషధము తృతీయసర్గలో ౬౨-వ శ్లోకము.

తవ వర్త్మని వర్తతాం శివం । పునరస్తు త్వరితం సమాగమః
అయి సాధయ సాధ యేప్సితం । స్మరణీయాః సమయే వయం వయః.

"సాధయ=గచ్ఛ" మల్లి. కవితాతత్త్వ మగుపడుచున్నదా?

[3] తే॥ అకట రాజల్లలాటపలక సుముఖర । కాంచికాగుణ కేశపక్షయనగుచును
2053 మారనారాచయష్టినామాన సమున । దూతినదియది నేఁ జేయుదఁ నికనేమి.

రావణుఁడు సీతం దలపోయుట.—1. సుముఖరకాంచికాగుణ—వింటికి అల్లెత్రాడుండునుగాని నారసమున కుండునా? ఉండదుగాననే మూలములో

రాజల్లలాటఫలకా కమనీయకూజ
త్కాఞ్చిగుణప్రణయినీ ధృతకేశపక్షా
హా కిం కరోమి మమ సా హృదయం ప్రవిష్టా
నారాచయష్టి రివ పుష్పశిలీముఖస్య.

కాంచీగుణప్రణయిని యన్నాఁడు. గుణమునకు సఖి యని యర్థము. కాంచీగుణమందు ప్రీతిగలది యని సీతాపరమయిన యర్థము. 2. కేశపక్ష—కేశములనెడు ఱెక్కలుగలదని నారాచపరార్థము. సీతాపరముగా ఱెక్కలవంటి కేశములు గలది యని యర్థము. తుమ్మెద ఱెక్కలయినంగావు. ఊరక ఱెక్కలసామ్యముచే కేశములకు ఉత్కర్షయా? కాన నర్థమున సొంపులేదు. "పాశః పక్షశ్చ హస్తశ్చ కలాపార్థాః కచాత్పరే" అని యమరము. పక్షశబ్దమును కలాప [సమూహ] వాచకముగా మూలకారుఁడు ప్రయోగించినాఁడు. పంతులవారి బహువ్రీహికి ఆయర్థము రాదు. మూలములో ధృతకేశపక్షా=ధరింపఁబడిన కేశకలాపముగలది [సీత]; 3.[దూతినది] యది—సీత యన్నను ఛ్ఛందస్సు చెడదు. అది యనుట యందముగాదు.

చిత్రపటమును ప్రహస్తుఁడు రావణునికి వివరించుట:—

[10] ప్రహస్తుఁడు.—ఇంతవఱకిది, తిమి తిమింగిల వాలాహతికంపిత సలిలకల
2063 భకోలాహలోన్నిద్రము సముద్రము.

రావణుఁడు.—ఇది యేమి? దాని కుత్తరమున, రత్నాకరము ననుసరించి తాపింఛషండాఖండలధనుస్సహస్రము ననుకరించి, గగనమును గపిశముగఁ గావించుచున్నది?

ప్రహస్తుఁడు.—ఇది యా సుగ్రీవపాలితము కపిబలము.

రావణవాక్యమునకు మూలము—[పంతులవారిపుస్తకముప్రకారము]. అహో కిమిద ముత్తరేణ—తరఙ్గమాలిన మనుతమాలషణ్డ సురధనుస్సహస్రానుకారీ కపిశయతి గగనతలమ్.

1. ఇందు ఉత్తరేణ తర్వాత గీటు తప్పు, మాలినకు మనునకు నడుమ ఎడము తప్పుగాదు, 2. షణ్డం అనియుండవలయు. ఇదమ్మని నపుంసకముగాన...కారీ అని పుంరూపము తప్పు, కారి అనవలయు. పంతులవారు తుదితప్పును దిద్దుకొన్నారో లేదో తెనుఁగునం దెలియదుగాని, తొలిరెంటిని దిద్దుకోలేదు. అందుచే పెక్కుతప్పులు చేసికొన్నారు. 3. ఒప్పయిన యీ యెడమును తప్పుగాఁ దలఁచినారు. దిద్దుపాటు ప్రకారము తెనుఁగు:—ఓహో! ఇదియేమి తరంగమాలికి [సముద్రమునకు] ఉత్తరమున, తాపింఛషండము వెంబడి, ఆఖండలధనుస్సహస్రానుకారి, గగనమును కపిశము సేయుచున్నది? పంతులవారివాక్యముం జూతము. 4. దానికి—అనఁగా దేనికి? ప్రశస్త వాక్యోక్త మయిన సముద్రమునకు. మఱి "దానికి [సముద్రమునకు] ఉత్తరమున రత్నాకరము ననుసరించి" యని యీతీరున వాక్య ముండునా? దాని ననుసరించి యుత్తరమున—అని యుండును. "రత్నాకరమున కుత్తరమున దాని ననుసరించి" అనియేని యుండును. కాన నిట తప్పున్నదనితోఁపదా? 5. దానికికి మూలము లేదు. అది యొకతప్పు. దానికిం దీసివేయవలయును. 6. పంతులవారి కిట ఉత్తరేణశబ్దయోగమున ద్వితీయ వచ్చునని లక్షణము తెలియనందున ఈ దానికిశబ్దమునువేసి వాక్యమును చెఱుపుకోవలసి వచ్చినది. ఉత్తరేణ తరఙ్గమాలినమ్=సముద్రమున కుత్తరమున, అని యన్వయము. సూ. ఏనపా ద్వితీయా.

ఫలభరపరిణామశ్యామజమ్బూనికుఞ్జ
స్ఖలితతనుతరఙ్గా ముత్తరేణ ప్రవన్తీమ్
ఉపరివిఘటమానప్రౌఢతాపిఞ్ఛనీలః
శ్రయతి శిఖర మద్రే ర్నూతన స్తోయవాహః. మాలతి. ౯.

"ఉత్తరేణప్రవన్తీమ్ = ప్రవన్త్యాః ఉత్తరస్యాం దిశ్యదూరే" అని నాన్యవేవుఁడు. "తత్రాగారం ధనపతిగృహా నుత్తరేణాస్మదీయం."—మేఘ. "ధనపతిగృహాన్ ఉత్తరేణ ఉత్తరస్మి న్నదూరే దేశే 'ఏన బన్యతరస్యా మదూరేఽపఞ్చమ్యాః' ఇత్యేనప్ప్రత్యయః. 'ఏనపాద్వితీయా' ఇతి ద్వితీయా" అని మల్లి. మఱియు అదూరార్థముగూడ ఉత్తరేణశబ్దముచేతనే లభించినదిగాన, 7. అనుశబ్దము తరంగమాలికి సంబంధపడినదికాదు. కాన, 8. అనుసరించిపదమునకు రత్నాకరము కర్మకాదు. 9. కాన దానికి కర్మగా తమాలషండము విడిపోవలయును. రత్నాకరమున కుత్త

రమున తమాలషండము ననుసరించి యని రావలయును. అందుల కుపపత్తిసంపద:— ఆఖండలధనుస్సహస్రోపమానముచే నన్నివర్ణములును వచ్చినవి, కావున మఱల ప్రత్యేకించి విశేషించి తమాలషండోపమానము చెప్పిన ప్రయోజనమేమి? మొత్తముగా కపిశవర్ణమే తుదకు చెప్పఁబడినది. సాగరవేలయందు తమాలవనమును కవులు వర్ణించుట ప్రసిద్ధము. కాన నిట వేలాతీరతమాలవనము వెంబడి కపిబలము విడిసియున్నదని యెఱుంగనగును.—

“అమ్భోధీనాంతమాలప్రసవకిసలయశ్యామవేలావనానామ్.” ముద్రా.
“లవణోదధివేలాతమాలకన్దళస్య భగవతః పురుషోత్తమస్య.” మురారి.
“దూరా దయశ్చక్రనిభస్య తన్వీ । తమాలతాళీవనరాజినీలా
ఆభాతి వేలా లవణామ్బురాశే । ర్ధారానిబద్ధేవ కళఙ్కరేఖా.” కాళి.

ఈ ప్రసన్నరాఘవమందే [౫-అ. ౯౮-పు.] గంగా యమునా సరయువులు వేలాతమాలతిరోహితలై గోదావరీ సాగర సంభాషణమును విన్నారని చెప్పఁబడియున్నది. “తదాకర్ణయామస్తావ ద్వేలాతమాలతిరోహితాః.” దానికిం బంతులవారి తెలుఁగు.—“మనము వేలాతమాలముమాటుననుండి తద్వృత్తాంతము నాలకింతము.”

10. తాపింఛషండసన్నిభము కొంతదండు [భల్లూకాదికము] అని తాత్పర్యమేని తుదను గగనమును నీలముగాను కపిశముగాను గావించుచున్నదియని యర్థముగా మూలములో, నీలయతి కపిశయతి చ గగనతలమ్—అని యుండును. అట్లు గావునను, ఈ రావణప్రశ్నకు ప్రహస్తోత్తరము కపిబలముమాత్రమే యగుటచేతను, పంతులవా రివాక్యమును దగ్ధపటలము చేసినారనుట సిద్ధాంతము.

౭౯ - వ పుట.

[అముద్రసముద్రశబ్దములశ్లేష నెఱుంగమి]

మ॥ విడుమీత్రాసమునోసముద్రుఁడకడుఁ వేరాముక్రోధాగ్నిద్రా
[6] వెడుబందీకృతదేవసుందరులవై పెంపొందుకన్నీళ్లనే
2069 యడరున్నీమకరీగణంబితనివానమ్ముల్దశాస్యాంగనో
జ్జ్వలగండస్థలపత్రభంగమకరీసంహారమేచేనెడుఁ.

మూ.— త్రాసం ముఞ్చ సముద్ర కోపదహనో రామస్య పాస్యత్యయం
బన్దీభూతసురేన్ద్రసున్దరదృశా మక్ష్ణో రముద్రం పయః
కామం తే మకరీగణో విహరతా మేతస్య లఙ్కేశ్వర
స్త్రీగణ్డస్థలపత్త్రభఙ్గమకరీవిధ్వంసినః సాయకాః.

1. మూలములో రాముని కోపాగ్ని అముద్రపయస్సునే త్రాగును, నీవు సముద్రుఁడవుగాన నీకు భయమువలదు, అని యముద్ర సముద్ర శబ్దశ్లేషవలని స్వారస్యము. దీనిం బంతులవారు గ్రహింపలేదని పద్యములో 2. అముద్రశబ్దము తాను లేకయే సాక్ష్యమిచ్చుచున్నది. ఇందులో లడప్రాసముకూడ 3. ఇతనివౌనమ్ముల్, 4. సుందరులవై పెంపొందు— ఇందలి తచ్ఛబ్దస్వారస్యము విదితమైయె యున్నదిగదా? 5. వౌ, 6. వైపెంపొందు—పా. య.

రిక్త.

[8] క॥ సకలనిశాచరమౌళి। ప్రకటమణిప్రభపూజితాంఘ్రిపద్ముండగునే ఖు
2077 నిఁకరావణసందర్శన। మకుటిలముగఁ జేయనర్హుఁడగునే వీఁడున్

లఘువుపై కప్రాసముగాన,1, 2, 3. అకుటిల సకల ప్రకటలు వచ్చినవి. నిశాచరోత్తముఁడయ్యు వీఁడుఁగూడ[ఇంతయపరాధియయ్యెఁగావున] నన్నుఁ జేర నర్హుఁడుగానేరఁడు, అని యర్థము గాఁబోలు. ఈపక్షమున అగునేని యనుటకు, అగునుగాన, అని యర్థము చెప్పుకోవలయును. ఇందు 4. అర్హశబ్దమును 5. అకుటిలశబ్దమును వేసినందున మూలహృదయము పంతులవారికి తెలియలేదని విశదమగుచున్నది.

నిశాచరశిరోరత్నరఞ్జితాఙ్ఘ్రిసరోరుహః
ప్రియోఽపిదశకణ్ఠస్యనైషదర్శనమేష్యతి.

6. రావణుఁడు కాలచోదితుఁడై చెప్పినమాట యిది. వీనిముఖ మిఁక జూడను, అని రావణుఁడు పల్కెను. తనశత్రువులతోఁ గూడ ఇతఁడును యుద్ధములో తనచేత మడియును అని యతనిభావము. రావణవాక్యము దైవమహిమచే రావణుఁడే మడియుటచే సిద్ధించినది. ఇంకొకనాటకమున మాల్యవంతుఁడు "విజయేతాం రామలక్ష్మణౌ రావణకుమ్భకర్ణౌ" అనిదౌహిత్రులు జయించునట్లు గోరి యాశీర్వదింపఁగా, ఆవాక్య మనృతముగాకయే వారే ఓడుటచే సిద్ధించినది. అట్టిచమత్కారమే యిటను జయదేవకవి నిబంధించినాఁడు. దానిని గ్రహింపక పంతులవారు 'అకుటిలముగ అర్హుఁడుగాఁడు' అనుపదములు పెట్టి కాకతాళీయముగా నేనియు దానిని రాకుండఁ జేసినారు. 7. వీరు 'భూయోఽపిదశకణ్ఠస్య' అనుపాఠమును తెన్గించినారు. "ప్రియోఽపి దశకణ్ఠస్య" అనునది దీనికన్న నెంతయుశ్రేయము. 8. సరోరుహః అనువిశేషణము షష్ఠిగా దశకంఠుఁడు తనకు చెప్పుకొన్నది, దైవవశమున ప్రథమగా విభీషణునికి అన్వయించుచున్నది. నేను రాక్షసరాజను నన్ను వదలినయపరాధముచే విభీషణుఁడు మడియు నని రావణార్థము. విభీషణుఁడే రామానుగ్రహ

ముచే రాక్షసరా జనియు రావణుఁడే మడియు ననియు ద్వైవార్థము. అంతయుం దెనుఁగులో వఱుతం గలసినది.

౯౦ - వ పుట.

రావణుఁడు.—ఆ! ఏమియిట శంకింపఁదగినది? ప్రతీకారము నేయఁదగినదియునా? ఇందుచేఁగద?

[10] తే॥ కపులకోలాహలంబుచేఁగాంచునాడు। మదిముదంబు నెయెంతయుమానసీయ
2087 యైనమందోదరీనునూపురాప్తముఖుల। శింజితముచేవలెంజాలమంజులముగ.

మూ.— ఆః కిమిహ శఙ్కితవ్యం ప్రతివిధాతవ్యం వా? అనేన హి
కోలాహలేనోల్లసతా కపీనాం। మనో మదీయం ముద మేవ ధత్తే
మన్దోదరీనూపురభూషణానాం। మహామణీనా మివ నిస్వనేన.

1. ఆ! ఏమి యిట శంకితవ్యముగాని ప్రతీకారము నేయవలసినదిగాని? అనియుండవయ్యును 2. ఇందుచేఁగద — అనుట వాక్యార్థపరామర్శకముగా నగపడుచున్నది. దానిమూలము 'దీనిచేత' అనునర్థముగలసర్వనామము, 'అనేన' అనునది తర్వాతిశ్లోకములోని కోలాహలేనకు విశేషణము 3. అనేన కోలాహలేన— ఈకోలాహలముచేత అనియర్థము. పద్యములో, 4. ఎంతయు, 5. మానసీయ, 6. యైన, 7. ను, 8. ఆప్త, 9. చాల, 10. మంజులముగ—ఇవి పాదపూరణములు. మందోదరీ మానసీయతోపన్యాసము అసంబద్ధప్రలాప మనిపించుకొనును.

౯౧ - వ పుట.

మందోదరి.—

[14] క॥ నాగపతిపరిభవంబున। నేగాకుముఖర్వగర్వనిర్వ్యాథుఁడవీ
2101 చోఁగదినెశరభనందనుఁ। డీగిరినికటంబుననుమృగేంద్రుఁడవినుమా.

[శ్లేషమనుసరించి, మఱిఛాయ.]

క॥ నాకపతిపరిభవంబున। నేకాకుముఖర్వగర్వనిర్వ్యాథుఁడవీ
వీకడదశరథనందనుఁ। డీకుధరనికటమునందు నేఁచున్వినుమా.

రావణుఁడు.—ఇందిదియేమివిపాదస్థానము? ఇదిమావిషయమందుదానీనము.

ప్రహస్తుఁడు.—దేవాయిది వేఱువిధమున నెఱుఁగఁబడినదే.

మందోదరి తాను రావణునికై షోచిళ్లు చల్లించి తెలిసికొన్న బోయతభాషణమును రావణునికి తెలుపుచున్నది. బోయత నింగపుఁగొదమతోఁ బల్కినవాక్య మిది.

దైవవశమున శ్లేషచే రావణునికిని అన్వయించినది. మందోదరి ఆవచనమును [ఒక ప్రాకృతశ్లోకమును] రావణుఁడు తనకంటినయర్థమున గ్రహించుఁగాకయని యత నిర్మోలం జదివినది. అతఁడు దైవవశమున తనకంటినయర్థముగా గ్రహింపక సింగ ఫుంగొదమకే యన్వయించిన యర్థముగా గ్రహించి 'ఇది మావిషయమున నుదాసీన' మని పల్కినాఁడు. 1. ఈప్రకరణము ఇట్లుమూలములో అతిరమణీయముగా ఘటి ల్లియున్నది. తెనుఁగులో మందోదరి ఆయొకశ్లోకమునకే. 2. రెండర్థములకును రెండు పద్యములు నేయుటయు, 3. రావణాపద్యమును రావణుఁడు వినియు అది తనవిష యమందు 4. ఉదాసీనమనుటయు, 'నత్యంతాసంగతముగా నున్నది. 5. మూలము లో బోయతవాక్యము రావణపరముగా నన్వయించు నని బోయతకు తెలియదు. 6. ఇందు బోయత బుద్ధిపూర్వకముగానే రావణపరాజయమును వాక్రుచ్చినట్లు నిబంధింపఁబడియున్నది. 7. ఇదియే సరియేని 8. సింగఫుంగొడముతో బోయత పల్కి నమాట నిట నుపన్యసించుట యసంబద్ధము. 9. పోచిల్లలక్షణమే యిందుచెడినది. 10. చేత నయినచో ఒకపద్యమే రెండర్థములు వచ్చునట్లు చేయవలసినది. చేతఁగా నిచో మధ్యమకల్పము :—

మూ.—మాసూహిణొఅవయిణో । పరిహవమెత్తేణగవ్వణివ్వూఢో
వసుహామిమంగిరిసంకడ । మఇందసరహాస్సణందణోపత్తో.

11. పంచమాంకములో నప్రసక్తముగా ననావశ్యకముగా సీతకు మాటిమాటికి వీరు సంస్కృతశ్లోకములు పెట్టనేల? 12. ఇట నుప్రసక్తముగా బోయతప్రా తశ్లోకమునే మందోదరిచేఁ జెప్పించి 13. సింగఫుంగొడముయర్థముగల పద్యమును రావణునిచేఁ బలికించి, అతనిచేత నవ్విషయమున నుదాసీన మనిపించి. 14. [illegible] పరపద్యమును మందోదరిచేఁగాని ప్రహస్తునిచేఁగాని బలికించియున్న నెంతకుశలము గా నుండును. ఈపాటియుం జేతఁగామిచే నిట నాంధ్రీకరణము పెద్దబగ్గిలో నూరేఁగినది.

శా॥ స్ఫారాస్ఫాలితరామలక్ష్మణధనుర్జ్యావల్లరీఝల్లరీ
[2] ప్రారబ్ధధ్వనితప్రరూఢపులకప్రాగ్భారనీరంధ్రితుల్
2103 స్వైరప్రోత్పతదిద్ధకీశకదళీచంచత్కృపాణాంచలో
ద్దారస్ఫూర్జితదోర్బలైకచపలుల్దర్పింత్రురాత్రించరుల్.

మూ.—[హేలా]స్ఫాలితరామలక్ష్మణధనుర్జ్యావల్లరీఝల్లరీ
[ఝంకారప్రసర]ప్రరూఢపులకప్రాగ్భారనీరన్ధ్రితాః ,త్త

[వ్యావల్గత్కపికణ్ఠకాణ్డ]కదళీ[క్రీడ]త్కృపాణాఞ్చ[ల
స్ఫూర్జద్దుర్జయ]దోర్బలైకచపలా[శ్చఞ్చన్తి]రాత్రిఞ్చరాః.

ప్రాసలకై నాలుగు మార్పులు, యతి కొఱకటి, ఒకక్రియకు తెనుఁగు, మూడు తెనుఁగువిభక్తులు. ఈశక్తి మంచిది, మూలగ్రంథము విశేషించి నష్టముగా లేదు. 1. మూలములో కపికంఠములు చెప్పఁబడినవి. శత్రుసంహారమునకు కంఠము నఱకుట ముఖ్యము. మఱి యెన్నియవయవములం గొట్టినను చావు తత్క్షణమే కలుగదుగదా. కాన నిట తెన్గులో కంఠమును వదలుట సరిగాదు. 2. క్రీడకు బదులు గత్యర్థకమైన చంచనమును మాని క్రీడార్థకమునే ఛందోభంగములేకయే వేయవచ్చును.

ధీరోద్యత్కపికంఠకాండకదళీదీవ్యత్కృపాణాంచలో

అనిమార్చిన కంఠక్రీడలు లభించును.

[2] దేవరా! భవదభిప్రాయాభిజ్ఞుండయిన మాల్యవన్మంత్రిచేత ముందే యిది
2105 చెప్పంబడియెను.

1. చెప్పంబడియెను—మూ. సంవిహితమ్—ఈమాట కిది యర్థముగాదు, సమకూర్పంబడెను, చేయంబడెను అని యర్థము. సంవిపూర్వకధాధాతువునుండియే సంవిధానము వచ్చినది. తెలియమిగాదు మార్చితి మన్నను ప్రయోజనము లేదు. మార్పులో మెఱుఁగు లేదు, రసము చెడినది, ఉత్తరవిరోధము కలిగినది. 2. కుంభకర్ణేంద్రజిత్తులను రణమునకు పంపుమని రావణాజ్ఞ. మాల్యవంతుఁ డంతకుముందే పంపెనని యీయుత్తరము. చెప్పినాఁ డనుటచే వారు యుద్ధమునకుం బోయినారని యర్థముగానేరదు. చేసినాఁడు సమకూర్చినాఁడు అనుటచే యుద్ధముచేయుచున్నారని యర్థమగును.

౯౨ - వ పుట.

[ప్రభిన్నశబ్దార్థము తెలియమి. అన్వయము గర్హ్యము.]

[6] తే॥ భిన్నభిన్నంబులౌమరుత్సింధురోరు। కుంభమౌక్తికవిచకిలగుణమనోజ్ఞ
2111 మాహవోత్కంఠితాభ్రచరాక్షులకును। జంద్రహాస ముస్మీలనసమ్మదమిడు.

మూ.—భిన్నప్రభిన్నసురకుఞ్జరకుమ్భముక్త
ముక్తాఫలై ర్విచకిలైః కలితాధివాసః
సంగ్రామకౌతుకితఖేచరలోచనానా
మున్మీలయ స్మద ముదఞ్చతి చన్ద్రహాసః.

ప్రభిన్న = మదము పట్టినయేనుఁగు, శబ్దరత్నాకరము. "ప్రభిన్నో గర్జితో మత్తః" అని కుంజరప్రకరణములో అమరసింహుఁడు.

అసంపదస్తస్యవృషేణగచ్ఛతః । ప్రభిన్నదిగ్వారణవాహనోవృషా
కరోతిపాదావుపగమ్యమౌళినా । వినిద్రమన్దారరజోరుణాఙ్గుళీ. కుమార.

"ప్రభిన్నో మదస్రావీ." మల్లి.

విభావసుస్సారథినేవ వాయునా । ఘనవ్యపాయేన గభస్తిమానివ
బభూవ తేనాతితరాం సుదుస్సహః । కటప్రభేదేన కరీవ పార్థివః. రఘు.

"ప్రభేదః స్ఫుటనం మదోదయ ఇత్యర్థః."—మల్లి.

"ప్రభిన్న—సవన్మదగజే." శబ్దస్తోమమహానిధి.

1. ప్రభేదశబ్దము మదోదయపరముగాను ప్రభిన్నశబ్దము మదస్రావిగజపరముగాను, రూఢిచే వ్యవహృతము లయినట్లు భిన్నశబ్దము వ్యవహృతముగాదు. భిన్నశబ్దముచే మదస్రావిని తెలుపుచో కటపర్యాయప్రయోగము వలసియుండును. ప్రభిన్నశబ్దమున కక్కఱ లేదుగదా. "భేజే భిన్నకటైర్నాగైః." నిఘంటువుల్లోను భిన్నశబ్దమునకు మదస్రావ్యర్థము ఉపాత్తము గాదు. కాన నిట పంతులవారు ప్రభిన్నశబ్దార్థము తెలియక 'పగులఁగొట్టఁబడిన' యని యర్థముగాఁ దలఁచి, భిన్నభిన్న యని దంచినా రని తోఁచుచున్నది. 2. భిన్నంబులౌ — ఇది దేనికి విశేషణము? సింధురములకా కుంభములకా? దేనికైనను అవి సమాసగర్భగతములు. ఇది వ్యస్తము వాని కెట్లు సంబంధించును? ఇట్టియన్వయము అత్యంతగర్హ్యము. ఈరెండు దోషంబులుం దీఱునట్లు పాదము నిట్లు సవరించుకోవలయును:—పరఁగభిన్నప్రభిన్న| సుపర్వకుంభి।—పంతులవారు 3. ఒకభిన్నను ఛిన్నచేసి తామేమోపునరుక్తి తప్పించి మూలమునకు మెఱుఁగెక్కించినట్లు తలఁచినారు. 4. సత్తు పెట్టినారు. 5. ఉన్మీలనసన్మదమఁట.—ఒండుచో ఆయత్నుల కున్మీలనము లేదా? 6. మూలములో ముదము నున్మీలింపఁజేయుచు అనియున్నది. దానికిపాటు.

౯౩-వ పుట.

[8] ఆ॥ నీలుఁడేసినట్టి నీలాద్రిశిఖరంబు । దవులవక్షమున నుదశముఖుండు
2119 తలఁచుఁదరుణివేయఁదనరునీలోత్పలం । బనుచుఁదబ్బలంబునగునెయెంచ.

1. తలఁచుఁదరుణివేయఁ దనరు నీలోత్పలం బనుచు = జవ్వని వేసిన [పురుషుఁడు వేసినకొంచెమేని బలముగా తగులును, అట్లుతగులని యనునర్థముకై జవ్వని వేసినయనుట. మానానురాగాదికారణములు ఇట కథితములు గావుగదా.] [మృదు] పుష్పమువలె నెంచును, అనఁగా వాని కేమియు దెబ్బదగులలేదు అని భావము. 2. త

తద్బలంబు నగునె యెంచ—అమూలమయిన యీముక్క పంతులవారికి మూలశ్లోక మర్థముగామికిఁ బూటకాపుగా నున్నది.—మూ.

వక్షస్స్థలే ఝుటితి నీలకరోజ్ఝితేన । నీలాచలస్య శిఖరేణ కృతప్రహారః
లఙ్కేశ్వరః స్మ రతి నూనమసౌ వతంస । నీలోత్పలప్రహరణం హరిణేక్షణానామ్.

పంతులవారి తెనుఁగులో, రావణుఁడు తనభార్యలు తన్ను అవతంస నీలోత్పలములతోఁ గొట్టిన ప్రహరణములను స్మరించినట్లు లేదు. మూలములో నట్లున్నది. ఎవతెయేని తరుణి పువ్వుతోఁ గొట్టిన నేపాటిదెబ్బ తగులునో ఆపాటి తగిలెననని సామాన్యము వీరి తెనుఁగున నభిప్రాయము. అటుగాక మూలాభిప్రాయమ యేని, తలఁచు ననుటకు స్మరించు ననియు. 3. వేయఁబడనరు అనుటకు తన్ను వేసిన అని యునుండును: 4. అనుచు అనుపదము ఉండదు. 5. వీరి యభిప్రాయమునకు తరుణికన్న అబల మేలు. 6. అవతంసశబ్దమును వీరు వదలుటచేత వీరికిని రసంబునకును మ్లేచ్ఛకృకలాసన్యాయము రూఢికెక్కుచున్నది. అవతంసోత్పలప్రహారస్వారస్యము నిటం గనరాఁడు.

స్మరసి స్మరమేఖలాగుణై । రుతగోత్రస్ఖలితేషు బన్ధనమ్
చ్యుతకేసరదూషితేక్షణా । న్యవతంసోత్పలతాడనానివా. కుమార.

ఇతి విషమితచక్షుషాభిధాయ । స్ఫురదధరోష్ఠమసూయయా కయాచిత్
అగణితగురుమానలజ్జయాసా । స్వయమురసి శ్రవణోత్పలేన జఘ్నే.

ఇతిగదితవతీ రుషా జఘాన । స్ఫురితమనోరమపక్ష్మకేసరేణ
శ్రవణనియమితేన కాన్త మన్యా । సమమసితామ్బురుహేణ చక్షుషా చ.

కోపాత్కోమలలోలబాహులతికాపాశేన బద్ధ్వా దృఢమ్
నీత్వా మోహనమన్దిరం దయితయా హారేణ బద్ధ్వా దృఢమ్
భూయో యాస్యసి తద్గృహానితి ముహుః కణ్ఠార్ధరుద్ధాక్షరం
జల్పన్త్యా శ్రవణోత్పలేన సుకృతీ కశ్చిత్ప్రహృత్యాద్యతే. రుద్రుఁడు.

చ॥ వరునిఁ గృతాపరాధుని నవారణ వారణయాన యానునం
గెరలి భుజాగుణంబున బిగించి వతంసితసారసంబునన్
గరము దమింపఁగాఁదొడఁగెఁ గాంతుని సాంత్వనశీతలోక్తులాం
తరనిజకోపతప్తధృతధార కకారణవారిధారగాన్. నరసభూ.

ఇంతెల్ల నవతంసమునే కవులు చెప్పినస్వారస్యము నరయుఁడు. పంతుల వారు దానినే మానినస్వారస్యమునుం గనుఁడు. దయితచే నవతంసప్రహార మొంది

నవాఁడు సుకృతియఁట, రుద్రవాక్యము. ప్రకృతమందు నీలాద్రిశృంగ ప్రహారమునకు రావణుఁడు ఈషత్తేనియు పీడనొందలేదు సరియేగదా, పైగా, మున్ను తాను తన దయితలయెడ గోత్రస్ఖలనాద్యపరాధము లొనర్చి వారిచేత ననుభవించియున్న యవతంసోత్పల ప్రహారమహాభాగ్యమును స్మరించుకొని ఆసంతోషాబ్ధిలో మునింగియుండెను, అని యవతంస శబ్దస్వారస్యము. అతనికి కొండ శిఖరంపుదెబ్బ అపీడాకరముమాత్రమేగాక ప్రియముగాఁగూడ నుండెనని భావము. 7. ఈ స్వారస్యముకొఱకే కవి నీలోత్క్షిప్తశిఖరమునకు ప్రయత్నపూర్వకముగా నీలవర్ణమును చెప్పినాఁడు. 8. తరుణి వేసినమాత్రాన నెల్లరకుం బ్రియమగునా? "యథాయానస్తస్వత్సరమ రమణీయాపిరమణీ। కుమారాణామన్తఃకరణహరణంనైవకురుతే." నైష. "ఏకస్యాం రూపలావణ్యవత్యాం యోషి త్యుపలభ్యమానాయాం సరాగస్య సుఖ ముత్పద్యతే, సపత్న్యా స్తద్ద్వేషః పరివ్రాజకాదే ర్ఘృణా." శ్రీభోజదేవః.—రావణుఁడేనియు తరుణీమాత్రమున కెల్ల ఆహ్లాదించునా. కాన మూలకారుఁడు ప్రియముగా నిబంధించిన దానిని వీరు ప్రియతాహీనముగా వచించినారు. కావ్యమున రసము ఆత్మ. రసము చెఱిచినపిదప నేమియాడంబరముచేసి యేమిప్రయోజనము?

[పంతులవారికి మూల మర్థముగాలేదు.]

శా॥ నీలుండీతఁడుపంక్తివక్త్రకరసన్నిరేఖవాంకంబునన్
[3] రోలంబంబువిధంబునంబరఁగెడున్బొల్చున్మఱొక్కండహా
2122 నీలుండుందశకంఠమౌళులపయిన్నీలాశ్మలీలాఢ్యుఁడై
పోలుంగాఁదిమికిందిమింగిలమనంబుట్టంగడుంజిట్టలున్.

మూ. నీలోయందశముఖపాణిపఙ్క్తిజానా। మఙ్క్షు భ్రమరతులాం భ్రమన్బిభర్తి
అప్యేకో దశను కిరీటపీఠికాను। ద్రాక్ప్రేక్ష న్ననుభవతీన్ద్రనీలలీలామ్.

ఈనీలుఁడు తానొక్కఁడయయ్యును దశకంధరుని యిరువది కేలుదమ్ముల యందును శ్రీఘ్రసంచారముచేత ఏకకాలమందే యిరువది తేంట్లుగా నొప్పచున్నాఁడు, అట్లే పదికిరీటములను పది యింద్రనీలమణులుగా నొప్పారుచున్నాఁడు.—అని యర్థము. 1. పంతులవారు ఇరువురిని నీలులను కల్పించినారు. యాగపద్యంబున తొలినిరువది తేంట్లుగాను తర్వాత పది యింద్రనీలములుగాను ఉన్నమాట అణఁచివేసినారు. వీరికి చేతులయందెల్ల నొకఁడే నీలుండును, తలలయందెల్ల నొకఁడే నీలుండును అగపడినారు గావలయు. 2. అంకంబునన్ అను నేకవచనముచే ఒకచేత మాత్రమే ఒకనీలుఁడును, మౌళుల యను బహువచనముచే అన్నితలలకును ఉమ్మడిగా నొక్కఁడును అగపడియుందురు. ఇద్దఱుగా నగపడు(?)లవాఁడు ఇరువదుగురు

గాను పదుగురుగాను అగపడఁగలఁడు. కాన మూలమర్థముగాక చేసినరచన యిది. కోఁతి రావణునిచేతులమీఁదుగా నతనితల కెక్కెను. 3. చతుర్థపాద మమూలకము. మూలవిరుద్ధము. తిమిని మ్రింగునది తిమింగిలము. నీలుఁడు రావణుని కేమియు క్షతి నేయలేదు, చేయలేఁడు. తుమ్మెదయు మాళిమణియు నని వీనికిడిన నీచోపమలచేతనే రావణుమ్రోల వీఁడు కడునల్పుఁడని కవి తెల్పినాఁడు. వీఁడు వేసినకొండకొమ్ము అతనికి నీలోత్పలమువలె తగిలినదని యింతకుముందే వీనియల్పసారతను చెప్పియున్నాఁడు. కావున పంతులవారు చేర్చినపద్యపూరణమాల్యము మూలహృదయశల్యముగా నున్నది.

“ఓయన లక్ష్మణునిచేత నొగిఁదాల్పఁబడెఁ”—దీని పూరణద్వయస్వాదిమ
2124 మును అనుభవింపుఁడు.

మ॥ పొరివర్షించిమహాశుగంబులనుదృప్తుండౌదశగ్రీవుపైఁ
[27] దరువాతంబహుశాత్రశులంకగతసంత్యక్తాత్మసౌమిత్రిపై
2151 వరహర్షోరుశుగాత్ములంగపులఁదోఁపంజేసిరాముండుశ్రీ
హరిశ్యామాంగుఁడుపొల్చువీరకరుణవ్యామిశ్రుఁడైచూడుమా.

మూ. వర్ష న్నేవ సమన్తతో దశముఖం చాపచ్యుతై స్సాయకైః
సౌమిత్రిం చ విసంజ్ఞ ముజ్కనిహతం నేత్రచ్యుతై రమ్బుభిః
ఏత త్తర్కయ హర్షశోకతరళాః కుర్వ న్కపీనాం దృశః
రామ శ్శ్యామలకేశి వీరకరుణవ్యామిశ్రతాం గాహతే.

1. సంత్యక్తాత్మ—సౌమిత్రి మూర్ఛితుఁడేగాని మృతుఁడుగాఁడని రామాయణమందును దీనిమూలమైన సంస్కృతగ్రంథమందు నున్నది. విసంజ్ఞమ్—అని మూ. వీరేలకో యిచట నత్యంతామంగళముగా లక్ష్మణుఁడు కాలధర్మము నొందెనని వ్రాసినారు. జీవమువిడిచెనన్నను దేహమువిడిచెనన్నను డింకకొట్టెననియే యర్థము. 2. వీరి యతిప్రాసపొరికోసము దశాస్యుఁడు 3. దృప్తుఁడైనాఁడు, మూలములోఁ గాలేదు. 4. వీరియతిప్రాస ‘తరువాతను’ లక్ష్మణస్వామి యాత్మ విడిచినాఁడు. ఔరా! ప్రాస దెబ్బ! 5. మఱియు యతిప్రాసవరము వలన తోఁప మొకటి వచ్చినది. 6. ఆయతిప్రాసములకే శ్రీహరి యొకఁడు ప్రత్యక్షమైవచ్చినాఁడు. 7. మూలములో ఈ యతిప్రాసలు లేవుగాన నీయన యటలేఁడు. 8. ఈయనయొక్క హరిత్వము మూలములో ఈ యనకే తెలియదు. ఇట ప్రాసముకై బట్టబయలు. 9. ఈయనయొక్క శ్యామాంగము ఇటు నెట్లు ప్రస్తుతము? 10. పంతులవారు విద్యాధరిదితీని శ్రీహరికి పెట్టినారు. మూలములో శ్యామలకేశియని దానికి సంబోధనయున్నది.

11. పంతులవారు దానిది పీఁకివేసి యీయన 12. యంగముం దగిలించినారు. 13. దృష్టుండా యతిగారి కటాక్షముచేత అమ్ములు వర్షించినవాఁడు దశాస్యుఁడని యొకయన్వయము లభించుచున్నది. కాన యతిపూజ అవశ్యకర్తవ్యము. 14. తోఁపముయొక్క ప్రభావముచే తత్పూర్వముకపులు దాఁగియుండిరని రహస్యము బయటఁబడుచున్నది. 15. వారు చీఁకటిలో డాఁగియుండ వారిని శ్యామాంగుఁడుగాన శ్రీహరి తనయొడలి చీఁకటిచేత వెలికిఁ దార్చెనని తెలుఁగురచయితగారి చమత్కారము గాఁబోలును. పాదపూరణములు ప్రయోగించుకొనువారును గలరుగాని, అదియు సరిగా చేతఁగానివారు వీరొక రగపడుచున్నారు. ఈపద్యము అద్భుతతమముగా పాడయినది. 16. మొద్దుబాణములు వేసినాఁడఁట తర్వాత నేడ్చినాఁడఁట. ఏడ్చినప్పుడు పోరలేదు, పోరినప్పు ఏడ్వలేదు, ఇంక వీరకరుణవ్యామిశ్రత ఎట్లు? 17. వీరకరుణక్రమమేగాని. 18. మఱియు ఆక్రమమయినను అతీతమేగాని వర్తమానముగాదు. 19. చూచుటెట్లు? ‘చూడుమా’ అఁట! ఎప్పుడో పోరినాఁడు, వీరము పోయినది, ఎప్పుడో ఏడ్చినాఁడు, కరుణము పోయినది, ఇప్పుడు ఇదియు లేదు, అదియు లేదు; [వర్షించి, చేసి, పొల్చెన్.] ఈరెండును ఏకకాలమందును ఉండినవిగావు. ఇఁక వ్యామిశ్రత నిపుడు చూచుటెట్లు? మూలఘక్కిం గొంచెము తిలకింపుఁడు. 20. వర్షన్, కుర్వన్, గాహతే, మూఁడును అపరిసమాప్తములు, వర్తమానములు, సమకాలికములు. కావునం గనవచ్చును. 21. ఏడ్చుచుం బోరినాఁ డనుటచే తమ్మునిమీఁది యనురాగాతిశయము సూచితమైనది. అది వీరికి పనికిరాక పోయినది. 22. దుఃఖాభిభూతుఁడయ్యును డిల్లవోక ప్రబల శత్రువును అంపవానలో ముంచెన పరాక్రమాతిశయము సూచితమైనది. అదియు వీరికి పనికిరాకపోయినది. 23. పరహర్షోరుశుగాత్మలఁట — వారియాత్మలో హర్షమున్నదో శుక్కున్నదో యెట్లు తెలియును? ప్రత్యగ్దృష్టి యెల్లరకును గలదా! ప్రాగ్దృష్టికే తెలిసినమంచిది కదా? 24. పైగా, చూడుమనుచున్నాఁడు. చూచిన సులువుగాఁ దెలియునట్లు జయదేవకవిసార్వభౌముఁడు పతితజనైకబాంధవుఁడు 25. కపులనేత్రములను హర్షశోకతరళములను చూడుమన్నాఁడు. బాష్పములచే తెలియు నని ఆయన భావము. పంతులవారు 26. పర, 27. ఉరు అని ఆకపులకు కన్నులు పోవునట్లు చేసినారు. ఇది పద్యమఁట, కవనమఁట! ఆంధ్రీకరణమఁట! అదేమియుఁగాదు, శారదకు పంతులవారు పెట్టిన ముంతపొగకాఱు.

[పంచమ్యర్థము తెలియమి.]

విద్యాధరి—రాము నారసముల గములచేఁ జీల్పఁబడువాఁడగుచు నెదురుగ
2152 వచ్చుచున్నాఁడు పదిమొగముల రక్కసుఁ.

ఎదురుగ వచ్చుచున్నాఁడు—ఎవరికి? ఆకాశగతమైన విద్యాధరికని నేఁదలంపను; శ్రీరామునికిఁ గావలయును.—ఇఁట మూర్ఛితుఁడైన లక్ష్మణుని విచారించుకొనుటకు శ్రీరాముఁడు అవకాశాపేక్షియై అపరిమేయ బాణప్రయోగముచే రావణుని రణరంగమునుండి తొలఁగించినాఁడని మూలము. అట్లే 64 - వ పుటలో అమ్మహౌషధు లను పద్యమునకు తర్వాత గద్యములో రావణుఁడు వెండియు రామసమ్ముఖమ్ముగ వచ్చుచున్నాఁడని చెప్పఁబడియున్నది. ఆవాక్యమునకును ఈ “యెదురుగవచ్చుచున్నాఁడు” వాక్యమునకును నడుమ మఱి రావణుని ప్రస్తావము లేదు. కాన, నిట వచ్చుచున్నాఁడనుట తప్పనియు ‘పోవుచున్నాఁ డ’నవలసినదనియు విశదముగదా. వీరు వ్రాసినట్లు ఎదురుగానే వచ్చినచో నితఁడు కదనము నేయక రామయ్యగారికి మనస్సు కుదురుపాటునకు వచ్చునందాఁక ఏమిచేయుచుండెను? వీరెల్లెద్దురో, ఆవింత చూచుచుండెనా? ఈపొరఁబాటు గీర్వాణభాష తెలియమిచేఁ గలిగి ఊహాచాలమిచే నెలకొనినది. రామసమ్ముఖా త్పరాపతతి అను ముక్కలోని పంచమికి పణ్డితులవారి కర్థము తెలియలేదు. రామునిమ్రోలనుండి తొలఁగిపోయె నని యర్థము. విభక్త్యర్థజ్ఞానము లేక, సమ్ముఖా త్పరాపతతి, సమ్ముఖం పరాపతతి, యను రెంటికిని ఒకటియే యర్థము ఈయాంధ్రీకర్తగారు వ్రాసికొన్నారు. ఈరెండవవాక్యమే, ‘అమ్మహౌషధుల’ తర్వాతి గద్యములో [“రావణుండు వెండియు] రామసమ్ముఖమ్ముగ వచ్చుచున్నాఁడు” అను ముక్కకుమూలము. పంచమికిని [ఎదురుగ] సమ్ముఖముగ అనియే వ్రాసినారు, ద్వితీయకును సమ్ముఖముగ అనియే వ్రాసినారు. కవితాసత్త్వ మదియేగదా?

[డప్లంకపద్యము.]

తే॥ వత్సలక్ష్మణయంబకాబ్జములఁదెఱవు
[2] 2154 మయ్యెయువ్వెత్తుగసమస్తమస్తమయ్యె
భాగ్యమర్కకులమునకుబ్రదిమిరాము
నకునునయనాంజనంబూర్మిళకునునకట.

1. ఊర్మిళనయనాంజన మస్తమయ్యెనుటచే సౌమిత్రి మృతిఁజెందినాఁడని నిస్సందేహము. శివశివా! ఇది యెక్కడితిక్క! అర్కకులభాగ్యము, రాముజీవితము, ఊర్మిళానయనాంజనము (ఈ) సమస్తము అస్తమయ్యెనని పద్యమున కర్థము. కానిచో, సమస్తమస్త మయ్యెననఁగా సర్వవిశ్వమును అస్తమించినదని యర్థము చెప్పి, అచటికి ప్రథమవాక్యము ముగింతము. ఆపక్షమున శ్రీరాముఁడు అర్కకులభాగ్యము లోనగువానికి అకట యనియేడువనేల? ఊర్మిళకు నయనాంజన ముండనేల యని

యేడ్చుచున్నాఁడా? లేక, ఈభాగ్యాదులకు లక్ష్మణునితో ఐక్యము చెప్పుట తెనుఁగు రచయిత హృదయమా? ఆపక్షమున అట్టివాఁడవు ఇట్టి యవస్థపాలైతివని సంతాపించుటయు నాశయమా? కానిందు ఆపక్షమున ఈతెలుఁగు మూలమున కత్యంత విరుద్ధము. మూలము అమంగళార్థముగాదు. ఈయమంగళమునకు ప్రాయశ్చిత్తము గానే యున్నది.

హా వత్స లక్ష్మణ వికాసయ నేత్రపద్మే
మాగాదిదం యుగపదేవ సమస్త మస్తమ్
భాగ్యం దివాకరకులస్య చ జీవితం చ
రామస్య కిం చ నయనాఞ్జన మూర్మిళాయాః.

అయ్యో నాతమ్ముఁడా, లక్ష్మణా, కనుఁదమ్ములం దెఱవుము; దినకరకుల భాగ్యము రామునిజీవితము ఊర్మిళానయనాంజనంబును ఈసమస్తము నువ్వొత్తుగ నస్తమింపకుండునుగాక—అని యర్థము. అస్తమింపకుండునుగాక యను మాటను చక్కఁగా జపింపుఁడు, అస్తమయ్యె నన్నదోషము తొలంగును. 2. లక్ష్మణుఁడు తేఱకున్న, దినకరవంశమునకుంగల్గు క్షతికన్న, తనకుఁగల్గుమృతికన్న, నూర్మిళకుం గల్గు దుర్దశ అత్యంతశోచనీయమని శ్రీరాముఁడు తనకు స్నుషాప్రాయయయిన యా యబలయందు బాలయందు కరుణాతరంగితమానసుండై తదీయదుర్దశను తుదను, ‘కించ’ యని వేఱుచేసి చెప్పినాఁడు. ఆ ‘కించ’ చేత అంత యభిప్రాయము విశదమగుచున్నది. తెనుఁగులోని యమంగళపు డక్కంకబాజాలో నిదియెల్ల నణఁగి పోయినది.

౯౪-వ పుట.

[2] “మాపినతల్లికాళ్లకు నమస్కారణంబు నొనర్చునప్డు”—
2156 1. మాపినతల్లి కైకేయిగదా! ఇఁట సుమిత్రను రాముఁడు మాపినతల్లి యనుచున్నాఁడు. అశ్లీలతాదోషము. 2. కాళ్లకు—ఈ పదమును కవులు వాడినను వాడిరిగాని గ్రామ్యకక్ష్యావగాహిగా నున్నది.

విద్యాధరి.—ఈక్రోఁతియను బదితలల రక్కసునిచేఁ జేయఁబడిన యేర్పా
[3] టునం గొండ సిగరముం గైకొనుచు రాముని కెదురుగ వచ్చుచున్నది.—
2159 ఆంజనేయులు ద్రోణపర్వతముం దెచ్చుటం గని విద్యాధరి క్రోఁతి యేద రావణపక్ష మవలంబించి రాముమీఁద కొండశిఖరము వేయుచున్నదని శంకించి ఘల్లుపల్కినది. దశముఖేన కృతసంధానః— దశముఖునిచే [లేక, దశముఖునితో

చేయఁబడిన [లేక, చేసికొనఁబడిన] సంధిగలదై అనఁగా దశముఖునిపక్షము చేరి. 1. సంధానమనఁగా ఏర్పాటుగాదు. పైగా పంతులవారు 2. సంధానాత్ అని పంచమిగా మార్చుకొనియు నుందురు. 3. తదీయుఁడయిననే గదా వానియేర్పాటున కొడంబడును. కాన తదీయతాపాదకమయిన సంధినే సంధానమునే మూలోక్తమునే చెప్పక అసంభావ్యతాదూషితమైన యేర్పాటును చెప్పనేల ?

౯౫ - వ పుట.

శా॥ నాకస్త్రీకుచకుంభకుంకుమలసన్నానావిధస్థాసక
[17] శ్రీకాండంబు స్పృశింపకేచెఱుపనేచెన్ వాల్గలాఁడేఁడికన్
2176 వీఁకన్దారితదివ్యవారణశిరోనిర్యన్మణివ్యక్తహా
సైకంబెవ్వనిచేతవాసవయశోహచ్చంద్రహాసంబగున్.

1. వాసవయశో హచ్చంద్రహాసంబు— అవిమృష్టవిధేయాంశతాదోషము. 2. హచ్చంద్ర— ఇందలి హత్తను నాదడంబరమునకు నశాబ్దికు లలరుదురు. మూలమున చన్ద్రహా [చన్ద్రహాసః] అనియున్నది. చన్ద్రహన్ అని ప్రాతిపదికముగదా. దానిని 'చన్ద్రహత్' అని భ్రమసి వీరిట్లు ప్రయోగించి యుందురా ? " అన్యేష్వపిదృశ్యతే" అనుసూత్రముచే సర్వోపాధివ్యభిచారముగా డప్రత్యయముపెట్టి " చన్ద్రహ" అని అకారాంతప్రాతిపదికమును సాధించి దానిపై ఆచారార్థక్విప్పుచేర్చి అటుపై శతృప్రత్యయముకూర్చిన నీయశోహత్తు సిద్ధించును, గాని, దృశ్యతే అని పెద్దలు తాముగన్నవానికి చెప్పఁగా ఇటుమనమే పెద్దలమై మనముగన్న దీనికి చెప్పవలసియున్నది. హృచ్చంద్ర అనిదిద్దుకొన్నబాగు. ఏదోఒకసాధనమార్గముకూడ చూపినపిమ్మట నిఁకనేలదిద్దుకొందురు. పయము దిద్దుకొన్నారా ? కఖగఘప్రాసము దిద్దుకొన్నారా ?

కవనంపుసొంపు. — ప్రాసజిత్తు యథాపూర్వము. నాక అర్థలబ్ధము. 3. శ్రీకాండము, 4. వీఁక, 5. ఏక—పాపరపుల్లలే. 6. లసన్నానావిధ—య. ఇటు నానావిధయని చెప్పుటవలనం బ్రయోజనము లేదు. 7. ప్రాసబంధువైనవీఁకకు అన్వయక్లేశము మెండుగా నున్నది. 8. అగుధాతువుతో వీఁక నగున్ అని యన్వయమేని అర్థ మేమి ? 9. దారితాదిసమాసగర్భస్థపదములతో నిది యెట్లన్వయించును ? ఇది యేమి యశ్వత్థామాస్త్రమా ?

మూ. విన్యాసం నాకనారీకుచకలశలసత్కుఙ్కుమస్థాసకానా
మస్పృష్ట్వా మార్ష్టు మానీ దనికలహాకళాకోవిదః కో విదగ్ధః

భిన్నస్వర్గేభకుమ్భస్థలబహుళగలన్మౌక్తికవ్యక్తహాసః
కస్యాక్రీడత్కరాజ్ఞే త్రిదశపతియశశ్చన్ద్రహా చన్ద్రహాసః.

10. కుచకలశలసత్కుఙ్కుమస్థాసక.— కుచకుంభములందు, [లసత్ =] ఒప్పుచున్న, కుంకుమమైపూంతలు అని యర్థము. వీరు లసత్తును కుంకుమకు తర్వాత వేసినారు. కుంకుమలసత్ ... స్థాసక అన్నారు. ఇందలిభేదమును కుంకుమమే స్థాసకమగు నని యెఱుంగు సహృదయులే యెఱుంగుదురు. అవిరుద్ధార్థము కలుగునట్లుగా ఆసమాసమును విగ్రహించుటకు ఎంతక్లేశము వలయునో పడియే యెఱుంగుఁడు. **11**. నానావిధ అని ముందు [అనావశ్యకముగా] చెప్పియు మఱల కాండ అననేల? **12**. మూలమందు మౌక్తిక అనుటచేఁ గలిగిన హాసోపమానోపయోగ్యర్థస్ఫూర్తిసౌకర్యము మణిశబ్దంబునం గలదా? **13**. వాసవ—మూలములో త్రిదశపతి; దానిచే దేవసమూహ సమన్వితుఁడై యింద్రుఁడు ఇతని కోడె నని యితనిజయోత్కర్ష తెలియుచున్నది. తనప్రజలను దేవతలను ఇంద్రుఁ డితనివలననుండి రక్షింప నేరఁడాయెననియు తెలియుచున్నది. ఏకాకిని ఇంద్రునిం గొట్టుటగాదు సదిక్పాలునే కూల్చుటయనియు విశదమగుచున్నది. ఇదియెల్ల వాసవ యనుటచే తుస్సయినది. **14**. మఱియు అగుఁ అనుచో ఉద్దేశ్య మేది, విధేయ మేది? దారిత ...నైకంబు విధేయముగాను, వాస...సంబు ఉద్దేశ్యముగాను వాక్యమందగపడుచున్నది. **15**. ఇందు వాసవునియశము నడంచుటయు విధేయాంశమే, దానిని ఉద్దేశ్యములోఁజేర్చుకొనుట సరియే? **16**. యశోహర్త యశశ్చంద్రహామునకు సమమా? **17**. న్యాసమునకు—“నానావిధ, శ్రీ” లుపమములా? అక్కఱతో ప్రీతితో చేసికొన్న న్యాసము విన్యాసము. పతులుచేసినదనియును స్ఫురించుచున్నది. వైవిధ్యమాత్రమా దీనిస్వారస్యము? శోభామాత్రమా దీనిస్వారస్యము? పతికృతప్రీతిపూర్వకరచనావైదగ్ధ్యము దీనిస్వారస్యము. దానిం జెఱిపెఁనాఁడనుటచే, బడిపంతులు ఓనమాలు నేర్పునపుడు క్రొత్తయక్షరములు వ్రాయుటకై మంటిలో తొలి వ్రాసినయక్షరములను చెఱుపువిధముగా మకరికాపత్త్రరచనను చెఱిపె ననియర్థము. అంతియగాని వారికుచకుంకుమమును స్నానశ్లిథిలాపగతమువలె పోఁగొట్టెనని యర్థముగాదు. మూలమునకు వీనిచే బందీకృతభర్తలై దేవాంగనలు సోరస్తాడమేడ్చిరి, అశ్రువులుగురిసిరి, అని యర్థము; బందీకృతభర్తలై రని ఫలితార్థము. అభూయోధారణము ఏతత్కార్యముగా గమ్యమగుఁగాక. మార్ష్టిమ్=తుడిచివేయుటకు; చెఱుచుటకుఁగాదు.

ఘర్మామ్భోవిసరవివర్తనైరిదానీం। ముగ్ధాక్ష్యోః పరిజనవారసున్దరీణామ్
తత్పాత్రీనిర్మితవిచిత్రపత్త్రరేఖా। వైదగ్ధ్యం జహాతి కపోలకుఙ్కుమాని. భవ.

శ్రీశబ్దముచేతనే వైపర్థ్యము వచ్చునందురేని, వచ్చుఁగాక, పతిక్రృతత్వము విన్యాసశబ్దముచే వచ్చునుగాని దీనిచేతరాదు.

[అంతయుంగలదు ఐదువతనముతక్కువ అన్నట్లున్నది.]

[20] 2196 శా॥ పోలంబల్కుఁడు మెట్టులీవశముఖుంబోరంబడన్వజ్రఘా
తాళుల్నవ్వెడువాఁడువీఁడహావిహాయస్సారకాసారస
ల్లీలస్వీనివి పాణిపద్మములు మేల్మేలౌననంగంగడుం
గైలాసంబునుజంద్రమౌళియుతముంగావించెరాయంచగాఁ.

1. ఆళుల్—మూర్తపదార్థమునకు పాదపూరణార్థము ఆళిపెట్టిన అదియే అసహ్యము, అమూర్తమయిన ఘాతక్రియకు పెట్టిన నిఁకఁజెప్పవలయునా! 2. పడన్—కర్త వజ్రఘాతాళులు. ఎవరికి పడినివి? యుద్ధములోఁ బడినవఁట, ఈయన నవ్వినాఁడఁట. నేనును నవ్వుచున్నాను. దీన నతని బలపరాక్రమము లెట్లు తెలియును. వీఁడు పోరఁగా వీఁడు పడఁగా అని యన్వయమా? 3. పోరి, పడి, అనియేని యున్న నీయన్వము బాగుపడును. పూర్వార్థముగతి యిట్లైనదిగదా; ఉత్తరార్థముం జూతము. దాని కర్థ మిది.—ఆకాశసరస్సున ఇతని కేలుదామరలు కైలాసమును రాయంచగాఁ జేసినవఁట? 4. కైలాసమును రాయంచగా ఇతని కేలుదామరలా చేసినవి? ఆకాశమును సరస్సుగాను, ఇతనిచేతులను తామరలనుగాను, చేసినవారే కైలాసమునుగూడ హంసగాఁజేసినారు. సాధర్మ్యమహిమచే ఆకాశము సరస్సువలెనున్న, ఇతనిచేతులు తామరలవలె నున్న, ధావళ్యాది సాధర్మ్యముచే కైలాసము హంసవలెనుండెను. కాని ఆధావళ్యాదికము కైలాసమునకు ఇతని చేత వచ్చినదిగాదు. కాన ఈవర్ణన అసంబద్ధ ప్రలపితముగా నున్నది. 5. ఇందు కైలాసమును ఇతనిచేతు లెత్తినవని యితనిబలోత్కర్షం దెలుపుట సున్నయైనది. కావున నీపద్యము పొల్లు. 6. సత్తు ఒకటి. ప్రాసజిత్తు :—కైలాసమర్థలబ్ధము 7- 9. కడపుమూఁడును అంటించుకొన్న మీసములు. 10. వీనివి వచ్చినవి. అవి యేవో అని సందేహమువలదు, పాణిపద్మములు. 11. కడుఁ—అదృశ్యదేవతలు మొదట మేల్మేలన్నారు, ఇంకను చోటుండినది, అంతట ఔనౌనన్నారు, అప్పటికిని చోటు మిగిలియున్నది, వారేమి చేయుదురు, మఱల మఱల 'మేల్మేలు,' 'ఔనౌను,' అనుచు ఉండిరి. 12. ఆదిలో ఇతనిపాణులు కైలాసమును చంద్రమౌళియుతము చేసినవని, అనఁగా చంద్రమౌళిని తెచ్చి కైలాసమం దుంచినవని తోఁచును. తర్వాత రాయంచగా చెక్కినవని సిద్ధాంతమై పోవును.

శా॥ కిం బ్రూమో దశకంధరం నిజచమూరక్షైకవాటీభవ
ద్వక్షఃపీఠపతత్కఠోరకులిశాఘాతేషు జాతస్మితమ్
వ్యోమాభోగసరోవికాసిని వనే యత్పాణిపఙ్కేరుహాం
కైలాసేన శిరస్థితేన్దుకలికోత్తంసేన హంసాయితమ్.

తన సేనను రక్షించుతలుపుగా నెప్పుచున్న (తన) వక్షఃపీఠమున పడుచున్న కఠోరవజ్రఘాతములకై యెవనికి చిఱునగవు గలిగెనో, మఱియు ఆకాశవిశాలత యనుసరస్సులో వికసిల్లియున్న యెవనికేలుదామరగుబురునందు కైలాసము శిరఃస్థితచంద్రకలికాశేఖరము హంసవలె రాజిల్లుచుండెనో, అట్టియాదశకంధరుని నేమని పొగడుదుము.—13. పూర్వశ్లోకములో 'త్రిదశపతి యశశ్చన్ద్రిహా' అను విశేషణముచే ఇంద్రుఁడు రావణఖడ్గమునుండి తనప్రజలను త్రిదశులను కాపాడనేరఁడాయెనని తెలిపి, ఇందు రావణుఁడు ఇంద్రుని వజ్రాయుధమునుండి తన సేనను కాచెనని కవి వర్ణించినాఁడు. 14. కవాటీభవత్—కవాటశబ్దస్వారస్యమేమన;—వజ్రము తన సేనపైకి పోనీక తా నడ్డపడి తనఱొమ్మున దానిదెబ్బను గ్రహించి తన సేనను గాచినవాఁడై, కొండల వ్రక్కలించునదైన యావజ్రము తనఱొమ్ము నేమియు నొంప నక్షమముకాఁగా, నీయాయుధముశక్తి నాబలముముందఱ ఏపాటి, యనునర్థముగా మందహాసము చేసినాఁడని యభిప్రాయము. కవాటశబ్దముచే నిజసేనారక్షణము విశదము. తలుపువేసికొని యింటిజనులు ఎట్లు నిర్భయముగా నుందురో అట్లే ఇతని సేనలు యుద్ధములో ఇతనివక్షముచే రక్షణపొంది ఇంద్రాదిశత్రువులను సరకుగొనకుండెనని స్వారస్యము. 15. వక్షఃపీఠపతత్తనుటచే వజ్రాయుధప్రహారములు తగులుట ఇతనిఱొమ్మునకే యని స్పష్టమేగదా? ఇంద్రుని వజ్రఘాతము రావణువక్షముపై పడెనో లేదో దేవునికే యెఱుకగాని, పంతులవారి పేనాయుధాఘాతము "నిజచమూరక్షై కవాటీభవద్వక్షః పీఠపతత్కఠోర" అను విశేషణముపైఁబడినది, మనకే యెఱుక. ఇందువలననే పూర్వార్థము తత్తకపిత్తక యైనది. 16. ఇందులో ఉత్తరార్థమున రావణునిచేతులనెడు తామరగుబురులో కైలాసము హంసవలె నుండినది యని అధికరణార్థసప్తమీ ప్రయోగముచే రావణునిచేతులలో కైలాస ముండెనని యర్థమగుటచేత కైలాసధరణము చెప్పఁబడినది. ఆధరణము పద్యములో నున్నదైనది. 17. వ్యోమ...వికాసిని, అనుటచే ఆధరణము ఉద్ధరణమైనది. 18. కలికా—మొగ్గ. 19. ఇందుకలిక = మొగ్గచంద్రుడు, లేఁతచంద్రుఁడు; శ్లేషచే చంద్రుఁడనెడుమొగ్గ. ఆమొగ్గ ఉత్తంసముగాఁగలవాఁడు శివుఁడు. చంద్రమౌళి యన్న నీస్వారస్యము కలదా? 20. రావణుని వీఁడు అని తిరస్కారముగా

పల్కుటు సరిగాలేదు. పద్యము నిట్లు మార్చుకొన్నచో సారమేమో రాదు గాని కొంత సందర్భశుద్ధియేని కలుగును.

ఏలీల న్వచియింతు మీదశముఖుఁ హృత్ప్రీతిపై వజ్రఘా
తాళు ల్దాఁక నితం డని న్నగు విహాయస్స్వార కాసారస
ల్లీలఁ వీనికరాబ్జషండమున మేల్మేలౌననం గ్రాలె నా
కైలాసంబు శిరస్థసచంద్రకలికాకల్పంబు రాయంచగాఁ.

శా॥ హేలోన్మూలితశూలిశైలములుదత్తేలాదిలోకార్తులుఁ
[3] 2199 శ్రీలంకాభయదంబులింద్రనగరస్త్రీబృందబందీకర
శ్రీలంబుల్ జనకాత్మజాకుచలసచ్ఛ్రీకుంకుమాస్థంబులే
మాలోకింతుముపంక్తికంఠజయదోర్వ్యాపారముల్ప్రాలెదుఁ.

1. ఇలాది, 2. శ్రీ, 3. శ్రీలంబుల్, 4. శ్రీ, 5. ఏమాలోకింతుము [పశ్యామః అనుపాఠముకన్న సోత్కర్షమ్ అనుపాఠమే శ్రేయము] 6. లంకాభయదంబులు [లంకా + అభయద అనుటకు లంకా + భయద అనియు భేదము లభించునట్లు వ్రాసికొనుట.]—ఇవి కవనము కుదురమిని "ఏమాలోకింతుము" అని సాక్ష్యము చెప్పుచున్నవి. 7. ప్రాసజిత్తున్నది :—హేల అర్థలబ్ధము, కడమమూఁడును బజారుచెత్త.

చే [తెరలో] ఓయి దశకంఠుఁడా,

[6] తే॥ అకటసౌజన్యముక్తుఁడవగుచునీవు। ఖరుఁడుమారీచుఁడునువాలియరిగినట్టి
2205 త్రొంటిదారినెయరుగంగఁగొంటివీవు। నంధుఁపునఁబడునంధానుగాంధునివలె.

విద్యాధరుఁడు—వీనిచే సాకూతంబుగం బలుకంబడు దానినంతయు విందము.

ఈ నేపథ్యభాషితము శ్రీరాములది. [వీనిచే = రావణునిచే] విద్యాధరుఁడు దీని యుత్తరమః సాకూతంబనుటచే నిదియు సాకూతము గావలయు. 1. ఇప్పుడిది యున్నదియున్నట్లు చూడ నేమియు నాకూతము గానరాదు. 2. త్రొంటిదారి యనుటచే దౌర్జన్యమాత్ర మర్థమగుచున్నది. త్రొంటి లేకున్న నాబాణముచే చచ్చుటయని యర్థమగును. ఆయాకూతము త్రొంటిచే చెడినదిగదా? 3. ఇట తనంతట నర్థముకానున్న మృతిని ప్రయత్నపూర్వకముగా త్రొంటిశబ్దముచే నివారించినందున తర్వాత "అంధుపునఁబడు నంధాను గాంధునివలె" చూపిన దృష్టాంతము దీనికి సరిపోలేదు. దృష్టాంతము మృతిని సూచించుచున్నది, దార్ష్టాంతికము దానిని నిషేధించుచున్నది.

4. మఱియు "సంధువునఁబడుసంధానుగాంధునివలె" నల్లుటచే నాకూత మున్నను ఆవిష్కృతమై యనాకూతతం బొరయును. అట్లే సౌజన్యముక్తుఁడ వనుటయు ఆకూత భంజకమే.

పూర్వ మేవ ప్రయాతానాం ఖరమారీచ వాలినామ్
సౌజన్యముగ్ధః పన్థాన మనువర్తితు మీహసే.

5. సౌజన్య ముక్తపాఠమును సౌజన్యముగ్ధ యని దిద్ది, తొంటితుంటి విఱుగ, అంధువునఁబడు నంధాను గాంధునివలె వ్రాయుట మానిన మూలానుగుణమగును, ఆకూత సమృద్ధమగును. సౌజన్యముగ్ధుఁడనఁగా అమిత్రులమీఁదిచెలిమిచే గుణదోషము లరయనివాఁ డనియర్థము. ముందు వారుపోయినదారి యేదన రామబాణముచే చావు. పంతులవారిశైలిగానే తద్దోషములులేకుండ పద్యమును సవరించెద.

అకటసౌజన్యముగ్ధుఁడవగుచునీవు।ఖరనిశాటుండుమారీచకర్బురుండు
వాలియునుమున్నుచన్నయావర్తయందె।పోవఁగోరుచున్నావుపొల్పాలసుదిండి.

6. మఱియు అంధువునఁబడునంధానుగాంధునియం దొకవింత యగపడుచున్నది! పడినవాఁడు ప్రథమాంధుఁడా, ద్వితీయాంధుఁడా? పరుసగా నిద్దఱుం బడిననేగాని దృష్టాంతము సరిపోదు. పంతులవారివాక్యము ద్వితీయునిమాత్రమే కూల్చునుగాని ప్రథమునిం గూల్పదు. పడువిశేషణము సమాసగర్భగతాంధునికిఁ జెల్లదు, అంత్యాంధునికిఁ జెల్లును. ఆద్యుఁడు పడనిచో [అనఁగా ఖరాదులకు అపాయమ్ము లేనిచో] తదనుగతిచే నంత్యునికి [రావణునికి] అంధుపాతము [అపాయము] ఎట్లు? వివక్షితార్థసంగతముగా తెనుఁగువాక్యములు వ్రాసికొన వీరి కిఁక నెన్నిఁటికిఁ దెలియుట! ఈపాటి పద్యమయిన మూలమునకు సరిగా కుదురదుగదా!

౯౬-వ పుట.

"అంధువునఁబడునంధానుగాంధునివలె."

విద్యాధరుఁడు—వీనిచే సాకూతంబుగం బలుకంబడుదానినంతయు విందము.

[4] రాముఁడు.—వాక్సాయకముచే హృదయమునఁ గొట్టఁబడినట్టి వాఁడు
2209 పంక్తికంఠుఁ డిపు డేమిపలుకఁగలడు?

1. రంగమందు విద్యాధరియు విద్యాధరుఁడును దప్ప తృతీయుఁడు లేఁడు. రామప్రవేశమును ఎచటను ఇంక చెప్పలేదు. ఇట రాముఁడెట్లుట్టిపడినాఁడు! తెలివిగలవారికి దీనం దెలియదా ఇట నేదో గొప్పతప్పున్నదని? ఏతన్మూలము.

విద్యాధరః.—ఆకర్ణయామ స్తావత్సాకూత మనేన ॥ రామః ॥ వాక్సాయకేన హృది తాడితః కిమధునా వక్ష్యతి దశకంధరః.

2. "పలుకంబడుదాని"—ఈమాట అమూలకము. ఇది లేక భాషిత మసమగ్రము అనన్వితము. కాన దీనిని వీరు చేర్చుకొన్నారు. ఇంతియగాని ఇది లేమిలింగముగా వాస్తవమయినదోషమును గనిపట్టలేకపోయినారు. 3. ఆకర్ణయామః మొదలు దశకంధరః అను తుదవఱకు ఈవాక్యమెల్ల విద్యాధర భాషితమే దీనినడుమ అంధుని ముద్రణముచే రాముఁడు వక్తయయినాఁడు. వాక్యము ముద్రింపవలసిన రీతి యిది. 4. రాముని కిరుప్రక్కలం బెట్టిన జంటగోడలను పడఁగొట్టివేసి విసర్గ బావులను పూడ్చివేయవలసినది. ఈముద్రకుఁడు నాలుగుగోడలనడుమ రెండుబావులు కట్టించినయాకూత మేమి? అరక్షితముగాఁ బడుటకై గోడలు చాటుకొఱకు. ఒకబావి తనకు, రెండవది తన్ను అనుసరించినవానికి. ఇద్దఱు నొకటనే పడిన నిఱుకటమగును, చావుతప్పినం దప్పినం దప్పను. వహవ్వా వీని ననుసరింపవలసినదే!

విద్యాధరః.—ఆకర్ణయామ స్తావ త్సాకూత మనేన రామవాక్సాయకేన హృదితాడితః కిమధునా వక్ష్యతి దశకంధరః.

విద్యాధరుఁడు—వినదముగాక ఈ రామవాక్బాణముచే సాకూతముగా ఎదం గొట్టఁబడిన యీదశకంధరుఁడు ఇపుడేమి పల్కునో!

అంధుపునఁబడు నంధానుగాంధునవలె నను నిజోక్తి సాంగోపాంగముగా అన్వయించినదా? ఈ పాటి స్వబుద్ధివినియోగమెఱుఁగనివాఁడు కవితాతత్త్వవిత్తఁట! లోకులు కన్నుమూసికొనియున్నారు. ఈభాష కిట్లు విషముపోయు వీరే లోకు లామెను ముగించినట్లును తాము సంజీవనము సేయుచున్నట్లును ఎత్తుధ్వజమునుగూడ లోకులు హర్షించుచు చూచుచున్నారు! ఇట్టింద్రనుండి జగదీశ్వరుఁడే యీభాషను రక్షింపవలయును.

చ॥ ఖరుఁడన నెంతవాలియనఁగంగపిమారిచుఁడన్న జింకత
[27] క్షరముఖజంతులందునిమికాంచెద వేటికఖర్వగర్వమీ
2236 వరయుమువచ్చివీఁడిటదశాస్యుఁడుస్వఃపురవారణౌఘముక్
వరసమరంబునం గెలిచిభానీలు కేసరివానిఁగాంచెదుక్.

అటుగాకున్న;

శా॥ కేళీకేసరికేసరాంచితసటాక్షప్తోల్లసన్మంజుల
క్రీడాచామరకోమలానిలలవప్రశీతఘర్మాంబువా

శ్రీలుండితఁడుపం క్తివక్త్రుఁడుజయశ్రీఁగాంచుఁబంచాస్యస
ల్లీలాలాపముచేనపహ్నుతయశోలిప్సుండెవండాననిన్.

మూ.—ఖరః కీదృ గ్వాలీ కపి రపిచ మారీచహతకః
కురఙ్గ స్త్వా న్తత్వా కథమపి కథం దృప్యసి మనాక్
అయం పశ్య ప్రాప్తో దశవదననామా సురపురీ
కరీన్ద్రాణాం హేలారచితకదనః పఞ్చవదనః.

అథవా,

కాళీకేసరకేసరాఞ్చలసటాసాటోపసంపాదిత
క్రీడాచామరకోమలానిలలవాచాన్తశ్రమామ్భఃకణః
శ్రీమానేష దశాననో విజయతే తస్యాస్య పఞ్చానన
వ్యాపారప్రతిపాదనై రపి యశః కీదృక్సమున్మీలతి.

ఈ శ్లోకమునకు తెలుఁగుముద్రణములో కొంచెము భేదముకలదు

కేళీకేసరికేసరాఞ్చితసటా......................
... ...
..........................తస్యాస్యపఞ్చానన
వ్యాహారేణరణేష్వపహ్నుతయశః... ....

ఖరపద్యము.—ప్రాసజిత్తు:—ఖరుఁడు అర్థలబ్ధుఁడే. 1. ఖరముఖజంతులన్, 2. అతయము, 3. వర—ఈ మూఁడును వెఱిబొమ్మలు. 4. ఈవు, 5. వానిఁగాంచెదున్—ఈ రెండు పాదపూరణములు. 6. చెదునని వాక్కుపెట్టుకొన్నారు, చెడనేచెడినది. ఈ మాట లేకున్న పద్యము కొంతబాగుగానే యుండును. దశాస్యుఁడు కేసరి యని విధేయాంతముగా వాక్యము ముగియును. ఈచెడుట యొకటి దాపరించినందున దీనియన్వయముకై క్లేశము గల్గుచున్నది. వచ్చెనుకర్త దశాస్యుఁడు. 7. కాంచెదునకు ఎవరు? కేసరియా? దశాస్యుఁడనియే జఘన్యాన్వయముగా నెప్పకొనవలయును. 8. ఆపక్షమున, భావిలు ఏల? భావిలుట వానిఁగాంచుట గాదా? పదభేదముచే మీకు రోఁత తెలియదుగావలయును. గెలిచి వానిఁగాంచెడు కేసరి వానిఁగాంచెదున్. ఇప్పుడైన రోఁత వేయుచున్నదా? 9. గెలిచినది కేసరియా, దశాస్యుఁడా, వారణములను తాను గెలిచి కేసరివాని నొందినాఁడని యన్వయమా? దశాస్యుఁడు వారణౌఘమును గెలిచిన కేసరివాని నొందినాఁడని యన్వయమా? ప్రథమపక్షమున భావిలుపద మక్కఱలేదు. మఱియు నీపక్షము సరియునుంగాదు.

కేసరి స్వఃపురవారణౌఘమును గొట్టఁజాలదు. రావణుఁడు కొట్టినాఁడు. కేసరి కన్న నెక్కుడు కృత్యముచేసినయితనికి కేసరివాసింజెప్పుట సరిగాదు. ఆకేసరి యితఁడే అని యభేదమే చెప్పవలయును. గజవిశేషమును గొట్టిన కేసరివిశేషమగును, ఆయన్వయమే ద్వితీయపక్షముగదా. ద్వితీయపక్షమున ఆకేసరి యితఁడేగాన, వాసిఁగాంచెమ్ అనఁగూడదు. కావున వీరివాక్కు వీరికే ఫలించిన దంటిని. 10. మారిచుఁడు.—మారీచుఁడనిగదా రూపము. ఈరూపము ఛందస్సుకై చేసిన మషముగా నున్నది. 11. వీనియోగ మేమోగాని వీనిని భోజరాజు రెండుమార్లు నీచుఁ డన్నాఁడు. "మారీచనీచం జనయామ్బభూవ," "మారీచనీచమతి రాహవ మారచయ్య." ఇటస్వవర్గ్యుఁడైనను తనకత్యంతోపకారి యైనను అదియెల్లఁ జూడక రావణుఁడుగూడ పాతకుఁ డన్నాఁడు. కాన వీని కిట ఖరవాలులకు లేని పాతకబిరుదములో ఏమో కారణము స్వారస్యంబునుం గలవు. కాన పాతకకుత్సనను పాతమార్చుట సరిగాదు. 12, తత్ఖరముఖ — తచ్ఛబ్దముచే పరామర్శసిద్ధించి యుండఁగా న నావశ్యముతగా, బిగువులేని సడలుడుకవనముగా మఱల ఖరయనుట ఖరమే. 13. తునిమి.—మూ. కథమపి హత్వా = మహాప్రయత్నముచేత తునిమి. ఇటకథమపి అన్న యర్థమును భవభూతి యీలాగున వివరించియున్నాఁడు.

వృద్ధాస్తే న విచారణీయచరితాస్తిష్ఠన్తు హుం వర్తతాం
సున్దస్త్రీదమనే ప్యఖణ్డయశసో లోకే మహాన్తో హి తే
యాని త్రీణ్యకుతోభయాన్యపి పదా న్యాసన్ ఖరాయోధనే
యద్వా కౌశల మిన్ద్రసూనుదమనే తత్రాప్యభిజ్ఞో జనః. ఉత్త.

ఈముక్క పరమనీరసముగాఁ దోఁచి అనఁగా ప్రయోజనము తెలియక,పంతులవారు త్యజించినారు. కవికవితాతత్త్వమునకు వీరికవితాతత్త్వము మహాతేజస్సునకు తిమిరముగా నున్నది. 14. అరయుము—మూ. పశ్య = చూడుము. ప్రత్యక్షముగా నెదుట వచ్చి నిలిచి యరయు మనుట మందము. 15. దశవదననామా—అనిమూలములో నామశబ్దముకూడఁ గలదు. అందులతాత్పర్యము. ఆపేరు విన్నమాత్రాననే శత్రువులు పలాయితులగుదు రని. దాని నెత్తివేసికొన్నందున ఆస్వారస్య మిందు చెత్తగలసినది. దశాస్యుఁడు, కేసరి,—అనియిట్లు దశవదన, పంచవదన అని మూ. 16. మూలములో పంచవదన శబ్దమున అయిదుమొగములవాఁడు అనుశ్లేషయుం గలదు, 17. నాశక్తిలో సగమునకే సురగజములెల్ల నోడిన వని ధ్వని. అది యిట ధ్వంసమయినది.

కేళీకేసర్యాది.—ఆపద్యము వానిఁగాంచెడుచేత చెడినట్లు, ఈపద్యము 18. లిప్సుండెవండౌనని చే లిప్సుండెవండును లేక చెడినది. పూర్వార్థమున కర్థము:— ఆటసింగములజూలుతో చేసినయాటజల్లియొక్క పిల్లతెమ్మెరలచే ఎవనిచెమరు పీలువఁబడినదో ఆశ్రీమంతుఁడు. ఉత్తరార్థమున నన్వయమేమి? (౧) పంచాస్యలీలను చెప్పుటచే నెవఁడు అపహ్నుతయశోప్సును యుద్ధములోఁ బొందఁగోరునో అట్టి యీపంక్తి వక్త్రుఁడు జయశ్రీఁ గాంచును. (౨) పంక్తివక్త్రుఁడు జయశ్రీఁ గాంచును, పంచాస్యలీలాలాపముచే ఎవ్వఁడును అపహ్నుతయశోలిప్సుఁడు గాఁడు. ఇట పూర్వార్థమున రావణుఁడు తాను కేసరులను జయించినవాఁడని చెప్పుకొన్నాఁడు. ఇందుచే కేసర్యధికుఁడుగదా? కేసర్యధికుఁడు కేసరిలీలచే కీర్తిగోరుట సరిగాదుగాన, ఉత్తరార్థమున ప్రథమాన్వయము సరిగాదు. ద్వితీయాన్వయమున 'ఎవ్వఁడు' పదమును కాశీయాత్రయంత ప్రయాసపడి గడ్డిపిడికిటియంత ఫలముగా రావణపరత్వావిరోధముగా ప్రశ్నార్థకముగానే యర్థముచేసికొని, "పంచాస్యలీలాలాపముచే నెవ్వఁడును యశోలిప్సుఁడుగాఁడు" అను లోకసామాన్యోక్తిభావమును తప్పించి ప్రకృతోక్తిగానే సాధించినట్లు టీక విధించి, రావణుఁడు పంచాస్యలీలాప్రతిపాదనచే యశోలిప్సుఁడు కాఁడని యర్థము చెప్పెదము. అట్లు వీఁడు తాను లిప్సుఁడు కాఁడని చెప్పుకోనేల? లిప్సుఁడని యెవరన్నారు? వీఁడే పూర్వపద్యమున లిప్సువాయెనని దీననే తెలుపుచున్నాఁడు. తద్వ్యాఘాతార్థము ఇట నిట్లు చెప్పుకొన్నాఁడు. అటయిన స్వవచనవ్యాఘాతదోషము, దానిచే నసంబద్ధప్రలాపిత్వమును వీనికిఁ దప్పవు. యశోలిప్సువనై యట్లు చెప్పుకొంటి ననుటకన్న మూర్ఖత యొండు లేదు. మూలములో వీనికి ఈపెద్దమ్మ ఆవేశింప లేదు. తాను జయించినమాట ఆశ్లోకమున చెప్పినాఁడు. 19. తనప్రభావ మంతియగాదని, గజహంతయైన సింగమునుగూడ తాఁగెలిచినవాఁడని, యీశ్లోకమునఁ దెల్పినాఁడు. అథవా అనుట పూర్వోక్తకేసరిసామ్యము నిజప్రభావపరిమితి యనుభ్రమను నివారించుటకు. కాన నీలిప్స యీపద్యమును మాపినది. పంతులవారి కిట మూలపదముల కర్థము తెలియలేదు. యశః కీదృక్ సముస్మీలతి—యశః = కీర్తిని, కీదృక్ = (ఎట్టివాఁడు) ఎవఁడు, సముస్మీలతి = కోరును, అని గ్రహించినారు. స్వయమాచార్యులైనఫల మిది. ఇందు మఱియు విశేషములు.—20. దిగ్గజములకన్న ఇతనికేళీకేసరి బలిష్ఠమా? కాన పాఠము సరిగాదు. 21. కాళీకేసరి యనుటయే సరి. అపహ్నుతశబ్దమున స్వారస్యములేదు. దానిని పొందికనొందించుటకు క్లేశమువలయును. 22. మఱియు నిందును మూలమునంగల దశానన పంచానన శబ్దప్రయోగమందుఁ గల స్వారస్యము వక్త్ర ఆస్య యని పర్యాయపదపోషణముచే చెడినది. ఇంతియగాక దీనితర్వాతి లక్ష్మణవాక్యమున "దశాన

సత్వముచేనొండెం బంచాననత్వముచే నేమి” అనుదానం గలపరామర్శకు ఆపదము లే ఇటనున్నంగదా సొంపు గల్గును. జిత్తులు.—**23**. ఉల్లసన్మంజుల—పాదపూరణము. **24**. శ్రీ (పీత), **25**. శ్రీఁ (గాంచు),—యతిజిత్తులు. **26**. సత్ లంకెజిత్తు. **27**. లడప్రాసము.

భగ్ననౌక.

మ॥ మదముంబోనిడియావిభీషణువలెన్మారాముపాదాబ్జమం
[27] దుఁదగంజేరుటఁగమ్మితుమ్మెదగసంతోషమ్ముఁగాంతికనే
2263 నిదికర్తవ్యముగానిచోమిడుతగానేకమ్ముదుష్టాత్ముదు
ర్మదుఁడైకూలినకుంభకర్ణువలెరామస్ఫీతబాణాగ్నిలోన్.

మూ.— దూరోన్ముక్తమదో విభీషణ ఇవ న్యఞ్చచ్ఛిరశ్శేఖరః
స్వచ్ఛన్దం చరణారవిన్దయుగళే రామస్య భృఙ్గో భవ
కే నక్తంచర కుమ్భకర్ణ ఇవ వా కర్ణాన్తచక్రీభ
చ్చాపోత్సృష్టవిముక్తబాణదహనే సద్యః పతఙ్గో భవ.

1. మారాము—రాము అని మాత్ర మున్న నింతకన్న బాగుగా నుండును. అయిన నేమి చేయుదుము, ఈకాలమున యతులు మా నపేక్షింతురు. **2**. తగన్—దీనికిప్రాసముకర్త. **3**. చేరుట—రసభంజకపాదపూరణము. తుమ్మెదగఁగమ్మి=చేరుము; పాదాబ్జమందు తుమ్మెదవు గమ్మనఁగా పాదము నాశ్రయింపు మనియర్థము. **4**. తుమ్మెదగఁగమ్మి—గఁగమ్మి అనుటకంటె గమ్మి అన్న మేలు. **5**. సంతోషమ్ముఁగాంతికనేని—ఏమి వీనికి సీత దక్కునా? ఇంద్రజిత్కుంభకర్ణాదులు చచ్చినదుఃఖము తీఱునా? వీనికెట్టిసంతోషమ్మును లేదు గాని సంతోషము పరమహంస పరివ్రాజకాచార్యులవారికిఁ గలుగును. **6**. ఇది కర్తవ్యము గానిచో=వా. ఈరెండు నొకటియేజెలగ. దానికి వా సంకుచితావస్థ, తెలుగువాక్యము వ్యాకుచితావస్థ. **7**. గానేకమ్ము—గానే తీసివేయఁ గానే యీవాక్యము చక్కఁ గానే యుండును. **8**. దుష్టాత్మ—ఇది రావణసంబుద్ధి యైనచో, అస్థానసంరంభము. రావణుఁడు పాదాక్రాంతుఁడైనచో దుష్టాత్ముఁడు కాఁడా? అప్పుడును దుష్టాత్ముఁడయేని అమాటను ఆశ్రయణపక్షోపన్యాసమందనక విగ్రహణపక్షమందననేల? ఈపక్షమందేగదా దుష్టుఁడగును ఆశ్రయించిన నిర్దోషుఁ డగునుగదా, యని సమాధానమేని, ఇంకను ఆశ్రయించునో విగ్రహించునో తెలియక తిట్టుట తెలివితక్కువగా నున్నది. సంబుద్ధిగాదు, కుంభకర్ణునికి విశేషణమందుము, అని యుక్తియేని, కుంభకర్ణుఁడు రావణాజ్ఞచే రాముతోఁ బోరమడిసెనేగాని, స్వార్థమై యట్లుచేసినవాఁడు గాఁడు. స్వతంత్రుఁడేని వానిదోషములు చెప్పుట భీషణార్థము సముచితమే యగును. ఇట నట్టిసందర్భము

గాదుగాన తద్దోషోపన్యాసము అనుచితము, బలవంతుఁ డయ్యును రాముని చేఁ జచ్చినాఁడు అనుటకుమాత్రమే కుంభకర్ణసామ్య మక్కఱకువచ్చునుగాని, అంతకన్నం బనికి రాదు. కాననే మూలములో ఈ [దుష్టాత్మ] ప్రలాపము లేదు. పంతులవారు ఈపద్యములో నొకచమత్కారము చేసినట్లగపడుచున్నది. ఏమన, 9. తుమ్మెదతో విభీషణునికిని, 10. మిడుతతో కుంభకర్ణునికిని సంబంధము త్రెంచినట్లున్నది. విభీషణసామ్యము చేరుటకే, కుంభకర్ణసామ్యము కూలుటకే, అని వీరియన్వయము గాఁబోలు. రామస్ఫీతబాణాగ్ని కూలుటకు అధికరణమైనచో మిడుతకుఁ గానేరదు, మిడుతకైన కూలుటకు గానేరదు. మిడుతకు అగ్నిసంబంధము బలీయముగాన, కుంభకర్ణునికే నామము వేయువము. ప్రాసముకై 11. "దుష్టాత్మదుర్మదుఁడై కూలిన" అనునీదుర్భాషలు పలుకకున్న మూలమందుంబోలె నన్వయమగును. కుంభకర్ణునికి నామముక్కఱలేకయే యుండును. అట్లే 12. 'దగంజేరుట' లేకున్న విభీషణుండును మూలమందుంబోలె నిటను నిశ్చయముగా భృంగ మగును.

నష్టమయిన సరకులు.—13. దూర, 14. న్యఞ్చచ్ఛిరశ్శేఖరః, 15. స్వచ్ఛన్దమ్, 16. రే, 17. నక్తంచర, 18—24. కర్ణాన్తచక్రీభవచ్చాపోత్సృష్టవిముక్త, 25. సద్యః. ఇందులకుబదులుగా తేలినచెక్కలు ఎల్లెడలనవే, ఏఱుకొనుఁడు. 26. గవేషణీయమైన నీవి.—రాముని శరణు చొరుము, లేదా తద్బాణముచే నిదె మడిసెదవు. మూలములో నెల్ల సారభూతమైన పదము సద్యః [ఇప్పుడె] అనునది. దీనిస్వారస్యమేమన, నీకవకాశ మియ్యము అని. అది తెనుఁగునం బోయినది. 27. ఆయర్థము తుదను 'భృఙ్గో భవ' చానికి సరిగా ఈయర్థముతుదను 'పతఙ్గో భవ,' అనుకూలకల్పము 'భృఙ్గో భవ' ప్రతికూలకల్పము 'పతఙ్గో భవ' అని యనుశ్రుతిసామ్యముచే పోషితమైన స్వారస్యచంద్రిక యీ తెనుఁగురాహువుమోర నదృశ్యమైనది.

తే॥ అయ్యొఖండితమిష్వాసమనుచువగవ। కూనరాయింకనేదేనియుఱుతరాయు
2264 ధంబుఁగఁడఁగుముమఱియుయుద్ధంబునకిఁవు।డీవునాతోడఁబోరాడనెంచితేని.

ఈవు నాతోడఁబోరాడ నెంచితేని—ఈముక్క పద్యపూరణము, చక్కఁగా ఏడ్చినట్లున్నది.

౯౭ - వ పుట.

చ॥ ఎదితననామసామ్యమునకెంతయునైఁపకకోపమూనియే
[5] పొదవఁగఁద్రావెఁబల్మఱుస్వరుత్పలదృఙ్ముఖచంద్రహాసము
2269 య్యదివినవేమియియ్యదెదశాననబాహుపటీరకాననా
స్వదఘణిచంద్రహాసమువిభాజితపార్వణచంద్రహాసముఁ౯.

మూ.—ఆకర్ణిత స్తవ దశానన బాహుదణ్డ
శ్రీఖణ్డకాననఫణీవ న చన్ద్రహాసః
యేన స్వనామపదసామ్యరుషేవ పీతః
స్వర్లోకలోలనయనాముఖచన్ద్రహాసః.

ఇంచుమించుగా, 1. ఎంతయునైనఁ పక=కోపమూని=ఏపాసవఁగ. 2. పల్మఱు—పా. 3. వినవేమి=పరధ్యానముగా నున్నావేమి? లేక, నామాట వినిపించుకోవేమి, అనియర్థము ; నీవు వినలేదా అనునర్థ మపేక్షితము. 4. విభాజితపార్వణ చంద్రహాసముఁ—ఇది పంతులవారి సొంతము. ఇందలి ఁ కొనమూలుగు. ద్వితీయగా నన్వయింపదు. సముచ్చయ మన యోగము లేదు. పంతులవారు ధర్మార్థము చేర్చి నవిశేషణము. పరాక్రమముం దెలుపదుగాన దానిని జయదేవుఁడు వేయలేదు. వీరు దానియుక్క ఎన్నిదమ్మిడీలకు కొన్నదో అది యేల చెప్పకవదలినారు? పాదపూరణములకు చోటుండదనియా? ఈపద్యములోని వ్యాకరణపాండిత్యగమకము.— 5. తన నామసామ్యము.—నామము తనదా, సామ్యము తనదా? నామము తనదేని సమాసము ఘటింపదు. నామ యని ముగాగమము లేక సాధ్యసమాసముగాఁ గూడదు. దానిపేరు తానుంచుకొన్నచో తన్ను తానే ఖండించుకోవలసినది, తనపేరు అది యుంచుకొన్నచో దానిని దండింపవలసినది. పంతులవారిసమాసమును చక్కఁగా అన్వయించువారు దానిపేరు తానుంచుకొని దానినిదండించునట్లు పద్యార్థము చెప్పవలయును. ఇది యసంబద్ధముగదా. సంబద్ధము నేయుటకై తనపేరే అది యుంచుకొన్నట్లు అర్థముగా తన శబ్దమును నామతో చేర్చుకోవలయును. ఇది అలక్షణముగదా. పంతులవారికి నిజశబ్దార్థము తెలియకపోయెఁగాని నిజనామసామ్యమనివ్రానికొన్న ఈలక్షణదోష ముండదు.

మ॥ పదియాబాహులచేత నేదశదిశల్ ప్రధ్వంసముం బొందవే
[3] ర్పదియాబాహులుభారమాత్రములుగాఁబల్పొందురుద్రుండగుం
2272 గదయారాధ్యుఁడు కేశవుండుజడధింగాగూర్కునెల్లప్డునిం
కెదికర్తవ్యమటంచునెంచుచునులంకేశుండుఖేదించెడుఁ.

1. భల్పొందు—బాహువులకు క్రియయా, రుద్రునికి జేతవ్యతాసమర్థకవిశేషణమా? 2. జడధింగా గూర్కు—కూర్కుట యడ్డమా, జలధి యడ్డమా? రెండునేని కాశబ్దమును జలధితో చేర్పనేల? జలధింగా గూర్కుఁగా నెప్డునని రెంటిం బెట్టరాదా? అధికమున కధికఫల మ్మగునుగదా? 3. బాహువులకు హిమగిరిప్రాగ్భార

ఛాజః అనిమూలములో నున్న విశేషణమును ఇందు చల్లఁగా వదలివేయుటకుఁ గార ణ మేమి?

మ॥ ధనువుల్ఖడ్గములోనుగాఁగలుగుశస్త్రౌఘంబు లేదంక్రుద్ధుఁడై
[10] తనరన్రావణుఁడారరామశరకృత్తస్వీయమూర్ధంబులన్
2282 గనియువ్వెత్తుగనింగినొక్కొకటినే కైకొంచు వేర్వేతులన్
బొనరంబై కెగయించుచుండనభుజంబుల్సేయుసార్థంబులన్.

లఘువుపై నప్రాసముగాన దానితల్లిదండ్రులు 1. తనరయ్య 2. పొనరమ్మ యిరువురును "కని" యోగక్షేమము విచారించుకొనుటకు రాకమానరైరి.

3. రామశరకృత్తస్వీయమూర్ధంబులన్—రాములవారు తమతలలనే ఖండించుకొని రని దీని కర్థము. స్వీయశబ్దము రావణునికేగాని రాములకుఁ జెందదన నుపపత్తిలేదు. ఈసమాసమెల్ల బహువ్రీహియై రావణవిశేషణ మాయెనేని అపుడు స్వీయశబ్దము రావణునికే అన్వయించును. ఈపంతులవారు లక్ష్మణునిపై కన్నువేసి యతనిం గడతేర్పఁగా ఆంజనేయులవారు రక్షించినారు. ఇట రామునిపై కన్నువేసినారు, ఎవరు రక్షింతురో తెలియదు. 4. వేర్వేతులన్—ఇప్పటికె కొన్నిచేతులను చెప్పకయే వేర్వేతు లనుట యసంబద్ధముగానున్నది. కైకొంచున్ అనుచో కైశబ్దము ఉన్నదనుట తిక్క; కైగొంచు అనియేని లేదు. 5. ఒక్కొకటి ననుటచే ఒక్కొక్కతల నని యన్వయ మగుచున్నది. ఒక్కటొకటం గైగొంచు అనియున్న కొంతసరిపడును. 6. పైకెగయించుచున్—ఊర్ధ్వముగా విసరుచు అని యర్థమగుచున్నది [రామునిమీఁదికి] విసరుచు అని యర్థముకావలయు, కానిచో క్రుద్ధుఁడై యన్నప్రయోజనము లేదు. ఇతరాయుధములు లేనందున తనతలలనే [పిరంగిగుండ్లనుంబోలె] రామునిపై ప్రయోగించెనని భావము. 7. భుజంబుల్సేయుసార్థంబులన్—మూలములో ఇరువదిభుజములను అనియున్నది. భుజములు రెండు సార్థము లయినను భుజములుసార్థ మగుటయేగదా. 8. ఉవ్వెత్తుగ అన్నను పదితలలును ఒకమాఱే ఖండితము లయ్యెనని యేర్పడదు. మూలములో ఇరువదింటిని సఫలీకరించు నన్నందున పదితలలును శ్రీరాములు ఒక్కమాఱే నఱికిరని యర్థము సిద్ధించుచున్నది. 9. భుజంబుల్ సార్థంబులన్—భిన్నవిభక్తికత లేకున్న సరి. 10. ఆపిశబ్దముం గనుఁడు.

ధనుర్నిస్త్రింశాదిప్రహరణగణచ్ఛేదకుపితః
దశాస్యః స్వాన్మూర్ధ్నో రఘుపతిశరశ్రేణిదళితాన్
కరై రేకై రేకై ర్నభసి భృశ మాదాయ యుగపత్
క్షిపన్నైకై రన్యై స్సఫలయతి దోర్వింశతి మపి.

చ॥ ఎటులెటు రామబాణములఁగృత్తములై యెగురుందశాననో
[13] ద్భటశిరముల్ నభంబున దివస్పతికింబులకాంకురాళితో
2295 నటులటు లేచుఁబెంపుగఁబ్రహర్షతరంగములిందు కేనిక
కుటిలనిశాటమూర్ధచయకుర్దనకృత్యవినోదనావృతుల్.

ప్రాసజిత్తు— 1. ఉద్భట 2. కుటిల. యతిజిత్తు 3. కుర్దన. 4. పెంపుగ—పా. ఈపద్యమునకు నిర్బాధమైన యన్వయార్థములు.—రాముబాణములచే రావణశిరములు ఖండితములై యెగిరినకొలందియు: ఇంద్రునికిం బులకలతోఁగూడ హర్షతరంగములు ఏచెను, రామునికి రావణశిరఃక్రీడావినోదావరములు ఏచెను.— 5. పులకాంకురాళిని పూర్వమున కన్వయముచేసికొంకమన్న పులక లెగురునా?

మూ.—ఏతా న్యస్య యథా యథాశు విశిఖైః కృత్తాని రక్షఃపతే
రుద్గచ్ఛన్తి శిరాంసి భీతిపులకైః సాకం దివౌకఃపతేః
ఉన్మీలన్తి తథాతథా రఘుపతే ర న్తః ప్రమోదోర్మయః
కణ్ఠచ్ఛేదవినోదకౌతుకభరవ్యగ్రీభవచ్చేతసః.

రామశరకృత్తములయిన రావణశిరములు దేవేంద్రునిభీతిపులకాంకురముల తోఁగూడ నిగిడినకొలందియు కంఠచ్ఛేదవినోదపరాయణచిత్తునికి శ్రీరామునికి హర్షతరంగములు నిగుడుచుండెను.—తాత్పర్యము.—రామబాణములకు రావణశిరములు తెగి నింగి కెగయుచుండెను. వానిం గన నింద్రునికి భీతిచేఁ బులకలువొడముచుండెను. విశేషముగా తలలను తఱుగుక్రీడచే రామునికి హర్ష మెచ్చుచుండెను; అని, ఈ యర్థము వచ్చునట్లుగా తెలుఁగుపద్యమును అన్వయించుకొందమన్న, 6. దివస్పతికిన్ అనుకిషష్ఠికి బదులు దివస్పతియొక్క యని యొక్కషష్ఠియున్నయెడల నందులకను కూలముగా నుండును. అప్పటికిని ఉత్తరార్ధమందు అన్వయము కష్టమే. 7. హర్షతరంగములు... ఆదృతులకు విశేషణమా,... ఆవృతులు హర్షతరంగములకు విశేషణమా? హర్షతరంగములు బహువ్రీహి గానేరదు. ఆవృతులను బహువ్రీహిగావిగ్రహించుటకు టిక్కప్రజ్ఞయే గాని సామాన్యప్రజ్ఞ చాలదు. కాన ఉభయంబును ఘటిల్లదు. ఇట నొకవిశేషముకలదు. 8. పంతులవారు చేతసః రఘుపతికి విశేషణముగాను షష్ఠ్యేకవచనముగాను గ్రహించియుండరు. 9. ఉర్మయః వలెనే చేతసఃకూడ [చంద్రహాసమును నపుంసకముచేసినదోషమునకు పరిహారముగా దీనిని పుల్లింగముచేసి] ప్రథమాబహువచనమని తలంచి అబహువ్రీహిగా తెన్గించియుందురు. 10. మఱియు మూలమున చతుర్థపాదములో కంఠచ్ఛేదము చెప్పఁబడినది. ఇందు మూర్ధకుర్దనము చెప్పఁబడినది. కుర్దన మనఁగా క్రీడ. చతుర్థపాదములు సమార్థకములు కావు.

11. ఛేదము చెప్పుటచే ఎంతఖండించినను తలలు తఱుగకున్నవని కౌతుకకారణము చెప్పఁబడినది. 12. తలకాయలయాట యనుటచే అసంఖ్యేయశిరోత్పత్తి సూచితము గాదు. సైంధవునిశిరమును అర్జునుఁడువోలె ఒక్కశిరమునే శ్రీరాములవారు బాణములచే ఆకాశమున త్రిప్పుచు క్రీడించుచుండవచ్చును. 13. అచేతనములయినయాతలలే క్రీడించినవనుట పరిహాసము. పంతువారిశైలికి భంగము లేకుండ, 'దివస్పతిదా' అనియు, 'మూర్ధపటుకూటవిఖండనకేళికాంక్షికిన్' అనియు, మార్చిన, ఈపద్యమునకు మూలముతో వైరము అంతగా నుండదు. మూలమున చతుర్థపాదము రఘుపతికి విశేషణముగా నున్నది. ఇందును అట్లే ఈమార్పుచే నయినది.

౯౫ - వ పుట.

ఉ॥ ఈతఁడురాముఁడేవఱకునేపునఁదున్మశిరంబులద్దశా
[2] స్యాతతహృద్వ్యథంజెలుపఁడౌనవఱకెంతయుసంతసంబునే
2297 యాతఁడురావణుండెనయహృత్సరసీరుహమందునంధరా
జాతనిరంతరంబుగనుజక్కఁగనెక్కొనియుంటచేఁగదా.

1. రావణు సంతోషమునకు కారణము హృద్వ్యథం జెలుపమి గాని శిరఃఖండనము గాదు. మూలములో శిరఃఖండనాసక్తి హృద్వ్యథం జెలుపమికి కారణముగాఁ జెప్పఁబడినది. వీరు ఆకారణత్వమును చెప్పమిచే శిరఃఖండనంబును సంతసమునకుఁ గారణమై పద్యము ధ్వంసితమైనది. 2. మూలమునుబట్టి 'ఏవఱకు' చెలుపమికి విశేషణముగా నుండవలయును.

అయం యావ ద్యావ త్ప్రభుహృదయపీఠం రఘుపతిః
శిరశ్ఛేదాసక్తో న దశవదనస్య వ్యథయతి
అయం తావ త్తావ ద్వహతి ముద ముచ్చై ర్దశముఖః
కి లైతస్మిన్ దేవీ జనకపతిపుత్రీ నివసతి.

నణప్రాసము, సారత్యాగము.

[2] ఆ॥ వికచకుసుమవిసరవిలసితమృదుశశి। మణిమయోరుతల్పమునసులీల
2299 నేఁడుపండువాఁడునేఁడుపండుఁబుడమి। రావణుండురామరాగదృష్టి.

మూ. వికచకుసుమస్తోమాకీర్ణే పరాగవిభూషితః
శశిమణిశిలాతల్పేఽనల్పే సలీల ము శేత యః
అయ మయ మహో రోషారూఢే క్షణం రఘునన్దనే
భువి దశముఖ శ్శేతే ధూళీచ్ఛటాపరిధూసరః.

ఇందు, శశిమణి శిలాతల్పమునందు శయనించినప్పుడు రావణుఁడు 1. [పరాగవిభూషితః] పుష్పాదిచే నలంకృతుఁ డనియు, ఇపుడు నేలఁబడియున్నతఁడి 2. [ధూళిచ్ఛటాపరి ధూసరః] దుమ్ము మొత్తముచే మలినవర్ణుఁడు అనియు, విశేషణములు సారవంతములు కలవు. తెనుఁగురచయితగారు ఏలకో వానిని వదలినారు?

తే॥ పెలుచ నెఱమంటలనుదెస ల్వెలుఁగఁజేయు
[3] నగ్గిలోఁజొచ్చియవనిజయహహవచ్చె
2302 సమధికద్యుతితోదివసముఖసమయ
మునననునిగిడెడునినకరముకుళమువలె.

మూ. ఉద్దామహేతివలయైః పరిదీపితాశం
పశ్య ప్రవిశ్య జనకేన్ద్రసుతా హుతాశమ్
అభ్యుద్యతా సమధికాం ద్యుతిముద్వహన్తీ
ప్రాతర్మయూఖకలికేవ దివాకరస్య.

1. వలయైః అనుటచే ప్రదక్షిణార్చి యని శుభసూచన కవిహృదయము. అది తెన్గున సున్న యైనది. 2. హుతాశమ్ — పాతివ్రత్యశోధనార్థమైనయీయారంభమున నగ్ని దేవుని హోమములచే నుపాసించిరని సూచిత మగుచున్నది. ఈ విషయమందే "రత్నా న్యాముఞ్చ సందీప్తే హవి ర్జుహుధి పావకే" అని భట్టి. అది 'అగ్గిలో' అనుటచే బుగ్గి యైనది, బగ్గియైనదన్న ననవచ్చును. 3. ఇనకరముకుళమువలె—ఇది సీత కుపమానము గాన మూలకారుఁడు ప్రయత్నపూర్వకముగా మయూఖకలికా అని స్త్రీలింగముగాఁ జెప్పినాఁడు. వీరు దానికి దృష్టిపిడతగా నపుంసకమును బెట్టినారు. ఒకబిచ్చపుగీతమయిన మూలమునకు సరిగా వీరికిఁ గుదుర రాదా?

౯౯ - వ పుట.

విద్యాధరి.—చూడుచూడుము. ఇతఁడు తనవారితోడఁ గూడుకొన్నవాఁ
[6] డగుచుఁ బాలికలని కెలన నరుగుదెంచుచున్నాఁడు రామచంద్రుఁడు.
2308

రాముఁడు.—ఓయీ! ఎట్టిపుడును బొడమెడు నిశాచరసేనాసోదరంబుతిమిరనికరంబు?

ఇట పంతులవారు ఆంధ్రీకరణము నద్భుతముగా తగులఁబెట్టినారు. 1. రాముఁడు ఇట మఱల ఆకస్మికముగా రంగమందు అగపడి మాటలాడం దొడంగెను. రామప్రవేశము ఉక్తము కాలేదు. ప్రవేశము చెప్పకయే పాత్రమెట్లు రంగమెక్కును.

మఱియు నీవిధ్యాధరమిథునము ఈయంకము తుదివఱకు అనఁగా రాముఁడు పుష్పకమెక్కి సూర్యబింబమును సమీపించి సూర్యునితో భాషించి అయోధ్యలో ఇలు సేరువఱకు, మఱి బాషింపలేదు. వీరేమయిరి? ఎటు నుండిరి. రాములతోఁ గూడిపుష్పకమెక్కిరా? రాములతోఁగూడ అయోధ్యలో వారియిల్లు సేరిరా? రాముని చుట్టములుగా చేరిరా, సీతచుట్టములుగా చేరిరా? వీరిని పుష్పకములో ఏల ఎక్కనిచ్చిరి? ఏమిదింత! నాటకలక్షణగ్రంథమేని ఏమూలనైన! ఇట వీరు "అంధుపునఁబడు సంధానుగాంధుని" వలెనే తెన్గించినారు. ముద్రకుఁడు అంధుపునం బడలేదు, వాని పాపులాడబ్బులు వానికి రానేవచ్చినవి. పడుధాతువు అనుగుణికే అన్వయించునుగాన వీరే పడినారు. వీరి యాంధ్రీకరణమే పాడయినది :—ఎట్లన, నిట, 2. విద్యాధర భాషితమొకటి, 3. విద్యాధర మిథున నిష్క్రమణము, 4. రామాదిప్రవేశము, 5. రామభాషిత మొకటి, 6. లక్ష్మణభాషిత శ్లోక మొకటియుం గలగ్రంథము అంథముద్రకుఁడు వదలివేసినాఁడు. వీరి తెలివికి అగ్రంథలోపమువలనిదోషము లగపడక వీరును యథాస్థితముగాఁ దెనిఁగించి ఆంధ్రభాషను మఱి తలయెత్తనీయకుండ సంజీవనము సేసినారు. ఇంతమతిమంతులు వీరు భాషాదౌర్భాగ్యముచేత స్వయంకవులగుటయేగాక, చేత నొకమాసపత్త్రిక యుండుటచేత పండితప్రణీతగ్రంథములందు గుణదోషనిర్ణేతలుగాఁగూడ సంభవించియున్నారు. నష్టగ్రంథము !—

[విద్యాధరః.—తదేహి కర్ణామృత మిదం పులోమజాయై నివేదయావః।
[ఇతినిష్క్రాన్తౌ।

తతః ప్రవిశతి రామః సీతాలక్ష్మణౌ సుగ్రీవవిభీషణౌచ॥

రామః.— అయే కథ ముపగత ఏవ భగవానమ్బరమణిశ్చరమాచలచూడామ్।
లక్ష్మణః.—పశ్చిమపయోధివేలాం చ। స న్విదానీమ్।

ఉద్దామదిగ్ద్విరదచఞ్చలకర్ణపూర। గణ్డస్థలోచ్ఛలదళిస్తబకాకృతీని
మీలన్తి భాంసి మృగనాభిసమానభాంసి। దిక్కన్దరేషు విలసన్తితమాంతమాంసి.]

ఉ॥ ఇందుకరాళిపాల్కడలి నేచినపెన్నురువందుఁదెల్లనై
[17] యిందుశిలాంబుశీకరసమేతము నుత్పలమాలికారజో
2325 బృందమునై చకోరముఖభిన్నసముద్భిదమైచమత్కృతిం
బొందుగఁజూంపుచుంబొదలుభూరివియోగినిగాత్రవల్లికన్.

మూ. శ్రీరాష్ట్రే ర్లహరీషు ఫేనధవళా శ్చన్ద్రోపలేషు స్రవత్
పాథఃశీకరిణో వికాసికుముదక్రోడే రజఃపిఞ్జరాః

ఉన్మీలన్తి చకోరచఞ్చుగహనే ఛిన్నప్రరూఢాశ్చమత్
కుర్వన్తః ప్రియవిప్రయుక్తరమణీగాత్రే సుధాంశోః కరాః.

ఈచంద్రకిరణములు పాలసంద్రంపుంగల్లోలములయందు నురువుచేత తెల్లనివై, చంద్రకాంత మణులయందు స్రవించుచున్ననీటిచేత తుంపురులుగలవై, తెల్లగలువల కడుపులయందు పుప్పొడిచేత పసిమివన్నెగలవై, వెన్నెలపులుఁగుల ముక్కులయందు తెగి మఱల మొలచినవై, ప్రియులతోడివిరాళిచేఁ దూలుచున్న చెలువల [విరహపాండువయిన] యంగమునందు [అగపడియు నగపడక] చమత్కారముచేయుచున్నవై, వ్యాపించుచున్నవి.—అని యర్థము.

1. పెన్నురువందు తెల్లనివని యర్థమేని, లహరీషు అని సప్తమి నిట నిలుపనేల? లహరీఫేనేషు అని యుండును. 2. నెలకరములు ఇందుశిలయం దున్నవిధము మూలమున వర్ణితమై యుండఁగా, ఇందుశిలాంబుశీకరసమేత మని అధికరణమును మాపుటయ్యు తజ్జలశీకరసమేతత్వమును మాత్రమేచెప్పుటయు అతిమందము. ఇందుశిలలయందు అని వ్యస్తపదముగా నుండవలయును. 3. స్రవత్తును వదలఁగూడదు. 4. ఉత్పలమాలికారజోబృందమునై — ఇదేమి? ఇందుకరాళి రజోబృందముగా నెట్లగును, మాలిక యేమి? ఎక్కడిమాలిక? ఎవరు గ్రుచ్చినారు? ఉత్పలమాలా పద్యమును రచించుకొని ఆపేరు పద్యములో నిట్లువేసికొన్న ప్రజ్ఞకు ఆనందసాగరములో మునింగినారేగాని, మూలకారుఁడు ఉత్పలసామాన్యమును చెప్పక సితోత్పలమును కుముదమును చెప్పినవిశేష మేమో యెఱుంగరైరిగదా. ఆవిశేష మగపడినప్పుడు ఎంతనేపు అనిమేషలోచనములం జూతురో! కవి యిట క్షీరాబ్ధ్యాదులనన్నిటిని ధవళవస్తుపరంపరగా చెప్పినాఁడని యెఱుంగుఁడు. 5. పొదలుచు—పంతులవారి కీశ్లోకమర్థము గాలేదని యీపద మున్నచోటు స్ఫుటీకరించుచున్నది. వీరు పొదలుటను గాత్రవల్లికిమాత్రమే చేర్చినారు. దాని మూలము ఉన్మీలన్తి యనుక్రియ—పాల్కడలియలలు, చంద్రకాంతశిలలు, తెల్లగలువలకడుపు, వెన్నెలపులుఁగులనోళులు, విప్రయుక్తరమణీగాత్రము—ఈ దేనితోను ప్రత్యేకసంబంధము లేక, సామాన్యముగా లోకమెల్ల వ్యాపించుటనుచెప్పుచున్నది. 6. చమత్కుర్వన్తః అను శశికరవిశేషణమును వీరుఛిన్నప్రరూఢాః అనుదానికి తోడుగా చకోరచంచుగహనమునకుం జేర్చినారు. ఏతన్మూలసజాతీయమైన వెన్నెలవర్ణనము మనుచరిత్రలో తృతీయాశ్వాసమున "మఱియు వికసితకైరవంబు" ల సూచనమం దున్నది; సామ్యముం గనుఁడు. 7. మూలమందు ఒక్కొక్క శశికిరణవిశేషణము ఒక్కొకసప్తమితో నన్వయించుచున్నది; లహరీషు...ధవళాః, ఉపలేషు...శీకరిణః, క్రోడే...పిఞ్జరాః, గహనే...రూఢాః, గాత్రే...,కుర్వన్తః,

అని. అట్లుండ పంతులవారు గహనమునకు రెండుపెట్టనేల? గహనముకడ నున్న యున్నీలన్నిని దానితోఁ జేర్పక సామాన్యముగా నేని విడువక, దూరముననున్న గాత్రముతో చేర్పనేల? ఆంధ్రీకరణ సాహసము నేసి అతిసరళమైన యీపాటి శ్లోకము నన్వయించుకోలేక యద్భవిష్యగతులం బొరసినారు. త్యక్తములు. 8. లహరీ, 9. స్రవత్, 10. వికాసి, 11. కుముద, (ఉత్పల అన్నధావళ్యము వచ్చునా), 12. పిఞ్జర, 13. గహనే, 14. ప్రియ. విశేషము:—15. భూరివియోగిని, కడమవియోగినుల కన్న దీని దేమియెక్కువ? 16. బృందము, 17. పాండుగ—ప్రా.

అమాముష్టిపద్యము.

ఉ॥ చీఁకటిగుంపు శ్రీగళుని శ్రీగళరోచిగఁ బ్రాచిఁ గ్రమ్మఁగా
[11] 2336 శ్రీకరముదాప్తదీధితియుక్షీరసముద్రపువెల్వగానెగెఁ
గోకచకోరశోకసుఖకోరకితగ్లపనప్రసన్నదృ
గ్లోకవిలోకితంబగుచులోకమిదెంతయుఁ గ్రాలులీలఁగన్.

పద్యార్థము.—తూర్పును చీఁకటి యావరించినది, తర్వాత వెన్నెల విస్తారముగా వచ్చినది. కోకములు చకోరములును లోకమును మ్లానప్రసన్నదృష్టులఁ జూచుచుండినవి, అట్టిదై లోకము మిక్కిలి శోభించుచుండెను.

మూ.—ధ్వాన్తౌఘే శితికణ్ఠకణ్ఠమహసి ప్రాప్తే ప్రతీచీముఖం
ప్రాచీ మఞ్చతి కిఞ్చ దుగ్ధలహరీముగ్ధే విధో ర్ధామని
ఏత త్కోకచకోరశోకరభసమ్లానప్రసన్నోల్లస
ద్దృక్పాతోర్మికదమ్బచుమ్బిత మివ త్రైలోక్య మాభాసతే.

శివునికంఠమువంటి మహస్సుగల చీఁకటిమొత్తము పడమటిదిక్కుయొక్క ముఖమున వ్యాపింపఁగా, పాలవెల్లివలె సుందరమైన వెన్నెల తూర్పుదిక్కును పొందుచుండఁగా, [ఒకవంక చీఁకటియు నొకవంక వెన్నెలయును గలదైన] యీ త్రైలోక్యము ఎట్లుగా విరాజిల్లుచున్నదనఁగా, దుఃఖితములైన కోకముల మ్లానదృష్టుల యలలమొత్తములచేత [పడమటివైపు], హృష్టములయిన చకోరముల ప్రసన్న దృష్టుల యలలమొత్తములచేత [తూర్పువైపు], ముద్దుగొనఁబడినదో యనునట్లుగా విరాజిల్లుచున్నది. జక్కవలు తమవిరాళిం దొలంచు రక్షకుఁడని క్రుంకుచున్న యినుని వగపుతోఁ గాంచుచుండి ఆయన క్రుంకిన పిమ్మటంగూడ ఆదిక్కునే శోకజడములై నిధ్యానము నేయుచుండినవి. చకోరములు నెలపొడుపుం గని తమబోనము వచ్చుచున్నదిగదాయని ఆనెలదిక్కునే [అనఁగా తూర్పునే] ఆహ్లాదముతోఁ గాంచు

చుండినవి. ఇట్లని ప్రౌఢోక్తిసిద్ధముగా నిరూపించుకొని, మహాకవి పడమటిచీఁకటిని వానివాడినచూడ్కులనీలిమవ్యాప్తిగాను, తూర్పువెన్నెలను వీనిప్రసన్న వీక్షణములచే తెల్లఁబడుటగాను, ఉత్ప్రేక్షించినాఁడు.

1. చీఁకటి పడమటను వ్యాపించినదని మూలము ఘోషించుచుండఁగా, వీరు తూర్పును గ్రమ్మె ననుట యిదేటి పాండిత్యము! సంస్కృతభాషాముఖ మెఱిఁగిన చదువేనా! 2. వెన్నెల తూర్పునం బొడమెనని మూలము. వీరు ఆమాట చెప్పక యెక్కెన నటు గానీ యని జిత్తుచేయనేల? 3. మఱి ప్రతీచిని ఏల దిగ్రమింగవలయు? వీరు ప్రాచీప్రతీచీశబ్దములు పర్యాయపదము లని భ్రాంతిఁజెందినారు. ఒకటి రెండవ కడ నన్వయార్థము కోరినవారు అధ్యాహరించికొందురు, కోరనివారితో తంటలేదు, అని ప్రతీచిని దిగ్రమింగినారు. "ప్రాచ్యవాచీ ప్రతీచ్య స్తాః పూర్వ దక్షిణ పశ్చిమాః" అమరము. ప్రాచీ = పూర్వదిక్కు; ప్రతీచీ = పడమటిదిక్కు. ఇఁక నేమి ప్రయోజనము! 4. మూలములోని యుత్ప్రేక్షను వీరేల నాశము చేయవలయు? 5. విలోకితం బగుచు నఁట! వీరు శ్లోకమున కర్థమెఱుంగలేక, ఈతెలివికి 6. 'ఇవ' యను నుత్ప్రేక్షావాచకమును 'ఇహ' యని మార్చుకొని యిట్లు తగులఁబెట్టినారు. వెన్నెలను చకోరప్రసన్నదృష్టిప్రసరముగాను, చీఁకటిని చక్రవాకమ్లానదృష్టిప్రసరముగాను ఉత్ప్రేక్షించినస్వారస్యమును గనలేక అహృదయంగమ సామ్యలక్ష్మిని ప్రవేశపెట్టుకొన కట్టె కంపలతో నిండిన హృదయమందు చోటు లేనే లేక, ఇవ కల్పవల్లి నున్మూలించి ఇహదుత్తూరమును నాటినారు. చచ్చినపాములవంటి కడమ తప్పులకేమి? ఆంధ్రీకరణములో ఇంతకన్న పాడుచేయుట యెట్లు! ఈకాలమున వీరు నొక—కాదు, వీరొక—కాదు, వీరే ఆంధ్రభాషామర్యాదా వ్యవస్థాపకులు.

7. శ్రీగళుని శ్రీగళరోచియఁట—మఱల విష మేల? ఒకమాఱుచాలదా? మూలముంజూచి నేర్చుకోరాదా! 8. కోరకితగ్లపనము—వహవ్వా! ఏమిలజ్జు! గ్లపనము ణిజంతముపై ల్యుడంతము. వాడఁజేయుట యని యర్థము. "గ్లపయతి యథా శశాఙ్కం న తథాహి కుముద్వతీం దివసః" శాకున్త. "మృణాల సూత్రాధికసౌకుమార్యాం బాలస్య లక్ష్మీం గ్లపయన్త మిన్దోః" కుమార. ప్రేరణ కిట నన్వయ మెట్లు? 9. శోకసుఖకోరకితగ్లపనప్రసన్నదృక్—శోక—సుఖప్రసన్న = సుఖముచేప్రసన్నమైన, సుఖము హేతువే గాని కర్త గాదు. దానితో ద్వంద్వమందున్న శోకముకూడ హేతువే గాని కర్తగాదు. శోకహేతువుచే కోరకితగ్లపనమైనది దృక్కు. కోరకిత=మొగ్గలుగలదైన, అనఁగా ననలెత్తిన, గ్లపన = వాడించుటగలది, అనఁగా [దేనినో, వేనినో] వాడింప నారంభించినది, అని యర్థము. చక్రవాకములదృక్కు దేనిని వా

డించును? వాఁడఁదొడంగిన దని చెప్పవలయును. కోరకితగ్లాన అనవలయును. ఈ పాండిత్యము చూడఁగా అర్థము తెలియక ధ్వనిడంబరముగల శబ్దమును భ్రామణార్థము వేసికొనుటగా నున్నది. **10.** అగుధాతుజావ్యయము (గన్) అను నది యుపమావాచకమా? శ్రీగళరోచిగన్—అనఁగా శ్రీగళరోచివలె అని యర్థమా? ఏమి కౌశలదారిద్ర్యము! అగుధాతువు అభేదమును చెప్పదా? **11.** శ్రీకుముదాప్తుఁడేమి? మహారాజ రాజ శ్రీ కుముదాప్తుఁడుగారుగాదా? గెజెట్టులో నిబంధన ప్రకటింపఁబడియున్నది చూడుఁడు.

రథోద్ధత. [భగ్నచక్ర].

[2] శంకరార్థతనుశైలకన్యకా । కుంకుమాక్తకుచకోరకాకృతిన్
2338 బాంకమాశశిమనోజ్ఞసూల్లస । త్పంకభూముకుళభంగినంగుగన్.

చంద్రుఁడు తామరమొగ్గవలె నున్నాఁడని యుత్తరార్థమున కర్థమగుచున్నది.

శంకరార్థతనుబద్ధపార్వతీ । కుఙ్కుమాక్తకుచకోరకాకృతిః
సూచ్యతే కమలినీభి రున్నమ । త్పద్మకోశకరలీలయా శశీ.''

ఉత్తరార్థమునకు—తామరతీఁగలచే [లేక తామరకొలఁకులచే] [— స్త్రీలచే] ముకుళనార్థము పైకి నిగుడుచున్న తామర మొగ్గయనెడు చేతియొక్క వ్యాపారముచే [చంద్రుని] [వాఁడుగో అని] ఒండొరులకు, లేక, లోకులకు, చూపఁబడుచున్నాఁడు. చంద్రోదయము కాఁగానే తామరలు ముకుళించుచున్నవని తాత్పర్యము. **1.** సూచ్యతే అనుటకు అర్థమెఱుఁగక పాంకమా అన్నందునను, **2.** లీలయా అనఁగా అట్టిలీలతో.. గూడుకొన్నవాఁడై యని భ్రమసినందునను చక్రము విఱిఁగిపోయినది.

౧౦౦-వ పుట.

1. ''సన్మనోజ్ఞుఁడఁట'' **2** ''సచ్చకోర మఁట''—సత్తుపాదపూరణము. సచ్చకోర మనరాదా? ఇట్టి చేతఁగానికవన మెవరుచెప్పుకొమ్మన్నారు!
[8]
2346 **3.** ''చించుచుఁగల్వమొగ్గలను''—కల్వమొగ్గలను వికసిలంజేయుచు అని వివక్షితార్థము. 'కల్వమొగ్గలను ప్రాయిలోఁబెట్టుచు' అనిన నాయర్థము రాదా? **4.** ''కోకిఁ ద్రెంచుచును''—చంద్రుఁడు కర్త. కోకిద్రాడనుట కవితాతత్త్వము. ఈ పుటలో—తలను రెండు పద్యపాదములకు పూరోక్తములు రెండు సత్తులు; ''హరిహాయ'' పద్యములో, **5.** సుపత్రము, **6.** సురజతము—రెండుసువర్ణములు; ''ధవళరుచి'' పద్యములో **7.** సువిరహతాపము, **8.** సువిమలతారా,—రెండుసూలుః ఇఁక కవనభాగ్యము చెప్పవలయునా?

తెలియునఁట! ఎప్పుడు? మూలము ద్వంద్వానుగ్రాహకము గాదు. పంతులవారు స్వారస్యమడంచుటకై స్వతంత్రించి మార్చిరను పక్షమున సందిగ్ధతాదోషము.

౧౦౧ - వ పుట.

మ॥ తనుమధ్యా యెటులోండునిందుఁడు సుధాధాముండు దుగ్ధాబ్ధికిన్
[10] దనయుండయ్యుఁ ద్వదాస్యశోభను లసత్తారుణ్యలావణ్యవా
2364 ర్ధినిధానంబుఁ దరంగితేక్షణవాకింతేఁ గమ్ముశీతాంశుఁడొం
దును నీలాబ్జవనీవిహారకలనాఘూర్ణోరుహంసద్యుతిన్.

మూ.—అస్య త్వద్వదనస్య విభ్రమలవం లావణ్యవారాన్నిధేః
ఇన్దు సుందరి దుగ్ధసిన్ధులహరీబిన్దుః కథం విన్దతు
ఉత్కల్లోలయ లోచనే క్షణ మయం శీతాంశురాలమ్బతా
మున్మీలన్నవనీలనీరజవనీఖేలన్మరాళశ్రియమ్.

ఓ సుందరీ పాలకడలియలబొట్టయిన యీచంద్రుఁడు లావణ్యసముద్రమయిన నీనెమ్మోముయొక్క విభ్రమలేశము నెట్లుపొందఁగలఁడు? నీ వొకమాఱు నీనేత్రముల నుత్తరంగములనుగాఁ జేయుము, క్షణము నేఁపు వీఁడు వికసిల్లుచున్న క్రొత్తనల్లగలువ వనిలో క్రీడించుచున్న హంసయొక్క శోభను పొందును గాక.

చంద్రుని అపకర్షించు నీఘట్టమున వీరు మూలవిరుద్ధముగా, 1. సుధాధాముం డనియు [అమూలకము], 2. దుగ్ధాబ్ధికి తనయుం డనియు [తనయుఁడు అమూలకము], నుత్కర్షించి పితద్రక్షణమునకై, 3. 'అయ్యు' నని అప్యర్థమును ప్రయోగించుకొన్నారు. వీరిమూలములో 4. సున్దరదుగ్ధసిన్ధులహరీబన్ధుః, 5. ఖేలన్మరాళీశ్రియమ్—అనియును తప్పులున్నవి. దుగ్ధసింధువునకు సుందరవిశేషణము అపిశబ్దము లేని యీయపకర్షలో ప్రస్తుత విరుద్ధము గాదా? వీరు ఆవిశేషమును త్యజించినారో సున్దరి యని సీతాసంబుద్ధిగా మార్చుకొన్నారో సందేహముగానున్నది. 6. మార్చుకొన్నచో 'సున్దరి' యనక 'తనుమధ్యా' యన్నారు. ముఖవర్ణనాప్రకరణమందు, కన్నులెత్తిచూడుము అని వేఁడు నీచోట, మధ్యవర్ణనాపూర్వకమయిన సంబోధన సరసము గాదు. ఈయన "తనుమధ్యాబిల్వోషులతనయుఁడు" కాఁడు గావున ఆభక్తిచేత తనుమధ్యానామ మిందు 7. ప్రాసముకై వేసికొన్నను అందగింప లేదు. వీరు తలఁచినట్లే మూలమం దుత్కర్షయే మతమేని దుగ్ధసింధుబంధు వనక లహరీబంధువని యేల చెప్పవలెను? పైగా సాక్షాత్పుత్త్రిని బంధువన్న తిరస్కారము గాదా? బ్రహ్మబన్ధుః, క్షత్త్రిబన్ధుః. మిత్రార్థముగానేని వీరు గ్రహింపలేదుగదా. ఆ

పక్షమందును లహరీమిశ్రముగా చెప్పుటచేతను [దుగ్ధసింధు పుత్త్రినిఁగాఁ జెప్పుమి చేతను] తిరస్కారమేగదా గమ్యము. మరాళీయని స్త్రీలింగ మేల? శ్రయమేమి? వీనిని మరాళశ్రియమ్మని దిద్దుకొన్నారు. బంధువనుటచే ఇటు ఎన్ని విరోధములున్నను, వానిని తెలిసికొనలేక, మఱికొంత పాడుచేసికొన్నారు. 8. మఱియు లావణ్యావారాన్నిధేః అనుషక్తిని అన్వయించుకోలేక దానిని ద్వితీయగా మార్చుకొన్నారు. 9. లవణశబ్దస్వారస్యమును తెలిసికోనేరక పోయినారు. 10. నీముఖశోభను ఈచంద్రుఁడెట్లు పొందునను వీరివ్రాఁతకును నీముఖశోభయొక్క లవమును [లేశమును] చంద్రుఁడెట్లు పొందును అను మహాకవివాక్యమునకును. నక్కయెక్కడ దేవలోకమెక్కడఁగదా? దుగ్ధసింధులహరీబిందు వనుటకు సదృశవర్ణన " బిన్దు రేష పయసో విలోక్యతే" అని యుండలేదా? నాగరము తెలియదాయెను. తెనుఁగుముద్రణము అర్థము కాదాయెను. బుద్ధిప్రభావమునకు విపరీతార్థము లగును. ఇక నేమగును!

శా॥ ఇందుశ్రీభువిఁగ్రమ్ము నిందువనరాత్రిందివరాత్రీకుచా
[9] స్పందశ్రీకరగంధసారముగద్యుఃపద్మాప్రకీర్ణంబుగన్
2373 గందర్పస్ఫటికాలయంబుగనుబ్రాక్కాష్ఠాంగనానాసికం
బందున్ముత్తెముగన్మహేశ్వరజటాప్రాంచల్లతాంతంబుగన్.

మూ.—ఇన్దో రస్య త్రియామాయువతికుచతటీచన్దనస్థాసకస్య
వ్యోమశ్రీచామరస్య త్రిపురహరజటావల్లరీకోరకస్య
కన్దర్పక్షోణిపాలస్ఫటికమణిగృహా స్యైత దాఖణ్డలాశా
నాసాముక్తాఫలస్య స్థగయతి జగతీం కోపి భాసాం వికాసః.

రేయువిదగబ్బిగుబ్బకు గందంపుఁబూఁతయు, నింగిసిరికి జల్లియు, ముక్కంటి జడతీవియకు పూమొగ్గయు, వలరాచరాజునకు పటికపురామాడువును, ఈవేల్పుఱేనిదెసవెలందికి బులాకీముత్తెంబును, అగునీజాబిల్లియొక్క వెలుఁగులయొక్క చెప్పనలవిగాని వికాసము జగతి నాక్రమించుచున్నది.—అని యర్థము. ఈతేనియ బుగ్గను పంతులవారు తుంగగుంట చేసినారు. కుచము గుండ్రముగదా; దానికి చందనము పూసిన నాగుండ్రని తెల్లనిచర్చ చంద్రమండలమువలె నుండును. తెల్లనివింజామరంబును దూరమునకు గుండ్రనగా చంద్రమండలమువలెనే యుండును, పిడి మనకంటికగపడకుండ నొకవిధముగాఁ బట్టుకొనిన దగ్గఱఁగూడను గుండ్రముగానే యుండును; కాన నదియు చంద్రమండలసాదృశ్యలక్ష్మిని బొరసినదే. మొగ్గలనేకములు ఇంచుమించుగా గుండ్రముగా నుండును; కాన తెల్లమొగ్గ చంద్రమండలసాదృశ్యముగలదే. రాజుగారిపటికపుటిల్లు విచ్చిత్తికై మదరాసురొండుటాణావలె నిర్మితమై యుం

డించును? వాఁడొడంగిన దని చెప్పవలయును. కోరకెత్తగాన అనవలయును. ఈ పాండిత్యము చూడఁగా అర్థము తెలియక ధ్వనిడంబరముగల శబ్దమును భ్రామణార్థము వేసికొనుటగా నున్నది. 10. అగుధాతుజావ్యయము (గదా) అను నది యుపమావాచకమా? శ్రీగళరోచిగదా—అనఁగా శ్రీగళరోచివలె అని యర్థమా? ఏమి కౌశలదారిద్ర్యము! అగుధాతువు అభేదమును చెప్పదా? 11. శ్రీకుముదాప్తుఁడేమి? మహారాజ రాజ శ్రీ కుముదాప్తుఁడుగారు గాదా? గెజెట్టులో నిబంధన ప్రకటింపఁబడియున్నది చూడుఁడు.

రథోద్ధత. [భగ్నచక్ర].

[2] శంకరార్ధతనుశైలకన్యకా । కుంకుమాక్తకుచకోరకాకృతిః
2338 బొంకమాశశిమనోజ్ఞసూల్లస । త్పంకభూముకుళభంగినంగదా.

చంద్రుఁడు తామరమొగ్గవలె నున్నాఁడని యుత్తరార్థమున కర్థమగుచున్నది.

"శంకరార్ధతనుబద్ధపార్వతీ । కుఙ్కుమాక్తకుచకోరకాకృతిః
సూచ్యతే కమలినీభి రున్నమ । త్పద్మకోశకరలీలయా శశీ.''

ఉత్తరార్థమునకు—తామరతీఁగలచే [లేక తామరకొలఁకులచే] [— స్త్రీలచే] ముకుళనార్థము పైకి నిగుడుచున్న తామర మొగ్గయనెడు చేతియొక్క వ్యాపారముచే [చంద్రుని] [వాఁడుగో అని] ఒండొరులకు, లేక, లోకులకు, చూపఁబడుచున్నాఁడు. చంద్రోదయముకాఁగానే తామరలు ముకుళించుచున్నవని తాత్పర్యము. 1. సూచ్యతే అనుటకు అర్థమెఱుఁగక పొంకమా అన్నందునను, 2. లీలయా అనఁగా అట్టిలీలతో.. గూడుకొన్నవాఁడై యని భ్రమసినందునను చక్రము విఱిఁగిపోయినది.

౧౦౦-వ పుట.

1. "సన్మనోజ్ఞుఁడఁట" 2 "సచ్చకోర మఁట"—సత్తుపాదపూరణము. చ
[8] చ్చచకోర మనరాదా? ఇట్టి చేతఁగానికవన మెవరు చెప్పకొమ్మన్నారు!
2346 3. "చించుచుఁగల్వమొగ్గలను"—కల్వమొగ్గలను వికసిలంజేయుచు అని వివక్షితార్థము. 'కల్వమొగ్గలను ప్రాయిలోఁబెట్టుచు' అనిన నాయర్థము రాదా? 4. "కోకిఁ ద్రెంచుచును"—చంద్రుఁడు కర్త. కోకిత్రాడనుట కవితాతత్త్వము. ఈ పుటలో—తలను రెండు పద్యపాదములకు పూరోక్తములు రెండు సత్తులు; "హరిహయ" పద్యములో, 5. సుపత్రము, 6. సురజతము—రెండుసువర్ణములు; "ధవళరుచి" పద్యములో 7. సువిరహాతాపము, 8. సువిమలతారా,—రెండుసూలు: ఇఁక కవనభాగ్యము చెప్పవలయునా?

[మూలద్రోహిపద్యము, లేక, పీర్లపండుగచంచ.]

రాముఁడు.—[విమర్శించిస్వగతంబుగ]

[8] ఆ॥ ఇందువిందుఁడనుటయెందులకీయాస । పయసుబిందువుగనుబరఁగునితఁడు
2354 హరిణదృక్కపోలహార్యాస్యములనెల । కొనెడుఁగాదెకాంతిఁడనకుఁడనర.

1. ఇందువిందుఁడు—ఇట్టి ద్విరుక్తియందు ఏకరూపమునే ప్రయోగింతురు; కాన, ఇందు విందువు, అని యేని, ఇందుఁడిందుఁ డనియేని చెప్పవలయును. 2. అనుట యెందుల కని ప్రశ్నయేని ఆస కన్వయము లేదు. ఆస యెందులకని ప్రశ్నయేని అనుట కన్వయము లేదు. 3. హరిణదృక్కపోల హార్యాస్యములన్—బళాబళి! లేళ్ల యొక్క [చూపులచేతను చెక్కిళ్లచేతను మనోహరమైన] ముఖములయందు అనియు ననర్థము లభించుచున్నది. పతితలను బాధించుట యెల్ల మనకు ప్రజ్ఞయేగదా? తన కనఁగా నెవరికి? చంద్రునికా?

.. ఇన్దు రిన్దు రితి కిం దురాశయా । బిన్దు రేష పయసో విలోక్యతే
నన్విదం విజయతే మృగీదృశః । కోమలామలకపోల మాననమ్.

ఇందుఁ డిందుఁడనుచు ఎందులకు దురాశతో ఈనీటిబిందువును చూచుట? ఇదిగో తేజరిల్లుచున్నదే యీకురంగీనయనయొక్క [సీతయొక్క] నునుఁదళుక్కు చెక్కులతోడి నెమ్మొగము.—ఈపద్యమున శ్రీరాములవారు అల్పగుణమైన చంద్రబింబమును మాని అధికగుణమయిన సీతాముఖముం గాంచం దలంచుచున్నారు. పంతుల వారికి ఈపాటిశ్లోక మర్థముగాకపోయెనుగదా! మూలములో పూర్వార్ధ మెల్ల నేకవాక్యము. ఏష పయసో బిన్దుః ఇన్దురిన్దురితి దురాశయా కిం విలోక్యతే? అని యన్వయము. 4. పంతులవారు విలోక్యతే అనఁగా చూడఁబడుచున్నాఁడు, అనఁగా ఎఱుఁగఁబడుచున్నాఁడు, అనఁగా, పరఁగును, అని యపార్థముచేసికొని, తదను సారముగా, 5. ఒక్కొక్కపాద మొక్కొక్కవాక్యముగా అన్వయించుకొని పద్యము నిట్లు వెలిఁగించినారు. 6. ఉత్తరార్ధార్థగంధముంగూడ వీరెఱుంగమికి మోతుబరి [విశ్వాస్యుఁడైన] సాక్షి 'ఆస్యములన్' అను బహువచనము. సీత కెన్నియాస్యములు? 7. సీతయొక్క యాననమని మొరయుచున్న యిదమును వీరు గొంతు పిసికి చంపివేసినారు. సీతాపరముగా వీరు దీనిని గ్రహింపలేదు. కపోలాస్యములకు ద్వంద్వమందురా? అట్లేని ఏకవద్భావము వలదా? 8. మఱి హారి యేల? కపోలము హారి గాదా? కపోలహారి తృతీయాసమాసము గానిచో హారిపద మంతర్గతమువుగదా. విలోక్యతే అనఁగా, పరఁగునా? ఆంధ్రీకరణము పఱచునా? ఈయనకు సంస్కృతము

తెలియుననుటు! ఎప్పుడు? మూలము స్వాంద్వానుగ్రాహకముగాదు. పంతులవారు స్వారస్యమడంచుటకై స్వతంత్రించి మార్చిరను పక్షమున సందిగ్ధతాదోషము.

౧౦౧ - వ పుట.

మ॥ తనుమధ్యా యెటులోంచు నిందుఁడు సుధాధాముండు దుగ్ధాబ్ధికిఁ
[10] 2364 దనయుం డయ్యుఁ ద్వదాస్యశోభ నులసత్తారుణ్యలావణ్యవా
ర్ధినిధానంబుఁ దరంగితేక్షణ వాకింతేఁ గమ్ము శీతాంశుఁడో
దను నీలాబ్జవనీవిహారకలనాసుర్యోరుహంసద్యుతిన్.

మూ.—అస్య త్వద్వదనస్య విభ్రమలవం లావణ్యవారాన్నిధేః
ఇన్దు సున్దరి దుగ్ధసిన్ధులహరీబిన్దుః కథం విన్దతు
ఉత్కల్లోలయ లోచనే క్షణ మయం శీతాంశురాలమ్బతా
మున్మీలన్నవనీలనీరజవనీఖేలన్మరాళశ్రియమ్.

ఓ సుందరీ పాలకడలియలబొట్టయిన యీచంద్రుఁడు లావణ్యసముద్రమయిన నీనెమ్మోముయొక్క విభ్రమలేశము నెట్లుపొందఁగలఁడు? నీ వాకమాఱు నీనేత్రముల నుత్తరంగములనుగాఁ జేయుము, క్షణము నేఁపు వీఁడు వికసిల్లుచున్న క్రొత్తనల్లగలువ వనిలో క్రీడించుచున్న హంసయొక్క శోభను పొందునుగాక.

చంద్రుని అపకర్షించు నీఘట్టమున వీరు మూలవిరుద్ధముగా, **1.** సుధాధాముం డనియు [అమూలకము], **2.** దుగ్ధాబ్ధికి తనయుం డనియు [తనయుఁడు అమూలకము], నుత్కర్షించి ఏతద్రక్షణమునకై, **3.** 'అయ్యు' నని అప్యర్థమును ప్రయోగించుకొన్నారు. వీరిమూలములో **4.** సున్దరదుగ్ధసిన్ధులహరీబన్ధుః, **5.** ఖేలన్మరాళీశ్రియమ్—అనియును తప్పులున్నవి. దుగ్ధసింధువునకు సుందరవిశేషణము అపిశబ్దము లేని యీయపకర్షలో ప్రస్తుత విరుద్ధముగాదా? వీరు ఆవిశేషమును త్యజించినారో సున్దరి యని సీతాసంబుద్ధిగా మార్చుకొన్నారో సందేహముగానున్నది. **6.** మార్చుకొన్నచో 'సున్దరి' యనక 'తనుమధ్యా' యన్నారు. ముఖవర్ణనాప్రకరణమందు, కన్నులెత్తిచూడుము అని వేఁడు నీచోట, మధ్యవర్ణనాపూర్వకమయిన సంబోధన సరసముగాదు. ఈయన "తనుమధ్యాబిల్వేశులతనయుఁడు" కాఁడు గావున అభక్తిచేత తనుమధ్యానామ మిందు **7.** ప్రాసముకై వేసికొన్నను అందగింపలేదు. వీరు తలఁచినట్లే మూలమం దుత్కర్షయే మతమేని దుగ్ధసింధుబంధు వనక లహరీబంధువని యేల చెప్పెదరు? పైగా సాక్షాత్పుత్త్రుని బంధువన్న తిరస్కారముగాదా? బ్రహ్మబన్ధుః, క్షత్త్రబన్ధుః. మిత్రార్థముగా నేని వీరు గ్రహింపలేదుగదా. ఆ

పక్షమందును లహరీమిత్రముగా చెప్పుటచేతను [దుగ్ధసింధు పుత్త్రినిఁగాఁ జెప్పుమి చేతను] తిరస్కారమేగదా గమ్యము. మరాళీయని స్త్రీలింగ మేల? శ్రయమేమి? వీనిని మరాళశ్రియమ్మని దిద్దుకొన్నారు. బంధువనుటచే ఇట ఎన్నివిరోధములున్నను, వానిని తెలిసికొనలేక, మఱికొంత పాడుచేసికొన్నారు. 8. మఱియు లావణ్యావారాన్నిధేః అనుషక్తిని అన్వయించుకోలేక దానిని ద్వితీయగా మార్చుకొన్నారు. 9. లవణ శబ్దస్వారస్యమును తెలిసికోనేరక పోయినారు. 10. నీముఖశోభను ఈచంద్రుఁ డెట్లు పొందునను వీరిభ్రాంతకును నీముఖశోభయొక్క లవమును [లేశమును] చంద్రుఁ డెట్లు పొందును అను మహాకవివాక్యమునకును, నక్క యెక్కడ దేవలోకమెక్కడఁ గదా? దుగ్ధసింధులహరీబిందు వనుటకు సదృశవర్ణన "బిన్దు రేష పయసో విలోక్యతే" అని యుండలేదా? నాగరము తెలియదాయెను, తెనుఁగుముద్రణము అర్థము కాదాయెను. బుద్ధిప్రభావమునకు విపరీతార్థము లగును. ఇక నేమగును!

శా॥ ఇందుశ్రీభువిఁగ్రమ్ము నిందువనరాత్రిందివరాక్షీకుచా
[9] ,, స్పందశ్రీకరగంధసారముగద్యుఃపద్మాప్రకీర్ణంబుగా
237ª కందర్పస్ఫటికాలయంబుగనుబ్రాక్కాష్ఠాంగనానాసికం
బందున్ముత్తెముగన్మహేశ్వరజటాప్రాంచల్లతాంతంబుగా.

మూ.—ఇన్దో రస్య త్రియామాయువతికుచతటీచన్దనస్థాసకస్య
వ్యోమశ్రీచామరస్య త్రిపురహరజటావల్లరీకోరకస్య
కన్దర్పక్షోణిపాలస్ఫటికమణిగృహా స్సైన్యతదాక్షిణ్యలాశా
నాసాముక్తాఫలస్య స్థగయతి జగతీం కోపి భాసాం వికాసః.

రేయువిదగబ్బిగుబ్బకు గందంపుఁబూఁతయు, నింగిసిరికి జల్లియు, ముక్కంటి జడతీవియకు పూమొగ్గయు, వలరాచరాజునకు పటికపురామాడువును, ఈవేల్పు తేనిదెసవెలందికి బులాకీముత్తెంబును, అగునీజాబిల్లియొక్క వెలుఁగులయొక్క చెప్పనలవిగాని వికాసము జగతి నాక్రమించుచున్నది.—అని యర్థము. ఈతేనియ బుగ్గను పంతులవారు తుంగగుంట చేసినారు. కుచము గుండ్రముగదా; దానికి చందనముపూసిన నాగుండ్రని తెల్లనిచర్చ చంద్రమండలమువలె నుండును. తెల్లనివింజామరంబును దూరమునకు గుండ్రనగా చంద్రమండలమువలెనే యుండును, పిడి మనకంటికగపడకుండ నొకవిధముగాఁ బట్టుకొనిన దగ్గఱఁగూడను గుండ్రముగానే యుండును; కాన నదియు చంద్రమండలసాదృశ్యలక్ష్మిని బొరసినదే. మొగ్గలనేకములు ఇంచుమించుగా గుండ్రముగా నుండును; కాన తెల్లమొగ్గ చంద్రమండలసాదృశ్యముగలదే. రాజుగారిపటికపుటిల్లు విచ్ఛిత్తికై మదరాసుకొండుటూణావలె నిర్మితమై యుం

డరాదా? కాన ఇంచుమించుగా అదియు చంద్రమండలసాదృశ్యారూఢమే. ముక్తాఫలమునకు ఆసాదృశ్యము చెప్పవలసినదే లేదు. ఇంతియగాని ఇందు దేనికిని వెన్నెలతోడిసాదృశ్యము చంద్రసాదృశ్యమువలె నింతసౌభాగ్యవంతము గాదు. అట్లుండఁగా పంతులవారు చంద్రసాదృశ్యమును తొలంచి [అనఁగా చంద్రాభేదవర్ణనము మాని], ఇందుశ్రీ యని వెన్నెలకే పూర్వోక్తవస్తువులతో సామ్యము చెప్పినారు. ఇది పద్యము నుతగులఁబెట్టుటకు వేసినతొలికట్టియ, పెద్దకట్టియ; ఇందుశ్రీయనఁగా చంద్రుఁడే యర్థమని వాదమునకు రాకమానరు. అట్లైని చంద్రుఁడే భువిని కౌఁగిలించుకొన్నాఁడా? ఆకాశములో లేఁడా? గండవకత్తె యేపెస.—2. భువిఁగ్రమ్మ—మూలములో జగతీ మనియున్నది. "అథో జగతీ లోకో విష్టపం భువనం జగత్"—అని యమరుఁడు జగతీశబ్దమును భూపర్యాయములలో పఠింపక, మృత్తికాదిపర్యాయవచనపరములయిన రెండుశ్లోకము లెడపెట్టి తర్వాత పఠించినయభిప్రాయమును తెలిసికొననది. 3. మూఁడవకట్టియ—ఇందువన—భువియెల్ల చంద్రుఁడే అనునట్లుగా అనియ మూలకవర్ణనమా? అపక్షమున నీవాక్యముతో ఆయైదుగన్నులకును సంబంధమేమి? భువి యనఁగా దివి గాదుగదా? వ్యోమశ్రీప్రకీర్ణకాదులు భువినిగావు గదా? ఈ యాక్షేపకుని ఈయన భువినిగౌఁగిలించినదెబ్బకు వానికెల్ల కోరకప్రకీర్ణకాదులు పుట్టినవని వెక్కిరింతమన్న, ఈదెబ్బకు పూర్వమే వానికవి కల్గుటకు ఏమభ్యంతరము? లేక, చంద్రసేవకుఁడా, అనియేని, చంద్రయాచకుఁడా, అనియేని, అర్థముగా ఓయియిందువనుఁడా అని సుగ్రీవునికి సంబోధనయా? ఆతని నట్లనుట యేల యన, సీతను వెదకించి తోడ్పడినందులకు పరిహాసము. లేక, ఇందువదన అనుటకు "వర్ణనాశాత్పృషోదరః" అని దవర్ణనాశమా? సుగ్రీవుని మొగము అమావాస్యాచంద్రుని వలెనేగదా యుండును. పూర్ణిమయొక్క విశేషమేమి? అమావాస్యయే పితృదేవతలు మేల్కొనియుండుకాలము. 4. [అస్పందశ్రీకర—ప్రాసమిత్రము.] 5. క్షోణిపాలుఁడు పరారిచిత్తగించినాఁడు. 6. నాలవకట్టియ—ప్రాకార్షాంగనా. ప్రాఁతకట్టెచెలువ యనియు దీని కర్థము. ఏమియందముగాఁ గుదిరినది! 7. నాసికంబందుక—కడమన్నిటికిని సమాసములును, ఇట ప్రక్రమభంగముకొఱకును, ప్రాసబాధ తీఱుటకును, వ్యస్తప్రయోగము కావలసివచ్చినది. 8. ప్రాంచత్-సన్న్యాసిసొత్తు. ఇందు కై వదలుకొన్నది. 9. పల్లరీ! లతాంతశబ్దమందలి లతాశబ్దము ప్రత్యేకవల్లరీశబ్దము యొక్క కార్యమును చేయదు.—పద్యము స్వారస్యముగా నున్నదా! ఏవేనికొన్ని యక్షరములు గణయతిప్రాసములు సరిపోవునట్లువ్రాసి ముద్రించిన నది పద్యము గాదా! కవితాతత్త్వవిజ్ఞానముగాదా?

[శనిప్రీతికరము.]

పృథ్వి॥ సదున్నతఘనస్తనస్తబకచుంబితుంబీఫలో
[4] న్నదన్మధురవీణస్వర్ణళిననేత్రసత్ప్రౌఢిమన్
2377 సుధాకరకరాయితార్జునసుకాంతిసత్క్రాంతమున్
ద్వదీయయశముంగడుంపనరఁబాడెదున్వేడుకన్.

ఈపద్యము చదివినందునంబట్టిన శనిని ఈశ్లోకముచదివి పోఁగొట్టుకొందము.

సమున్నతఘనస్తనస్తబకచుమ్బితుమ్బీఫల
క్వణన్మధురవీణయావిబుధలోకలోలభ్రువా
త్వదీయ ముపగీయతే హరకిరీటకోటిస్ఫుర
త్తుషారకరకన్దళీకిరణపూరగౌరం యశః.

మఱియు నిది పృథ్విగాన దీన పృథ్వియెత్తుసత్తున్నది;— 1. సమన్నత 2. సత్ప్రౌఢిమ. 3. సత్క్రాంతము. చేరునకు, పులుసునకు, మజ్జిగకును ఈసత్తుతో మనము పాత్రములెన్నేని చేయించుకోవచ్చును. కాన పద్యము పాడని తలంపవలదు. పాత్రములు మాత్రమున్నకడుపెట్లు నిండును? భోజనసామగ్రికి ధనమక్కఱలేదా? ఏమి తెలివి! కన్నుదెఱచి చూచినఁగదా అగపడును. 4. సుకాంతిలోని సువర్ణఖండముంగనుఁడు, ఎట్లు చాటున మిణుకు మిణుకు మనుచున్నదో. దానింగొని దీనికి పాత్రలు చేయించి సామగ్రితెప్పించి శనిసమారాధనచేసి ధప్పళముకొట్టుదము. కవితాతత్త్వమను రహస్యగ్రంథములో ప్రథమాధ్యాయములో "సుసత్తులు వేయునది," "సరసవిశేషణములం ద్రోయునది," "నీరసములం గుప్పించునది," అని ప్రథమసూత్రత్రయము. ఆరహస్యము మీకేమితెలియును!

౧౦౨ - వ పుట.

స్రగ్ధర—ఉత్తరార్ధము. 1. రలప్రాసకడగండ్లు.

[5] లోలాక్షీగండమున్స - ల్లుళితజలధిక - ల్లోలఫేనోరుఖండ
2382 బాలోకింపంగదేయీ - యదనఁబొదలునీ యబ్జుఁడాకాశమందున్.

మూ.— సంరంభోద్రిక్తనక్తంసమయదశముఖోచ్చణ్డదోర్దణ్డహేలా
కైలాసః సప్తలోకీజయముదితమనోజన్మవాదిత్రశఙ్ఖః
లోలాక్షీగణ్డపాళీలవణిమజలధే రుద్గతః ఫేనపిణ్డః
పశ్య వ్యోమావకాశం విశతి విరహిణాం దత్తశఙ్కః శశాఙ్కః.

పంతులవారు తృతీయపాదమును చెఱిచినారు. 2. చంద్రుఁడు లోలాక్షీగండ మఁట! లోలాక్షీ గణ్డపాళీ యనివిడఁదీసికొన్నారు. ఏలోలాక్షికి గండము? అందఱి కినా? 3. పంతులవారికి లవణిమ యనఁగా అర్థము తెలియక, ఆపదము స్ఫూర్తికి రాక యీచెఱుపు గలిగినది. లవణిమ యనఁగా లావణ్యము. లావణ్య మనఁగా కాంతివిశేషము. [ఈచంద్రుఁడు] లోలలోచనలయొక్క చెక్కిళ్లలావణ్యమనెడు సముద్రమునం బొడమిన నురువుముద్ద యని శ్లోకతృతీయపాదార్థము. దానికి వీరిచేత ఆంధ్రీకరణగండమున ఈపాట్లు వచ్చినవి.

పీతో యతఃప్రభృతి కామపిపాసితేన
తస్యా మయాధరరసః ప్రచురః ప్రియాయాః
తృష్ణా తతః ప్రభృతి మే ద్విగుణత్వ మేతి
లావణ్య మస్తి బహు తత్ర కిమత్ర చిత్రమ్.

అని యమరుమహారాజదేహాగతులై శ్రీజగద్గురువు నుడివినసువచమును గ్రహింపుఁడు. పంతులవారి తెన్గుముద్రణములో లవణజలనిధేః అని ముద్రితమైయున్నది. పంతులవారు తన్ముద్రకునికన్న పండితులుగాన ఆలవణశబ్దమే పనికిరాదని లుళితము చేసినారు. 4. గ్రహశాంతిసంతర్పణకై పాత్రసామానుకోసము సత్తుపెట్టినారు. 5. ఈ యదన యతీశ్వరులవారు విరహిణులను హరించివేసినారు. లేక, లోలాక్షులగండము లోనే వీరికిని గండమైనదాయేమి? విచారింపవలయును. అర్థమెట్లున్న నేమి ఇదియుం బద్యమేగదా.

[మఱియు.]

క॥ ఔనందముకుముదాదుల । కానందముఁగొలుపుచిందుఁడాకాశంబున్
2383 దానుల్లంఘించునుహను । మానుండంబుధినిబోలెనహహాకనుమా !

కందపద్యము. యతిభంగమును అహాహాహా కనుమా! మాకు ఆకు యతి మీ రెక్కడనేర్చితిరి? ఇదేమి కవితాతత్త్వములో నాలవసూత్రమా? మిమ్ము కవన మెవరు చేయుమన్నారు? మీకవనమున కహహా యని మీరే ఆశ్చర్యపడుఁడు! ఈబాధ యేల? ఈమాఱు కవిపండితసంఘమును యతిప్రాసలు కొట్టివేయు మని వరమడుగుదము.

[2] రాముఁడు.—ఎందువలనఁగుబేరానుజుఁడు కుబేరునివలననుండి హరించె
2385 నో, యందువలన నిది విమానరత్నమే సరి.—

లక్ష్మణుఁడు.—అన్నా! వీఁడెట్లుకిష్కింధా మాహిష్మతీపతులకంటె వీరుఁడని యెన్నఁబడుచున్నాఁడు.

1. ఈ లక్ష్మణవాక్యము అర్ధబధిరునిభాషితముభంగిని రంగారుచున్నది. పుష్పకము వచ్చినది. అందఱు ఎక్కినారు. శ్రీరాములు పుష్పకమును ఉగ్గడించినారు. లక్ష్మణుఁడు ఈయసంబద్ధప్రశ్న వేసినాఁడు. వాలికార్తవీర్యులప్రస్తావము రాములవారు చేయలేదు. ఈయసంబద్ధప్రశ్నయొక్క జాతక మేమనఁగా, పై రామభాషితములో మూలమున కుబేరానుజునికి 2. త్రైభువనైకవీరుఁడు అని విశేషణ మున్నది. అది తెనుఁగుముద్రణమున అంధముద్రకునిచే త్యక్త మైనది. లగ్నము గ్రహస్థానములుఁ దెలిసినవిగదా. ఇఁక ఫలము బృహజ్జాతకముప్రకార మూహించుకొండి. నన్నడుగనేల? తెలిసినది. "అంధుపునఁబడునంధానుగాంధునివలె" ఫలము.

తే॥ అట్టిగట్టిబుజంబులనదుముకతనఁ
[10] గాఁగనిశ్శబ్దముఖులుదశకంఠకంఠ
2395 ములుపదాలింగితుండయిజలధులందు
ముంచినకపీంద్రుఁడవ్వాలికాంచుఘనత.

లక్ష్మణప్రశ్న కుత్తరముగా వాలికార్తవీర్యులకన్న రావణుఁ డెట్లు వీరుఁడో నిరూపించువారై శ్రీరాములవారు ముందుగా వాలిమహిమం గొనియాడుచున్నారు.—

1. తదాలింగితుండు—కంఠములచేతనా? కంఠములచే నాలింగనము కొంగలకు సాధ్యము. రావణునికిఁ గాదని తలంచెద. రావణునిచేతనేనా? ఆలింగన మేల? ఆలింగితుఁడేని ముంచుట యెట్లు? ముగ్గిన అనవలయును. ఆలింగకుని ముంచుటకు ఆలింగితుఁడే మున్గవలయు. ఆపక్షమున నిద్దఱుం జత్తురు. కాన ఆలింగనోక్తి సరిగాదు. ఆలింగితబాహుఁడై అనియేనియుం జెప్పలేదు. ఇది చాలుఁగదా ఇటు అంధానుగాంధత చక్కఁగాఁ బట్టిన దనుటకు.

తాదృక్కఠోరభుజయన్త్రనిపీడనేన
నిశ్శబ్దతా ముపగతై ర్దశకణ్ఠకణ్ఠైః
యత్కీర్తిఘోషణ మకారి చతుస్సముద్ర
వేలాను కిం స వచసాం విషయః కపీన్ద్రః.

అట్టిగట్టిభుజ 2. యంత్రమున వేసి (వాలి) బిగింపఁగా నిశ్శబ్దతను బొందిన దశకంఠకంఠములచే ఎవని [ఏవాలి] 3. కీర్తి చతుస్సముద్రతీరములయందు 4. చాటఁబడెనో, ఆకపీంద్రుని [వాలి] మహిమను మాటలచేఁ జెప్పఁగలమా! 5. నిశ్శబ్ద [మయినకంఠ]ములచే [కీర్తి] చాటఁబడె నని విరోధము; 6. అట్లు రావణుని గ్రుక్కుమిక్కనీక కత్తెగర్తుం దిటికించుకొని వాలి నాలుగుసముద్రములకును తిరిగినందు

న వాలియొక్క బాహుబలము ఎల్లయెడలం బ్రఖ్యాతముయిన దని తత్పరిహారము భావము; కాన విరోధాభాసాలంకారము. పద్యములో విరోధ మేమియు లేమిచే కేవలాభాసాలంకారము. 7. అంధముద్రణములో నుత్తరార్థము.— ఆలిఙ్గితో జవ మకా-కారి చతుస్సముద్రవేలాసు యో న వచసాం విషయః కపీన్ద్రః॥ ఇందు ఆంధ్రము ద్రాక్షరశాలామర్యాదనుబట్టి 8. జవ అనుట జవయనుటకు బదులని విశదమేగదా. అచ్చుకూటపుఁజెట్టములో పంతులవారిప్రాసమందుంబోలె వపల కభేదముగదా. దీని యర్థము. 9. ఆలింగితుఁడై నాల్గుసముద్రవేలలయందు జవ మొనర్చునట్లు ఎవఁడు చేయఁబడెనో ఆకపీంద్రుఁడు మాటలకు విషయము గాఁడు.— అని 10. దీనినేని సరిగా వీరు తెనిఁగించినారా? పద్యం పాదచతుష్టయీపరిమిత మ్మన్నందులకు సరిగా పద్య మేమో చేసినారు.

౧౦3 - వ పుట.

[1. గఘప్రాసము. 2. రావణు తొలిమ్మృ?. 3. శ్రీరాములు ఉపన్యాసములో తబ్బిబ్బగుట.]

శా॥ ద్రాఘిష్ఠాసినికృత్తమూర్ధతతిపాదస్థానమందుంబడన్
[9] 2404 శ్లాఘాపాత్రము గాఁగఁబెండిశశిలీలన్ దత్సుధాధారలన్
వేగంగూర్చితగంబునర్జనితుఁగావించెన్నతుద్రావణున్
శ్లాఘింపంబడుఁగాతమాతఁడుజగత్సంస్తుత్యుఁడీశానుఁడే.

శ్రీరాములవారు ఆలక్ష్మణప్రశ్నకు ఉత్తరముగా రావణుఁడు వాలికార్తవీర్యులకన్న వీరుఁడని పల్కి 'అట్టిగట్టి' పద్యమున వాలిం బొగడి, తర్వాతనొకపద్యమున కార్తవీర్యునిఁ బొగడి, ఈమూఁడవపద్యంపుమూలమున ఆయిరువురికన్న రావణుని యుత్కర్షను సిద్ధాంతీకరించినారు. పంతులవారికి, 4. ప్రశ్న తెలియక 5. ఉత్తరము తెలియక 6. ప్రకరణము తెలియక 7. ఏతన్మూలము శివశ్లాఘాపరముగా పరిణమించినది. శివశివా!

యస్య ద్రాక్కరవాలకృత్తశిరసః కణ్ఠాలవాలస్థలీం
చూడాచన్ద్రమసం నిపీడ్య నిబిడం సిఞ్చన్ సుధానిర్ఝరైః
స్వాం మేనే శశిఖణ్డమణ్డన ఇతి ఖ్యాతిం కృతార్థాం హరః
పన్థానం దశకన్ధరః స చ కథంకారం గిరాం గాహతే.

ఏదశకంధరుఁడు [అర్చనగా శివపాదములం బడునట్లు] కత్తితో చరాలున తనతలలను ద్రుంపఁగా ఆతలకాయలపాదులయందు శివుఁడు తనశిరస్సునందలి చం

ద్రరేఖను దట్టముగా పిడిచి యమృతప్రవాహములను పోయుచు అందువలన తనచంద్రశేఖరత్వము సఫలమాయె నని తలంచుకొనెనో ఆదశకంధరునిమహిమను వాక్కులచే వర్ణింపఁదరమా! అని యర్థము. పంతులవారు ఎంత చెఱిచిరో కనునది! పంతులవా రిటు రావణుని చంపివేసినారు. శివుఁడు బ్రతికించినాఁడు. మూలములో రావణుఁడు చావలేదు. శివుఁడు తలలను మఱలం బుట్టించినాఁడేగాని 8. చచ్చినరావణుని బ్రతికింపలేదు. తొమ్మిది తలలను మాత్రమే తఱుగుకొనియున్నసమయమున, పదియవదానిం దఱుగుకొనఁబోవుచుండఁగా, దానిఁ దఱుగుకొన్న నిఁక చచ్చునని శివుఁడు ఆతొమ్మిదింటిని ఆలోననే పుట్టించెనని, రావణుఁడే యీనాటకమందే చెప్పినాఁడు. ఈపంతులవారే ఆవాక్యమునే తెన్గించినారు. ఈవిమర్శ ... పుటలో 'యత్సంతుష్ట' ఇత్యాది శ్లోకముం గనుఁడు. శ్లాఘాపాత్రముగాఁ బిండిన జగత్సంస్తుత్యుఁడేమి, మఱల శ్లాఘింపంబడుఁగాక యేమి? 9. పౌనరుక్త్యము దోషము గాదా? ప్రత్యయద్యోతితార్థముచే భేదముకల్పింతురు గావలయు. అట్లేని, రాములవారు శ్లాఘింపంబడుఁగాక అనఁగానే అంపఱు భోజనకాలమందు నమఃపార్వతీపతయే హర హర హర హర మహాదేవయన్నట్లు ఏమేని శివస్తుతి పలికిరా? ఈప్రయత్నము వాస్తవముగా శివశ్లాఘకుఁ గాదు. ప్రాసకై నాల్గుఘాలు కావలయు. "అప్యకార్యశతం కృత్వా భర్తవ్యా మను రబ్రవీత్." మూలచతుర్థపాదమందలి తచ్ఛబ్దము వీరియులిపికట్టియయన్వయములో ఆసన్నుఁడైన దశకంధరుని మాని దవిష్ఠుని హరుని పరామర్శించుచున్నది. మున్ను తిక్కన శ్రీనాథాదులు ఆంధ్రీకరించిరి. ఇప్పుడు ఇట్టియనేడమూకులు తొడంగినారు. అందును, వీరివలె పాడుచేసినవారు మఱి లేరు. వీరుపండితులఁట! తెలివిగలరఁట! "నిరస్తపాదపే దేశే హేరణ్డోపి ద్రుమాయతే"

ఉ॥ ఎత్తఁబడంగనెవ్వనియహీనభుజంబులఁజంద్రమౌళిభూ
[8] భృత్తునిరస్తభారతనహీంద్రుఁడునుండలెత్తఁదత్ఫణా
2412 ఘ్యుత్తమరత్నరాజిరుచులుద్యదినాంశులువోలెఁగ్రాలఁగ్రు
చ్చిత్తజవైరిదృక్త్రయముఁజేరఁగనద్దెస లెత్తివాఱవే.

మూ. యద్దోశ్శ్నాయిని చన్ద్రశేఖరగిరౌ ధారాపతారోన్నమ
న్నాగాధీశఫణావళీమణిరుచాం పూరే సముస్మీలతి
జాతాస్తుల్యమకాలబాలతపనాతామ్రా శ్చతస్రోదిశః
దేవస్యాపి రుషా తుషారకిరణోత్తంసస్య తిస్రో దృశః.

ఏరావణుఁడు కైలాసమును పెకలించి తనచేతులం గొని యుండఁగా అనంతుఁడు తనతల మీఁదిబరువు తగ్గుటచే ఎత్తుకొన్న పడగలపంక్తి యొక్క మణుల కాంతి పూరము పర్వుటచే ఉవ్వెత్తుగా, నలుదిక్కులును, కోపముచే నువ్వెత్తుగా చంద్రశేఖరదేవుని మూఁడుదృక్కులును అకాలబాలాతపాతామ్రములైనవో [అట్టి యారావణుని చరితములు లోకోత్తరములు గావా, అని పూర్వమున కన్వయము.] 1. చిత్తజవైరి దృక్త్రియముఁజేరఁగా అనుఁట మూలార్థాపరిజ్ఞాన విలసితము. 2. రావణుఁడు కొండయెత్తుట అనంతఫణి ఫణామణికాంతి వ్యాప్తిచే దిక్కులెఱ్ఱఁబాఱుటకును, కోపముచే శివలోచనము లెఱ్ఱఁబాఱుటకునుం గారణముగాని, 3. లోచనము లెఱ్ఱఁబాఱుట దిక్కు లెఱ్ఱఁబాఱుటకుఁ గారణముగాదు. 4. అహీన—ఈవర్ణనయెల్ల అహీనత్వధ్వననార్థమే నిబద్ధమై యుండఁగా, అహీనత్వమును ముందే వాచ్యభంగిం జెప్పుకొనుట కవనమార్గ మెఱుఁగమిని తెల్పుచున్నది 5. ఉత్తమ—ప్రా. ఉద్యదినాంశులవోలెఁ గ్రాల. దీనిమూలము పృథుకులకుం గూడ విధేయమే. 6. క్రుధ్చిత్తజవైరి—ఏమి యసహ్యమైనకవన మిది! క్రుధ్=క్రోధము; ఈమాటను శివనేత్రారుణ్యకారణముగా వ్యస్తముగాఁ జెప్పవలసినది. 7. దృక్త్రియ మెట్లు చేరినది? ఈచేరుధాతువెక్కడిది? దేనికి తెలుఁగు? పంతులవారు. 8. దృశో జాతాః అనునన్వయము గన లేదఁట, పండితు లఁట! కవులుగూడ నఁట!

శిఖండిమండి। తావనిజకాండచిత్రకూటాచలంబు.

2413 అవిమృష్టవిధేయాంశతాదోషము జాగరూకము. శిఖండిమండి। తావనీజంబు చిత్రకూటాచలంబు, అనునది.

ఉల్లఙ్ఘ్య నీరధి మతీత్య చ దణ్డకాని । నద్యౌ చ మేఖలకళిన్దసుతే వ్యతీత్య
ప్రాప్తాస్మిఖణ్డిశతమణ్డితశాఖిషణ్డ । మేతే వయం శిఖరిణం నను చిత్రకూటమ్.

[పీఁకుట, మగసింగముపాలు ఏనుఁగుగున్నలు త్రాగుట.]

[6] క॥ ఏనికగున్నలుతొండము । చే నెఱసింగముల జడలఁ జెలఁగుచుఁబీకుఁ
2419 మానుగనేనుఁగుఁబిల్లలు । మానిచిశిశువుహరిపాలమఱిమఱిగ్రోలుఁ.

1. పంతులవారికి ఈపీఁకు నభ్యాసమొకటి సంభవించినది. విమర్శ ౫౧-పు. చూడుఁడు. 2. వేఱుగున్న లనియేని తెల్పలేదు గదా మఱి మానుగనేనుఁగుబిల్లలని పునరుక్తి చేయనేల? 3. ఈ పాదమునే మానివేసిన పద్యమున కేమేని లోపమా కనుఁడు. 4. ఈపద్యమున నింకొక యద్భుతము.—హరి యనఁగా సింహము, మగది, ఆడుది గాదు; కావున పాలు మఱిమఱి క్రోలవచ్చును. దానిచో తొండములున్నవి గనుక పీఁకవచ్చును.

వ్యాజృమ్భమాణవదనస్య హరేః కరేణ । కర్షన్తి కేసరసటాః కలభాః క్లైకే
అన్యే చ కేసరికిశోరకపీతముక్తం । దుగ్ధం మృగేన్ద్రవనితాస్తనజం పిబన్తి.

[ఇటనివిగో] కొన్ని గున్న యేనుఁగులు ఆవులించుచున్న సింగముయొక్క జూలును తొండముతో లాగుచున్నవి. మఱికొన్ని [గున్నయేనుఁగులు] సింగపుఁగొదమలు త్రాగివిడిచిన సింహీస్తన్యమును త్రాగుచున్నవి. [మానిచి శిశువుకా అనుతెనుంగునకు సరిగా మూలమునం బాఠాంతర మున్నది.] 5. వ్యాజృంభమాణవదనస్య అనుట భయములేక యని తెల్పుటకు 6. మృగేంద్రవనితాస్తనజ మనుట, వీనిఖిలీకరణమునకు మృగేంద్రము చూచుచు ఆనందించుచున్నదేగాని రోషమూనలేదని తెల్పుటకు. ఈరెండు విశేషణములనుం బంతులవారు హరిపాలలోఁ గలిపివేసినారు.

౧౦౪ - వ పుట.

మ॥ ఇవిగావించునుజక్రవాకులకుఁదాపెంతేనియాశ్వాసమి
[2] యవిధ్వాంతాబ్ధిమునింగినట్టిజగతిన్ హర్షంబుగన్ లేవనె
2421 త్తువిలాసంబుగదిక్సతీతతిని వేతోఁచున్ వసంతంబునన్
రవివౌసత్కరముల్సరోరుహవనిన్ రంజించుసల్లీలలన్.

1. ఈపద్యఖనినుండి [చతుర్థపాదమున] 2. రెండువీసెల సత్తే యెత్తినారు. సమారాధనకు కావలసినన్ని పాత్రములు ఈరెండువీసెల నగునా? పంతులవారికి ఒకమణుగుసత్తైన నెత్తునంత తెలివి లేకపోయెనని చింతిల్లుచున్నాఁడను. ఎవరైన నేమి? నే నెత్తెదఁ గొనుండు.

ఇవిగావించును(౧)సద్రథాంగులకుఁ దామెంతే(౨)సదాశ్వాసమున్
సవి(3)సధ్వాంతపయోధిమగ్నజగతిన్(౪)సద్ధర్షితన్ లేవనె
త్తువల(౫)త్సద్గతి(౬)సద్దిగంగనలవేతోఁచున్వసంతంబునన్
రవివౌ(౭)సత్కరము(౮)ల్సదంబుజవనిన్ రజించు(౯)సల్లీలలన్.

ఇదె మణుఁగుసత్తు పాత్రములకు, వీసె కూలికిగాను కొసరు, పొండి. సద్రథాంగమేమి? సదాశ్వాసమేమి? ఇత్యాద్యసంబద్ధ ప్రశ్నలు వేయకుఁడు. "సచ్చకోరకుల" మేమి? [౧౦ - వ పుట.] "సుశోక" మేమి? [౫౪ - వ పుట.] ఇటనే సత్కరము లేమి? కొన్ని పుచ్ఛనకరములు గలవా? సల్లీలయేమి? ఏడ్పులీలయొకటికలదా? పంతులవారి కవనమని తెలియదా?

మ॥ నెరయంజాలనిశానిశాచరవధూనిర్ఘాటనామాంత్రిక
[5] స్ఫురితంబుల్ రజనీప్రసు_ప్తనళినీప్రోద్బోధవైతాళిక
2426 స్ఫురణంబుల్ జలజాతకోశకుహరప్రోద్ధూతభృంగౌఘఝాం
కరణోంకారమహోపదేశగురులక్ష్యంబుల్దినేశాంశువుల్.

మూ. ఉన్మీలన్తి నిశానిశాచరవధూ నిర్ఘాటనామాన్త్రికాః
సాయంకాలవిసు_ప్తపఙ్కజవనప్రోద్బోధవైతాళికాః
వల్గత్పఙ్కజకోశగర్భకుహరప్రోద్భూతభృఙ్గావళీ
ఝంకారప్రణవోపదేశగురవ స్తీవ్రద్యుతే రంశవః.

సూర్యకిరణములనే ఇందు మాంత్రికులనుగాను వైతాళికులను గాను, గురువులనుగాను వర్ణించియున్నాఁడు. దానిని గ్రహింపక పంతులవారు ప్రాసకోసము 1. స్ఫురిత, 2. స్ఫురణంబులను, యతికై 3. లక్ష్యమునుం బెట్టుకొని మూలమును మూలఁద్రోచినారు. 4. ప్రోద్ధూత = ప్ర + ఉత్ + ధూత. = మిక్కిలి పైకి కదలింపఁబడిన, ఎవరుకదలించినారు? 5. ఇది అంధానుగాంధన్యాయమునం బడినది; ప్రోద్భూత అనవలసినది.

[అభీషవ = కిరణ.]

మ॥ దివసశ్రీపదయోజనానుభవప్రాప్తింబోలెభూశోకశా
[11] ఖివళత్సత్కలికోరుపుంజముదిశాక్రీడత్కురంగేక్షణా
2437 స్వవతంసభ్రమముంబొనర్చుచుడయప్రాంచత్సహస్రాంశ్వభీ
షవలోకంబుకడుంగడున్వెలిగెఁడుఙ్ జొనొందఁగానివ్వడిన్.

మూ.—ఆయాన్త్యాదివసశ్రియఃపదతలస్పర్శానుభావాదివ
వ్యోమాశోకతరోర్నవీనకలికాగుచ్ఛః సముజ్జృమ్భితః
ఆతన్వన్నవతంసవిభ్రమమసావాశాకురఙ్గీదృశా
మున్మీలత్తరుణప్రభాకరకరస్తోమస్సముద్భాసతే.

వచ్చుచున్న దినలక్ష్మియొక్క పాదస్పర్శమహిమచేత మిన్ననెడి యశోకవృక్షమున మొలచిన క్రొత్తమొగ్గల గుత్తియోయనఁ దిక్కాంతల కవతంస విలాసమొసంగుచు పొడుపులేఁద్రొద్దు కిరణసమూహము చక్కఁగా నిగిడి ప్రకాశించుచున్నది. అని యర్థము.

ఈ యర్థమును పద్యములో తివియువాఁడు నీట జొడఁదీయంగలవాఁడే. 1. పుంజము అనిన అభీషవలోకముతో నన్వయించును. పుంజమోయన [ఓ + అ

నక్] అనిన పౌనర్చుటతో నన్వయించును. పంతులవారిది రూపకము. మూలమున ఉత్ప్రేక్ష. ఉత్ప్రేక్షావాచకమును [ఓ+ అనక్ అనియేని, అనక్ అనిమాత్రమేని] చేర్చుకొనియు, ఉన్నది యన్నట్లును రెండన్వయములను కలయం బరికింపుఁడు. ఏది సరసమో యెఱుంగుదురు. 2 మూలమున పూర్వార్ధము ఆతన్వన్ననకు క్రియావిశేషణము. ఇది యెఱుంగక పంతులవారు ప్రాప్తికడఁ బోలె వేసికొన్నారు. ప్రాప్తింబోలె— ఈక్రియావిశేషణమునకు ఏక్రియతో నన్వయము? శాఖివలత్తు సమాసముగా దని వాదించి శాఖిక్+వలత్ అని విడఁదీసి వలత్తునకు విశేషణ మనునెడల, "నేను క్రీడ త్కుందుక" మర్యాదం బడయును. వీరికి సమన్వితముగా వ్రాయ నింక నెప్పుడు చేతన గుట !3. దివస్త్రీకి 'వచ్చుచున్న' అను విశేషణము త్యక్తము. 4. సత్కలికా—సత్తు లేకున్న పుచ్చినకలిక యనియేగదా తలంతురు ! 5. పుంజము—నేలరాలఁగా మన ము చేయురాశియు పుంజమే. అవతంసమునకు అదియేగదా శ్రేష్ఠము ! గుచ్ఛమన్న సహజముగానే ఏకవృంతగతమైన కలికలు. మేలుపదమును ద్రోచి కీడుపదమును ప్రయోగించుకొన్న రసజ్ఞతం గనుఁడు. 6. క్రీడత్—ఇది యేల? ఆటలో ఆయవ తంసము నేలఁబడిపోవుటకా! 7. యతిరాజుగారిమ్రోల నీక్రీడ. అశైనం శైంకర్యము కానిండు. 8. స్వవతంస—ఈ సు లేనిచో పుచ్చినయవతంసమనియే సిద్ధాంతము ! 9. విభ్రమమునకు భ్రమమన్నారు. ఈపద్ఛేదమేగదా ? కోమలమును మలమన్నట్లే, కేశవ యనుటకు శవ యన్నట్లే, దీన దోషము లేదు ! 10. జారెనుందఁగా నివ్వడిక్— కురంగేక్షణలక్రీడ యతిరాజుగారిమోర జారెనుందినది, మఱి యిఁక వడి గలుగదా ?

లగ్నస్థుఁడైన సురగురువు సర్వదోషహాననయు నేయునట్లు, ఇందులో, 11. అభీషవము మూలనుండి పద్యమునకు సర్వదోషహాతి నేయుచున్నది. ఈశబ్ద మేమి? రూపనిష్పత్తి యెట్లు? అర్థ మేమి? సహస్రాంశ్వభీషవలోకంబు, ప్రభాకరకరస్తోమః అనుటకుం దెలుఁగుగా ప్రయుక్త మని యెన్నవలసి యున్నది. సహస్రాంశు=ప్రభా కర - కర=అభీషవ - స్తోమః=లోకంబు, అని తోఁచుచున్నది. అభీషవ మని కిర ణ పర్యాయములలో నెచటనుంగానఁబడదు. "అభీషుః ప్రగ్రహేరశ్మౌ" అని యమ రుఁడు అభీషుశబ్దమును పఠించినాఁడు. వీ రెచటనేని అభీషవః అను బహువచనముం గని అది ఏకవచనమని భ్రమసి అకారాంతముగా నేర్చియుందురు. అభీషు శబ్దముపై తద్ధితము అణ్ణు పెట్టుదురేనియు అభీషవ మగునుగాని అభీషవము గానేరదు. అభీషు శబ్దమునకు మల్లినాథసూరి "సర్వే కోశకారాః మూర్ధన్యాన్తతయా పేఠుః, లోక వేదయో స్తుతాలవ్యాన్తతయా ప్రయోగః" అని చెప్పినాఁడు. ఇట తాలవ్యము పఠించి అభీ । శవలోకంబన్న సర్వదోషపరిహార మగును. అప్పటికి మూలగతగురువు

నకు సర్వబలపూర్తి యగును. ఒకవేళ నిట పంతులవారు, అ అనఁగా ఒకటి, ఖీ అనఁగా సున్న, ష అనఁగా తొమ్మిది, వ అన్న పదియేను, పదియేను తొమ్ముదులు మూడు. మూడు సున్నలను ఒకటితో గుణించిన సున్న. సూర్యునికి కిరణములు సున్న గాన, సున్న అనఁగా సూర్యకిరణములు అని సాంఖ్యప్రయోగ మేమేని పెట్టినారా? లేక, ప్రాంచత్సహస్రాంశ్వభీషువే ప్రాంచత్సహస్రాంశ్వభీషవ మని పుస్తకంపుమొత్తముమీఁదనే ప్రజ్ఞాపన్నణ్ణు పెట్టినారా? అభీష్వవహలోకంబు అన నచ్చుపొరఁబాటో యన్న జానెందయతిగారు విరోధింతురు. పాపము! ఈతప్పును మూలార్థసమన్వయముపచ్చునట్లు వారికవనముగానే దిద్దిపెట్టెదను!

మ॥ దివసశ్రీపదపద్మయోగవిభవాప్తిప్రాప్తభూశోకభూ
జవళతోత్కరకగుచ్ఛమాయనఁగనాశాపద్మనేత్రాళికిన్
అవతంసంపువిలాసమిచ్చుచును బ్రోద్యద్బాలతిగ్మాంశ్వభీ
షువితానంబుకడుంగడున్వెలిఁగెడున్ జొక్కించుచున్గన్నులన్.

[ప్రవినీవి=నీవి.]

మ॥ రవియెందాఁకసరాగుఁడైకమలినీరాజీవకోశోల్లస
[5] 2442 త్ప్రవినీవిన్ వదలించుఁదాఁగరమునన్భవ్యాళిమాలానుకై
తవమొప్పంగనుజొప్పడున్మఱియునందాఁకంటదంభోజినీ
చ్ఛవిమత్కాంచికచారునీలమణిరుగ్జాలంబు గ్రాలుంబొరిన్.

ఉత్తరార్థ మనన్వితము. **1.** చొప్పడున కేని గ్రాలున కేని రెంటి కొకటికి కర్త లేదు. **2.** చొప్పడన్ అని దిద్దుకొనినది. **3.** ప్రవినీవియఁట! యతికి ప్ర ప్రాసకు వి, పద్యమునకు నీవి. కాన నీవియే ప్రవినీవి. అట్లేని ప్రపరాపసన్న్యవానునిర్దుర్వ్యధి సూత్పరిప్రత్యభ్యత్యప్యపానీవియనియుం జెప్పనొప్పునా! ఒప్పదని యెవ్వరనిరి? ఒప్పును, ఒప్పును, ఒప్పును, కొక్కొయమనిమాత్రము పేరువచ్చును, వచ్చును, వచ్చును. మఱచితిని. **4.** ఇది యుత్తప్రవినీవి గాదు సత్ప్రవినీవి. దీనికి సత్తున్నందులకు నీలమణికి, **5.** సు [కైతవము] ఉన్నది. కాన చింత లేదు.

౧౦౪-వ పుట.

[4] 2446 ఆ॥ గురుయశోదిలీపకులవరమాణిక్య। మఖిలదిగ్వికాసకాదిమూల
మగుచునుదయమొందినట్టిభాస్వంతుని। నిన్నుఁజూడవేఁడుచున్నవాఁడు.

మూ.—దిలీపకులమాణిక్యం। సకలాశావికాసనమ్
ఆవిర్భవన్తం భాస్వన్తం। భవన్తంచ ప్రతీక్షతే.

1. గురుయశో—యశ. 2. వర—పా. 3. అగుచున్—ఇంతకుముందు దిలీప కులమాణిక్యము కాఁడా. దిగ్వికాసకుఁడు కాఁడా? 4. అఖిల దిగ్వికాస కాది మూలము—వికాసకమనఁగా వికసిల్లఁజేయునది అనఁగా, వికాసకారణము, కాన మఱి ఆదిమూల మనుట పౌనరుక్త్యము. దిగ్వికాసాదిమూల మనవచ్చును. ఇప్పుడు దీని గతి యేమి? ఎట్లైనను తడఁబాటుగానే యున్నది. ఇటుగూడ నభిప్రాయమా? భాస్వంతుఁడు, అఖిల = సకలమైన, దిక్ = దిక్కు, వి = లేనివారియొక్క, కాసకున్ = కాసవాహ్యాధిక్, ఆదిమూలము = మూలకారణము; కావున, అతనిఁజూడ వేఁడవలసినదే. రవి కాస కాదిమూల మనుటకుం బ్రమాణమేమని యడుగఁగూడదు. 'ఆరోగ్యం భాస్కరా దిచ్ఛే త్త" ని వారు చెప్పలేరా? ఆరోగ్యమ్మనఁగా "ఆరోగస్యభావః" అని వివరింపలేరా?

[5] క॥ ప్రాచీకుంకుమతిలకము । ప్రాచీనోదయగిరిశిఖరమణిత్రిభువన
2451 ప్రాచుర్యభవనదీపము । నైచెలఁగెడుసూర్యునికిమదభివందనముల్.

ప్రాచీనోదయగిరి. 1. నవీనోదయగిరి యొకటి గలదా, లేక. 2. ప్రతీచీనోదయగిరి యొకటి గలదా? 3. ఏలవచ్చినది ఈప్రాసబాధ! దీనికై, 4. ప్రాచుర్య,ప్రాచీన, 5. ఐచెలఁగెడు—ఇవి యెల్లంజేరి యిల్లెల్ల చెత్తయైనది. ఇదియుం గవనమే!

తే॥ జలజములఁబోలెఁజేయుచుసద్వికాస
[2] ములనుమామానసములనుముదమెలర్ప
2453 భానుబింబంబునందుండిప్రభయుఁబోలె
నేదొయొకవాక్యమిప్పుడెయుప్పతిల్లు.

రాముఁడు వక్త. ఎంతఛాందసుఁడో చూడుఁడు! 1. 'మామానసములను సద్వికాసములను జేయుచు' అను నీచేఁత్రాటికి 'ముదమెలర్ప' అని యర్థము కాదా? మఱల ముదమెలర్ప అను నేమి?

మూ.—వికాసయన్తీ నితరాం పద్మానీవ మనాంసి నః
ప్రభేవ భారతీ కాపి భానుబిమ్బా ద్విజృమ్భతే.

ప్రభయుఁబోలె వాక్య ముప్పతిల్లె.— 2. మూలమున ప్రభేవ భారతీ కాపి అని యుపమానోపమేయములు రెండును ఏకలింగములుగానే యున్నవి. ఆసొబగు ఇట్టిగ్రంథములో నుండరాదని భిన్నలింగములుగా ప్రయోగించుట న్యాయ్యమే.

[ద్వితీయకు సంబుద్ధి విశేషణ మఁట.]

శా॥ రామా నేత్రకువాలకాననతమఃప్రధ్వంసిచంద్రాతప
[13] శ్రీమంతంబగునీయశోలహరిభాసిల్లంగఁజేయంగదే
2466 భూమిన్వర్షసహస్రముల్కటియు సంపూర్ణంబునౌత్వద్గుణో
ద్దామశ్రీకథనామృతప్లుతముగందైత్రిలోక్యమింపొందెడున్.

మూ.— యశఃపూరం దూరం తను సుతనునేత్రోత్పలవనీ
తమస్తన్ద్రాచన్ద్రాతప తవ సహస్రాణి శరదామ్
ఇయం చస్తాం యుష్మద్గుణకథనపీయూషలహరీ
ప్లుతోత్సఙ్గా నన్దత్సురనరభుజఙ్గా త్రిజగతీ.

1. రామా యని రామసంబుద్ధియా, స్త్రీపర్యాయమా. 2. సుతనునేత్రోత్పల అని మూలము గాన స్త్రీపర్యాయముగానే గొనఁబడు. ఆపక్షమున రామయశస్సు స్త్రీనేత్రములకే గాని పురుషనేత్రములకు తమస్తంద్రాపహము గాదా? దీన పంతులవారికక్కడ మూలార్థ మెఱుంగక తప్పినారని విశదమైనదా? 3. వీరు చంద్రాతపమును యశఃపూరమునకు గదా విశేషణముగాఁ గొన్నారు. అవిభక్తికమైన [లేక సంబుద్ధిరూపమైన] చన్ద్రాతప అను తుండును యశఃపూరమ్ అనుద్వితీయాంతమున కెట్లు విశేషణముగా సాధింతురో! 4. 'సుతను...చన్ద్రాతప' యనుసమాసము రామసంబుద్ధి యనియు రామసౌందర్యవర్ణనమనియు పంతులవారు తెలిసికొనవలయును. 5. అట్లు తెలిసికొని ...ప్రధ్వంసి చంద్రాతపాయని ఆకారాంతముగా చేసికోవలయును; అట్లుచేసిన అంత్యగురుత్వము కలుగును. అకారాంతముగానే తెలుఁగుసంబుద్ధి యైనచో గురుత్వము రాదు. 6. ఈమంగళాశీర్వచనమునందు ప్రధ్వంసము కవితాతత్త్వములోని పంచమసూత్రమువలన వచ్చినది. 7. అగునీయశస్సనుటచే ఇప్పటికే ఈయన కట్టియశస్సు భాసిల్లుచున్నదనుట విశదమగు. 8. యశస్సు ధవళము, భాసిల్లుట దానికిస్వభావము, అట్లుండ, భాసిల్లఁజేయుమనుట అసంగతము. వ్యాపింపఁజేయు మనవలయును, దానిని వీరు లహరిని చేసినారు గాన, లహరికి ప్రవహించుట ముఖ్యస్వభావముగాని, భాసిల్లుటగాదు గావున, ఎల్లెడలను 9. ప్రవహింపఁజేయుము అనవలయును. 10. సంపూర్ణంబునౌ—ఇందుసముచ్చయ మన్వయభంజకము. ఆసముచ్చయము లేదనుకొందము. 11. ఔశబ్దము దేనికి విశేషణము? సంపూర్ణమగునది యేదో చెప్పలేదు. ప్లుతమా సంపూర్ణము? సమాసగర్భగతముతో నౌశబ్దమున కన్వయము అవ

లక్షణము. కాన నీయుత్తరార్థము అనన్వితము, అసంబద్ధార్థము. **12.** వర్షసహస్రము లనుకాలము దేనికి? సంపూర్ణమునకా? ఇంపొందుటకా? **13.** భూమిలో త్రైలోక్య మింపొందెడు ననుట అసమంజసము గానున్నది. 'మఱియు' పదకదంబము రెండువాక్యముల నడిమిగోడ యనియు దాని కవలి 'భూమి, వర్షసహస్రములు' ఇవలికి దాటిరావనియు నెట్లు తెలియును? శ్రోతలు భూమిని ఇంపొందుట వఱకును మోచితెచ్చి అప్పటికిని అన్వయింపమిచే మఱి గతి గానక భగ్నోత్సాహులై ఆయస్తులై నదికిలంబడుదురా, ఈభూమికై పూర్వవాక్యమును విస్మృతపదత్రక్రమకమును సమాప్తమును హాతమున పునరాదానము సేయుదురా? ఇట్లు ప్రప్రయాసపడి భూమిని నీయశోలహరిని భాసిల్లంగఁ జేయంగదే యని యన్వయించుకొని అటుతర్వాత తత్సాహచర్య ప్రభావముచే అదృష్టవిశేషకృతస్ఫూర్తిచే వర్షసహస్రములుగూడ భాసిలఁజేయుటకే విశేషణమని తలంచి, అవునో కాదోయని సిద్ధాంత మరయుచుండఁగా పాత్రములు అంకమును ముగించివేయరా? విద్వచ్ఛ్రోతలకే ఇట్లు సంభవించుట కవియొక్క అకౌశలమా, వారిపాండిత్యలోపమా? చతుర్థాంకముతుది పద్యముపై విమర్శమును గనుఁడు. కొంచెము సవరణ.

శ్యామానేత్రకువాలకాననతమస్తంద్రాదృగాంకాతపా
భూమిన్వేలుసమల్ప్రతాపముయశఃపూరంబుఁబర్వింపుమా
ఆమోదప్లవమానపన్నగమనుష్యామర్త్యమైత్వద్గుణో
ద్దామాలాపసుధార్ణవాప్లుతముగంబై త్రైలోక్య మింపొందెడున్.

[6] 2472 సుగ్రీవుఁడు.—ఓయితంద్రీ, ప్రభాకర పరిపూర్ణమనో రథుఁడు - రాముఁడు. ఇందుచేతఁగదా?

[దీని వెంబడినున్న బంగారముయొక్క సారము.]

నిజగుణములచే నున్నతి గలిగె, పిత్రాజ్ఞ పాలింపఁబడియె, 'మిత్రసుగ్రీవుఁడు' 'పాత్రవిభీషణుఁడును' మహారాజులైరి, రావణుఁడు...కథాశేషుఁడయ్యె, బంధువులు చూడఁబడిరి, రాముఁడు పట్టభద్రుఁడయ్యెను, అందఱానంద మొందిరి.—

అయేతాతదినకర పరిపూర్ణమనోరథ ఏవరామభద్రః।అనేనహి।

ప్రాప్తా నిర్భరమున్నతి ర్నిజగుణై రాజ్ఞా పితుః పాలితా
సుగ్రీవశ్చ విభీషణశ్చ పరమాం రాజ్యశ్రియం ప్రాపితౌ
సంగ్రామే దశకంధర స్సురరిపు ర్నీతః కథాశేషతాం
దృష్టో బన్ధుజన శ్చ హర్ష విగళ ద్బాష్పోల్లసల్లోచనః.

ఈపద్యము సావతారికముగాఁ బాడయినది. 1. పూర్ణమనోరథత్వము కారణముగాఁ జెప్పఁబడినది. అది పద్యోక్తకార్యములకుం గారణముగాదు. 2. రామపరము ‘అనేన’ పదము వాక్యార్థపరముగా చెఱుపఁబడినది. మూలములో సుగ్రీవవిభీషణులకు రాజ్యమిచ్చుట రావణు సంహరించుట లోనగుకార్యములెల్ల రామకృతములుగాఁ జెప్పఁబడియున్నవి; అనఁగా, ఆకార్యములం జెప్పుక్తాంతముల కెల్ల అనేన అనుసర్వనామము [రామపరామర్శకము] కర్త. పంతులవారికి అనేన అనఁగా రామునిచేత అనునన్వయము తెలియమిచే వారిపద్యము కొన్నివాక్యముల రాముఁడు కర్తగాను. 3. కొన్నిట నతఁడు కర్తగాకయు సమన్విత చాలక రచితమై యున్నది. 4. మూలములో పూర్ణమనోరథత్వము సమర్థితముగాను, శ్లోకార్థము సమర్థనముగాను ఉన్నది. ఇత్తెన్గులో అది విపర్యస్తమైనది. రాముఁడు పరిపూర్ణమనోరథుఁ డగుటచే నీకృత్యములు జరుగలేదు; ఇవి జరిగినందున పరిపూర్ణమనోరథుఁ డాయెను. 5, 6. ఇట్లు “అనేనహి” అనివచ్చిన సెక్కతావుల వాక్యార్థపరముగాఁ గొని పంతులవారు పాడుచేసినారు. [౯౦ - పుటను, ౯౨ - పుటనుం జూడుఁడు.] ‘ఇందుచేత’ అనుమాటకు వక్ష్యమాణ మర్థముగాస్ఫురించుట సులువుగాదు.

మూలార్థము.—నాయనా, సూర్యుఁడా, రామభద్రుఁడు పూర్ణమనోరథుఁడే, ఎట్లనఁగా, ఈయనచేత.—

అత్యంతము ఔన్నత్యము పొంపఁబడినది, తండ్రియాజ్ఞ పాలింపఁబడినది, సుగ్రీవుఁడును, విభీషణుఁడును మహారాజ్యలక్ష్మిని పొందింపఁబడిరి, పోరిలో రావణుఁడు సురారి కథావశిష్టుఁడుగాఁ జేయఁబడినాఁడు, బంధుజనులు, హర్షవిగళద్బాష్పోల్లసల్లోచనులై చూడఁబడినారు.

2473 తుదిపద్యమున వబప్రాసము.

విషయసంగ్రహాదికము

నాటకలక్షణజ్ఞానము.

అం. ౧. పు. ౧౧. సూ—నవ్వుచు సంస్కృతమాశ్రయించి. ఓయీబాబరగ...
2474 ఇట సూ అనఁగా సూపురకుఁడు. నవ్వు...యించి యనువాక్యము సూపురకపాత్రమునకు కర్తవ్యోపదేశపరము, కవిది. దానినట్లు ముద్రించి యుండవలయును. ఇటసూపురకుఁడు ఓయీత్యాది వాక్యమునెల్ల తెనుఁగుగానే చెప్పినాఁడుగాని సంస్కృతము పలుకనేలేదు. కావున ఈకవివాక్యమున కాశ్చర్యపడవలసినదే.

అం. ౨. పు. ౨౬. అందాఁకరమ్ము, చూతము. [అని యిరువురరిగిరి.]
2476 ,, ,, ౨౮. అందువలనఁబోవము. [అని ముగు రరిగిరి.]

ఇందు మొదటి యరిగిరికి మూ. పరిక్రామతః=(ఇరువురు) నడచుచున్నారు. రెండవయరిగిరికి మూ. నిష్క్రాన్తాః=నిష్క్రమించిరి=రంగమునుండి వెడలిపోయిరి. ఇరువురు=సీతయుసఖియు. ముగురు=సీతయు, సఖియు, చేటియు. ఆయిరువురును పంతులవారి తొలియరిగిరితర్వాతరంగమందే యున్నారు. రెండవయరిగిరితర్వాత ముగ్గురును రంగమునుండి తొలంగిరి. పంతులవారు కడమతావుల నిష్క్రాన్తాః అనివచ్చినచోటనెల్ల నిష్క్రమించిరనియే వ్రాసినారు. ఇటనీయరిగిరులు వీరికి నాటకపరిచయము లేదని దండోరావేయుచున్నవి.

అం. ౩. పు. ౩౪. అంతట జనకుఁడు పీఠమునుండిలేచి ప్రవేశించుచు
2477 న్నాఁడు.—ప్రవేశింపకముందు పీఠముందే ఉండెనో, నడచుచునేయుండెనో, అదియిట చెప్పినప్రయోజనమేమి? అదిప్రవేశముచే నెట్లుతెలియును? మూ. తతఃప్రవిశత్యాసనాదుత్థితః...జనకః = అంతట జనకుఁడు ఆసనమునుండి లేచినవాఁడుగా...ప్రవేశించుచున్నాఁడు. ఇదిప్రవేశకాలమందు జనకపాత్రము ఉండవలసిన సంవిధాన మని పంతులవారు గ్రహించియుండరు.

అం ౫. పు. ౫౮. పంతులవారికి పంచమాంకములో ఒకటియుం బాతిక
2478 పుటయయినతర్వాత అప్పటికి మిశ్రవిష్కంభ మనుదమని తోఁచి 'ఇది మిశ్రవిష్కంభము' అన్నారు. అంతవఱకును రంగమందున్న పాత్రములు గంగాయమునలు. వీరు ఈయంకము తుదవఱకునున్నారు. 'ఇదిమిశ్రవిష్కంభమని పంతులవారనఁగానే వీరు నిష్క్రమింపలేదు. యథాపూర్వము ఈయంకమందు వీరుముఖ్యపాత్రములే. ఇట్లుండఁగా మధ్యలో మిశ్రవిష్కంభమని కలవరించుటకు రూపకలక్షణా

పరిజ్ఞానము నాటకాపరిచయము మక్కికిమక్కి న్యాయంబును గాక యొండు శరణము లేదు.

అం. ౫. పు. ౬౨. ఇందు, అమ్మా యొక్కడి కేగెదం డ్రియను పద్యము
2479 ప్రకరణమెఱుంగువారికి సరయూభాషితము. దీనిని యమునాభాషితముగాఁ జేయుట వింతయే.

అం. ౬. పు. ౭౫. అంతటచూడఁ బడుచుజానకి ప్రవేశించుచున్నది.—

అం. ౬. పు. ౭౬. వినఁదగనిదియగు—మూ. విననియట్లభినయించుచు.

అం. ౭. పు. ౮౮. నీవుకార్యము నిర్వర్తింతువుగాక.

అం. ౭. పు. ౯౬. రాముఁడు.—వాక్సాయకముచే...—

అం. ౭. పు. ౯౯. ఇందు రామలక్ష్మణాది ప్రవేశమును విద్యాధరమిథుననిష్క్రమణమును చెప్పమి రూపకలక్షణజ్ఞానము సున్నయని చెప్పుచున్నది.

[4] ఈనాటకమందు వీరు ప్రాకృతమునకు బదులు అచ్చతెనుఁగు పెట్టవలయు
2483 నని యొకయసభ్యనియమము కల్పించుకొని దానిని నిర్వహింపలేక పలుమాఱు తప్పిపోయినారు. ఈ వాక్యములంగనుఁడు.

అం. ౧. పు. ౧౦. నూపురకుఁడు—ఓయీ ఎందు సుపర్ణమయ...

అం. ౧. పు. ౧౧. నూ.—[భయముతో] నెయ్యుఁడా! త్మ్యతల...

అం. ౧. పు. ౧౩. నూ.—గురుగృహమునుండి...

అం. ౧. పు. ౧౩. నూ.— ఓయీ! భగవంతుఁడైన...

వీరు షష్ఠాంకములో కొన్నితావుల సీతకు తెనుఁగు పద్యముతో దాని
2484 మూలమయిన సంస్కృతశ్లోకమునుగూడ వేసినారు. ఆవికారమేలకో!

పెక్కుతావుల వాక్యమధ్యమున పదమున కర్థముంగూడ వ్రాయుట.—
2485 లంకేశ్వరా! రామభ్రాతను (రామునితోఁబుట్టువును) గంటివా?—ఇవ్విధమున నుండును. ఇది చమత్కారమే.

ఛ ం ద స్సు.

రలయతి— ౬, ౮౨, ౮౮. అఖండయతి— ౧౮, ౪౭, ౮౨. ఋ అ యతి—హాను । మానుండంబుధిని బోలె నహాహాకసుమా॥ ౧౦౨.

రలప్రాసము—౧౬, ౩౦, ౩౪, ౭౦, ౭౩, ౧౦౦, ౧౦౨. వబప్రాసము— ౧౭, ౨౬, ౧౦౬. నణప్రాసము—౪౩, ౪౫, ౫౨, ౯౨, ౯౮. శసప్రాసము—

౪౨, ౫౮, థదప్రాసము—౬౧. దధప్రాసము—౪౭, ౧౦౧. గఘప్రాసము—౮౨, ౧౦౩. దడప్రాసము—౩౯.

రేఫాంత సంయోగమునకు ముందు హ్రస్వము లఘువు. యత్నప్రకట—౩. ఖిన్నభ్రూ—౧౪. మణిప్రపూజిత—౮౦. మేఘనాద ప్రహిత—౮౪.

ఒకపద్యములో మూఁడుపాదములు ఉత్పలమాల, నాలవపాదము చంపకమాల—౫౪. కుంటువడిన కందచతుర్థపాదము—'తనదుబిడ్డ' ఇత్యాది నగము. ౭౬. భాస్కర విలసితము, చతుర్థపాదాంత మభాస్కరము—నసగకు జనగ—౩౩.

గీర్వాణభాషాలక్షణజ్ఞానము.

విద్రుమదళశ్రీకాంగుళిశ్రేణికల్ (చేతుల్)—౧. మందయానపరకూజత్కాంచికాశ్రోణి—౧౦. ఆమోదస్మకరందము—౧౮. త్రివళీకపటంబు—౨౬. ముద్రావిభవత్రిరేఖలు—౨౬. చాపలత[చపలతయనుటకు]—౨౬. అనురీలీలావతి—౩౮. వికర్షిత[అణిచ్చు]—౪౩. పథశ్రాంతి—౬౪. హతులము[స్త్రీలు]—౬౮. మాధురీధురి—౭౫. కమలాంఘ్రులు—౭౮. వాసవయశోహచ్చంద్రహాసంబు—౯౫. హరిపాలు—౧౦౩. అభీషవలోకంబు—౧౦౪.

ఆంధ్రవ్యాకరణమర్యాద.

అనుసరించినాను ౫; వచ్చినాను ౭, ౮; బడలినావు ౨౦; పంపఁబడినా
[12] ను ౨౧; మానినావు ౨౭; కొన్నావు ౩౧; చేకొన్నావు ౫౪; ఐనాను
2497 ౭౪; ఆజ్ఞాపింపఁబడినాను ౮౬; పొందినావు ౮౧; నిండుకొన్నావు ౩౧.
2500 పోతిని. ౭, ౪౭; మోసపోతిని ౧౨, ౪౭, ౭౨.

అకర్మకమును కర్మార్థకముగాఁ బ్రయోగించుట.—ఎత్తుకొనిపోఁబడి ౨౨.
2504 కొనిపోబడినవాఁడు ౨౨. కొనిపోఁబడుచున్నారు ౮౯.

అకర్మకధాతువునకు కర్మను పెట్టుట.—గుణములఁగల ౨; అక్కరములఁగల
[20] ౩; ఘూరముంగల్గి ౬; కుసుమములఁగలది ౮; మైపూఁతలంగలవారు ౯;
2523 రోమహర్షణముంగల ౧౦; అందియలఁగలది ౨౩, ౩౦; పంకముంగలది ౩౦;
మకరికలగములఁ గలిగి ౩౦; విద్దెలంగల ౩౧, ౬౫; వేడ్కఁగలిగి ౩౯; సన్నివేశముఁ
గల ౪౨; సరంబుంగల్గు ౪౬; శోభఁగల ౬౧; వియోగమ్ముంగల్గ ౬౨; తీఁగలఁ
గల ౬౫; మొగ్గలంగల ౯౨; మంచిచిన్నెలఁగల ౧౦౨; క్రూరజంతువులఁ గలది ౧౦౩.
2525 ఇడుగో ౨౫; ఇఁడుగో ౬౮.

2526 అనుఁగువు [యుష్మద్విశేషణము] ౮౩.

నిస్సందియము ౧౪; త్రిజడ ౮౪; అవున్నెము ౮౦. అయ్యవుత్తుఁడు ౯౦,
2533 ౯౨ (౩), ౧౦౫; ఇది ఆర్యపుత్త్రశబ్దమునకు వీరి వికృతి.

2539 ఇత్వసంధి.—సరే ౧౨, ౨౨, ౮౦, ౮౬, ౮౭. కౌఁగిలిడు ౨౪. క్త్వార్థేకారసంధి.—తివిచెక్కుడున్ ౧౭, పెల్లగించిల ౧౮.

ద్రుతమునకు అచ్చుతో సంశ్లేషము.—విజృంభణన్ననువు ౫; అంగములన్నిడున్ ౨౩. వాఁడున్నా ౫౩.

కుంచెకోల్గొంచఁగన్—౩౦. కాల్గోరు ౮౩.

ఏపారఁబాటునసో ఈభాషకెల్ల ఒకమాఱు మనుచరిత్రలో పడినవల్లను శెల్లముగా ప్రయోగించుకొనుట.—ఎందువల్ల ౧, ౧౫, ౩౧, ౮౬. అందువల్ల ౬, ౧౮,
[20] ౪౫, ౪౭, ౫౧, ౭౬, ౭౯, ౮౦, ౯౩, ౯౮. నెలవల్ల ౪. పంపఁబడమి
2559 వల్ల ౧౧. కొనుటవల్ల ౨౦. ఇందువల్ల ౨౩. అర్మిలివల్ల ౫౧. వాగ్రామాధిపువల్ల ౫౩.

2561 నగాగమము లేమి.—ముందుకు ౫౫; ఎందుకు ౮౦.

2563 ఉంచఁబడు ౫. భావింపుచున్నావు ౧౫.

వలెతో సమాసము చేయమి — రేయెండ యెండలయందువలె ౫. తల్లి
[5] యందువలె ౨౫. చకోరమునువలె ౨౫. కుప్పనువలె ౮౦. శింజితముచే
2568 వలెన్ ౯౦.

భిన్నవిభక్తికత.—[విమర్శలో విస్తరము]. ఏనాఁడు? దక్షిణాపథమున్ ౨. వక్రములన్మృగాక్షుల యపాంగములెన్నర ౬. ఉడురూపముల్వాఱవు ధారుణిపై వడగండ్లన్—౬. తంత్రిడిదిపదాబ్జద్వంద్వముంగూర్చి ౧౬. దీనిభీమునియానిష్పాసమెక్కించి ౧౭. నాయుపజీవిదియేడువున్ ౧౯. వీరజననివివీనులకు ౨౧. కనుఁగొనుమిదె శీతచ్ఛాయంబుం క్షురదురుమధుశీకర ముకుటంబునిదియె ౬౩. ముల్కిడి పాటుఁగాంచుటన్ ౬౭. పల్లివిపల్లవంబులన్ ౯౯.

అగుధాతువ్యవహితవిశేషణమునకు ప్రథమపెట్టమి.—సక్తంబునౌజింకన్ ౨౩.

సమాసగర్భగతపదముతో వ్యస్తవిశేషణ మన్వయించుట.—రోమహర్షణముంగల రుచిరబాహులు ౧౦. నాప్రతిజ్ఞాభంగముకొఱకు ౧౨. నాదుశిరశ్ఛేదము ౧౫. తననామసామ్యమున ౯౭. శిరస్సుననున్న చంద్రరేఖోల్లసితామృతోర్మి వృషదోఘమహత్త్వముచేతఁ బోలె ౯౮. అంధువునఁబడు సంధానుగాంధునివలె ౯౫.

సమాసగర్భములో వ్యస్తపదములు.—తెలుపఁబడిన తనసింగాణిగొనము తాఁకులవలనం గలిగిన క్షాయలచాయచేఁ. సుధాకరార్కుల శేయంబైన బింబంబులు ౩౬.

పంపలేఁడయ్యెడుఁ ౧౧. ఎక్కుడఁబడదయ్యెడు ౧౬.

విప్పఁజేయంగ [విడఁజేయంగ అనుటకు] ౩౦ వీరవారముచే నభినందింపఁబగినది [తృతీయయెట్లు?] ౧౪. ఒక్కటెంబ్రోచి తక్కినవినటికి ఎక్కడనేని విడవఁబడకుండవు [సమానాశ్రయత లేమి.] ౧౪. చందురుమోము [మోముచందురుఁడనుటకు] ౧. ఔనునక్కడఁ [ఔఁ అక్కడఁ] ౬౪. స్వవర్ణకాంతిఁ జితచంపకోత్పలుల్ [కాంతిచే జయింపఁబడిన అని యర్థము.] ౩౭.

శైలి.

కడమవిమర్శ యంతయు నెంతయో ఈగ్రంథముయొక్క శైలికిమాత్రము అంత వ్రాయవలసియున్నది, దానిని విపులముగా వివరించుటకు మఱియొక యవసరమును గ్రహించెద. ఇటు సంక్షిప్తముగా కొన్నివిషయములు సూచించెద. ఛందోవ్యాకరణములయుపద్రవము తెలిసియే యున్నదిగదా.

గ్రామ్యము.—పీఁకు ౧౪, ౧౦౩. బుగ్గ ౨౪. చెంపలు ౬౫, ౭౫. మఱికి ౮౩. పులిమెడుఁ ౮౮. కాళ్లకు (నమస్కృతి) ౯౪.

అశ్లీలములు—పాతాళంబున కేగితండ్రిది ౧౬. తొడరకయున్న నెవ్వఁడును ౨౪. జనకునితనయలఁగైకొనురాముఁడు ౪౪. సమస్తమస్తమయ్యె ౯౩.

యతిజిత్తు; ప్రాసజిత్తు; పాదపూరణోపాయము; కొసవిసరులు— అహ, అహో, ఔ, ఏ, ఇత్యాదులు; విగ్రహవాక్య శైలి; టీకాశైలి; జాబితాశైలి; నీకు మతాన్వయము; ఆంధ్రభాషాస్వభావాననుగుణము [కర్మార్థకప్రయోగము మొ.— ఎక్కుడఁబడదయ్యెనా? ఎక్కుడఁబడదయ్యెడు ౧౬.] నిషేధార్థకయుక్తృతీయ [ఇందుచే చాలును]; కర్ణకఠోరము.

కబ్బంపుదొసంగులపాఁచి చుట్టుకొనక ఈపొత్తంపుదారువులోరెండడుగు లేనియు దిగఁజాలము.

ఉపసంహారము.

ఇట్టి యీలఘువిమర్శచేత ఆంధ్రవిద్యార్థులను భావ్యాంధ్రకవులను ఆంధ్రభాషకు ఇట్టి యాంధ్రీకరణములవలనను ఇట్టి కవనములవలనను గలిగినచెఱుపును

చక్కఁగ నెఱింగి ఆంధ్రభారతియొక్క స్వభావమును, మధురిమను, ఉదాత్తతను గాపాడి, యుత్కృష్టగ్రంథములు చేయలేక మానినను మానుదురుగాక; ఈ యాంధ్రీకరణమువంటివి మాత్రము చేయకయుందురుగాకయని కోరుచున్నాఁడను. ఈవిమర్శను ఆంధ్రభారతియు జయదేవకవియు నాయొక్క ఉడుతభక్తిసేవగా నంగీకరించి నన్ను ధన్యుంజేయుదురుగాక.

శారదా కాంచికా ద్వితీయకింకిణి

సంపూర్ణము.



శుద్ధపత్రము.

తప్పు.	ఒప్పు.	పుట.	తప్పు.	ఒప్పు.
డుమంతపూ	డుమత్పూ్వ	౧౭౭	విగణతి	విగణయతి
భవనత్రి	భువనత్రి	,,	ననగుటు	ననుగుటు
బడందగినది	దగినది	౧౮౩	హిమోన్నవై	హిమోన్నమవై
బడియున్నది.	బడియున్నవి.	౧౮౫	రాంసి	శిరాంసి
అయక్తము	అయుక్తము	౧౮౭	మాతల్లజ్జాం	మాతర్లజ్జాం
హూలము	మూలము	౧౯౪	ప్రకటించు	ప్రకటింప
యహావము	యహాపవము		ముండె	వెలిచె
పదమునం	పద్యమునం	౧౯౬	ఉపసర్జినీ	ఉపసర్జనీ
జాల్చు	బాల్చు	౧౯౮	బందులకు	బంధులకు
ఈమెడకు	ఈమెకడకు	౨౨౬	తామత్పశ్య	తావత్పశ్య
ఉవ్వియారు	ఉవ్విళులూరు	౨౩౦	అభిషంగ	అభిషంగ
కాష్ఠ	కాష్ఠం	౨౩౧	కథంచితా	కథంచిత్సా
నిస్తాన్త	నితాన్త	౨౪౨	యతుమున	యక్షురమున
అరవంత	ఆరవంత	౨౪౬	కొంపు	సొంపు
శ్వేతాపత్ర	శ్వేతాతపత్ర	౨౪౭	ఇంద్రజాలిక	ఐంద్రజాలిక
ప్రావము	ప్రాసము	౨౪౯	జీవిదానీతా	జీవిదానీతా
సంభవించినది	సంభవించినవి	౨౫౧	ఆశోకమా	అశోకమా
ధని	దని	౨౫౪	చాలుంద్రా	రాక్షస
ధనుర్నగము	ధనుర్నిగము	౨౫౫	దిగ్జముల	దిగ్గజముల
విశేషమేని	విశేషణమేని	౨౬౬	తృతీయమే	తృతీయయే
ఆర్యాశ్లాఘా	ఆర్యశ్లాఘా	౨౬౭	అతేజమః	అతేజము
దిగ్జము	దిగ్గజము	౨౭౪	రస్పణము	సర్పణము
కృత్యాంతా	కత్యంతా	,,	మైయెవని	మైనెవని
ఈనాలిగింటి	ఈరైదింటి	౨౮౭	ప్రహారః	ప్రహారః
మణియ	మణిమయ	౨౯౯	చావుతప్పినం	చావు
ప్రవేశికయ	ప్రవేశకమ	౩౦౨	పానముచే	పాదానముచే
మాయనేని	మాయెనేని	౩౦౩	చక్రీభ	చక్రీభవ
రించియున్నది	రించియున్నవి.	౩౦౭	నేరదు. ఆ	నేరదు...ఆ
యర్ధీర్ఘ	యద్దీర్ఘ	౩౧౦	అగ్రంథ	ఆగ్రంథ
ఉకమయ్యో	ఉకయయ్యో	౩౧౧	లఘుచన	లనువచన
అయర్థము	ఆయర్థము	౩౧౮	సమాసములను	సమాసములు

శ్రీ

సంస్కృత గ్రంథములు.

	రూ.	అ.
భోజ చరిత్రము, కాళికోశైందము, ఆంధ్ర టిప్పణము ...	0	8
విక్రమార్క ,, ...	0	8
బిల్హణ చరిత్రము ,, పూర్ణటీక. ...	0	8

ఈ మూఁడు గ్రంథములను సంస్కృతభాష నభ్యసింపఁ గోరువారికి మిక్కి యుపయోగించును.

తెనుఁగు గ్రంథములు.

	రూ.	అ.
ఆంధ్రప్రసన్నరాఘవ విమర్శము, ఆంధ్రగీర్వాణ సాహిత్యపరుల కత్యంతోపయుక్తము.	2	0
ప్రతాపరుద్రీయనాటకము, కాళికోశైందు.	1	4
కాకితపుశైందు	1	0
ఆంధ్రాభిజ్ఞాన శాకుంతలనాటకము ఉత్తమము	1	4
,, ,, మధ్యమము	1	0
కావ్యాలంకార చూడామణి (విన్నకోట పెద్దన మహాకవి విరచితము), సరస భూపాలీయమువంటిది.	1	0
ప్రక్రియాచ్ఛందస్సు	0	2
నాగానందనాటకము, సంస్కృతమునుండి తెనిఁగింపఁబడినది; సటీకము	1	0
కథాసరిత్సాగరము, అత్యద్భుతకథామయమయిన బృహత్కథకుఁ దెనుఁగు. మొదటి భాగము. కాళికోశైందు ...	3	4
పారిజాతాపహరణము	0	4

☞ ఈ గ్రంథములు వలయువారు మదరాసు, ముత్యాలపేట మల్లికేశ్వరునిగుడిసందు 4 నెంబరు ఇంటిలో నివసించెడు మదరాసు క్రిస్టియన్ కాలేజ్ సంస్కృత ప్రధాన పండితుఁడగు వేదము వేంకటరాయ శాస్త్రివలన నుండి తెప్పించుకొనవచ్చును.

పది పుస్తకములుగాని అంతకెక్కువగాని ఒక్కమారే పుచ్చుకొనువారి వెలలో పదియవభాగము కమిషనుగా తగ్గింపఁబడును.